శ్రీమతే రామానుజాయనమః.

భగవద్రామానుజసిద్ధాన్త విజయధ్వజమెన్ఱుం సర్వజ్ఞశిరోమణియెన్ఱుమ్

ప్రామాణికాగ్రగణ్యరాలే పరిగృహీతరాన

# శ్రీమత్ పిళ్ళైలోకంజీయర్

పరమకృపైయాలే ప్రసాదిత్తరుళిన

# శ్రీ వైష్ణవసమయాచార నిష్కర్షమ్.

సాత్త్విక ప్రమాణ సత్సమ్ప్రదాయ సర్వజ్ఞమమాయ్, ప్రపన్న శ్రీవైష్ణవావశ్యజ్ఞేయ

విశిష్టనిష్కృష్ట స్వరూపానురూపజ్ఞానానుష్ఠాన ప్రకృష్టమాగైయాలే,

సర్వర్క్కుమ్ సుబోధమాక్క త్తిరువుళ్ళముగన్దు,

విశిష్టాద్వైతసిద్ధాన్తనిర్ధారకరాయ్, పరమహంస పరివ్రాజకాచార్యరాన

శ్రీమద్వానమామలై శిన్నకలియన్ రామానుజజీయర్ స్వామిగళ్

శ్రీమత్ పెరుమాళ్కోయిల్ వాదికేసరి

అழగియ మణవాళరామానుజజీయర్ స్వామిగళ్,

తందాం శ్రీ కోశఙ్గళైయుమ్ దివ్యదేశకోశఙ్గళైయు ముపకరిత్తునియమిత్తరుళ,

శ్రీమదిత్యాది,

శ్రీ పెరుమ్బూదూర్ - ఇళైయవిల్లి - రామానుజాచార్య కృపాపాత్రరాన

## తిరువయోధ్యై రామానుజజీయర్

పిత్తైతిరుత్తి త్తిరుక్కణ్ శాత్తియరుళ,

శ్రీమత్కోయిల్ కందాడై యణ్ణన్ సంస్థానవిరాజమాన

వాధూలకులతిలక శ్రీరఙ్గదేశిక సార్వభౌమచరణారవిన్దసమాశ్రయణరాయ్,

* అడిగళడియే నినైయు మడియవర్ గళ్

తమ్మడియరాన అప్పా అండు కంపెని

కర్త్తే - తిమ్మప్ప భాష్యంనాయుడు దాసరాలే,

---

చెన్నపట్టణమ్

ఆనంద ముద్రాక్షరశాలైయిల్

పదిప్పిక్కప్పట్టదు.

శ్రీపరాభవశ్ర తిరువవతారాది ౫౦౧౧ ఇంగ్లీషు ౧౯౦౯

సౌమ్యనామ సంవత్సరం.

రిజిస్టర్డు కాపీరైట్.

APPAJI MEMORIAL LIBRARY
271
JINNURU

ఇద్ద గ్రంధం వేణ్డియవర్ గళ్ చెన్నపట్టణం పెద్దినాయకర్
పేట్టై ఆదియప్పనాయకర్ తెరువు నం ౧౨౫ బిల్ వీట్టిల్ ఇరుక్కుమ్
అప్పళంకారంపెరియార్ యిడత్తిలుం శ్రీ వైష్ణవసంప్రదాయ గ్రం
ధంగళ్ విక్కుమిడంగళిలుం క్రయత్తుక్కు వాఙ్గిక్కొళ్ళలామ్.
విలై రూ. ౨ ౮ ౦

శ్రీ

# ధర్మో బలాశ్చ కైవల్యం.

అవతారక.

శ్లో॥ ధర్మార్థ కామ మోక్షాణా మారోగ్యం మూలకారణం॥

ధర్మ, అర్థ, కామ, మోక్షములను, పురుషార్థ చతుష్టయములో నేద్దానిని పొందుటకును శరీరారోగ్యమే ముఖ్యహేతువు, శరీరారోగ్యము లేనిది ఏకార్యమును జేయుటకు శక్తుడుకాడు. గాన ఆరోగ్యమును సదాకాపాడుకొనవలెను. ఆరోగ్యము యుర్వేదాధీనముగాన ప్రతిమానవుడును ఆయుర్వేద నియమములను తెలుసుకొని యమానుసార మాహార విహారాదులను సలిపిన ఆరోగ్యవంతుడై యుండుటయే ఆయువు వృద్ధినొంది సమస్త ఫలములను పొందుటకు శక్తుడగును. గాన ఆయు ర్వేద ప్రశస్త్యాదులను గూర్చి విచారించుటవసరము.

## ఆయుర్వేదశబ్దనిరుక్తి.

శ్లో॥ శరీరేంద్రియ సత్వాత్మ సంయోగో ధారిజీవితం॥ చరకే॥

ు, ఇంద్రియము, సత్వము, ఆత్మ, వీనిసంయోగమునే ప్రాణముతో చున్నారు.

శ్లో॥ ఆయుర్విందతీత్యాయుర్వేదః॥ సుశృతే॥

యువుయొక్క జ్ఞానమును తెలియ బరచునదిగాన ఆయుర్వేద మనబడు

శ్లో॥ ఆయుర్హితాహితం వ్యాధేర్నిదానం శమనంతథా॥
విద్యతేయత్ర విద్వద్భిః సఆయుర్వేద ఉచ్యతే॥ భావప్ర॥

యువుయొక్క హితాహితములను వ్యాధినిదానములను శమనోపాయముల లియజేయునది యేదిగలదో దానినాయుర్వేదమనియెదరు.

## ఆయుర్వేదోత్పత్తి.

కారుడును సృష్టికర్తయును యగు కమలసంభవుడు చతుర్వేదములను స్మ చేతను ధారణజేసి హృదయకమలమునందు నిల్పిన యనంతరము జీవకోట్లు జరామరణ వ్యాధులచే బాధనొందుటనుజూచి ముచే చతుర్వేద సారభూతముగను అధర్వణ వేదఉపాంగము

ల్యతంత్రము, (2) శాలాక్యతంత్రము, (3) కాయచికిత్స, (4) భూతవిద్య, (5) కౌమార భృత్యము (6) అగదతంత్రము (7) రసాయనతంత్రము, (8) వాజీకరణతంత్రములను నెనిమి దిభాగములగ సాలభ్యము కొరకేర్పరచి వెయ్యి అధ్యాయములు లక్ష శ్లోకములుగల ఆయుర్వేదమును రోగనిదాననివారణలకు సాధ్యపడునటుల అనుకూలముగునట్లు రచించి దక్షప్రజాపతికుపదేసించెను. దక్షప్రజాపతి మార్తాండ సమాన ప్రచండ శక్తివంతు లును, విద్యానిపుణులును, దేవతాశ్రేష్ఠులును, స్వర్గీయవైద్యులును, సూర్యాంశ లును, నగు అశ్వినీకుమార సోదరులకుపదేసించెను. వీరలు శల్యతంత్ర, రసా యనతంత్రాదులయం దత్యంత నిపుణులని చెప్పుటతిశయోక్తి కానేరదు. వీరి యనంతరం (?) ... వీరభద్రునిచే ఖండింపబడిన దక్షునిశిరమును జోడించిపునర్జీవితునిజేసిరి. వీరభద్రునిచే ఖండింపబడిన బ్రహ్మశిరమును జోడించిరి. వృద్ధుడగుచ్యవనమహర్షికి రసాయనమొస గి యవ్వనవంతునిజేసిరి. ఇట్టి అనేకాద్భుతకార్యములను జూచి దేవరాజగు ఇంద్రుడు అశ్వినీకుమార సోదరులవద్ద ఆయుర్వేదాధ్యయన మొనర్చెను.

## ఆయుర్వేదవ్యాప్తి.

మానవకోటి ఘోరవ్యాధులచే పీడింపబడుచు మృత్యుముఖమున బడుచుండు టను మహర్షులుగాంచి విచారగ్రస్తులై తన్నివారణోపాయ మరయుటకు హిమగిరి ... రరమణీయ ప్రదేశమున ఋషులందరు సమావేశమై పరిషత్తుజరిపి ఇంద్రునియొద్ద ... యుర్వేద మభ్యసించి వచ్చుటకై ఆత్రేయాది మహర్షుల బంపించిరి. ఇంద్రు... యొద్ద అధ్యయన మొనర్చిన వారలలో ఆత్రేయుడు (పునర్వసు) అగ్రగణ్యుడు, ఆత్రే... యుడు ౪౦,౦౦౦ యేబదివేల శ్లోకములుగల ఆత్రేయసంహిత యనునామముతో న... సంహితను రచించెను. అదికొన్ని అధ్యాయములుతప్ప పూర్తిగ చిక్కనట్లు తె... యుచున్నది.

ఆత్రేయమునియొద్ద అగ్నివేశ, భేల, జాతుకర్ణ, హారీత, పరాశర ... ఆరు వారలార్గురు ఆయుర్వేద మభ్యసించి వారి వారి నామములతో అగ్గరు ఆరు... తలను రచించిరి వానిలో అగ్నివేశ (చరక) భేల, హారీత సంహితలు మా... త్రము కనుపించుచున్నవి. హారీతకుపదేసించు సమయములో హారీతతో చె... హారీత సంహితలోని.

శ్లో॥ యస్యశ్రవణ కాలోయో యాతిచాంత్రంచ పుత్రకా। తస్మాచ్చాల్పతే... ణాపి వక్ష్యామి శృణుసాంప్రతం ॥ చతుర్వింశ సహస్రైస్తు మయోక్తా... ద్యసంహితా । తథాద్వాదశ సాహస్రీ ద్వితీయా సంహితామతా ॥ తృతీ... యాషట్సహస్రైస్తు చతుర్థీ త్రిభి రేవచ । పంచమీదిక్ పంచశతైః ప్రో... క్తాః పంచాత్రసంహితాః ॥ తస్మాచ్చాల్పతరేణాపి వక్ష్యామి శృణుపుత్రకా ॥

హేపుత్ర ఆయుర్వేదమును విపులముగా వినదలచినయడల మనుజుని ఆయు... పూర్తియగు. వచ్చు పట్టునుగాన అతిక్లుప్తపరచి నీకుపదేసించు చున్నానువిను, ...



౨४౦౦౦ యిరువదినాలుగువేల శ్లోకములుగల సంహితను ప్రథమమున చెప్పితిని, అత్ర కారమే మరల ౧౨౦౦౦ పదిరెండువేల శ్లోకములుగల సంహితను రెండవమారు చెప్పితి ని మరల ౬౦౦౦ ఆరువేల శ్లోకములతో మూడవ సంహితను, మరల 3000 మూడు వేల శ్లోకములచే నాల్గవ సంహితను, మరల ౧౫౦౦ పదిహేనువందల శ్లోకములతో అయిదవ సంహితను, ఈ ప్రకారము అయిదు సంహితలను చెప్పియుంటిని, అకార ణముచేతను ఇంకను అతిక్లుప్తపరచి నీకు చెప్పుచున్నాను వినుము.

యిందుల భావమేమన, ఆత్రేయుని యొద్ద ఆయుర్వేదాధ్యయన మొనర్చిన, అగ్నివేశాది శిష్యులార్గురు యేకకాలమునందు గాక, వేరువేరు కాలములందు చదివి యుండినటులను, నాకరికన్న మరియొకరికి క్లుప్తపరచి చెప్పినట్లును తెలియుచున్నది.

అగ్నివేశుడు రచించిన అగ్నివేశ సంహిత శిథిలముకాగా కొండొక కాలమునకు చరకమహర్షి అవతరించి శిథిలభాగములను పూర్తిపరచి సంస్కరించి చరక సంహిత యని నామమిడెను. ఆచరక సంహిత తిరిగి శిథిలముకాగా, చికిత్సా స్థానమందలి ౧౭ పదునేడు అధ్యాయములు. కల్ప, సిద్ధిస్థానములు రెండును పంచనద పురవాసి యగు దృఢబలునిచే రచింపబడి సంస్కరింప బడినట్లు చరకసిద్ధి స్థానాంతమందు చెప్ప బడియున్నది. ఈచరక సంహిత యెనిమిదవ శతాబ్దమునందు అరబ్బీ భాషకనువా దింపబడి అనంతరము ల్యాటిన్ భాషకు తర్జుమా చేయబడెను, చరకసంహిత చికిత్స కు శ్రేష్ఠగ్రంథమని నేటివరకు కొనియాడబడుచున్నది.

శ్రీ ధన్వంతరి అవతారావతారుడగు కాశీనరేశ దివోదాసునియొద్ద విశ్వామిత్ర పుత్ర సుశ్రుతాది మునికుమార శతము విశ్వామిత్రు నాజ్ఞచే ఆయుర్వేదాధ్యయన మొనర్చి వారివారి నామములతో సంహితలను రచించిరి. వానిలో సుశ్రుత సంహి... మాత్ర మగ్రగణ్యమై ఈ సంసారమునందు నేటివరకు విరాజిల్లు చున్నయది. ... సుశ్రుతసంహితను క్రీస్తుకు పూర్వము ౧౦౫౭ సంవత్సరముల ప్రాంతమున సిద్ధనా... ర్జునుడు శిథిలభాగములను సంస్కరించెను, ఈ సుశ్రుతము శల్య విద్యయందతి యు... మోత్తమ మైనదియేగాక, రోగనిదాన సంఖ్య గణనములో కూడా అతిశయించి ... న్నది. సుశ్రుత సూత్రస్థానస్థ సప్తమాధ్యాయమునందు యంత్రముల నామము... పరిమాణము ఆకారము మొదలగు విషయములతో యంత్రములు ౧౦౧ నూటయ... చెప్పబడినవి. మరియు మూఢగర్భ, అశ్మరి, గ్రంథులు, నేత్రవ్యాధులు, ఉదర... ధులు, మొదలగు ననేక విషయములయందు శస్త్రములనుపయోగించు విధులు, ... రకర్మ మొదలగు పలువిధచికిత్సలు, సేనలవెంటనుండు వైద్యుని, రాజరక్షణక... వైద్యుని కర్తవ్యములు, శస్త్రకర్మ నభ్యసించు మార్గములు, వైద్యవిద్య న... చినవారలు, రాజునొద్ద యోగ్యతాపత్రమును పొందనిది వైద్యము చేయకు... నియమములు, మొదలగు ననేకవిషయములు కొన్నివేల సంవత్సరములకు ... శస్త్రచికిత్సా నైపుణ్యముగలిగి విపులముగా ఉపశృతమున వ్రాయబడి ...

ఇది ఆయుర్వేద సాంప్రదాయ గ్రంథములలో అత్యుత్తమ మైనదిగా నెంచబడుచున్నది. ఈ సుశ్రుతసంహిత ౧-౨ పదిరెండవ శతాబ్దములలో అరబ్బీభాషకను వాదింపబడి అనంతరము హాల్‌హైల్ యను వానిచే ల్యాటిన్ భాషకును, బుల్లరస్ యను వానిచే జర్మనీ భాషకును తర్జుమా చేయబడెను. యూనానీ వైద్యము సుశ్రుతమునుండి గ్రహించబడినట్లు హిస్టరీ ఆఫ్ ఇండియన్ లిటరేచర్ యందు ప్రొఫెసర్ వైబరు వ్రాసియున్నాడు.

ఖలీఫాడుల్ మాంసూరు చరక సుశ్రుతముల రెంటిని అరబ్బీభాషకు తర్జుమా చేయించెను. అరబ్బీభాషలో తర్జుమా చేయబడిన సుశ్రుతమునకు కతైలేశవు శరౌడుల్ హిందీయను నామమిడబడినది.

చరకసంహిత ఇండియేనస్ యనునాతనిచే ల్యాటిన్ భాషకు తర్జుమా చేయబడి చరక ఇండియేనస్ ఎపిసేనాయను నామమిడబడెనని సాలిగ్రామజీ మురళీధర శర్మ మొదలగువారు వ్రాసియున్నారు.

అష్టాంగ హృదయసంహిత, లేకవాగ్భటము, దీనిని రచించినది ధర్మరాజాస్థాన వైద్యుడు వాగ్భటాచారి, ఈ వాగ్భటము చరక, సుశ్రుతాది, ఆయుర్వేద గ్రంథసారభూతమైనట్లు వాగ్భటమందే చెప్పియున్నారు.

శ్లో॥ అష్టాంగవైద్యక మహోదధి మంథనేన యోష్టాంగ సంగ్రహమహామృత
రాశి రాప్తః। తస్మాద నల్పఫల మల్పసముద్యమానాం ప్రీత్యర్థమే తదు
దితం పృథగేవ తంత్రమ్॥

అష్టాంగ వైద్యసాగరమును తరుచుటచేతను, అష్టాంగ సంగ్రహ రూపమగు గొప్ప అమృతరాసి లభించినది. ఈకారణము చేతను స్వల్ప ప్రయత్నము వలన అధికఫలము పొందుట కనువగు ఈతంత్రమును మానవుల ప్రీతికొరకు వేరు తంత్రముగ రచించబడినదని అష్టాంగ హృదయ తంత్రస్థ ఉత్తరస్థాన ౪౦ అధ్యాయాంతమందు చెప్పబడినది. మనపూర్వులీ వాగ్భటాచారిని ధన్వంతరి తృతీయావతారముగా నెంచుచుండిరి, చరక సుశ్రుతములలో యిరువది, ముప్పది శ్లోకములలో చెప్పిన విషయమును, విషయమందలి భావ మేమాత్రము లోపింపజేయకనే రెండుమూడు శ్లోకములలో రచించి పాఠకులకు సులభ మొనర్చెను, ఈ వాగ్భటుని కాలము ౫౦౭౦ అయిదువేల డెబ్బది సంవత్సరములకు పైనయినట్లు సత్యార్థ ప్రకాశములో శ్రీదయానంద సరస్వతి స్వామిచే చెప్పబడిన యుధిష్ఠిర శకాది మహమ్మదీయుల రాక పర్యంతము ఢిల్లీని పాలించిన ఆర్యరాజులపట్టిక ననుసరించి స్పష్టపడుచున్నది. గాన చరక సుశ్రుతముల కాలము ఇంకా పూర్వమని చెప్పుట కేయాటంకమును యుండదు. ఈ అష్టాంగ హృదయమును చరక సుశ్రుత సంఖ్యలో చేర్చి బృహత్త్రయమని నిర్ణయించి ఈ బృహత్త్రయమును గూర్చి వృద్ధవైద్యులిట్లు పేర్కొనిరి.



శ్లో॥ సుశ్రుతో నశ్రుతోయేన వాగ్భటో నైవవాగ్భటః।
నాధీత శ్చరకోయేన సవైద్యో యమకింకరః॥

యేవైద్యుడు సుశ్రుతమును చదివించి యెనావినడో, వాగ్భటమును కంఠస్థము చేయడో, చరకమును చదివియుండడో అట్టివైద్యుడు యమదూతకాని వైద్యుడుకాడని చెప్పియున్నారు. గాన బృహత్త్రయము చాలా యుపయోగ గ్రంథములని నెంచవలయును. మరియు ఈసాంప్రదాయమందు హారీత మొదలగు పెక్కు సంహితలుగలవు.

ఈ సాంప్రదాయమందు వెలువడిన గ్రంథములు, శల్య, శాలాక్యాది అష్టభాగములతో కూడియున్నను, శల్యచికిత్స, కాయచికిత్స యను రెండు ముఖ్య భాగములతో నిండియున్నవి, అందు ధన్వంతరి, (దివోదాసు) సుశ్రుత, ఔరభ్ర, ఔపధేనవాదులచే రచించబడిన శల్యతంత్ర ప్రధాన గ్రంథములకు, ధన్వంతరి సాంప్రదాయమనియు, ఆత్రేయ, అగ్నివేశ, హారీతాదులచే రచించబడిన కాయచికిత్సా ప్రధాన గ్రంథములకు ఆత్రేయ సంప్రదాయ మనియు, నామములు వాడినట్లు కనబడుచున్నది. ఇట్లు వైదిక కాలమునుండి శుక్లపక్ష చంద్రునివలె క్రమవృద్ధిని బడసిన, పై రెండు సాంప్రదాయములకు నాయుర్వేద సాంప్రదాయమును వైదిక వైద్య సాంప్రదాయమని వాకొనియెదరు.

## రసతంత్రము.

రసతంత్రమునకు కర్త సాంబమూర్తి, వీరభద్రుడు, తనచే ఖండింపబడిన దక్షుని శిరము జోడించి పునర్జీవితుని జేయుట, దక్ష సభాసదుల పునర్జీవితుల జేయుట. ఇంద్రుని బాహుకష్టమును మాన్పుట మొదలగు అశ్వినీకుమారుల ఆయుర్వేద కౌశలమును విని ఆయుర్వేదాధ్యయ నాభిలాషియై చతురాననుని నొద్దకేగి తన యభిలాషను తెలుప, నీవంటి తీక్ష్ణస్వభావ చంచల చిత్తులకు ఆయుర్వేద మభ్యసింప జేయజనదని చులుకనజేసి చతురానను డనుపలుక, వీరభద్రుడు కోపించి తనచేతి త్రిశూలముచే బ్రహ్మశిరమును ఖండించి వెడలిపోయెను, అంతట అశ్వినీకుమారులువచ్చి బ్రహ్మశిరమును తమ శల్య తంత్ర కౌశలముచే జోడించిరి. ఇట్లు పంకజాసనునిచే చులకన చేయబడి వచ్చి విన్ననైయున్న, వీరభద్రుని పశుపతిగాంచి వీరభద్రుని వలన గతవృత్తాంతమునెరిగి దయాళుడై వీరభద్రుని దీనత్వ ముడుపదలచి తన వీర్యరూపమైన పారద తంత్రములగు, రసమంగల, రసేంద్రసంహిత, రసార్ణవ, మహారసాయనవిధి, రుద్రతంత్రములను నైదింటిని, అసాధ్య ఘోరవ్యాధులచే పీడింపబడు మానవులనుద్ధరించు కొరకు, మహారస, సాధారణరస, ఉపరసముల, లోహముల, రత్నముల, విషాదుల, పారదము మొదలగు నన్నిటి, శోధన, మారణ, సత్వపాతన, ద్రావణాదులు మొదలగువాని కవసరమగు యంత్ర, మూష, కోష్ఠి, పాక, పుట, పరిభాషాది సకలవిషయములచే కూర్చబడినవియు, రోగనిదాన నిర్మూల సహితములును, వాదపురుషుల స... కల్పసిద్ధిదములును, వృద్ధులకాయ సిద్ధిదాయకములును, మాంత్రికుల మంత్రసిద్ధి ...

యోగములుగను ననేక సద్యః ఫలితాపూర్వ హితకర సాధనములుగ తెలిపారు. రస భాగము, 2రసేంద్రఖండము, రసాయనఖండము, వాదఖండము, మంత్రఖండములను పంచఖండములచే నొప్పారు రసతంత్రమును, శివభగవానునిచే అధ్యయనము చేయుచును, అనంతరము నందీశ్వరుడు, అగస్త్యుడు, నిత్యనాథసిద్ధు డాదిగాగలవారచే ప్రచారమొందినటులను, మరియు ఈశ్వరుడు పార్వతికి, పార్వతి నందీశ్వరునకు, నందీశ్వరుడు దేవతలకు ఈ మొదలగు పరంపర మరియొకటి, ఈ రసతంత్ర వ్యాపకమునకు కర్తలు, నలుబది మూడుమంది సిద్ధులని కొందరును, ఇరువదియేడుగురు సిద్ధులని కొందరును, పదునెనిమిదిమంది మహాసిద్ధులని మరికొందరును, ఇట్లు భిన్నమతము లుండినట్లు తెలియుచున్నది.

ముత్తముమీద దీనికిఅగస్త్య సాంప్రదాయమనియు మాత్ర ప్రసిద్ధనామముగలదు. ఈ అగస్త్య సాంప్రదాయ రసతంత్ర ప్రమాణములను మూడుభాగములుగా విభజింపవచ్చును. కేవలవైద్యోపయోగములగు రసఖండము రసేంద్రఖండము(చికిత్సాఖండము) లకు జెందినవారలు అగస్త్య అర్ష రసతంత్రవైద్య సాంప్రదాయకులనియు రసాయనఖండము వాదఖండము, మంత్రఖండములకు చెందినవారలు అగస్త్య అర్ష రసతంత్రసిద్ధ సాంప్రదాయకులనియు కేవల ద్రవిడభాషా రసతంత్రములకు చెందినవారలు అగస్త్య ద్రవిడ రసతంత్ర సాంప్రదాయులనియు మూడుభేదములుగా కనుపట్టుచున్నది. పలనవగా నాగార్జునాది సిద్ధసాంప్రదాయ రసతంత్రములందలి శోధన, జారణ, మారణ, సత్వపాతన, పరిభాషాదికవిషయములకు చట్టముని, తేరయ్యార్ మొదలగు కేవల ద్రావిడాగస్త్య రసతంత్రములందలి శోధన, జారణ, మారణాది సకల విషయములకు సంబంధములేక వేరుమార్గములతో స్వతంత్రముగా యున్నట్లు తెలియుచున్నది. ఇట్లు ప్రచారముగాబడిన రసతంత్రమునందు రసార్ణవము, రసేంద్రచింతామణి, రసరత్నసముచ్చయము, రసేంద్రసారసంగ్రహము, రసహృదయ తంత్రము, రసరత్నాకరమాదిగాగల అర్షాగస్త్య సాంప్రదాయ రసతంత్రగ్రంథములు లెక్కకు మిక్కుటముగా ప్రచారమందు గానవచ్చుచున్నవి. అగస్త్య సాంప్రదాయ కేవల ద్రావిడ రసతంత్ర గ్రంథములు కొలదిగా మాత్రము దక్షిణదేశమునందు ప్రచారములోయున్నటుల తెలియుచున్నది.

అనంతరము ఉభయ సాంప్రదాయములకు జెందిన గ్రంథములు కేవల రోగనిదాన గ్రంథములు నాడీ నిదానగ్రంథములు కేవల చికిత్సాగ్రంథములు నిదానచికిత్సలంటినుగల గ్రంథములు ద్రవ్యగుణ నిఘంటువులు మొదలగు ననేక గ్రంథములు రచింపబడినవి.

మాధవనిదానము దీనిని రచించినది మాధవకర యనుపండితుడు వైద్యులలోకమునకు వ్రాసియుండినటుల పేర్కొనియున్నాడు.

శ్లో॥ నానామునీనాం వచనైరిదానీం సమాసతస్సద్భిషజాం నియోగాత్।
సోపద్రవారిష్ట నిదానలిఙ్గో నిబధ్యతే రోగవినిశ్చయోఽయమ్॥



గ్రంథమును రచించుమని సద్వైద్యులు నానాజ్ఞ నివ్వగానేను అనేక ఋషివచనసమ్మతమగు సమస్తవ్యాధి లక్షణములను తెలుపునట్టి రోగనిదానగ్రంథమును రచించుచున్నానుయని మాధవనిదానమందు చెప్పబడినది.

మరియు గ్రంథరచనాభిప్రాయమునుగూర్చి ఇట్లు చెప్పియున్నది.

శ్లో॥ నానాతంత్రవిహీనానాం భిషజామల్పమేధసామ్।
సుఖం విజ్ఞాతుమాతంకం అయమేవ భవిష్యతి॥

అనేకతంత్రముల మతములు అనేకములుగాయుండును. వానిని సమన్వయించుటకు అల్పమతులగు వైద్యుల కలవిగామగాన సమస్తమతములను సమన్వయించి గ్రహింపబడిన ఈగ్రంథము రోగస్వరూపాదులను సులభముగా తెలియజేయుగ్రంథము.

ఈమాధవనిదానము క్రీస్తుశకము 775 సంవత్సరమునకే అరబ్బీభాష కనువాదింపబడినదిగాన పలువురనుకొనునట్లు దీనిని రచించినది వేదభాష్య కర్తయగు మాధవాచార్యులుగారని పండిత, డి. గోపాలాచార్యులు. ఎవ్. యస్. గారు వ్రాసియున్నారు.

మాధవనిదానము రోగనిదానమునకు తను గ్రంథమని మిక్కిలి పొగడగచున్నది. దీనికి పండిత, డి. గోపాలాచార్యులుగారు ఉత్తమమైన తెలుగువ్యాఖ్యను రచించి ఆంధ్రలోకముచే పొగడ్తనుమందిరి. మరియు యింకను మరికొన్ని గ్రంథములకు తెలుగువ్యాఖ్యలు వ్రాయుటయేగాక నామావశిష్టమై పడియున్న ఆంధ్రాయుర్వేదమాతను పునరుద్ధరించి శాశ్వత యశస్కాములైరి.

భావప్రకాశ దీనిని రచించినది లటకమిశ్రుని పుత్రుడు భావమిశ్రుడు క్రీస్తుశకము పదునారవ శతాబ్దములో యుండినవాడు. అద్వితీయమైన ఈభావప్రకాశికయందు రెండు సాంప్రదాయములకుజెందిన సమస్తవిషయము లుచితరీతిని చెప్పియుండుటయేగాక పోర్చుగీసు, ఈరాన్, (పరిషియా) ల ద్వారా రాబడిన నూతనముగు ఫరంగి (సవామేహాది) నూతనవ్యాధుల నిదానచికిత్సలను ఫరంగిచెక్క మొదలగు ననేక నూతన యౌషధుల నామగుణాధికములను వ్రాసి భరతఖండ మంతటను భాస్కరుని వలె ప్రకాశించు చున్నాడు. దీనికిప్పటివరకు తెలుగువ్యాఖ్యలేదు.

ఈ భావమిశ్రుని జన్మభూమి మద్రదేశమనియు ఆయుర్వేదాధ్యయన మొనర్చినది వారణాసి యనియు నూతనముగా రాబడిన ఫరంగి (సవామేహాది) నూతనవ్యాధుల నిదాన చికిత్సలు నూతనయౌషధుల నామగుణాదికములను వ్రాసి సూర్యునివలె ప్రకాశించుచున్నాడని చరక హిందీ వ్యాఖ్యాన కర్త శ్రీకృష్ణలాలు సాలిగ్రామ మొదలగు వైద్య పండితోత్తములుకూడా వ్రాసియున్నారు.

శార్ఙ్గధరసంహిత దీనిని రచించినది దామోదరునిపుత్రుడు శార్ఙ్గధరవైద్యుడు. దీనియందు రెండు సాంప్రదాయములకు జెందిన కషాయ, చూర్ణ, అవలేహ, గుటిక, భస్మాది సమస్తచికిత్సావిషయములు అతివిస్తృతముగాకను, అతిసంక్షేపముగాకను యుచిత రీతిని వ్రాయబడియుండి చికిత్స కుత్తమమైన గ్రంథమని భారత దేశమంతటను విఖ్యాతి చెందియున్నది. దీనికి తెలుగు వ్యాఖ్య వ్రాయబడి ప్రచారములో యున్నది.

మాధవనిదానము భావప్రకాశ, శార్ఙ్గధరసంహిత ఈమూడును లఘుత్రయమని శ్రీకృష్ణలాలు మొదలగువారు వ్రాసియున్నారు. మరియు గ్రంథపఠనను గూర్చి ఈక్రిందివిధముగా చెప్పియున్నది.

శ్లో॥ నిదానేమాధవః శ్రేష్ఠః సూత్రస్థానేతు వాగ్భటః।
శారీరేసుశ్రుతః ప్రోక్తః చరకస్తు చికిత్సకే॥

రోగనిదానములను గ్రహించుటకు మాధవనిదానమును, సూత్రములనెరుంగుటకు వాగ్భటమందలి సూత్రస్థానమును శారీర విషయ మెరుంగుటకు సుశ్రుతమందలి శారీరమును, చికిత్సకు చరకమును పఠించవలసియున్నది.

వైద్యచింతామణి దీనిని రచించినది ఆపస్తంభసూత్రుడు శ్రీవత్సగోత్రుడు. ఇంద్రకంటి అమరేశ్వర భట్టారకపుత్రుడు వల్లభాచార్యులు దీనియందు వ్యాధినిదానములు, చికిత్సలు, పథ్యాపథ్యములు, ద్రవ్యశుద్ధులు, భస్మములు, పుటములు, యంత్రములు మొదలగు సమస్తవిషయములు అతివిపులముగ యుచితరీతిని చెప్పబడినవి. దీనికి పిడుగు సుబ్బరామయ్యగారిచే తెలుగు వ్యాఖ్యవ్రాయబడి చిరకాలమునుండి ఆంధ్రదేశమున భాస్కరునిపగిది ప్రకాశించుచు చికిత్సకుత్తమగ్రంథమని కొనియాడబడుచున్నది.

బసవరాజీయము దీని నిర్మాణకర్త బసవరాజుగారు ఇదియు వైద్యచింతామణి బోలి చికిత్సకనుకూలమగు సమస్తవిషయములు విపులముగా పొందుపరుపబడి చికిత్సకుత్తమోత్తమ గ్రంథమని చిరకాలమునుండి ఆంధ్రలోకముచే కొనియాడబడు తెలుగువ్యాఖ్యతో విరాజిల్లుచున్నయది.

శరభరాజీయము దీనిని రచించినది శరభరాజుగారు ఇదిన్ని బసవరాజీయక్రమముననే క్లుప్తముగా తెలుగువ్యాఖ్యతో ఆంధ్రదేశమునందు ప్రచారములో న్నది.

వాగ్భటవిరచిత రసరత్నసముచ్చయమందలి పూర్వఖండమునకు నూజవీడు వా వ్యులు చివుకుల సత్యనారాయణశాస్త్రిగారు అత్యుత్తమమైన తెలుగు వ్యాఖ్యవ్రా ప్రకటించియున్నారు. ఇట్టి ఉత్తమరస సాంప్రదాయ గ్రంథము ఇదివరకు ఆంధ్ర ఖ్యతో లేదని చెప్పనొప్పును. మరియు చక్రపాణి విరచిత చక్రదత్తకు తెలుగు ఖ్యను రచించిరి. ఇయ్యది ప్రథమమున రచించి యుండుటచే కొన్ని పొరబాటు



లున్నటుల కనుపించుచున్నది. మరియు వైద్యకల్పద్రుమము, వస్తుగుణదీపము మొదలగుగ్రంథములనుకూడా రచించి ప్రకటించిరి.

ఆంధ్రాయుర్వేద విద్యాపీఠమంత్రి శ్రీమాన్ ప్రతివాది భయంకర కృష్ణమాచార్యులుగారు అనేకతంత్రములను పరిశోధించి సంపూర్ణ శారీరభాగమును రచించిరి.

మరియు చరక, సూత్రస్థాన, చికిత్సాస్థానములు. సుశ్రుత, శారీరము, అగదతంత్రము, అష్టాంగ హృదయము సంపూర్ణముగా లోలింబరాజీయము, గదనిగ్రహము మొదలగు గ్రంథములు తెలుగువ్యాఖ్యతో ప్రకటింపబడినవి. మరియు కేవల ద్యరూపమగు ద్రావిడసాంప్రదాయ వ్యాసప్రోక్త వైద్యశాస్త్రము, వసిష్ఠప్రోక్తపులిప్పాన వైద్యము, ధన్వంతరి, అనుభవవైద్యము మొదలగు గద్యరూపమగు చికిత్సా గ్రంథములు భస్మప్రకాశాదినామములతో నొప్పు భస్మపద్ధతి గ్రంథములు రచించి నిర్జీవమై పడియున్న ఆంధ్రాయుర్వేదమాతకు చైతన్యము గలిగించుచున్నారు గాని ఇట్టిలనుభవైక గ్రంథములలో తాము పరీక్షించినవే వ్రాసిప్రకటించుట మంచిది.

వైద్యభేదములు.

వైద్యము, దైవ, మానుష, అసుర, సిద్ధములను నాల్గుభేదములుగా నెన్నబడుచున్నది. ఇందునుగూర్చి రసరత్నాకరమందిట్లు చెప్పబడినది.

శ్లో॥ రసేనకథితో వైద్యో మానుషో మూలికాదిభిః।
అధమః శస్త్రదాహాభ్యాం సిద్ధవైద్యస్తు మాంత్రికః।

రససాంప్రదాయముగా వైద్యము చేయువాడు వైద్యుడనియు (దైవవైద్యుడు) మూలికలతో వైద్యముచేయువాడు మానుషవైద్యుడనియు, కోయుట, కాల్చుట మొదలగువానితో వైద్యము చేయువాడు అధమవైద్యుడనియు (అసుర) మంత్రములు మొదలగు వానితో వైద్యము చేయువాడు సిద్ధవైద్యుడనియు నెరుంగవలయును.

శ్లో॥ సాధ్యేషు భేషజం సర్వమీరితం తత్త్వవేదినా।
అసాధ్యేష్వపి దాతవ్యో రసః శ్రేష్ఠముచ్యతే॥ రసార్ణవము

శరీరతత్త్వము దెలిసినవైద్యులు (మూలికావైద్యులు) సాధ్యవ్యాధులకుమాత్రమే అనేకౌషధములను జెప్పియుండిరిగాని అసాధ్య వ్యాధులకు నాకౌషధమునైనను జెప్పియుండలేదు. రసము అసాధ్యరోగములను కూడా వెంటనే నివారించి ఫలమును కనుపర్చుచున్నది. గాన రసము సమస్తౌషధములలో శ్రేష్ఠమైనది. (అనగా రససాంప్రదాయవైద్య ముత్తమమైనదని భావము.

రసతంత్ర సాంప్రదాయవైద్య ముత్తమమైనదని పైవాక్యములను బట్టియేగాక ఈదిగువ కారణముల బట్టిన్ని అనుభవమును బట్టిన్ని కూడా జెప్పనొప్పును.

శ్లో॥ గుణహీనం భవేద్వర్షా దూర్ధ్వం తద్రూపమౌషధం। మాసద్వయాత్తథా చూర్ణం హీనవీర్యత్వ మాప్నుయాత్॥ హీనత్వం గుటికాలేహా లభేతేవ త్సరాత్పరం। హీనాస్స్యు ర్ఘృతతైలాద్యా శ్చతుర్మాసాధికాస్తథా॥ ఔషధ్యో లఘుపాకాస్స్యు ర్నిర్వీర్యావత్సరాత్పరం। పురాణాస్స్యుర్గుణైర్యుక్తా ఆసవా ధాతవోరసాః॥

తెచ్చి నిలువయుంచిన యౌషధి యేకసంవత్సరము దాటిన వీర్యరహితమై గుణ హీనమైనదగును. చిత్రకాదిగుటిక మొదలగు గుటికలు వాసాదిఅవలేహము మొదల గు లేహములు సంవత్సరమునకు పైగా నిలువయున్న గుణహీనమైనవగును. పక్వము చేసి తయారుచేయబడిన ఘృత తైలాదులు నాల్గుమాసములకుపైన గుణహీనమైనవ గును. లఘుపక్వము చేయబడిన ఔషధములు ఒక సంవత్సరము దాటిన గుణహీనమగు ను. సారాయిలు, లోహముల భస్మములు, రసభస్మము, పూర్ణచంద్రోదయాది సింధూరములు, యెంత ప్రాతవియైన అంత అధికగుణము గలవై యుండునని యౌష ధాదుల వీర్యహీనకాలము నిట్లు నిరూపింప బడియున్నది.

మూలికాదులు ఇట్లు నిర్వీర్యమై ఉపయోగరహితముగా సమయానంతరము పారవేయవలసి వచ్చును. మరియు ఉపయోగమునందు అధికమాత్రగాన తెచ్చునవి ను అధికముగా తెచ్చియుంచవలయును. సమయాతీతమైన కష్టమంతయు వృథయై పా రవేయవలసి వచ్చును.

రసతంత్ర సాంప్రదాయ వైద్యమన్ననో మహారస, ఉపరస, సాధారణ రసా దులు మరియు లోహాదులు మొదలగు పదార్థములన్నియు నెంతగాల ముంచినను వీర్య హీనముగాని, గుణహీనముగాని కానేరవు. మరియు లోహముల భస్మములు సింధూ రములు, తన్మిశ్రితౌషధములు యెంతప్రాతవియైన అంత అధికగుణమునిచ్చును గాని వీర్యహీనములు గానేరవు. అతిస్వల్పమాత్ర ఈ కారణములచేతను మరియు (సాంక్రామి క) అంటువ్యాధులగు సవామేహాది రోగములు పితురార్జితపు ఆస్తిలాగు సంతాన ములకుకూడా సంక్రమించునుగాన ఈ సాంక్రామిక రోగములకు రసమే ఔషధమని చెప్పిన భావమిశ్రుని వాక్యమునుబట్టియు రసవైద్యముత్తమమైనదని చెప్పుట కాటంక ముండదు.

శ్లో॥ ఫిరంగిసంజ్ఞకం రోగం రసకర్పూరసంజ్ఞకః।
అవశ్యం నాశయేదేవ దూచుః పూర్వచికిత్సకః॥

రసకర్పూరమును పుచ్చుకొనిన సవామేహవ్యాధి తప్పక నశించునని పూర్వ వైద్యులు చెప్పియుండిరి.

మహారస, సాధారణరస, ఉపరసములయొక్క, పారదముయొక్క, శోధన, మా



రణాదులు విధియుక్తముగ జేసి యుపయోగించిన అమృతతుల్యమును—సద్యః ఫలదా యకమనియు దైవవైద్యమనియు చెప్పుట కెవరును సందేహించరు.

మహారస, సాధారణరస, ఉపరసములని మూడుగుణములుగను యొక్కొక గుణమునకు యెనిమిదివంతున కొందరును యొక యుపరసములనే వింశతిగాచెప్పినవా రు కొందరును, మహారస, ఉపరసములనే చెప్పినవారుకొందరును ఈవిధముగా నానేక భేదములు కనుపించుచున్నవి. మరియు మహారసములలో నొకరు చెప్పినవస్తువును సా ధారణరసములలో మరియొకరు ఉపరసములలో నింకొకరు పలువిధములుగా తంత్రము లందు కానుపించుచున్నది.

మహారస, సాధారణరస, ఉపరస, నామములు. వానిశోధన, మారణాదులకు నానుచెప్పిన యౌషధిబలము ననుసరించి, గుణములు గలుగును గాన, వారివారి అనుభవమును బట్టి, వారలు శోధన, మారణాదులలో చెప్పిన యౌషధి గుణము న నుసరించి వచ్చిన శక్తినిబట్టి, మహారసమని సాధారణ రసమని నామమిడిరిగాని, పార దాటనకాదు, శోధన మారణాదులను, వేరువేరు యౌషధు లుపయోగించినట్టు తం త్రములందు గనుటయే గాక, ఇప్పుడును అనుభవములో కూడా యట్లే జరుగుచున్నది.

లోహముల సంఖ్యలో కూడా సంఖ్యాభేదములు కనుపట్టుచున్నవి. శుద్ధలో హములనే కొందరు, మిశ్రలోహములను చేర్చి కొందరు చెప్పుటచే సంఖ్యాభేదము వ చ్చినది గాని తప్పుగాదు.

ఇట్లే పారదమునకు, సకవిశంతి, అష్టాదశ, దశవిధ మారణాదుల సంఖ్యాభేద సంస్కారములు. తంత్రకారులచే చెప్పబడి, ఇట్టి సంస్కారములవలన, ఖేచరిగమనాది అష్టసిద్ధులు పారదమునలననే గలుటయే గాక, కేవల ముక్తినికూడా గలిగించునంతటి శక్తిని సంస్కారములవలన పారదమునకు గలిగించిరి. మరియు వారు ప్రక్రియలవలన ఐహికసుఖమునిచ్చు, బంగారు, రత్నములజేయు శక్తినార్జించిరి. గాన, రోగనివారణ మన నెంతటిదియో నుడువ నవసరములేదు.

పారదాది మహారసాదులకు శోధన మారణాదుల నమసరించి శక్తులు గలుగు ను, శోధనమారణాదులు, గురుముఖతా గ్రహించిన గాని, సందేహ నివృత్తిగా యు పయోగించుట కనుకూలించదు, శోధనాదులలో యెట్టిలోపము గలిగినను, సుగుణ ములు లేకుండుటయే గాక, విషతుల్యమై దుర్గుణములను గలిగించి తుదకు మరణము ను కూడా గలిగించును, గాన, పారదాదుల శోధన మారణాదులు గురుముఖతః విధి యుక్తముగ నభ్యసించి, ఫిరంగాది సాంక్రామిక వ్యాధులయందు, సన్నిపాతాది అ సాధ్య వ్యాధులయందు, యుపయోగించ నవసరము, మూలికావైద్యము, అత్యం సామాన్య మైనదియు, హానిరహితముగా సౌమ్యముగా ఆరోగ్యము నిచ్చునుగాన, సామాన్య వ్యాధులలో మూలికాదుల యుపయోగమే అత్యుత్తమ మైనదిగా కీర్తిదాయకము

యుండును. మూలికాదుల వీర్య హీనకాలమును రసవీర్యాది వర్గములో చెప్పియున్నాను. మనదేశవాసులలో యెన్ని సంవత్సరముల క్రిందట తెచ్చినదో తెలిసికొనుటకు వీలులేని నష్ట వీర్యమూలికలను కొట్లయొద్దను యేమున్కైనను తెచ్చి చూర్ణాదులుచేసి యుపయోగించుట వలన సరియగు గుణము నివ్వక, ఔషధ యోగ గౌరవమునకు వైద్యుని గౌరవమునకు రోగికికూడా హానికలుగుచున్నది. కాన, వైద్యవృత్తిగల ప్రతివారలును, సాముదాయము మీద ప్రతియోగములోను కలియు యోషధులు యేమన్నవియో యుండును. వానిని యుక్తసమయములో అవి యుత్పన్నమగు చోట్లనుండి తెప్పించి వాడుచు, వీర్యహీన కాలమునకు తిరిగి నూతనముగా తెప్పించి యుంచి యుపయోగించిన, ఇట్టిలోపము వలన ఆయుర్వేదమునకు గలుగుచున్న అపకీర్తిని తొలగించి మూలికా వైద్యముయొక్క సౌమ్యతను, అమృతశక్తిని గ్రహించ గలుగుదుము.

## శబ్దకోశములు వస్తుగుణనిఘంటువులు.

ఇట్లు ప్రచారము గాబడిన వైదిక వైద్యసాంప్రదాయమునందలి చరక, సుశ్రుత, హారీత, వాగ్భటాది, సంహితలయందు పర్యాయ నామశబ్ద నిఘంటువు లేకనే కేవల యోషధులయొక్క రసవీర్య, విపాకాది గుణములు మాత్రము చెప్పబడి యున్నవి.

రసతంత్ర గ్రంథములగు, రసార్ణవము, రసరత్న సముచ్చయము, రసేంద్ర సార సంగ్రహాదు తాంత్రిక గ్రంథములయందు కూడా పర్యాయనామ శబ్దనిఘంటు లేకనే ద్రవ్యములయొక్క ఉత్పత్తి లక్షణ, రసవీర్య గుణాదులు చెప్పబడియున్నవి.

ఇట్టిచికిత్సా గ్రంథములేగాక, కేవల శబ్దకోశములు, కేవల వస్తుగుణ నిఘంటువులు అనేకములుగలవు, శబ్దకోశ గ్రంథములన్నిటిలో అమరకోశము, శిరోభూషణముగా నెన్నబడి పఠనీయ గ్రంథముగా నేర్పడినది, అమరకోశమును రచించినది విక్రమాదిత్య నృపతిసభ నలంకరించు నవరత్నములలో నొకడగు బౌద్ధమతావలంబి అమరసింహుడు, అమరకోశస్థ వనౌషధి వర్గములోను, వైశ్యవర్గులోను, యోషధుల మహారస, సాధారణరస, ఉపరసాదులు మొదలగువాని పర్యాయ నామశబ్దనిఘంటు చెప్పబడినది.

ఈ అమరసింహునకు సమకాలికుడగు విక్రమాదిత్య నృపతిసభ నలంకరించు నవరత్నములలో నొకడగు ధన్వంతరి, పదార్థ పర్యాయ నామముల గుణములచే నొప్పారు స్వనామాంకితమగు ధన్వంతరి నిఘంటువు రచించెను. అయ్యది హిందీవ్యాఖ్యతో ప్రచారములో యున్నది. ఆంధ్ర తాత్పర్యములో యున్న ధన్వంతరి నిఘంటువు కాదు, నవరత్నములనుగూర్చి కావ్యసంగ్రహ మందిట్లు చెప్పబడియున్నది.

శ్లో॥ ధన్వంతరిః క్షపణకా మరసింహ శంకు బేతాలభట్ట ఘటకర్పర కాళిదాసాః।
ఖ్యాతో వరాహమిహిరో నృపతేః సభాయాం రత్నాని వై వరరుచి ర్నవవిక్రమస్య॥



ధన్వంతరి, క్షపణక, అమరసింహ, శంకు, బేతాలభట్ట, ఘటకర్పర, కాళిదాసు వరాహమిహిర, వరరుచి, అనువిద్వద్రత్నములు, విక్రమాదిత్య నృపతి సభయందుండెడివారు.

ఈ ధన్వంతరి నిఘంటువు ననుసరించియే భావమిశ్రుడు భావప్రకాశ నిఘంటువును రచించుచూ ధన్వంతరి నిఘంటువులో యున్నవానికన్న కొన్ని నూతనవస్తువులు మొదలగు వానిని చేర్చి వ్రాసెనని సాలిగ్రామజీ మొదలగువారు కూడా చెప్పియున్నారు.

రాజామదన పాలునిచే రచించబడిన మదనపాల నిఘంటువు భావప్రకాశ ననుసరించియే యున్నది. మరియు చాలాభాగము రెండింటిలోని శ్లోకములు నొకటిగానే యుండును.

కాశ్మీరదేశ సింహపుర వాస్తవ్యచందేశ్వరుని పుత్రరత్నమగు నరహరి పండితునిచే రచియింపబడిన రాజనిఘంటు, భావప్రకాశ, మదనపాలనిఘంటు, మొదలగు నిఘంటువులలో కన్న పర్యాయనామ నిఘంటుభాగ మత్యధికముగను, పదార్థవిభజనముకంటెకూడా అధికముగను వానిలోకన్న అనేకవస్తునామ గుణాదికము లధికముగను, చెప్పియున్నది. వైద్య నిఘంటువులలో ఇది అత్యుత్తమ మైనదని యెల్లరచే పొగడ్త గనుచున్నది. దీనినిమించిన నిఘంటువు కానుపించదు.

మరియు రాజవల్లభనిఘంటు, ద్రవ్యగుణము, గుణపాకము మొదలగు ద్రవ్యగుణ నిఘంటువులయందు పర్యాయ నామములు లేక గుణములు మాత్రము చెప్పియున్నవి.

చిరకాలము క్రిందటనే ఇట్టి అగ్రస్థానమును బొందియున్న మనచికిత్సా శాస్త్రము, మృతిజెంది పాతాళమునకన్న అడుగుభాగమున జేరియున్నదో యనునట్లు మరుగుపడియుండి, పాశ్చాత్యులు మొదలగు యితర ఖండవాసులచే కనుగొనబడినదను భ్రమను మనభారతీయులకు గలుగజేయుచున్న, శల్యచికిత్సాది ప్రక్రియలు కొన్నివేల సంవత్సరములకు పూర్వమే మన భారతభూమియం దవతరించి, ఇతరఖండ వాసులకందరకు మార్గదర్శకమయ్యెనని యూరోపియను మొదలగు యితరఖండ వాసులచే వ్రాయబడిన విషయములవలన తేటపడగలదు.

## ఆయుర్వేదోత్పత్తి.

ప్రాచీన గ్రంథకర్తల కాలము నెరుంగుటకు ప్రాచీనాయుర్వేద గ్రంథములలో నాధారము లేవియు గానరావుగాన, సరియైన కాలమును నిర్ధారణ చేయుటకు సాధ్యపడదు గాని, ఇతర ఖండవాసులు మంచిచెడుగులను గ్రహించలేక యుండి, అరణ్య మృగములతో పాటు సంచరించుచూ పచ్చిపదార్థములనే భక్షించుచు, అకులచే మానము కాపాడుకొను కాలమందు ఈచరక సుశ్రుతాది ఆయుర్వేదాది సమస్తగ్రంథ

లు ఈ భారత భూమియందు ప్రబల ప్రచారములో యున్నట్లు, యూరోపియామె దేశస్థు యావన్మంది విద్వాంసులు యేకగ్రీవముగా మొప్పుకొనిన విషయమైయున్నది.

ఇప్పటికి 5000 అయిదువేల సంవత్సరములకు పూర్వమే ఈ భారతఖండమందు ఆయుర్వేదాది సమస్తశాస్త్రములు అత్యున్నత దశయందుండి, ఈరాణా గ్రీసుదేశముల ద్వారా యూరపు ఖండమునకు కేగి యూరపు ఖండమందు కూడా వ్యాప్తిజెందిన టుల యూరోపియా విద్వాంసులగు, చేలీ స్లైసియరు మొదలగు వారిచే చెప్పబడెను.

భారతాయుర్వేదము అతిప్రాచీనోత్తమమైనది. అరేబియా, గ్రీసుదేశ వైద్యులు భారతాయుర్వేదము నుండియే గ్రహించిరి. అరేబియా, గ్రీసుదేశములందు, ఈనాటికి భారతాయుర్వేదమునకు సంబంధించిన ఓషధులే, శ్వాస, కాసాది వ్యాధులయందుపయోగించుచున్నారని ప్రథమ బంగాళానేవ డాక్టరును, యసైటిక్ మెడికల్ యండు ఫిజికల్ సొసైటి లండన్ బొంబాయి ప్రొఫెసర్. J. F. రాయల్ D. R. L. M. G. C. యనువారు వ్రాసియున్నారు.

భారతభూమి అతిపూర్వకాలమునందే, చికిత్స, జ్యోతిష, షట్దర్శనాది సమస్తవిషయములచే విరాజిల్లుచున్నది యూరపుదేశమున శారీరశాస్త్రము ప్రారంభము గాక పూర్వమే, శస్త్రచికిత్స, ఔషధచికిత్స, శారీరమాదిగా గలవిషయములు భరతఖండమందత్యున్నతిగా ప్రబలియున్నవని, సుప్రసిద్ధ సంస్కృత పండితుడును, కలకత్తా మెడికల్ సొసైటి ప్రసిడెంటును, పోర్టుసంస్కృత యూనివర్సిటీ కాలేజీ ప్రొఫెసరునగు, హోరేస్, హేమెన్, విల్సన్, M. A. F. R. S. గారువ్రాసియున్నారు.

ప్రపంచమందుగల చికిత్సలలో భారతాయుర్వేద చికిత్స అతిప్రాచీనోత్తమమైనదియు, ఇతరఖండ చికిత్సకుల కంటెకు భారతాయుర్వేదమే మార్గదర్శిగాన ఇతర ఖండవాసులందరు భారతాయుర్వేదమునకు ఋణపడి యున్నవారలని, సుప్రసిద్ధ డాక్టరు ఓయాజ్, యనువారు వ్రాసియున్నారు.

యయాతి కుమారులు పదభ్రష్టులుగ చేయబడి భరతఖండమునుండి వెడలించబడి అరేబియా వచ్చేరి మ్లేచ్ఛులలో కలసిపోవుటచే వారి సంతానములకు మిశ్రులనియు ఆదేశమునకు మిశ్రదేశమనియు నామములు గల్గెను. ఈ దేశమునకే (ఈకాలమందు ఈజిప్టు యను నామము వాడబడుచున్నది) యని రాయల్ ఏసియాటిక్ సొసైటీ రిపోర్టునందు సర్ విలియంజోన్సు వ్రాసియున్నారు. మరియు ఆయుర్వేదాది సమస్త విద్యలు ఆర్యావర్తమునుండి మిసర్ అనే ఈజిప్టుదేశమునకు ఈజిప్టు దేశమునుండి రోమ్అనే ఇటలీ దేశమునకు ఇటలీదేశమునుండి యూరపు ఖండమంతటను వ్యాపించినట్లు మేజర్ విల్ఫర్డు మొదలగు యూరపు విద్వాంసులు వ్రాసియున్నారు.



యూనానీ వైద్య గ్రంథములలో చరకాదిగ్రంథములలోని సూత్రములు, అరిష్టములు మొదలగునవి వ్రాయబడియున్నవి. మరియు సెరిపి యను అరబ్బీవైద్యుడు తనగ్రంథములో చరకసంహిత విషయమై పలుచోట్లను వ్రాయుచు చరకములోని విషయములనేకములు చేర్చుకొనియున్నాడు.

అల్‌రాసీ నామక అరబ్బీవైద్యుడు తనగ్రంథములో సింధుదేశ వాసియగు వాగ్భటుని విషయము వ్రాయుచు అందలి ఓషధీయోగములను తానుగ్రహించినట్లు వ్రాసియున్నాడు.

క్రీస్తుకు పూర్వము 327 సంవత్సర ప్రాంతకాలములో గ్రీసురాజగు అలగ్జాండరు భరతఖండముపై దండయాత్ర జేసినపుడు తనవెంటనుండు సైనికులు పంజాబు ప్రాంతములలో సర్పదంష్ట్రులచే మృత్యువు పాలగుచుండుటయు సేనలవెంటవచ్చిన యూనానీ వైద్యులవలన నివారణోపాయము గానక భరతఖండవైద్యుల నాశ్రయించి తద్బాధల నివర్తిజేయించి అనంతరము తనదేశీయులను కొందరిని ఆర్యావర్తనమునకు బంపియు భరతఖండ పండితోత్తములను తన దేశమునకు పిలిపించియు నాకవైద్యమందేగాక సమస్తవిద్యలు నభ్యసింపజేసినట్లు యూనానీ ఇతిహాసవేత్తయగు ఏరియన్ యనువారు వ్రాసియుండిరి.

ఆంగ్లేయవైద్యులు నేటివరకు సర్పవిష నివారణోపాయముల నాలోచించుచుండిరేగాని నివారణోపాయము లింతవరకు లభ్యముకాలేదు. భారతాయుర్వేద సుశ్రుతాది గ్రంథములందు పొందుపరుపబడియున్న అద్భుతవిష నివారణ అగదాది ఔషధములేగాక మనభారతవర్షీయ మూర్ఖవైద్యులుకూడా నేటివరకు ఎంతటి ఘోరవిషబాధనైనను క్షణకాలములో నివారణ జేయుటను జూచుచున్నారము.

క్రీస్తుశకము ౮ యెనిమిదవ శతాబ్దమునందు భరతఖండవైద్యులు, పండితులు బాగదాదు రాజసభలో యుండినటులను ఆయుర్వేదము; జ్యోతిషము మొదలగునవి అచ్చటివారలకు నేర్పినట్లును అయుబల్ నామక ప్రసిద్ధ అరబ్బీ గ్రంథమునందు చెప్పబడియున్నది.

ఆదిమకావ్యమని ప్రఖ్యాతిజెందిన రామాయణమందలి రామ రావణయుద్ధమునందు సేనలవెంటవెళ్ళిన వైద్యశిఖామణియగు సుషేణుడు బ్రహ్మాస్త్రహతులై నిశ్చేష్టులై పడియున్న వానరులను రావణునిచే మూర్ఛనొందిన లక్ష్మణుని, విశల్యకరణి, సంధానకరణి, సంజీవకరణి మొదలగు యోషధుల నుపయోగించి ఆరోగ్యవంతులజేసియుండెను.

వైదిక ఇతిహాస కాలములలోనేగాక ధారానగరాధీశుడగు భోజరాజుకాలమందు భోజరాజునకు గలిగిన శిరోబాధ నివారణకు సమ్మోహనమను యోషధ ఘ్రాణముచే మూర్ఛనొందించి కపాలచ్ఛేదమొనర్చి మస్తిష్కమందలి దోషమును తొలగించి కపాలమునుజోడించి సీవనకర్మచేసూర్చి సంజీవనౌషధముచే వ్యక్తునిజేసిన

ట్లు కానుపించుచున్నది. దీనివలన ఈభారతఖండమందు హిందూరాజుల పరిపాలనాంతమునకు ఆయుర్వేదీయ శల్యచికిత్సాది సమస్తకర్మలు యున్నతదశయందుండకున్నను నశించక యేవిధమైన యునికియున్నవి.

ప్రకృతకాలమునందు యూరోపియను వైద్యులచే వాడబడుచున్న క్లోరోఫారమను నది సమ్మోహనౌషధము గ్రంథస్థమైనను సంజీవనౌషధము మాత్రము నామావశిష్టమనక తప్పదు.

ఇట్లు వైదికకాలమునుండి శుక్లపక్ష చంద్రునిరీతి ఈభారతభూమియందు క్రమక్రమాభివృద్ధిని జెంది ఘోరవ్యాధులచే అంధకార బంధుర ఘోరారణ్యములో బడియుండు ఇతరఖండవాసులకు పున్నమచంద్రునివలె మార్గదర్శియై కష్టములనుతొలగించిన భారతాయుర్వేదశాస్త్రము సమస్త చికిత్సా శాస్త్రములలో శిరోరత్నమనిచెప్పుటలో అతిశయోక్తిగానేరదు.

స్థావరజంగ మాత్మకమగు ఈభూమిని చుట్టియున్న సాగరము సకలరత్నాది భాగ్యములచే ఎట్లునిండియున్నదో అట్లనే మనభారతాయుర్వేదము శారీర మానసికాది సమస్తబాధల నణచి సుఖమునిచ్చునట్టి పరిపూర్ణ రోగౌషధి ద్రవ్యగుణ రత్న సముదాయముతో నిండి ఐహికాముష్మిక సుఖములనొసగు భాండాగారమైయున్నది. ఏలయనిన మనప్రాచీనాయుర్వేద తంత్రనిర్మాతలగు మహాఋషులు భూత, భవిష్యద్వర్తమానములనెరిగిన స్థిరచిత్తులుగాన సాధారణ రహితమైన విచారణచేకనుగొని వ్రాసిరి.

## క్షీణదశ.

శుక్లపక్ష, కృష్ణపక్షముల యందు చంద్రుడు వృద్ధి క్షీణముల నెట్లుపొందుచుండునో యట్లే నొకమండలమునకుగాని, ఒకదేశమునకుగాని, యొకసంఘమునకుగాని వృద్ధిక్షయములు స్వభావ కాలాధీనములుగాన అట్టి అగ్రస్థానమును, పొందియున్న భారతాయుర్వేదము భారతయుద్ధమునందు ప్రాజ్ఞులందరు యేకకాలమందు రణనిహతులగుట, జైన, బౌద్ధమతఖండనలయందు జైన, బౌద్ధమతస్థుల పుస్తక భాండాగారముల హుతాశనునకు వశపరచుట రాజులు తమలో తాముకలహించి యెడతెగని దాడులవలన సంక్షుభితమై నష్టమొందుట మొదలగు హేతువులచే ఆయుర్వేదాది కళలు వృద్ధినొందుటకనువుగాక యుండుటయేగాక గ్రంథములుకూడానశించి కృష్ణపక్ష చంద్రునిభాతి క్షీణించజొచ్చెను.

అనంతరము మహమ్మదీయులదాడులు భారతవర్షముమీద ప్రారంభమాది వారిహస్తగతమైన పుస్తకములనన్నింటిని అగ్నిహోత్రునికాహుతియొసగుట యమునానది మొదలగు నదీపాతములొనర్చుట మొదలగు కార్యములచే పూర్తిగకృశించి అమావసనాటికేయి గతియయ్యెను. మహమ్మదీయులాక్రమించినవెనుక యూనానీవైద్యమిందు



వ్యాపింపజేయజొచ్చిరి. ఆయుర్వేదగ్రంథములు నశించినను అనుభవముగా కంఠస్థము చేసిన వైద్యులు వైద్యముచేయుటయు మరియొకరికి నేర్పుటకు అధికారదౌర్జన్యమువలన వీలుగాక అదివారితో నశించి ఆయుర్వేదీయ, శల్య, శాలాక్యాది తంత్రనామములుగాని రసతంత్ర, రస, రసేంద్రాది చికిత్సావిషయముగాని మరుగుపడి దట్టముగా ఘోరమేఘములతో ఆవరించియుండు అమావసనాటిరాత్రిలాగు అంధకారబంధురమై విద్యాశూన్యమయ్యెను. ఎంతదట్టమగు మేఘపటలము ఆవరించినను ఏమూలనో నొకానొక సమయమందైనను. యొకనక్షత్రము పొడగట్టక మానదు, అట్లే ఏమూలనో ఒకచోట భావమిశ్రునివంటి ప్రతిభాశాలి నక్షత్రమువలె వెలుగొందుచు, ఆయుర్వేదాది కళలకు ప్రళయ మాసన్నమైనదని తోచకుండునట్లు జేయుచుండెను.

## వర్తమానస్థితి.

శుక్లపక్షము జనినవెనుక, కృష్ణపక్ష మెట్లువచ్చినదో, తిరిగి శుక్లపక్ష మట్లే రాక మానదుగదా, భరతఖండమందు ఆంగ్లేయుల దొరతనము ప్రారంభము కాగానే పాఠశాలల నెలకొల్పి, దేశభాషలను, ఆంగ్లభాషను కూడా నేర్పుటకు ప్రారంభించి, ఉత్తీర్ణులకు ఉద్యోగములివ్వ నారంభించిరి. ఉద్యోగాపేక్షచే పట్టపరీక్షకై గాకూడా భారతీయులు చదువ నారంభించి చరిత్ర జ్ఞానమువలన, భారతదేశాన్నత్యమును ఇచ్చటి ఆయుర్వేదాది కళలయందలి ఉత్కృష్టతను గ్రహించి, విద్యార్థులు, ధనాధికులు వ్యయప్రయాసల కోర్చి ఆయుర్వేదాది సమస్త గ్రంథరాజములను, వెతకి కనుగొనుట కారంభించిరి, మహమ్మదీయులకు మార్గముగాని ఏమూలనో యుండి మహమ్మదీయుల హస్తగతములు గాకయుండినవి కొన్ని, మహమ్మదీయులకు ఝడిసి భూపాతము చేయగా, చెదలతినగా మిగిలినవి కొన్ని ఈప్రకారము యేమూలనలియెద్దనో యున్న గ్రంథములను కూడా రొక్కమిచ్చికొని, ఆంగ్లేయులచే నెలకొల్పిన ముద్రణయంత్రములయందు ముద్రింపించి ప్రకటించుట మొదలిడిరి. ఆవరించిన మేఘములు తొలగిన వెంటనే నక్షత్రములు వెడలి ప్రకాశించురీతి ప్రథమున ఉత్తర హిందూస్థానమునకు జెందిన, పంజాబు వారణాసి, వంగదేశ ప్రాంతములందు, సర్వతంత్ర విశారదులును, చరక చతురాననులని విఖ్యాతి బొందిన శ్రీ గంగాధరకవిరాజుగారు, మహామహోపాధ్యాయ కవిరాజ ద్వారకనాథసేన్, రాజేంద్ర కవిరాజ, మహామహోపాధ్యాయ జ్వాలాపతిమిశ్ర, శ్రీకృష్ణలాలు, మురళీధరశర్మ, పండితరవిదత్తజి, లాలాసాలిగ్రామజీ, రామప్రసాద మొదలగు పండితోత్తములు బైలువెడలి, సంస్కృత వ్యాఖ్యలు, భాషావ్యాఖ్యలు లెక్కకు మిక్కుటమగు గ్రంథములకు వ్రాయుటయే గాక, కేవల భాషాగ్రంథములు, సర్వతంత్ర సంకలిత గ్రంథములు వ్రాసి దేశీయుల కందజేసి ప్రకాశించజొచ్చిరి. మరియు ఆంధ్రకర్ణాటాది దేశభాషలలో కూడా వ్యా[illegible] ఖ్యలు మొదలగునవి వ్రాయబడి ప్రచురణ కాబడినవి, లక్ష్మీపుత్రులు, విద్యాభిమా[illegible] నులు నగు ఖేమరాజు శ్రీకృష్ణదాసువంటి యుదారశీలులు, ధనమొసగి గ్రం[illegible]

గాని, పండిత శ్రేష్ఠులకు ధనమొసగి, పరిశీలన చేయించి వ్యాఖ్యలు వ్రాయించి, ముద్రాయంత్రముల నెలకొల్పి అచ్చొత్తించి ప్రకటించి శుక్లపక్ష సంవర్ధించినట్లుగా వ్యాపింప జేయసాగిరి.

వంగరాజ్యము బొంబాయి రాజ్యముల యందు ఆయుర్వేద పాఠశాలల నెలకొల్పి, లక్ష్య లక్షణములతో బోధింపజొచ్చిరి. అంతట అఖండము లందంతటను అచ్చటచ్చట పాఠశాలలు నెలకొల్పబడి శాఖోపశాఖలుగా వృద్ధిగాంచెను.

అనంతరము చెన్నపురియందు శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానములు, ఆయుర్వేద వైద్యశాలను, ఆయుర్వేద పాఠశాలను నెలకొలిపి, అన్యదేశ విద్యార్థులకు విద్యార్థి వేతనములిచ్చి విద్యగరపజొచ్చిరి, మరియు కేరళదేశము, కర్ణాటదేశము, ఆంధ్రదేశము మొదలగు భాషాప్రయుక్త రాష్ట్రములందు కూడా పాఠశాలలు నెలకొల్పి, విద్య నభ్యసింపజేసి యుత్తీర్ణులగు వారలకు యోగ్యతా పత్రములను, పతకములను, ఇచ్చి ప్రోత్సహించ మొదలిడిరి.

ఆయుర్వేదాభివృద్ధికనువగు పద్ధతుల నేర్పరచుటకు అఖిల భారతాయుర్వేద మండలి నొకదాని నేర్పరచి ప్రతిసంవత్సరము నొకప్రాంత మందందరు సమావేశమై తగు యేర్పాట్లు చేయుచుండి, అనంతరము భాషాప్రయుక్తరాష్ట్ర విభజనజేసి, ఉప మండలముల నేర్పాటుజేసిరి. అందు ఆంధ్రాయుర్వేద మండలివారి వలన ప్రతివత్సరములో మూడు మాసముల కొక సంస్థచొప్పున, ఆంధ్రాయుర్వేద మండలి సమ్మేళనము, ఓషధిప్రస్థానము, విద్యార్థుల పరీక్షలు, పరిషత్సభా సమావేశము, ఈప్రకారము జరుగుచు, శుక్లపక్ష చంద్రుని లీల దినదినాభివృద్ధి నొందుచున్నది. మరియు దొరతనమువారిచే గవర్నమెంటు స్కూలు ఆఫ్ ఇండియన్ మెడిసిన్ యను నామముతో ఆయుర్వేద, యూనాని, సిద్ధ, ఈమూడింటి వేరువేరు భాగములతో ఆంగ్ల వైద్యము శస్త్రాదిది సమస్తకళలతో కూడా చేర్చిన పాఠశాలను నెలకొలిపి విద్యగరపించుచున్నారు.

## దేశభేదప్రకృతి.

ఈ భూమండలమందలి సమస్తఖండముల ప్రకృతి సమానగా యుండునా, భిన్నముగా యుండునా యను, విషయము తెలుసుకొనుట అవసరము, భిన్నములుగా యుండును గాని, సమానమెప్పుడును గానేరదు.

ఈ భూమి సూర్యుని చుట్టివచ్చు యునికినిబట్టి శీతోష్ణములు, అయనములు ఋతువులు, త్రిదోష సంచయ ప్రకోప శమనములు, ఆహార విహారములు, బలసౌష్ఠవములు, ఆరోగ్యానారోగ్యములు గలుగుచుండును. ఆసేతు హిమాలయ పర్యంతము మాత్రముగల మన భరతఖండమును గూర్చి ఆయుర్వేద వేత్తలగు మహాఋషులు, ఋతుభేదములు, ఋతువులకు మాసభేదము లిట్లు చెప్పియున్నారు.



శ్లో॥ గంగాయా దక్షిణేదేశే వృష్టిర్బహుల భావతః। ఋతౌమునిభి రాఖ్యాతౌ
ప్రావృడ్వర్షాభి ధావృతూ। తస్యాప ఉత్తరే దేశే హిమప్రచుర భావతః।
ఏతా ఋతూసమాఖ్యాతౌ హేమంత శిశిరావృతూ।

గంగానదికి దక్షిణముగా నుండుదేశములో వర్ష మధిక కాలము కురియుచుండగాన, దక్షిణదేశమునకు ప్రావృట్, వర్ష ఋతువులు రెండును ఋషులచేతను చెప్పబడినవి. గంగకు ఉత్తరముగా యుండు దేశమునందు శీతమధికకాల ముండునుగాన, ఉత్తర దేశమునకు హేమంత, శిశిరఋతువులు రెండు చెప్పబడినవి.

గంగానదికి దక్షిణముగా నుండు దేశమునకు ప్రావృట్ ఋతువుచేర్చి శిశిర ఋతువును తీసివైచిన ఆరు ఋతువులే గలవనియు, మన భరతఖండమందట సామాన్య వాడుకలో శిశిరఋతువుతో చేరియున్న ఆరుఋతువులు, ఉత్తరదేశమున కనియు తేటపడినది ఋతువు లెట్లున్న నేమియనిన, త్రిదోషముల, సంచయ, ప్రకోప, శమనములు, ఋతువుల ననుసరించి యుండునుగాన, ఆరోగ్యరక్షకు ఋతు నియమముల నెరిగి ఆహార విహారాదులు సలుపు టవసరము, ఋతు చర్యాదులు, వెంకటాద్రీయ నిఘంటు ఉత్తరఖండస్థ దేశకాలాది వర్గులో గనదగును.

శ్రౌతీయ ఋతువులగు వసంతాది, శిశిర పర్యంతముగల ఆరుఋతువులకు మేషాది మీనపర్యంతము వఱకు యొకయొక ఋతువునకు రెండు సంక్రమణముల చొప్పున మనవాడుకలో యున్నవి, చరక సుశ్రుతాది గ్రంధము లన్నిటియందు చెప్పబడినవి. గాని, ఈవిభాగము మన వాడుకలో యున్న దక్షిణాయన, ఉత్తరాయణములకు సరిపోవుటలేదు, యేలననగా, వర్ష, శరత్, హేమంతఋతువులు దక్షిణాయన మనియు, శిశిర, వసంత, గ్రీష్మఋతువులు ఉత్తరాయణ మనియు చెప్పబడినది. మనవాడుకలో కర్కట సంక్రమణ ప్రవేశకాలమే దక్షిణాయన ప్రారంభముగను, మకరసంక్రమణ ప్రవేశకాలమే ఉత్తరాయణ ప్రారంభముగను, జరుగుచున్నది. పై ఋతు విభాగమును బట్టి, మిథున, కర్కటములు, గ్రీష్మఋతువై యున్నది. గ్రీష్మఋతువుయొక్క మధ్యమునందే దక్షిణాయన ప్రారంభమున్ను, ధను, మకర సంక్రమణములతో చేరిన హేమంతఋతు మధ్యమగు మకర సంక్రాంతి ప్రారంభమునందే ఉత్తరాయణ ప్రారంభమున్ను, జరుగుచున్నటుల ఆచారములో యున్నది. గాన, పై అయనఋతు విభాగమునకు సరిపోవుటలేదు.

సుశ్రుతాచార్యుచే చేయబడిన ప్రావృట్ ఋతువుతోచేరిన దాక్షిణాత్యఋతు విభాగమగు వసంత, గ్రీష్మ, ప్రావృట్, వర్ష, శరత్, హేమంతములను ఆరుఋతువులకు మీనసంక్రమణాది కుంభసంక్రమణాంతమువఱకు యొకయొక ఋతువునకు రెండు మాసములవంతున చెప్పబడినది. ఈవిభాగమువలన కర్కట సింహములు ప్రావృట్ఋతువగుచున్నదిగాన దక్షిణాయన ప్రారంభము గ్రీష్మఋతువు మధ్యకాలమునగాక ప్రావృడృతు ప్రవేశకాలమున యగుచున్నదిగాన ప్రావృట్, వర్ష, శరదృతువు

కూడు దక్షిణాయనము కావలసివచ్చినది. మరియు, కుంభసంక్రాంతులకు జెందిన హేమంతఋతువు ఉత్తరాయణమగుచున్నది. ఋతు ప్రకృతి గుణముల ననుసరించి హేమంతఋతువు దక్షిణాయనమే గావలయునుగాని ఉత్తరాయణముగాజాలదు. ప్రావృట్ఋతువుయొక్క ప్రకృతిగుణముననుసరించి యుత్తరాయణమేగావలయునుగాని దక్షిణాయన మెన్నడును గాజాలదుగాన వర్ష, శరత్, హేమంత ఋతువులు దక్షిణాయనము. వసంత గ్రీష్మ, ప్రావృట్ఋతువులు ఉత్తరాయణము. ఈఋతు విభాగములెట్లు మార్పు జెందినవో అటులనే అయనములుకూడా మార్పుజెందుట స్వభావముగాన వర్షఋతు ప్రారంభమగు కన్యాసంక్రమణ ప్రారంభమే దక్షిణాయన ప్రారంభమున్ను వసంతఋతు ప్రారంభమగు మీనసంక్రమణప్రారంభమే ఉత్తరాయణ ప్రారంభమున్నుయగుచున్నది. ఈవిభాగమునాగపూరు ప్రాంతములకు సరిపోవచ్చును.

భావప్రకాశయందలి ఋతువిభాగము ప్రావృట్ఋతువుతో కూడిన అరుఋతువులకలకై కుంభ, మీన సంక్రమణములే వసంతఋతువుగను ధనుర్మకర సంక్రమణములు హేమంతఋతువుగను చెప్పబడినది. ఈవిభాగములనుబట్టి సింహ, కన్యా సంక్రమణములు వర్ష ఋతువగుచున్నవి, వర్షఋతుప్రారంభమగు సింహ సంక్రమణ ప్రవేశమే దక్షిణాయన ప్రారంభమున్న వసంతఋతు ప్రారంభ కుంభ సంక్రమణ ప్రవేశమే ఉత్తరాయణ ప్రారంభమున్న యగుచున్నవి. ఈవిభాగముగాని పైసుశ్రుతుని విభాగముగాని మనప్రాంతముల ప్రకృతి కనుగుణముగాయున్నది. మాఘ, ఫాల్గుణ మాసములు వసంతఋతువగుచున్నది. వసంతఋతువనగా చెట్లుచిగిర్చి పుష్పించుకాలము. మన దేశమునందు మాఘఫాల్గుణ మాసములలోనే మామిడిచెట్లు, వేపచెట్లు, దిరిశనచెట్లు, వెలగచెట్లు మొదలగు వృక్షములు అరణ్యముల యందలి సమస్తవృక్షములు చిగిర్చి పుష్పించుటను చూచుచున్నారముగాన దేశమునుబట్టి ఋతువులు. ఋతువులనుబట్టి అయనములు మార్పుగాయుండి త్రిదోష సంచయ, ప్రకోప, శమనములు వానిననుసరించి యుండునని స్పష్టపడుచున్నది.

మనవారికలోనుండు ధర్మశాస్త్రములు మొదలగు సమస్త ఆచారవ్యవహార గ్రంథములు జౌత్తరీయులచే జెప్పబడినవి. మనము వాటిననుసరించియే సమస్తకర్మలను జరుపుకొనుచు సంకల్పాది సమస్తవిషయములు వానిననుసరించియే చెప్పుకొనుచున్నాముగాని దేశభేదమువలన ప్రకృతికాలభేదములు గలవనుసంగతియే గనుగొనకున్నాము.

ఇంతగొప్ప విస్తీర్ణముగల భూమండలములో నొకచిన్నభాగమైన ఆసేతుహిమాచల పర్యంతము మాత్రముగల ఈభరతఖండములోనే కాలమునకట్టి మార్పుగలిగియుండి ఆహారములు మొదలగు వానిలోకూడా అట్టిభేదము నొందియున్నది. మరియు జౌత్తరీయమునగు ఆత్రేయ సాంప్రదాయమునకు జెందిన చరకాది ఆయుర్వేద గ్రంథములలో సారాయిలు చేయుపద్ధతులు వానియుపయోగ గుణములు. పశు, ప



క్షి, మత్స్య మాంసగుణములు పథ్యములయుపయోగాదులు అధికముగా జెప్పబడియున్నవి. దాక్షిణాత్యమగు అగస్త్య సాంప్రదాయ రసతంత్ర గ్రంథములందు సారాయిలమాటగాని మాంసాహారవిషయముగాని చెప్పబడియుండలేదు. ఇందుమరొక్క విషయము గ్రహించవలసినది యేమనగా ఉత్తరదేశమందు శీతమధికముగాయుండి శిశిరఋతువుతో గూడినదిగాన అచ్చటిమానవులు హేమంత, శిశిరఋతువుల నాల్గుమాసములు పూర్ణబలులుగాను శరత్ వసంతఋతువుల నాల్గుమాసములు మధ్యబలులుగాను గ్రీష్మ, వర్ష ఋతువుల నాల్గుమాసములు అల్పబలులుగాను సమానప్రకృతిగలిగి విశేషజఠరముగలిగి యుందురు. గాన పిష్ట మాషాదిసంబంధములగు గురుతరాహారములు మాంసక్షీరాది మధురపదార్థములు భక్షణచేయవలసి వచ్చుటచేతను, అధికబలము ఆరోగ్యముగలిగి బలమునకు ప్రధానమైన శ్లేష్మవృద్ధి జెందియుండునుగాన అవసరమగునప్పుడు శ్లేష్మహరముగ నుపయోగించుటకు సద్యః కఫహరశక్తిగల సారాయిల ఉపయోగము చెప్పబడినది.

దాక్షిణాత్య విభాగ ఋతు ప్రకృతులనుబట్టి హేమంతఋతువు రెండుమాసములు మాత్రము పూర్ణబలులుగాను, వసంత శరదృతువుల నాల్గుమాసములు మధ్యమబలులుగాను, గ్రీష్మప్రావృట్ వర్షఋతువుల ఆరుమాసములు అల్పబలులుగాను మానవులుండుట తటస్థించునుగాన ఈప్రకృతి వ్యతిరేకమువలన అల్పబలము అనారోగ్యముతోకూడి జఠరమతిస్వల్పముగాయుండి పూర్ణబలమునిచ్చు శ్లేష్మముశోషించియుండునుగాన తేజోవంతములగుసారాయిలు మొదలగునవిగాని గురుతరాహారములగు మత్స్యమాంసాదులు చెప్పక ఉపయోగమునందు అన్నము, చారు, గంజిమొదలగు లఘుఆహారములు మాత్రమే చెప్పబడినవి. ఇంతియేల దక్షిణప్రాంతమగు ట్రావన్కూరు మొదలగు భాగములందు ఉడకబెట్టి తయారుచేసిన ఉప్పుడుబియ్యము వినావచ్చిబియ్యము ప్రాతనైనను ఎవ్వరుభక్షించరు.

దేశప్రకృతి ననుసరించియే అచ్చట యుత్పన్నమగు యోషధుల శక్తి కూడాయుండును. అతిబృంహణములగు ఖర్జూర, అక్రోటు, బాదాము పిస్తా మొదలగు పదార్థములు ఉత్తరభాగమైన హిమాలయ ప్రాంతములనే యుత్పన్న మగుచున్నవి. అప్రాంతపు కాబూలు మొదలగు దేశముల మానవుల బలము దేహసౌష్టవము ఆహారపుష్టియంత అధికమో నుడువనవసరములేదు. దక్షిణదేశమందుత్పన్నమగు మిరియాలు, యాలకులు, ఆకుపత్రి, దాల్చిని మొదలగు పదార్థములన్నియు సామాన్యముగా కర్షణపదార్థములే యైయున్నవి. మనుజుల ఆహారము, ఉప్పుడుబియ్యపన్నము, సాంబారు, రసము మొదలగు ద్రవపదార్థములే కూరలుగాన దేశప్రకృతి ననుసరించి మనుజుని జఠరముండును. దానిననుసరించియే ఆహారాదులు, చికిత్సలు, పూర్వఋషులు సిద్ధులు మొదలగు మహాపురుషులచే నియమించబడినవి. మరియు సమానప్రకృ బలసౌష్టవములుగల ఉత్తరభూమిని దేవభూమి, పుణ్యభూమి యనియు ప్రకృతి

అభ్యాసమువలన అల్పబలము, అనారోగ్యముగలిగించు వింధ్య దక్షిణమునకు రాక్షస భూమి, పాపభూమి యనియు పురాణాదులలో బహుశః వీని చెప్పబడినదిగాని మరియొక హేతువువలన కాదు.

ప్రపంచములో కొద్దిభాగమగు ఈభరతఖండమునందే ఇట్టి ప్రకృతి వ్యత్యాసములు కనుపించుచుండ వేలమైళ్ళ దూరముగాయున్న యూరపుఖండము మొదలగు వాని సంగతిచెప్పనేల ఈభరతఖండమంతటను ఋతువులు ఆరుగలిగియుండి మాసభేదములు మాత్రము గలిగియున్నంతమాత్రమున వింధ్యోత్తరవాసులకు దాక్షిణాత్యులకు ఆహార విహార బలసౌష్ఠవాదులయందు హస్తిమశకాంతరము వారగనుపించుచుండ నాలుగు ఋతువులుగల యూరపుచికిత్సా పథ్యాదులు మనకెట్లు ఆరోగ్యము నివ్వగలవో యూహించుటకేవి గాకయున్నది.

శల్యతంత్రము, శాలాక్య తంత్రములకుజెందిన ఛేదన, భేదనాదికర్మలు, క్షార, నస్య, ఉపనాహాదికర్మలు శరీరమునకు సంబంధములేమిగాన యేఖండసాంప్రదాయమునమనుసరించినవియైనను దేశభేద ప్రకృతి భేదముల వ్యత్యాసము లేవియు గలుగనేరవు. శారీర, మానసికాది వ్యాధుల సంబంధమగు కాయచికిత్సకు దీర్ఘాయు రారోగ్యములనొసగు రసాయనతంత్రమునకు సద్యశ్శక్తి వృద్ధిదాయకమగు వాజీకరణ తంత్రమునకు కేవల అవుషధ సేవనమే ముఖ్యముగాన యేదేశచికిత్స ఔషధములు అద్దేశీయుల కారోగ్యదాయకములని నెరుగవలయును. వృద్ధవాగ్భటుని వాక్యము భావప్రకాశయందు ఇట్లుచెప్పబడినది.

శ్లో॥ యస్యదేశస్య యోజంతు స్తజ్జం తస్యౌషధం హితం।
దేశాదన్యత్రవసత స్తత్తుల్య గుణమౌషధం॥

యేదేశమందుండు మనుజునకు ఆదేశమందుత్పన్నమైన యౌషధులే హితకరమైనవి. తనదేశమునువిడచి యితరదేశమునకువెళ్లుట తటస్థించినప్పుడు తనదేశమునందలి పదార్థమునకు సమమగు అచ్చటి యౌషధి హితవునుగలిగించును.

అనగా యేదేశమందుజన్మించి నివాసమైనవ్వానికి వానికి ఆదేశమందుత్పన్నమైన ఆహారాది పదార్థములు, చికిత్సలు మొదలగునవి హితమైనవనియు ఇతరదేశమునకు వెళ్లుట తటస్థించినప్పుడు తనదేశమందుత్పన్నమై తనకభ్యాసములో నుండు పదార్థమునకు సమానముగా నుండునవి యనగా ఉష్ణ, లేకశీతవీర్యములు మరియు లఘు, లేకగురుగుణములు గలపదార్థములు మేలును గలిగించునని యభిప్రాయము. ఎట్లన యూరపు మొదలగు ఇతరఖండములకువెళ్లుట తటస్థించినప్పుడు శీతలదేశమువలన అచ్చటివారల కభ్యాసముగల సారాయిలు మొదలగునవి ఈవెళ్లినవారలు పుచ్చుకొనిన మత్తు మొదలగు వికారములు గలిగి అస్వస్థతగలుగుటయు ఆదేశవాసుల ప్రకృతికనుకూలమగు అతిగురుతరాహారములను భక్షించిన అజీర్ణవ్యాధులుగలిగి బాధనొందుట



యు గలుగుననియు చికిత్సయందుకూడా ఆదేశప్రకృతికనుకూలమగు అతిశీతోష్ణములగు ఆల్కహాలు, క్షారములు మొదలగు వానితోకూడిన ఔషధములే విశేషముగా యుండునుగాన తాత్కాలికశమనముగా తోచినను యోగ్యగుణము నివ్వలేక యుండుట ప్రకృతిసిద్ధమనియు యెంచవలయును.

వర్తమాన సమయమందు, ఆయుర్వేద శాస్త్ర నిపుణులకు శల్య, శాలాక్య తంత్రముల సంబంధమగు ఛేదన భేదనాది కర్మలు; అభ్యాసమునందు లేకలోపించిపోయినవి, ఛేదనభేదనాది కర్మలను, ప్రసూతి విషయములను, శారీర విషయమును, శ్వాస కోశాదులలోని దోషములు నెరుంగుట కుపయోగించు నాడీయంత్రములు, మొదలగు వాని యుపయోగాదులు, లక్ష్య లక్షణములతో ఆంగ్లవైద్య నిపుణులవలన నభ్యసించిన, ఈమధ్య కాలములో ఆయుర్వేదమునకు గలిగిన లోపము పాయును. మరియు నూతనముగా ఆంగ్లవైద్యులచే కనుగొనబడిన, క్వైనా మొదలగు యౌషధులుకూడా గ్రహించి, తేజోవంతములగు, ఆల్కహాలు, క్షారములు చేరకుండా మన ప్రకృతి కనుకూలమగునట్లు ఆయుర్వేద పద్ధతి ననుసరించి, ఆయౌషధుల పిత్తాదిదోషములు తొలగునట్లు శుద్ధులు మొదలైనవిచేసి యుపయోగించిన, ఆయుర్వేదము నన్యవన్నెబెట్టిన వారగుదురుగాని, మరొకదానినుండి గ్రహించిన లోపమువాటిల్లదు.

నిఘంటుజ్ఞాన మవసరము.

శ్లో॥ నిఘంటునా వినా వైద్యో విద్వాన్ వ్యాకరణంవినా। అనభ్యాసేన ధానుష్కస్త్రయో హాస్యస్య భాజనం॥ వైద్యేన పూర్వం జ్ఞాతవ్యా ద్రవ్యా నామగుణా గుణాః। తదాయత్తం హి భైషజ్యం యజ్ఞానేస్యా క్రియాక్రమః॥

పదార్థముల నామగుణాదులను దెలుపునట్టి నిఘంటుజ్ఞానము లేని వైద్యుడు, శబ్దశాస్త్రమగు వ్యాకరణము రానిపండితుడు, అభ్యాసము లేకుండా ధనస్సును బట్టి బాణప్రయోగము చేయువాడు, ఈముగ్గురు పరిహాసమునకు పాత్రులగుదురు. గాన, ప్రథమమున వైద్యుడు ద్రవ్యములయొక్క నామరూప గుణదోషాదుల నెరిగి యుండవలెను. పిలనిసగా, సమస్తౌషధములు పదార్థములతో కూడినవిగా యుండును. బుద్ధినాశ్రయించి సమస్తకార్యములు జరుగుచుండును, గాననిఘంటు జ్ఞానమవసరము.

ఇట్టి అవసరమగు నిఘంటు జ్ఞానమెట్లుండుట తటస్థించినదన, ద్రవ్యముల యొక్క గుణములు గ్రంథములయందు నామరూప లక్షణాదులు, యూనాది, యెరుకల, కోయ, మాల, మాదిగలయందునను యుండి పోయినవి. నొకవైద్యుడొక యౌషధమును చేయవలసి వచ్చినప్పుడు, యేయూనాదినో పిలచి కలిగొట్టు మొదలగు కొన్నిమూలికలను తెచ్చి ఇమ్మని చెప్పును. అంతట కొన్ని వేరులు, చెక్కలు మొదలగునవి తెచ్చియిచ్చును, వానితో అవుషధమును తయారుచేయును, ఆఔషధము, అమృత తుల్యమైనదో, విషతుల్యమైనదో పుచ్చుకొనినవాని అదృష్టమును బట్టి గ్రహించవల

సదేశాని, అప్రమథము చేసిన వైద్యులు గ్రహింప వీలుగలుగదు, ఇది పలుచోట్ల జరుగుచుండుటను బట్టి సవరించు కొనుటకు వ్రాసితినిగాని, పరిహసించుటకని యెంచ కుండుటకు వేడుచున్నాను.

ఈ లోపమును సవరించుటకే ఆంధ్రాయుర్వేద మండలివారు యోషధి ప్రస్తావనమను నొక సంస్థనెలకొల్పి సంవత్సరమున కొకమారు చొప్పున కొండపల్లి, నూజవీడు, రాజమహేంద్రవరము, ఈ మూడుచోట్లను మూడు ప్రస్థానములు సలిపి, సమావేశమైన వైద్యులందరు గూడి యోషధాదుల నామరూపాదులను తెలుసుకొని నిర్ధారణ చేయుచున్నారు. మరియు గంజాంమండల వాసులుకూడా ఆప్రాంతముల యందు రెండు ప్రస్థానములను జరిపిరి. ఆయుర్వేదోన్నతికి గాను, వృద్ధి పొందవలసిన అంగములలో ఇది ముఖ్యమైనది.

మరియు మురారాజాభాను వాస్తవ్యుడును, అలంకార, చంపు, ఔషధశబ్ద సాగరాది గ్రంథరచనా ప్రవీణుడును అనేక వైద్యగ్రంథ హిందీభాషాను వాదకర్తయు నగు వైశ్యకులోత్తములాలా సాలిగ్రామ మహాశయుడు లెక్కకు మిక్కుటమగు పూర్వ వస్తుగుణ నిఘంటువులను చరక సుశ్రుతాది ఆత్రేయ సాంప్రదాయ గ్రంథములను, రసరత్నాకరాది రసతంత్ర గ్రంథములను, మరియు శబ్దకోశములు మొదలగు లెక్కకు మిక్కుటమగు గ్రంథములను పరిశీలించి, సమస్తగ్రంథ సంకలితమును, నానాదేశ భాషానామ నిరూపణమును ఓషధి రూపాదులను జేర్చి సాలిగ్రామ నిఘంటు భూషణమను నిఘంటువును, హిందీ వ్యాఖ్యతో రచించి హిందీ భాషాప్రచార దేశముల యోషధి పరిజ్ఞాన లోపమును బాపి శాశ్వత యశస్కాముడయ్యెను గాని, యేహేతువు చేతనో జంగమవర్గము మాత్రము వ్రాయకమానెను.

పూర్వవస్తు గుణనిఘంటువు లన్నియు హరీతక్యాది వర్గ, గుడూచ్యాదివర్గ, చందనాదివర్గ, ప్రభదాదివర్గ, పుష్పవర్గ, శాకవర్గ, క్షీరవర్గ, దధివర్గ, మూత్రవర్గ, మాంసవర్గ, మొదలగు ముప్పది, నలుబది వర్గములుగా చెప్పబడియున్నవి. ఒకవృక్షము యొక్క యెన్ని అంగముల నుపయోగించిరో అన్ని వర్గలు జదివినగాని గ్రహించనలవి గాక యున్నది. మరియు నొకనిఘంటువులో హరీతక్యాది వర్గలో చెప్పిన యోషధి మరియొకనిఘంటువులో గుడూచ్యాది వర్గలోను, ఇంకొక నిఘంటువులో వటాదివర్గలోను, ఇట్లు భిన్న భిన్నములుగా జెప్పబడి యున్నవి. ఇట్లు నియమరహితముగా యుండుటనుబట్టి, సాముదాయ గుణములను కూడా చెప్పుట కనువుగాను పుష్ప, ఫల, క్షీరాది వర్గముల నేర్పరచి యుండుటచే నియమ మవసరము లేకుండా యిష్టము వచ్చినట్లేర్పరచిరి.

సాలిగ్రామ నిఘంటు భూషణము కూడా పూర్వనిఘంటువులరీతునే యిరువదిఅయిదు వర్గలుగా విభజించియున్నది. ఏవృక్షముయొక్క యెన్ని అంగముల నుపయోగించినది నిఘంటుసాకల్యముగా జదివినగాని తెలియకయున్నది.



నేను ఆయుర్వేద గ్రంథావలోకనచేయుచున్నపుడు సాలిగ్రామ నిఘంటువును జూచినప్పుడెల్లను ఆంధ్రమునకూడా ఇట్టినిఘంటువొకటి యుండిన ఆంధ్రాయుర్వేదమునకు వన్నెవచ్చునను సంకల్పము పొడముచుండెడిది. మరియు అప్పుడప్పుడు నామిత్రులు సాలిగ్రామనిఘంటువునకు తెలుగువ్యాఖ్యను వ్రాయుమని నాకాజ్ఞనిచ్చి నిర్బంధించుచు వచ్చిన సమయమున జగద్గురువులగు శ్రీస్వామి జి. యస్. వి. సరస్వతిగారు నాజ్ఞనిచ్చుటయు వారినాజ్ఞ నుల్లంఘించలేక నాశక్తి సమర్థతలను విచారించుకొనక నే నిఘంటు నిర్మాణమున కియ్యకొంటినిగాని సాంసారిక బాధలవలన పూరించుటకనువుగాక దరిగానక యున్నసమయమందు దీనరక్షాబద్ధకంకణులును, ఆశ్రితజనపోషకులునగు కోటపాడుయెస్టేటు ప్రభుశిఖామణి శ్రీసింహాద్రిఅప్పారాయ ప్రభువరేణ్యులు నన్నాదరించి బాధలుడిపి నిఘంటు పూరణ శాజ్ఞనొసగ అమితోత్సాహినై నిర్మాణమునకుగడగి పూర్వవర్గలతో వ్రాసిన్ని యేవృక్షముయొక్క యెన్నిఅంగముల నుపయోగించినది గ్రహించుటకు పూర్వపు యిబ్బందియే కలిగించునను తలంపుతో ఆయుర్వేదవేత్తలు పదార్థములన్నింటిని ఉద్భిజ్జములు, పార్థివములు జంగమములుయను మూడు విభాగములుగానేర్పరచియుండిరి. ఆవిభాగముల ననుసరించిన మూడువర్గలును మరియు ఉద్భిజ్జములు మొదలగు మూటిలో చేర్చుట కనువుగాని మధువర్గ, వారివర్గ రెంటితో చేర్చిన అయిదు వర్గలలో నామగుణ రూపాది సకలవిషయములను యుచితరీతిని చరకము, సుశ్రుతము, హారీత, వాగ్భటము, రసార్ణవము, రసేంద్రసార సంగ్రహము, రసరత్నసముచ్చయము, రసరత్నాకరము, రసేంద్రచింతామణి, రసహృదయతంత్రము, అయుర్వేదప్రకాశ, కామరత్నము, అర్కప్రకాశ, బసవరాజీయము, వైద్యచింతామణి, భావప్రకాశాది చికిత్సతోకూడిన గ్రంథములు. రాజనిఘంటు, మదనపాలనిఘంటు, భావప్రకాశనిఘంటు, ద్రవ్యగుణనిఘంటు, రాజవల్లభనిఘంటు, సాలిగ్రామనిఘంటుభూషణ, సర్వౌషధిగుణకల్పము, ధన్వంతరినిఘంటు. గుణపాఠమాదిగాగల వస్తుగుణనిఘంటువులు అమరము, శబ్దార్థకల్పతరువు, శబ్దార్థచంద్రిక, శబ్దరత్నాకరము, వైద్యపదపారిజాతము, మద్రసనిఘంటు, ఓషధిశబ్దసాగరము, బ్రౌన్సుడిక్షనరీ మొదలగు శబ్దకోశములు వలయునప్పుడు మరికొన్ని గ్రంథములు పరిశీలించి పదార్థపర్యాయనామములు లభించినంతవరకుచేర్చి స్వతంత్ర నిఘంటు నిర్మాణమునకు గడగి సర్వగ్రంథ సంకలితమొనర్చి వ్రాసిన సాలిగ్రామ నిఘంటుభూషణములో కూడాలేని గాడిదగడప, తెల్లఉప్పి, నల్లఉప్పి, పోమింద, చేగొంటి, నేలగోలిమిడి, గొట్టెచెట్టు, బాలింతబోలు మొదలగు ననేక యోషధుల నామగుణరూప గుణాదులను భరతఖండమంతటను విశేష వాడుకలోయుండి పాషాణమని ప్రఖ్యాతిబడసియున్న సవిరముయొక్క నామవ్యుత్పత్తి లక్షణాదులను, అనుభవములో గనుగొనిన గుణములను శ్లోకరూపముగా వ్రాసిజేర్చుటయు జున్ను, పావుదార మొదలగువాని గుణాదులను, జంగమవర్గను, మహావిషములగు పాషాణాదుల వివరణాది చర్చలను, యోషధుల నామరూపముల

సందిగ్ధవిషయములలో యుచితముగు చర్చతో నిరూపణమును యుచితరీతిని జేర్చినది. ద్విజవర్గు, మధువర్గు, పక్షివర్గు, జంగమవర్గు ఈ యయిదువర్గులు పూర్వఖండముగా కూర్చబడినది.

అగరుచెట్టు, భారతదేశమందంతటను గలదు. దీనిని ఉద్యానవనములు, ఇతరములగుతోటలు మొదలగువానిలో వేసి పెంచెదరు, ఇది మధ్యమాకార వృక్షము, దీని మ్రాను, చిల్లలు వగైరాలు లేకుండా అనుగుణమైనను, సాఫుగా యుండదు. మ్రానుపై కొమ్మలపై అనువంటి రంగుగల మందముగు తాటకర్రవంటియుండును. అసట్లకైన పాముకోలుసమువలె ఉల్లిపొరమందముగల కాగితమువంటి పొర పూడిపోవుచుండును. ఈ మ్రానుగాని, కొమ్మలుగాని తాటపై గోటితో గీచినను లేక కాలువెట్టిన తెల్లని చిక్కనిగానుండు అధికసువాసనగల పాలు కారును. దీని లేతకొమ్మలను చన్నీటిలో వేసిన మునుగును. దీని చెట్టును నూనెలో వేసి కాచిన సువాసన గలుగును. దీని ఆకులు పలచగాను నునుపు గలిగి పసిమిగలిగిన మెరుపురంగుగా జర్రేంక ఆకులవలె యుండును. దీనిలో కృష్ణాగరు కాష్ఠాగరు, దాహాగరు మంగళాగరులను భేదములు, గలవు. ఈ అగరు చెట్లలోన్న కృష్ణాగరు చేవశ్రేష్ఠ గుణములు గలది.

కృష్ణాగరని సువాసనగల నల్లనిచావక్రను అంగడులయందు విక్రయించుచున్నారు, అయితే అగరు చెట్ల జాతిలోనిదైన శ్రేష్ఠమైనదే, అగరు శ్రేష్ఠతను గూర్చి, కాకతుండసదృశః స్నిగ్ధో గురుశ్రేష్ఠో గురుస్మృతః, కాకిముక్కువలె అధిక నలుపువర్ణమును, చిక్కదనమును, బరువునుగల అగరు శ్రేష్ఠమైనదని ఉత్తమ పదార్థ నిర్ణయము, భావప్రకాశలో చెప్పబడినది. గాన ఇట్టి శ్రేష్ఠగుణములు గల కృష్ణాగరు చాల యుత్తమ గుణములుగలది. గాని అంగడులయందు ఇతరసువాసనగల చావలనుకూడా విక్రయించు, వ్యాపారముగలరు. గాన, నిర్ణయించుటకలవిగాని సమయములో పైన లక్షణము ప్రాయుండిన అగరుపట్టను యుపయోగించిన స్వల్ప న్యూనగుణముగా యుండునుగాని, దోషముగాదు. అగరు ద్రవ్యము సంబంధమైనది, గులాబి, ప్రతినిధి చందనము, దాల్చిని, తుంగముస్తెలు, జటామాంసి, రూమిమస్తకి, దీని మాత్ర 3 మాడుమాషములు —

కర్పూరము పేర్లు.

శ్లో॥ కర్పూరస్ఫటిక శ్చంద్రః సితాభ్రో హిమవాలుకః ।
హిమోపల శ్శీతరజో ఘూతి కస్తు హిమాహ్వయం ॥

కర్పూర, స్ఫటిక, చంద్ర, సితాభ్ర, హిమవాలుక, హిమోపల, శీతరజ, ఘూతిక, హిమాహ్వయ, (ఘనసార, తుషార, తుహిన, శశి, ఇందు, మహి, శీతాంశు, శీతల, రాజా, నక్షత్రేశ, హిమాంశు, సోమ, ఔషధీశ, సోమసంజ్ఞక, శితాభ్రక, శిశ, చంద్రభస్మ, నిశాపతి, ధనసార, హిమాంశు, సోమ, ఔషధీశ, సోమసంజ్ఞక, శీతాభ్రక, శిశ, చంద్రభస్మ, నిశాపతి, ఘనసార, ఘనస్నేహ్వయ, రేణుసార, వేధక, శీతమరీచ, భస్మవేధక, విధు, శీతమయూఖ, జైవాతృక, గ్లౌ, తుముద బాంధవ, హిమవాలుక, ద్విజరాజ, నిశీథినీనాథ, యామినీపతి, కళాధర, సోమ, తుషారకర, హిమాహ్వ, స్ఫాటిక, శీత, శీతకర, శశాంక, హిమకర, శీతప్రభ, బాంధవ, శుభ్రాంశు, అభ్రసార, మిహిర, చంద్రాభ్రక, నాకతుషార, గౌర, కుముద, శీతలరజ, శీతాహ్వ, శశి, మహి, తారాధిప) ఇవి కర్పూర సంస్కృత నామములు. హిందీ — కపూర, కన్నడము — కర్పూర, ఇంగ్లీషు — క్యాంఫర్ (Camphor.)

కర్పూర భేదములు రాజనిఘంటు.

శ్లో॥ పోతాసో భీమసేనస్తు తథా శితకరః శంకరావాస సంజ్ఞకః। పాంశుః పింజోబ్దసారస్తదను హిమయుతో వాలుకా జూతికాచ॥ పశ్చాత్తుషారస్తుషా రో హిమపరశ్చ హిమః శీతలః పక్వికాఖ్యాః॥

పోతాసు, భీమసేన, శితకర, శంకరావాస సంజ్ఞ, పాంశు, పింజ, అబ్దసార, హిమవాలుక, జూతిక, తుషార, హిమ, శీతల, పక్విక, ఈ గతెన్ని కర్పూర భేదములు.

కర్పూర లక్షణము రాజనిఘంటు.

శ్లో॥ శిరోమధ్యం తలంచేతి కర్పూర స్త్రివిధస్మృతః। శిరస్తంభాగ్ర సంజాతంమధ్యం స్యాత్తలం ॥ భాస్వద్విశదపులకం శిరోజాతంను మధ్యమం సామాన్య పులకం స్వచ్ఛం తలేచూర్ణంతుగౌరవం । స్తంభగర్భస్థితం శ్రేష్ఠం స్తంభబాహ్యాచ మధ్యమం । స్వచ్ఛమీషత్తారిద్రాభం శుభ్రం తన్మధ్యమంస్మృతం॥ సుదృఢం శుభ్రరూక్షంచ పులకం బాహ్యజంవదేత్॥

చెట్టుయొక్క- చివరది, మధ్యది, మొదటిది, ఈ భేదముల చేతను కర్పూరము మూడు విధము లైనది, మాని యొక్క- చివర భాగమున తీయబడిన కర్పూరము శిరస్సంజ్ఞకము, మధ్యను తీయబడిన కర్పూరము మధ్య సంజ్ఞకము. అడుగు మొదటినుండి తీయబడిన కర్పూరము, తలసంజ్ఞకము. ప్రకాశమానముగను, నిర్మలముగను, వికసించి యుండునదిగను, యుండునది శిరస్సంజ్ఞకము, సామాన్యము గా వికసించి యుండునది, స్వచ్ఛముగా యుండునది మధ్య సంజ్ఞకము, చూర్ణముగా నుండి బరువైనది తలసంజ్ఞకము (అడుగు మొదటిది) మాని గర్భమందు, (లోపటి భాగమందు పుట్టునది కర్పూరము) శ్రేష్ఠమైనది, మాని వెలుపల పుట్టునది కర్పూరము మధ్యమమైనది, స్వచ్ఛముగాను, కొంచెము పసుపురంగుగను, తెలుపుగను యుండు కర్పూరము మాని మధ్య పుట్టునదగును, దృఢమైనది. తెల్లని రంగుగలది, రూక్షమైనది, (చమురులేక గరుకుగానుండునది) వికసించి యుండునది. బాహ్య కర్పూరము.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కర్పూరః శీతలో వృష్యశ్చక్షుష్యో లేఖనో లఘుః । సురభిర్మధుర స్తిక్తః కఫ పిత్త విషాపహః॥ దాహతృష్ణాస్య వైరస్యమేదో దౌర్గంధ్య నాశనం కర్పూరో ద్వివిధః ప్రోక్తః పక్వాపక్వ ప్రభేదతః । పక్వాత్కర్పూరతః ప్రాహు రపక్వ గుణవత్తరం॥

కర్పూరము, శీతలముగ, ధాతువృద్ధిగ, నేత్రములకు హితవుగ, లేఖనకారిగ, తేలికగ, సువాసనగలదిగ, మధురముగ, చేదుగ, యుండును. మరియు, కఫమును, పిత్తమును, విషమును, తాపమును, పిపాసను, నోటివాసనను, మేదస్సును, దుర్గంధమును, నాశము జేయును. పక్వ, మరియు, అపక్వ భేదములవలన కర్పూరము రెండు భేదములుగా యుండును. పక్వ కర్పూరముకన్నను అపక్వ కర్పూరము అధికగుణముగలది.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ కర్పూరం కటుకం తిక్తం మధురం శిశిరం విదుః । త్రిదోష విషదాహఘ్నం క్షయమేహాస్యగంధజిత్॥ చక్షుష్యం మదకృచ్చైవ స్త్రీణాం ద్రావణకృత్పరం॥

కర్పూరము, కారముగ, చేదుగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు త్రిదోషము లను (వాత, పిత్త, శ్లేష్మములను) విషదోషమును, తాపమును, క్షయమును, ప్రమేహమును, నోటిదుర్గంధమును, హరించును. మరియు నేత్రములకు హితమైనది. స్త్రీలకు స్ఖలనమును గలిగించునది.



మరియు సుశ్రుత సంహిత.

శ్లో॥ సతిక్తః సురభిః శీతః కర్పూరో లఘులేఖనః ।
తృష్ణాయాం ముఖశోషేచ వైరస్యేచాపి పూజితః॥

కర్పూరము, చేదుగ, సువాసనగ, శీతలముగ, తేలికగ, లేఖనకారిగ, యుండును. మరియు, పిపాసను, ముఖశోషను, నోటి విరస్యమును తొలిగించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ కర్పూరో మధుర స్తిక్తః శీతలః సురభిర్లఘుః । నేత్రోష్యో లేఖన కద్వృష్యో కటుః ప్రీతికరోన్మదః ॥ మదకారీచ సంప్రోక్తః కఫదాహ తృషాపహః। రక్తపిత్తం కంఠరోగం నేత్రరోగం విషంతథా॥ పిత్తంచ ముఖవైరస్యం దౌర్గంధ్య ముదరంతథా । మూత్రకృచ్ఛ్రం ప్రమేహంచ మలగంధంచనాశయేత్ ॥ నవమనూతనం స్నిగ్ధ స్తిక్తః శోభనస్తు దాహకృత్ । సోపిజీర్ణో దాహ శోషనాశనం పరికీర్తితః॥ సోపిధాతోగుణైః శ్రేష్ఠః ప్రోక్తో వైద్యైః పురాతనైః॥

కర్పూరము, మధురముగను, చేదగను, శీతలముగను, సుగంధముగను, తేలికగను, నేత్రము లకు హితవుగను, లేఖనకారిగను, ధాతు వృద్ధిగను, కారముగను, ప్రీతికరముగను, వృష్యవుగను, మదము కలిగించునదిగను, యుండును. మరియు, కఫమును, తాపమును, పిపాసను, రక్తపిత్తమును, కంఠ రోగమును, నేత్రరోగమును, విషదోషమును, పిత్తమును, నోటివిరసత్వమును, దుర్గంధమును, ఉదర మును. మూత్రకృచ్ఛ్రమ, ప్రమేహమును, మలమునందలి దుర్గంధమును, నాశము చేయును. మరియు, నూతనకర్పూరము, స్నిగ్ధముగ, చేదుగ, వేడిగ, తాపజనకముగ యుండును, పాత కర్పూరము, తాపమును, శోషను, నాశము జేయును. అపాత కర్పూరమే కడవేవనైన మరల శ్రేష్ఠగుణములు గలదని పూర్వవైద్యుల వలన చెప్పబడినది.

మరియు రాజ నిఘంటు.

శ్లో॥ కర్పూరో నాతన స్తిక్తః స్నిగ్ధశ్చోష్ణో స్రదాహదః॥
చిరస్థో దాహశోషఘ్నః సధౌతః శుభకృత్పరః॥

నూతన కర్పూరము, చేదుగను, స్నిగ్ధముగను, వేడిగను, రక్తదోష జనకముగను, తాపకరము గను యుండును. నిలువయుండిన కర్పూరము (పాతకర్పూరము) తాపమును, శోషను, హరించును, కడిగిన కర్పూరము గుణవత్తరమైనది.

శ్రేష్ఠకర్పూరము రాజ నిఘంటు.

శ్లో॥ స్వచ్ఛం భృంగారపత్రం లఘుతర విశదం తోలనేతిక్తకంచేత్ స్వాదే శైత్యం సుహృద్యం బహల పరిమలామోద సౌరభ్యదాయి । నిః స్నేహం దార్ఢ్యపత్రం శుభతరమితిచే త్రాజయోగ్యం ప్రశస్తం కర్పూరం చాన్యథాచేద్బహుతరమలినే స్ఫోటదాయి వ్రణాయ॥

స్వచ్ఛముగ, గుంటకలగరాకులవలె ముక్కలుగ, అధిక తేలికగ, రూనితో రుచ్యము నోటిముద్దట్టునదిగ, చేదగ, శీతలముగ, మనఃప్రియముగ, అధిక సువాసన గలదిగ, ఆనందకరము సువాసనప్రవాహము గలదిగ, చమురులేనిదిగ, గట్టివగు ముక్కలు గలదిగ, యుండు కర్పూరము. అత్యంత యుత్తమమైనది. రాజులు సేవించదగినదియైయున్నది, దీనికన్న అన్యమగు మలినముతో గూడిన కర్పూరమును సేవించిన, స్ఫోటకమును, వ్రణములను గలిగించును.

తైలగుణము నిఘంటు రత్నాకరము.

శ్లో॥ కర్పూరతైలం కటుకం చోష్ణం పిత్తకరం మతం ।
దంతదార్ఢ్య ప్రదంచైవ కఫవాత వినాశకం ॥

కర్పూరతైలము, కారముగ, వేడిగ, పిత్తకరముగ, దంతములకు బలమును కలిగించునదిగ, కఫవాతములను హరించునదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కర్పూరతైలకటుకోష్ణ కఫామయహారీ వాతామయఘ్న రదదార్ఢ్యద పిత్తహారీ॥

కర్పూరతైలము, కారముగ, వేడిగ, కఫమును, ఆమమును, వాతరోగములను హరించునదిగ, దార్ఢ్యజనకముగ, పిత్తహరముగ యుండును.

పోతాసు, భీమసేని, సితకర కర్పూరముల గుణము. (నిఘంటు రత్నాకరము.)

శ్లో॥ పోతాస్త్రియః స్వాదుశీతో వృష్య స్తిక్తః కటుః స్మృతః । తృష్ణాహార క్త పిత్తానాం కఫస్యచ వినాశకః॥ త్రయోప్యేతేతు కర్పూరాః పక్వా పక్వ విభేదతః । ద్విప్రకారాః సముద్దిష్టాః పక్వోతి గుణవః స్మృతః॥

పోతాసు, భీమసేని, సితకర, కర్పూరములుమూడును, మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, చేదుగ, కారముగ, యుండును. మరియు, పిపాసను, తాపమును, రక్తపిత్తమును, కఫమును, నాశము చేయును. ఈమూడు కర్పూరములు, పక్వమైనవి, పక్వము కానివి యని రెండు భేదములుగా నుండును. రెండింటిలో పక్వ కర్పూరములు శ్రేష్ఠగుణము గలవి.

శంకరావాస కర్పూర గుణము.

శ్లో॥ ఈశావాసశ్చ కర్పూరో భేదీ వృష్యో మదాపహః ।
అతిశుభ్రో న్మాదతృషా శ్రమకాస కృమి క్షయాన్॥
స్వేదంచైవాంగ దాహంచ నాశయేదితి కీర్తితః॥

శంకరావాసకర్పూరము, విరేచనకారిగ, ధాతువృద్ధిగ, మదహారముగ, మిక్కిలి తెలుపుగ, యుండును. మరియు, ఉన్మాదమును, పిపాసను, శ్రమను, దగ్గును, కృమిని, క్షయను, చెమటను, శరీర తాపమును, నాశము చేయును.

హిమ కర్పూర గుణము.

శ్లో॥ హిమకర్పూరకః శుభ్రో వృష్యః శీతో రసేకటుః ।
తృష్ణాహా మోహా స్వేదానాం నాశకః పరమోమతః ॥

హిమ కర్పూరము, తెలుపుగ, ధాతువృద్ధిగ, శీతలముగ, కారముగ, యుండును. మరియు, పిపాసను, తాపమును, మోహమును, చెమటను, నాశము జేయును.

పర్ణ కర్పూర గుణము.

శ్లో॥ పర్ణకర్పూరక స్తిక్తః శుద్ధ మన్నాదకరోమతః ।
మూత్రకృచ్ఛ్రవనం దాహం నాశయేదితి కీర్తితః ॥

పర్ణకర్పూరము, చేదుగ, శుద్ధిపరచునదిగ, ఉన్మాదజనకముగ, యుండును. మరియు మూత్ర రోగమును, శోషను, తాపమును నాశము చేయును.

ఉదయభాస్కర కర్పూర గుణము.

శ్లో॥ కర్పూరోదయ భాస్కరో నిగదితః శీతః సరః స్వచ్ఛకః ।
సంప్రోక్తః కఠినః కటుః సముదితః స్యాద్దీపకో గేహర్ల్లఘుః ॥



శ్రీకః పిత్తకరః కఫ క్రిమి విషా న్వాతంచ నాసాస్రుతిం।
లాలాస్రావ గలగ్రహాంచశమయే జ్జిహ్వా జడత్వాపహః ॥

ఉదయభాస్కర కర్పూరము, చల్లని రంగుగ, విరేచనకారిగ, నిర్మలముగ, కఠినముగ, కారముగ, జఠరదీపనముగ, తేలికగ, లక్ష్మీకరముగ, పిత్తప్రదముగ యుండును. మరియు, కఫమును, క్రిమిని, విషదోషమును, వాతమును, ముక్కునుండికారునీటిని, చొల్లుగారుటను, గళగ్రహమును, జిహ్వాయొక్క జడత్వమును, హరించును.

చీనాకర్పూరము పేర్లు.

శ్లో॥ చీనక శ్చీనకర్పూరః కృత్రిమో ధవలః కటుః।
మేఘసార స్తుషారశ్చ ద్వీపకర్పూరజః స్మృతః॥

చీనక, చీనకర్పూర, కృత్రిమ, ధవల, కటు, మేఘసార, తుషార, ద్వీపకర్పూరజ, ఇవి చీనాకర్పూరము సంస్కృత నామములు. హిందీ—చీనికాకపూర. కన్నడము—చీనకర్పూర.

గుణము భావ ప్రకాశ.

శ్లో॥ చీనాక సంజ్ఞకర్పూరః కఫక్షయ కరః స్మృతః ।
కుష్ఠకణ్డూ వమిహర స్తథా తిక్తరసశ్చసః ॥

చీనాకర్పూరము, కఫమును, కుష్ఠును, దురదను, వాంతిని, హరించును. చేదుగాయుండును.

మరియు రాజ నిఘంటు.

శ్లో॥ చీనకః కటుతిక్తోష్ణ ఈషచ్ఛీతః కఫాపహః ।
కంఠదోషహరో మేధ్యః పాచనః క్రిమినాశనః ॥

చీనా కర్పూరము, కారముగ, చేదుగ, వేడిగ, కొంచము చల్లదనముగ, కఫహరముగ, కంఠదోష నివారకముగ, మేధాజనకముగ, పక్వము చేయునదిగ, క్రిమినాశకముగ యుండును.

లక్షణము.

కర్పూర వృక్షములు విశేషించి, ఇన్నిఖుర్దీ, చీనా, జపాను, భారత దేశములలో యుత్పన్న మగుచున్నవి. ఈవృక్షములు, దాల్చినీజాతి చెట్లలో యెన్నబడుచున్నవి. ఈచెట్లయొక్క పైభాగము గరుకుగను, లోపటి భాగము నునుపుగను యుండును. ఈవృక్షముల చివరను వెన్నవేయును. వీనికాయలు బటాణీలవలె చిన్నవిగా యుండును. బీజములయందు కర్పూరమునంటి స్వల్పపువాసన యుండును. ఈవృక్షముల చెక్కపైన కాటుపెట్టిన జిగురువచ్చును. దానితో కర్పూరము చేయుదురు. ఒకచెట్టునుండి, రమారమి ఆరుశేర్ల కర్పూరము వరకు వచ్చును పైకర్పూర భేదములే కాక, చీనా దేశమందున్న తులజాతిచెట్ల ఆకులనుండి కర్పూరము తీయుదురు. దీనినిచీనాదేశీయులు నాగాయి యనెదరు, ఇది, భీమసేని కర్పూరమునకన్న బరువుగాయుండి, గాలితగిలిన త్వరలో హరించును. దీనియందు, దవనము, మరువము వంటి సువాసన యుండును. భరతఖండమునందు నొక జాతి అరటి చెట్టునుండి కర్పూరము తీయుదురు. దీనిని అరటి కర్పూర మనియెదరు. కర్పూరమునకు ప్రతినిధి తుంగగడ్డలు. మాత్ర ౪ రతులు.

దేవదారు పేర్లు.

శ్లో॥ దేవదారు స్సురాహ్వస్స్యా ద్భద్రదారు స్సురద్రుమః।
సురదార్వింద్రదారుశ్చ తథైవా మరదారుచ॥

దేవదారు, సురాహ్వ, భద్రదారు, సురద్రుమ, సురదారు, ఇంద్రదారు, అమరదారు, (దారుక, స్నిగ్ధదారు, అసురాద్రి, దారు, శివదారు, శాంభవ, భూతహారి, భవదారు, రుద్రిక, దారుభద్ర, మస్తదారు, పూతికాష్ఠ, కృత్రిమ, సురభూరుహ, సురాహ్వయ, పీతద్రు, భద్రకాష్ఠ, శతపాదప, పీతదారు, పారిభద్రిక, కల్పపాదప, కిలిమ, శక్రస్పృష, ఇంద్రస్పృక్, స్నిహస్పృక్, సుర

కాష్ఠ.) ఇవి దేవదారు సంస్కృత నామములు. హిందీ—దేవదారు. కన్నడము—కాష్ఠ దేవదారు. అరవము—దేవదారు, Scientific.—(Gedrus dlodara)

కాష్ఠదారు పేర్లు.

శ్లో॥ దేవకాష్ఠం పూతికాష్ఠం భద్రకాష్ఠం సుకాష్ఠకం ।
అస్నిగ్ధదారుకంచైవ కాష్ఠదారు ద్వితీయకం ॥

దేవకాష్ఠ, పూతికాష్ఠ, భద్రకాష్ఠ, సుకాష్ఠక, అస్నిగ్ధదారుక, కాష్ఠదారు, ఇవి కాష్ఠదారు సంస్కృత నామములు. హిందీ—కాష్ఠదారు, Scietific.—(Pinus dlodara)

దేవదారు భేదములు రాజ నిఘంటు.

శ్లో॥ దేవదారు ద్విధాజ్ఞేయం తత్రాద్యం స్నిగ్ధదారుకం ।
ద్వితీయం కాష్ఠదారుస్యా ద్వయో ర్నామాన్యభేదతః ॥

దేవదారు, నామ భేదములచేతను రెండు విధములయినది. మొదటిది, స్నిగ్ధదారు, రెండవది కాష్ఠదారుగా నెరుంగనది.

దేవదారు గుణము భావప్రకాశ.

శ్లో॥ దేవదారు లఘుస్నిగ్ధం తిక్తోష్ణం కటుపాకిచ ।
విబంధాధ్మాన శోథామ తంద్రా హిక్కా జ్వరాస్రజిత్ ॥
ప్రమేహపీనస శ్లేష్మకాస కండూ సమీరనుత్ ॥

దేవదారు, తేలికగ, స్నిగ్ధముగ, చేదుగ, వేడిగ, కటుపక్వముగ, యుండును. మరియు మలబంధమును, కడుపుబ్బరమును, వాపును, ఆమమును, తంద్రిని, ఎక్కిళ్లను, జ్వరమును, రక్తవికారమును, ప్రమేహమును, పీనసను, కఫమును, దగ్గును, దురదను నివారణ జేయును.

మరియు రాజ నిఘంటు.

శ్లో॥ స్నిగ్ధదారు స్మృతం తిక్త స్నిగ్ధోష్ణం శ్లేష్మవాతజిత్ ।
ఆమదోష విబంధార్శః ప్రమేహ జ్వరనాశనః ॥

స్నిగ్ధదారు, (దేవదారు) చేదుగ, స్నిగ్ధముగ (చమురుగలదిగ) వేడిగ, యుండును. మరియు, కఫమును, వాతమును, ఆమదోషమును, మలబద్ధమును, మొలలను, ప్రమేహమును, జ్వరమును, నాశముచేయును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ స్నిగ్ధదారుః కటుఃపాకేస్నిగ్ధోష్ణ స్తిక్తకో లఘుః । కఫవాత ప్రమేహార్శో
మల స్తంభామదోషహా ॥ జ్వరాధ్మాన శ్వాసకాసశోథ కండూవినాశకః!
హిక్కాం తంద్రాం రక్తదోషం పీనసంచైవ నాశయేత్ ॥

దేవదారు, కటుపక్వముగను, స్నిగ్ధముగను, వేడిగను, చేదగను, తేలికగను, యుండును. మరియు, కఫమును, వాతమును, ప్రమేహమును, మొలలను, మలబద్ధమును, ఆమదోషమును, జ్వరమును, కడుపుబ్బరమును, శ్వాసను, కాసను, వాపును, దురదను, ఎక్కిళ్లను, తంద్రిని, రక్తదోషమును, పీనసను, నాశముచేయును.

కాష్ఠదారు గుణము రాజ నిఘంటు.

శ్లో॥ దేవకాష్ఠంతు తిక్తోష్ణం రూక్షం శ్లేష్మానిలాపహం ।
భూతదోషాపహం దత్తే దీప్తమంగేషు కాలికం ॥

కాష్ఠదారు, చేదుగ, వేడిగ, రూక్షముగ, యుండును. మరియు, కఫమును, భూతదోషమును, హరించును. శరీరమునకు బాసిన కాంతిని కలిగించును.



19

దేవదారుతైల గుణము.

శ్లో॥ తైలంతు దేవదారుస్య కటుతిక్తం కషాయకం ।
వ్రణశుద్ధికరం వాత కృమి కుష్ఠ వినాశకం ॥

దేవదారుతైలము, కారముగ, చేదుగ, వగరుగ, వ్రణములశుద్ధిపరచునదిగ, యుండును. మరియు, వాతమును, కృములను, కుష్ఠును, నాశము చేయును.

లక్షణము.

దేవదారువృక్షములు, హిమాలయము, వంగదేశము, పినాంగు మొదలగు దేశములందు దట్టముగనున్నవి. ఇది చాలాగొప్పవృక్షము. దీని ఆకులు పొడవుగా కొంచము గుండ్రముగలిగి యుండును. పువ్వులు, ఆముదపు పువ్వులవలె గెలలుగా యుండును. దీని కర్రయందు సుగంధముగ నా ప్రాంత ప్రదేశమంతయు వ్యాపించియుండును. దేవదారు రెండు విధములగునది, మొదటిది చమురు గలిగి జిగటుగల కర్రతోకూడి యుండును. రెండవది చమురులేక గట్టిగా యుండును. దేవదారు కర్రనుండి చమురు తీయుదురు. ఆచమురును టర్పెంటైను యనెదరు. కర్ర ప్రధానము.

సరళ:—కృష్ణా గోదావరి మండలప్రాంతములందు దేవదారని చెప్పబడు వృక్షము ప్రసిద్ధముగా గలదు. దీని ఆకులు గోరింటాకువంటెయుండి, మొదట సన్నగ, చివరకావలె గుండ్రముగా మొదటికి అకోసగాయుండును. దీని పువ్వు యర్రగా అరంగుళము పొడవుగా నాలుగైదురేకులు గలదైన తెలిపుగలుగల యర్రనికర్మయుండి బీజము కోసముగా పొడవుగా యుండును. ఈ చెట్టు పచ్చగా పొరలు కోసముగా యుండును. ముదురు కర్రయందు సువాసన యుండును. ఇది అతిదీర్ఘ తెలిపుగల కర్రతో కూడినదిగన, పైన చెప్పబడిన దేవదారుగాక ఈ దినుసును వాడబడిన చీడదేవదారుగా నెంచిన నెంచవచ్చును. ఏలనగా. చీడదేవదారు పేరులలో దారుగంధాయని యుండుటచే దీనిమూలను తెలియక కర్రనందు మాత్రము సువాసనగలదని గ్రహించవలెను. మరియు, 'సుగంధిలఘురూక్షంచ సురదారు పరం మతం' అతిసుగంధముగ, తేలికగ, రూక్షముగ, యుండు దేవదారు శ్రేష్ఠమైనదని, పదార్థముల శ్రేష్ఠత్వమును గూర్చి భావప్రకాశలో చెప్పబడినది. గన దేవదారు చమురు లేక గట్టిగను, విశేషసువాసన గలిగి తేలికగానుండు కర్రగావున వామకలోనుండు దేవదారు దేవదారుకావు. చీడదేవదారుగా నెంచిన నెంచవచ్చును.

సరళ దేవదారు పేర్లు.

శ్లో॥ సరళో నందనో ద్రీడా నమేరుర్దీర్ఘ వృక్షకా ।
పీతదారుః పీతవృక్షో మహాదీర్ఘ కలిద్రుమః ॥

సరళ, నందన, ద్రీడా, నమేరు, ద్వికవృక్షకా, పీతదారు, పీతవృక్ష, మహాదీర్ఘ, కలిద్రుమ, (పూతికాష్ఠ, పీత, పీతద్రుమ, దీర్ఘవృక్ష, స్నిగ్ధదారు, మరీచపత్రక, దీర్ఘవృక్ష, శాలవరు, యూనోపల్లభ, సురభిదారుక, మనోజ్ఞ, ధూపవృక్షక, పీతద్రు, భద్రదారు, స్నిగ్ధదారుసంజ్ఞక, సుగంధిదారు,) ఇవి సరళదేవదారు సంస్కృతనామములు. హిందీ—ధూపసరళ. కన్నడము—సరళదేవదారు. అరవము—సరళదేవదారి. ఇంగ్లీషు—లాంగలెవెడ్ పైన్. (Long Leved pine) Scientific— (Pinus longifolio)

గుణము భావప్రకాశ.

శ్లో॥ సరలో మధుర స్తిక్తో కటుపాకరసో లఘుః ।
స్నిగ్ధోష్ణః కర్ణకంఠాక్షిరోగ రక్షో హరస్మృతః॥
కఫానిల స్వేద దాహ కాస మూర్ఛా వ్రణాపహః॥

సరళదేవదారు, మధురముగ, చేదుగ, కటుపక్వముగ, కారముగ, తేలికగ, స్నిగ్ధముగ, వేడిగ, యుండును. మరియు, కర్ణరోగములను, కంఠరోగములను, నేత్రరోగములను, రాక్షసబాధను, కఫమును, వాతమును, చమటను, తాపమును, దగ్గును, మూర్ఛను, వ్రణమును హరించును.

మరియు రాజ నిఘంటువు.

శ్లో॥ సరలః కటు తిక్తోష్ణః కఫవాత వినాశనః ।
త్వగ్దోషశోఫ కండూర్తి వ్రణఘ్నః కోష్ఠశుద్ధిదః ॥

సరళదేవదారు, కారముగ, చేదుగ, వేడిగ, యుండును. మరియు, కఫమును, వాతమును, చర్మరోగమును, వాపును, దురదను, వ్రణమును, నశింపఁజేయును. కోష్ఠమును శుద్ధిపరచును.

సరళ దేవదారు జిగురు పేర్లు.

శ్లో॥ శ్రీవాసః సరలస్రావః శ్రీవేష్టో వృక్షధూపకః ।
వేష్టసారో రసావేష్టః శ్రీపిష్టః పద్మదర్శనః ॥

శ్రీవాస, సరలస్రావ, శ్రీవేష్ట, వృక్షధూపక, వేష్టసార, రసావేష్ట, శ్రీపిష్ట, పద్మదర్శన, (శ్రీవేష్టక, క్షీరశీర్ష, ధూపవృక్ష, శ్రీవాసక, శ్రీనివాస, క్షీరసస్యాహ్వ, దిగ్ధి, శైలపర్ణ, రసాహ్వ, వేష్టక, రక్తశీర్షక, పాయస, వృక్షధూప, సరలద్రవ, యాస, యవాస, ఘృతాహ్వాయ, దధ్యాహ్వాయ, క్షీరాహ్వాయ, క్షీరశ్రీ, వాయస, చితాగంధ, రసాయన, శ్రీరస, వేష్ట, లక్ష్మీవేష్ట, సుధాహ్వ, ధూపాంగ, తిలపర్ణ, సరలాంగ, వృక్షధూప, రసాహ్వ, చంద్రరస,) ఇవి సరళ దేవదారు జిగురు సంస్కృతనామములు. హిందీ—సరలకాగోందు, చంద్రస్. కన్నడము—శ్రీవేష్టక. అరవము—పిసైను, అంగ్లము—గమ్కోపల్ సండజాక్. (Gumcopal Sandazack.)

గుణము భావప్రకాశ,

శ్లో॥ శ్రీవాసో మధుర స్తిక్తః స్నిగ్ధోష్ణస్తువరః సరః ।
పిత్తలో వాత మూర్ధాక్షి స్వరరోగ కఫాపహః ॥

సరళ దేవదారుజిగురు, మధురముగ, చేదుగ, స్నిగ్ధముగ, వేడిగ, వగరుగ, విరేచనకారిగ, పిత్తప్రదముగ, యుండును. మరియు, వాతమును, ముఖరోగములను, నేత్రరోగములను, సర్వరోగములను, కఫమును హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ శ్రీవేష్టస్స్వాదు తిక్తశ్చ కఫపిత్తానిలాపహః ।
గ్రహదోషహరో బల్యో వ్రణశోధన రోపణః ॥

సరళ దేవదారుజిగురు, మధురముగ, చేదుగ, బలకరముగ, వ్రణమును శోధించునదిగ, రోపణ చేయునదిగ యుండును. మరియు, కఫమును, పిత్తమును, వాతమును, గ్రహదోషమును హరించును.

మరియు ఆత్రేయ సంహిత.

శ్లో॥ శ్రీవాససారః కఫనుమ్మూత్రలో జ్వర సంహరః ।
శోఫవిమ్లాపనో నేపాత్క్రిమి హృద్వేదనాపహః ॥

సరళ దేవదారు జిగురు, కఫహారముగను, మూత్ర జనకముగను, జ్వరనాశకముగను, శోఫ నివారకముగను, యుండును. మరియు, శరీరమునకు బూసిన, క్రిమిని, వేదనను, హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ చంద్రసః కటుకః స్వాదుః స్నిగ్ధోష్ణశ్చ శుక్రలః ।
లఘుర్వృష్యః కాంతికరః కండూస్స్వేద జ్వరాపహః ॥
గ్రహపీడా కుష్ఠ దాహోన్మాదమేదిలి కీర్తితః ॥

సరళ దేవదారు జిగురు, కారముగ, మధురముగ, స్నిగ్ధముగ, వేడిగ, శుక్రజనకముగ, తేలికగ, ధాతువృద్ధిగ, శరీరకాంతి ప్రదముగ, యుండును. మరియు, దురదను, చమటను, జ్వరమును, గ్రహపీడను, కుష్ఠము, తాపమును, నాశము చేయును.



లక్షణము.

సరళదేవదారు వృక్షములు, హిమాలయ పర్వతములయందును, ఆఫ్రికాదేశ మందున్నప్పటికిని మనుచున్నవి. ఓనివనుల, పొడుగు ఆకులు ... యుండును. ... ... తెలుపురంగుగా యుండును. ... జిగురుబయలు వెడలును, ... చంద్రరస, ... ... ... చేయుదురు. మరియు ... ... ... ... (... ) జిగురు ... ...

చీడదేవదారు పేర్లు.

శ్లో॥ చీడాఖ్య దారుగంధా గంధవహా గ్రంథమూడని తరుణ్ ।
తారాచ ధూపవహాని మంగల్యా తు కపాటిని గ్రహాకీలి జిల్ ॥

చీడా, దారుగంధా, గంధవహా, గంధమూడని, తరుణీ, తారా, ధూపవహా, మంగల్యా, కపాటిని, గ్రహకీలి జిల్, ఇవి చీడదేవదారు సంస్కృత నామములు. హిందీ—చీడదారు.

గుణము రాజ నిఘంటువు.

శ్లో॥ చీడకటూష్ణా కాసఘ్నీకఫ జిద్దీపనీపరా ।
అత్యంతసేవితా సాతుపిత్త దోష భ్రమాపహా ॥

చీడదేవదారు, కారముగ, వేడిగ, కాసహారముగ, కఫనివారకముగ, జఠరదీపనముగ, యుండును. మరియు, అధికముగా సేవించిన పిత్తదోషమును, భ్రమను హరించును.

పద్మక వృక్షము.

శ్లో॥ పద్మకం పీతకం పీతం మాలయం శీతలం హిమం ।
శుభ్రం కేదారజం రక్తం పాటలా పుష్పసన్నిభం ॥

పద్మక, పీతక, పీత, మాలయ, శీతల, హిమ, శుభ్ర, కేదారజ, రక్త, పాటలపుష్పసన్నిభ, (పద్మకాష్ఠ, పద్మవృక్ష, పద్మగంధి, పద్మాహ్వ, మలయవారు, పీతరక్త, సుప్రభ, మాలేయ, కేదార, శీతవీర్య, పద్మపర్ణ, శైవాల, శీల, పద్మగంధిక, కలశ, కమల, నామపద్మక, మహద్భవ, ఇవి పద్మక, వృక్ష సంస్కృత నామములు. హిందీ—పద్మక, కన్నడము—పద్మక, లాటిన్—ప్రూనస్ పాడమ్. (Prunus Padam)

గుణము భావప్రకాశ.

శ్లో॥ పద్మకంతు వరం తిక్తం శీతలం వాతలం లఘు ।
విసర్పదాహ విస్ఫోటకుష్ఠ శ్లేష్మాస్ర పిత్తనుత్ ॥
గర్భసంస్థాపనం రుచ్యం వమివ్రణ తృషప్రణుత్ ॥

పద్మకము, వగరుగ, చేదుగ, శీతలముగ, వాతప్రదముగ, తేలికగ, గర్భమును స్థాపింపజేయునదిగ, రుచికరముగ, యుండును. మరియు, విసర్పమును, తాపమును, విస్ఫోటమును, కుష్ఠును, కఫమును, రక్తదోషమును, పిత్తమును, వాంతిని, వ్రణమును, పిపాసను, నివారణజేయును.

మరియు రాజ నిఘంటు.

శ్లో॥ పద్మకం శీతలం తిక్తం రక్తపిత్త వినాశనం ।
మోహదాహజ్వర భ్రాంతికుష్ఠ విస్ఫోటశాంతికృత్ ॥

పద్మకము, శీతలముగ, చేదుగ, యుండును. మరియు, రక్తపిత్తమును, మోహమును, తాపమును, జ్వరమును, భ్రాంతిని, కుష్ఠమును, విస్ఫోటమును, శాంతింపజేయును.

### మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ పద్మకం శిశిరం తిక్తం కషాయం రక్తపిత్తనుత్ ।
గర్భస్థైర్యకరం శ్లేష్మజ్వరఛర్ది విషాపహం ॥

పద్మకము, శీతలముగ, చేదుగ, వగరుగ, రక్తపిత్తహరముగ, గర్భమును నిలుపునదిగ, యుండును. మరియు, కఫమును, జ్వరమును, వాంతిని, విషదోషమును హరించును.

### లక్షణము.

పద్మకవృక్షము చాలాగా వృద్ధిగా పెరుగును. కేదారాశ్రమము, బదరికాశ్రమము, హిమాలయము, మొదలగు ప్రదేశములందు విశేషించియుండును. దీని ఆకులు చిన్నవిగా చెదిరియుండును. ఇది పూలు మాత్రముపూచి రాలిపోవును, కాయలుకాయదు, దీని కర్రను ఔషధములకుపయోగింతురు. భావప్రధానము.

### మహిసాక్షీ గుగ్గులము పేర్లు.

శ్లో॥ గుగ్గులుర్దేవధూపశ్చ జటాయుః కౌశికః పురః ।
కస్తాలూఖలకంక్లీబే మహిసాక్షః పలం కషః ॥

గుగ్గులు, దేవధూప, జటాయు, కౌశిక, పుర, కస్తాలూ, ఖలక, క్లీబ, మహిసాక్ష, పలంకష (కాలనిర్యాస, ధూర్త, శివ, కుస్తాలు, కాల, పంథ, ఉలూఖల, కుంభోలు, సర్వసహ, ఉమ, వంథి, వంతి, ఉద్వీప, పవనద్విష, భవాభీష్ట, నిశాటక, జటాల, కట, భూతహర, కాంథవ, దుర్గ, హాయుఘ్న, దేవేష్ట, మురిప్ప, రక్షోహ, మాతృగంధ, దివ్య, నిశాటక, కాంథన, యాతుఘ్నీ నుదేశ్య, ఇవి మహిసాక్షీ గుగ్గులము సంస్కృత నామములు. హిందీ— గుగ్గుల్, గూగళ. కన్నడము— ఇదలోలు. ఆంగ్లము— ఇండియన్. డెలియమ్ (Indiau Dellium) Scientific—(Balsamodendron Mukul)

### గుగ్గుల భేదములు భావప్రకాశ.

శ్లో॥ మహిసాక్షో మహానీలః కుముదం పద్మఇత్యపి ।
హిరణ్యః పంచ మోజ్ఞేయో గుగ్గులోః పంచజాతయః ॥

మహిసాక్ష, మహానీల, కుముద, పద్మ, హిరణ్య, ఈప్రకారము, గుగ్గులము అయిదు భేదములుగా యుండును.

### లక్షణము భావ పరీక్ష.

శ్లో॥ భృంగాంజన సవర్ణస్తు మహిసాక్ష ఇతిస్మృతః । మహానీలస్తువిజ్ఞేయః స్వనామ సమలక్షణః ॥ కుముదః కుముదాభాస్యాత్పద్మో మాణిక్య సన్నిభః । హిరణ్యాక్షస్తు హేమాభః పంచనాం లింగమీరితం ॥

తుమ్మెదరంగుగ, లేక కాటుకరంగుగ నుండునది మహిసాక్షీగుగ్గలము; అధికనలుపురంగుగలది మహానీలగుగ్గలము; కలువరేకుల రంగుగ యుండునది కుముదగుగ్గలము; మాణిక్యమువంటి రంగుగ యుండునది పద్మగుగ్గలము. బంగారువంటిరంగుగ లేక యుండునది హిరణ్యాక్షగుగ్గలము, లేక హిరణ్యగుగ్గలము; ఈప్రకారము ఆయిదుగుగ్గలముల లక్షణముల నెరంగునది.

### ప్రయోగవిధులు భావపరీక్ష.

శ్లో॥ మహిసాక్షో మహానీలో గజేంద్రాణాం హితావుభౌ। హయానాంకుముదః పద్మః స్వాస్థ్యారోగ్యకరావరౌ ॥ విశేషేణ మనుష్యాణాం కనకః పరికీర్తితః। కదాచిన్మహిసాక్షశ్చయుక్తః కైశ్చిన్మనుష్యాణామపి ॥



మహిసాక్ష, మహానీల గుగ్గలములు రెండును, ఏనుగులకు హితమైనవి, కుముద, పద్మగుగ్గలములు రెండును, గుర్రములకు ఆరోగ్యము నిచ్చునవి, విశేషించి, కనకగుగ్గలము (హిరణ్యాక్షగుగ్గలము) మనుజుల కనుకూలమైనది, మహిసాక్ష గుగ్గలము, ఒకానొక సమయమందు మనుజుల కుపయోగించ జనునని కొందరి మతము.

### గుణము రాజ నిఘంటు.

శ్లో॥ గుగ్గులుః కటు తిక్తోష్ణః కఫమారుత కాసజిత్ ।
క్రిమివాతోదర ప్లీహ శోఫార్శోఘ్నో రసాయనః ॥

మహిసాక్ష గుగ్గలము, కారముగ, చేదుగ, వేడిగ, యుండును. మరియు, కఫమును, వాతమును, దగ్గును, క్రిమిని, వాతోదరమును, ప్లీహరోగమును, వంజను, మొలలను, హరించును, మరియు, ఆయు రారోగ్యముల నిచ్చును.

### మరియు భావపరీక్ష.

శ్లో॥ గుగ్గులు ర్విశద స్తిక్తో వీర్యోష్ణః పిత్తలః సరః । కషాయః కటుకః పాకే కటు రూక్షో లఘుః పరః ॥ భగ్నసంధానకృద్వృష్యః సూక్ష్మః స్వర్యో రసాయనః । దీపనః పిచ్ఛలో బల్యః కఫవాత వ్రణాపచీః ॥ మేదో మేహాశ్మవాతాంశ్చ క్లేదకుష్ఠామ మారుతాన్ । పిడకాగ్రంథి శోఫార్శో గండమాలా కృమీంజయేత్ ॥ మాధుర్యాచ్ఛమయే ద్వాతం కషాయత్వాచ్చ పిత్తహా । తిక్తత్వాత్కఫజిత్తేన గుగ్గులుః సర్వదోషహా ॥ సనవోబృంహణో వృష్యః పురాణస్త్వతిలేఖనః । స్నిగ్ధః కాంచన సంకాశః పక్వ జంబూఫలోపమః ॥ నూతనో గుగ్గులుః ప్రోక్తః సుగంధిర్యస్తుపిచ్ఛిలః । శుష్కో దుర్గంధకశ్చైవ త్యక్తప్రకృతివర్ణకః ॥ పురాణః సతువిజ్ఞేయః గుగ్గులుర్వీర్యవర్జితః । అమ్లం తీక్ష్ణమజీర్ణంచ వ్యవాయం శ్రమమాతపం ॥ మద్యం రోషం త్యజేత్సమ్యగ్గుణార్థీపురసేవకః ॥

మహిసాక్షీగుగ్గలము, స్వచ్ఛముగ, చేదుగ, ఉష్ణవీర్యముగ, పిత్తకరముగ, విరేచనకారిగ, వగరుగ, కటువిపాకముగ, కారముగ, రూక్షముగ, తేలికగ, విరిగిన ఎముకలను జోడించునదిగ, ధాతువృద్ధిగ, సూక్ష్మమైనదిగ, స్వరమునకు హితముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, జఠరదీపనకారిగ, పిచ్ఛిలముగ, బలప్రదముగ యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, అపచిని, మేహరోగమును, ప్రమేహమును, శిలామేహమును, వాతమును, గ్లానిని, కుష్ఠును, ఆమవాతమును, పిడకలను, గ్రంథులను, వంజను, మొలలను, గండమాలలను, కృమిని హరించును. మహిసాక్షీయొక్కగుల మాధుర్యమువలన వాతమును హరించును, వగరుదనమువలన పిత్తమును హరించును. చేదుదనమువలన కఫమును హరించును. ఈప్రకారము గుగ్గలము సమస్తదోషములను నాశము చేయును. నూతన గుగ్గలము శరీరమునకు పుష్టిని కలిగించునదిగ, ధాతువృద్ధిగ యుండును. పాతగుగ్గలము అధికలేఖనకారిగయుండును. స్నిగ్ధముగ, (జిగటగ) బంగారురంగుగ, పండునేరేడుకాయవంటి రంగుగలిగినదిగ, సుగంధముగ, చిక్కనైనముగలదిగానుండు గుగ్గలము నూతనమైనది. ఆరిపోయినదిగ, దుర్గంధముగలదిగ, స్వాభావిక ప్రకృతి, రంగుమారినదిగయుండు గుగ్గలము పాతది. పాతగుగ్గలము శక్తిరహితమైనది. గుగ్గలమును సేవించి లాభము నొందదలచినవారలు, పులుపును వేడిచేయుపదార్థములను, అజీర్ణముచేయు పదార్థములను, స్త్రీసంగమమును, అలసటచెందునపనులను, ఎండవేడిమిని, సారాయిని త్రాగుటను, కోపము మొదలగు కార్యములను చేయరాదు.

గుగ్గులుముత్పత్తి నిఘంటురత్నాకరము.

శ్లో॥ జాయంతే పురపాదపాశ్చ భువి గిరిప్రస్థేషు సంతాపితాః శీతార్తా శిశిరేపి గుగ్గులురసం ముంచంతి తేపిండధా । హేమాభం మహిషాక్షిమత్ర కథితం పద్మరాగోపమం భృంగాభం కుముదప్రభం చ విధినా గ్రాహ్యం పరిక్షాలితః ॥

గుగ్గల (మహిషాక్షిగుగ్గుల) వృక్షములు, మారువాడదేశపు భూములయందు పుట్టుచున్నవి. గ్రీష్మఋతువునందు సూర్యుని వేడిమిచేతను తప్తమై, శీతఋతువునందు చల్లదనముచేతను నా వృక్షములనుండి అనుదినము గుగ్గులరసము వెడలును. అరసము బంగారువంటిరంగుగను, గరికెంపువంటి రంగుగను, పద్మరాగమణిరంగుగను, తుమ్మెదరంగుగను, కలువరేకులరంగుగను, నీప్రకారముగ పైని నైదు విధములుగా బయలువెడలును. దానిని విధియుక్తముగ పరిశీలించి యుక్తమైనదానిని గ్రహింపవలెను.

పరీక్ష ప్రయోగామృతం.

శ్లో॥ వహ్నౌ జ్వలంతి తపనే విలయం ప్రయాంతి క్లిద్యంతి కోష్ణసలిలే పయసః సమానాః । గ్రాహ్యాః శుభాః పరిహరేత్ చిరకాలజాతాన్ స్నిగ్ధాన్ సవర్ణ సమపూయ విగంధవర్ణాన్ ॥

అగ్నిలో వేసిన కాలునది, ఎండలోగాని, వేడిలోగాని యుంచిన కరగునది, వేడినీటిలో వేసిన కరగి నీళ్ళలాగున యగునదిగా యుండు మహిషాక్షి గుగ్గలము శ్రేష్ఠమైనదిగాన ఔషధములకు ప్రయోగించవలెను. మరియు ఘృతవర్ణముగలిగి, దుర్గంధముతో కూడి, నిశేషకాలము నిలువయున్నటువంటి రంగుమారిన పాతగుగ్గలమును యెట్టిపనులకున్నను యుపయోగించరాదు. (దీని పూర్ణశక్తి కాలము మూడుమాసముల పర్యంతము బహుజనాభిప్రాయముగాను, మూడుమాసముల అనంతరము శక్తి రహితమగును)

గుగ్గులుశుద్ధి ఆత్రేయసంహిత.

శ్లో॥ దుగ్ధే వా త్రిఫలాక్వాథే డోలాయంత్రే విపాచితః ।
వాసాపాటోలితో గ్రాహ్యః సర్వకర్మసు గుగ్గులుః ॥

పాలలోగాని, త్రిఫలకషాయములోగాని, డోలాయంత్రముమీద వండి వస్త్రముచేతను వడియగట్టిన శుద్ధగుగ్గలమును, సర్వకార్యములయందు నుపయోగింపవలెను.

లక్షణము.

మహిషాక్షిగుగ్గల వృక్షములు మార్వాడదేశము, సింధుదేశము సింగపూరు కొండలకు ప్రదేశములయందు పుట్టుచున్నవి. దీని ఆకులు కొనలు లేకుండా చిన్నచిన్నవిగా వేపాకులవలె యుండును. పుష్పములు యెఱుపురంగుగలిగి చిన్నవిగా అయిదు రేకులుగలిగి గుత్తిపువ్వునుండి బయలువెడలును. కాయలు చిన్న రేగుకాయలవలె మూడు రేఖలు గలిగియుండును. గ్రీష్మఋతువులో సూర్యుని వేడిమివలన తప్తమై ఆవృక్షములనుండి జిగురువంటి రసము వెడలును. ఆజిగురునే గుగ్గల మనెదరు. దీని ...త్ర రెండు మాసములు జిగురు ప్రధానము.

రత్నాపురి గుగ్గులము.

శ్లో॥ గంధరాజః స్వర్ణకణః సువర్ణః కణగుగ్గులుః । కనకో వంశపీతశ్చ సురభిశ్చ పలంకషః ॥

గంధరాజ, స్వర్ణకణ, సువర్ణ, కణగుగ్గులు, కనక, వంశపీత, సురభి, పలంకష ఇవి రత్నా... గుగ్గల సంస్కృతనామములు, హిందీ—గంధరాజగూగల్.



గుణము రాజనిఘంటు.

శ్లో॥ కణగుగ్గులుః కటూష్ణః సురభి ర్వాతనాశనః ।
శూలగుల్మోదరాధ్మాన కఫఘ్నశ్చ రసాయనః ॥

రత్నాపురిగుగ్గలము కారముగ, వేడిగ, సువాసనగ యుండును. మరియు వాతమును, శూలను, గుల్మమును, ఉదరమును, కడుపుబ్బరమును, కఫమును హరించును. మరియు ఆయురారోగ్యముల నిచ్చును.

గుగ్గలము పేర్లు

శ్లో॥ గుగ్గులశ్చ కృతమాలో భూమిజో దైత్యమేదజః ।
దుర్గాహ్లాద ఇడాజాత అజాది రిపుసంభవః ॥

భూమిజగుగ్గల, దైత్యమేదజ, దుర్గాహ్లాద, ఇడాజాత, అజాదిరిపుసంభవ, (మహిషాజ, మేదజ మహిషాసురసంభవ ఇవి గుగ్గలము సంస్కృతనామములు.) హిందీ—భూమిజగూగల్.

గుణము రాజనిఘంటు

శ్లో॥ గుగ్గులుర్భూమిజస్తిక్తః కటూష్ణః కఫవాతజిత్ ।
ఉమాప్రియశ్చ భూతఘ్నో మేధ్యః సౌరభ్యదః సదా ॥

గుగ్గలము చేదుగ, కారముగ, వేడిగ, కఫవాతహరముగ, పార్వతికి ప్రియముగ భూతహరముగ, మేధాజనకముగ, ఎల్లప్పుడు సువాసనగయుండును.

వివరణము.

రత్నాపురిగుగ్గలము, గుగ్గలము ఈ రెండును గుగ్గలవృక్షముల ప్రాంత దేశములయందు పుట్టుచున్నను. ఈ గుగ్గల వృక్షములు బహు అరణ్యములయందు, గంజా అరణ్యములయందు విశేషముగా గలవు. మరియుచెట్టు ప్రాంత దేశమట్టి ఆఫ్రికాలో ఈ గుగ్గల పుట్టుచున్నది. ప్రాంతిలో పుట్టు జిగురు సంబంధ ముక్కలు ప్రధానము.

ఏపిచెట్టు పేర్లు.

శ్లో॥ సర్జః సర్జరసః శాలః కాలకూటో రజోద్భవః ॥
వల్లీవృక్షః క్షీరపర్ణీ రాలః కార్శ్యో జరద్రుకః ॥

సర్జ, సర్జరస, శాల, కాలకూట, రజోద్భవ, వల్లీవృక్ష, క్షీరపర్ణి, రాల, కార్శ్య, అజకర్ణ, (సస్యసంబర, బహుపర్ణ, కషాయ, లలన, గంధవృక్షక, వంశ, శాలనిర్యాస దీర్ఘసార, సుక్ష్మక, శూర, అగ్నివల్లభ, యక్షధూప, సుసిద్ధక, అశ్వకర్ణిక, ఉపవేశ, దీర్ఘశాఖ, జలదారిక, లతారస, లతా కంపి, కంపిరస, కంపవృక్ష, కల, కలజోద్భవ, రాలకార్శ్య, అజకర్ణక, బహుపర్ణ, సిద్ధక, శ్రీకృష్ణ, మారిచపత్రిక ఇవి ఏపిచెట్టు సంస్కృతనామములు. హిందీ—శాల. కన్నడము—సర్జరమర. అరవము—నమై. ఇంగ్లీషు—సాల్ట్రీ. (Saltree) Scientific—(Shoroa Robusta)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ సర్జస్తు కటురుష్ణః స్యాత్ హిమస్నిగ్ధోతిసారజిత్ ।
పిత్తాస్రదోష కుష్ఠఘ్నః కండూ విస్ఫోటదాహజిత్ ॥

ఏపి కారముగ, చేదుగ, వేడిగ, శీతలముగ, స్నిగ్ధముగ యుండును. మరియు అతిసారమును, పిత్తమును, రక్తదోషమును, కుష్ఠమును, దురదను విస్ఫోటమును, తాపమును హరించును.

మరియు భావప్రకాశే.

శ్లో॥ అశ్వకర్ణః కషాయః స్యాత్ వ్రణస్వేద కఫక్రిమీన్ ।
బ్రధ్న విద్రధి బాధిర్య యోని కర్ణగదాన్ హరేత్ ॥

ఏవి వగరుగనుండును. మరియు వ్రణమును, చెమటను, శోషమును, కృమిని, బ్రధ్నమను రక్త మును, విద్రధిని, చెముడును, యోనిరోగములను, కర్ణరోగములను హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ అశ్వకర్ణః కటుస్తిక్తో రూక్షః కాంతికరోమతః । స్నిగ్ధోష్ణః కఫపాండ్వార్తి పిత్తకర్ణరుజాహరః ॥ రక్తరుఙ్మేహ కుష్ఠఘ్నో వ్రణో రక్షత కండుహా । విషదోషం వాతరోగం శిరోరోగంచ నాశయేత్ ॥ ఫలంచమధురం రూక్షం శీతం స్తంభనకృద్గురు । మలావష్టంభనకరంతువరం లేఖనంమతం ॥ అధ్మాన శూలవాతానాం కారకం పిత్తనాశకం । రక్తదోష తృషాదాహక్షత క్షయ వినాశనః ॥

ఏవి కారముగ, చేదుగ, రూక్షముగ, శరీరకాంతికారకముగ, స్నిగ్ధముగ, వేడిగ యుండును మరియు కఫమును, పాండురోగమును, పిత్తమును, కర్ణరోగమును, రక్తవికారములను, ప్రమేహమును, కుష్ఠును, వ్రణమును, ఉరఃక్షతము, దురదను, విషదోషమును, వాతరోగమును, శిరోరోగము నాశము చేయును,

ఏవికాయ మధురముగ, రూక్షముగ, శీతలముగ, స్తంభనకారిగ, గురుతరముగ, మలబద్ధకరముగ, వగరుగ, లేఖనముగ, కడుపుబ్బరమును కలిగించునదిగ, శూలజనకముగ, వాతప్రదముగ, పిత్తనాశకముగ యుండును. మరియు రక్తదోషమును, పిపాసను, తాపమును, క్షతక్షయము నాశము చేయును.

పెద్దాకుల ఏపిచెట్టు పేర్లు.

శ్లో॥ జరణద్రుమోశ్వకర్ణస్తార్క్ష్యప్రసవశ్చశస్య సంహారణః ।
ధన్యశ్చదీర్ఘపర్ణః కుశికతరుః కౌశికశ్చాపి ॥

జరణద్రుమ, అశ్వకర్ణ, తార్క్ష్యప్రసవ, శస్యసంహారణ, ధన్య, దీర్ఘపర్ణ, కుశికతరు, కౌశిక, (అజకర్ణ, సర్జక, శాల, మరీచపత్రక, ఇవి పెద్దాకులఏపి సంస్కృతనామములు. హిందీ—శాల గచ్ఛా. కన్నడము—దమరనభేదు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అశ్వకర్ణః కటుస్తిక్తః స్నిగ్ధః పిత్తాస్రనాశనః ।
జ్వరోవిస్ఫోటకండూఘ్నః శిరోదోషార్తికృంతనః ॥

పెద్దాకులఏపి కారముగ, చేదుగ, వగరుగ, వేడిగ యుండును. మరియు కఫమును, పాండురోగమును, కర్ణరోగమును, ప్రమేహమును, కుష్ఠును, విషదోషమును, వ్రణమును నివారణచేయును.

ఏపి జిగురుపేర్లు

శ్లో॥ రాలస్తు సాలనిర్యాసస్తథా సర్జరసః స్మృతః ।
దేవధూపో యక్షధూప స్సురధూపాగ్ని వల్లభః ॥

రాల, సాలనిర్యాస, సర్జరస, దేవధూప, యక్షధూప, సురధూప, అగ్నివల్లభ, (కుణజాత, ...లాసక, లలన, సుధూప, రాజధూప, సురప్రియ, శీతల, బహుధూప, సర్వరస, విధూప, కంకల, ...ాల, మలయజ, ధూసక, సాలజ, సర్జధూపక, సాలసార, సాల, శాల, సాలవృక్ష, శాలవేష్ట, సర్జమణి, ...కలోద్భవ, సురభి, మహాధూప, క్షణ, ఇవి ఏపి జిగురు సంస్కృతనామములు. హిందీ—రాల. ...న్నడము—సర్జరస, అంగ్లము—యల్లోరెసిన్, (Yellow Resin) Scientific—(Exu- ...ation of Shorea robusta.)



గుణము రాజనిఘంటు.

శ్లో॥ రాలస్తు శిశిరః స్నిగ్ధః కషాయస్తిక్త సంగ్రహః ।
వాతపిత్తహరః స్ఫోటకండూతి వ్రణనాశనః ॥

ఏపిజిగురు శీతలముగ, స్నిగ్ధముగ, వగరుగ, చేదుగ, మలబద్ధకరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, విస్ఫోటమును, దురదను, వ్రణమును నాశముచేయును.

మరియు భావప్రకాశ:

శ్లో॥ రాలో హిమో గురుస్తిక్తః కషాయోగ్రాహకోహరేత్ ।
దోషాస్రస్వేద వీసర్పజ్వర వ్రణవిపాదికాః ॥
గ్రహ భగ్నాగ్నిదగ్ధాః శ్రీ శూలాతిసార నాశనః ॥

ఏపి జిగురు శీతలముగ, గురుతరముగ, చేదుగ, వగరుగ, మలబద్ధకరముగ యుండును. మరియు త్రిదోషములను, రక్తదోషమును, చెమటను, విసర్పమును, జ్వరమును, వ్రణమును, విపాదులను, గ్రహబాధను, భగ్నరోగమును, అగ్నిదాహమును, దరిద్రమును, శూలను, అతిసారమును నాశము చేయును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ సర్జనిర్యాసకః శీతః స్నిగ్ధశ్చ తువరోగురుః । గ్రాహకః స్తంభన స్తిక్తః స్వాదుశ్చ వ్రణరోపణః ॥ భగ్నసంధాన కరణో మధురో వాతపిత్తహా । త్రిదోష రక్తరుక్కండూ విస్ఫోటవ్రణశూలనుత్ ॥ స్వేదజ్వర విసర్పాణాం గ్రహబాధా వినాశనః । విపాదికాగ్ని దగ్ధస్య భూతబాధా విషస్యచ ॥ అతిసారస్యశమన ఋషిభిః పరికీర్తితః ॥

ఏపి జిగురు శీతలముగ, వగరుగ, గురుతరముగ, మలబద్ధకారిగ, స్తంభనకరముగ, చేదుగ, స్వాదుకరముగ, వ్రణరోపణకారిగ, విరిగిన యెముకలను జోడించునదిగ, మధురముగ యుండును. మరియు వాతమును పిత్తమును, త్రిదోషములను, రక్తవికారమును, దురదను, విస్ఫోటమును, శూలను, చెమటను, జ్వరమును, విసర్పమును, గ్రహబాధను, విపాదికను, అగ్నిదాహమును, భూతబాధను విషదోషమును, అతిసారమును శమింపజేయును.

తైలగుణము భావప్రకాశ.

శ్లో॥ తైలం సర్జరసోద్భూతం విస్ఫోట వ్రణనాశనం ।
కుష్ఠపామా కృమిహరం వాతశ్లేష్మామయాపహం ॥

ఏపిజిగురుతైలము, విస్ఫోటమును, వ్రణమును, కుష్ఠును, పామాయను కుష్ఠును, కృమిని, వాతమును, కఫరోగములను హరించును.

వివరణము.

ఏపి చాలా గొప్పవృక్షము. దీని మానిపై చెక్క గంట్లు గలిగి నలుపుగా యుండును. చెక్కలోపల సారవంతటి చాటయుండును. అనారతో తాళ్లు పేనెదరు. దీనిక్రొవ్వని చాయగలిగి యుండును. ఇండ్లకు దూలములు, మొఖాసు మొదలుగువాని కుపయోగించెదరు. ఇది ఆకురాలునవలె ఆకులుగలిగి పూలుపూచి, ఆకుకాయలకన్న చిన్నకాయలుకాచును. ఈచెట్లు అరణ్యములయందు సర్వత్రా గలవు. ఇది త్వక్ప్రధానమైనది. దీని ఆకులలో నలుపు యెక్కువ తక్కువ రెండు భేదములుండును. మాత్ర రెండు మాసములు. దీని జిగురును 'రాల' యనియెదరు. మాత్ర అరతులము.

అందుగుచెట్టు పేర్లు.

శ్లో॥ సల్లకీ సల్లకీ సల్లీసుగంధా సుశీస్రవా।
సురభి ర్గజభక్ష్యా చ సువహా గజవల్లభా॥

సల్లకీ, సల్లకీ, సల్లీ, సుగంధా, సుశీస్రవా, సురభీ, గజభక్ష్య, సువహా, గజవల్లభ, (శల్లకి, శల్లకీ, గంధమూల, సుగంధా, సుస్రికా, జలస్రవ, కుందురు, హ్రస్వపర్ణ, ధన్యరసా, గజభల, గజభక్ష, గజప్రియ, హ్లాదినీ, మధూరసా, వసా, వాచ, సురభీరస, శిల్లకి, సిహ్లాకి, సిహ్లభూమిక, మహేరుణ, కుందురుకి, గజాసన, మహీరుహ, మహేరణ, హ్లాదిని, అశ్వమూత్రి, అశ్వపుత్రి, కుంభీ, అగ్రఫల, కిరిక, సుస్వాదా, బహుస్రవా, గంధసారా, సుస్రవా, వనకర్ణికా, నాగసహా, వల్లకీ, రసాల, జలతి క్తికా, ఇవి అందుగుచెట్టు సంస్కృతనామములు. హిందీ—సాలఈ, సలఈ. కన్నడము—కడీవు అరవము—కుంగిలి. Scientific—(Boswellia serrata)

గుణము భావప్రకాశ.

శ్లో॥ సల్లకీ తువరా శీతా పిత్తశ్లేష్మాతిసారజిత్।
రక్తపిత్త వ్రణ హారీ పుష్టి కృచ్ఛ ముక్తిదా॥

అందుగుచెట్టు వగరుగ, శీతలముగ, పుష్టికరమ్ముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, అతిసారమును, రక్తపిత్తమును, వ్రణమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ సల్లకీ తిక్తమధురా కషాయా గ్రాహిణీ పరా।
కుష్ఠాస్ర కఫవాతార్శో వ్రణదోషార్తి నాశినీ॥

అందుగుచెట్టు చేదుగ, మధురముగ, వగరుగ, మలబద్ధకరముగ యుండును. మరియు కుష్ఠమును, రక్తదోషమును, కఫమును, వాతమును, మొలలను, వ్రణదోషమును నాశముచేయును.

పుష్పఫలగుణము.

శ్లో॥ తత్ఫలం కఫవాతార్శః కుష్ఠారోచక నాశనం।
పుష్పంచాస్య కఫం వాతమర్శః కుష్ఠారుచీర్జయేత్॥

అందుగుఫలము, కఫమును, వాతమును, మొలలను, కుష్ఠను, అరుచిని, నాశముచేయును, అందుగుపుష్పము, కఫమును, వాతమును, మొలలను, కుష్ఠను, అరుచిని హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ వృక్షస్తు శల్లకీ సంజ్ఞః పుష్టికారీ కషాయకః। శీతవీర్యశ్చ మధుర స్తిక్తో గ్రాహ్యస్ర దోషనుత్॥ వ్రణదోషం కఫం వాతం పిత్తం చార్శంచ నాశయేత్। పక్వాతిసార కుష్ఠంచ రక్తపిత్తం వినాశయేత్॥ నిర్యాసోస్య తతోనామ్నా కుందురుః సంజ్ఞ భాషితః॥

అందుగుచెట్టు పుష్టికరముగ, వగరుగ, శీతవీర్యముగ, మధురముగ, చేదుగ, మలబద్ధకరముగ యుండును. మరియు రక్తదోషమును, వ్రణదోషమును, కఫమును, వాతమును, పిత్తమును, మొలలను, పక్వాతిసారమును, కుష్ఠమును, రక్తపిత్తమును నాశముచేయును. దీని జిగురును 'కుందురు' యనియెదరు.

అందుగుజిగురు పేర్లు.

శ్లో॥ కుందురుకః సౌరాష్ట్రః శిఖరీకుందురుక కుందుక స్తీక్ష్ణః।
గోపురకోబహుగంధః పాలిందో భీషణశ్చ సుగంధకః॥

కుందురుక, సౌరాష్ట్రి, శిఖరి, కుందురు, కుందుక, తీక్ష్ణ, గోపురక, బహుగంధ, పాలింద, భీషణ, సుగంధక, (సుగంధ, సుగంధ, కుంద, పాలంక్య, శిఖరీఫలి, పాలంకి, కుందర, ముకుంద, కుందు



తీక్ష్ణగంధ, కుంభక, శల్లకీద్రవ, కుంబాను, బిడాలాక్ష, పాలంక, ఖపుర, పౌర, నాగరహాద్రిడు, శల్లకీనిర్యాస, ఇవి అందుగుజిగురు సంస్కృతనామములు. హిందీ—కుందురు. కన్నడము—ఇదనాల. ఆంగ్లము—ఓలిబానమ్. Olibanam

గుణము భావప్రకాశ.

శ్లో॥ కుందురు ర్మధుర స్తిక్త స్తీక్ష్ణ స్త్వచ్యః కటుర్హరేత్।
జ్వరస్వేద గ్రహాలక్ష్మీ ర్ముఖరోగ కఫానిలాన్॥

అందుగుజిగురు మధురముగ, చేదుగ, తీక్ష్ణముగ, చర్మమునకు హితవుగ, కారముగ యుండును. మరియు, జ్వరమును, చెమటను, గ్రహబాధను, దరిద్రమును, ముఖరోగమును, కఫమును, వాతమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కుందురు ర్మధుర స్తిక్తః కఫపిత్తార్తిదాహనుత్।
పానే లేపే చ శోభిః ప్రదరామయ శాంతినుత్॥

అందుగుజిగురు, మధురముగ, చేదుగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, ప్రదర వ్యాధులను, శాంతింపజేయును. దీనిపుచ్చుకొనినను, పైనలేపనముచేసినను శీతలమునుగలిగించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కుందురుర్మధుర స్తీక్ష్ణ స్తిక్తోరుచ్యః కటుస్మృతః। స్నిగ్ధ స్త్వచ్య స్తథాచోష్ణో జ్వరస్వేద కఫాపహః॥ రక్తప్రదరం వాత మలక్ష్మీం గ్రహపీడనం। రక్తాతిసారం యూకాంచనాశయేదితి కీర్తితః॥

అందుగుజిగురు మధురముగ, తీక్ష్ణముగ, చేదుగ, రుచికరముగ, కారముగ, స్నిగ్ధముగ, చర్మమునకు హితవుగ, వేడిగ యుండును. మరియు జ్వరమును, చెమటను, కఫమును, రక్తవికారమును ప్రదరమును, వాతమును, దరిద్రమును, గ్రహపీడను, రక్తాతిసారమును, పేలను నాశముచేయును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ శర్కరా సహితం మేహం వృషణస్య వ్యథాం హరేత్॥

పంచదారను కలిపిన అందుగుజిగురు ప్రమేహమును, అండములబాధను హరించును.

లక్షణము.

అందుగుచెట్టు చాలా గొప్పవృక్షము. ఆకులు వేపాకులవలె యుండును. కాయకు మూడు రేఖలుండును. దీని జిగురును కుందురుష్క మనియెదరు. జిగురు కొంచము తెలుపుగా యుండును. స్వల్పసువాసనకూడా యుండును. దీని మాత్ర నాల్గు రతులు. ద్రవ్యము, జిగురు ప్రధానము.

గంధఫిరోజా పేర్లు.

శ్లో॥ తురుష్కో యావనోల్కః పిణ్యాకః పిండితః కపిః।
సిహ్లక సిహ్లసారశ్చ పీతసారః కరేవరః॥

తురుష్క, యావన, వల్క, పిణ్యాక, పిండిత, కపి, సిహ్లక, సిహ్లసార, పీతసార, కరేవర, (సూరి), ధూమ్రవర్ణ, సుగంధిక, కపిజ, కల్క, పిండతైలక, కృత్రిమక, లేపన, అచల, పణ్య, సుగంధి, కృతక, యుక్తియుక్త, పిండిక, కపితైల, కపినామక, సిల్హక, కపితైల, కపిశల, ము, ముక్త, సైంహికారక, కపిల, పిండార, చల, నర, సిహ్లపిండిక, సిహ్ల, పావన, యవన, సుగంధి, పిష్టక, తైలపర్ణి, పృథకయావ, కపిచంచల, యూచల, తైలాఖ్య, యావ, యవనదేశజ, అశ్మపుష్ప, చంచలతైలక ఇవి గంధఫిరోజా సంస్కృతనామములు. హిందీ—గంధబెరోజా. కన్నడము—శిలారస. ఆంగ్లము—లిక్విడ్ అంబర్. Liquid amber

అందుగుచెట్టు పేర్లు.

శ్లో॥ శల్లకః శల్లకీ శల్లీసుగంధా సురభిస్రవా।
సురభిర్గజభక్ష్యాచ సువహా గజవల్లభా॥

శల్లక, శల్లకీ, శల్లీ, సుగంధా, సురభిస్రవా, సురభి, గజభక్ష్య, సువహా, గజవల్లభ, (శల్లక, శల్లకీ, గంధమూల, స్థూలమోద, సుశ్రీకా, జలస్రవ, కుందుకా, గ్రీష్మసుందర, ధన్వరుహా, ఫల, గజభక్ష్య, గజప్రియ, హ్లాదినీ, మహేరుణా, వసా, మోచ, సురభిరస, శిల్లకి, సిల్హకి, సిల్హభూమిజ, గంధమహేరుణ, కుందురుకి, గజాసన, మహేరణ, మహాసేన, హ్లాదిని, అశ్వమూత్రి, అశ్వపుత్రి, కుంభి, అగ్రఫల, కిరిక, ప్రాస్థ్యపదా, బహుస్రవా, గంధశిరా, సుస్రవా, వనకర్ణికా, నాగవధూ, వల్లకీ, కపాల, జలతిక్తికా, ఇవి అందుగుచెట్టు సంస్కృతనామములు. హిందీ—సాలఈ, సలఈ. కన్నడము—కడీప అనవము—వరీ. Scientific—(Boswellia serrata)

గుణము భావప్రకాశ.

శ్లో॥ శల్లకీ తువరా శీతా పిత్తశ్లేష్మాతిసారజిత్।
రక్తపిత్త వ్రణ హరీ పుష్టికృత్సేమునీరితా॥

అందుగచెట్టు వగరుగ, శీతలముగ, పుష్టిప్రదముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, అతిసారమును, రక్తపిత్తమును, వ్రణమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శల్లకీ తిక్తమధురా కషాయా గ్రాహిణీ పరా।
కుష్ఠాస్ర కఫవాతార్శో వ్రణదోషార్తి నాశినీ॥

అందుగచెట్టు చేదుగ, మధురముగ, వగరుగ, మలబద్ధకరముగ యుండును. మరియు కుష్ఠమును, రక్తదోషమును, కఫమును, వాతమును, మొలలను, వ్రణదోషమును నాశముచేయును.

పుష్పఫలగుణము.

శ్లో॥ తత్ఫలం కఫవాతాస్రః కుష్ఠారోచక నాశనం।
పుష్పంచాస్య కఫం వాతమస్రః కుష్ఠారుచీర్జయేత్॥

అందుగుఫలము, కఫమును, వాతమును, మొలలను, కుష్ఠమును, అరుచిని, నాశముచేయును. అందుగుపుష్పము, కఫమును, వాతమును, మొలలను, కుష్ఠమును, అరుచిని హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ వృక్షస్తు శల్లకీ సంజ్ఞః పుష్టికారీ కషాయకః। శీతవీర్యశ్చ మధురస్తిక్తో గ్రాహీస్యాద్దోషనుత్॥ వ్రణదోషం కఫం వాతం పిత్తం చార్శంచ నాశయేత్। పక్వాతిసార కుష్ఠంచ రక్తపిత్తం వినాశయేత్॥ నిర్యాసోఽస్య మతోనామ్నా కుందురుః సంజ్ఞభాషితః॥

అందుగుచెట్టు పుష్టికరముగ, వగరుగ, శీతవీర్యముగ, మధురముగ, చేదుగ, మలబద్ధకరముగ యుండును. మరియు రక్తదోషమును, వ్రణదోషమును, కఫమును, వాతమును, పిత్తమును, మొలలను, పక్వాతిసారమును, కుష్ఠమును, రక్తపిత్తమును నాశముచేయును. దీని జిగురును ‘కుందురు’ యనియెదరు.

అందుగుజిగురు పేర్లు.

శ్లో॥ కుందురుకః సౌరాష్ట్రిః శిఖరీకుందురుక కుందురుకస్తీక్ష్ణః।
గోపురకోబహుగంధః పాలిందో భీషణశ్చ సుగంధకః॥

కుందురుక, సౌరాష్ట్రి, శిఖరి, కుందురు, కుందురుక, తీక్ష్ణ, గోపురక, బహుగంధ, పాలింద, భీషణ, సుగంధక, (ముకుంద, సుగంధ, కుంద, పాలంక్య, శిఖరిణీ, పాలంకి, కుందక, ముకుంద, కుందు తీక్ష్ణగంధ, కుందుర, శల్లకీద్రవ, కుందురు, వీరాలావ, పాలంక, ఖర్పుర, సౌరాష్ట్ర, నాగసహాద్రిజ, శల్లకీనిర్యాస, ఇవి అందుగుజిగురు సంస్కృతనామములు. హిందీ—కుందురు. కన్నడము—ఇడకల. ఆంగ్లము—ఓలిబానమ్. Olibanam



గుణము భావప్రకాశ.

శ్లో॥ కుందురు ర్మధుర స్తిక్త స్తీక్ష్ణ స్త్వచ్యః కటుర్హరేత్।
జ్వరస్వేద గ్రహాలక్ష్మీ ముఖరోగ కఫానిలాన్॥

అందుగుజిగురు మధురముగ, చేదుగ, తీక్ష్ణముగ, చర్మమునకు హితవుగ, కారముగ యుండును. మరియు, జ్వరమును, చెమటను, గ్రహబాధను, దరిద్రమును, ముఖరోగమును, కఫమును, వాతమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కుందురు ర్మధుర స్తిక్తః కఫపిత్తార్తిదాహనుత్।
పానే లేపేచశిశిరః ప్రదరామయ శాంతికృత్॥

అందుగుజిగురు, మధురముగ, చేదుగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, ప్రదర వ్యాధులను, శాంతింపజేయును. కడుపులోనికి పుచ్చుకొనినను, పైనబూసుకొనినను శీతలమునుగలిగించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కుందురుర్మధుర స్తీక్ష్ణ స్తిక్తోరుచ్యః కటుస్మృతః। స్నిగ్ధ స్త్వచ్య స్తథాచోక్తో
జ్వరస్వేద కఫాపహః॥ రక్తరుక్ప్రదరం వాత మలక్ష్మీం గ్రహపీడనం।
రక్తాతిసారం యూకాంచనాశయేదితి కీర్తితః॥

అందుగు జిగురు మధురముగ, తీక్ష్ణముగ, చేదుగ, రుచికరముగ, కారముగ, స్నిగ్ధముగ, చర్మమునకు హితవుగ, చేదిగ యుండును. మరియు జ్వరమును, చెమటను, కఫమును, రక్తవికారమును ప్రదరమును, వాతమును, దరిద్రమును, గ్రహపీడను, రక్తాతిసారమును, పేలను నాశముచేయును.

మరియు శోఢల నిఘంటు.

శ్లో॥ శర్కరా సహితం మేహం వృషణస్య వ్యథాం హరేత్॥

పంచదారను కలిపిన అందుగుజిగురు ప్రమేహమును, అండములబాధను హరించును.

లక్షణము.

అందుగచెట్టు చాలా గొప్పవృక్షము. ఆకులు వేపాకులవలె యుండును. కాయను మూడు రేఖలుండును. దీని జిగురును కుందురుష్క మనియెదరు. జిగురు కొంచము తెలుపుగా యుండును. స్వల్పసువాసనకూడా యుండును. దీని మాత్ర నాల్గు రతులు. వృక్ష, జిగురు ప్రధానము.

గంధఫిరోజా పేర్లు.

శ్లో॥ తురుష్కో యావనో వల్కః పిణ్యాకః పిండితః కపిః।
సిహ్లక సిహ్లసారశ్చ పీతసారః కరేవరః॥

తురుష్క, యావన, వల్క, పిణ్యాక, పిండిత, కపి, సిహ్లక, సిహ్లసార, పీతసార, కరేవర, (భూమిమణి, ధూమవర్ణ, సుగంధిక, కపిజ, కల్క, పిండతైలక, కృత్రిమక, లేపన, అచల, సుగంధి, కృపీట, యుక్తియుక్త, పిండిక, కపితైల, కపినామక, సిల్లక, కపితైల, కపిచల, ముక్త, సైంహికారస, కపిల, పిండార, చల, వర, సిహ్లపిండిక, సిద్ధ, పావన, పవన, పిష్టక, తైలపర్ణి, వృకధూప, కపిచంచల, యావల, తైలాఖ్య, యాన, యవనదేశజ, చంచలతైలక ఇవి గంధఫిరోజా సంస్కృతనామములు. హిందీ—గంధఫిరోజా. కన్నడము— తైల. ఆంగ్లము—లిక్విడ్అంబర్. Liquid amber

4

గుణము భావప్రకాశ.

శ్లో॥ సిహ్లకః కటుకః స్వాదుః స్నిగ్ధోష్ణః శుక్రకాంతికృత్ ।
వృష్యః కంఠ్యః స్వేదకుష్ఠ జ్వరదాహ గ్రహాపహః ॥

గంధఫెరోజా, కారముగ, మధురముగ, స్నిగ్ధముగ, వేడిగ, శుక్లజనకముగ, కాంతిప్రద ముగ, ధాతుపుష్టిగ, కంఠమునకు హితవుగ యుండును. మరియు చెమటను, కుష్ఠను, జ్వరమును, గ్రహపీడను హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ తురుష్కః సురభి స్తిక్తః కటుస్నిగ్ధశ్చ కుష్ఠజిత్ ।
కఫపిత్తాశ్మరీ మూత్రాఘాత భూతజ్వరార్తిజిత్ ॥

గంధఫెరోజా సువాసనగ, చేదుగ, కారముగ, స్నిగ్ధముగ యుండును. మరియు కుష్ఠను, కఫమును, పిత్తమును, శిలామేహమును, మూత్రాఘాతమును, భూతబాధను, జ్వరమును నివర్తిచేయును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ తురుష్కః కటుతిక్తోష్ణః స్నిగ్ధోవాత బలాసనుత్ ।
త్వగ్దోషకండూ కుష్ఠఘ్నం సురభి ర్దేవతాప్రియః ॥

గంధఫెరోజా కారముగ, చేదుగ, వేడిగ, స్నిగ్ధముగ, సుగంధముగ, దేవతాప్రియముగ యుండును. మరియు వాతమును, కఫమును, చర్మదోషమును, దురదను, కుష్ఠను హరించును.

వివరణము.

గంధఫెరోజా జిగురుగా తెలుపుగా గోధుమవర్ణము గలిగి మెత్తగా వెన్నవలె యుండును. ఇది ఇతరదేశములనుండి వచ్చుచున్నది. దీని పేరులలో యవనదేశజ తురుష్క మొదలగు నామములను బట్టి ఇతరదేశమునందేదని తేటపడుచున్నది. మరియు సిహ్లక, సిహ్లసారయను నామములను బట్టిన్ని, ఈ రసగుణాదికములను బట్టిన్ని, ఇతరదేశముల దున్న అందుగు చెట్లవంటి చెట్ల జిగురుయని గ్రహించవలెను. 'జిగురు' ప్రధానము దీనిని పలాస్త్రీకి వ్రణములకు యుపయోగింతురు.

ప్రేంఖణపు చెట్టు పేర్లు.

శ్లో॥ ప్రియంగుః ప్రియవల్లీచ ఫలినీకంగునీప్రియా ।
వృత్తాం గోవందనీ శ్యామ కారంభా పర్ణ భేదినీ ॥

ప్రియంగు, ప్రియవల్లీ, ఫలినీ, కంగునీ, ప్రియా, వృత్తా, గోవందనీ, శ్యామ, కారంభా, పర్ణభేదినీ, (గౌరీ, ధూమ్రవర్ణ, వనితా, నారివల్లభా, విష్వక్సేన, కోలగిరి, గంధఫలీ, కాంతా, లతా, గంధాఢ్యా), సుప్రఫలా, అంగనా, గంధపలా, కృష్ణపుష్పి, కృశాంగీ, మహిలాహ్వయ, ప్రియాళి, కట, శీత, మంగల్యా, శ్రేయసీ, అంగనాప్రియ ఇవి ప్రేంఖణము సంస్కృతనామములు. హిందీ - ప్రియంగు ఫూల్ప్రియంగు. కన్నడము — నెర్లిలగు. అరవము — ప్రియంగు. లాటిన్ — ప్రూనిస్ మహలెబ్, Pranas Mahaleb, Scientific (Anglaia Roxburghiana)

గుణరాజనిఘంటు.

శ్లో॥ ప్రియంగుః శీతలా తిక్తా దాహపిత్తా స్రదోషజిత్ ।
వాంతి భ్రాంతి జ్వర హరా వక్త్రజాడ్య వినాశనీ ॥

ప్రేంఖణము శీతలముగ, చేదుగ, యుండును. మరియు తాపమును, పిత్తమును, రక్తదోషమును, వాంతిని, భ్రాంతిని, జ్వరమును, వక్త్రజాడ్యములను, (నోటిసంబంధ దోషములను) నాశము చేయును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ ప్రియంగుః శీతలాతిక్తా తువరానిల పిత్తహృత్ । రక్తాతియోగదౌర్గంధ్య. స్వేద దాహ జ్వరాపహా ॥ గుల్మతృట్విష మోహఘ్నీ తద్వద్గంధప్రియంగుకా । తత్ఫలం మధురం రూక్షం కషాయం శీతలం గురు ॥ విబంధాధ్మా. న బలకృ త్సంగ్రాహి కఫపిత్తజిత్ ॥

ప్రేంఖణము శీతలముగ, చేదుగ, వగరుగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తాధిక్యమును, దుర్గంధమును, చెమటను, తాపమును, జ్వరమును, గుల్మమును, పిపాసను, విషమును, మోహమును హరించును. గంధప్రేంఖణముకూడా ఈగుణములే కలిగియుండును.

ప్రేంఖణపుకాయ మధురముగ, రూక్షముగ, వగరుగ, శీతలముగ, గురుకరముగ, మలబద్ధకరముగ, కడుపుబ్బరము కలిగించునదిగ, బలప్రదముగ, సంగ్రాహిగ, కఫమును, పిత్తమును హరించునదిగయుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ గంధప్రియంగు స్తువర స్తిక్తో వృష్యశ్చశీతలః । కేశ్యో వాంతి భ్రాంతి దాహ పిత్త రక్తరుజ స్తథా ॥ జ్వర మోహ స్వేద కుష్ఠ ముఖజాడ్య తృషా హరేత్ । వాతం గుల్మం విషం మోహం మేదంచైవ వినాశయేత్ । రక్తపిత్తం నాశయతి బీజమస్యకషాయకం । మధురం శీతలం రూక్షం తువరం గ్రాహకం గురు ॥ మల స్తంభకరం బల్యం పిత్తఘ్నం కఫనాశనం । ఆధ్మానకారకంచైవ మునిభిః పరికీర్తితం ॥

ప్రేంఖణము వగరుగ, చేదుగ, ధాతుపుష్టిగ, శీతలముగ, వెంట్రుకలకు హితవుగ యుండును. మరియు వాంతిని, భ్రాంతిని, తాపమును, పిత్తమును, రక్తదోషమును, జ్వరమును, మోహమును చెమటను, కుష్ఠను, ముఖరోగమును, పిపాసను, వాతమును, గుల్మమును, విషదోషమును, మోహమును, కొవ్వును, రక్తపిత్తమును నాశము చేయును.

ప్రేంఖణబీజము వగరుగ, మధురముగ, శీతలముగ, రూక్షముగ, లవణరసముగ, గ్రాహకముగ, గురుకరముగ, మలబద్ధముగ, బలప్రదముగ, పిత్తహరముగ, కఫనాశకముగ, కడుపుబ్బరకారిగ యుండును.

సుగంధప్రేంఖణ గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ సుగంధ ఫలినీ శీతా సుగంధిః కుష్ఠదాహనుత్ ।
జ్వరం రక్తవికారంచ నాశయేదితి కీర్తితా ॥

సుగంధప్రేంఖణము శీతలముగ, సుగంధముగ, యుండును. మరియు కుష్ఠను, తాపమును, జ్వరమును, రక్తదోషమును నాశము చేయును.

లక్షణము.

ప్రేంఖణము గుబురుగాతి చెట్టు. తీగవలె కనుపించును. ఇది పర్వతములమీద యుండును. దీని ఆకులు పొగడ ఆకులవలె యుండును. దీని పుష్పమంతయు బహుసన్నని వెంట్రుకవంటి కేసరము ... లును. దీనికాయలు బాదముకాయల యాకారముగా బహుచిన్నవిగాయుండి. దానిలో ... బీజములుండును. బీజములోని పప్పు బహు సువాసనగా యుండును. అరబ్బా మొదలగు గంధ ... లో వేయుదురు. ఈచెట్టు చక్రవర్తి ... కాయమాత్ర ఆకులు ... సువాసన గలది ... సువాసనగలది, రెండు కేసములు, ...

పిక్కచెట్టు పేర్లు.

శ్లో॥ స్పృక్కాసాద్బ్రాహ్మణీ దేవీ మాలతీ కోటికామధుత్।
నిగూహాం బర్బరం లంఘం సంధినాళంచ పాచకం॥

స్పృక్కా, బ్రాహ్మణీ, దేవీ, మాలతీ, కోటికా, మధుత్, నిగూహా, బర్బర, లంఘ, సంధినాళ, పాచక, (పంచపత్రీ, దేవపత్రీ, నిర్మలా, పిశునా, వధూ, కోటివర్షా, లఘ్వీ, సంధిపటీంలప్రస్పృకా, సుకుమార, సుగంధి, శుభా, మధురా, అస్పృక్, మధుస్రావా, లతా, లఘుసముద్రా, అలంకోపికా, లతామాధుర్, లంకారికా, కపిలా, దేవపుత్రికా, దేవపత్రీ), స్పృక్కా, లంకాయికా, లంకాపికా, మధు, మాలతికా, మాలాని, పంచగుప్తిరస, సముద్రాంతా, కపిత్థి, వధూలా, మాలా, లంకోపికా, తపస్కర, చారక, చండా ఇవి పిక్కచెట్టు సంస్కృతనామములు. హిందీ - అస బరగ, అస్పరక. కన్నడము—హిక్క. అరవము—కారిసులచి. లాటిన్—సాలివియా బెంగలేన్సిస్, అనిసోమిలాస్ మలబారికా. Saiivia Bengalensis; Ani-somelas Malabarica Scientffic (Trigonella cornicnlata).

గుణము భావప్రకాశ.

శ్లో॥ స్పృక్కా స్వాద్వీహిమావృష్యా తిక్తా నిఖిలదోషనుత్।
కుష్ఠకండూ విషస్వేదదాహాస్ర జ్వర రక్తహృత్॥

పిక్కచెట్టు మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, చేదుగ, సమస్తదోషములను హరించునదిగ యుండును. మరియు కుష్ఠును, దురదను, విషదోషమును, చెమటను, తాపమును, రక్తదోషమును, రక్తధాతుగతజ్వరమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ స్పృక్కా కటు కషాయాచ తిక్తా శ్లేష్మార్తికాసజిత్।
శ్లేష్మ మేహాశ్మరీ కృచ్ఛ్ర నాశనీచ సుగంధిదా॥

పిక్కచెట్టు కారముగ, వగరుగ, చేదుగ, సుగంధముగ యుండును. మరియు కఫసంబంధ బాధను, దగ్గును, కఫమును, ప్రమేహమును, శిలామేహమును, మూత్రకృచ్ఛ్రమును, నాశముచేయును.

మరియు మదనపాల నిఘంటు.

శ్లో॥ స్పృక్కా స్వాదు హిమా వృష్యకుష్ఠాశ్మరి త్రిదోషనుత్॥

పిక్కచెట్టు మధురముగ, శీతలముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు కుష్ఠును, శిలామేహమును, త్రిదోషములను (వాత పిత్త కఫములను) హరించును.

మరియు రాజవల్లభ నిఘంటు.

శ్లో॥ స్పృక్కాతు మధురాపాకే హృద్యాచ కఫ పిత్తనుత్॥

పిక్కచెట్టు మధురపక్వమైనది, మనఃప్రియమైనది, కఫ పిత్తములను హరించునది.

లక్షణము.

పిక్కచెట్టు విశేషవాసన గలిగియుండును. ఉత్తరదేశమందు ప్రసిద్ధముగ ప్రచారము గలదిమాత్ర రెండు మాషములు శ్వాక్రపథ్యానము.

పుండరీకవృక్షము పేర్లు.

శ్లో॥ ప్రపౌండరీకం చక్షుష్యం పుండర్యం పౌండరీయకం।
పుండరీకం సుపుష్పంస్యాత్ శ్రీపుష్పం కమలం తథా॥

ప్రపౌండరీక, చక్షుష్య, పుండర్య, పౌండరీయక, పుండరీక, సుపుష్ప, శ్రీపుష్ప, కమల, మూలపాఠనపాఠ్య సనేత్ర, శ్వేతక, పాండర్య, పండరీ, శితా, పుండరీయక, పాండరీ, తాలపుష్పక,



పాలపుష్ప, స్థలపద్మ, దృష్టిప్రద, పాంజ, అబుజ, ఇవి పుండరీకవృక్ష సంస్కృత నామములు. హింది—పుండరియా. కన్నడము—పుండరీక

గుణము భావప్రకాశ.

శ్లో॥ పౌండర్యం మధురం తిక్తం కషాయం శుక్రలంహితం।
చక్షుష్యం మధురం పాకే వర్ణ్యం పిత్త కఫప్రణుత్॥

పుండరీక వృక్షము మధురముగ, చేదుగ, వగరుగ, శుక్లజనకముగ, శీతలముగ, నేత్రములకు హితవుగ, మధురపక్వముగ శరీరకాంతిప్రదముగ, పిత్తమును, కఫమును, హరించునదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ప్రపౌండరీకం చక్షుష్యం మధురం తిక్తశీతలం।
పిత్తరక్తవ్రణం హంతి జ్వరదాహ తృషాపహం॥

పుండరీకవృక్షము నేత్రములకు హితవుగ, మధురముగ, చేదుగ, శీతలముగ, యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, వ్రణమును, జ్వరమును, తాపమును, పిపాసను హరించును.

లక్షణము

పుండరీక వృక్షము సుగంధముతో కూడినది. దీనిని యూనానివైద్యులు 'మసూరా' యని యందురు. దీనిఆకులు పచ్చగాయుండును. దీని కఱ్ఱకూడా పచ్చగా యుండును దీని మాత్ర 2 మాషము శ్వాక్రపథ్యానము.

గంధితగరుపుచెట్టు పేర్లు.

శ్లో॥ తగరం కుటిలం వక్రం వినమ్రం కుంచితం నటం।
శఠంచ నహుషాఖ్యంచ దద్రుహస్తంచ బర్హణం॥

తగర, కుటిల, వక్ర, వినమ్ర, కుంచిత, నట, శఠ, నహుషాఖ్య, దద్రుహస్త, బర్హణ, (కాలానుసార్య, లఘుమ, జిహ్మ, దీపన, చక్ర, మహోరగ, పాదిక, వక్రము, ఇవి గంధితగర సంస్కృత నామములు.

పిండీగంధితగరపు పేర్లు.

శ్లో॥ పిండీతగరకంచైవ పార్థివం రాజహర్షణం।
కాలానుసారకం క్షత్రం దీనం జిహ్మం మునింమథా॥

పిండీతగరక, పార్థివ, రాజహర్షణ, కాలానుసారక, క్షత్ర, దీన, జిహ్మ, ముని, ఇందు, (దండహస్తి, బర్హణ, ఇవి పిండీగంధితగర సంస్కృతనామములు. హింది—తగర. కన్నడము—తగర. లాటిన్—వ్రెలేరియన హార్డ్వికిటీ). Vreleriana Hardwicitrii.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తగరం శీతలం తిక్తం దృష్టిదోష వినాశనం।
విషార్తి శమనం పథ్యం భూతోన్మాద భయాపహం॥

గంధితగరము శీతలముగ, చేదుగ, పథ్యకారిగ యుండును మరియు, దృష్టిదోషమును, విషబాధను, భూతబాధను, ఉన్మాదమును, భయమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ తగరం శీతలం పథ్యం తిక్తం మధు లఘుస్మృతం। స్నిగ్ధం పాకేచ కటుకం
తువరం విషనాశకం॥ నేత్రమస్తక రోగంచ రక్తదోషం త్రిదోషకం।
భూతోన్మాద మపస్మారం భూతబాధాంచ నాశయేత్॥

గంధి తగరము శీతలముగ, లఘుకరముగ, చేదుగ, మధురముగ, శేలికగ, స్నిగ్ధముగ, కటుచర్మముగ, నగరుగ యుండును మరియు విషదోషమును, నేత్రరోగములను, శిరోరోగములను, రక్తదోషమును, త్రిదోషములను, భూతసంబంధ మాన్మాదమును, అపస్మారమును, భూతబాధను, నాశ ము జేయును.

మరియు శోఢల నిఘంటు.

శ్లో॥ తగరం కుష్ఠజి త్ప్రోక్తం దృక్శీర్షం వ్యాధిజిద్లఘు॥

గంధితగరము, కుష్ఠును, నేత్రరోగములను, శిరోరోగములను హరించును. మరియు శేలికయునది.

ద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ తగరద్వయముష్ణంస్యా స్స్వాదు స్నిగ్ధం లఘుస్మృతం।
విషాపస్మార శూలాక్షిరోగ దోషత్రయాపహం॥

గంధితగరము, పిండితగరమును రెండును వడిగను, మధురముగను స్నిగ్ధముగను, శేలికగను యుండును. మరియు విషదోషమును, అపస్మారమును, శూలను, నేత్రరోగమును, త్రిదోషములను హరించును.

లక్షణము.

గంధితగరపుచెట్టు సుగంధముగల వృక్షము. ఈ వృక్షము ఉత్తరఖండ పర్వత ప్రాంతముల యందు గలదు. ఇది గంధితగరపుచెట్టని, పిండితగరపుచెట్టని రెండు భేదములుగా యుండును. గుణమూ ఒకటేనై యున్నది. దీనికి నందివర్ధన వృక్షమనికూడా నామాంతరము గలదు. ఈ చెట్టు పెద్దదిగా యుండును, ఆకులు గన్నేరు ఆకులవలె పొడవుగా యుండును. పుష్పములు పచ్చగా చిన్నవిగా అయిదు రేకలు గలిగి యుండును.

సూ:— చెప్పకట్టాకులవంటి ఆకులుగల మూలికను అంగడులలో సర్వత్ర విక్రయించు చున్నారు. వైద్యులు వాడుచున్నారు సువాసనలేదు. దంతధావన కుపయోగించు పేడకలలో దీనిని భావప్రకాశలో చెప్పియుండుటచే వృక్షముగాని, ఈ అల్పమూలిక గాదు.

కుంకుమపువ్వు పేళ్లు.

శ్లో॥ కుంకుమం ఘుసృణం రక్తం కాశ్మీరం పీతకం వరం।
సంకోచం పిశునం ధీరం బాహ్లీకం శోణితాభిదం॥

కుంకుమ, ఘుసృణ, రక్త, కాశ్మీర, పీతక, వర, సంకోచ, పిశున, ధీర, బాహ్లీక, శోణితా భిధ, (కాశ్మీరజ, వసుమార్తక, పీతన, ఘస్ర, ఖల, రజ, దీపక, లోహిత, సౌరభ, కాశ్మీరజన్మ, అగ్నిశిఖ, వీర, చారు, వరయానిక, వరిబాహ్లీక, అగ్నిశేఖర, అసృక, శఠ, శోణిత, వరేణ్య, అరుణ, కాలేయక, జాగుడకాంత, వహ్నిశిఖ, కేసర, ఆశ్ర, రుధిర, కేసరక, వర్ణ, పీత, అభ్రాభిఖ్య, సంకో చ, పిశునాంశక, మాల్య. రాభా, శుభజనారుక, ఇవి కుంకుమపువ్వు సంస్కృతనామములు. హిందీ- కేసర. కన్నడము—కుంకుమ. అరవము—కుంకుమపువ్వు. ఆంగ్లము—సేఫరన్. Saffrou.

భేదములు భావప్రకాశ.

శ్లో॥ కాశ్మీరదేశ జేక్షేత్రే కుంకుమం యద్భవేద్ధితత్। సూక్ష్మకేసరమారక్తం
పద్మగంధి తదుత్తమం॥ బాహ్లీకదేశసంజాతం కుంకుమం పాండురం మతం।
కేతకీగంధయుక్తం తన్మధ్యమం సూక్ష్మకేసరం॥ కుంకుమం పారశీకే
యన్మధుగంధితదీరితం। ఈషత్పాండురవర్ణం తదధమం స్థూలకేసరం॥

కాశ్మీరదేశపు భూములయందు పుట్టుచున్నమగు కుంకుమపువ్వు సూక్ష్మకేసరములతో కూడినదై ఎఱ్ఱరంగుగలిగి కమలమువంటి సువాసనతో యుండును. ఇది ఉత్తమమైనది. బాహ్లీకదేశమునందు పుట్టుచున్నమగు కుంకుమపువ్వు పాండువర్ణముగలదై మొగలిరేకులవంటి సువాసనగలిగి సూక్ష్మకేసరముల



తో కూడినదై యుండును ఇది మధ్యమమైనది. పారశీకదేశమునం దుద్భవించునగు కుంకుమపువ్వు తేనె వంటి వాసనగలదై కొంచెము పాండువర్ణము గలిగి, స్థూల, (పెద్దవగు కేసరములతో కూడియుండును. ఇది అధమమైనది.

లక్షణము ద్రవ్యచిహ్న నిఘంటు.

శ్లో॥ అవ్యక్తరక్తమామోది మర్దనాత్కర్ణికాత్మకం।స్థిరరాగం కరేలగ్నం భగ్నం
కుంకుమముత్తమం॥ హీనమేవాగ్నికా శీర్ణం గిరం పాండురకేసరం॥

ప్రకటముగాని యెఱుపురంగుగలిగి, సుగంధముగలదై యుండి, నలిచినచేతితో అంటునట్టి రంగుమారక, మెదటిరంగుగానేయుండు కుంకుమపువ్వు ఉత్తమమైనది. అగ్నివంటి ప్రకాశముగు రంగు గలిగి పాండువర్ణముగల కేసరములతో కూడియుండు కుంకుమపువ్వు వివర్ణత్వము, గుణహీనమైనదిగ నెవంగునది.

గుణము భావప్రకాశ

శ్లో॥ కుంకుమం కటుకం స్నిగ్ధం శిరోరుగ్వ్రణ జంతుజిత్।
తిక్తం వమిహరం వర్ణ్యం వ్యంగదోషత్రయాపహం॥

కుంకుమపువ్వు కారముగ, స్నిగ్ధముగ, శిరోరోగమును, వ్రణమును, జంతువులను హరించు నదిగ, చేదుగ, వాంతిహరముగ, శరీరకాంతిజనకముగ, వ్యంగవాతదోషమును, త్రిదోషములను హరించు నదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కుంకుమం సురభితిక్తకటూష్ణం కాస వాత కఫ కంఠరుజఘ్నం।
మూర్ధశూల విషదోష వినాశనం రేచనంచ తనుకాంతికారకం॥

కుంకుమపువ్వు సువాసనగలది, చేదుగలది, కారముగలది, వేడిగలది, మరియు దగ్గును, వాత మును, కఫమును, కంఠరోగమును, మూర్ధశూలను, విషదోషమును, నాశముచేయును. విరేచనకారి, మరియు శరీరకాంతిని కలిగించునది.

మరియు రాజవల్లభ నిఘంటు.

శ్లో॥ కుంకుమం రేచకం ప్రోక్తం కండూవైవర్ణ్య నాశనం॥

కుంకుమపువ్వు విరేచనకారిగ యుండును. మరియు దురదను, శరీరవివర్ణత్వమును నాశము జేయును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ కుంకుమం కటుకం స్నిగ్ధం శిరోరుగ్వ్రణ జంతుజిత్।
ఉష్ణం హాస్యకరం వర్ణ్యం వ్యంగదోషత్రయాపహం॥

కుంకుమపువ్వు కారముగ, స్నిగ్ధముగ, (చమురుగలదిగ) వేడిగ, నవ్వును కలిగించునదిగ శరీరకాంతిజనకముగ, యుండును. మరియు శిరోరోగమును, వ్రణమును, జంతువులను, వ్యంగవాతము ను, త్రిదోషములను (వాత పిత్త కఫములను) హరించును.

లక్షణము.

కుంకుమపువ్వుచెట్లు కాశ్మీర, బాహ్లీక, పారశీకములందు విశేషముగా యుత్పన్నమగు చున్నవి. ఇది క్షుపజాతిలో అధిక చిన్నదిగాక పెద్దదిగాక మధ్యరకపు క్షుపగా యుండును, ఈ మూలమునందు వక కణుపులాగు ఏర్పడును. పైన గొలగా పుష్పము బయలువెడలును. ఆపువ్వులలో రంతువులవలె కేసరములు వెడలును. ఆకేసరములు పుష్పగలసిన యెఱుపురంగుగయుండును ములు కుసుంబాపువ్వులోని కేసరముల ఆకారముగా యుండును. ఆకేసరములను వేరి జాగ్రత్త డుదు. అన్నిటిలో కాశ్మీరదేశపు కుంకుమపువ్వు శ్రేష్ఠమైనది. పారశీకమందు కుంకుమపువ్వును

విశేషములుగా యుండనోపును. గర్భిణీస్త్రీలు దుష్ప్రసవముకొరకు ప్రసవమగునట్లు, మాత్రను కొందరు కల్పింతురు. ప్రసవానంతరమునకు ఆర్తవరోగ నివారణ కొరకు మాత్రవలెను పుష్పప్రతినిధి భక్షింతురు. దీని ద్రవ్యము సమమగునట్లు మాదీఫలములు, కోష్ఠ, ప్రతినిధి, దాల్చిని, మాత్ర [illegible] మాషము. 'పుష్పకేసరి' ప్రధానము.

తృణకుంకుమపువ్వు పేర్లు.

శ్లో॥ తృణకుంకుమం తృణాగ్రం గంధితృణం శోణితంచ తృణపుష్పం।
గంధాధికం తృణోర్ధం తృణగౌరం లోహితంచ నవసాంజ్ఞం॥

తృణకుంకుమ, తృణాగ్ర, గంధితృణ, శోణిత, తృణపుష్ప, గంధాధిక, తృణోర్ధ, తృణగౌర, లోహిత, ఇవి తృణకుంకుమపువ్వు సంస్కృతనామములు. హిందీ—తృణకేసర.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తృణకుంకుమం కటూష్ణం కఫమారుతశోఫనుత్।
కుండూతిపామా కుష్ఠామదోషఘ్నం భాస్వారంపరం॥

తృణకుంకుమపువ్వు కారముగ, వేడిగ, జఠరదీపనకారిగయుండును. మరియు కఫమును, వాతమును, శోఫను, దురదను, పామాయను కుష్ఠును, కుష్ఠును ఆమదోషమును హరించును.

లవంగము పేర్లు.

శ్లో॥ లవంగం శిఖరం దివ్యం లవంచ చందనపుష్పకం।
శ్రీపుష్పం దేవకుసుమం భృంగారం వారిసంభవం॥

లవంగ, శిఖర, దివ్య, లవ, చందనపుష్పక, శ్రీపుష్ప, దేవకుసుమ, భృంగార, వారిసంభవ, (శ్రీసంజ్ఞ, శ్రీప్రసూనక, కలికోత్తమ, శిశిర, దీప్య, సుషిర, తీక్ష్ణ, వారిజ్ప్రసూన, లవంగక, లవప్రసూనక, కలికా ఇవి లవంగ సంస్కృతనామములు. హిందీ—లోంగు, లౌంగు. కన్నడము లవంగకలికా. అరవము—కిరవ్వెర. ఆంగ్లము—క్లోవజ్. Cloves. ల్యాటిన్—క్యారియోఫిలస్ అరమేటికస Caryophllus aromaticus.

గుణము భావప్రకాశ.

శ్లో॥ లవంగంకటుకం తిక్తం లఘునేత్రహితం హిమం। దీపనం పాచనం రుచ్యం
కఫపిత్తాస్రనాశకృత్ ॥ తృష్ణాంఛర్దింతథాధ్మానం శూలమాశు వినాశయేత్
కాసం శ్వాసంచ హిక్కాంచ క్షయం క్షయయతిధ్రువం॥

లవంగము కారముగ, చేదుగ, తేలికగ, నేత్రములకు హితవుగ, శీతలముగ, జఠరదీపనముగ పక్వముచేయునదిగ, రుచికరముగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషములను, పిపాసను, వాంతిని, కడుపుబ్బరమును, శూలను, దగ్గను, శ్వాసను, ఎక్కిళ్లను, క్షయరోగమును, నశింపజేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ లవంగం శీతలం తిక్తం చక్షుష్యం భుక్తరోచనం।
వాతపిత్తకఫఘ్నంచ తీక్ష్ణం మూర్ధరుజాపహం॥

లవంగము శీతలముగ, చేదుగ, నేత్రములకు హితవుగ, భక్షించిన వస్తువును రుచిపరచునదిగ, తీక్ష్ణముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, కఫమును, మూర్ధరోగములను హరించును.



మరియు

శ్లో॥ లవంగం శోషకం తీక్ష్ణం విపాకే మధురం హిమం।
వాతపిత్తకఫామఘ్నం క్షయకాసాస్రదోషనుత్॥

లవంగము వేడిగ, తీక్ష్ణముగ, మధురవిపాకముగ, శీతలముగ, యుండును మరియు వాతమును, పిత్తమును, కఫమును, ఆమమును, క్షయను, దగ్గను, రక్తదోషమును, నివారించేయును.

మరియు గణనిఘంటు.

శ్లో॥ లవంగం విశదం తీక్ష్ణం చక్షుష్యం భుక్తపాచనం।
వాతపిత్తహరం వృష్యం స్నిగ్ధం మూర్ధరుజాపహం॥

లవంగము విశదముగ, తీక్ష్ణముగ, నేత్రములకు హితవుగ, భుజించిన ఆహారమును పక్వముచేయునదిగ, వాతపిత్తహరముగ, మనప్రియముగ, స్నిగ్ధముగ, మూర్ధరోగహరముగ యుండును.

ద్రావకగుణము గుణపాఠము.

శ్లో॥ ఇంద్రపుష్పద్రవం బల్యం రేతః పుష్టికరం పటు।
వాతపిత్తవ్యయా నాశశ్లేష్మ కాసక్షయాపహం॥

లవంగద్రావకము బలకరముగ, శుక్లవృద్ధిగ, రుచిగలదిగ, యుండును. మరియు వాతమును, పిత్తమును, కఫమును, దగ్గును, క్షయను హరించును.

తైలగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ దేవపుష్పోద్భవం తైల మగ్నికృద్వాత నాశనం।
దంతవేష్ట కఫార్తిఘ్నం గర్భిణ్యా వమనాపహం॥

లవంగతైలము జఠరజనకమైనది. మరియు వాతమును, దంతములబాధను, కఫరోగములను, గర్భిణీస్త్రీల వమనమును హరించును.

వివరణము.

లవంగపుచెట్లు మలబారు, నీలగిరి ప్రాంతములలో విశేషముగా పెంచెదరు. ఉద్యానవనములలో అచ్చటచ్చట కొన్నిచోట్లను ఆంధ్రదేశమునందునను పెంచెదరు. ఇది సన్నమూకాండము. మాని పైచెక్క నలుపురంగుగ యుండును. ఆకులు పొడవై ఆమలకవలె యుండి, లవంగముకన్న కొంచెము సువాసనగా యుండును పూత గుత్తులుగా వెడలును. ఆపూగుత్తులలోనే లవంగములు అలవంగములే పూలు అయియున్నవి. మాత్ర మూడుమాషములు దీనిప్రతినిధి దాల్చిని, కలింగపుష్పము, పుష్ప ప్రధానము.

జాజికాయ పేర్లు.

శ్లో॥ జాతీఫలం జాతిసస్యం శాలూకం మాలతీఫలం।
మదశౌండం జాతిసారం పుటం సౌమనసంఫలం॥

జాతీఫల, జాతిసస్య, శాలూక, మాలతీఫల, మదశౌండ, జాతిసార, పుట, సౌమనసఫల, (మజ్జసార, సస్యక, ఫలజాతి, కోశక, సుమనఫల, జాతికోశ, జాతికోశ, కోశ, రాజభోగ్య, [illegible] కోశ, జాతిఫల, జాతిశస్య, జాతిసార, జాతిస్పృగ్, మాలతీసుత, సుమనఫల, ఇవి జాజికాయ సంస్కృతనామములు. హిందీ—జాయఫల్. కన్నడము—జాతీఫల. అరవము—జాతికరాయ. ఆంగ్లము—నట్‌మెగ్. Nutmeg.

గుణము భావప్రకాశ.

శ్లో॥ జాతీఫలం రసేతిక్తం తీక్ష్ణోష్ణం రోచనంలఘు।
కటుకం దీపనంగ్రాహి స్వర్యం శ్లేష్మానిలాపహం॥

శ్లో॥ నిహంతిముఖవైరస్యం మలదౌర్గంధ్య కృష్ణతాః।
కృమికాసవమిశ్వాస శోషపీనస హృద్రుజః॥

జాజికాయ చేదుగ, తీక్ష్ణముగ, వేడిగ, రుచికరముగ, తేలికగ, కారముగ, జఠరదీపన ముగ, మలబద్ధకరముగ, స్వరమును శుద్ధిచేయునదిగ, యుండును. మరియు కఫమును, వాతమును, ముఖ వికారమును, మలమునందలి దుర్గంధమును, మలమునందలి నలుపురంగును, కృమిని, దగ్గును, వాంతిని, శ్వాసను, శోషను, పీనసను, హృద్రోగమును, హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ జాతీయఫలం జపామోష్ణం కటు కంఠామయార్తిజిత్।
వాతాతిసారమేహఘ్నం లఘువృష్యంచ దీపనం॥

జాజికాయ వగరుగ, వేడిగ, కారముగ, తేలికగ, ధాతువృద్ధిగ, జఠరదీపనకారిగ యుం డును. మరియు కంఠరోగములను, వాతాతిసారమును, ప్రమేహమును హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ జాతీఫలంచ తిక్తోష్ణం శూలవాత బలాసనుత్।
ప్రమేహశమనం వృష్యం ముఖగంధాతిసారనుత్॥

జాజికాయ చేదుగ, వేడిగ, ధాతువృద్ధిగ, యుండును. మరియు శూలను, వాతమును, కఫ మును, ప్రమేహమును, నోటిదుర్గంధమును, అతిసారమును, హరించును.

తైలగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ తైలం జాతీఫలోద్భూతం సముత్తేజన మగ్నిదం।
జీర్ణాతిసార శమనమాధ్మా నాక్షేప శూలహృత్॥
ఆమవాతహరం బల్యం దంతవేష్ట వ్రణార్తినుత్॥

జాజికాయతైలము తేజస్సుగ, జఠరజనకముగ, బలకరముగ, యుండును. మరియు జీర్ణా తిసారమును, కడుపుబ్బరమును, ఆక్షేపకవాతమును, శూలను, ఆమవాతమును, దంతములబాధను, వ్రణ బాధను, హరించును.

దాహకగుణము ద్రవ్యగుణము.

శ్లో॥ జాతీఫలం దాహక మగ్నిమాంద్యంహరే దజీర్ణం హరంతిదోషం।
బల్యా వయఃపుష్టికరం విధత్తేవాతాతిసారం హరతి తీవ్రదోషం॥

జాజికాయదాహకము అగ్నిమాంద్యహరముగ, అజీర్ణనివారకముగ, బలప్రదముగ, వయస్సు ను నిలుపునదిగ, పుష్టికరముగ, వాతాతిసారహరముగ, తీవ్రదోషనివారకముగ యుండును.

ఫలశ్రేష్ఠత భైషజ్యచికిత్స.

శ్లో॥ జాతీఫలంసశబ్దంచ స్నిగ్ధం గురుపకాస్యతే।
లఘుకం శబ్దహీనంచ రూక్షాంగం మతినిందితం॥

మోగించినశబ్దముగలిగియుండి, చిక్కదనముగలదై, బరువుగల జాతికాయ శ్రేష్ఠగుణము లుగలది. తేలికగా యుండి మోగించిన శబ్దములేక చమురు లేకయుండు జాజికాయ అతినిందితమైనది.

జాపత్రిపేర్లు.

శ్లో॥ జాతిపత్రి జాతికోశః సుమనః పత్రికాపిచ।
మాలతీపత్రికాచైవ పోక్తా సౌమనసాయినీ॥



జాతిపత్రి, జాతికోశ, సుమనఃపత్రికా, మాలతీపత్రికా, సౌమనసాయినీ, (జాతిపత్రి, జాతికోశ, సుమనపత్రి, జాతికోశి, జాతీకల్వక్, మాలతీ, పత్రిక, సుమనస, ఇవి జాపత్రి సం స్కృతనామములు. హిందీ—జావిత్రి. కన్నడము—జాయకత్రి. ఇంగ్లీషు—మేసి. Menco.

గుణము భావప్రకాశ.

శ్లో॥ జాతీపత్రీలఘుః స్వాదుః కటూష్ణారుచి వర్ణకృత్॥
కఫకాసవమిశ్వాస తృష్ణ కృమి విషాపహా॥

జాపత్రి తేలికగ, మధురముగ, కారముగ, వేడిగ, రుచికరముగ, శరీరకాంతిజనకముగ, యుండును. మరియు కఫమును, దగ్గును, వాంతిని, శ్వాసను, పిపాసను, కృమిని, విషదోషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ జాతీపత్రీ కటుస్తిక్తా సురభిః కఫనాశనీ।
వక్త్రవైశద్య జననీ జాడ్యదోష నికృంతనా॥

జాపత్రి కారముగలది, చేదుగలది, సువాసనగలది, కఫనాశకమైనది. నోటివిశుద్ధిపరచు నది, జడదోషమును నివర్తిచేయునది.

దాహక గుణము గుణపాఠము.

శ్లో॥ జాపత్రిదాహకం వృష్యం బల్యం పుంసత్వ సిద్ధిదం।
వాతగుల్మహరంపిత్తం మదమేహ ప్రజాయతే॥

జాపత్రిదాహకము ధాతువృద్ధిగ, బలకరముగ, పుంసత్వప్రదముగ, వాతగుల్మమును హరించు నదిగ, పిత్తకారిగ, మదకరముగ, ప్రమేహజనకముగ యుండును.

వివరణము.

జాజికాయచెట్లు మలబారుళందు విశేషముగా వేసి పెంచెదరు. ఇది విశేష గొప్పదగు వృక్షము. దీని ఆకులు మొదట వెడల్పు తక్కువగ మధ్యను వెడల్పుగ చివరకొనగలిగి యుండును. పూలు బొడ్డుపక్షి ముద్దగా నుండును. కాయ పోకకాయంతలావుగ పైన దళసరియగు తొటగలిగి కొంచము కోలగా కొన్ని, కేవలగుండ్రముగా కొన్ని, సపోటాకాయ రంగుగాయుండును. పై తొట వలిచిన లోపటికాయకు జాపత్రి చిక్కమువలె చుట్టుకొని యుండును. ఆచిక్కమును వలిచి యెండించిన నే జాపత్రి. పై డిప్పల సహితముగా యున్న పచ్చిజాజికాయలు మద్రాసుపట్టణ అంగళ్లలో నిల్వ యుంతురు. జాజికాయ దర్పనాశకము బదస్సు, దీనిప్రతినిధి, జాపత్రి, మాత్ర రెండు రతులు మొదలు పది రతులవరకు జాపత్రి దర్పము వణమునది, గులాబీపువ్వు, ప్రతినిధి, జాజికాయ, దీనిమాత్ర నాలు గు రతులు మొదలు ఓక మాషమువఱ్కు. 'ఫలము, ఫలముపైనుండు చిక్కము' ప్రధానము.

పెద్దయాలకుల పేర్లు.

శ్లో॥ యాలాస్థూలాచ బహులా పృథ్వీకా త్రిపుటాపిచ।
భద్రైలా బృహదేలాచ చంద్రబాలాచ నిష్కుటిః॥

స్థూలఏలా, బహులా, పృథ్వీకా, త్రిపుటా, భద్రైలా, బృహదేలా, చంద్రబాలా, నిష్కు టి. (మహేలా, తాడకీఫల, స్థూల, త్రిదివోద్భవ, సురభిత్వక్, మహేలా, కమ్ర, మయూరి, మమా రికా, పృథ్వీ, గోపుటా, కాయస్థా, కాంతా, భృంగాదిగర్భసంభవ, ఇంద్రాణీ, పంత్రి, దీర్ఘగాధా, నిష్కుటీ, వర్ణసంభవ, బాలా, బలవతి, ఏలికా, స్ఫుటా, తాడకా, ఫలికా, మాలవి, వాహిని, రుజీ, సాగరగర్భిణీ, గంధాలిగర్భ మహైలా, ఇవి పెద్దయాలకుల సంస్కృతనామములు. హిందీ—బడీయి లాయిచీ. కన్నడము—పరమాలక్కి. అరవము—ఏలమ్. ఇంగ్లీషు—లార్జికార్డామామ్. Latge Cardamom.

## గుణము భావప్రకాశ.

శ్లో॥ స్థూలైలా కటుకా పాకే రసేచానల కృల్లఘుః ।
రూక్షోష్ణా శ్లేష్మపిత్తాస్ర కండూశ్వాస తృషాపహా ॥
హృల్లాస విషవత్యాస్య శిరోరుగ్వమి కాసనుత్ ॥

పెద్దయాలకులు కటుపక్వముగ, కారముగ, జఠరాగ్నిజననముగ, తేలికగ, రూక్షముగ, ఉష్ణముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తవికారమును, దురదను, శ్వాసను, పిపాసను, వోక్కిలిగారుటను, విషదోషమును, వస్తిబాధను, నోటివ్యాధిని, శిరోరోగమును, వాంతిని, దగ్గును, హరించును.

## మరియు గణనిఘంటు.

శ్లో॥ స్థూలైలా రక్తపిత్తఘ్నీ మధు శుక్రాశ్మజిద్ధిమా ।
తృష్ణా హృల్లాస కండూఘ్నీ పిత్తశ్లేష్మ మదాపహా ॥

పెద్దయాలకులు శీతలమైనవి. మరియు రక్తపిత్తమును, వాంతిని, శుక్లమును, శిలామేహమును, పిపాసను, వోక్కిలిగారుటను, దురదను, పిత్తరోగములను, కఫరోగములను, హరించును.

మరియు,

శ్లో॥ స్థూలైలా రోచనీ తీక్ష్ణా లఘూష్ణా కఫవాతజిత్ ॥
సుగంధిః పాచకా శీతా చాగ్నిదీప్తికరీమతా ॥

పెద్దయాలకులు రుచిప్రదముగ, తీక్ష్ణముగ, తేలికగ, వేడిగ, కఫవాతహరముగ, సుగంధముగ, శీతలపాకముగ, జఠరదీప్తికరముగ యుండును.

## చిన్నయాలకుల పేర్లు.

శ్లో॥ సూక్ష్మైలా ద్రావిడీ తుచ్ఛా గోలాంగీ బాహులా త్రుటీ ।
ఏలా కపోతవర్ణా చ చంద్రబాలా చ నిష్కుటీ ॥

సూక్ష్మైలా ద్రావిడీ, తుచ్ఛా, గోలాంగీ, బహులా, త్రుటీ, ఏలా, కపోతవర్ణా, చంద్రబాలా, నిష్కుటీ, (ఇంద్రభూషా, ద్రావిడా, పాయా, బహుళా, ద్విష, కంకోలేలా, త్రిపుటా, త్రివే[illegible], ఉపకుంచికా, శుద్ధా, కోరంగీ, వయస్థా, తీక్ష్ణగంధా, భృంగపర్ణికా, సూక్ష్మైలా భద్రకారిణీ, [illegible] గంధఫలీకా, సుగంధి, చంద్రికా, స్వేదతైల, ఐంద్రఫలా, ఇవి చిన్నయాలకుల సంస్కృతనామములు. హిందీ—చోటీయిలాయిచీ కన్నడము—యాలక్కి. అరవము—ఏల, ఇలాంచి. ఆంగ్లము—థిల్ సీల్ కార్డమమ్ Theolsser Carda-mum.

## గుణము భావప్రకాశ.

శ్లో॥ ఏలాసూక్ష్మా కఫశ్వాస కాసార్శో మూత్రకృచ్ఛ్రహృత్ ।
రసేతు కటుకా శీతా లఘ్వీ వాతహరీమతా ॥

చిన్నయాలకులు కారముగ, శీతలముగ, తేలికగ, యుండును. మరియు కఫమును, శ్వాసను, దగ్గును, మొలలను, మూత్రకృచ్ఛ్రమును, వాతమును హరించును.

## మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ ఏలాతిక్తోష్ణ కాసఘ్నీ కఫరక్తార్తి సారజిత్ ।
ప్రమేహ కృచ్ఛ్రదోషఘ్నీ ప్రదర స్వారుచింజయేత్ ॥
కండూతిః ప్రవణా హంతి ముఖమస్తకశోధనీ ॥



యాలకులు చేదుగ, వడిగ, యుండును. మరియు దగ్గును, కఫమును, రక్తాతిసారమును, ప్రమేహమును, మూత్రకృచ్ఛ్రమును, ప్రదరవ్యాధిని, అరుచిని, దురదను, విషదోషమును, వ్రణమును, వా[illegible]దును. నోటిని, శిరస్సును శుద్ధిపరచును

## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ స్ఫుటీ స్తిక్తాచ శీతాచ రసేకటుర్లఘుస్మృతా । సుగంధిః పిత్తలాస్రైన ముఖమస్తకశోధనీ ॥ గర్భపాతకరీ రూక్షా వాతశ్వాస కఫాపహా । కాసార్శః క్షయ విషరుగ్వస్తికంఠరుజం హరేత్ ॥ మూత్రాశ్మరీం వ్రణం కండూం నాశయేదితి కీర్తితా ॥

యాలకులు చేదుగ, శీతలముగ, కారముగ, తేలికగ, సుగంధముగ, పిత్తకరముగ, నోటిని శిరస్సును శుద్ధపరచునదిగ, గర్భపాతమును కలిగించునదిగ, రూక్షముగ, యుండును, మరియు వాతమును, శ్వాసను, కఫమును, దగ్గును, మొలలను, క్షయను, విషదోషమును, వస్తిరోగమును, కంఠవ్యాధిని, మూత్రకృచ్ఛ్రమును, శిలామేహమును, దురదను, నాశముచేయును.

## ద్వయగుణము రాజనిఘంటు.

శ్లో॥ ఏలాద్వయం శీతలతిక్తముష్ణం సుగంధి పిత్తార్తి కఫాపహారి ।
కరోతి హృద్రోగమలార్తి వస్తిపుంస్త్వఘ్నమత్రస్థ విరామగుణాధ్యా ॥

పెద్దవి చిన్నవి రెండు రకముల యాలక్కాయలు శీతలముగ, చేదుగ, వేడిగ, సుగంధముగ, పిత్తబాధ నివారకముగ, కఫహారముగ, హృద్రోగజనకముగ, యుండును. మరియు మలబాధను, వస్తిదోషమును, పుంసత్వమును హరించును. రెండిటిలో పెద్దవి గుణాధికమైనవి.

## ద్రావిడగుణము గుణపాఠము.

శ్లో॥ త్రుటిర్ద్రవం మనోజ్ఞపథ్యం మేహపిత్త వినాశనం ।
మేహశూలారుచిం హన్యాం స్యా రక్తపిత్తవినాశనం ॥

యాలకులద్రావకము హృదయప్రియమైనది. ధాతువృద్ధిగలది మరియు ప్రమేహమును, పిత్తమును, మేహశూలను, అరుచిని, రక్తపిత్తమును, నాశముచేయును.

## వివరణము.

రెండువిధములగు యాలక్కాయల చెట్లు యొక్క ఆకారము ఒకేయుండి, చిన్న పెద్ద భేదములు మాత్రముగా యుండును. ఇవి మలబారు, నీలగిరి, బెంగాలు, ప్రాంతములలో విశేషముగా పని పెంచెదరు ఆంగ్లేయ ఉద్యానవనములలో అచ్చటచ్చటవేసి పెంచుచున్నారు. కాయలుకూడా కాయుచున్నవి. యాలక చెట్టు ఆకారమంతయు పెట్టితామర, (అనగా పసుపుచెట్టువలె కొమ్మలు లేనటువంటి) ఆకారముగాయుండి, ఆకులు పదునుగా కొంచము నలుపుగా యుండును దీని చివరను, మొగలిపూ మొగ్గవంటి మొగ్గపుట్టి, అది వికసించి పుష్పములు బయలుదేరును పుష్పరేకుల మొదటను, చివరను, యెరుపురంగునున్నూ, మధ్య తెలుపురంగునున్నూ, యుండును. పుష్పమధ్యను అండముతు జాలు వెడలును. ఆజాలువంటి కాయలు కాయును. కాయలు పచ్చి సమయములలో నాగుయుండి, పండి తయారగునపుడు నాగు రాలిపోవును. చిన్నకాయలచెట్టు ఆకులు కొన్ని ఆకులవలె సన్నగా యుండును దీని పుష్పము తెలుపుగల గులాబిపుష్పము, పటికిన చదార. పెద్దదానికి చిన్నది, చిన్నదానికి పెద్దది ప్రతినిధులు. మాత్ర అయిదు రతులు మొదలు పది రతులవరకు. బీజ ప్రధానము.

## చలవమిరియముల పేర్లు.

శ్లో॥ కంకోలకం కోషఫలం కంకోలో ద్వీపసంభవా ।
స్థూల మరీచః కాకోల కోరకో మాధవోచిత ॥

కంకోలక, కోశఫల, కంకోల, కృతఫల, స్థూలమరీచ, కాకోల, కోరక, మాగధీ, (కోశఫల, శైలసాధక, ఫల, గంధద్రవ్యము, కృతిఫల, కటుకఫల, కటుక, కోలమరీచ, మాగధోచిత, ద్రవ్య, సుగంధఫల, ఇవి చలవమిరియము ప సంస్కృతనామములు. హిందీ. శీతలచీని, కబాబచీని. ఆంగ్లము—క్యూబెబ పెప్పర్. Cuber pepper

గుణము భావప్రకాశ.

శ్లో॥ కంకోలం లఘుతీక్ష్ణోష్ణం తిక్తం హృద్యం రుచిప్రదం।
ఆస్యదౌర్గంధ్య హృద్రోగ కఫవాతామయాంధ్యహృత్॥

చలవమిరియము తేలికగ, తీక్ష్ణముగ, వేడిగ, చేదుగ, మనస్సుకీయముగ, రుచిప్రదముగ యుండును. మరియు నోటిదుర్గంధమును, హృద్రోగమును, కఫమును, వాతరోగములను, రేచీకటిని హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కంకోలం కటుతిక్తోష్ణం వక్త్రజాడ్య హారంపరం।
దీపనం పాచనం రుచ్యం కఫవాత నికృంతనం॥

చలవమిరియములు కారముగ, చేదుగ, వేడిగ, నోటిజడత్వహారకముగ, జఠరదీపనముగ, పచనము చేయునదిగ, రుచికరముగ, కఫమును, వాతమును హరించునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కంకోలం కటుకం తిక్తముష్ణం దీపనపాచనం। రుచ్యం సుగంధి హృద్యంచ లఘుచ కఫనాశకం॥ ముఖజాడ్యం వాతరోగం హృద్రోగంచ క్రిమీంస్తథా అంధత్వం ముఖదౌర్గంధ్యమామంచైవాగ్నిమాంద్యకం॥ నాశయేదితిచ ప్రోక్తామృషిభిః సూక్ష్మదర్శిభిః। ఏతేగుణాస్తుసుబృహత్కంకోలస్య సమీరితాః॥

చలవమిరియములు కారముగ, చేదుగ, వేడిగ, జఠరదీపనముగ, పచనము చేయునదిగ, (శీఘ్ర కారిగ) రుచికరముగ, సుగంధముగ, హృద్యముగ, తేలికగ, యుండును. మరియు కఫమును, ముఖజాడ్యమును, వాతరోగమును, హృద్రోగమును, కృములను, రేచీకటిని, నోటిదుర్గంధమును, ఆమమును, అగ్నిమాంద్యమును, నాశము చేయును. పెద్ద చలువమిరియము కూడా ఇవే గుణములు గలిగియుండును.

లక్షణము.

చలవమిరియములు హిమాలయ పర్వతములందు దును, చీనాదేశమునందును యుత్పన్నమగుచున్నవి. దీనికాయలు మిరియములవలె యుండును. ఇవి చిన్నవి పెద్దవి రెండువిధములుగా యుండును. పెద్దవి నోటిలోవేసిన కారముగా యుండి, పాచనశక్తి గలిగియుండును. చిన్నవి నోటిలో వేసిన చల్లగా యుండును. పీనియాదు యాలుపలవంటి, పిప్పరమెంటువంటి సువాసనయుండును. వీనిలో దోసరితన్నముగలవానిని పెద్దవనియు, చలువని తన్నముగలవానిని చిన్నవనియు యందురు. రెండింటి రుచిలోను చాలాభేదముగలదు. దీని దర్పము ననామకని చందనము, ప్రతినిధి, దాల్చిని, చిన్నయాలకులు, మాత్ర రెండు మాషములు. ఫలప్రధానము.

నాగసంపెంగ పేర్లు.

శ్లో॥ ఋషిప్రోక్తం చంపకస్తుస్వాఖ్యః సంజ్ఞేయో నాగచంపకః।
ఫణిచంపక నాగాహ్వశ్చంపకో వనజః శరః॥

నాగచంపక, ఫణిచంపక, నాగాహ్వ, చంపక, వనజ, శర, (నాగాహ్వచంపక, నాగపుష్ప, నాగకేసరక, ఇవి నాగసంపెంగ వృక్ష సంస్కృతనామములు. హిందీ—నాగచంపా. కన్నడము—నాగచంపెగె.



గుణము రాజనిఘంటు.

శ్లో॥ నాగచంపకః కటూష్ణో హంతి కఫధ్వంసనో వర్ణ్యః॥
చక్షుష్యో వ్రణరోపీ వహ్నిస్తంభం కరోతి యోగగుణాత్॥

నాగసంపెంగ కారముగ, వేడిగ, వాతహారముగ, కఫనివారకముగ, శరీరకాంతిజనకముగ, నేత్రములకు హితకరిగ, వ్రణరోపణముగ, కొన్ని ఔషధముల చేర్చుటచే, అగ్ని స్తంభనచేయునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నాగనామ చంపకస్తు వర్ణ్యశ్చోష్ణః కటుస్మృతః।
వ్రణరోపణకారీచ చక్షుష్యః కఫ వాతహా।
వస్తంతరస్య సంయోగ దగ్ని స్తంభ కరోమతః॥

నాగసంపెంగ శరీరకాంతికారకముగ, వేడిగ, కారముగ, వ్రణరోపణకారిగ, నేత్రములకు హితవుగ, కఫమును, వాతమును హరించునదిగ, వస్తుసంయోగమువలన అగ్నిస్తంభనకారిగ యుండు.

నాగకేసరముల పేర్లు.

శ్లో॥ కింజల్కం కనకాఖ్యంచ కేసరం నాగకేసరం।
చాంపేయం నాగకింజల్కం నాగేయం కాంచనంతథా॥

కింజల్క, కనకాఖ్య, కేసర, నాగకేసర, చాంపేయ, నాగకింజల్క, నాగేయ, కాంచన (వర్ణ, హేమకింజల్క, రుక్మ, హేమ, పింజర, ఫణి, పన్న, యోగాదికేసర, పంచభూహ్వయ, నాగపుష్ప, నాగ, మహాపద్మ, రాజపుష్ప, ఫలక, స్వర్ణధారిణ, కాంచనాహ్వయ, భుజంగాఖ్య, పన్నగప్రియ, కనక, హేమకాంచన, మహాగ్ని, చాటకి, జాంబూనద, ఉరగాఖ్య, పన్నగేసర, నాగాఖ్య, కేసరి, నాగీయ, ఫణికేసర, పున్నాగ, ఇవి నాగకేసరముల సంస్కృతనామములు. హిందీ—నాగకేసర కన్నడము—నాగకేసర. అరవము—నాగలు. లాటిన్—మెస్సుయాఫెరియా. Mesuaferrea.

గుణము భావప్రకాశ.

శ్లో॥ నాగపుష్పం కషాయోష్ణం రూక్షం లఘ్వామపాచనం।
జ్వర కండూ తృషాస్వేదచ్ఛర్ది హృల్లాస నాశనం।
దౌర్గంధ్య కుష్ఠ వీసర్ప కఫ పిత్త విషాపహం॥

నాగకేసరములు వగరుగ, వేడిగ, రూక్షముగ, తేలికగ, ఆమమును పక్వము చేయునదిగ యుండును. మరియు జ్వరమును, దురదను, పిపాసను, చెమటను, వాంతిని, డొల్లగరుటను, దుర్గంధమును, కుష్ఠమును, విసర్పమును, కఫమును, పిత్తమును, విషదోషమును హరించు.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ నాగకేసర మల్పోష్ణం లఘుతిక్తం కఫాపహం।
వస్తివాతా మయఘ్నంచ కంఠశీర్ష రుజాపహం॥

నాగకేసరములు, స్వల్పవేడిగ, తేలికగ, చేదుగ యుండును. మరియు కఫమును, వస్తిరోగమును, వాతవ్యాధిని, కంఠరోగములను, శిరోరోగములను, హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ నాగకేసర మత్యుష్ణం వమిపిత్త కఫాపహం।
వస్తిరుగ్విష వాతాస్ర కండూఘ్నం కీనురేచనం॥
ప్రదరాజీర్ణ గుల్మఘ్నం వంధ్యానామపి గర్భదం॥

నాగకేసరము ఆగ్నికృద్ధిగలది. మరియు వాంతిని, పిత్తమును, కఫమును, వస్తిరోగమును, విషబాధను, వాతరక్తమును, దురదను హరించును. శిథిలశిరోవేదనకారి, మరియు ప్రదరరోగమును, అతి ర్లమును, గుల్మమును, హరించును. వంధ్యాస్త్రీలకు గర్భమును గలిగించును. (అనగా స్త్రీరోగముల మందు విశేషశక్తి గలుగని భావము)

మరియు గణనిఘంటు.

శ్లో॥ కేసరం విషవీసర్పరక్తార్శోఘ్నమి కుష్ఠహృత్ ।
హృల్లాస ఖుశ దౌర్గంధ్య తృష్ణా పిత్త బలాసజిత్ ॥

నాగకేసరములు విషదోషమును, విసర్పమును, రక్తవికారమును, మొలలను, కుష్ఠను, హొల్లుగాయటను, ఖుడవాతమును, దుర్గంధమును, పిపాసను, పిత్తమును, కఫమును హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ నాగకేసరకం తిక్తం కషాయం చామపాచకం। కించిదుష్ణం లఘురూక్షం పిత్తశ్లేష్మకఫాపహం ॥ ఖుడవాతం రక్తరుజం వాతం కండూంచ హృల్లాస ధామ్। స్వేదదౌర్గంధ్య విషతృట్ కుష్ఠ వీసర్పనాశనః ॥ వస్తిపీడా వాత రక్త కంఠమస్తక శూలనుత్ ॥

నాగకేసరములు చేదుగ, వగరుగ, ఆమమును పక్వము చేయునదిగ, స్వల్పవేడిగ, తేలికగ రూక్షముగ, యుండును. మరియు పిత్తమును, వాంతిని, కఫమును, ఖుడవాతమును, రక్తవికారమును, వాతమును, దురదను, హృద్రోగమును, చెమటను, దుర్గంధమును, విషదోషమును, పిపాసను, కుష్ఠును, విసర్పమును, వస్తిబాధను, వాతరక్తమును, కంఠరోగములను, శిరోరోగములను, శూలను, హరించును.

లక్షణము.

నాగసంపెంగ, నీలసంపెంగ ఈ రెండు వృక్షములు మధ్యమాకారముగా యుండును. నీలసంపెంగ ఆకులు రామఫలపుచెట్టుఆకులవలె యుండును. పుష్పములు, నీలపురంగుగా యుండును. నీలసంపెంగ, నాగసంపెంగ రెండి పూబొడ్డులను నాగకేసరములనియెదరు. నాగకేసరములు రెండుజాతుల చెట్లనుండి కలుగును. ఇవి గోవా ప్రాంతములనుండి వచ్చుచున్నవి. మాత్ర ఓక మాషము. పుష్ప ప్రధానము.

మందపుదాల్చినిచెక్క పేర్లు.

శ్లో॥ త్వచం వరాంగం శకలం త్వక్చోచం తనుకం వరం ।
లాటపర్ణం ఘనం భృంగం గురుత్వ కస్వర్ణభూమికం॥

త్వచ, వరాంగ, శకల, త్వక్చోచ, తనుక, వర, లాటపర్ణ, ఘన, భృంగ, గురుత్వక్, స్వర్ణభూమిక, (మోచ, సరళ, ఉత్కట, స్నేహా, లలాటపర్ణ, ముఖశోధ, ప్రియ, త్వక్ష, వల్కల, ఇందిర, సురభి, శ్లక్ష్ణ, రామక, లవంగసోరా, నాగత్వక్, లవంగక, మధురత్వక్, మాంగల్యా, శ్రీవల్క, సుదవల్కల, రామేష్ఠ, విజ్జుల, చోలా, గుడత్వచ, పత్రచోచ, సురభివల్కల, సూతకోటి, త్వక్పత్ర, ముఖశోధన, సింహల, బల్య, సురస, కామవల్లభ, బహుగంధ, వనప్రియ, గంధవల్కల, లటపర్ణ, నీల, రామవల్లభ ఇవి మందపుదాల్చినచెక్క సంస్కృతనామములు. హిందీ — తజ, దాలచినీ. కన్నడము — తజ, అరవము — కామఖా, కరు, ఊపట్టాఈ. ఆంగ్లము — సినామన్ బార్క్. Latin (Cinnhmomun Zeylanicun). Cinnaman Bark

దాల్చిని పేర్లు.

శ్లో॥ త్వక్స్వాద్వీతు తనుత్వక్త్వక్స్వా తథా దారుసితాపరా॥

త్వక్స్వాద్వీ, తనుత్వక్, త్వక్, దారుసితా, ఇవిదాల్చిని సంస్కృతనామములు, దక్కన భాషలు సైపిగానే యున్నవలయును.



గుణము భావప్రకాశ.

శ్లో॥ ఉక్తా దారు సితాస్వాద్వీ తిక్తాచానిల పిత్తహృత్ ।
శుకసీః శుక్రలావర్ణ్యా ముఖశోష తృషాపహా ॥

దాల్చిని మధురముగ, చేదుగ, వాతమును, పిత్తమును హరించునదిగ, సువాసనగలదిగ, శుక్లజనకముగ, శరీరకాంతికరముగ, ముఖశోషను, పిపాసను, నివర్తి చేయునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ త్వచం లఘూష్ణం కటుకం స్వాదుతిక్తంచ రూక్షకం ।
పిత్తలం కఫవాతఘ్నం కండ్వామారుచి నాశనం ॥
హృద్వస్తి రోగవాతార్శః కృమి పీనస శుక్రహృత్ ॥

మందపుదాల్చినిచెక్క తేలికగ, వేడిగ, కారముగ, మధురముగ, చేదుగ, రూక్షముగ, పిత్తకరముగ యుండును. మరియు కఫమును, వాతమును, దురదను, ఆమమును, అరుచిని, హృద్రోగమును, వస్తిదోషమును, వాతమును, మొలలను, కృమిని, పీనసను, శుక్లమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ త్వచంతు కటుకం శీతం కఫకాస వినాశనం ।
శుకారిప శమనంచైవ కంఠశుద్ధికరం లఘు ॥

మందపుదాల్చినిచెక్క కారముగ, శీతలముగ, కంఠమును శుద్ధిచేయునదిగ, తేలికగ యుండును. మరియు కఫమును, దగ్గను, శుక్లమును, ఆమమును, శమింపజేయును.

ద్వయగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ త్వక్కట్వీపిత్తలా స్వాద్వీ కంఠశుద్ధి కరీలఘుః । రూక్షా తిక్తావస్తి శుద్ధి కారిణీ చోష్ణదా మతా ॥ కఫహిక్కా వాత కాస కండూ హృద్రోగ నాశినీ । శుక్రంచాస్యః కృమీంశ్చైవ నాశయేదితి కీర్తితా ॥
తను త్వక్సురభి స్తిక్తా స్వాద్వీ బలకరీమతా । ధాతువృద్ధి కరీ వాతపిత్త తృణ్ముఖదోషనుత్ ॥

మందపు దాల్చినిచెక్క కారముగ, పిత్తకరముగ, మధురముగ, కంఠమును శుద్ధిపరచునదిగ, తేలికగ, రూక్షముగ, చేదుగ, వస్తిని శుద్ధిపరచునదిగ, వేడిగ యుండును. మరియు కఫమును, ఎక్కిళ్ళను, వాతమును, దగ్గును, దురదను, హృద్రోగమును, శుక్లమును, మొలలను, కృమిని, నాశము చేయును.

దాల్చిని సువాసనగలదిగ, చేదుగ, మధురముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, యుండును. మరియు వాతమును, పిత్తమును, పిపాసను, ముఖశోషమును హరించును.

దీపకగుణము గుణపాఠము.

శ్లో॥ దాచినీత్వగ్ద్రవం వృష్యం వాతఘ్నం క్రిమినాశనం।
అజీర్ణ మందవహ్నించ హిక్కాచ్ఛర్ది వినాశనం ॥

దాల్చిని దీపకము ధాతువృద్ధిగలది. మరియు వాతమును, క్రిమిని, అజీర్ణమును, మందాగ్నిని, ఎక్కిళ్ళను, వాంతిని నాశము చేయును.

తైలగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ వహ్నిమాంద్యానిలహర మాధ్మానాక్షేప నాశనం ।
వాన్త్యుత్క్లేశ ప్రశమనం సంగ్రాహి దశనార్తిహృత్ ॥
త్వాచం తైలం రజః స్రావి తోయాక్షిప్తం నిమజ్జతి ॥

దాల్చిని తైలము అగ్నిమాంద్యమును, వాతమును, కడుపుబ్బరమును, ఆమ్లపిత్తవాంతులను, వాంతిని, ఉద్గారములను, శమింపజేయును. ముఖదుర్గంధము పోగొట్టును, మరియు దంతశూలను పోగొట్టును. రక్తము కారుచుండిన దాల్చిని తైలమును నీటిలో వేసి యిచ్చిన గుణకరముగా నుండును.

వివరణము.

దాల్చిని చెట్టు సింహళము, చీనా, సుమిత్రా, జావా మొదలగు ఇతర దేశములందును, మలబారులోను, అచ్చటచ్చటగలవు. దాల్చినిచెట్టు మధ్యమాకార వృక్షము. దీని మాను పై చక్క, జామచెట్టు చెక్క ఆకారముగా, సుసుపుగా, తెలుపుగా యుండి, చెక్క పొరలుగా లేచి పోవుచుండును. ఆ లేచిన చెక్క దారాగుగా అమ్మబడుచున్న చెక్క రంగుగ యుండును. ఇట్లు లేచిన చెక్కనే దీని ద్రవ్యముగను ఆకులు పెండలము ఆకుల ఆకారముగా యుండి అంతకన్న మందము గలిగి, దాల్చినిచెక్క పరిమళ మిచ్చుచుండును. పూలలు పసుపురంగుగ గుత్తులుగా పచ్చిపండుగాయలు ఆకుపచ్చగ, పండిన నగడపురంగుగ, కరివేపాకు పండ్లంత యుండును. మలబారుచెక్క దాల్చిని వీర్యవృద్ధిగలది. మంచప్రచెక్క తక్కువస్థకారి, దీని దగ్ధము నణచునది పటిక పంచదార. ప్రతినిధి, సన్నరాష్ట్రము, తాలిసపత్రి, పరుసవు, మాత్ర అరు మాషముల పర్యంతము. శ్వేతక్షీరప్రధానము. (దాల్చిని అరపాలు, అతిస ఒక పాలు చేర్చి నీరులోని నూరి రసము తీసి పంచదారగాని, తేనెగాని చేర్చి ఇచ్చిన రక్తవిరేచనములు కట్టును. పాలు, జావ, పంచదారను చేర్చి ఆహారము— పులుసు, కారము కూడదు)

ఆకుపత్రిపేర్లు.

శ్లో॥ తమాలపత్రకం పత్రం పలాశంచ దలగిచ్ఛదం ।

రోమశం తాపసం వాసో గోమేదం వస్త్రరుం శుకం ॥

తమాలపత్రక, పత్రి, పలాశ, దల, ఛద, రోమశ, తాపస, వాస, గోమేద, వస్త్ర, అంశుక, (సుకుమార, సుపత్ర, రోమశపత్రక, పత్రివాచక, తేజపత్ర, గంధజాత, వంశక, రాజన, దలాహ్వయ, వసనాహ్వయ, ఛదన, అంశుక, సుకుమారక, తమాలక, గోపన, వసన, తమాలగంధ, ఇష్టగంధ. తీక్ష్ణరస, సురస, ఇవి ఆకుపత్రి సంస్కృతనామములు హిందీ—తేజపాత్ తేజపత్ర. కన్నడము—పత్రిక. ఆంగ్లము—ఫాలియామాలబథీ. Falia Malabathy,

గుణము భావప్రకాశ.

శ్లో॥ పత్రకం మధురం కించి తీక్ష్ణోష్ణం పిచ్ఛలం లఘు ।

నిహంతి కఫవాతార్శో హృల్లాసారుచి పీనసాన్ ॥

ఆకుపత్రి మధురముగ, స్వల్పతీక్ష్ణముగ, వేడిగ, పిచ్ఛలముగ, తేలికగ యుండును. మరియు కఫమును, వాతమును, మొలలను, హొల్లుగారుటను, అరుచిని, పీనసను హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ పత్రకం లఘుతిక్తోష్ణం కఫవాత విషాపహం ।

వస్తికండూ త్రిదోషఘ్నం ముఖమస్తక శోధనం ॥

ఆకుపత్రి తేలికగ, చేదుగ, వేడిగ, నోటిని, శిరస్సును శోధించునదిగ యుండును. మరియు కఫమును, వాతమును, విషదోషమును, వస్తిదోషమును, దురదను, త్రిదోషములను హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ పత్రం శ్వాసకాసఘ్నం దీపనం లఘువాతనుత్ ।

కండూవస్తి రుజాచ్ఛర్ది శిరోవక్త్ర విశోధనం ॥

ఆకుపత్రి శ్వాసకాసలను హరించును, జఠరదీపనకారి, తేలికైనది మరియు వాతమును, దురదను, వస్తిదోషమును, వాంతిని, హరించును, శిరస్సును, నోటిని శుద్ధిపరచును.



మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ పత్రముష్ణం లఘు శ్లేష్మ హృల్లాసార్శో నిలాపహం ।

హృద్రోగం పీనసంచాపి త్రిదోషంచైవ నాశయేత్ ।

ఆకుపత్రి వేడిగ, తేలికగ యుండును మరియు కఫమును, హొల్లుగారుటను, మొలలను, వాతమును, హృద్రోగమును, పీనసము, త్రిదోషములను నాశము చేయును.

లక్షణము.

ఆకుపత్రి వృక్షములు ఉత్తరఖండమందును, మలబారునందును, విశేషముగా గలవు. ఆకులు పొడవుగా మందముగా యుండును. దాల్చిని ఆకులవలె, లవంగపు ఆకులవలె, చాలామంది ఆకెత్తరుగాని— అట్లుగాక ఆకుపత్రిచెట్టు వేరైయున్నది. ఇది సుగంధముగల పత్రము. దీని ప్రతినిధి జటామాంసి, దర్పనాశకము కూమి మస్తగి, మాత్ర ఒకమాషము. 'పత్ర' ప్రధానము.

తాళీసపత్రి పేర్లు

శ్లో॥ తాళీసకంతు తాళీసం పత్రం తాళిసపత్రకం ।

తచ్చ ధామలకీపత్రం పత్రాఢ్యంచ శుకోదరం ॥

తాళీసక, తాళీస, పత్ర, తాళిసపత్రక, ఛద, ఆమలకీపత్ర, పత్రాఢ్య, శుకోదర, (తాళిసపత్రి), తాళిసపత్ర, గ్రంథికాపత్ర, తులసీచ్ఛద, పత్రాఖ్య, అర్కబంధు, కరిపత్ర, కరిచ్ఛద, నీల, నీలాంబర, తాళ, తాళీపత్ర, రమాహ్వయ, అలి, సపత్రక, ధాత్రీపత్రక, ముఖరోగహార, హృద్య, సుపత్ర, అర్కవాహ, ఘనచ్ఛద, తాళీశక, ఇవి తాళిసపత్రి సంస్కృతనామములు—హిందీ, తాలిసపత్ర. కన్నడము—తాలీసపత్ర. అరవము—తాళీసపత్ర. లాటిన్—టాక్సస్, బక్కాట. Taxus Baccata - Scientific (Abies we bbiana).

గుణము భావప్రకాశ.

శ్లో॥ తాళీసం లఘు తీక్ష్ణోష్ణం శ్వాసకాస కఫానిలాన్ ।

నిహన్త్యరుచి గుల్మామ వహ్నిమాంద్య క్షయామయాన్ ॥

తాళిసపత్రి తేలికగ, తీక్ష్ణముగ, వేడిగ, యుండును. మరియు శ్వాసను, దగ్గును, కఫమును, వాతమును, అరుచిని, గుల్మమును, ఆమమును, అగ్నిమాంద్యమును, క్షయరోగమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ తాళీసపత్రం తిక్తోష్ణం మధురం కఫవాతనుత్ ।

కాస హిక్కా క్షయ శ్వాసచ్ఛర్దిదోష వినాశకృత్ ॥

తాళిసపత్రి చేదుగ, వేడిగ, మధురముగ యుండును. మరియు కఫమును, వాతమును, దగ్గును, ఎక్కిళ్ళను, క్షయను, శ్వాసను, వాంతిని, వినాశము చేయును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ తాళీసపత్రం మధురం తిక్తం చోష్ణం లఘుస్మృతం । తీక్ష్ణం స్వర్యంచ హృద్యంచ అగ్నిదీప్తికరం మతం ॥ శ్వాసంకాసం కఫం వాతం క్షయ గుల్మారుచీ స్తథా । రక్తదోషం వమింఛామ మగ్నిమాంద్యంచ నాశయేత్ ॥ ముఖరోగంచ పిత్తంచ నాశయేదితి కీర్తితం ॥

తాళిసపత్రి మధురముగ, చేదుగ, వేడిగ, తేలికగ, తీక్ష్ణముగ, స్వరమునకు హితవుగ, మనః ప్రియముగ, జఠరదీపనముగ యుండును. మరియు శ్వాసను, దగ్గును, కఫమును, వాతమును, క్షయను, గుల్మమును, అరుచిని, రక్తదోషమును, వాంతిని, ఆమమును, అగ్నిమాంద్యమును, ముఖరోగమును, పిత్తమును నాశము చేయును.

ఉపయోగము.

జాలివృక్షములు ఉత్తరఖండమందు విశేషముగా యుండును. ఇది గొప్పవృక్షము. దీని ఆకులు సన్నగ, పలుచగా, పొడవుగా యుండును. అంగుళమునకు నిక్కియుండును. మాత్ర అను కటులు మొదలు ఒక మాష పర్యంతము — పత్రి ప్రధానము.

జటామాంసి పేర్లు.

శ్లో॥ జటామాంసీ కృష్ణజటా నలదా జటిలామిషా।
హింసాఖ్యాచ పిసితా పేశీ క్రవ్యాదాచ తపస్వినీ॥

జటామాంసి, కృష్ణజటా, నలదా, జటిలా, ఆమిషా, హింసాఖ్య, పిసిత, పేశీ, క్రవ్యాద, తపస్వినీ, (జటీ, పేషీ, లోమశా, మిశీ, మాంసీ, మిషికా, చక్రవర్తినీ, జటిలినీ, కిరాతినీ, క్రవ్యాద, జటా, క్రవ్యాతి, పిశితా, పిశీ, పేశినీ, మాంసినీ, జటాలా, మేషీ, తామసీ, మాతా, అమృతజటా, భూతజననీ, జటావతీ, మంగళా, మిశికా, లోమశా, శైవభూతా, కేశినీ, ఇవి జటామాంసి సంస్కృత నామములు. హిందీ — జటామాంసి. బాలఛడ. కన్నడము — బహాలగంధ. ఇంగ్లీషు — స్పీకనార్డు. Spikanard. Scientific (Nardostachys Jatamansi).

గుణము భావప్రకాశ.

శ్లో॥ మాంసీ తిక్తా కషాయాచ మేధ్యా కాంతి బలప్రదా
స్వాద్వీహిమా త్రిదోషాస్ర దాహ వీసర్పకుష్ఠనుత్॥

జటామాంసి చేదుగ, వగరుగ, మేధాజనకముగ, శరీరకాంతి కారకముగ, బలప్రదముగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు త్రిదోషములను, రక్తదోషమును, తాపమును, విసర్పమును, కుష్ఠును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ సురభిస్తు జటామాంసీ కషాయా కటుశీతలా।
కఫభూతఘ్ని దాహఘ్ని పిత్తఘ్ని మోదకాంతికృత్॥

జటామాంసి, సువాసనగలదిగ, వగరుగ, కారముగ, శీతలముగ, ఆనందప్రదముగ, శరీరకాంతి జనకముగ యుండును మరియు కఫమును, భూతబాధను, తాపమును, పిత్తమును హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ అత్యంత శీతలా మాంసీ శ్లేష్మామయ వినాశినీ।
రక్తపిత్త విషంహంతి విషూచీ దాహనుజ్వరం॥

జటామాంసి అధికశీతలమైనది. మరియు కఫరోగములను, రక్తపిత్తమును, విషూచిని, తాపమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జటామాంసీతు తువరా శీతలా కాంతికారకా। బల్యా కటుస్స్వాదు తిక్తా
కఫాంతర్దాహపిత్తహా॥ విసర్ప కుష్ఠత్వగ్దోష భూతబాధా జ్వరాపహా।
దాహం త్రిదోషం వాతంచ రక్తదోషం విషం హరేత్॥

జటామాంసి వగరుగ, శీతలముగ, శరీరకాంతికారిగ, బలకరముగ, కారముగ, మధురముగ, చేదుగ యుండును. మరియు కఫమును, అంతర్దాహమును, పిత్తమును, విసర్పమును, కుష్ఠును, చర్మదోషమును, భూతబాధను, జ్వరమును, తాపమును, త్రిదోషములను, వాతమును, రక్తదోషమును, విషదోషమును హరించును.



గంధమాంసి పేర్లు.

శ్లో॥ ద్వితీయా గంధమాంసీచ కేసీభూత జటాస్మృతా।
పిశాచీ పూతనాఖ్యైన భూతకేసీచ లోమశా॥

గంధమాంసి, కేసీ, భూతజటా, పిశాచీ, పూతనా, భూతకేశి, లోమశా, (జటాల, లఘుమాంసీ, నలదా, హింస్రకా, వనీ, తాపసీ, మిండిక, శ్వేతకేశి, ఇవి గంధమాంసి సంస్కృతనామములు. హిందీ — గంధమాంసి. కన్నడము — బహలగంధమాంసి. Scientific (Valerian Jatamansi.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గంధమాంసీ తిక్త శీతా కఫ కంఠామయాపహా।
రక్తపిత్తహరా వర్ణ్యా విషభూత జ్వరాపహా॥

గంధమాంసి చేదుగ, శీతలముగ యుండును మరియు కఫమును, కంఠరోగములను, రక్తపిత్తమును, విషదోషమును, భూతబాధను, జ్వరమును హరించును. శరీరకాంతిని కలిగించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ గంధమాంసీ కషాయాస్యా తిక్తాచోష్ణా ప్రమేహజిత్।
త్వగ్దోష విషవేగామ దాహ కుష్ఠ విసర్పజిత్।

గంధమాంసి వగరుగ, చేదుగ, వేడిగ యుండును. మరియు ప్రమేహమును, చర్మదోషమును, విషవేగమును, ఆమమును, తాపమును, కుష్ఠము, విసర్పమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృష్ణా సుగంధ మాంసీతు కేశ్యా సురభితిక్తకా। వర్ణ్యాచ శీతలా ప్రోక్తా
కఫకంఠరుజాహరా॥ భూతాబాధా రక్తపిత్త రక్షోబాధా జ్వరాపహా।
విషవాతహరేచాన్యే గుణామాంసీ వదీరితాః॥

గంధమాంసి వెంట్రుకలకు హితకరిగ, సువాసనగలదిగ, చేదుగ, శరీరకాంతికారిగ, శీతలముగ యుండును. మరియు కఫమును, కంఠరోగములను, భూతబాధను, రక్తపిత్తమును, రక్షోబాధను, జ్వరమును, విషమును, వాతమును హరించును మరియు జటామాంసికి గల గుణములన్నియు గలవు.

ఆకాశమాంసీ పేర్లు.

శ్లో॥ ఆకాశమాంసీ సూక్ష్మాన్యా నిరాలంబా స్వసంభవా।
సేవాలీ సూక్ష్మపత్రీచ గౌరీ పర్వతవాసినీ॥

ఆకాశమాంసి, సూక్ష్మా, నిరాలంబా, స్వసంభవా, సేవాలీ, సూక్ష్మపత్రి, గౌరీ, పర్వతవాసినీ, ఇవి ఆకాశమాంసి సంస్కృతనామములు. ఇది కేదారమందు విశేషోత్పత్తి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అభ్రమాంసీహిమా శోఫ వ్రణనాడీ రుజాపహా।
లూతా గర్దభజాలాది హారిణీ వర్ణకారిణీ॥

ఆకాశమాంసి శీతలమైనది, శరీరకాంతిని కలిగించునది– మరియు వంజువ్యాధిని, వ్రణమును, నారికురుపును, సాలెపురుగు, గర్దభజాలాదుల విషమును హరించును-

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆకాశమాంసీ వర్ణాతు శీతలా వ్రణశోఫహా। జాలగర్దభకంలూతా విస్ఫోటంచ మసూరికాం॥ నాడీవ్రణం విసర్పాది నాశయేదితి కీర్తితా॥

ఆకాశమాంసి శరీరకాంతికారి. శీతలముగ యుండును. మరియు వ్రణమును, దాహజ్వరమును, రక్తపిత్తమును, మూర్ఛను, విష దోషమును నివారించును. నాశము చేయును.

లక్షణము.

జటామాంసి నల్లజాతి మూలికలై యున్నది. ఇది హిమాలయ ప్రాంతభూములలో విశేషముగా యుండును. దీని వేరులయందు నాకుపచ్చ రంగుగల రోమములవంటి వీసు యుండును. దీని వేరు విశేష సుగంధముగా యుండును. దీని వేరునే యుపయోగింతురు. గంధమాంసి, ఆకాశమాంసి, జటామాంసి భేదములై యున్నవి. వీనిమాత్ర అనుభవులు.

వట్టివేళ్ళ పేర్లు.

శ్లో॥ ఉశీరంతు మృణాలస్యా దభయం సమగంధకం।
రణప్రియం వీరవరం వీరం వీరణ మూలకం॥

ఉశీర, మృణాల, అభయ, సమగంధక, రణప్రియ, వీరవర, వీర, వీరణమూలక, (వీరణ, బహుమూల, అమృణ, ఇష్టకాపథ, శీతమూల, నలద, అమృణాల, సేవ్య, సమగంధక, అవదాహ, లామజ్జక, లఘుభయ, ఇష్టకాపథిక, లఘులయ, అవిదాహ, అవదాహేష్టక, ఇంద్రగుప్త, ఉశీరక, జలవాస, హరిప్రియ, శిశిర, శీతమూలక, వితానమూలక, దాహహరణ, జలమోద, గంధాఢ్య, సుగంధిక, సుగంధమూలక, సుగంధమూల, కంథ, కటాయన, వీరతర, వీరభద్ర, బహుమూలక, ఇవి వట్టివేళ్ళ సంస్కృతనామములు. హిందీ—ఖస. కన్నడము—బలదవేరు. అరవము—వెట్టివేరు. ఇంగ్లీషు—యాండ్రోపోగన్ మురికాటస్. Andropogan Muricats.

నల్లవట్టివేళ్ళ గుణము భావప్రకాశ.

శ్లో॥ వీరణం పాచనం శీతం స్తంభనం లఘుతిక్తకం।
మధురం జ్వరహృద్వాంతి మదఘ్నం కఫపిత్తహృత్॥
తృష్ణాస్ర విషవీసర్ప కృచ్ఛ్రదాహ వ్రణాపహం॥

నల్లవట్టివేళ్ళు పక్వముచేయునవిగ, శీతలముగ, స్తంభనముగ, తేలికగ, చేదుగ, మధురముగ యుండును. మరియు జ్వరమును, వాంతిని, మదమును, కఫమును, పిత్తమును, పిపాసను, రక్తదోషమును, విషదోషమును, విసర్పమును, మూత్రకృచ్ఛ్రమును, తాపమును, వ్రణమును హరించును.

తెల్లవట్టివేళ్ళ గుణము భావప్రకాశ.

శ్లో॥ ఉశీరం పాచనం శీతం స్తంభనం లఘుతిక్తకం।
మధురం జ్వరహృద్వాంతి మదనుత్కఫ పిత్తహృత్॥
తృష్ణాస్ర విషవీసర్పదాహ కృచ్ఛ్ర వ్రణాపహం॥

తెల్లవట్టివేళ్ళు పక్వముచేయునవిగ, శీతలముగ, స్తంభనముగ, తేలికగ, చేదుగ, మధురముగ యుండును. మరియు జ్వరమును, వాంతిని, మదమును, కఫమును, పిత్తమును, పిపాసను, రక్తదోషమును, విషవికారమును, విసర్పమును, తాపమును, మూత్రకృచ్ఛ్రమును, వ్రణమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ఉశీరం శీతలం తిక్తం దాహశ్రమ హరంపరం।
పిత్త జ్వరార్తి శమనం జలసౌగంధ్యదాయకం॥

తెల్లవట్టివేళ్ళు శీతలముగ, చేదుగ, జలమునకు సుగంధమును కలిగించునవిగ యుండును. మరియు తాపమును, శ్రమను, పిత్తజ్వరమును శమింపచేయును.



మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ ఉశీరం శీతలం తిక్తం దాహవాంతి హరందరేత్।
వాతాస్రగ్లాని దోషఘ్నం మూర్ఛామేహ జ్వరంహరేత్॥

తెల్లవట్టివేళ్ళు, శీతలముగ, చేదుగ యుండును. మరియు తాపమును, వాంతిని, వాతమును, రక్తవికారమును, విషదోషమును, మూర్ఛను, మేహజ్వరమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ఉశీరం స్వేదదౌర్గంధ్య దాహపిత్తాస్రరోగజిత్॥

తెల్లవట్టివేళ్ళు చెమటను, దుర్గంధమును, తాపమును, పిత్తమును, రక్తదోషమును హరించును.

వివరణము.

వట్టివేళ్ళు, అవురుగడ్డి సంబంధమగు తృణజాతి వేరులు, ఇవి విశేషముగా వర్షాకాలములయందు దొరుకును. ఇవి నలుపు, తెలుపు, రెండుభేదములుగా యుండును. వీని వేరులు పొడవుగా యుండును. నదీతీరపు ఇసుకనేలలయందు భూములలోనివి సులభముగా త్రవ్వితీయుటకు వీలగును. రేగడ భూములలో యున్నను తీయుటకష్టము. ఈ వేరులను తడికలుగట్టి యెండకాలములో కిటికీలకు, ద్వారాలకు కట్టి నీరు చల్లుచుండిన, విశేష సువాసనతోకూడిన గాలి ఇంటిలో వ్యాపించి ఆరోగ్యముగా యుండును. భావప్రకాశలో వీరణ (నల్లవట్టివేరు) ఉశీర, (తెల్లవట్టివేరు) వేరు వేరుగావ్రాసి, గుణమునకు వ్రాసిన శ్లోకము పేరుమాత్రము మార్చి గుణములు రెండింటికి సమానముగావ్రాసి యున్నది. వెనుక వ్రాసియుంటిని గాన రెండు సమాన రసవీర్యగుణములు గలవగుటచే పేరులు విడదీయలేదు. నల్లవట్టివేరు మాత్ర పావులుత్రము, తెల్లవట్టివేరు మాత్ర రెండు మాషములు.

పచ్చవట్టివేళ్ళ పేర్లు.

శ్లో॥ లామజ్జకం సునాలంస్యా దమృణాలం లయం లఘు।
ఇష్టకాపథికం సేవ్యం నలదంచావదాహకం॥

లామజ్జక, సునాల, అమృణాల, లయ, లఘు, ఇష్టకాపథిక, సేవ్య, నలద, అవదాహక, (సుశీల, శీఘ్రి), దీర్ఘమూల, జలాశయ, అవదాహ, ఇవి పచ్చవట్టివేళ్ల సంస్కృతనామములు, హిందీ—లామజ్జక. Scientific (Andropogon laniger).

గుణము భావప్రకాశ.

శ్లో॥ లామజ్జకం హిమం తిక్తం లఘుదోషత్రయాస్రజిత్।
త్వగ్గామయస్వేద కృచ్ఛ్రదాహ పిత్తాస్రరోగనుత్॥

పచ్చవట్టివేళ్ళు శీతలముగ, చేదుగ, తేలికగ యుండును. మరియు త్రిదోషములను, రక్తదోషమును, చర్మరోగములను, చెమటను, మూత్రకృచ్ఛ్రమును, తాపమును, రక్తపిత్తమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ లామజ్జకం హిమం తిక్తం మధురం వాతపిత్తకృత్।
తృడ్దాహశ్రమ మూర్ఛార్తి రక్తపిత్త జ్వరాపహం॥

పచ్చవట్టివేళ్ళు శీతలముగ, చేదుగ, మధురముగ, యుండును. మరియు వాతమును, పిత్తమును. పిపాసను, తాపమును, శ్రమను, మూర్ఛను, రక్తపిత్తమును, జ్వరమును హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ లామజ్జకంతు మధురం తిక్తం శీతంచ పాచకం। స్తంభనం లఘుపిత్తఘ్నం
వాతతృడ్దాహనాశనం॥ త్రిదోషశ్రమ మూర్ఛాస్రశూల వాంతివినాశనం।

జ్వరంచ రక్తదోషంచ స్వేదమత్ర్యం మదం కఫం। వ్రణం విషం విసర్పంచ నాశయే దితి కీర్తితం॥

పచ్చవట్టివేరు మధురముగ, చేదుగ, శీతలముగ, పక్వముచేయునదిగ, స్తంభనముగ, తేలికగ యుండును. మరియు పిత్తమును, వాతమును, పిపాసను, తాపమును, త్రిదోషములను, శ్రమను, మూర్ఛను, రక్తవికారమును, శూలను, వాంతిని, జ్వరమును, రక్తదోషమును, వమటను, మూత్రకృచ్ఛ్రమును, మదమును, కఫమును, వ్రణమును, విషవికారమును, విసర్పమును, నాశము చేయును.

ఉత్తమలక్షణము భైషజ్య చింతామణి.

శ్లో॥ దీర్ఘమూలం దృఢసూక్ష్మ ముత్తమం గంధసంయుతం।
దేశేసాధారణేజాతం లామజ్జం భద్రకం భవేత్॥

పొడవును, దృఢమును, సన్నదనమును, మంచిసువాసనయు గలిగి సాధారణ దేశమం దున్నదైన పచ్చ వట్టివేళ్ళు శ్రేష్ఠమైనవి.

వివరణము.

పచ్చ వట్టివేరుకూడా అవ్వరుగడ్డి సంబంధమగు తృణజాతివేరులై యున్నవి. ఎఱ్ఱ వట్టివేరు, తెల్లవట్టివేరు రంగులో భేదమున్నట్లు ఇదిన్ని పచ్చరంగుగ యుండును. రసవీర్యాదిగుణములలో వట్టివేళ్లకు దీనికి భేదములేదు గాన రంగుభేదముమాత్రము తప్ప, ఇదియు వట్టివేళ్ల జాతిలోనిభేదవిశేషములయందుండును. మాత్ర రెండుమాషములు.

కురువేరు పేర్లు.

శ్లో॥ వాలకంవారి హ్రీబేరం పింగ మాచమనం కచం।
ఉదీచ్యం వజ్రమందాహ్వం బర్హిష్టం గంధమూలకం॥

వాలక, వారి, హ్రీబేర, పింగ, ఆచమన, కచ, ఉదీచ్య, వజ్ర, మందాహ్వ, బర్హిష్ఠ, గంధమూలక, (వాల, వరిష్ట, కేశవాచక, అంబువాచక, బాలక, కేశనాశక, కచామోద, వరపింగ, కుంతల, కేశనామ, అంబునామక, కేశ, కేశ్య, లలనప్రియ, కుంతలోశీర, హ్రీబేరక, తోయ, జల, ఇవియు, మరియు కేశములకు, జలమునకు, యెన్ని సంస్కృతనామములుగలవో అన్ని సంస్కృతనామములు కురువేరునకు గలవు. హిందీ—సుగంధవాలా. కన్నడము—బాలదవేరు. అరవము—కరుఖాల. లాటిన్—పెవోనియా అడోరటా. Pavonia Odorata.

గుణము భావప్రకాశ.

శ్లో॥ వాలకం శీతలం రూక్షం లఘుర్దీపన పాచనం।
హృల్లాసారుచి వీసర్ప హృద్రోగామాతిసారజిత్॥

కురువేరు శీతలముగ, రూక్షముగ, తేలికగ, జఠరదీపనముగ, పక్వము చేయునదిగ యుండును. మరియు వోల్లుగారుటను, అరుచిని, విసర్పమును, హృద్రోగమును, ఆమాతిసారమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ వాలకం శీతలం తిక్తం పిత్తవాంతి తృషాపహం।
జ్వర కుష్ఠాతిసారఘ్నం కేశ్యం శ్వేత్ర వ్రణాపహమ్॥

కురువేరు శీతలముగ, చేదుగ, వెంట్రుకలకు హితవుగ యుండును. మరియు పిత్తమును, వాంతిని, పిపాసను, జ్వరమును, కుష్ఠును, అతిసారమును, బొల్లిని, వ్రణమును హరించును.



మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ వాలకం శీతలం రూక్షం లఘు దీపనపాచనం।
రక్తపిత్త జ్వర శ్లేష్మ దాహ తృష్ణావ్రణాపహం॥

కురువేరు శీతలముగ, రూక్షముగ, తేలికగ, జఠరదీపనముగ, పక్వముచేయునదిగ, యుండును, మరియు రక్తపిత్తమును, జ్వరమును, కఫమును, దాహమును, పిపాసను, వ్రణమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వాలకం శీతల స్తిక్తః కేశ్యః పాచన కృన్మతః। దీపనో లఘు రూక్షశ్చ కఫపిత్తవమీహరః॥ తృషా కుష్ఠాతిసారఘ్నో జ్వరశ్వాసారుచీ హరః। వ్రణవీసర్ప హృద్రోగ లాలా స్రావహరోమతః॥ రక్తదోషం రక్తపిత్తం కండూ దాహంచ నాశయేత్॥

కురువేరు శీతలముగ, చేదుగ, వెంట్రుకలకు హితవుగ, పచనముచేయునదిగ, మధురముగ, జఠరదీపనముగ, తేలికగ, రూక్షముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, వాంతిని, పిపాసను, కుష్ఠును, అతిసారమును, జ్వరమును, శ్వాసను, అరుచిని, వ్రణమును, విసర్పమును, హృద్రోగమును, వోల్లుగారుటను, రక్తదోషమును, రక్తపిత్తమును, దురదను, తాపమును, నాశము చేయును.

లక్షణము.

కురువేరు కుపచాలచెట్టు వేరు. ఇది జలాశయ సమీపభూములలో యున్నట్టి మొక్క. దీనివేరు చాలా సుగంధముగలది. దీనిని అంగడులయందు విక్రయింతురు దీని మాత్ర ఒకమాషము మూల ప్రధానము.

తుంగగడ్డల పేర్లు.

శ్లో॥ ముస్తం వారిధరో యాబ్ద మేఘాఖ్యః కురువిందకః।
అంబుభృతః తతిత్వాంచ వారివాహ బలాహకః॥

ముస్త, వారిధర, అబ్ద, మేఘాఖ్య, కురువిందక, అంబుభృత్, తతిత్వా, వారివాహ, బలాహక (ముస్తక, వారేయ, వరిపేలక, కురువింద, మేఘనామ, అంబువాహ, స్తనయిత్ను, తోయద, తోయధర, అబ్ధినామక, శిఖిభద్ర, రాజకసేరు, కసేరుక, ఇవి తుంగగడ్డల సంస్కృతనామములు. హిందీ—మోథ. కన్నడము—ముస్త. అరవము—కోరై. లాటిన్—సిపెరస్ రోటండాస్ Cyherus Rotandaus.

జాతులు భావప్రకాశ.

శ్లో॥ కురువిందశ్చ సంఖ్యాతో పరః కోద్రిక కేరుకః।
భద్రముస్తంచ గుందాద్రిచ తథానాగరముస్తకః॥

కురువింద, కోద్రిక, కసేరుక, భద్రముస్త, గుందాద్రి, నాగరముస్త ఇవి తుంగగడ్డల జాతిభేదములై యున్నవి.

సాముదాయ గుణము.

శ్లో॥ ముస్తం కటుహిమం గ్రాహి తిక్తం దీపన పాచనం।
కషాయం కఫపిత్తాస్ర తృట్ జ్వరారుచి జంతుహృత్॥

తుంగగడ్డలు కారముగ, శీతలముగ, మలబద్ధకరముగ, చేదుగ, జఠరదీపనముగ, పచనము చేయునదిగ, వగరుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, పిపాసను, జ్వరమును, అరుచిని, జంతువులను హరించును.

శ్రేష్ఠముస్త భావప్రకాశ.

శ్లో॥ అనూపదేశేయజ్జాతం ముస్తం తత్ప్రశస్యతే।
తత్రాపి మునిభిః ప్రోక్తం వరం నాగరముస్తకం॥

అనూపదేశమందు పుట్టినటువంటి తుంగగడ్డ శ్రేష్ఠమైనది. తుంగ జాతులలో నాగరతుంగగడ్డ శ్రేష్ఠమైనదని ఋషులచే చెప్పబడినది.

భద్రతుంగ పేర్లు.

శ్లో॥ భద్రముస్తో వరాహాబ్దో గాంగేయః కురువిందకః।
జీమూతో వృషధ్వాంక్షశ్చ జలబోధో బలాహకః॥

భద్రముస్త, వరాహా, అబ్ద, గాంగేయ, కురువింద, జీమూత, వృషధ్వాంక్ష, జలబోధ, బలాహక, (ముస్తక, అంబుధర, మేఘ, ఘన, రాజకశేరుక, హంసభద్ర, క్రోడకశేరుక, కురువిల్వ, కుటన్నట, భద్రముస్తక, గుంద్రా, క్రోడా, వరాహీ, గంధి, భద్రకాశి, కశేరు, కశేరుక, క్రోడేష్టా, కుటవిందాఖ్య, సుగంధగ్రంథిలా, హిమ, బల్యా, కచ్ఛోత్థ, ఉర్ణోద, వారిద, ఇవి భద్రతుంగ సంస్కృతనామములు. హిందీ—భద్రమోథా.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ భద్రముస్తా కషాయా చ తిక్తా శీతా ... ।
పిత్తజ్వరకఫఘ్నీచ జ్ఞేయా సంగ్రాహిణీచసా॥

భద్రతుంగగడ్డలు వగరుగ, చేదుగ, శీతలముగ, పక్వకారిగ, మలబద్ధకరముగ యుండును, మరియు పిత్తమును, జ్వరమును, కఫమును హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ భద్రముస్తాను తువరా శీతా తిక్తాచ పాచకా। కట్వగ్ని దీపనీగ్రాహి
చామ్లపిత్తకఫాపహా॥ అతిసారం రక్తదోషం జ్వరంచైవ వినాశయేత్।
అరుచించ తృషాంచైవ కృమీనపి వినాశయేత్॥

భద్రతుంగగడ్డలు వగరుగ, శీతలముగ, చేదుగ, పాచనకారిగ, కారముగ, జఠరదీపనముగ, మలబద్ధకరముగ యుండును. మరియు ఆమ్లపిత్తమును, కఫమును, అతిసారమును, రక్తదోషమును, జ్వరమును, అరుచిని, పిపాసను, కృమిరోగమును నాశము చేయును.

నాగరతుంగ పేర్లు.

శ్లో॥ నాగరముస్తా చక్రాంకా నాదేయీ స్యాత్కలాపినీ।
చూడాలాచ్ఛ కచ్ఛరుహా పిండముస్తాచ ఉచ్చటా॥

నాగరముస్త, చక్రాంకా, నాదేయీ, కలాపిని, చూడాలా, కచ్ఛరుహా, పిండముస్తా, ఉచ్చటా, (బిందుముస్తా, నాదేయ, నాగర, శీకర, వృషధ్వాంక్షీ, నాగరోత్థా, ... కశేర, ప్లాక్షోద్భవసంస్థా, విషధ్వాంక్షీ ఇవి నాగరతుంగ సంస్కృతనామములు. హిందీ—నాగరమోథా. Scientific (Cyperus Pertennis).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తిక్తా నాగరముస్తా కటుః కషాయాంచ శీతలా కఫనుత్।
పిత్తజ్వరాతిసారారుచి తృష్ణా దాహా నాశనీ శ్రమహృత్॥

నాగరతుంగగడ్డలు కారముగ, వగరుగ, శీతలముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, అతిసారమును, అరుచిని, పిపాసను, తాపమును, శ్రమను హరించును.



వివరణము.

తుంగ కాడలు లావుగానివి, అతిసన్నగానివిగలవి, లావుగ సన్నముగను మధ్యరకముగ లావులో అనేకవిధములగునవి, మరియు కాడ పైకి శాఖ యుండునట్టియు అనేకరీతులుగా యుండును. వీనిలో విశేష సువాసనగా యుండు తుంగగడ్డలు యుత్తమమైనవి. ఇవి సర్వత్రా దొరుకును. ఇది ... ప్రధానము. మాత్ర మాడుమాషములు.

కైవర్తతుంగ పేర్లు.

శ్లో॥ కైవర్తముస్తకం నవ్యం వితున్నక కుటన్నటం।
శీతపుష్పం పరిపేలం ప్రాలేయం వనసంభవం॥

కైవర్తముస్తక, నవ్య, వితున్నక, కుటన్నట, శీతపుష్ప, పరిపేల, ప్రాలేయ, వనసంభవ, (పేలవపుట దాసపుర, పరిపేలవ, దాసపుర, ప్లవ, గోపుర, గోనార్ధ, కైవర్తీ, కైవర్తముస్త, జలపుర, పారిపేల, ధాన్య, శీతపుష్ప, జీర్ణబుధ్నక, ఇవి కైవర్తతుంగగడ్డల సంస్కృతనామములు. హిందీ—కేవటీమోథా. కన్నడము—కోముకీమోథా. Scientific (Cypwus Tuberosus)

గుణము భావప్రకాశ.

శ్లో॥ వితున్నకం హిమం తిక్తం కషాయం కటుకాంతిదః।
కఫపిత్తాస్రవీసర్ప కుష్ఠ కండూ విషప్రణుత్॥

కైవర్తతుంగగడ్డలు శీతలముగ, చేదుగ, వగరుగ, కారముగ, శరీరకాంతిజనకముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, విసర్పమును, కుష్ఠును, దురదను, విషదోషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ పరిపేలం కటూష్ణంచ కఫవాతవినాశనం।
వ్రణదాహాను శూలఘ్నం రక్తదోషహరం పరం॥

కైవర్తతుంగగడ్డలు కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, తాపమును, ఆమమును, శూలను, రక్తదోషమును హరించును.

లక్షణము భావప్రకాశ.

శ్లో॥ ముస్తపత్రేణ పుటం శుక్తి భంస్యాద్వితున్నకం॥

కైవర్తతుంగ తుంగ ఆకారముగానే యుండును గాని దీని ఆకు మొదలగునవి తెల్లనిరంగుగా యుండును. (అనగా తెల్లతుంగయని భావము) రసవీర్యాది గుణములలో తుంగగడ్డలకు కైవర్త తుంగగడ్డలకు విశేషభేదములేదు. ఇదియు కంద ప్రధానమైనది. మాత్ర టీక మాషము.

నఖము పేర్లు.

శ్లో॥ నఖః కరరుహా శ్శుక్తి ఖరబోధ ఖరః శఫః।
శుక్తి శంఖ శ్చలః కోశో హాను ర్వ్యాఘ్రహాను నహః॥

నఖ, కరరుహా, శుక్తి, ఖరబోధ, ఖర, శఫ, శుక్తి, శంఖ, చల, కోశ, హాను, వ్యాఘ్రహాను, నహా, (సాముద్ర, హస్తికర్ణి, హానుక, బదరిపత్రక, హాట, విలాసి, నఖీ, హట్టవిలాసినీ, ఖుర, కోరదళ, వ్యాఘ్రాయుధ, శంఖనఖ, నఖికీ, ఖుర, జాక్య, ఆపదఖుర, శింబి, శఫ, చలకోశ, కరజ, ఫాణిజ, బదరీపత్ర, రూక్ష్య, పణ్యవిలాసినీ, సంధిసాల, పాణిరుహా, ఇవి నఖ సంస్కృతనామములు. హిందీ—చోటానఖీ. కన్నడము—నఖ. Scientific (Unguis odoratus).

## వ్యాఘ్రినఖము పేర్లు.

శ్లో॥ నఖమస్త్రద్వ్యాఘ్రినఖం ఖురం వ్యాళాయుధం శరం ।
శృంగం వ్యాఘ్రితలం పాదం కూటస్థం చక్రకారకం ॥

వ్యాఘ్రినఖ, ఖుర, వ్యాళాయుధ, శర, శృంగ, వ్యాఘ్రితల, పాద, కూటస్థ, చక్రకారక, (వ్యాఘ్రాయుధ, వ్యాఘ్రనఖీ, వ్యాఘ్రాయుధ, కరజ, కూటస్థ, నఖాంగ, నఖ్య, చక్రనామక, చక్రనఖ, గ్రప్రఫల, దీపినఖ, ఖుర, వ్యాళపాణిజ, వ్యాళబల, వ్యాళఖడ్గ, ఇవి వ్యాఘ్రినఖ సంస్కృతనామములు. హిందీ—నఖ. కన్నడము—వాఘునఖ. ఆంగ్లము—షెల్ Sell.

## నఖభేదములు చంద్రికాచింతామణి.

శ్లో॥ నఖీపంచ విధాజ్ఞేయా గంధాఢ్యా గంధవత్తరైః । క్వచిద్బదర పత్రాభా తథోత్పల దలామతా ॥ కాచిదశ్వఖురాకారా గజకర్ణ సమాపరా । వరాహకర్ణ సంకాశా పంచమో పరికీర్తితా ॥

నఖము సువాసనగలవి, విశేష సువాసనగలవి మొదలగు భేదములచేతను నఖములు అయిదు విధములుగా యుండును. రేగు ఆకులవలె యుండునవి కొన్ని, కమలరేకుల ఆకారముగాయుండునవి కొన్ని, గుఱ్ఱపుడెక్కలవలె యుండునవి కొన్ని, ఏనుగుచెవి ఆకారముగా యుండునవి కొన్ని, అయిదవది పందిచెవి ఆకారముగా యుండును,

## నఖగుణము రాజనిఘంటు.

శ్లో॥ నఖః స్వాదుష్ణ కటుకో విషంహంతి ప్రయోజితః ।
కుష్ఠ కండూ వ్రణఘ్నంశ్చ భూత విద్రావణో పరః ॥

నఖము మధురముగ, వేడిగ, కారముగ యుండును. మరియు విషవికారమును, కుష్ఠమును, దురదను, వ్రణమును, భూతబాధను హరించును.

## మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ నఖం కటూష్ణంచ విషవాత ప్రమేహజిత్ ।
క్రిమి కుష్ఠ వ్రణాన్హంతి శిరోనేత్ర గదాపహః ॥

నఖము కారముగ, వేడిగ, యుండును. మరియు విషదోషమును, వాతమును, ప్రమేహమును, క్రిములను, కుష్ఠమును, వ్రణమును, శిరోరోగములను, నేత్రరోగములను హరించును.

## మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ నఖం సుగంధి చోష్ణంచ కటుమేధ్యంచ శుక్రలం । లఘుఃవర్ణ్యం స్వాదుహృద్యం కఫవాత విషఘ్నకృత్ ॥ దౌర్గంధ్య స్వేదకుష్ఠాది జ్వరాలక్ష్మీ వ్రణాపహం । ముఖదౌర్గంధ్య కండూఘ్నం భూతగ్రహ నివారణం ॥

నఖము సుగంధముగ, వేడిగ, కారముగ, తెలివిని కలిగించునదిగ, శుక్లజనకముగ, తేలికగ, శరీరకాంతికారిగ, మధురముగ, మనః ప్రియముగ యుండును. మరియు కఫమును, వాతమును, విషవికారమును, దుర్గంధమును, చెమటను, కుష్ఠమును, జ్వరమును, దరిద్రమును, వ్రణమును, నోటి దుర్గంధమును, దురదను, భూతబాధను, గ్రహపీడను నివారణ జేయును.

## వ్యాఘ్రినఖగుణము రాజనిఘంటు.

శ్లో॥ వ్యాఘ్రినఖ స్తుతిక్తోష్ణః కషాయః కఫవాతజిత్ ।
కుష్ఠ కండూవ్రణఘ్నశ్చ వర్ణ్యః సౌగంధిదః పరః ॥

వ్యాఘ్రినఖము చేదుగ, వేడిగ, వగరుగ, శరీరకాంతిజనకముగ, సుగంధముగలదిగ యుండును. మరియు కఫమును, వాతమును, కుష్ఠమును, దురదను, వ్రణమును హరించును,



## మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ తద్వ్యాఘ్రిం ఖురదోషఘ్నం గృహభూత వ్రణాపహం ।
గ్రంథిః ప్రధి కామిలం మారుతం శోణితం జయేత్ ॥

వ్యాఘ్రినఖము ఖురదోషమును, గృహభూతపీడను, వ్రణమును, గ్రంథిని, విద్రధిని, కామిలను, వాతమును, రక్తవికారమును హరించును.

## మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ వ్యాఘ్రిస్యచ నఖస్తిక్తో వర్ణ్యశోష్ణః కషాయకః । సుగంధిః కుష్ఠకండూతి కఫవాత గ్రహాంజయేత్ ॥ గుణాస్తస్యైతు నఖవన్మునిభిః పరికీర్తితాః ॥

వ్యాఘ్రినఖము చేదుగ, శరీరకాంతిప్రదముగ, వేడిగ, వగరుగ, సుగంధముగ యుండును. మరియు కుష్ఠమును, దురదను, కఫమును, వాతమును, గ్రహపీడను హరించును. మరియు నఖమునకు గల గుణములన్నియు గలవు.

## నఖద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ నఖద్వయం గ్రహశ్లేష్మ వాతాస్ర జ్వరకుష్ఠహృత్ । లఘూష్ణం శుక్రలం వర్ణ్యం స్వాదువ్రణ విషాపహం ॥ అలక్ష్మీ ముఖదౌర్గంధ్యహృ త్పాక రస యోః కటుః ॥

నఖము, వ్యాఘ్రినఖము రెండును గ్రహపీడను, వాతమును, రక్తవికారమును, జ్వరమును, కుష్ఠమును, హరించునవిగ, తేలికగ, వేడిగ, శుక్లజనకముగ, శరీరకాంతిప్రదముగ, మధురముగ, వ్రణమును, విషదోషమును, దరిద్రమును, నోటిదుర్గంధమును నాశముచేయునవిగ, కటురసముగ, కటువిపాకముగ యుండును.

## వివరణము.

నఖములు జలచరజంతువుల గోళ్లు. ఇవి సుగంధముతో కూడియుండును. వీటిని ధూపములను, సుగంధతైలాదులలో వేసి కాచుటను మొదలగువాని నుపయోగింతురు. గద్రముల, ఏనుగుల గోళ్లు, అనేకఔషధముల నుపయోగించినట్లే వీనిని కూడా ఔషధములలో ఉపయోగింతురని చరకాదులు చెప్పియున్నారు. ఇవి అంగడులయందు విక్రయించబడును. మాత్ర రెండు మాషములు.

## రేణుకల పేర్లు.

శ్లో॥ రేణుకా రాజపుత్రీచ నందనీ కపిలాద్విజా ।
కపిరోమా పాండుపుత్రీ స్మృతా కాంతిర్హ రేణుకా ॥

రేణుకా, రాజపుత్రీ, నందనీ, కపిలా, ద్విజా, కపిరోమా, పాండుపుత్రీ, కాంతీ, హరేణుకా, (మహిలా, వారిజా, కౌంతీ, భస్మగంధినీ, వనితా, కామినీ, హరిభద్రా, ఆసితాత్మికా, నందినీ, భస్మగంధా, పాండుపుత్రీ), హరేణు, భస్మగంధికా, కృతాంతా, ఖరనాదినీ, అభీష్టా, వరశర్కరీ, వరముఖీ, వరా, కాంతా, హితా, సుపర్ణికా, రేణు, శిశిరా, కాంతా, వృత్తా, హేమగంధినీ, ధర్మిణీ, కపిలోమా, హైమవతీ, పాండుపత్నీ ఇవి రేణుకల సంస్కృతనామములు. హిందీ—సంభాలూకేబీజ్. కన్నడము—రేణుకా. అరవము—రెట్టి. ల్యాటిన్—వి టెక్స్, స్పెసియోస, Vitex Speciosa — Scientific (piper anrantiacum.)

## గుణము భావప్రకాశ.

శ్లో॥ రేణుకా కటుకాపాకే తిక్తానుష్ణా కటుర్లఘుః ।
పిత్తలా దీపనీమేధ్యా పాచనీ గర్భపాతినీ ॥
బలాస వాతకృమ్యైశ్చ తృట్కండూ విషదాహనుత్ ॥

రేణుకలు కటురసమ్యముగ, చేదుగ, వేడిచేయునవి, కారముగ, తేలికగ, పిత్తకరముగ, జఠరదీపనముగ, మేధాజనకముగ, జీర్ణకారిగ, గర్భపాతమును కలిగించునదిగ యుండును. మరియు కఫమును, వాతమును, పిపాసను, దురదను, విషదోషమును, తాపమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ రేణుకాతుకటుః శీతా ఖర్జూకండూతి హారిణీ।
తృష్ణా దాహాం విషఘ్నీచ ముఖవైమల్య కారిణీ॥

రేణుకలు కారముగ, శీతలముగ, నోటిని శుద్ధిపరచునదిగ యుండును. మరియు తాపమును దురదను, పిపాసను, తాపమును, విషదోషమును హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ రేణుకా శీతలా తిక్తా తృష్ణా కండూతి కాసజిత్।
కఫమేహార్తిహారఘ్నీ జ్వరోన్మాద వినాశనీ॥

రేణుకలు శీతలముగ, చేదుగ, మరియు పిపాసను, దురదను, దగ్గును, కఫమును, ప్రమేహమును, అతిసారమును, ఉన్మాదమును నాశముచేయును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ రేణుకా కటుకా శీతా ముఖవైమల్య కారికా। తిక్తాచపిత్తలాం తీక్ష్ణా చాగ్ని మేధా కరీమతా॥ పాచనీ గర్భపాతస్యకారిణీ చద్యకంపహా। తృష్ణాదాహా విషక్లైబ్య కఫవాత వినాశినీ॥

రేణుకలు కారముగ, శీతలముగ, నోటిని శుద్ధిపరచునదిగ, చేదుగ, పిత్తకరముగ, తేలికగ జఠరజనకముగ, మేధాజనకముగ, పచనము జరుపునదిగ, గర్భపాతప్రదముగ యుండును. మరియు దప్పులను, దురదను, పిపాసను, తాపమును, విషదోషమును, షండత్వమును, కఫమును, వాతమును నాశముచేయును.

లక్షణము.

రేణుక వృక్షము చాలా పెద్దది. దీని ఆకులు, పూలుకూడా సుందరముగా యుండును. దీని పెసరగింజలంతవి, మిరియములలాగుండు బీజములుకాయును. ఆబీజములను రేణుక లనిచెప్పెదరు ఈబీజములు అంగడులయందు విక్రయించెదరు. ఈచెట్లు రాజపుటానా, మేవాడ ప్రాంతములలో విశేషముగా గలవు. మాత్ర అరుదరులు. కొందరు వావిలి బీజములని, గోరంత బీజములని, తిగయని అనిచెప్పెదరు— కాదు

మాదీపత్రి పేర్లు

శ్లో॥ స్థౌణేయకం బర్హిచూడం శుకపుచ్ఛం శుకచ్ఛదః।
వికీర్ణ శుకబర్హంచ హారీతః శీర్ణరోమకః॥

స్థౌణేయక, బర్హిచూడ, శుకపుచ్ఛ, శుకచ్ఛద, వికీర్ణ, శుకబర్హ, హారీత, శీర్ణరోమక, (బర్హిబర్హ, దుష్కుర, శీర్ణరోమ, శుక, శుకపుచ్ఛ వికీర్ణసంజ్ఞ, స్థౌణేయ, హారీత, బర్హిశిఖ, మయూరచూడ, వికీర్ణరోమ, కింవర్ణక, వికచ, శీర్ణరోమక ఇవి మాదీపత్రి సంస్కృతనామములు. హిందీ... థునేర్. కన్నడము స్థౌణజె. ల్యాటిన్—క్లెరోడెండ్రమ్, ఇన్ ఫార్చ్యునేటమ్, Clerodendrom Infartunatun.

గుణము భావప్రకాశ.

శ్లో॥ స్థౌణేయకం కటుస్వాదు తిక్తం స్నిగ్ధం త్రిదోషనుత్।



మేధాశుక్రకరం రుచ్యం రక్షోఘ్నం జ్వరజంతుజిత్।
హంతి కుష్ఠాస్ర తృడ్దాహ దౌర్గంధ్య తిలకాలకాన్॥

మాదీపత్రి కారముగ, మధురముగ, చేదుగ, స్నిగ్ధముగ, త్రిదోషహరముగ, రోగిని వారించునదిగ, శుక్రజనకముగ, రుచికరముగ యుండును. మరియు రక్షోబాధను, జ్వరమును, జంతురోగమును, కుష్ఠును, రక్తదోషమును, పిపాసను, తాపమును, దుర్గంధమును, తిలకాలప్రవ్యాధిని హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ స్థౌణేయం కఫవాతఘ్నం సుగంధి కటుతిక్తకం।
పిత్తప్రకోపశమనం బలపుష్టి వివర్ధనం॥

మాదీపత్రి కఫమును, వాతమును హరించునదిగ, సుగంధముగ, కారముగ, చేదుగ, పిత్తశమనముగ, బలప్రదముగ, పుష్టికరముగ యుండును.

గ్రంథిపర్ణి పేర్లు.

శ్లో॥ గ్రంథిపర్ణం గ్రంథికంచ కాకపుచ్ఛంచ గుచ్ఛకం।
నీలపుష్పం సుగంధంచ కథితం తైలపర్ణకం॥

గ్రంథిపర్ణ, గ్రంథిక, కాకపుచ్ఛ, గుచ్ఛక, నీలపుష్ప, సుగంధ, తైలపర్ణక, (బర్హిపుష్ప, స్థౌణేయ, గ్రంథిపర్ణక, శుక, పవర, బర్హ, శుకబర్హ, విశీర్ణాఖ్య, స్వారామగుచ్ఛక, బర్హిపుష్ప, శుకచ్ఛద, గుచ్ఛక, బర్హివసుమ, కాకపుష్ప ఇవి గంథిపర్ణ సంస్కృతనామములు. హిందీ—గఠివన. కన్నడము—గళోస.

గుణము భావప్రకాశ.

శ్లో॥ గ్రంథిపర్ణం తిక్తతీక్ష్ణం కటూష్ణం దీపనం లఘు।
కఫవాత విషశ్వాస కండూ దౌర్గంధ్య నాశనం॥

గ్రంథిపర్ణి, (మాదీపత్రిభేదము) చేదుగ, తీక్ష్ణముగ, కారముగ, వేడిగ, జఠరదీపకముగ, తేలికగ యుండును. మరియు కఫమును, వాతమును, విషవికారమును, శ్వాసను, దురదను, దుర్గంధమును నాశముజేయును.

లక్షణము డల్లనమిశ్రము.

శ్లో॥ గ్రంథికః పాండురః కించిత్కృష్ణః స్వల్పగుణోమతః।
ఉత్తమః కృష్ణవర్ణోయః స్థూలోతివచ నిందితః॥

పాండువర్ణముగల గ్రంథిపర్ణి స్వల్పగుణముగలది. నలుపురంగుగల గ్రంథిపర్ణి యుత్తమమైనది. స్థూలముగా నుండు గ్రంథిపర్ణి అతి గుణహీనమైనది.

గణ్డీదవనము పేర్లు.

శ్లో॥ చోరకః శంకితశ్చండో దుష్పత్రః క్షేమకో రిపుః।
గణహాసః కోపనకః కితవః ఫలచోరకః॥

చోరక, శంకిత, చండ, దుష్పత్ర, క్షేమక, రిపు, గణహాస, కోపనక, కితవ, ఫలచోరక, (దుష్ఫల, పళ, ధూర్త, వటచోర, నిశాచర, ఘనహార, గణహాసక, తస్కర, చండా, కోపిధమా భృతా, దుష్కులీన, చపోధ, చోరక, ధనహారీ, క్షేమ, రాక్షసీ, శంకిత, ఖంగ, క్షేమక, చపల, పటు, కీచ, కోపనక, చోర, గంధిల, సుంగధి, పర్ణచోరక, గ్రంథిపర్ణ, గ్రంథిలల, గ్రంథిపత్ర, ఇవి గణ్డీదవన సంస్కృతనామములు హిందీ—ఛటేహర్. కన్నడము — ఛటోరా. ఇది నేపాలుదేశములో ప్రసిద్ధిగా గలదు

గుణము భావప్రకాశ.

శ్లో॥ చోరకో మధుర స్తిక్తః కటుః పాకే కటుర్లఘుః ।
తీక్ష్ణో హృద్యో హిమో హంతి కుష్ఠ కండూ కఫానిలాన్ ॥
రక్షోశ్రీ స్వేద మేదోస్ర జ్వర గంధ విషవ్రణాన్ ॥

గడ్డిదవనము మధురముగ, చేదుగ, కటుపక్వముగ, కారముగ, తేలికగ, మనఃప్రియముగ, శీతలముగ యుండును. మరియు కుష్ఠును, దురదను, కఫమును, వాతమును, రక్షోబాధను, దరిద్రమును, చెమటను, క్రొవ్వును, రక్తవికారమును, జ్వరమును, దుర్గంధమును, విషదోషమును, వ్రణమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ చోరక స్తీవ్రగంధోష్ణా స్తిక్తో వాతకఫాపహః ।
నాసా ముఖరుజాజీర్ణ క్రిమిదోష వినాశనః ॥

గడ్డిదవనము తీవ్రసువాసనగ, వేడిగ, చేదుగ యుండును. మరియు వాతమును, కఫమును, నాసికరోగములను, ముఖవ్యాధులను, అజీర్ణమును, క్రిమిదోషమును, నాశముచేయును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ చోరకః శిశిరోత్యంతం పిత్త రక్తాంత కృత్స్మృతః ।
సురభిః క్లీపనోరుచ్యో కఫకుష్ఠ సమీరనుత్ ॥

గడ్డిదవనము అధికశీతలముగ, పిత్తమును, రక్తవికారమును హరించునదిగ, సువాసనగ, జఠరదీపనముగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, కుష్ఠును, వాతమును హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ చోరక స్తీవ్రగంధోష్ణో మధు స్తిక్తోలఘుస్స్మృతః । పాకే కటుశ్చ తీక్ష్ణశ్చ హృద్యో వాతవికారహా ॥ కండూ కుష్ఠ కఫ స్వేద త్వగ్దోష విషనాశనః । వ్రణం మేదం రక్తదోషం ముఖనాసారుజం జయేత్ ॥ కృమీనజీర్ణం దౌర్గంధ్య మలక్ష్మీం నాశనం విదుః । క్రవ్యాద బాధాల శమయే దితి వైద్యైర్ని రూపితః ॥

గడ్డిదవనము తీవ్రమైన వాసనగ, వేడిగ, మధురముగ, చేదుగ, తేలికగ, కటుపక్వముగ, తీక్ష్ణముగ, మనఃప్రియముగ యుండును. మరియు వాతవికారములను, దురదను, కుష్ఠును, కఫమును, చెమటను, చర్మదోషమును, విషవికారమును, వ్రణమును, క్రొవ్వును, రక్తదోషమును, ముఖరోగములను, నాసారోగములను, కృమిరోగమును, అజీర్ణమును, దుర్గంధమును, దరిద్రమును, రాక్షసపీడను శమింపజేయును.

వివరణము.

మాచిపత్రి తృణజాతి అల్పక్షుప దీనికొమ్మలు భూమిమీద ఆనినచోట గణుగణువున వేరులు పారును. ఆవేరులలోనుండి చిల్లలు మొలకలెత్తును. దీని ఆకులు చామంతి ఆకులవలె చిన్నవిగా చాలా చిల్లలతో కొంత మేరను పోలియుండును. సన్నని తెల్లని పూలు పూచి, చిన్నని కాయలు కాచును. ఆకాయలలో బీజములుండును. దీని ఆకులు, కొమ్మలు విశేష సువాసనగాయుండును, ఇది సర్వత్ర దొరకును. గ్రంధిపర్ణి, మరియు గడ్డిదవనము, ఈ రెండును కూడా మాచిపత్రి భేదములై యున్నవి. రసవీర్యాది గుణములు మూడింటికి భేదమంతగా లేదు. ఉపయోగమంను పత్రములు, కొమ్మలు. మాత్ర రెండు మాషములు.



దవనము పేళ్లు.

శ్లో॥ దమనో దమనాదాంతో దమో మునిసుతో మునిః ।
గంధోత్కటో దమకోవినీతా కులపుత్రకః ॥

దమన, దమనా, దాంత, దమ, మునిసుత, ముని, గంధోత్కటా, దమక, వినీతా, కులపుత్రక, (మునిపుత్ర), తపోధన, బ్రహ్మజటా, పలు, పవిత్ర, పుష్పచామర, జటిల, దండీ, పాండురాగ, కుండలీక, తాపసపత్రి, పత్రి, పవిత్రక, దేవశేఖర, మలపత్ర, తపస్విపత్ర, పాండురాగ, కాంతిపర, సాధుసాధక, సాధుగంధ, ఇవి దవన సంస్కృతనామములు. హిందీ—దౌనా, దవనా. కన్నడము—దౌనా. అరవము—దమనం. ఆంగ్లము—వరమ్‌వుడ్ Worm wood. Scientific (Artemisia Indica.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ దమన స్తువర స్తిక్తో హృద్యో వృష్యం సుగంధకః ।
గ్రహణాద్విష కుష్ఠాస్ర క్లేద కండూ త్రిదోషజిత్ ॥

దవనము వగరుగ, చేదుగ, మనఃప్రియముగ, ధాతువృద్ధిగ, సుగంధముగలదిగ యుండును. దీనిని సేవించిన విషవికారము, కుష్ఠు, రక్తదోషము, క్లేద, దురద, త్రిదోషములను హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ దమనః శీతల స్తిక్తః కషాయ కటుకశ్చ కుష్ఠదోషహరః ।
ద్వంద్వ త్రిదోష శమనో విష విస్ఫోట వికారహరణః స్యాత్ ॥

దవనము శీతలముగ, చేదుగ, వగరుగ, కారముగ యుండును. మరియు కుష్ఠును, ద్వంద్వదోషములను, త్రిదోషములను, విస్ఫోటమును హరించును.

వనదవన గుణము రాజనిఘంటు

శ్లో॥ వీర్య స్తంభనకారీ బలదాయీ చామదోష హారీచ ॥

వనదవనము వీర్యస్తంభనకారిగ, బలకారిగ, ఆమదోషహారముగ యుండును.

వివరణము.

దవనము తృణజాతి అల్పక్షుప. దీని పైనికేవి పెంచి సువాసనను, శిరమున ధరించుటకు విశేషముగా విక్రయింతురు. ఇది చాలా ప్రసిద్ధమైనది. ఇది మృదువగు కొమ్మలు, సన్నని చీల్లలుగల ఆకులతో, తెల్లని సన్నని నూగులతో కూడినదిగా యుండును. మాత్ర ఒక మాషము. ఆకులనహా కొమ్మలు ఉపయోగింతురు. చెన్నపురి మొదలగు పట్టణములయందు విశేషముగా విక్రయింతురు.

మరువము పేళ్లు.

శ్లో॥ మరువక ఖరపత్రస్తు గంధపత్రః ఫణిజ్జకః ।
బహువీర్యః శీతలకః సురాహ్వశ్చ సమీరణః ॥

మరువ, ఖరపత్ర, గంధపత్ర, ఫణిజ్జక, బహువీర్య, శీతలక, సురాహ్వా, సమీరణ, (మరుకక, మరుక, మరు, ఫణి, ప్రస్థపుష్ప, ప్రస్థకుసుమ, జంబీర, మరిచ, అజన్మసురభిపత్ర, మలసౌరభ, తీక్ష్ణపణింజక ఇవి మరువ సంస్కృతనామములు హిందీ—మరువా, నోదరీక. కన్నడము—మరువా. అరవము—మరువం. ఆంగ్లము—స్వీటు మార్జోరన్. Sweet marjoran Scientific (Oaymum Caryo Phyllatum).

గుణము భావప్రకాశ.

శ్లో॥ మరువస్తు ప్రదో హృద్య స్తీక్ష్ణోష్ణః పిత్తలో లఘుః ।

వృశ్చికాది విష శ్లేష్మ వాత కుష్ఠ కృమి ప్రణుత్ ॥
కటుపాక రసోరుచ్యస్తిక్తో రూక్షః సుగంధికః ॥

మరువము జఠరదీపనముగ, మలప్రవృత్తియుగ, తీక్ష్ణముగ, వేడిగ, పిత్తప్రదముగ, తేలికగ, కటువర్గ్యముగ, కారముగ, రుచికరముగ, చేదుగ, రూక్షముగ, సుగంధముగ యుండును. మరియు వృశ్చికాదులవిషమును, కఫమును, వాతమును, కుష్ఠును, కృమిరోగమును, హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ మరువః కటు తిక్తోష్ణః కృమి కుష్ఠ వినాశనః।
విష్టంభాధ్మాన శూలఘ్నో మాంద్య త్వగ్దోష నాశనః ॥

మరువము కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు కృమికోపమును, కుష్ఠును, మలబద్ధమును, కడుపుబ్బరమును, శూలను, అగ్నిమాంద్యమును, చర్మదోషమును నాశము జేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మరువకః కటూష్ణశ్చ దీపనః తిక్త తీక్ష్ణకః। హృద్యః పిత్తకరో రుచ్యో రూక్షో లఘు సుగంధికః ॥ పాచకః పిత్త కఫ హృద్రక్తదోష విషజ్వరాన్ కుష్ఠ కండ్వారుచీర్వాత శ్వాస శోఫ కృమీంజయేత్ ॥ హృద్రోగ వృశ్చిక విష విష్టంభాధ్మానశూలహా। మాంద్యత్వగ్దోష శమనః శ్వేతకృష్ణ విభేదతః ॥ శ్వేతస్యాపధ కృత్యేషు యోగ్యః ప్రోక్తః పురాతనైః ॥

మరువము కారముగ, వేడిగ, జఠరదీపనముగ, చేదుగ, తీక్ష్ణముగ, మలప్రవృత్తియుగ, పిత్తకరముగ, రుచిజనకముగ, రూక్షముగ, తేలికగ, సుగంధముగ, జీర్ణముచేయునదిగ యుండును. మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును, విషవికారమును, జ్వరమును, కుష్ఠును, దురదను, అరుచిని, వాతమును, శ్వాసను, వంజును, కృమిరోగమును, హృద్రోగమును, వృశ్చికవిషమును, మలబద్ధమును, కడుపుబ్బరమును, శూలను, అగ్నిమాంద్యమును, చర్మదోషమును శమింపజేయును. తెలుపు, నలుపు రంగుల భేదముచేతను మరువము రెండు విధములయినది. తెలుపు రంగుగా నుండునది మాత్రము ఔషధములలోని వుపయోగించవలెను.

విపరణము.

మరువము తృణజాతి మొక్క దీని ఆకులు చిన్నవిగానుండి చిరిగూరను బోలియుండును. దీనిని సైరుచేసి పెంచి దవనమువలెనే విక్రయింతురు. సువాసనగలిగి యుండును. దీనిని తలలో ధరింతురు. దక్షిణదేశమున చెన్నపురిప్రాంతములలో దీని వాడుక యెక్కువ. మాత్ర ఒక మాషము.

రుద్రజటచెట్టు పేర్లు.

శ్లో॥ రౌద్రీజటా రుద్రజటాచ రుద్రా సౌమ్యా సుగంధాసుహతాఘనాభ।
స్యాదీశ్వరీ రుద్రలతా సుపత్రా సుగంధపత్రా సురభిః సువాహ్యా ॥

రౌద్రీ, జటా, రుద్రజటా, రుద్రా; సౌమ్యా, సుగంధా, సుహతా, ఘనాభ, ఈశ్వరీ, రుద్రలతా, సుపత్రా, సుగంధపత్రా, సురభి; సువాహ్యా, (పత్రవల్లీ జటావల్లీ, రుద్రాణీ, నేత్రపుష్కరా, మహాజటా, జటారుద్రా), ఇవి రుద్రజట సంస్కృతనామములు. హిందీ — సజ్జా. కన్నడము — రుద్రజటా. Scientific (Amaranthees Oleraceus.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జటా కటురసా శ్వాస కాస హృద్రోగనాశనీ।
భూత విద్రావణే చైవ రక్షసాంచ నిబర్హణీ ॥



రుద్రజట కారముగా యుండును. మరియు శ్వాసను, దగ్గును, హృద్రోగమును, భూతబాధను, రాక్షసపీడను హరించును.

లక్షణము.

రుద్రజట గుల్మజాతిచెట్టు. దీనిని పుష్పవాటికలలో వేసి పెంచెదరు. దీని ఆకులు పొడవుగా కొనలుగలిగి మునుగోరింటాకులవలె యుండును. ఆకులయందును కాడలయందును విశేష సువాసనయుండును. దీని కొమ్మల చివరలను తులసికంకులవలె గల బైలుపెడలి సన్నని తెల్లని పూలుపూచి, ఆ పూతలుడులువెడలినచోట బీజము లేర్పడును. ఆ బీజములను నీటిలో నానవేసి రెండు ఘడియలుంచిన ఉడికిన సగ్గుబియ్యమువలె నిడిపోవును. అల్లయివానిలో చలవచేయునని పంచదార కలిపి పుచ్చుకొనెదరు. ఈచెట్టు సర్వత్ర యుండును.

పొదీనా పేర్లు.

శ్లో॥ వ్యంజనో వాంతిహారీచ రుచిష్యః శాకశోభనః ॥

వ్యంజన, వాంతిహార, రుచిష్య, శాకశోభన, (సుగంధిపత్రా), అజీర్ణహర ఇవి పొదీనా సంస్కృతనామములు. హిందీ — పొదీనా.

గుణము నిఘంటు రత్నాకరము.

శ్లో॥ పోదీనాస్తు గురుః స్వాదురుచ్యో హృద్యః సుఖావహః। మలమూత్ర స్తంభకరః కఫకాస మదాపహః॥ అగ్నిమాంద్య విషూచిఘ్నం సంగ్రహణ్యతిసారహా। జీర్ణజ్వరం కృమీంశ్చైవ నాశయేదితి కీర్తితం॥

పొదీనా గురుకరముగ, మధురముగ, రుచికరముగ, మలప్రవృత్తియుగ, సుఖకరముగ, మలమును, మూత్రమును బంధించునదిగ యుండును. మరియు కఫమును, దగ్గును, మదమును, అగ్నిమాంద్యమును, విషూచిని, గ్రహణీరోగమును, అతిసారమును, జీర్ణజ్వరమును, కృమిదోషమును, నాశము చేయును.

విపరణము.

పొదీనా అల్పగుల్మజాతి అజహార- ఇది సువాసనగాయుండును. దీని కొమ్మను పాతినతరువాతసిన ప్రతికి వ్యాపించును. వర్షఋతువులో శిథిలించి శీతఋతువు మొదలు వృద్ధిచెంది వ్యాపించును. దీనిని సైరుచేసి కట్టలుకట్టి విక్రయింతురు. దీని పచ్చడి వుపయోగింతురు. ఇది సర్వత్ర ప్రసిద్ధము. ఇది పూర్వనిఘంటువులలో లేక నిఘంటు రత్నాకరమందు మాత్రము కానుపించుచున్నది. గాన నవీనముగా కనిపెట్టబడినది.

చెంగలికోష్టు పేర్లు.

శ్లో॥ కుష్ఠం రోగోగదో వ్యాధి రుత్పలం పాకలం రుజా।
వాప్యంచ విరజం రామం కుబేరం పారిభద్రకం ॥

కుష్ఠ, రోగ, గద, వ్యాధి, ఉత్పల, పాకల, రుజ, వాప్య, విరజ, రామ, కుబేర, పారిభద్రక, (ఆమయ, పారిభాష్య, ఉత్పలకుష్ఠక, పాకళ, కింజల్క, ఘన, కుష్ఠరోగాహ్వయ, వాప్య, పారిభాష్య, కథాఖ్య, దుష్ఠ, యాప్య, గదాఖ్య, అప్య, జరణ, కాబేర, భాసుర, గదాహ్వ, కుష్ఠక, గదాహ్వయ, కాకల, నీరుజ, వానీరుజ, పారిభద్రక, పవిత్ర, పద్మక, పావన, రోగాహ్వయ, దివ్య, పారిభావ్య, పతిక ఇవి చెంగలికోష్టు సంస్కృతనామములు. హిందీ — కూఠ. కన్నడము — కోష్ఠ. ఇంగ్లీషు — కాస్టస్ రూటు, Costus root. Scientific (Aplotanis auriculata)

గుణము భావప్రకాశ.

శ్లో॥ కుష్ఠ ముష్ణం కటుః స్వాదు శుక్రలం తిక్తకం లఘు।
హంతి వాతాస్ర వీసర్ప కాస కుష్ఠ మరుత్కఫాన్ ॥

చెంగల్వకోష్టు వడిగ, కారముగ, మధురముగ, శుక్లజనకముగ, చేదుగ, శీతలకరముగ యుండును. మరియు వాతరక్తదోషమును, విసర్పమును, దగ్గును, కుష్ఠును, వాతమును, కఫమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ కుష్ఠ వాత కఫ శ్వాస కాస హిక్కా జ్వరాపహం॥

చెంగల్వకోష్టు వాతమును, కఫమును, శ్వాసను, దగ్గును, ఎక్కిళ్ళను జ్వరమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కుష్ఠం కటూష్ణ తిక్తం స్యాత్కసమారుత కుష్ఠజిత్ ।
విసర్ప విష కండూర్తి ఖర్జూ దద్రుఘ్న కాంతికృత్ ॥

చెంగల్వకోష్టు కారముగ, వేడిగ, చేదుగ, శరీరకాంతిజనకముగ యుండును. మరియు కఫమును, వాతమును, కుష్ఠును, విసర్పమును, విషదోషమును, దురదను, తామరను, దద్దుళ్ళను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కోష్ఠముష్ణం కటు స్తిక్తం స్వాదువృష్యంచ శుక్రలం । రసాయనం కాంతికరం లఘు వాత కఫాపహం ॥ కుష్ఠం విషం విసర్పంచ కండూం దద్రూం త్రిదోషకం। పామా రక్తవికారంచ కాసం వాంతి తృషాం తథా॥ నాశయే ద్దీప్తచ పోష్యితం లేపనా ద్వాతవ్యాధిజిత్ ॥

చెంగల్వకోష్టు వడిగ, కారముగ, చేదుగ, మధురముగ, ధాతువృద్ధిగ, శుక్లజనకముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, శరీరకాంతికరముగ, శీతకర యుండును. మరియు వాతమును, కఫమును, కుష్ఠును, విషమును, విసర్పమును, దురదను, దద్దుళ్లను, త్రిదోషములను, పామాయను కుష్ఠును, రక్తవికారమును, దగ్గును, వాంతిని, పిపాసను, నాశముచేయును. పైనబూసిన వాతమును హరించును.

ధాన్వకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కుష్ఠస్య హంతి వాతాస్ర కాస కుష్ఠ మరుత్కఫాన్ ॥

చెంగల్వకోష్టు ధాన్వకము వాతరక్తమును, దగ్గును, కుష్ఠును, వాతమును, కఫమును హరించును.

లక్షణము.

చెంగల్వకోష్టు వృక్షములు పర్వతములమీదను విశేషముగా యుత్పన్నమగును. దీని ఆకులు అల్లపు ఆకులవలె చిన్నవిగా యుండును. మనదేశమునందుకన్న ఇతరదేశములందు విశేషముగా యుత్పన్నమగుచున్నవి. సింధునదీతీరములం దుత్పన్నమైనవి ఉత్తమమైనవి. ఈచెట్లు వేరు సుగంధముగలిగి యుండును. ఆవేరునే ఉపయోగింతురు. దీని వేరులలో ఒకటి మధురముగ, మరియొకటి చేదుగ, రెండుభేదములుగా యుండును. లోపటికిచ్చుటకు మధురరుచిగలదానినే ఉపయోగించవలెనుగాని, వాంతికరమైనదిగాన చేదుది కూడదు మాత్ర అందురు.

కచూరముల పేర్లు.

శ్లో॥ కర్చూరో ద్రావిడః కార్శ్యో దుర్లభో గంధమూలకః ।
వేధముఖ్యో గంధసారో జటిలః శఠనామకః ॥

కర్చూర, ద్రావిడ, కార్శ్య, దుర్లభ, గంధమూలక, వేధముఖ్య, గంధసార, జటిల, శఠనామక, (వేధ్య, ముఖ్య, కల్పక, శఠి, జటాల, షడ్గ్రంథ, పత్రపలాశ, అసికా, పృథుశల, గాంధారీ, పటగ్రం...



థా, సువ్రతా, వ ద్రగంధా ద్యా, దూర్విద్రష్ట, ఇవి కచూరముల సంస్కృతనామములు. హిందీ—కచూర. కన్నడము—కచోరా. ఇంగ్లీషు—లాంగ్జడ్సరో. Longzedsaro. Scientific (Curcuma Zerumbet).

గుణము భావప్రకాశ.

శ్లో॥ కర్చూరో దీపనో రుచ్యః కటుక స్తిక్త ఏవచ ।
సుగంధిః కటుపాకస్స్యా త్కుష్ఠార్శో వ్రణకాసనుత్ ॥
ఉష్ణో లఘు ర్హరేచ్ఛ్వాసం గుల్మ వాత కఫ క్రిమీన్ ॥

కచూరములు జఠరదీపనముగ, రుచికరముగ, కారముగ, చేదుగ, సుగంధముగ, కటు పక్వముగ యుండును. మరియు కుష్ఠును, మొలలను, వ్రణమును, దగ్గును హరించును. వడిగలవి, లఘువైనవి, మరియు శ్వాసను, గుల్మమును, వాతమును, కఫమును, కృమిదోషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కచూరః కటుతిక్తోష్ణః కఫకాసవినాశనః ।
ముఖవైశద్య జననో గలగండాదిదోషనుత్ ॥

కచూరము కారముగ, చేదుగ, వడిగ, నోటినిశుద్ధిపరచునదిగ యుండును. మరియు కఫమును, దగ్గును, గలగండాది దోషములను హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ శఠీతిక్తాచ కటుకా చోష్ణా తీక్ష్ణాగ్నిదీపనీ। సుగంధి రుచిరాలఘ్వీ ముఖస్వచ్ఛకరీమతా ॥ కోపనీ రక్తపిత్తస్య గలగండాది రోగహా। కుష్ఠార్శో వ్రణ కాసఘ్నీ శ్వాస గుల్మ కఫాపహా ॥ త్రిదోష క్రిమి వాతానాం జ్వర ప్లీహాది నాశకృత్ ॥

కచోరము చేదుగ, కారముగ, వడిగ, తీక్ష్ణముగ, జఠరదీపనముగ, సుగంధముగ, రుచికరముగ, తేలికగ, నోటినిశుభ్రపరచునదిగ, రక్తపిత్తమును, పపితము చేయునదిగయుండును. మరియు గలగండాది రోగములను, కుష్ఠును, మొలలను, వ్రణమును, దగ్గును, శ్వాసను, గుల్మమును, కఫమును, త్రిదోషములను, క్రిమిరోగమును, వాతమును, జ్వరమును, ప్లీహదోషమును నాశముచేయును.

పెద్ద కచూరము పేర్లు.

శ్లో॥ గంధపలాశీ శఠికా షడ్గ్రంథీ గంధమూలికా ।
పలాశికా గంధవధూః స్థూలకం పద్మకంటకః॥

గంధపలాశీ, శఠికా, షడ్గ్రంథి, గంధమూలికా, పలాశికా, గంధవధూ, స్థూలక, పద్మకంటక, (శఠీ, పలాశి, షడ్గ్రంథా, సువ్రతా, గంధారికా, వధూ, పృథుపలాశికా, గంధమూలీ, గ్రంథికా, కర్చూర, పలాశ, శటి, షటి, గంధశటి, కర్బుర, కచ్చూర, సుగంధశటీ, గంధమూలా, గంధోలీ, గంధమూలక, సుగంధా, జీమూతమూల, కచ్చూరా, హిమజా, హైమీ, హిమగంధా, అమ్లనితా, సుగంధమూల, గంధారి, సముద్ర, తూతీ, దూర్వా, గంధా, అమ్లహరిద్రా), సౌమ్యా, హిమోద్భవా, రక్తకందక, సుగృహీతా, షడ్గ్రంథపర్ణి ఇవి పెద్దకచూర సంస్కృతనామములు. హిందీ — బడా కచోరా, గంధశటి. కన్నడము—గంధశటి. ల్యాటిన్—హెడిఖమ్ స్పికాటమ్. Hedychum Specatum.

గుణము భావప్రకాశ.

శ్లో॥ భవేద్గంధపలాశీతు కషాయాగ్రాహిణీలఘుః ।

తిక్తా తీక్ష్ణాచ కటుకానుష్ణాస్యమల నాశినీ ॥
శోఫ కాస వ్రణ శ్వాస శూల హిక్కా గ్రహాపహా ॥

పెద్దకచూరము వగరుగ, మలబద్ధకరముగ, తేలికగ, చేదుగ, తీక్ష్ణముగ, కారముగ, వేడి [illegible] ముఖమలమును నాశముచేయునదిగ యుండును. మరియు వాపును, దగ్గును, వ్రణమును, శ్వాసను, శూలను, ఎక్కిళ్ళను, గ్రహపీడను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ సుగంధః కర్చూరకః స్తీక్ష్ణో విదాహీ కటుకస్స్మృతః। తిక్తశ్చ తువరశ్చైవ
శీతవీర్యో లఘుః స్మృతః ॥ కించిత్పిత్తప్రకోపయతి కాసశ్వాస జ్వరాపహః।
శూల హిక్కా గుల్మ రక్తరుజం వాతం త్రిదోషకం। ముఖస్య వైరస్య దౌ
ర్గంధ్య వ్రణానుచ్ఛర్ది హిక్కాహా ॥

పెద్దకచూరము తీక్ష్ణముగ, తాపకరముగ, కారముగ, చేదుగ, వగరుగ, శీతవీర్యముగ, తేలికగ, స్వల్పపిత్తకారిగ యుండును మరియు దగ్గును, శ్వాసను, జ్వరమును, శూలను, ఎక్కిళ్ళను, గుల్మమును, రక్తరోగమును, వాతమును, త్రిదోషములను, నోటి విరసత్వమును, నోటి దుర్గంధమును, వ్రణమును, ఆమమును, వాంతిని, ఎక్కిళ్లను హరించును.

వివరణము.

కచూరము భూమినంటియుండు దుంపజాతి మొక్క దీని ఆకులు పొన్న ఆకులవలె [illegible] మందముగాయుండి ఆకుల లోపలిభాగము మెఱయుచు, కొన్ని ఆకులవలె పెద్దవిగా యుండి భూమి నంటియుండును చెట్టు పైకిలేచి పెరుగదు. దీని అడుగున దుంప లేర్పడును. ఆ [illegible] పండినపిమ్మట దుంపలను త్రవ్వి కోసి యెండ నెండించెదరు. ఇది పెద్ద చిన్న భేదములచేతను రెండు [illegible] ములయినది. ఆంధ్రదేశములో తోటలలో పలుచోట్ల వేయుదురు. ఇది "కంద" ప్రధానమైనది. [illegible] దర్పనాశకము తెల్లచందనము. ప్రతినిధి శతావరి. మాత్ర ఒక మాషము

మర యను ద్రవ్యము పేర్లు.

శ్లో॥ మురా గంధవతీ దైత్యా గంధాఢ్యా గంధమాదనీ।
సురభీ భూరిగంధాచ కుటీగంధా కుటీస్మృతా ॥

మురా, గంధవతీ, దైత్యా, గంధాఢ్యా, గంధమాదనీ, సురభీ, భూరిగంధా, కుటీగంధా, కుటి, (గంధవటీ, శాలిపర్ణికా, గంధినీ, తాలపర్ణీ, పురాగంధవతీ, దివ్యా, భూతగంధా, తాలపర్ణికా, మురామాంసి, ఏకాంగి ఇవి మర యను ద్రవ్య సంస్కృతనామములు. హింది — మురా, ఏకాంగి [illegible] కన్నడము—మురె. Scientific (Murraya exotica).

గుణము భావప్రకాశ.

శ్లో॥ మురా తిక్తా హిమా స్వాద్వీ లఘ్వీ పిత్తానిలాపహా।
జ్వరాస్ర భూత రక్షోఘ్నీ కుష్ఠ కాస వినాశినీ ॥

మర యను ద్రవ్యము చేదుగ, శీతలముగ, మధురముగ, తేలికగ, యుండును. మరియు పిత్తమును, వాతమును, జ్వరమును, రక్తదోషమును, భూతబాధను, రాక్షసపీడను, కుష్ఠును, దగ్గును వినాశము చేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ మురా తిక్తా కటుః శీతా కషాయా కఫపిత్తహృత్।
శ్వాసాసృగ్విష దాహార్తి భ్రమ మూర్ఛా తృషాపహా ॥



మర యను ద్రవ్యము చేదుగ, కారముగ, శీతలముగ, వగరుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, శ్వాసను, రక్తదోషమును, విషవికారమును, తాపమును, భ్రమను, మూర్ఛను, పిపాసను హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ మురా తిక్తా కషాయోష్ణా పిత్తశ్లేష్మ విసర్పజిత్ ॥
క్షీణ క్షతక్షయం హంతి భ్రమ కుష్ఠా నిలాస్రజిత్ ॥

మర యను ద్రవ్యము చేదుగ, వగరుగ, వేడిగ యుండును. మరియు పిత్తమును, కఫమును, విసర్పమును, క్షీణరోగమును, (క్షయను) క్షతక్షయను, భ్రమను, కుష్ఠును, వాతరక్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఏకాంగీ కటుకా తిక్తా తువరా శీతలామతా। లఘుస్స్వాదు సుగంధా స్యా
దింద్రియాణాంచ హర్షదా ॥ కఫపిత్త శ్వాస వాత రక్తదోష విషాపహా।
దాహ భ్రమ తృషా మూర్ఛా జ్వర కుష్ఠ వినాశనీ ॥ పిశాచ రాక్షసాలక్ష్మీ
బాధా నాశ కరీమతా ॥

మర యను ద్రవ్యము కారముగ, చేదుగ, వగరుగ, శీతలముగ, తేలికగ, మధురముగ, సుగంధముగ, ఇంద్రియములకు తృప్తిని కలిగించునదిగ యుండును మరియు కఫమును, పిత్తమును, శ్వాసను, వాతమును, రక్తదోషమును, విషవికారమును, తాపమును, భ్రమను, పిపాసను, మూర్ఛను, జ్వరమును, కుష్ఠును, పిశాచబాధను, రాక్షసపీడను, దరిద్రమును నాశము చేయును.

మర లక్షణము.

మర క్షుపజాతి వృక్షము. నాల్గుఅయిదు అడుగుల యెత్తువరకు పెరుగును. ఇది అరణ్య ప్రాంతములలో యుండును. దీని ఆకులు ఇరుకుడుచావ ఆకులవలె యుండును. దీనిమాత్ర అరురతులు.

కూతురుబుడమ పేర్లు

శ్లో॥ ఏలవాలుకా మైలేయం సుగంధి హరివాలుకం।
ఏలాలుకం కపిత్థంచ దుర్వర్ణా ప్రసరం దృఢం ॥

ఏలవాలుక, మైలేయ, సుగంధి, హరివాలుక, ఏలాలుక, కపిత్థ, దుర్వర్ణ, ప్రసర, దృఢ, (లోహిత, గిరీంద్ర శైలజ, గిరినామక, ఏలేయ, ఏలాలు, కపిత్థపత్ర, బాల, వాలుక, ఏలవాలు, ఆలుక, కపిత్థత్వక్, గంధత్వక్, కుష్ఠ, గంధ, కపిత్థగంధత్వక్, ఏర్వాలు, కుష్ఠగంధీ, ఇవి కూతురుబుడమ సంస్కృతనామములు. హిందీ—ఏలుఆ కన్నడము—కలంగడలె, సురనురికె.

గుణము భావప్రకాశ.

శ్లో॥ ఏలాలు కటుకం పాకే కషాయం శీతలం లఘు।
హంతి కండూ వ్రణచ్ఛర్ది తృట్కాసారుచి హృద్రుజం ॥
బలాస విష పిత్తాస్ర కుష్ఠ మూత్రగద క్రిమీన్ ॥

కూతురుబుడమ కటుపక్వముగ, వగరుగ, శీతలముగ, తేలికగ యుండును. మరియు దురదను, వ్రణమును, వాంతిని, పిపాసను, దగ్గును, అరుచిని, హృద్రోగమును, కఫమును, విషమును, పిత్తమును, రక్తదోషమును, కుష్ఠును, మూత్రరోగమును, క్రిమిని హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ఏలవాలుక ముష్ణాగ్రం కషాయం కఫవాతనుత్।
మూత్రార్తి వ్రణ కండ్వాది నాశయే ద్రోచనం పరం ॥

కూరుగుబుడను అతి ఉగ్రముగ, వగరుగ, విశేషరుచిజనకముగ యుండును. మరియు కు
ష్ఠము, వాతమును, మూర్ఛను, జ్వరమును, తాపమును నాశముచేయును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ ఏలేయం తువరం రుచ్యమత్యుగ్రం శీతలం లఘు। పాకే కటు సుగంధిస్యా
త్తిక్తం శుద్ధికరం మతం॥ కఫమూర్ఛా వాత దాహ జ్వర కండూ విష
వ్రణాన్। ఛర్దీ తృట్కాస హృద్రోగ పిత్తరక్త రుజస్తథా॥ వస్త్రరుక్కృ
మి కృష్ఠాని హన్యాదచింత్య వినాశయేత్॥

కూరుగుబుడను వగరుగ, రుచికరముగ, అతిఉగ్రముగ, శీతలముగ, తేలికగ, కటువుగ సు
గంధముగ, చేదుగ, శరీరమును శుద్ధిపరచునదిగ యుండును- మరియు కఫమును, మూర్ఛను, వా
తమును, తాపమును, జ్వరమును, దురదను, విషదోషమును, వ్రణమును, వాంతిని, పిపాసను, దగ్గు
హృద్రోగమును, పిత్తమును, రక్తదోషమును, వస్త్రరోగమును, కృమిదోషమును, కుష్ఠులను, అరుచి
నాశముచేయును.

వివరణము.

కూరుగుబుడను లతజాతిది- దీని తీగలను, ఆకులను, కాడలను విశేష నూగుకలిగి చిన్న
ఆకులతో బుడమకోస తీగలాగుండును- దీనికి ఆకు కణుపులయొద్దను యెర్రని రంగుగల గురువింద
జాలావు పండ్లు గాచును- కాయలు పచ్చిగనున్నప్పుడు ఆకు పచ్చగాయుండును- దీనికి నాగు
యనికూడా నామములను- ఏలవాలుకమనగా ఈపాంతములయందు దీని నుపయోగించుచున్నా
గాని దీనికి యేఅంగమునందునను సువాసన లేదు. దీనికి పాలిగారిమజీ వేరు లక్షణములు వ్రాసిరి
కొందరు తాము వ్రాసినదిగాక వేరుగా చెప్పుచున్నట్లు వ్రాసియున్నారు. కొన్ని నిఘంటువులలో
సుగంధద్రవ్యములలోను, రాజనిఘంటులో, శతాహ్వాదివర్గులో వ్రాయబడి యున్నది. మరియు, సం
సంస్కృతనామములలో కపిత్థపత్రా, మొదలగు వెలగచెట్టు ఆకారమునకు జెందునామములు విశేషము
గలవు. గాన ఏలవాలుకమును గూర్చి ఆలోచనీయము.

పాపన పేర్లు.

శ్లో॥ పర్పటీ రంజనా కృష్ణా జంతుకా జననీజనీ।
జంతుకృష్ణా గ్నిసంస్పర్శా జతుక చ్చక్రవర్తినీ॥

పర్పటీ, రంజనా, కృష్ణా, జంతుకా, జననీ, జనీ, జతుకృష్ణా, అగ్నిసంస్పర్శా, జతుక, చ
క్రవర్తినీ, (జనేష్టా, జతుకారీ, చర్మకషలా, నిశాంధా, సుభద్రకా, బహుపుత్రీ, రాజవృక్ష, క
ష్ణపల, వమా, సూక్ష్మవల్లీ, భ్రామరీ, కృష్ణవల్లికా, విజ్జలికా, కృష్ణారుహా, గ్రంథిపర్ణ, సువ
ర్ణవల్లీ, దీర్ఘఫలా, రజనీ, జతుకా, జనజంతికా ఇవి పాపర సంస్కృతనామములు. హిందీ—
పపడీ, పవరీ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ పర్పటీ తువరా తిక్తా శిశిరావర్ణ్యకృల్లఘుః।
విష వ్రణ హరీ కండూ కఫ పిత్తాస్ర కుష్ఠనుత్॥

పాపడ వగరుగ, చేదుగ, శీతలముగ, శరీరకాంతిజనకముగ, తేలికగ యుండును. మరియు
విషదోషమును, వ్రణమును, దురదను, కఫమును, పిత్తమును, రక్తదోషమును, కుష్ఠును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ జంతుకా శిశిరా తిక్తా రక్తపిత్త కఫాపహా।
దాహతృష్ణావమిఘ్నీ చరుచి కృద్దీపనీ పరా॥



పాపడ శీతలముగ, చేదుగ, రుచికరముగ, జఠరదీపకముగ యుండును. మరియు రక్త
పిత్తమును, కఫమును, తాపమును, పిపాసను, వాంతిని హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ పర్పటీ శీతలావర్ణ్యా తువరా తిక్తకా లఘుః। అగ్నిదీప్తికరీరుచ్యా రక్తపిత్త
కఫాంజయేత్॥ పిత్తంచ రక్తదోషంచ కుష్ఠం దాహం వమిం తృషాం కుష్ఠ
రోగం కంఠరోగం వ్రణంచైవ వినాశయేత్॥

పాపడ శీతలముగ, శరీరకాంతికారిగ, వగరుగ, చేదుగ, తేలికగ, జఠరదీపనముగ, రుచి
కరముగ యుండును. మరియు రక్తపిత్తమును, కఫమును, పిత్తమును, రక్తదోషమును, కుష్ఠు, తాప
మును, వాంతిని, పిపాసను, కుష్ఠురోగమును, దురదను, వ్రణమును నాశముచేయును.

లక్షణము.

పాపడయనునది (పర్పటి) మూల ద్రవ్యము- మాలవదేశములో విశేషప్రఖ్యాతి గలిగి
యున్నది. దీనిని మాలవదేశములో "పనకి" యనియు, ఉత్తరఖండమందు "పద్మావతి" యనియు
నామములు వాడెదరు. బట్టలను పురుగులు కొట్టకుండుటకుగాను దీనిని బట్టలలో వేసి యుంచెదరు.
మాత్ర ఒక మాషము.

పగడపుతీగచెట్టు పేర్లు.

శ్లో॥ నలికా విద్రుమలతా కపోతాంఘ్రి ర్నటీనలీ।
శుషిరా ధమనీ శూన్య నిర్మలా న ర్తకీతిచా॥

నలికా, విద్రుమలతా, కపోతాంఘ్రి, నటి, నలి, శుషిరా, ధమనీ, శూన్యా, నిర్మలా, నర్తకీ,
(కపోతచరణా, అంజనకేశీ, నిర్మిన్యా, విద్రుమలతికా, కపోతబాలా, నలినీ, శుక్త్యా, అధ్మానీ, రక్త
దలా ఇవి పగడపుతీగచెట్టు సంస్కృతనామములు. హిందీ—నలీ, పవారీ. అరవము—పకోడముల.
కన్నడము—పేనలికె. Scientific (Arum Colocosta).

గుణము భావప్రకాశ.

శ్లో॥ నలికా శీతలాలఘ్వీ చక్షుష్య కఫపిత్త హృత్।
కృచ్ఛ్రాశ్మ వాత తృష్ణాస్ర కుష్ఠ కండూ జ్వరాపహా॥

పగడపుతీగచెట్టు శీతలముగ, తేలికగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు కఫ
మును, పిత్తమును, మూత్రకృచ్ఛ్రమును, శిలామేహమును, వాతమును, పిపాసను, రక్తదోషమును, కుష్ఠును,
దురదను, జ్వరమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ నలికా తిక్తకటుకా తీక్ష్ణాచ మధురాహిమా।
కృమివాతో దరాత్యర్శః శూలఘ్నీ మలశోధనీ॥

పగడపుతీగచెట్టు చేదుగ, కారముగ, తీక్ష్ణముగ, మధురముగ, శీతలముగ, మలమును
శోధించునదిగ యుండును. మరియు కృమిరోగమును, వాతమును, ఉదరమును, మొలలను శూలను
హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ నలికా రక్తపిత్తఘ్నీ రుచ్యా విష వినాశినీ।
ప్రమేహం శోణితం హంతి వ్రణ కాసాపహారిణీ॥

పగడపుతీగచెట్టు రుచికరమైనది. మరియు రక్తపిత్తమును, విషవికారమును, ప్రమేహమును,
రక్తదోషమును, వ్రణమును, దగ్గును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ సరితా కటుకా తిక్తా తీక్ష్ణాచ మధురాన్వితా। లఘ్వీశీతాచ సంప్రోక్తా చక్షుష్యా వాతపిత్తహా॥ రక్తపిత్త కృమి విష కఫ వాతోదరాపహా। శూలాశ్మరీ మూత్రకృచ్ఛ్ర రక్తదోష తృషాహరా॥ కండూ కుష్ఠ జ్వర వ్రణ దుర్నామానాంచ నాశయేత్ ॥

మగదపుతీగచెట్టు కారముగ, చేదుగ, తీక్ష్ణముగ, మధురముగ, విరేచనకారిగ, తేలికగ, శీతలముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తపిత్తమును, కృమిదోషమును, విషవికారమును, కఫమును, వాతోదరమును, శూలలను, శిలామేహమును, మూత్రకృచ్ఛ్రము, రక్తదోషమును, పిపాసను, దురదను, కుష్ఠును, జ్వరమును, వ్రణమును, మొలలను నాశము చేయును.

లక్షణము.

మగదపుతీగచెట్టు పేసరచెట్టు ఆకారముగా యుండును. దీని ఆకులు యెరుపుగంగగా యుండును. కాయలు కొద్దిపాటివి, గుండ్రముగా దొండకాయ యాకారముగా యుండును ఇది సుగంధద్రవ్యము. ఉత్తరదేశమందు "సరీ" యను పేర ప్రఖ్యాతిజెందియున్నది. కొన్నిచోట్ల పహారీ మరియు పహారీ యను నామముల చేతగూడా ప్రఖ్యాతి గలదు. మాత్ర ఒక మాషము.

తక్కోలముల పేర్లు.

శ్లో॥ లతాకస్తూరి కక్కోలం తక్కోలం కటుకీఫలం ॥

లతాకస్తూరి, కక్కోల, తక్కోల, కటుకీఫల ఇవి తక్కోలముల సంస్కృతనామములు. హిందీ—ముష్కదానా, కన్నడము—లతాకస్తూరి. అరవము—కత్తికస్తూరి, కస్తూరివెండ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ లతాకస్తూరికా తిక్తాస్వాద్వీ వృష్యా హిమాలఘుః।
చక్షుష్యా ఛేదనీ శ్లేష్మ తృష్ణాబస్త్యాస్య రోగహృత్ ॥

తక్కోలములు చేదుగ, మధురముగ, ధాతువృద్ధిగ, శీతలముగ, తేలికగ, నేత్రములకు హితవుగ, మలమును భేదించునదిగ యుండును. మరియు కఫమును, పిపాసను, బస్తిదోషమును, ముఖరోగమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లతా కస్తూరికాస్వాదు ర్వృష్యా శీతా లఘుః స్మృతా। నేత్ర్యా తిక్తా భేదనీచ తీక్ష్ణా బస్తివిశోధనీ॥ బస్తిరోగం కఫం తృష్ణాం ముఖరోగంచ నాశయేత్॥ లాలాస్రావంవమిం పాతం దౌర్గంధ్యంత ముఖంజయేత్। అలక్ష్మీ నాశనీ ప్రోక్తా భవేద్దేశేవ దక్షిణే॥

తక్కోలములు మధురముగ, ధాతువృద్ధిగ, శీతలముగ, తేలికగ, నేత్రములకు హితవుగ, చేదుగ, మలమును భేదించునదిగ, తీక్ష్ణముగ, బస్తిని శోధించునదిగ యుండును. మరియు బస్తిరోగమును, కఫమును, పిపాసను, ముఖరోగములను, చొల్లుగారుటను, వాంతిని, పాతమును, దుర్గంధమును, దరిద్రమును నాశము చేయును. ఇవి దక్షిణదేశమందు ప్రసిద్ధము.

వివరణము.

తక్కోలము లతాజాతిది. దీని బీజములనే తక్కోలములందురు. ఇవి దక్షిణదేశమందు దట్టముగ పండుచున్నవి. ఔషధులయందు బీజములు మాత్రము—మాత్ర ఒక మాషము.



తెల్లతులసి పేర్లు.

శ్లో॥ తులసీ వైష్ణవీ బృందా సుగంధా విష్ణువల్లభా।
సురేజ్యా సురసాగౌరీ పవిత్రా సురవల్లరీ॥

తులసి, వైష్ణవి, బృందా, సుగంధా, విష్ణువల్లభా, సురేజ్యా, సురసా, గౌరి, పవిత్రా, సురవల్లరి, (అమృతా, పత్రపుష్పా, గంధహారిణి, శుభగా, తీవ్రా, పావని, కాయస్థా, సురదుందుభి, సురభి, బహుపత్రి, మంజరి, హరిప్రియా, అపేతరాక్షసి, శ్యామా, త్రిదశమంజరి, భూతఘ్నీ, భూతపత్రి, పర్ణాస, కఠింజర, పవేరక, భూతాఘ్ని, మాధవి, సురవల్లి, ప్రేతరాక్షసి, సువహా, గౌరీ, సులభా, బహుమంజరీ, విష్ణుపత్నీ, మాలాశ్రేష్ఠా, పాపఘ్నీ, లక్ష్మీ, శ్రీకృష్ణవల్లభా, అలసా, అధినరాక్షసి, దేవపత్నీ, నాగమాతా, సురమంజరీ ఇవి తెల్లతులసి సంస్కృతనామములు. Scientific (Oimum Sanctum).

నల్లతులసి పేర్లు.

శ్లో॥ కృష్ణాతు కృష్ణతులసీ కృష్ణపర్ణీ కరాలకః॥

కృష్ణా, కృష్ణతులసి, కృష్ణపర్ణి, కరాలక ఇవి నల్లతులసి సంస్కృతనామములు. హిందీ—సాఫేదతులసి, కాలాతులసి. కన్నడము—విశేషతులసి. అరవము—తులసి. ఆంగ్లము—వైట్ బేజల్, బ్లాక్ బేజల్. White Basil, Black Basil. Scientific (Ocimum Sanctum.

తెల్లతులసి గుణము రాజనిఘంటు.

శ్లో॥ తులసీ కటు తిక్తోష్ణా సురభిః శ్లేష్మ వాతజిత్।
జంతుభూత క్రిమి హరారుచికృ ద్వాత శాంతికృత్ ॥

తెల్లతులసి కారముగ, చేదుగ, వేడిగ, సువాసనగ యుండును. మరియు కఫవాతములను, జంతుదోషమును, భూతబాధను, క్రిమివికారమును హరించును. రుచిని కలిగించును. వాతమును శాంతిపరచును.

నల్లతులసి గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాస వాత క్రిమి వమి భూతాపహారిణీ పరా॥

నల్లతులసి దగ్గును, వాతమును, క్రిమిదోషమును, వాంతిని, భూతబాధను హరించును; పవిత్రమయినది.

ద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ తులసీ కటుకా తిక్తా హృద్యోష్ణా దాహ పిత్తకృత్।
దీపనీ కుష్ఠ కృచ్ఛ్రాస్ర పార్శ్వరుక్ కఫవాతజిత్ ॥
శుక్లా కృష్ణాచ తులసీ గుణైస్తుల్యా ప్రకీర్తితా ॥

తెల్లతులసి, నల్లతులసి రెండును కారముగ, చేదుగ, మనఃప్రియముగ, వేడిగ, తాపజనకముగ, పిత్తప్రదముగ, జఠరదీపనముగ యుండును. మరియు కుష్ఠును, మూత్రకృచ్ఛ్రమును, రక్తవికారమును, పార్శ్వపీడను, కఫమును, వాతమును హరించును. తెల్లతులసి, నల్లతులసి రెండును సమానగుణములుగలవి.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ శ్వేతాకృష్ణాచ తులసీకటూష్ణా శోధనాజగుః। దాహ పిత్త కరీహృద్యా తువరాహ్యగ్ని దీపికా॥ లఘ్వీవాత కఫ శ్వాస కాస హిధ్మా కృమీంజయేత్। వాంతిదౌర్గంధ్య కుష్ఠాని పార్శ్వశూలా విషాపహా॥ మూత్రకృ

ర్ద్యం రక్తదోషం భూతబాధాంచ నాశయేత్ । శూలం జ్వరంచ హిక్కాంచ నాశయే దితి కీర్తితా ॥

తెల్లతులసి, నల్లతులసి రెండును కారముగ, వేడిగ, శోషింపజేయునదిగ, దాహకరముగ పిత్తజనకముగ, మనఃప్రియముగ, వగరుగ, జఠరదీపనముగ, తేలికగ యుండును. మరియు వాతమును, కఫమును, శ్వాసను, దద్దుర, హిధ్మరోగమును, కృమిదోషమును, వాంతిని, దుర్గంధమును, కుష్ఠును, పార్శ్వశూలను, విషవికారమును, మూత్రకృచ్ఛ్రము, రక్తదోషమును, భూతబాధను, శూలను, జ్వరమును, ఎక్కిళ్ళను నాశముచేయును.

వివరణము.

తులసి క్షుపజాతిచెట్టు. దీని ఆకులు మృదువుగా కొనలుగలిగి సువాసనతో ముస్తవపులగు చెట్టు అడవి రీతిగా యుండును. ఆకులు నమలిన తమలపాకులవలె కారముగా యుండును. దీని కొమ్మల చివరను రుద్రజడచెట్టువలెనె సన్నని పూలుపూచి బీజము లేర్పడును. ఇది తెలుపు, నలుపు భేదములచే రెండు విధములైనది. ఇవి పూజకై దేవవనములలోను, గృహస్థుల యిండ్లవద్దను పెంచెదరు. మరియు తులసికోటకట్టి దానిలోనవి పెంచి ప్రతిదినము పూజింతురు. పొలములందు కూడా మొలచి విశేషముగా యుండును. దీని కర్రతో పూసలుచేసి జపమాల నుపయోగింతురు. మరియు కంఠాభరణముగా కూడ ధరింతురు. దీనిని బహుపవిత్రమైనదానినిగా యెంచెదరు, రెండు సమానగుణములు గలవి. ఇవి సర్వత్రా ప్రసిద్ధము. ఆకు యుపయోగింతురు. మాత్ర ఒకమాషము.

భూతులసి పేర్లు.

శ్లో॥ అర్జకః క్షుద్రతులసీ క్షుద్రపర్ణీ ముఖార్జకః ।
ఉగ్రగంధశ్చ జంబీరః కఠీరశ్చ కఠింజరః ॥

అర్జక, క్షుద్రతులసి, క్షుద్రపర్ణి, ముఖార్జక, ఉగ్రగంధ, జంబీర, కఠీర, కఠింజర, ఇవి భూతులసి సంస్కృతనామములు. హిందీ—వానరీ. కన్నడము—కగ్గోత్రలె. అరవము—గగ్గెర.

తెల్ల భూతులసి పేర్లు.

శ్లో॥ సితార్జకస్తు వైకుంఠో వటపత్రః కుఠేరకః ।
జంబీరో గంధబహులః సుముఖః కటుపత్రకః ॥

సితార్జక, వైకుంఠ, వటపత్ర, కుఠేరక, జంబీర, గంధబహుల, సుముఖ, కటుపత్రక, (అర్జక, సుప్రశస్త, గరన్మక, శసిద్ధార్జక, శ్వేతచ్ఛద, పాత, స్వేతపర్ణాస, ఆమార్జక, తీక్ష్ణ, తీక్ష్ణగంధా ఇవి తెల్లభూతులసి సంస్కృతనామములు. హిందీ — శ్వేతాక్ బలా. Scientific (Ocimum Vilosum).

నల్ల భూతులసి పేర్లు.

శ్లో॥ కృష్ణార్జకః కాలమాలో మాలూకః కృష్ణమాలుకః ।
స్యాత్కృష్ణమల్లికా ప్రోక్తా కరాలః కాలమాలకః ॥

కృష్ణార్జక, కాలమాల, మాలూకా, కృష్ణమాలుక, కృష్ణమల్లికా, కరాల, కాలమాలక, (కుఠేరక, కృష్ణపర్ణి, కాలపర్ణి, కరాలక, సురభిమూలక ఇవి నల్లభూతులసి సంస్కృతనామములు. హిందీ—కాలాబావరి. కన్నడము—కరియకగ్గొరలె.

మూడింటి గుణము రాజనిఘంటు.

శ్లో॥ త్రయోర్జకాః కటూష్ణాః స్యుః కఫవాతామయాపహాః ।
నేత్రామయహరా రుచ్యాః సుఖప్రసవకారకాః ॥

మూడు విధములగు భూతులసులు కారముగ, వేడిగ, రుచికరముగ, సుఖప్రసవకారముగా యుండును. మరియు కఫమును, వాతవ్యాధులను, నేత్రరోగములను హరించును.



మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ కుఠేరకస్త్రికం తిక్తం శ్వాస దౌర్గంధ్య నాశనం ।
కఫానిల విషం కండూః శిరః పార్శ్వస్థ శూలజిత్ ॥

మూడువిధములగు భూతులసులు చేదుగ యుండును. మరియు శ్వాసము, దుర్గంధమును, కఫమును, వాతమును, విషవికారమును, దురదను, శిరోబాధను, పార్శ్వశూలను హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ అరణ్యతులసీ క్షుద్రా కట్వీ చోష్ణాచ తిక్తకా । రుచ్యాగ్నిదీపనీ హృద్యా విదాహీ లఘుపిత్తలా ॥ రూక్షా కండూ విషచ్ఛర్దీ కుష్ఠ జ్వర వినాశినీ । వాతం కృమీం కఫం దద్రుం రక్తదోషంచ నాశయేత్ ॥ బీజంచాస్యా దాహశోష నాశకం పరికీర్తితం ॥

అరణ్యతులసులు (భూతులసులు) కారముగ, వేడిగ, చేదుగ, రుచికరముగ, జఠరదీపనముగ, మనఃప్రియముగ, తాపకరముగ, తేలికగ, పిత్తజనకముగ, రూక్షముగ యుండును మరియు దురదను, విషదోషమును, వాంతిని, కుష్ఠును, జ్వరమును, వాతమును, కృమిదోషమును, కఫమును, దద్రులను, రక్తదోషమును నాశము చేయును. భూతులసి బీజములు ముఖతాపమును, శోషను, నాశము చేయును.

వివరణము.

భూతులసులుకూడా తులసిచెట్లువలెనే యుండును. గాని సువాసనయందు ఆకులయందు కటువునందునను భేదముగా యుండును. ఇది సర్వత్రా దొరకును. "పత్ర" ప్రధానము.

కుక్కవాయింట పేర్లు. (తెల్లపువ్వులు)

శ్లో॥ అజగంధా బస్తగంధా సురపుష్పా విగంధికా ।
ఉగ్రగంధా బ్రహ్మగర్భా బ్రాహ్మీ పూతిమయూరికా ॥

అజగంధా, బస్తగంధా, సురపుష్పా, విగంధికా, ఉగ్రగంధా, బ్రహ్మగర్భా, బ్రహ్మీ, పూతిమయూరికా, (ఖరపుష్పా, కారవీ, బర్బరాగంధా, తుంగీ, పూతబర్బర ఇవి కుక్కవాయింట తెల్లపూలవాయింట సంస్కృతనామములు. హిందీ—తిలవన. Scientific (Gynandropsis Pentaphylla).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అజగంధా కటూష్ణాస్యా ద్వాత గుల్మోదరాపహా ।
కర్ణవ్రణార్తి శూలఘ్నీ పీతాచేదంజనేహితా ॥

కుక్కవాయింట (తెల్లపూలవాయింట) కారముగ, వేడిగ యుండును. మరియు వాతమును, గుల్మమును, చెవిలోని పురుపుబాధను, శూలను హరించును. పచ్చపూల వాయింట అంజనమునకు హితమయినది.

మరియు సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ అజగంధా లఘూరుచ్యా హృద్యాతు కఫవాతజిత్ ।
క్రిమి వ్రణార్శో గుల్మాంశ్చ కర్ణరోగంచ నాశయేత్ ॥

కుక్కవాయింట తేలికగ, రుచికరముగ, మనఃప్రియముగ యుండును. మరియు కఫమును, వాతమును, క్రిమిని, వ్రణమును, మొలలను, గుల్మమును, కర్ణరోగమును నాశముచేయును.

## వాయింటచెట్టు పేర్లు. (పచ్చపూల)

శ్లో॥ వనబర్బరికాస్వాదు సుగంధః సూక్ష్మపత్రకః ।
దోషాశ్లేషీ విషఘ్నశ్చ సుముఖః సూక్ష్మపత్రకః ॥
నిద్రాళుః శోఫహారీచ సువర్తిశ్చ వరాహ్వయః ॥

వనబర్బరికా, సుగంధా, సూక్ష్మపత్రక, దోషాశ్లేషీ, విషఘ్న, సుముఖ, సూక్ష్మపత్రక, నిద్రాళు, శోఫహారీ, సువర్తి ఇవి పచ్చపూలవాయింట సంస్కృతనామములు. హిందీ—బర్బరి. కన్నడము—సుగంధిఅజరా. అరవము—వేళై.

## గుణము రాజనిఘంటు.

శ్లో॥ వనబర్బరికాచోష్ణా సుగంధా కటుకాచసా ।
విశాచ కాంతి భూతఘ్నీ ఘ్రాణ సంతర్పణీపరా ॥

పచ్చపూలవాయింట వేడిగ, సుగంధయుగ, కారముగ, ఆఘ్రాణించుటవలన నాశికేంద్రియమునకు తృప్తినిచ్చునదిగ యుండును మరియు పిశాచబాధను, కాంతిని, భూతపీడను హరించును.

## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నిద్రాహరః శోఫహరీ దాహకారీచ సంస్మృతః ।
సుముఖశ్చాతి కృచ్ఛ్రఘ్నం వాతశ్లేష్మ హరోపరం ॥

వాయింట నిద్రాహరముగ, శోఫనాశముగ, తాపకరముగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రను, వాతమును, కఫమును హరించును

## వివరణము.

వాయింట తెల్లపువ్వులు, పచ్చపువ్వులు భేదముచే రెండువిధములు. తెల్లపూల వాయింట ఆముద ఆకులవలె యెత్తునదగు పెరుగును. మానునకు, ఆకుల కాడలకు సన్నని నూగుండును. ఆకులు చిల్లులుగలిగి కొన్ని రాకులవలె అరచేయి వెడల్పుగా పొడవుగల కాడతో యుండును. తెల్లనిపూలు పూయును. లావు పూచికపుల్లలావుగల వాలుగంగుళముల పొడవుగల కాయలుండును ఆకాయలలో సన్నని నల్లటి బీజములుండును. దీని ఆకు కాయ మొదలగు వాటియందు తీక్ష్ణమగు వాసనయుండును. ఇది బలకరముగల పాటిస్థలములయందు విశేషముగా మొలచును.

పచ్చపూలవాయింట చేలలోను, అరణ్యములలోను విశేషముగా యుండును, ఇది తెల్లపూల వాయింటచెట్టుకన్న ఆకులు చిన్నవి, కాయలు సన్నవి, చిన్నవి, పూలు పసుపుపచ్చనివి, బీజములు సన్నగా నల్లగా యుండును. ఈ బీజములను వావిటాలని తాలింపులలో సువాసన కుపయోగింతురు, దుకాణములలో విక్రయింపబడును.

## రాతిపువ్వు పేర్లు.

శ్లో॥ శైలేయం ఫలితం వృద్ధం శీర్ణం కాలానుసార్యకం ।
స్థవిలంచ శిలావద్ర శ్శిలాపుష్పం శిలోద్భవం ॥

శైలేయ, ఫలిత, వృద్ధ, శీర్ణ, కాలానుసార్యక, స్థవిల, శిలావల్క, శిలాపుష్ప, శిలోద్భవ, (స్థవిర, శైలాఖ్య, వృద్ధగ, గిరిపుష్పక, శిలాసన, శీతశివ, శైలజ, శీతల, శైల, కాలానుసార్య, శిలేయ, శైలక, అశ్మపుష్పక, గృహ, శిలాభవ, పలిత, జీర్ణ, శిలోద్ధ, శిలాదద్రు, శిలాప్రసూన, ఇవి రాతిపువ్వు సంస్కృతనామములు, హిందీ—ఛరీలా, పత్థరకాఫూల్. కన్నడము—కలహు, ల్యాటిన్—పార్మేలియా పర్లేటా, Parmelia Parlota.



## గుణము భావప్రకాశ.

శ్లో॥ శైలేయం శీతలం హృద్యం కఫపిత్తహరం లఘుః ।
కండూ కుష్ఠాశ్మరీ దాహ విషహృద్ధృమన కహృత్ ॥

రాతిపువ్వు శీతలముగ, మనఃప్రియముగ, కఫపిత్తహరముగ, తేలికగ, యుండును. మరియు, దురదను, కుష్ఠును, శిలామేహమును, దాహమును, విషదోషమును, రక్తకంటకలను హరించును.

## మరియు రాజనిఘంటు.

శ్లో॥ శైలేయం శిశిరం తిక్తం సుగంధి కఫపిత్తజిత్ ।
దాహ తృష్ణావమిశ్వాస వ్రణదోష వినాశనం ॥

రాతిపువ్వు శీతలముగ, చేదుగ, సుగంధముగ, యుండును. మరియు, కఫమును, పిత్తమును, దాహమును, పిపాసను, వాంతిని, శ్వాసము, వ్రణకోటిమును, నాశముచేయును.

## మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ శైలేయకం హిమం తిక్తం పిత్త కుష్ఠ విషాపహం ।
రక్తదోషహరం బల్యం కండూ నిర్మూలకం విదుః ॥

రాతిపువ్వు శీతలముగ, చేదుగ, బలకరముగ యుండును, మరియు, పిత్తమును, కుష్ఠును, విషదోషమును, రక్తదోషమును, దురదను, నిర్మూలముచేయును.

## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శైలేయం కటుకం శీతం సుగంధిలఘు హృద్యకం । రుచ్యంచ కఫపిత్తఘ్నం
దాహ తృష్ణావమి ప్రణుత్ ॥ శ్వాసం వ్రణంచ కండూంచ కుష్ఠాశ్మరి విష
జ్వరాన్ । రక్తదోషం వాతరోగం రక్తార్శాం చైవ నాశయేత్ ॥

రాతిపువ్వు కారముగ, శీతలముగ, సుగంధముగ, తేలికగ, మనఃప్రియముగ, రుచికరముగ యుండును. మరియు, కఫమును, పిత్తమును, దాహమును, పిపాసను, వాంతిని, శ్వాసము, వ్రణమును, దురదను, కుష్ఠును, శిలామేహమును, విషదోషమును, జ్వరమును, రక్తదోషమును, వాతరోగమును, రక్తమొలలను, నాశముచేయును.

## లక్షణము.

రాతిపువ్వు నదీతీర సమీపస్థ పర్వతములందలి రాళ్లమీదను, సమీప వృక్షశాఖలమీదను, మంచుపడి నిలుచుచోట, మంచుకురియు కాలములో, నాచు పిరుజుట్టులాగున, మెత్తని శైలూపొరలువలెను, దానిలో చిన్నచిన్న ఆకులుకూడా యుండును, అది గ్రీష్మఋతువునందు యెండవేడిమికి, యెండిపోవును. పసుపచ్చను, బహుసువాసనగా యుండును, దీనినే రాతిపువ్వు యనియెదరు, దీనివర్తకము, సోపు, ప్రతినిధి, ఖురాసానివాము, మాత్రముకూడా మానవులనుండి, అనుమానములవలెను.

## తిప్పతీగోత్పత్తి భావప్రకాశ.

శ్లో॥ అథలంకేశ్వరో మాని రావణో రాక్షసాధిపః । రామపత్నీం బలాత్సీతాం
జహార మదనాతురః ॥ తతస్తం బలవాన్ రామో రిపుంజాయాపహారిణం ।
వృతో వానరసైన్యేన జఘానరణమూర్ధని ॥ హతే తస్మిన్సురారాతౌ రావ
ణే బలగర్వితే । దేవరాజః సహస్రాక్షః పరితుష్టశ్చ రాఘవే ॥ తత్రయే వా
నరాః కేచిద్రాక్షసైర్నిహతారణే । తానింద్రో జీవయామాస సంసిచ్యా
మృతవృష్టిభిః ॥ తతోయేషు ప్రదేశేషు కపిగాత్రాత్పరిచ్యుతాః । పీయూ
షబిందవః పేతుస్తేభ్యోజాతా గుడూచికా ॥

గర్విష్ఠుడైన లంకాధిపతియగు రాక్షసాధిపుడైన రావణుడు, మదమాగుడై రామపత్నియైన సీతను బలాత్కారముగా యెత్తుకొనిపోగా, అంతట బలాఢ్యుడగు రాముడు వానరసేనసహాయముగా లంకపై దండెత్తి, సీతను హరించిన రావణుని రణభూమియందు సంహరించెను, బలగర్వితుడును దేవశత్రువునగు, రావణుడు చచ్చుటను చూచి, దేవరాజగు సహస్రాక్షుడు, రామునియందు ప్రీతిగలవాడై ఆయుద్ధమందు రాక్షసులచేతను చచ్చినవానరులను, అమృతవృష్టి చేసెను, జీవింపచేసెను. ఆసమయమందు వానరుల శరీరములనుండి చిందిన అమృతబిందువు లెచ్చటెచ్చట బడెనో అచ్చోట తిప్పతీగ జనించెను.

తిప్పతీగ పేర్లు.

శ్లో॥ గుడూచీ మధుపర్ణీస్యా దమృతా మృతవల్లరీ।
ఛిన్నరుహా సోమవల్లీ విశల్యా చక్రలక్షణా॥

గుడూచీ, మధుపర్ణీ, అమృత, అమృతవల్లరీ, ఛిన్నరుహా, సోమవల్లీ, విశల్యా, చక్రలక్షణా, (అమృతవల్లీ, కుండలీ, తంత్రి, నిర్జరా, ఛిన్నా, ఛిన్నోద్భవా, వత్సాదనీ, జీవంతి, తంత్రికా, సోమా, చక్రలక్షణికా, ధీరా, రసాయనీ, చంద్రహాసీ, వయస్థా, మండలీ, దేవనిర్మితా, జీవంతికా, వాతరక్తారి, పామకోద్ధార, పిత్తఘ్నీ, ఉద్ధార, వరా, జ్వరారి, శ్యామా, సురకృతా, మధుపర్ణికా, అమృతలతా, సోమలతికా, భిషక్ప్రియా, కుండలినీ, నాగకుమారికా, ఛిద్రికా, చంద్రహాసా, అమృతసంభవా, చంగాగ్రింగీ, నాగకన్యా, శైవా, కుమారీ, ఇవితిప్పతీగ సంస్కృతనామములు. హింది—గిలోయ, కన్నడము—అమరదబళ్లి. అరవము—సీందిల్కొడి. ల్యాటిన్—కాక్యులస్ కార్డిఫోలియస్, Coculus Codifolious—Scientific (Tinospora Cordifolia)

దుంప తిప్పతీగ పేర్లు.

శ్లో॥ అన్యాకందోద్భవా కందా మృతాపిండ గుడూచికా।
బహుఛిన్నా బహురుహా పిండాలుః కందరోహిణీ॥

కందోద్భవా, కందామృతా, పిండగుడూచికా, బహుఛిన్నా, బహురుహా, పిండాలు, కందరోహిణీ, (పిండగుడూచి, ఇవిదుంపతిప్పతీగ సంస్కృతనామములు.

తిప్పతీగ గుణము భావప్రకాశ.

శ్లో॥ గుడూచీ కటుకాతిక్తా స్వాదుపాకా రసాయనీ। సంగ్రాహిణీ కషాయోష్ణా లఘ్వీబల్యాగ్నిదీపనీ॥ దోషత్రయామ తృడ్దాహ మేహ కాసాంశ్చ పాండుతాం। కామలా కుష్ఠ వాతాస్ర జ్వర కృమి వమీన్హరేత్॥ ప్రమేహ శ్వాసకాసార్శః కృచ్ఛ్ర హృద్రోగ వాతనుత్॥

తిప్పతీగ కారముగ, చేదుగ, మధురపక్వముగ, ఆయురారోగ్యములను వృద్ధిపరచునదిగ, మలబద్ధకరముగ, వగరుగ, వేడిగ, తేలికగ, బలకరముగ, జఠరదీపనముగ, యుండును, మరియు, త్రిదోషములను, ఆమమును, పిపాసను, తాపమును, మేహమును, దగ్గును, పాండురోగమును, కామెర్లను, కుష్ఠును, వాతరక్తమును, జ్వరమును, కృమిదోషమును, వాంతిని, ప్రమేహమును, శ్వాసను, దగ్గును, మొలలను, మూత్రకృచ్ఛ్రమును, హృద్రోగమును, వాతమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ జ్ఞేయా గుడూచీ గురురుష్ణవీర్యా తిక్తా కషాయా జ్వరనాశినీచ।
దాహార్తి తృష్ణావమి రక్తవాత ప్రమేహ పాండు భ్రమహారిణీచ॥

తిప్పతీగ గురుకరముగ, ఉష్ణవీర్యముగ, చేదుగ, వగరుగ యుండును. మరియు జ్వరమును తాపమును, పిపాసను, వాంతిని, రక్తవికారమును, వాతమును, ప్రమేహమును, పాండురోగమును, భ్రమను హరించును.



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ గుడూచీ తువరాతిక్తా వీర్యోష్ణాచైవ ఉష్ణగా। గ్రాహీ రసాయనీబల్యామ, ధురాచాగ్నిదీపనీ॥ లఘ్వీహృద్యాయుః ప్రదాచ జ్వర దాహ తృషాహరీ రక్తదోషం వమిం వాతం భ్రమం పాండుం ప్రమేహకం॥ త్రిదోషం కామలాం చామం కాసం కుష్ఠం తథాకృమీన్। రక్తార్శం వాతరక్తంచ కండూం మేదంవిసర్పకం॥ పిత్తం కఫం నాశయతి ఘృతేన సహవాతహా। గుడేన బద్ధ విట్కత్వం సితయా పిత్తనాశకా॥ మధునా కఫహాప్రోక్తా వాతహా తారితైలకే। శుంఠ్యామవాతశమనీ మునిభిః పరికీర్తితా॥

తిప్పతీగ వగరుగ, చేదుగ, ఉష్ణవీర్యముగ, కారముగ, మలబద్ధకరముగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ, బలకరముగ, మధురముగ, జఠరదీపనముగ, తేలికగ, మనఃప్రియముగ, ఆయుర్వృద్ధి నొసంగునదిగ యుండును. మరియు జ్వరమును, తాపమును, పిపాసను, రక్తదోషమును, వాంతిని, వాతమును, భ్రమను, పాండువును, ప్రమేహమును, త్రిదోషములను, కామెర్లను, ఆమమును, దగ్గును, కుష్ఠును, కృమిదోషమును, రక్తమొలలను, వాతరక్తమును, దురదను, కొవ్వును, విసర్పరోగమును, పిత్తమును, కఫమును నాశముచేయును. మరియు నేతితోచేర్చి పుచ్చుకొనిన వాతమును, బెల్లముతోచేర్చి పుచ్చుకొనిన మలబద్ధమును, పంచదారతోచేర్చి పుచ్చుకొనిన పిత్తమును, తేనెతోచేర్చి పుచ్చుకొనిన కఫమును, వాతారితైలముతోచేర్చి పుచ్చుకొనిన వాతమును, శొంఠినిచేర్చి పుచ్చుకొనిన ఆమవాతమును, శమింపజేయును.

ఆకు గుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ గుడూచీ పర్ణశాకాతు తువరోష్ణా లఘుః స్మృతా। కటుస్తిక్తా పాకకాలే మధురాచ రసాయనీ॥ అగ్నిదీప్తికరీ బల్యాగ్రాహిణీచ త్రిదోషహా। వాతరక్తం తృషం దాహం మేహం కుష్ఠంచ కామిలాం॥ పాండురోగం నాశయతి వలీపలితనాశినీ॥

తిప్పతీగ ఆకు, వగరుగ, వేడిగ, తేలికగ, కారముగ, చేదుగ, మధురపక్వముగ, ఆయురారోగ్యములను వృద్ధిపరచునదిగ, జఠరదీపనముగ, బలకరముగ, మలబద్ధకారిగ, యుండును. మరియు, త్రిదోషములను, వాతరక్తమును, పిపాసను, తాపమును, ప్రమేహమును, కుష్ఠును, కామెర్లను, పాండురోగమును, నాశముచేయును, మరియు. వయసులో వెంట్రుకలు తెల్లబడుటను నివారించును.

దుంపతిప్పతీగ గుణము రాజనిఘంటు.

శ్లో॥ కందోద్భవా గుడూచీచ కటూష్ణా సన్నిపాతహా।
విషఘ్నీ జ్వరభూతఘ్నీ వలీపలితనాశినీ॥

దుంపతిప్పతీగ, కారముగ, వేడిగ, యుండును. మరియు, సన్నిపాతమును, విషదోషమును, జ్వరమును, భూతబాధను, అకాలములో నెరిసిన వెంట్రుకలదోషమును, నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ గుడూచ్యా దీపనః శ్వాస కాస పాండుజ్వరాపహః॥

తిప్పతీగ ద్రావకము, జఠరదీపనకారి, మరియు. శ్వాసను, దగ్గును, పాండురోగమును, జ్వరమును హరించును.

తిప్పసత్తుగుణము నిఘంటు రత్నాకరము.

శ్లో॥ గుడూచి సత్వంసుస్వాదుపథ్యం లఘుచ దీపనం। చక్షుష్యం ధాతుకృన్మే ధ్యం వయఃస్థాపనకారకం॥ వాతరక్తం త్రిదోషంచ పాండుం తీవ్రజ్వరంతథా। వమింజీర్ణజ్వరంపిత్తం కామలాంచ ప్రమేహకం॥ అరుచింశ్వాస కాసౌచ హిక్కాం చార్శః క్షయంతథా। సదాహం మూత్రకృచ్ఛ్రంచ ప్రదరం సోమ రోగకం॥ సోశయే దితిసంప్రోక్తం పిత్తమేహం సశర్కరం॥

తిప్పసత్తు మధురముగ, పథ్యకారిగ, తేలికగ, జఠరదీపనముగ, నేత్రములకు హితవుగ, ధాతుజనకముగ, తెలివిని కలిగించునదిగ, వయస్సును నిలుపునదిగ, (ముదిమిని రానీయనిది) యుండును. మరియు, వాతరక్తమును, త్రిదోషములను, పాండురోగమును, తీవ్రజ్వరమును, వాంతిని, జీర్ణజ్వరమును, పిత్తమును, కామిలారోగమును, ప్రమేహమును, అరుచిని, శ్వాసను, దగ్గును, ఎక్కి, క్షయ, మొలలను, క్షయను, తాపమును, మూత్రకృచ్ఛ్రమును, ప్రదరమును, సోమరోగమును, పిత్తప్రమేహమును, శర్కరా మేహమును నాశము చేయును.

తిప్పసత్తు తీయువిధము.

ముదురు తిప్పతీగను, మరియు తిప్పతీగెగడ్డను, దేనినయినను తెచ్చి, తీగను ముక్కలుగా నరికి, పైపొట్టుగీచివైచి, దంపబడూడా యున్నయెడల, దంపబడి, తీగముక్కలు యొనట్టుగా త్రొక్కి చేసి, బాగాదిరికి విడిపోవునట్లుదంచి, నొకబానలోగాని, లేక గంగాళములోగాని పడవైచి, నిండుగా నీరుపోసి, ఒకరోజు నిలవయుంచి, మరిదినం ఆనీటిలోని పిప్పినంతయు పరిశుభ్రముగా ఆనీటిలోకడిగి, ఆపిప్పిలో నత్తుయావత్తు నీటిలోనికి దిగిపోయినట్లు కనిపెట్టి, ఆపిప్పిని పారవేయుచు ఈప్రకారము ఆపిప్పినంతను కడిగి తీసివైచి, అనంతరము ఆనీటిని వస్త్రముచే బాగుగావడిలిక, ఒకపాటనుంచి, బాగా తేరి సత్తుదిగువున చేరినవెనుక పైతేటనీటిని వంపివేసి, తిరిగి తాజానీరుపోసి బాగుగా మధించి తేరనిచ్చుచు తేటనీటిని వంపివేయుచు నీప్రకారము ఆసత్తునకుగల పసరు పగయిరాలుపోయి తెల్లగా వచ్చునట్లుచేసి, అనంతరమాసత్తును యెండబెట్టి, ఆరినవెనుక తీసిభద్రపరచి యుపయోగించుకొనవలెను. ఈసత్తును వర్షఋతువులో తీయకూడదు, అప్పుడీపసరు యెక్కువగాయుండి సత్తుబలకరముగను తెలుపుగను యుండదు, గాన, శరదృతువు వెళ్లినది మొదలు, తీసినసత్తు బాగుగా యుండును, దీనిమాత్ర పాలుగా మూడవంతులు.

వివరణము.

తిప్పతీగె, ప్రతికొంచెనిగాడను, మామిళ్లు మొదలగు వృక్షములమీదను, విశేషముగా సర్వత్రా యుండును, దీనికి పాదులేకనే చెట్లమీదను వ్యాపించి ఊడలాగు దారములవలెను తీగెలు భూమికిదిగి పాదుకొని వ్యాపించును, ఆకులు గుండ్రముగా కొంచెము కోలగా కొనగలిగి నునుపుగా, చిరిపాద్దిఆకుల కన్న పెలదగా పచ్చనిరంగుగా మరియాయుండును, కాయలు చిక్కుడికాయలవలె గుత్తులుగా యుండును, దీనితీగె సన్నని అతిదగ్గరిముడులతో గొట్టములాగుండును, పైపొట్టుకొంచెము గరుకుగా యుండును, దంప తిప్పతీగె ఆవలు వగరుతాలన్నియు సమానముగా యుండి, భూమిలో దుంపమాత్రముండును, దంపతిప్పతీగె ఆకులు ఊడలుండవు. ఉపయోగమైనది తిప్పతీగె, సత్తు.

జీవంతిపాల పేర్లు

శ్లో॥ జీవంతీ జీవనీ జీవా జీవనీయా యశస్కరీ।
శాకశ్రేష్ఠా జీవభద్రా మాంగల్యా జీవవర్ధనీ॥

జీవంతి, జీవనీ, జీవా, జీవనీయా, యశస్కరీ, శాకశ్రేష్ఠ, జీవభద్రా, మాంగల్యా, జీవ వర్ధనీ, (మధుస్రవా, పయస్వినీ, జీవదా, సుఖకరీ, రక్తాంగీ, స్నిగ్ధా, భద్రా, దృగ్గరాటిక, స్రావాంశు, జీవాఖ్య, జీవధాత్రీ, క్షుద్రజీవా, యశస్యా, శృంగాటీ, జీవపుష్పా, కాంజిక, 



కంజికా, మధుపింగలా, పుత్రభద్రా, జీవపుష్పా, జీవభద్రా, జీవప్రియా, జీవవర్ధనీ, శృంగాటీ, శాకరీ, పుత్రభద్రా), సుమంగళీ, ఇదిమసు తాల సంస్కృతనామములు, హిందీ—జీవంతీ. కన్నడము—హిరణ్యపాలి, లాటిన్—డ్రెగియా వ్యాలుబిలిస్. Dregia Valubitis Scientific (Crelogyne Ovalis).

గుణముభావప్రకాశ.

జీవంతీ శీతలా స్వాదుఃస్నిగ్ధా దోష త్రయాపహా।
రసాయనీ బలకరీ చక్షుష్యా గ్రాహిణీ లఘుః॥

మసుబాల శీతలముగ, మధురముగ, స్నిగ్ధముగ, త్రిదోషహరముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, బలకరముగ, నేత్రములకు హితవుగ, మలబద్ధకరముగ, తేలికగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ జీవంతీ మధురా శీతా రక్తపిత్త నిలాపహా।
క్షయ దాహ జ్వరాన్హంతి కఫ వీర్య వివర్ధనీ॥

మసుబాల మధురముగ, శీతలముగ, కఫమును, వీర్యమును వృద్ధిపరచునదిగ యుండును, మరియు రక్తపిత్తమును, వాతమును, క్షయను, తాపమును, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జీవంతీ శీతలా మూత్రీ స్నిగ్ధ స్వాద్వీ రసాయనీ। చక్షుష్యా గ్రాహికా బల్యా లఘ్వీధాతు వివర్ధనీ॥ వృష్యా కఫ కరీసూత బంధినీ రక్తపిత్తహా। వాతం క్షయం జ్వరం దాహం నేత్రరోగం త్రిదోషకం॥ రక్తదోషం భూతబాధాం పిత్తం చైవ వినాశయేత్। ఫలంచాస్య ధాతువృద్ధికారకం మధురం గురు॥

మసుబాల శీతలముగ, మధురముగ, స్నిగ్ధముగ, స్వాదిష్టముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, నేత్రములకు హితవుగ, మలబద్ధకరముగ, బలకరముగ, తేలికగ, ధాతువృద్ధిగ, శుక్లజనకముగ, కఫప్రదముగ, పాదరసమును బంధించునదిగ యుండును, మరియు రక్తపిత్తమును, వాతమును, క్షయను, జ్వరమును, తాపమును, నేత్రరోగమును, త్రిదోషములను, రక్తదోషమును, భూతబాధను, పిత్తమును నాశము చేయును. జీవంతిఫలము, ధాతువృద్ధిగ, మధురముగ, గురుతరముగ యుండును.

ఆకుకూర గుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ తచ్ఛాకం మధురం శీతం బృంహణం వీర్యవర్ధనం।
ఆయుర్వృద్ధికరం నేత్ర్యం గురుదోషత్రయాపహం॥
కఫం క్రిమించ కుష్ఠంచ పైత్తం దాహంచ నాశయేత్॥

జీవంతిఆకుకూర మధురముగ, శీతలముగ, పుష్టికరముగ, వీర్యవృద్ధిగ, ఆయుర్వృద్ధికరముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు త్రిదోషములను, కఫమును, క్రిమిని, కుష్ఠును, పిత్తమును, తాపమును నాశము చేయును.

పుష్పగుణము.

శ్లో॥ జీవంతీ పుష్పకం శాకం తువరం మధురం లఘుః।
పథ్యం రుచికరం వృష్యం కఫపిత్త వినాశనం॥

జీవంతిపుష్పము వగరుగ, మధురముగ, తేలికగ, పథ్యకరముగ, రుచిప్రదముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు కఫమును, పిత్తమును నాశము చేయును.

దారికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ జీవంత్యాః సారక్యా స్నేత్రో దోషత్రిత యనాశనః ॥

జీవంతిదారికము నేత్రదోషములను, త్రిదోషములను నశింపచేయును.

పెద్దమనుబాల పేర్లు.

శ్లో॥ జీవంత్యన్యా బృహత్పూర్వాపుత్ర భద్రా ప్రియంకరీ।
మధురా జీవపుష్పాచ బృహజ్జీవా యశస్కరీ॥

బృహజ్జీవంతి, పుత్రభద్రా, ప్రియంకరీ, మధురా, జీవపుష్పా, బృహజ్జీవా, యశస్కరీ, ఇవి పెద్ద మనుబాల సంస్కృతనామములు. హిందీ—బడీజీవంతి. కన్నడము—కిరియహాల.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఏకమేన బృహత్పూర్వా రసవీర్య బలాన్వితా।
భూతవిద్రావణే జ్ఞేయా వేగాద్రస నియామకా॥

పెద్దజీవంతియొక్క రస, వీర్య, బలములు జీవంతికి సమానములు. మరియు భూతబాధ తొలగించును. పారదమును బంధించును.

చిన్నమనుబాల పేర్లు.

శ్లో॥ హ్రస్వాంగీపయసా శృంగీపయస్యా కూర్చ శీర్షకః।
శృంగాటిటీ మధుకరో జీవంతీ చార్కపుష్పికా॥

హ్రస్వాంగి, పయసా, శృంగి, పయస్యా, కూర్చశీర్షక, శృంగాటిటీ, మధుకర, జీవంతి, అర్కపుష్పిక ఇవి చిన్నజీవంతి సంస్కృతనామములు. హిందీ—చోటా జీవంతి.

గుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ పయస్యా మధురా వృష్యా గుర్వీపిత్త వినాశనీ॥

చిన్నజీవంతి మధురముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, పిత్తనాశకముగ యుండును.

పచ్చజీవంతి పేర్లు.

శ్లో॥ స్వర్ణజీవంతికా సౌమ్యా తృణగ్రంథి హిమాశ్రయా।
స్వర్ణపర్ణీసుజీవంతీ స్వర్ణజీవా సువర్ణికా॥

స్వర్ణజీవంతిక, సౌమ్యా, తృణగ్రంథి, హిమాశ్రయా, స్వర్ణపర్ణీ, సుజీవంతీ, స్వర్ణజీవా, సువర్ణికా, (హేమపూర్ణా, స్వర్ణలతా, స్వర్ణజీవంతి, హేమవల్లి, హేమలత, సుమంగళ, హేమాహ్వా, స్వర్ణజీవ, హేమజీవంతి, తృణగ్రంథి, స్వర్ణవర్ణా, హేమపుష్ప, హేమ, హేమవతి ఇవి పచ్చమనుబాల సంస్కృతనామములు. హిందీ—పీలాజీవంతి. కన్నడము—హొన్నహాలె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ స్వర్ణజీవంతికా వృష్యా చక్షుష్యా మధురా తథా।
శిశిరా వాతపిత్తాస్రదాహజి ద్బలవర్ధనీ॥

పచ్చజీవంతి ధాతువృద్ధిగ, నేత్రములకు హితవుగ, మధురముగ, శీతలముగ, బలవృద్ధిగ యుండును. మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, తాపమును హరించును.

వివరణము.

మనుబాల లతజాతిది. దీని ఆకులు చిన్న పెద్ద భేదములచేతను, రంగుభేదముచేతను, చాలా జాతులుగా యుండును. దీని ఆకులనుగాని, కాడనుగాని, తీగనుగాని, పువ్వుకాడనుగాని, కాయకాడనుగాని యే అంగమును త్రుంచినను, తెల్లని పాలువచ్చును. కాయలు, ఆకుల కణుపులయొద్దను గుత్తు-



లుగా ధనియములకన్న చిన్నవిగాయుండును. దీనిలో పెద్దఆకులుగలదానిని పెద్దమనుబాలయనియు, సామాన్యపుఆకులుగలదానిని మనుబాలయనియు, అతికసన్ననిఆకులు గలదానిని చిన్నమనుబాలయనియు అనియెదరు. దీనిని పాలకూర యనికూడా యనియెదరు. దీని సర్వాంగములు యుపయోగింతురు. దీని ఆకులను కూర వండికూడా యుపయోగింతురు. మాత్ర నాలుగు మాషములు. పచ్చజీవంతి ఆకులు మొదలగులు సర్వాంగములు పసుపురంగుగా యుండును.

ఎఱ్ఱగురువింద పేర్లు.

శ్లో॥ గుంజా చూడామణిః సౌమ్యాః శిఖండీ కృష్ణలారుణే।
రక్తాచ రక్తికాచైవ కాంభోజీ భిల్ల భూషణా॥

గుంజా, చూడామణి, సౌమ్యా, శిఖండి, కృష్ణల, అరుణ, రక్తా, రక్తికా, కాంభోజీ, భిల్లభూషణ, (గుంజికా, కాకజంఘా, శిఖండినీ, కృష్ణలా, కాకిరీ, కక్షా, కనీచీ, కాకణంతికా, కాకచించీ, కాంగుష్ఠా, కాకాదనీ, కాకతిక్తా, కాకతుండి, కాకాక, కాకిణీ, కాంజీ, తామ్రికా, శితపాకీ, ఉచ్చట, కృష్ణచూడికా, భిల్లభూషణ, వన్యా, శ్యామలచూడ, కాకచించికా, కాకపీలు, కాకణంతి, కాకవల్లరి, కాకశింబి, రక్తలా, వక్త్రశల్యా, ధ్వాంక్షనఖి, దుర్మోహా, వాయసాదనీ, ఘేటకీ, తులాబీలు, అంగారవల్లరీ, సమ్మతా, కృష్ణరక్తికా ఇవి యఱ్ఱగురువింద సంస్కృతనామములు. హిందీ—ఘుంఘుచీ, చిరమిటీ, చోంటలీ. కన్నడము—గులగుంజ. అరవము—కరీవ. ఆంగ్లము — బీడ్ట్రీ.
Bead tree — Scientific (Abrus Precatovins).

తెల్ల గురువింద పేర్లు.

శ్లో॥ ద్వతీయా శ్వేతకాంభోజీ శ్వేతగుంజాభిరింటికా।
శ్వేతోచ్చటా శ్వేతబీజా శ్వేతపూర్వాచ సాస్మృతా॥

శ్వేతకాంభోజీ, శ్వేతగుంజా, భిరింటికా, శ్వేతోచ్చటా, శ్వేతబీజా, శ్వేతపూర్వా, (కాకాదనీ, కాకపీలు, వక్రశల్యా, ధవలా, సురభి, దేవదుందుభి, చక్రికా, చూడా, దుర్మతి ఇవి తెల్ల గురువింద సంస్కృతనామములు. హిందీ — సఫేదఘుంఘుచీ. కన్నడము—పీరడు.

ఎఱ్ఱగురువింద గుణము మదనపాల నిఘంటు.

శ్లో॥ గుంజా కేశ్యా బలకరా త్వచ్యా పిత్త కఫాపహా।
నేత్రామయహరా వృష్యాహంతి కండూగ్రహ వ్రణాన్॥
క్రిమీన్ ప్రలుప్త కుష్ఠాని తద్వచ్ఛ్వేతాపి శస్యతే॥

యఱ్ఱగురువింద కేశములకు హితవుగ, బలకరముగ, చర్మమును శుద్ధిపరచునదిగ, ధాతువృద్ధిగ యుండును. మరియు పిత్తమును, కఫమును, నేత్రరోగములను, దురదను, గ్రహపీడను, వ్రణమును, క్రిమిదోషమును, ఇంద్రలుప్తమును, కుష్ఠమును హరించును. తెల్లగురువిందకూడా యిదే గుణములుగలది.

మరియు సాలిగ్రామ నిఘంటు.

శ్లో॥ గుంజాద్వయం రసే తిక్తా కషాయా కఫపిత్తహా। చక్షుష్యా శుక్రలా కేశ్యా
త్వచ్యా రుచ్యా బలప్రదా॥ ఇంద్రలుప్తహరీ శ్వాసవిషా మదమోహకృత్।
యక్షగ్రహ విషం హంతి కండూః కుష్ఠ వ్రణాన్ క్రిమీన్॥

యఱ్ఱగురువింద వేడిగాకను, చేదుగ, వగరుగ, కఫపిత్తహరముగ, నేత్రములకు హితవుగ, శుక్లప్రదముగ, కేశములకు హితవుగ, చర్మము శుద్ధిపరచునదిగ, రుచికరముగ, బలప్రదముగ, ఇంద్రలుప్తమును (పేనుకొరికి వెంట్రుకలు రాలుట హరించునదిగ, తీవ్రవిషవికారముగ, మదకరముగ, మోహకారకముగ యుండును. మరియు యక్షపీడను, గ్రహబాధను, విషదోషమును, దురదను, కుష్ఠను, వ్రణమును, క్రిమిని హరించును.

ద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ గుంజాద్వయంతు కేశ్యంస్యా ద్వాత పిత్త జ్వరాపహం। ముఖశోష భ్రమ శ్వాస తృష్ణా మద వినాశనం॥ నేత్రామయహరం వృష్యం బల్యం కండూ వ్రణాపహా రేత్। కృమీంద్ర లుప్తకుష్ఠానిరుక్తా చ ధవలాపి చ॥

ఎఱుపు, తెలుపు రెండు గురువిందలు. వెంట్రుకలకు హితవుగ, ధాతువృద్ధిగ, బలకరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, జ్వరమును, ముఖశోషను, భ్రమను, శ్వాసను, పిపాసను, మదమును, నేత్రరోగములను, దురదను, వ్రణమును, కృమిదోషమును, ఇంద్రలుప్తమును, కుష్ఠను హరించును. యెఱ్ఱగురువింద గుణములే తెల్లగురువిందకును గలవు.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ గుంజాద్వయంతు తిక్తోష్ణం బీజం వాంతికరం శిఖా।
శూలఘ్నం విష కృత్పత్రం వశ్యే శ్వేతంచ శస్యతే॥

ఈ రెండు గురువిందలు చేదుగ, వేడిగ యుండును. బీజములు వాంతికరముగా యుండును. శూలలను హరించును, పత్రము విషజనకముగా యుండును, వశ్యమునకు తెల్లగురువింద శ్రేష్ఠమైనది.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ గుంజద్వయం స్వాదుతిక్తం బల్యంచోష్ణం కషాయకం। త్వచ్యం కేశ్యం చరుచ్యంచ శీతం వృష్యం మతంబుధైః॥ నేత్రరోగం విషంపిత్త మింద్రలుప్త వ్రణాంశ్చ్యమీ। రాక్షస గ్రహపీడాంచ కండూకుష్ఠం కఫజ్వరం॥ ముఖశోష భుజంగాతం భ్రమం శ్వాసంత్తృషంతథా। మోహం మదంనాశయతి బీజంవాంతి కరంమతం॥ శూలనాశ కరంమూలం పత్రంచ విష నాశకం। శ్వేతగుంజా విశేషేణ వశీకరణ కృన్మతా॥

ఎఱుపు, తెలుపు, రంగుగలిగిన గురువిందలు రెండును మధురముగ, చేదుగ, బలకరముగ, వేడిగ, వగరుగ, చర్మమును శుద్ధిచేయునదిగ, వెంట్రుకలకు హితవుగ, రుచికరముగ, శీతలముగ, ధాతువృద్ధిగ యుండును, మరియు నేత్రరోగమును, విషదోషమును, పిత్తమును, ఇంద్రలుప్త, (పేనుకొరికి వెంట్రుకలు రాలుటను,) వ్రణమును, కృమిదోషమును, రాక్షసపీడను, గ్రహబాధను, దురదను, కుష్ఠను, కఫమును, జ్వరమును, రక్తదోషమును, శిరోరోగమును, వాతమును, భ్రమను, శ్వాసను, పిపాసను, మోహమును, మదమును నాశము చేయును,

రెండురకముల గురువిందబీజములు, వాంతికరమైనవి, వేరులు, శూలను నాశము చేయును, ఆకులు విషమును వశింపజేయును, తెల్లగురివింద వశీకరణ ముత్తమమైనది.

యెఱ్ఱగురువింద దాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ గుంజాయా హారతీశ్వాస ముఖశోష భ్రమజ్వరాన్॥

యెఱ్ఱగురువింద దాళికము శ్వాసను, ముఖశోషను, భ్రమను, జ్వరమును హరించును,

తెల్లగురువింద దాళికగుణము అర్కప్రకాశ,

శ్లో॥ ఉచ్చటార్కః కేశకరో వాతపిత్త కఫాపహః॥

తెల్లగురువింద దాళికము, వెంట్రుకలను ఉత్పత్తిచేయును, వాతమును, పిత్తమును, కఫమును హరించును.



వివరణము.

గురువింద లతజాతిది. ఇది చేల కంచెలమీదను, అరణ్యములలో చెట్లమీదను, విశేషముగా ప్రాకి సర్వత్రాయుండును. దీనిఆకులు చింతఆకుల లాగు రెమ్మలకు రెండుప్రక్కలను యుండును. దీనిఆకులను నమిలి చేసిన నమిలినను రుచి తెలియక యుండును. పుష్పములు గుత్తులుగాపూచి గుత్తులుగా కస్తూరి తుమ్మకాయల యాకారముగ కాయలుకాచి పండి యెండి కాయపగిలి అదివ్వలలో గింజలు పట్టుకొనియుండి క్రమముగా రాలిపోవును. దీనిగింజలు ఎఱుపు, తెలుపు, పచ్చ, నలుపు, రంగుల భేదముచేతను నాల్గువిధములుగా యుండును. ఎఱుపుగింజకు మాత్రము మొదివద్ద నల్లరంగుయుండును. తక్కినమూడు బీజములు యావత్తు ఒకేరంగుగా యుండును. ఎఱుపు, తెలుపు, నలుపు బీజములుగల గురువిందలు ఈప్రాంతములలో సర్వత్రా దొరకును. పచ్చనివి మాత్రము నైజాము రాష్ట్రమునందు విశేషముగా కలవు. ఉపయోగపడునది వేరు, బీజములు, మాత్ర ఒకరతి మొదలు మూడు రతులవఱకు. బందిగురువిందయని యొకటి గలదు అదివృక్షము, ఈగురువిందజాతిలో చేరునదికాదు.

అడ్డసరము పేర్లు.

శ్లో॥ వాసాసింహీ వాజిదంతో వాసకో రామరూపకః।
వాసికా మాతృసింహీచ వాశా వాజీవృషః స్మృతా॥

వాసా, సింహీ, వాజిదంతా, వాసక, రామరూపక, వాసిక, మాతృసింహీ, వాశా, వాజీ, వృష. (సింహికా, వైద్యమాతా, కసనోత్పాటన, భిషజ్మాతా, సింహాస్య, భిషక్, కసన, ఉత్పాటన, అటరూష, అటరూషక, తామ్ర, సింహపర్ణ, వాజిదంతిక, అమలా, వైద్యసింహీ, సింహపర్ణీ, రసాదనీ; సింహముఖీ, కంఠీరవి, సితకర్ణీ, వాజిదంత, నాసా, పంచముఖీ, సింహపత్రీ, మృగేంద్రాణీ, సింహాస్యకా, అటరూష, వృషాఖ్య, ఉత్పాటయూపక, సితకర్ణీ, వాజిగంధక, సిరిపర్ణి, ఇవి అడ్డసర సంస్కృతనామములు. హిందీ — అడూసా. కన్నడము — ఆడసోగె, అరవము — ఆఢదోడై. లాటిన్ — ఆరోకిలమ్ ఇండికం. Orocylum Indicum. Scientific (Adhatoda Vasica).

గుణము భావప్రకాశ.

శ్లో॥ వాసకోవాతకృత్ స్వర్యః కఫపిత్తాస్రనాశనః। తిక్తస్తువరకో హృద్యో లఘుః శీతస్తృడార్తిహృత్॥ శ్వాసకాస జ్వరచ్ఛర్ది మేహకుష్ఠ క్షయాపహః॥

అడ్డసరము వాతకరముగ, స్వరమునకు హితవుగ, కఫహరముగ, పిత్తనివారకముగ, రక్తదోషనాశకముగ, చేదుగ, వగరుగ, హృదయానందకరముగ, తేలికగ, శీతలముగ యుండును మరియు పిపాసను, శ్వాసను, దగ్గును, జ్వరమును, వాంతిని, ప్రమేహమును, కుష్ఠను, క్షయను హరించును,

మరియు రాజనిఘంటు.

శ్లో॥ వాసా తిక్తా కటుః శీతా కాసఘ్నీ రక్తపిత్తజిత్।
కామలా కఫవైక్లబ్య జ్వర శ్వాస క్షయాపహా॥

అడ్డసరము చేదుగ, కారముగ, శీతలముగ యుండును. మరియు దగ్గును, రక్తపిత్తమును, కామెర్లను, కఫమును, శరీరశిథిలత్వమును, జ్వరమును, శ్వాసను, క్షయను హరించును.

పుష్పగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ తత్పుష్పం తువరం శ్వాస కాస శ్లేష్మవమి క్రిమీన్।
రక్తపిత్తం నాశయతి లఘు స్సత్తు త్రిదోషనుత్॥

అడ్డసరపుష్పము వగరుగ, తేలికగ యుండును. మరియు శ్వాసను, దగ్గును, కఫమును, వాంతిని, క్రిమిని, రక్తపిత్తమును, త్రిదోషములను హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వాసోద్భవద్రా జ్వరచ్ఛర్ది మేహ కుష్ఠ క్షయాపహాః॥

అడ్డసరద్రావకము జ్వరమును, వాంతిని, ప్రమేహమును, కుష్ఠును, క్షయను హరించును.

వివరణము

అడ్డసరపుచెట్టు మధ్యమాకారవృక్షము. దీని చెక్క తెల్లపుగా, బలపనగా యుండును. చెక్కనుతీసిన పొట్టువలె రాలును గాని చెక్కగారాదు. దీని ఆకులుమామిడిఆకుల ఆకారముగా యుండును గాని అతిమృదువుగా, నలుపురంగుగా, సనపుగాయుండును. పూలు తెలుపు, యెరుపుగాయుండి, కొమ్మల చివరను, ఆకుల కణుపులయొద్దను గుత్తులుగాపూచి, ఆకులవంటి రేఖలుమట్టిన కాయలుండును. ఇది కొమ్మప్రాంత చెట్టగును. దీని వేరుచెక్కను, చెట్టుచెక్కను, ఆకులను ఉపయోగింతురు. ఇది శ్వేతాద్రి దొరకును. మాత్ర నాలుగు మాషములు.

తెల్లవావిలిచెట్టు పేర్లు.

శ్లో॥ సింధువారః శ్వేతపుష్పః సింధుకః సింధువారకః।
శుక్లస్యా శ్వేత సురసా సిద్ధికశ్చాతిసిద్ధికః॥

సింధువార, శ్వేతపుష్ప, సింధు, సింధువారక, శుక్ల, శ్వేతసురసా, సిద్ధక, అతిసిద్ధక, (శ్వేతమంజరిక, సింధు, శ్వేతసింధుక, ఇంద్రాణిక, శక్రాణి, ఇంద్రాణిక, ఇంద్రసురస, నిర్గుండీ, ఇంద్రసురిస, సింధువారిత, కాసనాశిని, సురస, శుక్లసింధు, విసుగంధక, సిద్ధసాధక, అనంతా, సిద్ధక, అర్థసిద్ధక, సింధువాటిక, శ్వేతపసుమ, ఇవి తెల్లవావిలి సంస్కృతనామములు. హిందీ—సఫేదసంహాలు. సంహాలు. కన్నడము—బిలియలక్కి. అరవము—నోచచి. ఆంగ్లము తైపురీవుడు చాస్ట్రీ Five Leaved Chastetree. Scientific (Vitex Lencoxylon).

గుణము రాజనిఘంటు

శ్లో॥ సింధువారః కటుస్తిక్తః కఫవాత క్షయాపహః।
కుష్ఠ కండూతి శమనః శూల వ్యాఖ్యాన సిద్ధిదః॥

తెల్లవావిలి కారముగ, చేదుగ యుండును, మరియు కఫమును, వాతమును, క్షయను, కుష్ఠును, దురదను, శూలను, దగ్గును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నిర్గుండీ కటుకాతిక్తా రూక్షోష్ణాచ కషాయకా। స్మృతిప్రదా నేత్రహితా
కేశ్యా లఘ్వగ్నిదీపనీ॥ మేధ్యావర్ణాచ సంప్రోక్తా గుదవాత క్షయాపహా।
సంధివాతంచ వాతంచ శోథం వామం కృమీంస్తథా॥ కుష్ఠం కక్షం వ్రణం
ప్లీహం గుల్మం కంఠరుజంతథా। విషశూలంచారుచిం జ్వర మేదోరుజం
తథా॥ గృధ్రశీంచ ప్రతిశ్యాయం కాశం శ్వాసంచ నాశయేత్। పిత్త
నాశకరీ ప్రోక్తా పర్ణమస్యా లఘుస్మృతం॥ కృమినాశకరం ప్రోక్తం
పూర్వవైద్యైః కృపాలుభిః॥

తెల్లవావిలి కారముగ, చేదుగ, రూక్షముగ, వేడిగ, వగరుగ, జ్ఞాపకశక్తిని కలిగించునదిగ, నేత్రములకు హితవుగ, వెంట్రుకల కనుకూలముగ, తేలికగ, జఠరదీపనముగ, తెలివిని కలిగించునదిగ, శరీరకాంతికారిగ యుండును. మరియు గుదవాతమును, క్షయను, సంధులవాతమును, వాతమును, నంజును, వాంతిని, కృమిని, కుష్ఠును, కఫమును, వ్రణమును, ప్లీహను, గుల్మమును, కంఠరోగమును, విషవికారమును, శూలను, అరుచిని, జ్వరమును, మేదోరోగమును, (కొవ్వుసంబంధ) గృధ్రసీవాతమును, శైత్య



కారమును, దగ్గును, శ్వాసను, పిత్తమును నాశముచేయును. వావిలిఆకు తేలుకైనది, కృమిని నశింపచేయునది.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ సింధువారోద్భవద్రా వాంతి శూల శోఫామమారుతాన్॥

తెల్లవావిలి ద్రావకము, శూలను నంజరోగమును, ఆమమును, వాతమును హరించును.

నల్లవావిలిచెట్టు పేర్లు.

శ్లో॥ నీలపుష్పీ శీతసహా నిర్గుండీ నీలసింధుకః।
సుగంధికా విషేంద్రాణీ భూతకేశీ జనచ్ఛదా॥

నీలపుష్పీ, శీతసహా, నిర్గుండీ, నీలసింధుక, సుగంధికా, విష, ఇంద్రాణి, భూతకేశ, జనచ్ఛదా, (కృష్ణసంజ్ఞ, విషఘ్న, పవిత్ర, గిరిసింధుక, సేఫాలికా, శీతభీరు, వనజా, నీలమంజరి, సేఫాలి, సువహా, నీలికా, నీలనిర్గుండీ, సింధుక, నీలసింధువార, శీతసహా, కపిక, పోఫాలికా, కర్తరీపత్ర, పుష్పనీలక, వనక, అనిలమంజరి, ఇవి నల్లవావిలి సంస్కృతనామములు. హిందీ—నీలసంహాలు. కన్నడము—మేఘడి. అరవము—కారునొచ్చి. ల్యాటిన్—విటెక్సునీగండో. Vitex Negundo.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కటూష్ణా నీల నిర్గుండీ తిక్తా రూక్షాచ కాసజిత్।
శ్లేష్మశోఫ సమీరార్తి ప్రదరాధ్మానహారిణీ॥

నల్లవావిలి కారముగ, వేడిగ, చేదుగ, రూక్షముగ యుండును, మరియు దగ్గును, కఫమును, నంజును, వాతబాధను, ప్రదరరోగమును, కడుపుబ్బరమును హరించును.

రెండింటిగుణము భావప్రకాశ.

శ్లో॥ సింధుకః స్మృతిదస్తిక్తః కషాయః కటుకో లఘుః। కేశ్యో నేత్రహితో
హంతిశూల శోథామమారుతాన్॥ కృమి కుష్ఠారుచి శ్లేష్మజ్వరం నీలా
సితా ద్విధా। సింధువారదలం జంతువాత శ్లేష్మహరం లఘుః॥

తెలుపు, నలుపు రెండు వావిలులు స్మృతికరముగ, చేదుగ, వగరుగ, కారముగ, వెంట్రుకలను పెంపొందించునవిగ, నేత్రములకు హితవుగ, తేలికగ యుండును. మరియు శూలను, వాపును, ఆమమును, వాతమును, కృమిని, కుష్ఠును, అరుచిని, కఫమును, జ్వరమును హరించును. రెండు వావిలుల ఆకులు జంతుదోషమును, వాతమును, కఫమును హరించును. తేలుకైనవి.

రెండింటి పుష్పముల గుణము సుశ్రుతసంహిత.

శ్లో॥ సింధువారం విజానీయద్విత్తం పిత్త వినాశనం॥

తెల్ల, నల్ల వావిలిపుష్పములు రెండును పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ప్రోక్తాచారణ్య నిర్గుండీ పథ్యా పిత్తం జ్వరం హరేత్। విషంచ గృధ్రసీ
వాతంనాశయే ద్వర్ణ్యకారిణీ॥ పర్ణంచాస్యాస్తు కటుకంచాగ్నిదీప్తికరం లఘు।
కృమీన్కఫంచ వాతంచ నాశయేదితి కీర్తితం॥ కటుచోష్ణం పుష్పమస్యా
స్తిక్తం కృమి కఫాపహం। ప్లీహం గుల్మంచ వాతంచ కుష్ఠం శోథంచనాశ
యేత్॥ అరుచేర్నాశకం ప్రోక్తం కండూశ్చైవ వినాశయేత్॥

నల్లవావిలి పథ్యకరముగ, శరీరవర్ణమును కలిగించునదిగ యుండును. మరియు పిత్తమును, జ్వరమును, విషదోషమును, గృధ్రసీవాతమును నాశముచేయును.

వల్లివావిలి ఆకు కారముగ, జఠరదీపకముగ, వేడిగ యుండును. మరియు కృమిని, […] ము, వాతమును శమింపజేయును.

వల్లివావిలి పుష్పము కారముగ, వడిగ, చేదుగ యుండును. మరియు కృమిని కఫము, ప్లీహము, గుల్మమును, వాతమును, కుష్ఠును, వాపును, అరుచిని, దురదను నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ నిర్గుండ్యర్కో హరేజ్జంతు వ్రణకుష్ఠారుచిం లఘు ॥

వల్లివావిలి ద్రావకము జంతుదోషమును, వ్రణమును, కుష్ఠును, అరుచిని హరించును. […]

వివరణము.

వావిలిచెట్టు మధ్యమాకారవృక్షము, దీని ఆకులు మృదువుగ పచ్చరంగుకలిగి, […] గలిగి ఆకు అడుగుభాగము తెలుపుగా యుండును, కాయలు చిన్నవిగా గుత్తులుగా […] రంగుగా యుండును. ఇది పూలభేదముచే మూడు నాలుగు భేదములుగా యుండును. […] కూడా వక్కరుగా యుండును.

వల్లివావిలి మానిమధ్యై చెక్క, ఆకులు, పుష్పములు మొదలుగునన్నియు […] యుండును. ఇది వక్కరుగా యుండునుగాని అధికముగా కనుపించదు. వెల్లివావిలి చేల కంచెలలో […] అరణ్యములలోను సర్వత్రా విశేషముగా యుండును. ఉపయోగమందు వేరుచక్కయను, చెట్టుచక్క […] ఆకును వాడెదరు, మాత్ర రెండుమాషములు.

సంబరేణుచెట్టు పేర్లు.

శ్లో॥ సాతలా సప్తలా సారా విదులా విమలామలా ।
బహుఫేనా చర్మకషాఫేనా దీప్తా విషాణికా ॥

సాతలా, సప్తలా, సారా, విదులా, విమలా, మలా, బహుఫేన, చర్మకషా, ఫేనా, దీ[…] విషాణికా, (శీతలా, భూరిఫేన, స్వర్ణాపుష్పి, పుత్రఘ్నా, విరలా, సత్పలా, బహుఫేనకా, చ[…] వ్యా, చర్మకాఫేన, వాలికా, చర్మకాషా, మరాలికా ఇవి సంబరేణు సంస్కృతనామములు. హిం[…] సాతలా, కన్నడము—బడిలసానులి, ల్యాటిన్—గ్లోరియోసాసుపర్బా, Gloriosa Super[…]

గుణము రాజనిఘంటు.

శ్లో॥ సాతలా కఫపిత్తఘ్నీ లఘు తిక్తకషాయికా ।
విసర్ప కుష్ఠ విస్ఫోట వ్రణశోఫ నికృంతనీ ॥

సంబరేణు శీతలగ, చేదుగ, వగరుగ యుండును. మరియు కఫమును, పిత్తమును, […] మును, కుష్ఠును, విస్ఫోటమును, వ్రణమును, శంజును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ సాతలా కటుకా పాకే వాతలా శీతలాలఘుః ।
తిక్తశోథ కఫానాహ పిత్తోదావర్త రక్తజిత్ ॥

సంబరేణు కటుపక్వముగ, వాతకారిగ, శీతలముగ, తేలికగ, చేదుగ యుండును. మరియు వాపును, కఫమును, కడుపుబ్బరమును, పిత్తమును, ఉదావర్తమును, రక్తదోషము[…] హరించును.

మరియు ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ సాతలాచ రసే తిక్తా కఫపిత్త త్రిదోషజిత్ ।
ప్లీహ గుల్మోదరం శోఫం పాండురోగం హరేత్సరం ॥

సంబరేణు చేదుగలది. మరియు కఫమును, పిత్తమును, త్రిదోషములను, ప్లీహను, గుల్[…] మును, ఉదరమును, శంజను, పాండురోగమును హరించును.



మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ సాతలా శీతలా తిక్తా తీక్ష్ణా పాకే కటుర్లఘుః । హృద్వ్యానిలం ప్రకురుతే హరతే హృద్రుజం కఫం ॥ పిత్తోదావర్త కుష్ఠార్శో గుల్మోదర గరం విషం ।
అనాహ కృమిశోఫామం నాశయేదితి కీర్తితం ॥

సంబరేణు శీతలముగ, చేదుగ, తీక్ష్ణముగ, కటువిపక్వముగ, తేలికగ, మనఃప్రియముగ, వాతకారిగ యుండును. మరియు హృద్రోగమును, పిత్తమును, ఉదావర్తమును, కుష్ఠును, మొలలను, గుల్మమును, ఉదరమును, విషదోషమును, కడుపుబ్బరమును, కృమిరోగమును, శంజను, ఆమమును, నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ సాతలార్కః కఫానాహ పిత్తోదావర్త శోఫహా ॥

సంబరేణుద్రావకము కఫమును, కడుపుబ్బరమును, పిత్తమును, ఉదావర్తమును, శంజను హరించును.

వివరణము.

సంబరేణు తీగె పాకును. నీరు చెరువు భావులదొడ్డను, నీరుపడు ప్రదేశములలో విశేషముగా యుండును. దీని కాడ మెత్తగా యుండును. ఆకులు మందముగా, కొనరహితముగా, మొదటిలో సన్నముగా, చివర వెడల్పుగా పావలికారామలకన్నను రెండు రెట్టింపులు పొడవుగా యుండును. ఇది తెలుపు, ఎరుపు, పసుపు కూడా ఈ రంగుల భేదముగల పుష్పములచే నాలుగు విధములుగా యుండును. ఇది సర్వత్రా దొరకును. ఉపయోగమందు సర్వాంగములు. మాత్ర ఒక మాషము.

నల్లేరు పేర్లు.

శ్లో॥ అస్థిసంహారకో వజ్రవల్లరీ కోష్ఠి ఘంటికా ।
వజ్రాంగీ గ్రంథిమాన్ వజ్ర కులిశా దస్థిశృంఖలా ॥

అస్థిసంహారక, వజ్రవల్లరీ, కోష్ఠి, ఘంటికా, వజ్రాంగీ, గ్రంథిమాన్, వజ్రకులిశ, అస్థిశృంఖలా, (అస్థిసంహారి, వజ్రవల్లి, శిరాలక, అమర ఇవి నల్లేరు సంస్కృతనామములు. హిందీ — హరసంహారి, హాడసోడా. కన్నడము—మంగరవల్లి. అరవము—అరుగణి. ల్యాటిన్ — వైటిస్ క్వాడ్రాన్ గ్యులరిస్. Vitis Cuadrangulris.

గుణము భావప్రకాశ.

శ్లో॥ అస్థిసంహారకః ప్రోక్తో వాత శ్లేష్మ హరోఽస్థియుక్ ।
ఉష్ణః సరః కృమిఘ్నశ్చ దుర్నామఘ్నశ్చ క్షీరోగజిత్ ॥
రూక్షః స్వాదు ర్లఘు ర్వృష్యః పాచనః పిత్తలః స్మృతః ॥

నల్లేరు, వాతశ్లేష్మములను హరించునదిగ, ఎముకలను కూడించునదిగ, విరేచనకారిగ, కృమిని హరించునదిగ, మొలలను నివర్తి చేయునదిగ, నేత్రరోగమును జయించునదిగ, రూక్షముగ, మధురముగ, తేలికగ, ధాతువృద్ధిగ, పక్వము చేయునదిగ, (జీర్ణకారిగ) పిత్తకారిగ యుండును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ అస్థి సంహారకః శీతో వృష్యో వాత హరోఽస్థియుక్ ॥

నల్లేరు శీతలముగ, ధాతువృద్ధిగ, వాతహరముగ, విరిగినయెముకలను కూడించునదిగ, యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వజ్రవల్లీ సరా రూక్షా కృమిదుర్నామ నాశినీ ।
దీపన్యుష్ణా విషాక్షేమ్మా స్వాద్వీ వృష్యా బలప్రదా ॥

అర్శసాంతు విశేషేణ హితాసైనాగ్నిదీపనీ ॥

నల్లేరు విరేచనకారిగ రూక్షముగ, కృములను, మొలలను నశింపచేయునదిగ, దీపనకారి, వేడిగ, ఆమ్లపక్వముగ, మధురముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, మొలలవ్యాధికి విశేష హితకారియై జఠరదీపనముగ యుండును.

నాలుగుకోణముల నల్లేరు గుణము.

శ్లో॥ చతుర్ధారాకాండవల్లీ భూతోపద్రవశూలహా ।
అత్యుష్ణాధ్మాన వాతాంశ్చ తిమిరం వాతరక్తకం ॥
అపస్మారం వాతరోగం నాశయే దితికీర్తితం ॥

నాలుగుకోణముల నల్లేరు, భూతోపద్రవనాశకముగ, శూలహరముగ, అధికవేడిగ యుండును. మరియు కడుపుబ్బరమును, వాతమును, తిమిరరోగమును, వాతరక్తమును, అపస్మారమును, వాతరోగమును నాశము చేయును.

మూడుపలకల నల్లేరు గుణము.

శ్లో॥ త్రిధారా కాండవల్లీతు సరా లఘ్వగ్నిదీపనీ ।
రూక్షోష్ణా మధురా వాతకృమ్యర్శః కఫనాశినీ ॥

మూడుకోణముల నల్లేరు, విరేచనకారిగ, తేలికగ, జఠరదీపనముగ, రూక్షముగ, వేడిగ, మధురముగ యుండును, మరియు వాతమును, కృమిరోగమును, మొలలను, కఫమును నాశము చేయును.

రెండుకోణములుగల కోణములులేని నల్లేరుగుణము.

శ్లో॥ కాండవల్లీతు కటుకా తిక్తాచోష్ణా సరామతా । పిత్తలాచ కఫం గుల్మం లూతాందుష్ట వ్రణంతథా ॥ ప్లీహోదరాగ్నిమందాని శూలం వాతంచనాశయేత్ । మలస్తంభ హరాచైవ కీర్తితా మునిభిఃపురా ॥

రెండుకోణముల నల్లేరు లేక గుండ్రముగానుండు నల్లేరు కారముగ, చేదుగ, వేడిగ, విరేచనకారిగ, పిత్తకరముగ యుండును. మరియు కఫమును, గుల్మమును, సాలెపురుగువిషమును, దుష్టవ్రణమును, ప్లీహోదరమును, అగ్నిమాంద్యమును, శూలను, వాతమును, మలస్తంభమును హరించును.

వడియముల గుణము భావప్రకాశ.

శ్లో॥ కండూ త్వక్పరిహిత మస్థి శృంఖలాయా మాషార్థం ద్విదలమ కంచుకంతదర్థం । సంపిష్టం తదను తతస్తిలస్య తైల సంపక్వం వటకమతీవ వాతహారీ ॥

పైచెక్కు లోపటి నార తీసినైనిన నల్లేరు ముక్కలలో సగభాగము పైపొట్టుతీసిన మినపప్పుచేర్చి మెత్తగా రుబ్బి వడియములుచేసి యెండించి నూనెలోవేయించి పుచ్చుకొనిన అధికమగు వాతము నశించును.

దానికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అస్థిసంహారికాయస్తు భగ్నసంధాన కృత్పరః ॥

నల్లేరు దానికము విరిగిన యెముకలను జోడించి స్థిరపరచును.

వివరణము.

నల్లేరు తీగెలాగు వ్యాపించును. ఇది నాలుగంగుళములు, మూడంగుళములవ కణుపుయుండి ఆకణుపుయొద్దను బచ్చలిఆకులవంటి మందముగ ఆకులు యుండును. కణుపువద్దనుండి చిల్లులువేసి వ్యాపించుచుండును. కణుపుయొద్దను గుత్తులుగా పూచి గుత్తులుగా బచ్చలికాయలలాగు పండి నలుపు



గా యుండును. దీని లేతకాడలు వారలేక మృదువుగా యుండును. కూరకుపయోగింతురు. వడియములుకూడా పెట్టుదురు. ముదురుకాడలు వార అధికముగాన కూరకుపయోగించరు. నాలుగుకోణములుగల నల్లేరు కంజెలమీదను, పర్వతాగ్రియుండును. మూడు కోణములది, రెండుకోణములది- కోణములు లేనిది అరుదుగా నప్పుటప్పుడు యుండును. దీని కాడలు యుపయోగింతురు. మాత్ర ఒక మాషము.

తెల్లదింటెన పేర్లు.

శ్లో॥ అశ్వఖుర శ్వేతపుష్పీ శ్వేతాచ గిరికర్ణికా ।
కటభా శ్వేతనామాచ శ్వేతస్యందః పరాజితా ॥

అశ్వఖుర, శ్వేతపుష్పీ, శ్వేత, గిరికర్ణికా, కటభా, శ్వేతనామా, శ్వేతస్యంద, అపరాజిత, (విషఘ్నా, జనికా, చండా, గర్ధభా, నిధిపుష్పికా, గవాక్షి, చాక్షుసా, మాద్వీ, చంద్రపాదీ, శివమల్లీ, పాశుపతా, ఏకాష్ఠీలా, అంబుకా, వను, అశ్వోఫిలా, గిరికర్ణీ, భూమిలగ్నా, నాగపర్ణా యునకర్ణీ, గవాక్షీ, గిరికాలినీ, అశ్వఖురాద్రికర్ణీ, కటభీ, దధిపుష్పికా, గర్ధభీ, నీలపుష్పా, కిటిహీ, ఛర్దాఘ్నీ, సుపుష్పీ, విషహంత్రీ, సుపుత్రీ, సింహపుష్పీ, శ్వేతపరాట, పరాజిత, కపథ, మేహనాశినీ, ఇవి తెల్లదింటెన సంస్కృత నామములు. హిందీ—సఫేదుకోయిల, కన్నడము—బిలియగిరికర్ణికే. అరవము—కాక్కన. ఆంగ్లము—ఇండియన్ మెజేరియన్. Indian Mazereyun.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గిరికన్యా హిమా తిక్తా పిత్తోపద్రవనాశినీ ।
చక్షుష్యా విషదోషఘ్నీ త్రిదోష శమనీపరా ॥

తెల్లదింటెన శీతలముగ, చేదుగ, పిత్తనాశకముగ, నేత్రములకు హితవుగ, విషదోష నాశకముగ, త్రిదోష శమనముగా యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతగోకర్ణికా కట్వీ శీతాతిక్తాచ బుద్ధిదా । చక్షుష్యా తువరాచైవ సరా విషవినాశినీ ॥ త్రిదోషం శీర్షశూలంచ దాహం కుష్ఠంచ శూలకం । ఆమం పిత్తరుజంచైవ శోథం జంతూం వ్రణం కఫం॥ గ్రహపీడ శీర్షరోగం విషంసర్పస్య నాశయేత్ ॥

తెల్లదింటెన కారముగ, శీతలముగ, చేదుగ, బుద్ధిప్రదముగ, నేత్రములకు హితవుగ, వగరుగ, విరేచనకారిగ యుండును. మరియు విషదోషమును, త్రిదోషములను, శిరశ్శూలను, తాపమును, కుష్ఠను, శూలను, ఆమమును, పిత్తరోగమును, వాపును, జంతువికారమును, వ్రణమును, కఫమును, గ్రహపీడను, శిరోరోగమును, సర్పవిషమును నాశము చేయును.

నల్లదింటెన పేర్లు.

శ్లో॥ నీలపుష్పా మహానీలా స్యా నీలగిరికర్ణికా ।
గవాదనీ వ్యక్తగంధా వల్లిజాచ విభాండికా ॥

నీలపుష్పా, మహానీలా, నీలగిరికన్యకా, గవాదనీ, వ్యక్తగంధా, వల్లిజా, విభాండికా, (గిరికర్ణీ, వ్యక్తగంధా, శ్యామపుష్పీ, నీలకుసుమా, విషఘ్నీ, శ్యామపుష్పికా, నీలా, గిరికన్యకా, విష్ణుక్రాంతా, నీలస్యందా, ఇవినల్లదింటెన సంస్కృతనామములు హిందీ-నీలీకోయిలా. కన్నడము-నీలిగిరికర్ణికా. అరవము-కాక్కనంకొడి. ల్యాటిన్-క్లిటోరియా టర్నేటియా. Cletorea Ternatea.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నీలాదికర్ణీ శిశిరా సతిక్తారక్తాతిసార జ్వర దాహహంత్రీ ।
విచ్ఛర్దికోన్మాద మదభ్రమార్తి శ్వాసాతికాసామయహారిణీచ ॥

నల్లదింటెన శీతలముగ, చేదుగ యుండును. మరియు రక్తాతిసారమును, జ్వరమును, శ్వాసమును, వాంతిని, ఉన్మాదమును, మదమును, భ్రమను, శ్వాసను, అధికదప్పిను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృష్ణగోకర్ణికా తిక్తా రసేస్నిగ్ధా త్రిదోషహా। శీతవీర్యా వాత పిత్త జ్వర దాహ భ్రమాపహా॥ విశోదబాధా రక్తాతిసారోన్మాద మదాపహా। అతి కాస శ్వాస కఫ తృష్ణ జంతు క్షయాపహా॥ అన్యేగుణాస్తు సుశ్వేతగోకర్ణి సదృశామతాః॥

నల్లదింటెన చేదుగ, స్నిగ్ధముగ, త్రిదోషహరముగ, శీతవీర్యముగ యుండును, మరియు వాతమును, పిత్తమును, జ్వరమును, తాపమును, భ్రమను, విశోధబాధను, రక్తాతిసారమును, ఉన్మాదమును, మదమును, అధికదప్పిను, శ్వాసను, కఫమును, దప్పిను, జంతువికారమును, క్షయను హరించును, తక్కిన తెల్లదింటెనకు గల గుణములన్నియు దీనికిగలవు.

రెండు దింటెనల గుణము భావప్రకాశ.

శ్లో॥ అపరాజితే కటుర్మేధ్యే శీతే కంఠ్యేసుదృష్టిదే।
కుష్ఠ మూత్ర త్రిదోషామ శోథ వ్రణవిషాపహే॥
కషాయే కటుకే పాకే తిక్తేచ స్మృతి బుద్ధిదే॥

తెలుపు, నలుపు రెండుదింటెనలు కారముగ, మేధాజనకముగ, శీతలముగ, కంఠమునకు హితవుగ, దృష్టినికలిగించునదిగ యుండును, మరియు కుష్ఠును, మూత్రదోషమును, ఆమమును, వాపును, వ్రణమును, విషవికారమును హరించును మరియు వగరుగలవి, కటువిపాకమైనవి, చేదుగలవి, తెలివిని, బుద్ధిని కలిగించునవియై యున్నవి.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ గిరికర్ణ్యాః కర్ణశూల శోథ వ్రణ విషాపహః॥

దింటెన ద్రావకము కర్ణశూలను, సంజాను, వ్రణమును, విషదోషమును హరించును.

వివరణము.

తెల్లదింటెన, నల్లదింటెన, రెండును, నాకఆకారాదులు గల లతలు, తెలుపు నలుపు భేదములు, పుష్పములనుబట్టియే గ్రహించవలెను. దీనితీగకు కరివేపాకు రెమ్మలవలె రెమ్మలుండి, రెమ్మకు ఇరుప్రక్కలను, నక పక్రప్రక్కను ఆకులు మొదలు, తొమ్మిదివరకు కరివేపాకులకన్న చిన్నని పలచని ఆకులుండును. ఇవి తెలుపురంగుగల నీలపురంగుగల నువ్వుపువ్వువంటి ఆకారముగల పువ్వులుబూయును. దీనికాయలు గోరుచిక్కుడు కాయలవలె యుండును, ఇవి చేలకంచెలమీదను, చెట్లమీదను, భూమిమీదను, సర్వత్రా యుండును, వాడుకయందు దీనివేరు ఎక్కుడు ఉపయోగింతురు, మాత్రమూహదరతులు.

పెద్దదూలగొండి పేర్లు.

శ్లో॥ కపి కచ్ఛూరాత్మగుప్తా స్వయంగుప్తాచ హర్షిణీ।
లాంగులీ కంపనీ ప్రోక్తా మర్కటీ దూరవిగ్రహా॥

కపికచ్ఛూ, ఆత్మగుప్తా, స్వయంగుప్తా, హర్షిణీ, లాంగులీ, కంపనీ, మర్కటీ, దూరవిగ్రహా, (జడీ, ప్రావృషాణి, శూకశింబీ, జడా, వృష్యా, అజరా, స్వంగ, దుఃస్పర్శ, ప్రావృషాశోధ, శూకా, శూకవల్లీ, గాత్రభంగా, కచ్ఛుమతీ, కచ్ఛుర, ఋషభీ, కపికచ్ఛుర, ఋషభజటు, స్వగుప్త, అజాహ్వా, ప్రావృషా, అజా, వానరీ, శూకపిండీ, శూకశింబా, వ్యాఘ్రము, సునప్త, మహర్షభి, చండలి, చండా, దురభిగ్రహా, కపిరోమఫల, గుప్తా, అజడా, ప్రావృషేణ్యా, గుహ, ఋక్షభి, శింబీ, తీక్ష్ణ, వరాహిక, సోమాలు, వనకాకరీ, కాశిరోమా, రోమవల్లీ, కండూరా, లాంగూలి, దురవగ్రహా,



లాంగలి, దురవగ్రహా, లాంగలి, ఇవి పెద్దదూలగొండి సంస్కృతనామములు. హిందీ— కౌంచ. కన్నడము— నసుగున్ని. అరవము— పూనాకు, అలి. ఇంగ్లీషు— కౌహేజ్. Cowhage.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కపి కచ్ఛుర్భృశం వృష్యా మధురా బృంహణీ గురుః।
తిక్తా వాతహరీ బల్యా కఫపిత్తాస్ర నాశినీ॥
తద్బీజం వాత శమనం స్మృతం వాజీకరం పరం॥

పెద్దదూలగొండి, అధికవీర్యవృద్ధిగ, మధురముగ, పుష్టికరముగ, గురుకరముగ, చేదుగ, వాతహరముగ, బలప్రదముగ యుండును, మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును నాశము చేయును, బీజము, వాతమును శమింపజేయును, శుక్లమును వృద్ధిపరచును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కపికచ్ఛూః స్వాదురసా వృష్యావాత క్షయాపహా।
శీతపిత్తాస్ర హంత్రీచ విశృతా వ్రణనాశినీ॥

పెద్దదూలగొండి మధురముగ, ధాతువృద్ధిగ యుండును, మరియు వాతమును, క్షయను, శీతపిత్తమును, రక్తదోషమును, విశృతమగు వ్రణమును నశింపజేయును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కపికచ్ఛూర్గురుః శీతా వృష్యా పిత్తానిలాపహా।
సిధ్మాతి సారహంత్రీచ వంధ్యానాం బాహ్యపత్యదా॥

పెద్దదూలగొండి శీతలముగ, ధాతువృద్ధిగ యుండును, మరియు పిత్తమును, వాతమును, సిధ్మమనుకుష్ఠును, అతిసారమును హరించును. వంధ్యస్త్రీకి కూడా సంతానమునుగలిగించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ కచ్ఛురా తువరా తిక్తాయోనిదోషాపహామతా।
కుష్ఠవ్రణం రక్తకోపం నాశయేదితి కీర్తితా॥

పెద్దదూలగొండి వగరుగ, చేదుగ యుండును, మరియు యోనిదోషమును, కుష్ఠును, వ్రణమును, రక్తవికారమును నాశము చేయును.

ఆకు గుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ తస్యాశాక మభిష్యంది గురు పిత్త కఫావహం।
గుల్మార్శోరోగశమన మగ్నిమాంద్యకరం స్మృతం॥
తన్మూలం వాత జ్వరహృ తృష్ణం తస్యాతి సారజిత్॥

పెద్దదూలగొండి తీగ అభిష్యంది, (స్రోతస్సుల నడ్డగించునదిగ), గురుకరముగ, పిత్తకారిగ, కఫప్రదముగ, గుల్మహరముగ, మొలలను శమింపజేయునదిగ, అగ్నిమాంద్యజనకముగ యుండును. వేరు వాతమును, జ్వరమును హరించును. ఆకు అతిసారమును జయించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కపికచ్ఛూద్రవైర్వృష్యో బృంహణో వాజికర్మకృత్॥

పెద్దదూలగొండి ద్రావకము ధాతువృద్ధిగ, పుష్టికారిగ, శుక్లమును వృద్ధిపరచునదిగయుండును.

వివరణము.

పెద్దదూలగొండి తీగ చిక్కుడుఆకులవలె మూడు ఆకులచొప్పునగాయుండి, చేలకంచెలమీదను, అరణ్యములలో చెట్లమీదను అధికముగా అల్లుకొని యుండును. పుష్పములు చిక్కుడు

పుష్పములవలెనే యుండును. కాయలు చిక్కుడుకాయలవలెను రెండు మూడంగుళములు పొడవై యుండి కాయపైన ముళ్ళవలె నుండి సన్నని గోరుకణుపు నూగు శరీరమునకు తాకిన భరించజాలని దురద గలుగును. కాయలు పండి యుండి పగిలి విత్తనములు రాలిపోవును. విత్తనములు ఆముదపుగింజలవలె మచ్చలుగలిగి నల్లనివిగా యుండును. గింజపై బెరడు బహు కఠినముగా యుండును. ఆగింజను పగుల గొట్టిన తెల్లనిపప్పుయుండును. ఇది బీజప్రధానమైనది. సర్వశాస్త్రాధారమును. వాడుకయందు వేరును, బీజములను యుపయోగింతురు. మాత్ర రెండు మాషములు.

రేగటిదూల పేర్లు.

శ్లో॥ యాసోమరుచ్ఛ్వ ప్రానంతో దీర్ఘమూలో యవాసకః।
బలాపత్ర స్సముద్రాంతో దూరమూలో ఽతికంటకః॥

యాస, మరుద్భవ, అనంత, దీర్ఘమూల, యవాసక, బలాపత్ర, సముద్రాంత, దూరమూల, అతికంటక, (యవాస, దుస్స్పర్శ, వనాశక, బాలపత్ర, అధికంటక, కంటకీ, విశాలకంటక, క్షుద్రే, గుడి, రోదనిక, విషఘ్న, కంటకాలుక, ప్రవర్ణిక, గంధారి, వాసంతా, వనపర్ణ, వివర్ణక, తీక్ష్ణకంటక, ఇది రేగడిదూల సంస్కృత నామములు. హిందీ—జవాసా. కన్నడము—తోరెణంగలు. Scientific (Alhagi peanrorum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ యాసోమధురతిక్తోష్ణః శీతః పిత్తార్తి దాహజిత్।
బలదీపన కృత్తృష్ణా కఫచ్ఛర్ది విసర్పజిత్॥

రేగటిదూల మధురముగ, చేదుగ, శీతలముగ, పిత్తబాధ నివారకముగ, తాపనాశకరముగ, బలప్రదముగ, జఠర దీపనకారిగ యుండును, మరియు పిపాసను, కఫమును, వాంతిని, విసర్పమును జయించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ యాసః స్వాదుసస్తిక్తస్తువరః శీతలో లఘుః।
కఫమేదోమదభ్రాంతి పిత్తస్రుక్కుష్ఠకాసజిత్॥
తృష్ణావిసర్పవాతాస్రవమి జ్వర హర స్మృతః॥

రేగటిదూల మధురముగ, చేదుగ, వగరుగ, శీతలముగ, తేలికగ యుండును, మరియు కఫమును, మేదోరోగమును, మదమును, భ్రాంతిని, పిత్తమును, రక్తదోషమును, కుష్ఠును, దగ్గును, పిపాసను, విసర్పమును, వాతరక్తమును, వాంతిని, జ్వరమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ యవాసచో మదభ్రాంతి పిత్త హృత్కుష్ఠ కాసహృత్॥

రేగటిదూల ద్రావకము, మదమును, భ్రాంతిని, పిత్తమును, కుష్ఠును, దగ్గును హరించును.

పిన్న రేగటిదూల పేర్లు.

శ్లో॥ ధన్వయాస స్తామ్రమూలీ దుఃస్పర్శాస్యాద్దురాలభా।
యాసకః కచ్ఛురా సూక్ష్మపత్రా ధన్వయవాసకః॥

ధన్వయాస, తామ్రమూలీ, దుస్స్పర్శా, దురాలభా, యాసక, కచ్ఛురా, సూక్ష్మపత్రా, ధన్వయవాసక, (దురాంభా, సముద్రాంతా, రోదినీ, గంధారీ, అనంతా, కషాయా, హరివిగ్రహా, ధన్వ, ప్రబోధినీ, సూక్ష్మదలా, విరూపా, దుర్లభా, దుష్పధర్షా, మరుజ్జన్మా, ఉష్ణనిభక్షా, మృదుపర్ణా, కషాయకా, ప్రహ్లాదనీ, ఫణిహారీ. విశారదా, రవిగ్రహా, అజభక్ష్య, గాంధినీ, ఇవి పిన్నరే



గటిదూల సంస్కృతనామములు. హిందీ—ధమాసా. కన్నడము—పల్లిదురిచె. ల్యాటిన్—ఫగోనియా ఏరబికా. Fogonia arabica — Sciontific (Hedysarum Alhagi).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ దురాలంభా కటుస్తిక్తానోష్ణా తువరామ్లకా తథా।
మధురా వాత పిత్తఘ్నీ జ్వర గుల్మ ప్రమేహజిత్॥

పిన్న రేగటిదూల కారముగ, చేదుగ, వేడిగ, వగరుగ, పులుపుగ, మధురముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, జ్వరమును, గుల్మమును, ప్రమేహమును జయించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ దురాలభా కటుస్తిక్తా మధురా రక్తశుద్ధికృత్। శీతాపోష్ణా విసర్పఘ్నీ
విషమజ్వర నాశినీ॥ తృట్ఛర్దీ మేహగుల్మఘ్నీ మోహా రక్తరుజాపహా।
వాతం పిత్తం కఫం కుష్ఠం జ్వరంచైవ వినాశయేత్॥

పిన్న రేగటిదూల కారముగ, చేదుగ, మధురముగ, రక్తమును శుద్ధిపరచునదిగ, శీతలముగ, వేడిగ యుండును. మరియు, విసర్పమును, విషమజ్వరమును, పిపాసను, వాంతిని, ప్రమేహమును, గుల్మమును, మోహమును, రక్తరోగమును, వాతమును, పిత్తమును, కఫమును, కుష్ఠును, జ్వరమును, నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ యవాసస్య గుణైస్తుల్యా బుధైరుక్తా దురాలభా॥

పిన్న రేగటిదూల, రేగటిదూల గుణములను సమానముగా యుండును.

వివరణము.

రేగటిదూల క్షుపజాతిచెట్టు. ఆకులు అడవిచామంతి ఆకులవలె చీల్లలుగలిగికొన్ని, చీల్లలు లేనివికొన్ని నొక్కులుగలిగి పొడవుగా యుండును. కొమ్మలను, ఆకుకాడలకు విశేషముగా పొడవగు నూగు యుండును. శరీరమునకు సోకిన విశేష దురద మంట బుట్టును. పుష్పములు కాడల చివరను సన్నగా యుండును. కాయలు ధనియపుగింజలాపువి. మూడుకలసి గుత్తిగా యుండును. మూడింటిలో మూడు నల్లని బీజములుండును.

పిన్న రేగటిదూల ఆకులు చీల్లలు లేకుండా నూగుగలిగి కొంచము చిన్న ఆకులుగా యుండును. కాయలు ఉలవకాయలవలె నూగుతో యుండి చివర వంపుగాయుండును. నల్లని బీజములుండును. రెండు రేగటిదూలచెట్లు. సర్వశాస్త్రాధారము. వాడుకయందు వేరు నుపయోగింతురు. మాత్ర రెండు మాషములు.

స్వర్ణవల్లి పేర్లు.

శ్లో॥ స్వర్ణవల్లీ రక్తఫలా కాకాయుః కాకవల్లరీ॥

స్వర్ణవల్లీ, రక్తఫలా, కాకాయు, కాకవల్లరీ, ఇవి స్వర్ణవల్లి సంస్కృత నామములు. హిందీ—స్వర్ణవల్లీ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ స్వర్ణవల్లీశిరః పీడాం త్రిదోషాన్హంతి దుగ్ధదా॥

స్వర్ణవల్లి శిరోబాధను, త్రిదోషములను హరించునదిగ, క్షీరములను కలిగించునదిగ యుండును.

దాహకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ స్వర్ణవల్లి శిరః పీడాం త్రిదోషాన్హంతి దుగ్ధదా ॥

స్వర్ణవల్లి దాహకము శిరోబాధను, త్రిదోషములను హరించును. క్షీరములను కలిగించును.

లక్షణము.

స్వర్ణవల్లితీగె వనములలోను తోటకంచెలమీదను యుండును. దీనిఆకులు గుండ్రముగా కలిగి యుండును. కాయలు యెఱ్ఱగా యుండును. ఈతీగె యావత్తు పసపురంగుగా యుండును. స్వర్ణలత యనియెదరు.

పత్తిచెట్టు పేర్లు.

శ్లో॥ కార్పాసకారిణీచైవ చవ్యాస్థూలాపిచు స్తథా।
బదరీ బాదరశ్చైవ ఛాదనస్తుండకేరికా ॥

కార్పాసక, ఆరిణీ, చవ్యా, స్థూలా, పిచు, బదరీ, బాదర, ఛాదన, తుండకేరికా, (సముద్భవా, సముద్రాంతా, కార్పాసీ, తుండికేరి, పటుద, సూత్రపుష్పా, కార్పాసికా, కర్పాసపటలున, ఛాదన, తులా, గుడ, ఇవిపత్తిచెట్టు సంస్కృతనామములు. హిందీ—కపాస. కన్నడము—హత్తి. ఇంగ్లీషు—కాటన్ ప్లాంటు. Cotten Plant.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కార్పాసీ మధురా శీతా స్తన్యా పిత్తకఫాపహా।
తృష్ణాదాహశ్రమ భ్రాంతి మూర్ఛాహృద్బల కారిణీ ॥

పత్తిచెట్టు మధురముగ, శీతలముగ, స్తన్యములను వృద్ధిపరచునదిగ, బలకరముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, పిపాసను, తాపమును, శ్రమను, భ్రాంతిని, మూర్ఛను హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కార్పాసకీ లఘుః కోష్ణా మధురా వాత నాశినీ। తత్పలాంశంసమీరఘ్నం
రక్తకృన్మూత్రవర్ధనం ॥ తత్కర్ణ పిడకానాదపూయాస్రావ వినాశనం।
తద్బీజం స్తన్యదంవృష్యం స్నిగ్ధం కఫకరంగురు ॥

పత్తిచెట్టు తేలికగ, వేడిగ, మధురముగ, వాతనాశకముగ యుండును, పత్తిఆకులు, వాతహారముగ, రక్తజనకముగ, మూత్రవర్ధనముగ, యుండును. మరియు చెవిలో కురుపును చెవిలో నాదమును, చెవిలో చీముకారుటను నశింపజేయును.

పత్తిగింజలు స్తన్యజనకముగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, కఫప్రదముగ, గురుకరముగ యుండును.

దాహకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కార్పాసార్కః కర్ణసంస్థః కర్ణరోగా న్వినాశయేత్ ॥

పత్తిచెట్టుదాహకము చెవిలో వయుటవలన కర్ణరోగములను నాశముచేయును.

అడవిపత్తిచెట్టు పేర్లు.

శ్లో॥ వనజారణ్య కార్పాసీ భారద్వాజీవనోద్భవా ॥

వనజా, ఆరణ్యకార్పాసీ, భారద్వాజీ, వనోద్భవా, (త్రిపర్ణా, వనకార్పాసీ, యశస్వినీ, వనసరోజినీ, బహుమూర్తి, వనకార్పాసికా, వనోద్భవకార్పాస, అరణ్యకార్పాసకీ, ఇవి అడవిపత్తిచెట్టు సంస్కృతనామములు. హిందీ—వనకపాస.



గుణము రాజనిఘంటు.

శ్లో॥ భారద్వాజీ హిమారుచ్యా వ్రణశస్త్ర క్షతాపహా ॥

అడవిపత్తిచెట్టు శీతలముగ, రుచికరముగ యుండును. మరియు వ్రణమును, శస్త్రము వలన కలిగిన గాయమును హరించును,

నల్లపత్తిచెట్టు పేర్లు.

శ్లో॥ కాలాంజనీ చాంజనీచ రేచనీ చాసితాంజనీ।
నీలాంజనీచ కృష్ణాభా కాళీ కృష్ణాంజనీచసా ॥

కాలాంజనీ, అంజనీ, రేచనీ, అసితాంజనీ, నీలాంజనీ, కృష్ణాభా, కాళీ, కృష్ణాంజనీ, (శిలాంజనీ, రచనీ ఇవి నల్లపత్తిచెట్టు సంస్కృతనామములు. హిందీ—కాలాకపాస. కన్నడము—కాడహత్తి. ల్యాటిన్—గాసిపియమ్ హర్బ్యాసియమ్. Gossypium Herbaceum.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాలాంజనీ కటుఃస్నోష్ణాస్యాదమ్లామ క్రిమిశోధనీ।
అపానావర్త శమనీ జఠరామయహారిణీ ॥

నల్లపత్తిచెట్టు కారముగ, వేడిగ, పులుపుగ యుండును. మరియు ఆమమును, క్రిమిని శోధించును. అపానవాయుదోషమును శమింపజేయును. జఠరరోగములను హరించును.

వివరణము.

పత్తిచెట్లు అనేకజాతులుగా యుండును. సామాన్యముగా చేలలో సైరుచేయు పత్తిచెట్టు ఆకులు వేపాకుల ఆకులవలె యుండును. పుష్పముల రేకలు పసుపురంగుగా యుండును, బొడ్డునందు యెఱుపు రంగుగా యుండును. కాయలు మూడు రేకలుగలిగి పొగడకాయలవలె యుండును, కాయ పండి యెండిపగిలి దూదికనుపించును, అప్పుడుచెట్లనుండిపత్తినిదీసి యంత్రములోబెట్టి గ్రుచ్చి విత్తులను పత్తిని వేరుచేయుదురు. పత్తిని దారముతీయుట మొదలగుపనుల నుపయోగింతురు. విత్తనములను పశువులకు మేతగా యుపయోగింతురు.

మరియొకరకపుచెట్టుగలదు. ఆచెట్టు మనుష్య దెహ్యంత పెద్దదగు మధ్యమాకార వృక్షముగా పెరుగును. అదికొన్ని సంవత్సరములవరకు జీవించియుండి కాయుచుండును. కాయలు సామాన్య పత్తికాయలకన్న నాలుగురెట్లధికముగా యుండి బీజముకూడా పెద్దదిగా యుండి దూదికూడా చాలా అధికముగా యుండును.

గృహములలో వేసి పెంచు నల్లపత్తిచెట్టు కొమ్మలపై తొట, ఆకులు, కాడలు, పుష్పములు, యావత్తు ఊదారంగుగాయుండును. దీనినే కాలాంజని యను నల్లపత్తిచెట్టుగా చెంపవచ్చును. దూది అంత్యమువుగా ధావళ్యమైన తెలుపుగా యుండును. సామాన్యముగా ఈ ప్రత్తిని జెట్టియే జంధ్యములు వడికెదరు. వాడుకయందు దీని వేరును, ఆకులను, పుష్పములను, పచ్చికాయలను, యుపయోగింతురు. మాత్ర రెండు మాషములు,

చిరిబొద్ది పేర్లు.

శ్లో॥ పాఠాంబష్ఠా తిక్తపుష్పా ప్రాచీనా పాపచేలికా।
పాఠికాస్థాపనీచైవ శ్రేయసీ వృద్ధికర్ణికా ॥

పాఠా, అంబష్ఠా, తిక్తపుష్పా, ప్రాచీనా, పాపచేలికా, పాఠికా, స్థాపనీ, శ్రేయసీ, వృద్ధికర్ణికా, (అంబష్ఠకీ, ఏకాష్ఠీలా, రసా, వనతిక్తికా, పాపచేలీ, దచేలీ, దచేలా, భిన్నకేసికా,

అంబష్ఠికా, యూథికా, శ్రేయసీ, బృహత్తిక్తా, శిశిరా, వృకీ, మాలతీ, వరా, దేవీ, స్థపనీ, తిక్తా, వృద్ధికర్ణీ, అవిద్ధకర్ణీ, అవిద్ధకర్ణా, సుస్థిరా, ప్రతానినీ, వత్సాదనీ, మాలినీ, ప్రాచీనా, వృత్తపర్ణీ, రక్తకేశీ, దీపనీ, మహౌజసీ, రుచిష్యా, దీపనీ, వల్లికా, త్రిసరా, పతీ, వృత్తపర్ణీ ఇవి చిరిబొద్ది సంస్కృతనామములు. హిందీ—పాఢ. కన్నడము—పాఠా. అరవము—పాడా. ఆంగ్లము—పెరోరూట్. Parroroot — Scientfic (Stephenia hernandifolia)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పాఠా తిక్తా గురూష్ణాచ వాతపిత్త జ్వరాపహా।
భగ్నసంధానకృత్పిత్త దాహాతిసార శూలహృత్ ॥

చిరిబొద్ది చేదుగ, గురుతరముగ, వేడిగ, విరిగినయెముకలను జోడించునదిగ యుండును. మరియు వాతపిత్తమును, జ్వరమును, పిత్తమును, తాపమును, అతిసారమును, శూలను హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పాఠోష్ణా కటుకా తీక్ష్ణ వాతశ్లేష్మహరీ లఘుః।
హంతిశూల జ్వరచ్ఛర్ది కుష్ఠాతిసార హృద్రుజః॥
దాహకండూ విష శ్వాస కృమి గుల్మగర వ్రణాన్ ॥

చిరిబొద్ది వేడిగ, కారముగ, తీక్ష్ణముగ, వాతశ్లేష్మహరముగ, తేలికగ యుండును. మరియు శూలను, జ్వరమును, వాంతిని, కుష్ఠును, అతిసారమును, హృద్రోగమును, తాపమును, దురదను, విషమును, శ్వాసను, కృమిని, గుల్మమును, విషదోషమును, వ్రణమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ పాఠాతిసార శమనీ లఘ్వీ దోషత్రయాపహా ॥

చిరిబొద్ది అతిసారమును శమింపజేయును. తేలికయినది. త్రిదోషములను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పాఠా తిక్తా కటూష్ణాచ భగ్న సంధానకారకా। తీక్ష్ణాలఘ్వీ పిత్తదాహ
శూలాతిసార నాశినీ ! వాత పిత్త జ్వరచ్ఛర్ది విషా జీర్ణ త్రిదోషకాన్।
హృద్రోగ రక్తకుష్ఠాతి కండూ శ్వాస కృమీన్ జయేత్ ॥ గుల్మోదర వ్రణ
కఫ వాత నాశకరీమతా ॥

చిరుబొద్ది చేదుగ, కారముగ, వేడిగ, విరిగిన యెముకలను జోడించునదిగ, తీక్ష్ణముగ, తేలికగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శూలను, అతిసారమును, వాతపిత్తమును, జ్వరమును, వాంతిని, విషవికారమును, అజీర్ణమును, త్రిదోషములను, హృద్రోగమును, రక్తదోషమును, కుష్ఠును, అధికదురదను, శ్వాసను, కృమిని, గుల్మమును, ఉదరమును, వ్రణమును, కఫమును, వాతమును నాశముచేయును.

వివరణము.

చిరిబొద్ది తీగజాతిదను. ఇది విశేషముగ చేలకంచెలమీదను చెట్లమీదను పాకి వ్యాపించును. ఇది సర్వత్రాభివారపదము. దీనిఆకులు తిప్పతీగ ఆకుల ఆకారముగాయుండి కొనలేక నలుపు వర్ణముగా యుండును. ఆకువెనుక భాగము చూచిన బూజినట్లు తెలుపుగాయుండును. పుష్పములు తెలుపుగా రెండంగుళముల పొడవు గొట్టముగలిగి వికసించియుండును. కాయలు పొగడకాయలఆకారముగా అంద



ముగా గుత్తులుగా యుండును. పండినయెండి కాయనమూరు నర్సు—డివ్వయూడిపోయి లోపలనాల్గు రేఖలు తన్నుపించును:డును. ఇది సర్వత్రాభివారపదము, దీనివేరు ఉపయోగింతురు. మాత్ర రెండు మాసములు.

పొత్తిదుంపపేర్లు.

శ్లో॥ కలికారీ వహ్నిముఖీ లాంగలీ గర్భపాతినీ।
విశల్యా హలినీ శీరీప్రమాతా శక్రపుష్పికా ॥

కలికారీ, వహ్నిముఖీ, లాంగలీ, గర్భపాతినీ, విశల్యా, హలినీ, శీరీ, ప్రమాతా, శక్రపుష్పికా, (అగ్నిశిఖా, అనంతా, వహ్నివక్త్రా), గర్భనుత్, లాంగలికా, దీప్తా, గర్భపాతినీ, అగ్నిజిహ్వా, లాంగలీ, అగ్నిముఖీ, హలీ, వక్త్రా, ఇంద్రపుష్పికా, విద్యుజ్జ్వాలా, వ్రణహృత్, పుష్పసౌరభ, స్వర్ణపుష్పా, వహ్నివక్త్రా), శక్రపుష్పీ, విద్యుల్లతా, అగ్నికా, కులరంధ్రీ), ఇవి పొత్తిదుంప సంస్కృతనామములు. హిందీ—కలియారీ. కన్నడము—రాడాగారి. ఆంగ్లము—ఉల్ఫ్సబేన్. Wolfsbane.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కలికారీ సరాకుష్ఠ శోఫార్శో వ్రణశూలజిత్ ।
సక్షారాశ్లేష్మ జిత్తిక్తా కటుకాతువరాపిచ ॥
తీక్ష్ణోష్ణా కృమి హృల్లఘ్వీ పిత్తలా గర్భపాతినీ ॥

పొత్తిదుంప విరేచనకారిగ, కుష్ఠును, వంజును, మొలలను, వ్రణమును, శూలనుహరించునదిగ, క్షారముగ, కఫనివారకముగ, చేదుగ, కారముగ, వగరుగ, తీక్ష్ణముగ, వేడిగ, కృమిహరముగ, తేలికగ, పిత్తప్రదముగ, గర్భమును పతనముచేయునదిగ యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కలికారీ కటూష్ణాచ కఫ వాత నికృంతనీ।
గర్భాంతః శల్య నిష్కాసకారిణీ సారిణీపరా ॥

పొత్తిదుంప కారముగ, వేడిగ, కఫవాతహరముగ, గర్భమందలి శల్యమును శమింపజేయునదిగ విరేచనకారిగ యుండును.

మరియు శోధలనిఘంటు.

శ్లో॥ కలికారీ సరా తీక్ష్ణా గర్భశల్య వ్రణాపహా।
శుష్కగర్భంచ గర్భంచ పాతయేత్లేప మాత్రతః ॥

పొత్తిదుంప విరేచనకారిగ, తీక్ష్ణముగ యుండును. మరియు గర్భమందలి శల్యమును హరించును. కడుపుమీదను బూసిన—శుష్కగర్భమును, గర్భమును కూడా పతనముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కలికారీసరా తిక్తా కట్వీ పట్వీచ పిత్తలా। తీక్ష్ణోష్ణాతువరా లఘ్వీ కఫ
వాత కృమిప్రణుత్ ॥ వస్తిశూలం విషంచార్శః కుష్ఠ కండూం వ్రణంతథా।
శోథం శోషంచ శూలంచ నాశయేదితి కీర్తితా ॥ శుష్కగర్భంచ గర్భంచ
పాతయేదితి కీర్తితా॥

పొత్తిదుంప విరేచనకారిగ, చేదుగ, కారముగ, లవణరసముగ, పిత్తకారిగ, తీక్ష్ణముగ, వేడిగ, వగరుగ, తేలికగ యుండును. మరియు కఫమును, వాతమును, కృమిని, వస్తిశూలను, విషవికా

రమును, మొలలను, వ్రణము(?), దురదను, వ్రణమును, వాపును, శోషను, శూలను నాశముచేయును. మరియు శుద్ధ గర్భమును, గర్భమును పతనమును చేయును.

దాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ లాంగల్యా లేపతో హన్యా చ్ఛోఫహార్శో వ్రణరోగహృత్ ।

పొత్తిదుంప దాళికము పైపూసిన వాపును, మొలలను, వ్రణమును హరించును.

వివరణము.

పొత్తిదుంప తీగె అరణ్యములలో చెట్లమీదను, కంచెలమీదను, తీగెలాగు వ్యాపించును. దీని ఆకులు వెదురు ఆకుల ఆకారముగా, కొంచెము వెడల్పుగలిగి, ఆకుకొన కొంచము చుట్టుకొని ఆకులు నునుపుగా మెరయుచుండును. పుష్పములు కప్పపువుత్తివలె మూడు మూడంగుళముల పొడవుగ, అయిదు ఆరు రేకులు గలిగి, ఎరుపు, తెలుపు, పసుపు, ఊదా మొదలగు రంగులతో గలసి శోభాయమానముగా యుండును. కాయలు మూడు కోణములు గలిగి, మిరపకాయ ఆకారముగా యుండును. దీనికి భూమిలో దుంప యుండును. అతి వాళివంటి విషముగలది. ఉపయోగించు పద్ధతి తెలియని వారలు వాడిన మృత్యువును గలిగించును. ఇది సర్వత్రా దొరకును. "కంద" ప్రధానమైనది. శుద్ధిచేసిన దుంప మాత్ర నాలుగు రతులు. దీనిని విషలాంగ్లియనికూడా యందురు.

ఉమ్మెచెట్టు పేర్లు.

శ్లో॥ ధత్తూరః కితవో ధూర్త ఉన్మత్తః కనకాహ్వయః ।
మత్తో మోహీ కంటకఫల మదనః శివశేఖరః ॥

ధత్తూర, కితవ, ధూర్త, ఉన్మత్త, కనకాహ్వయ, మత్త, మోహీ, కంటఫల, మదన, శివశేఖర, (శఠ, మాతులకీ, శివప్రియ, మహామోహ, దేవికా, ఖరమావణ, మాతుల, పురీమోహ, ధూర్తకృత్, ఘంటికా, ఖర్జూరఘ్న, కాహలాపుష్ప, ఖల, మోహన, కలమ, శైవ, తూరీ, ధస్తూరా, ఉన్మత్తక, మదనక, హర్షవల్లభ, కనక, సవిష, మదకర, ఘంటాపుష్పా, మహాశఠ, దేవతా, కస్తూరికలహా, లవనీయా, హాలాహాలా, సువర్ణనామా, పూతివల్లభ ఇవి ఉమ్మెత్త సంస్కృతనామములు. హిందీ—ధతూర. కన్నడము—మదకుణికె. అరవము—ఉమత్తాయి. ఆంగ్లము—థారన్ యాపిల్ Teornapple.

నల్లఉమ్మెత్త పేర్లు.

శ్లో॥ కృష్ణధత్తూరకః సిద్ధః కనకః సచివః శివః ।
కృష్ణపుష్పో విషారాతిః కూర్పారధూర్తశ్చ కీర్తితః ॥

కృష్ణధత్తూరక, సిద్ధ, కనక, సచివ, శివ, కృష్ణపుష్ప, విషారాతి, కూర్పార, ధూర్త, (గ్రపుష్పీ, మోహినీ, మాన, కాంచని, కృష్ణపుష్పికా, ఉన్మత్తక, కృష్ణా, రండా ఇవి నల్లఉమ్మెత్త సంస్కృతనామములు. హిందీ—కాలాదతూర. కన్నడము—కరియమదకణికె. అరవము—కరుఊమత్తాయి. ల్యాటిన్—ధాతుర ఫేస్ట్యూసా. Datura Fastuosa.

రాజఉమ్మెత్తచెట్టు పేర్లు.

శ్లో॥ రాజధత్తూరకాన్యో రాజధూర్తో మహాశఠః ।
నిస్త్రైణిపుష్పకో భ్రాంతో రాజస్వర్ణః షడాహ్వయః ॥

రాజధత్తూరక, రాజధూర్త, మహాశఠ, నిస్త్రైణిపుష్పక, భ్రాంత, రాజస్వర్ణ ఇవి రాజఉమ్మెత్త సంస్కృతనామములు. హిందీ—రాజధతూర. Scientific (Aatura Fastuosa).



గుణము రాజనిఘంటు.

శ్లో॥ ధత్తూరః కటురుష్ణశ్చ కాంతికారీ వ్రణార్తినుత్ ।
త్వగ్దోష ఖర్జు కండూతి జ్వరహారీ భ్రమప్రదః ॥

ఉమ్మెత్త కారముగ, ఉష్ణముగ, కాంతికారిగ యుండును. మరియు వ్రణబాధను, చర్మదోషమును, దద్దులను, దురదను, జ్వరమును హరించును. భ్రమను కలిగించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ధత్తూరో మదవర్ణాగ్ని వాత కృజ్జ్వర కుష్ఠనుత్ ।
కషాయో మధుర స్తిక్తో యూకాలిక్షా వినాశకః ॥
ఉష్ణో గురుర్వ్రణ శ్లేష్మ కండూ కృమి విషాపహః ॥

ఉమ్మెత్త మదకరముగ, శరీరకాంతికారిగ, జఠరజనకముగ, వాతకరముగ, జ్వరహరముగ, కుష్ఠునివారకముగ, వగరుగ, మధురముగ, చేదుగ, పేలను నశింపచేయునదిగ, వల్లులను నాశముచేయునదిగ, వేడిగ, గురుకరముగ యుండును. మరియు వ్రణమును, కఫమును, దురదను, కృమిని, విషమును, హరించును.

మరియు శోఢల నిఘంటు.

శ్లో॥ ధత్తూరో దుష్టరక్తఘ్నో వ్రణహా విష పిత్తకృత్ ॥

ఉమ్మెత్త దుష్టరక్తమును, వ్రణమును, హరించును. విషకారమును, పిత్తమును కలిగించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ధత్తూరో మద మూర్ఛా కృత్కఫఘ్నో వహ్ని పిత్తకృత్ ॥

ఉమ్మెత్త మదకారిగ, మూర్ఛజనకముగ, కఫహరముగ, జఠరాగ్నిజనకముగ, పిత్తప్రదముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ధత్తూరః కాంతి కృచ్చోష్ణః కటుకశ్చాగ్నిదీపకః । తువరో మధుర స్తిక్తో మదకృద్వాంతి కృద్గురుః ॥ వర్ణ్యః కుష్ఠ వ్రణ శ్లేష్మ జ్వర కండూ కృమీన్ జయేత్ । యూకాలిక్షాశ్రమ విష పామాత్వగ్దోష నాశనః ॥ ఏషు కృష్ణో గుణైః శ్రేష్ఠో మునిభిః పరికీర్తితః ॥

ఉమ్మెత్త కాంతికారిగ, వేడిగ, కారముగ, జఠరదీపనముగ, వగరుగ, మధురముగ, చేదుగ మదకారిగ, వాంతికారకముగ, గురుకరముగ, శరీరవర్ణప్రదముగ యుండును. మరియు కుష్ఠమును వ్రణమును, కఫమును, జ్వరమును, దురదను, కృమిరోగమును, పేలను, వల్లులను, శ్రమను, విషవికారమును, పామాయను కుష్ఠును(?), చర్మదోషమును నాశము చేయును. ఉమ్మెత్తలన్నిటిలోను నల్లఉమ్మెత్త ఉత్తమ గుణములుగలది. (శ్రేష్ఠమైనది).

ఉమ్మెంతల అన్నిటిగుణము గణనిఘంటు.

శ్లో॥ ధత్తూరకాశ్చ సవిషా తిక్తోగ్రా మోహకారకాః ।
కుష్ఠ దుష్టవ్రణహరా కామలార్శో విషాపహాః ॥

అన్నివిధములగు ఉమ్మెత్తలు విషతుల్యమయినవి— చేదుగలవి— ఉగ్రమైనవి— మోహకారకమయినవి— మరియు కుష్ఠును, దుష్టవ్రణమును, కామెర్లను, మొలలను, విషదోషమును హరించునవియై యున్నవి.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ సితనీల కృష్ణలోహిత పీతప్రసవాశ్చ సంతి ధత్తూరాః।
సామాన్య గుణోపేతాస్తేషు గుణాఢ్యస్తు కృష్ణకుసుమః స్యాత్॥

తెలుపు, నీలము, నలుపు, ఎరుపు, పసుపు ఈ రంగుల భేదముగల పుష్పములచేతను ఉమ్మెత్త అయిదు భేదములుగా నుండును. దీని యన్నిటియందు సమానగుణములు గలిగి యుండును గాని అన్నిటిలో నల్ల పుష్పముల ఉమ్మెత్త శ్రేష్ఠగుణములు గలది.

బీజముల శుద్ధి రాజనిఘంటు.

శ్లో॥ ధత్తూరబీజం గోమూత్రే చతుర్యామోషితం పునః।
ఖండితం నిస్తుషం కృత్వా యోగేషు వినియోజయేత్॥

ఉమ్మెత్తగింజలను గోమూత్రములో నాలుగుఝాములు నాననిచ్చి, అనంతరము నరికి, పైపొట్టు తీసివైచి యుంచి, అన్ని రోగములలో యుపయోగింపవలెను.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ధత్తూరార్కో హరేత్ శ్లేష్మా ద్ద్యూతాకాశ్రిమి విషాదికం॥

ఉమ్మెత్త ద్రావకము సైనమూసిన కేలు, క్రిములు, విషదోషము హరించును.

వివరణము.

ఉమ్మెత్త ఝువజాతిచెట్టు. దీని పుష్పముల రంగుభేదముచేతను అయిదు విధములయినదిగా చెప్పబడినది గాని, సామాన్యముగా తెలుపు పుష్పములది, నలుపు పుష్పములది సర్వత్రా దొరకుచున్నది. తెల్లదాని కొమ్మలపై తొట ఆకుపచ్చని రంగుగను, ఆకు గంగరావి ఆకుకన్న పెద్దదిగా, ఆకుపచ్చగా యుండును. పుష్పము బూరాకావలె తెల్లనిరంగుగలిగి లోపల దారములవంటి పొడవగు కేసరము లుండును. కాయ నిమ్మకాయంత వలయముగా పనసకాయవలె ముండ్లుగల బుడుపులతో యుండును. కాయపండి యెండి పగిలి బీజములు రాలిపోవును. బీజములు గుండ్రముగా బిళ్లలవలె చాలా యుండును.

నల్లఉమ్మెత్త కొమ్మలపై తొట, ఆకులు, పుష్పములు, కాయలు, సమస్తము నలుపురంగుగా యుండును. దొంతరగా యెదుపొరల పుష్పముండునని చెప్పుదురుగాని సామాన్యముగా మూడు దొంతరలుగల పుష్పములు సర్వత్రా యుండును. ఉమ్మెత్తలో నల్లఉమ్మెత్త శ్రేష్ఠమైనది. వాడుకయందు వేరు చెక్క, ఆకురసము, బీజములు యుపయోగింతురు. వేరుకన్న, ఆకుకన్న, బీజములు అధికమత్తు కలిగించును. ఇది విషతుల్యమయినది గాన ఉపయోగము తెలియనివారలు కడుపులోనికి పుచ్చుకొనుట యుపయోగించిన మృత్యువును కలిగించును. శుద్ధిచేసినదాని మాత్ర ఒక రతి.

తెల్లగన్నేరు పేర్లు.

శ్లో॥ కరవీరో మహావీరో హయమారోశ్వమారకః।
హయఘ్నః ప్రతిహాసశ్చ శతకుందోశ్వరోధకః॥

కరవీర, మహావీర, హయమార, అశ్వమారక, హయఘ్న, (శ్వేతపుష్ప, శతపంథ, శతప్రాస, చండాత, హయమారక, ప్రతిహాస, శతకుంద, అశ్వరోధక, గారి, రంగారి, శాతకుంభ, శీతకుంభ, ప్రచండా, అశ్వహా, వీరా, వీరక, కుంద, శంకుర), అశ్వమార, అశ్వఘ్న, హయారి, తురంగారి, కుందారి, శ్వేతపుష్పక, అశ్వాంతక, నఖరాహ్వ, అశ్వనాశక, స్థలకుముద, దివ్యపుష్ప, హరిప్రియ, గౌరీపుష్ప, సిద్ధపుష్ప, మానరోహ్వ, నబీజ, వసుమోద్భవ, శతపుష్ప ఇవి తెల్లగన్నేరు సంస్కృతనామములు.



హిందీ—సఫేదకనేర. కన్నడము — బిళికణలింగె. ఆంగ్లము — ఒలెండర్. Olender — Scientific (Nerium odorum.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కరవీరః కటుస్తీక్ష్ణః కుష్ఠ కండూతి నాశనః।
వ్రణార్తి విష విస్ఫోట శమనోశ్వ మృతిప్రదః॥

తెల్లగన్నేరు కారముగ, తీక్ష్ణముగ యుండును. మరియు కుష్ఠము, దురదను, వ్రణబాధను, విషవికారమును, విస్ఫోటకమును, శమింపజేయును. మరియు గుర్రమును చంపును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ హయారిః పంచధాప్రోక్తః శ్వేతోరక్తశ్చ పాటలః। పీతః కృష్ణః సముద్దిష్టః శ్వేతాస్తే తాస్వనుక్రమ్య॥ కటుస్తిక్తశ్చ తువరస్తీక్ష్ణో వీర్యేణ చోష్ణదః। గ్రాహీ మేహ కృమీన్కుష్ఠ వ్రణార్శో వాత నుత్పరః॥ భక్షితో విషవత్ జ్ఞేయో నేత్ర్యో లఘు విషాపహః। విస్ఫోట కుష్ఠ కృమి నుత్కండూ వ్రణ కఫాపహః॥ జ్వరం నేత్ర రుజంచైవ హయసాద్రీణాంశ్చ నాశయేత్॥

తెలుపు, ఎరుపు, గులాబీ, పసుపు, నలుపు ఈరంగుల భేదముగల పుష్పములచేతను, గన్నేరు అయిదు విధములయినది.

తెల్లగన్నేరు కారముగ, చేదుగ, వగరుగ, తీక్ష్ణముగ, ఉష్ణవీర్యముగ, మలబద్ధకరముగ యుండును. మరియు ప్రమేహమును, కృమిని, కుష్ఠను, వ్రణమును, మొలలను, వాతమును హరించును. దీనిని భక్షించిన విషతుల్యముగా యుండును. మరియు నేత్రములకు హితవుగ, తేలికగ యుండును. మరియు విషవికారమును, విస్ఫోటమును, కుష్ఠము, కృమిని, దురదను, వ్రణమును, కఫమును, జ్వరమును, నేత్రరోగములను, గుర్రములపాలిటియును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కరవీరోద్భవో నేత్ర శోఫ కుష్ఠ వ్రణాపహః॥

తెల్లగన్నేరుద్రావకము నేత్రరోగములను, వంజను, కుష్ఠను, వ్రణమును హరించును.

యెఱ్ఱగన్నేరుచెట్టు పేర్లు.

శ్లో॥ ద్వితీయో రక్తపుష్పస్య చ్ఛండకో లగుడస్తథా।
చండాలకో గుల్మగుల్మః ప్రచండః కరవీరకః॥

రక్తపుష్ప, చండక, లగుడ, చండాలక, గుల్మగుల్మ, ప్రచండ, కరవీరక, (రక్తవీరక, చండాత, రక్తప్రసవ, గణేశకుసుమ, చండీకుసుమ, క్షారో, భూతద్రావి, రవిప్రియ, చండ, ఇవి యెఱ్ఱగన్నేరు సంస్కృతనామములు. హిందీ—లాలుకనేర. కన్నడము—కెంగణిలిగె. ల్యాటిన్—నెరియం ఒలెండర్. Nerium Olender.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రక్తస్తు కరవీరస్యాత్కటుస్తీక్ష్ణో విశోధకః।
త్వగ్దోష వ్రణ కండూతి కుష్ఠహారీ విషాపహః॥

యెఱ్ఱగన్నేరు కారముగ, తీక్ష్ణముగ, శోధింపునదిగ యుండును. మరియు చర్మదోషమును వ్రణమును, దురదను, కుష్ఠను, విషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తపుష్పః శోధకస్త్వాత్కటుః పాకేచ తిక్తకః ।
కుష్ఠాది నాశకో లేపాదథా పాటల వర్ణకః ॥
శ్వేతపీతాం కఫం వాతం నాశయేదితి కీర్తితః ॥

ఎఱ్ఱపువ్వుల గన్నేరు శోధింపునదియు, కటుతిక్తముగ, చేదుగ యుండును. పూయుటవలన కుష్ఠాదివ్యాధులను నాశముచేయును. మరియు గులాబీరంగు పూవుల గన్నేరు దీని... బాధను, కఫమును, వాతమును నాశముచేయును.

ద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ కరవీరద్వయం తిక్తం కషాయం కటుకంచతత్ ।
వ్రణలాఘవకృన్నేత్రకోప కుష్ఠ వ్రణాపహం ॥
వీర్యోష్ణం కృమి కండూఘ్నం భక్షితం విషవన్మతం ॥

తెలుపు, ఎఱుపు, గన్నేరులు రెండును, చేదుగ, వగరుగ, కారముగ, వ్రణనివారకముగ, ఉష్ణవీర్యముగ, కృమిని, దురదను హరించునదిగ యుండును. కడుపులోనికి పుచ్చుకొనిన విషతుల్యముగా యుండును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ రక్తాది చతురోభేదాగుణాః శ్వేతహయారివత్ ॥

ఎఱుపు గులాబి, పసుపు, నలుపు రంగుల పుష్పములు గల గన్నేరులు నాల్గిటి గుణములు తెల్లగన్నేరు గుణమునకు సమానముగా యుండును.

దాహికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ చండాతోద్భవస్తు విషహృద్భక్షణే లేపనే సుహృత్ ॥

ఎఱ్ఱగన్నేరు దాహకము కడుపులోనికి పుచ్చుకొనిన విషదోషమును హరించును. పై పూసిన విశేష యుపకారముచేయును.

వివరణము.

గన్నేరు వృక్షములు, పుష్పములరంగుల, పుష్పఆకారముల, చెట్ల ఆకారభేదముల ననుసరించి అనేకభేదములుగా యుండును. మొత్తముమీదను అన్నియు విషతుల్యములు. దీని పాలు, వేరు, పట్ట అన్నియు విషతుల్యములే. దీనిలో పచ్చపువ్వులగన్నేరు కాయలలోని పప్పు అధిక విషముతో కూడినదై వెంటనే మృత్యువును కలిగించును.

తెల్లగన్నేరుచెట్టు చాలా పెద్దదిగా పెరుగును. దీని ఆకులు పొలగా సామాన్య వెడల్పుగా అధికమందముగా యుండి కొనతేరుగా ఆనోవగా యుండును. ఈ ఆకారలక్షణములుగల చెట్లలో నొకటి తెలుపురేకలను ఎఱుపు అంచుగల మందముగు అయిదురేకలుగల గిన్నెవంటి పువ్వులు యుండును. మరియు తెల్లనిరేకలుగల బిళ్ళవంటి పుష్పములు గలది మరియొకటి, దీనికి కాయలు కాయవు. కొమ్మ పాతిన బ్రతుకును. అన్ని అంగములయందు పాలుగలవు. తక్కిన ఎఱుపు, గులాబి, మరియొక తెలుపు, ఊదారంగుల పూలుగల చెట్లన్నియు సన్నగా, మందముగా, పొడవుగా నుండు ఆకులు గలిగి కలువని రేకలుగల పుష్పములు గుత్తులుగుత్తులుగా పూయును. దీనికి పాలులేవు. కాయలు కాయవు.



పచ్చని రంగుగలిగి గొట్టములాగుండు పుష్పములు దీని ఆకులు సన్నగానే యుండును. ఇది మద్దిలాగుండు కాయలుకాయును. ఈ కాయలోనిపప్పు అతివిషము. తినిన మృత్యువునుగలిగించును. దీనికి పాలుగలవు. ఇవన్నియు సర్వత్రానుండును. దీని యుపయోగ మెఱుగనివార లుపయోగించిన మృత్యువును గలిగించును.

తెల్లజిల్లేడుచెట్టు పేర్లు.

శ్లో॥ శ్వేతార్కః శర్కరాపుష్పః శ్వేతపుష్ప ప్రతీయసః ।
శుక్లార్కస్తపనః శ్వేతా బాలార్కః వృత్తమల్లికా ॥

శ్వేతార్క, శర్కరపుష్పి, శ్వేతపుష్ప, ప్రతీయస, శుక్లార్క, తపన, శ్వేతా, బాలార్క, వృత్తమల్లికా, (మందార, వసుక, సదాపుష్ప, దీర్ఘపుష్ప, శివాహ్వయ, భూమి, మరవక, సఫల, అలర్క, గణరూప, ప్రతాప, శితార్కక, కార్పటా, వృథా, కంభరా, క్షీరవృక్ష. ఇవి తెల్లజిల్లేడు సంస్కృతనామములు. హిందీ — సఫేదు ఆక. కన్నడము — బిళ్లేయక్క. ఆంగ్లము — జైగాంటిక్ స్వాలో వార్ట్. Gigontic Swallow wart.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతార్కః కటుతిక్తోష్ణో మలశోధన కారకః ।
మూత్రకృచ్ఛ్రాభ్రశోఫార్తి వ్రణదోష వినాశనః ॥

తెల్లజిల్లేడు కారముగ, చేదుగ, వేడిగ, మలమును శోధించునదిగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రమును, రక్తదోషమును, వంజును, వ్రణదోషమును, నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతమందార కోప్యుష్ణస్తిక్తో మల విశోధనః ।
మూత్రకృచ్ఛ్ర వ్రణాన్ హంతి కృమీనత్యంత దారుణాన్ ॥

తెల్లజిల్లేడు అధికవేడిగ, చేదుగ, మలమును శోధించునదిగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, వ్రణమును, దారుణమైన కృమిదోషమును హరించును.

పుష్పగుణము భావప్రకాశ.

శ్లో॥ అలర్క కుసుమం వృష్యం లఘు దీపన పాచనం ।
అరోచక ప్రసేకార్శః కాస శ్వాస నివారణం ॥

తెల్లజిల్లేడు పుష్పము ధాతువృద్ధిగ, తేలికగ, జఠరదీపనముగ, పక్వముచేయునదిగ యుండును. మరియు అరోచకమును, కఫమును, మొలలను, దగ్గును, శ్వాసను, నివారణచేయును.

ఎఱ్ఱజిల్లేడు పేర్లు.

శ్లో॥ రక్తార్కస్స్యాద్ధయపుష్పీ విష్కరోథ వికీరణః ।
జంబలః క్షీర వృక్షశ్చ హ్యాస్ఫోటో భాస్కరో రవిః ॥

రక్తార్క, హయపుష్పి, విష్కర, వికీరణ, జంబల, క్షీరవృక్ష, ఆస్ఫోట, భాస్కర, రవి, (అర్కపర్ణ, రక్తపుష్ప, శుకఫల, స్ఫోట, క్షీరదల, తూలఫల, సదాసుమ, ప్రతాప, క్షీరకాండక, విక్షీర, హరిదశ్వ, వివస్వాన్, సప్తాశ్వ, సవితా, సూర్య, ఆస్ఫోత, వసుక, హిమారాతి, పుచ్ఛి, ప్రతాప, క్షీరి, ఖర్జూఘ్న, శివపుష్పక, జమ్భల, క్షీరపర్ణి, వికీరణ, సదాపుష్ప, సూర్యాహ్వ, ఆస్ఫోటక, ఆస్ఫోతక, కరికపుఫల, క్షీర, ఘంటికసా, కీకి, ప్రాతరిన, పిక, సూర్యకాహ్వేతా,

అర్క, సూర్య ఇవి యఱ్ఱజిల్లేడు సంస్కృతనామములు. హిందీ—లాలుఅక్. కన్నడము—యెక్క. ల్యాటిన్—క్యాలోట్రొపిస్ జైగాంటియా. Calotropis Gigentea.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అర్కస్తు కటురూష్ణశ్చ వాతజిద్దీపనీయకః।
శోఫ వ్రణహరః కండూ కుష్ఠ క్రిమి వినాశనః॥

యఱ్ఱజిల్లేడు కారముగ, రూక్షముగ, వాతహరముగ, జఠరదీపనముగ, యుండును. మరియు వంజను, వ్రణమును, దురదను, కుష్ఠును, క్రిమిని, నాశము చేయును.

పుష్పగుణము భావప్రకాశ.

శ్లో॥ రక్తార్క పుష్పం మధురం సతిక్తం కుష్ఠ క్రిమిఘ్నం కఫ నాశనంచ।
అర్శో విషం హంతిచ రక్తపిత్తం సంగ్రాహి గుల్మే శ్వయథౌ హితంతత్॥

యఱ్ఱజిల్లేడు పుష్పము మధురముగ, చేదుగ, యుండును. మరియు కుష్ఠును, క్రిమిని, కఫమును, మొలలను, విషదోషమును, రక్తపిత్తమును, నాశము చేయును. మలబద్ధకరమయినది. మరియు గుల్మరోగమునకు, వాపునకు హితవయినది. (నివారించునది).

ద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ అర్కద్వయం సరం వాత కుష్ఠ కండూ విషవ్రణాన్।
నిహంతి ప్లీహ గుల్మార్శః శ్లేష్మోదర శకృత్క్రిమీన్॥

తెలుపు, ఎఱుపు, జిల్లేడులు రెండును విరేచనకారిగ యుండును. మరియు వాతమును, కుష్ఠును, దురదను, విషదోషమును, వ్రణమును, ప్లీహను, గుల్మమును, మొలలను, కఫమును, ఉదరమును, మలములోని క్రిములను హరించును.

రాచజిల్లేడు పేర్లు.

శ్లో॥ రాజార్కో వసుకోఽప్యర్కో మందారో గణరూపకః।
ఏకాష్ఠీలః సదాపుష్పీ స్యాద్బాలార్క ప్రతాపనః॥

రాజార్క, వసుక, అర్క, మందార, గణరూపక, ఏకాష్ఠీల, సదాపుష్పీ, బాలార్క, ప్రతాపన, (కాష్ఠీల, ఇవి రాచజిల్లేడు సంస్కృతనామములు. హిందీ—రాజఅక్, మదార్.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రాజార్కః కటుతిక్తోష్ణః కఫమేదో విషాపహః।
వాతకుష్ఠ వ్రణాన్ హంతి శోఫ కండూ విసర్పనుత్॥

రాచజిల్లేడు కారముగ, చేదుగ, వేడిగ, యుండును. మరియు కఫమును, మేదోరోగమును, విషదోషమును, వాతమును, కుష్ఠును, వ్రణమును, వంజను, దురదను, విసర్పమును హరించును.

జిల్లేడుల వేరు చెక్క గుణము.

శ్లో॥ అర్కమూల త్వచా స్వేదకరీ శ్వాస నిబర్హణీ।
ఉష్ణాచవమికా చైవ హ్యుపదంశ వినాశినీ॥

అన్నిజిల్లేడుల వేరులు చెమటను కలిగించును, శ్వాసను హరించును, వేడిచేయును, వాంతికరమయినవి. ఉపదంశరోగమును నాశము చేయునవియై యున్నవి.



పాలగుణము భావప్రకాశ.

శ్లో॥ క్షీరమర్కస్య తిక్తోష్ణం స్నిగ్ధం సలవణం లఘు।
కుష్ఠ గుల్మోదర హరం శ్రేష్ఠమేతద్విరేచనం॥

అన్నిజిల్లేడులపాలు చేదుగ, వేడిగ, స్నిగ్ధముగ, లవణరసముగ, తేలికగ, యుండును. మరియు కుష్ఠును, గుల్మమును, ఉదరమును, హరించును. విరేచనమునకు శ్రేష్ఠమయినవి.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అర్కద్రావః ప్లీహగుల్మార్శః శ్లేష్మోదర కృమీన్ హరేత్॥

అన్నిజిల్లేడులద్రావకములు ప్లీహను, గుల్మమును, మొలలను, కఫమును, ఉదరమును, కృమిని హరించును.

వివరణము.

జిల్లేడుచెట్లు పాటిదిబ్బలమీదను, బైళ్ళమీదను, సర్వత్రా యుండును. తెలుపు, ఎఱుపు జిల్లేడులు రెండును ఆకారమందు ఒకటిరీతిగానే యుండి పుష్పవర్ణమందు మాత్రము తెలుపు, ఊదారంగుల భేదముండును. వీని కొమ్మలు బలరహితముగా బోలుగాయుండి పైన తెలుపు వర్ణము గల చర్మముండును. వీని తాటయందు నారకూడా యుండును. వీని సర్వాంగములయందు చిక్కని పాలువచ్చును. వీని ఆకులు మఱ్ఱి ఆకులకన్న వెడల్పు తక్కువగ, పొడవు యెక్కువగ, ఆకు వెనుక భాగము తెలుపుగ యుండును. కాయలు చిలుక ఆకారముగా యుండి పండి పగిలి తెల్లని దూది గుచ్ఛమునుండి ఆగుచ్ఛముల మొదట పలచని బీజమునుండి గాలికి యెగిరిపోవుచుండును. వీని పుష్పముపైన నాలుగురేకులు విడి యుండి మధ్యను నాలుగు కోణములుగల పూముడ్డ బోలిచి యుండును. పూరేకులను దగ్గుగలవారలు తాంబూలములోవేసి భక్షించెదరు. యఱ్ఱజిల్లేడు పుష్పములు ఊదారంగుగను, తెల్లజిల్లేడు పుష్పములు తెలుపుగను యుండును. జిల్లేడుపాలను కొంచము నొక్క కావిచిప్పలోనికి తీసి వానిలో బాలుని మూత్రము కూడా కలిపి పాముకరచి స్మృతితప్పినవారలకు ముక్కులలో దూది తడిపి పిండిన తుమ్ములువచ్చి వెంటనే తెలివివచ్చును. ఇది అనుభవముగా చేయుచున్నది. వాడుక యందు వేరుపట్టును పాలను వేరుపట్టురసమును యుపయోగింతురు. మాత్ర రెండు రతులు మొదలు మాషపర్యంతము ఇవి ఉపవిషములలోనివి విషతుల్యములుగాన వాడుక తెలియనివారలు యుపయోగించిన అపాయము చేయును.

ఈ జిల్లేడులలో తీగె జిల్లేడు గలదు. ఆకులు జిల్లేడు ఆకుల ఆకారముగానే చిన్నవిగా యుండును. పుష్పములు గుత్తులుగా చిన్నవిగా యుండును. అన్ని అంగములయందు పాలువచ్చును. దీనినే రాచజిల్లేడుగా యెంచవలెను. అరుదుగా యుండును.

జెముడుచెట్టు పేర్లు.

శ్లో॥ స్నుహీసుధా మహావృక్షః క్షీరీ నిస్త్రింశపత్రికా।
శాఖా కంటశ్చ గుండాఖ్యః సేహుండో వజ్రకంటకః॥

స్నుహీ, సుధా, మహావృక్ష, క్షీరీ, నిస్త్రింశపత్రిక, శాఖాకంట, గుండాఖ్య, సేహుండ, వజ్రకంటక, (సీహుండ, నిస్యందపత్రిక, స్నుక్, స్నుధా, మూఢ, సాహుండ, దండీర, బహుక్షీర, విషాణికా, సమంతదుగ్ధా, దుగ్ధికా, గండీరా, దుగ్ధకాండక, వజ్రవృక్ష, బహుశాఖ, బహుక్షీర, వృషాణికా, వాగద్రు, బహుదుగ్ధికా, వజ్రీ, దండవృక్షక, స్నుహా, స్నుహ, వజ్రద్రు, వజ్రద్రుమ, గుడ, గుడి, గులా, బహుశాఖ, కృష్ణసార, నిస్త్రింశపత్రికా, నేత్రారి, వజ్రకంటకీ, వజ్రద్రుమ, బహుకంటక, శాఖ

కంటక, నింబూరునక, వజ్రీ, గాండీవాఖ్య, సలిశప్తురు, గాండమనాశ ఇవి జెముడుచెట్టు సంస్కృత నామములు. హిందీ—థూహార. కన్నడము—నివదంగ. ఆంగ్లము—మిల్క్సు హెడ్జి ప్రిక్లీపియర్. **Milks Hedge Prikly Pear.**

త్రిధారజెముడు పేర్లు.

శ్లో॥ స్నుహీచాన్యా త్రిధారాస్యా త్రిస్రోత్రిధారాస్త్ర యత్రసా॥

అన్యస్నుహీ, త్రిధారా, త్రిస్రోత్రిధారా ఇవి త్రిధార జెముడు సంస్కృతనామము మరియు జెముడునకు గల నామములన్నియు దీనికి గలవు. హిందీ—తీన్ ధార సేహుండ. కన్నడము—ముండుకాలి. ల్యాటిన్—యూఫోర్బియా త్రిగోనా. **Euphorbia Trigona.**

గుణము భావప్రకాశ.

శ్లో॥ సేహుండో రేచన స్తీక్ష్ణో దీపనః కటుకో గురుః।
శూలమష్ఠీలికాధ్మాన కఫ గుల్మోదరానిలాన్॥
ఉన్మాద మోహ కుష్ఠార్శః శోథ మేదోశ్మ పాండుతాః।
వ్రణశోథ జ్వరప్లీహ విషదూషీ విషం హరేత్॥

జెముడు విరేచనకారిగ, తీక్ష్ణముగ, జఠరదీపనకారిగ, కారముగ, గురుకరముగ యుండును. మరియు శూలను, అష్ఠీలికవాతమును, కడుపుబ్బరమును, కఫమును, గుల్మమును, ఉదరరోగమును, [illegible]మును, ఉన్మాదమును, మోహమును, కుష్ఠను, మొలలను, వాపును, మేహరోగమును, శిలామేహమును, పాండురోగమును, వ్రణమును, వాజును, జ్వరమును, ప్లీహరోగమును, విషవికారమును, విషదోషమును హరించును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ సేహుండః కటుకః స్తిక్త శ్లేష్మ తీక్ష్ణః ప్రదీపనః। సరో గురుర్వాంతికరః కుష్ఠోదర వినాశకః॥ ప్లీహా వాత ప్రమేహఘ్నః శూలామ కఫశోథనుత్। గుల్మాష్ఠీలాధ్మాన పాండు కఫోదర వ్రణ జ్వరాన్॥ ఉన్మాద వాత మేదంచ వృశ్చికశ్చ విషం హరేత్। దూషీ విషార్శాశ్మరీఘ్నో మునిభిః పరికీర్తితః॥

జెముడు కారముగ, చేదుగ, వేడిగ, తీక్ష్ణముగ, జఠరదీపనముగ, విరేచనకారిగ, గురుకరముగ, వాంతికరముగ యుండును. మరియు కుష్ఠను, ఉదరరోగమును, ప్లీహను, వాతమును, ప్రమేహమును, శూలను, ఆమమును, కఫమును, వాపును, గుల్మమును, అష్ఠీలవాతమును, కడుపుబ్బరమును, పాండురోగమును, కఫోదరమును, వ్రణమును, జ్వరమును, ఉన్మాదమును, వాతమును, కొవ్వును, తేలు విషమును, విషదోషమును, మొలలను, శిలామేహమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ స్నుహీచోష్ణా పిత్త దాహ కుష్ఠ వాత ప్రమేహనుత్॥

జెముడు వేడిగలది. మరియు పిత్తమును, తాపమును, కుష్ఠను, వాతమును, ప్రమేహమును హరించును.

పాలగుణము రాజనిఘంటు.

శ్లో॥ క్షీరం వాత విషాధ్మాన గుల్మోదర హరం పరం॥

జెముడుపాలు వాతమును, విషవికారమును, కడుపుబ్బరమును, గుల్మమును, ఉదరరోగమును హరించుట కుత్తమమయినవి.



మరియు భావప్రకాశ.

శ్లో॥ ఉష్ణవీర్యం స్నుహీక్షీరం స్నిగ్ధంచ కటుకం లఘు।
గుల్మినాం కుష్ఠినాం చాపితద్ధితోదర రోగిణాం॥
హితమే తద్విరేకార్థమేచాన్యే దీర్ఘరోగిణః॥

జెముడుపాలు ఉష్ణవీర్యముగ, స్నిగ్ధముగ, కారముగ, తేలికగ యుండును. మరియు గుల్మరోగులకు, కుష్ఠరోగులకు, ఉదరరోగులకు, దీర్ఘరోగులకు విరేచనమునకిచ్చుటకు హితమైనవి.

త్రిధారి గుణము రాజనిఘంటు.

శ్లో॥ పూర్వోక్త గుణవత్యేషా విశేషా ద్రససిద్ధిదా॥

త్రిధారిజెముడు పూర్వోక్తజెముడు గుణములు గలదై యుండుటయేగాక విశేషించి పారదసిద్ధిని గలిగించును.

మరియు గుణపాఠము.

శ్లో॥ త్ర్యారా స్నుహీ విశేషేణజ్ఞేయా పారద బంధినీ।
రంజనాది సిద్ధికరీ గుణాస్త్వన్యే స్నుహీసమాః॥

మూడు కోణముల జెముడు (త్రిధారి) విశేషించి పారదమును బంధించును. మరియు రంజనాది సిద్ధులను గలిగించును. తక్కిన గుణములు జెముడువలెనే యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వజ్రీజో లేపతో హన్యాద్వ్రణశోథోదర వ్రణాన్॥

జెముడు ద్రావకమును బూసినయెడల వ్రణమును, వాపును, ఉదరరోగమును హరించును.

వివరణము.

జెముడు ఆకులులేని కేవలమట్టలుగా తీక్ష్ణమగు ముండ్లు, పాలు గల వృక్షము. ఇది పలకలు లేక గుండ్రముగా మట్టలుగలది అధిక అందముగా పొన్న గుబురువలె నుండునది. మరియు రెండు కోణములు, మూడుకోణములు, ఈ ప్రకారము యెనిమిది కోణముల వరకు గల నాలుగు అంగుళముల పొడవు మొదలు అడుగు వరకు పొడవుగల మట్టలు కోణములయందు చిక్కగా కలిగినను, తీక్ష్ణముగల ముండ్లు గలిగి నిండుగా చిక్కని పాలుగలిగి పర్వతములు, అరణ్యములు, తోటల కంచెలు మొదలగు వానియందు సర్వత్రా విశేషముగా యుండును. వీనిలో గుండ్రముగా నుండుదానిని "కొంతజెముడు" యనియెదరు. మూడు కోణములదానిని "త్రిధారి జెము" యనియెదరు. సందర్భములనుబట్టి ఈ రెంటిని యుపయోగింతురు. ఇవి ఉపవిషములు—విషతుల్యములు గాన ప్రయోగపద్ధతి తెలియనివార లుపయోగించిన హానిని గలిగించును. దీని పాలు మాత్ర యొకమాషము.

ఆకుజెముడు పేర్లు.

శ్లో॥ దళస్నుహీ శ్వానజిహ్వా పత్రస్నుక్చ విరేచనీ॥

దళస్నుహీ, శ్వానజిహ్వా, పత్రస్నుక్, విరేచనీ, ఇవి ఆకుజెముడు సంస్కృతనామములు.

గుణము ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ స్నుహ్యాస్తు పర్ణం రుచిదం కటుకంచాగ్నిదీపనం।
కుష్ఠాష్ఠీలా వాతశూలాన్ హంతి శోథోదరాణిచ॥

ఆకుజెముడు ఆకు రుచిప్రదముగ, కారముగ, జఠరదీపనముగ, యుండును. మరియు కుష్ఠను, అష్ఠీలవాతమును, శూలను, వాపును, ఉదరరోగమును హరించును.

మరియు గుణపాఠము.

శ్లో॥ సేహుండ స్వాదలం తీక్ష్ణం దీపనం రోచనం భవేత్।
అధ్మానాష్ఠీలికా గుల్మశూల శోథోదరాపహ॥

ఆకుజెముడు ఆకు, తీక్ష్ణముగ, జఠరదీపనముగ, రుచికరముగ యుండును. మరియు కడుపుబ్బరమును, అష్ఠీలవాతమును, గుల్మమును, శూలను, వాపును, ఉదర రోగమును హరించును.

మూడువిధముల జెముడుపాల గుణము ధన్వంతరి నిఘంటు.

శ్లో॥ కఫగుల్మోదర హరం స్నుహీక్షీరం విరేచనం। శాఖాస్నుహీపయశ్చైవ సర్వక్రిమి గదార్తిజిత్॥ ఊనపర్ణా సంయుక్తం కటు పత్రస్నుహీపయః॥

జెముడుపాలు, కఫమును, గుల్మమును హరించును. విరేచనమును గలిగించును.

కాడజెముడుపాలు సమస్త క్రిమిదోషములను ఆసన బాధను హరించును.

ఆకు జెముడుపాలు పైవాని పాలకన్న హీనగుణము గలవై యుండును.

వివరణము.

ఆకుజెముడు చెట్టు మానినిండుగా కఠినమైన తీక్ష్ణమైన ముండ్లుండును, ఆకులు అతి లోపరిగ పొన్న ఆకులవలె యుండును, మ్రాను ఆకుతొడిమెలు మొదలగు వానియందు విశేషముగా చిక్కని పాలుండును. శ్లేష్మ ప్రకోపమునందు ఈ ఆకులను నిప్పులమీదను కాచి రసముపిండి శ్వాస ధముల కనుపానముగా యుపయోగింతురు. వాడుకయందు పత్రము మాత్ర ముపయోగింతురు. ఇది సర్వత్రా యుండును, నైజాము రాష్ట్రములో దీనిని దంతోలు చెట్టనిదరు.

కాడజెముడు చెట్టుగాను, తీగెగాను రెండువిధములుగా యుండును. దీనికి రెండుమూర్ లావు కాడలుండును, చెట్టు పెరిగిన కొద్ది దిగువున మ్రాను కట్టును, అట్లేకొమ్మలుకూడా ఏర్పడును, దీనికి కాడలమొదట అతిసన్నని ఆకులుండును, దీనికి సర్వత్రా చిక్కనిపాలు యుండును, ఈపాలను వాతనొప్పులను పట్టించి పసుపుచల్లెదరు గాని త్రిఘారి మొదలగు జెముడు పాలవలె పొక్కవు, ఇది చేలకంచెలు మొదలగు వానిలో సర్వత్రాయుండును.

ఆముదపు చెట్టు పేర్లు.

శ్లో॥ శుక్లఏరండ ఆమండ చిత్రో గంధర్వ హస్తకః।
పంచాంగులీ వర్ధమానో దీర్ఘదండో వ్యదండకః॥

శుక్లఏరండ, ఆమండ, చిత్ర, గంధర్వహస్తక, పంచాంగులి, వర్ధమాన, దీర్ఘదండ, అవ్య, దండక, (వాతారి, తరుణ, రుబూక, వ్యాఘ్రపుచ్ఛ, త్రిపుటీఫల, శూలశత్రు, దీర్ఘదండక, ఉరుబూక, వ్యాఘ్రదల, రుబుక, రూబ్రక, రూవక, ఉరుబుక, వ్యడంబక, కాంత, శుక్ల, దీర్ఘపత్రక, చిత్రబీజ, స్నేహప్రద, వ్యడంబన, ఇత్త, అమంగల, పుచ్ఛపు, వ్రణహ, దీర్ఘపత్రక, చిత్రబీజ, ఇవి తెల్లఆము దపుచెట్టు సంస్కృతనామములు. హిందీ — సఫేదుఅరండ. కన్నడము — హరళుగిడ. ఆంగ్లము — కాస్టర్ ఆయిల్ ప్లాంటు. Castor eil plavt.

చిట్టాముదపు చెట్టుపేర్లు.

శ్లో॥ రక్తైరండో హస్తికర్ణో వ్యాఘ్రో వ్యాఘ్రతరోరుబుః।
ఉత్తానపత్రఉరుబుర్వా తవైరీచ చంచులా॥



రక్తైరండ, హస్తికర్ణ, వ్యాఘ్ర, వ్యాఘ్రతరు, రుబు, ఉత్తానపత్ర, ఉరుబు, [illegible], చంచులా, (రూబూక, రూబుక, ఉరుబుక, వ్యాఘ్రపుచ్ఛ, వాతారి, చంచు, ఉత్తానపత్రక, వ్యాఘ్రకర, త్రిబీజ, నాగకర్ణ, కరపర్ణ, వ్యాఘ్రదల, రక్తక, చిరజీవ్య, (హస్త్యేరండ, వ్యాఘ్రపుచ్ఛ, పాచన, స్నిగ్ధ, నాగకర్ణ, ఇవి చిట్టాముదపు చెట్టు సంస్కృతనామములు. హిందీ — లాలఅరండ. కన్నడము — కెంపుహరళుగిడ. ల్యాటిన్ — రిసినస్. కామ్యునిస్. Ricinus Comunis.

పెద్దఆముదపు చెట్టు పేర్లు.

శ్లో॥ స్థూలైరండో మహైరండో మహాపంచాంగు లాదికః॥

స్థూలైరండ, మహైరండ, మహాపంచాంగుల మరియు, మహాశబ్దముతో చేర్చిన ఆముదపు చెట్టుపేర్ల సంస్కృత నామములన్నియు పెద్దఆముదపుచెట్టు నామములు. హిందీ — బడాఅరండ.

ఆముదపుచెట్టు గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతోరుబుకస్తు కటుస్తీక్ష్ణ శోష్ణో గురుః స్మృతః। మధుర స్తిక్తకో వృష్యో గురుః స్వాదుః సరః స్మృతః॥ వాతోదావర్త కఫహృజ్జ్వర కాసోదరా పహః। శోథశూల కటీవస్తి శిరోరు జ్నాశనః స్మృతః॥ శ్వాసానాహ కుష్ఠవర్ధ్మ గుల్మ ప్లీహామపి త్తహా। ప్రమేహోష్మ వాతరక్త మేదో త్రావర్ధనప్రణుత్॥ అస్యమేదో బృహస్థూలో రసేపాకే గుణాధికః॥

తెల్లఆముదపుచెట్టు కారముగ తీక్ష్ణముగ, వేడిగ, గురుతరముగ, మధురముగ, చేదుగ, ధాతువృద్ధిగ, బరువుగ, స్వాదిష్టముగ, విరేచనకారిగ యుండును. మరియు వాతమును, ఉదావర్త మును, కఫమును, జ్వరమును, దగ్గును, ఉదరరోగమును, నరములను, శూలను, కటిబాధను, వస్తిదోష మును, శిరోరోగమును, శ్వాసను, కడుపుబ్బరమును, వస్తును, వ్రణమును, గుల్మమును, ప్లీహను, ఆమ మును, పిత్తమును, ప్రమేహమును, వేడిని, వాతరక్తమును, కొవ్వును, అంత్రవృద్ధిని హరించును. దీనిలో భేదమైన పెద్దఆముదపు చెట్టు రసమందు పాకమందు దీనికన్న అధికగుణములు గలది.

చిట్టాముదపు చెట్టు గుణము.

శ్లో॥ రక్తోరుబు కస్తువరో రసే కటుర్లఘుః స్మృతః। తిక్తోష్ణోవాత కఫశ్వాస కాసకృమ్యుర్శ వర్ధ్మహా॥ రక్తదోషం పాండురుజం భ్రాంత్యారోచక నాశనః। పాత్రయ స్తవన్య గుణాశ్చాస్య శ్వేతవచ్చ సమీరితాః॥ పర్ణాంచ్య యోస్తు సంపోక్త వాతపిత్తస్య వర్ధకం। మూత్రకృచ్ఛ్రం వాత కఫం కృమీంశ్చైవ వినాశయేత్॥ పలయేశ్చాం కురోగుల్మ వస్తిహృత్ కఫ క్రిమీన్। వాతంవ్రత ప్రకారంతు వృద్ధిరోగం వినాశయేత్॥ పుష్పంతు వాత కఫహృత్ పిత్త మూత్రరుజాపహం। రక్తపిత్తం వర్ధయతి ఫలమజ్జాగ్ని దీపనీ॥ అత్యుష్ణ కటుకాస్వాదుః పటుః స్నిగ్ధా సరాస్మృతా॥ మలభేద కరాలఘ్వీ గుల్మశూల కఫాపహా॥ యకృద్వాతో దరప్లీహా వాతో ర్శానాం వినాశినీ॥

చిట్టాముదపుచెట్టు వగరుగ, కారముగ, శీతలముగ, చేదుగ యుండును. మరియు వాతమును, కఫమును, శ్వాసను, దగ్గును, కృమిరోగమును, వ్రణమును, రక్తదోషమును, పాండురోగమును, భ్రాంతి

14

ని. అరోచకమును నాశముచేయును, మరియు తెల్ల ఆముదపుచెట్టునకు గల శక్తి యే గుణములన్ని దీనికిగలవు.

తెలుపు, ఎరుపు, రెండు ఆముదపుచెట్ల ఆకులు వాతపిత్తములను వృద్ధిపరచును, మూత్రపచ్ఛమును, వాతమును, కఫమును, కృమిని నాశముచేయును.

రెండింటి చిగురుటాకులు గుల్మమును, వస్తిశూలను, కఫమును, క్రిమిరోగమును, ... ఏడువిధములగు వృద్ధిరోగములను శమింపచేయును.

రెండింటి పుష్పములు వాతమును, కఫమును, పిత్తమును, మూత్రరోగమును హరించును, రక్తపిత్తమును వెంపొందించును.

రెంటింటి గింజలలోని పప్పు జఠరదీపనముగ, అధికవేడిగ, కారముగ, మధురముగ, ... రసముగ, స్నిగ్ధముగ, విరేచనకారిగ, మలమును భేదించునదిగ, తేలికగ యుండును. మరియు ... మును, శూలను, కఫమును, యకృదువ్యాధిని, వాతోదరమును, ప్లీహను, వాతమును, ... నాశముచేయును.

ద్వయగుణము భావప్రకాశ.

శ్లో॥ ఏరండయుగ్మం మధురముష్ణం గురు వినాశయేత్। శూలశోథ కటీవస్తి శిరఃపీడో దరజ్వరాన్॥ బ్రధ్నశ్వాస కఫానాహ కాసకుష్ఠామ మారుతాన్

తెలుపు, ఎరుపు రెండు విధముల ఆముదపుచెట్లు మధురముగ, వేడిగ, గురుకరము ... యుండును, మరియు శూలను, వాపును, కటిశూలను, వస్తిపీడను, శిరోబాధను, ఉదరమును, ... ము, వ్రణమును, శ్వాసను, కఫమును, కడుపుబ్బరమును, దగ్గును, కుష్ఠును, ఆమవాతమును, ... చేయును.

వేరుగుణము రాజవల్లభ నిఘంటు.

శ్లో॥ ఏరండ మూలం శూలఘ్నం వృష్యం వాత కఫాపహం॥

ఆముదపువేరు శూలహరముగ, ధాతువృద్ధిగ, వాతమును, కఫమును హరించునదిగ యుండును.

ఆకులగుణము భావప్రకాశ.

శ్లో॥ ఏరండపత్రం వాతఘ్నం కఫక్రిమి వినాశనం।
మూత్రకృచ్ఛ్ర హరంచాపి పిత్తరక్త ప్రకోపనం॥

ఆముదపు ఆకులు వాతమును, కఫమును, క్రిమిరోగమును, మూత్రకృచ్ఛ్రము హరించును, పిత్త... మును, రక్తవికారమును కలిగించును.

చిగురుటాకుల గుణము భావప్రకాశ.

శ్లో॥ వాతార్య గ్రదలంగుల్మం వస్తిశూల హరంపరం।
కఫవాత కృమీన్హంతి వృద్ధిసప్త విధామపి॥

ఆముదపు చిగురుటాకులు గుల్మమును, వస్తిశూలను, కఫమును, వాతమును, కృమిరోగమును, సప్తవిధములగు వృద్ధి వ్యాధులను హరించును.

పుష్పగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ పుష్పంతు వాత కఫహృత్పిత్త మూత్ర రుజాపహం।
బృంహణం స్నిగ్ధముష్ణంచ జాఠరాగ్ని ప్రదీపనం॥

ఆముదపు పుష్పములు పుష్టికరముగ, స్నిగ్ధముగ, వేడిగ, జఠరదీపనముగ యుండును, మరియు వాతమును, కఫమును, పిత్తమును, మూత్రదోషమును హరించును.



మరియు రాజ నిఘంటు.

శ్లో॥ పుష్పం హంత్యర్శవర్ధ్మానిల కఫగుదజం గుల్మ శూలోర్ధ్వవాతాన్॥

ఆముదపు పుష్పము వ్రణమును, వాతమును, కఫమును, గుదరోగమును, గుల్మమును, శూలను, ఊర్ధ్వవాతమును హరించును.

ఫలగుణము భావప్రకాశ॥

శ్లో॥ ఏరండ ఫలమత్యుష్ణం గుల్మశూలా నిలాపహం।
యకృత్ప్లీహోదరార్శోఘ్నం కటుకం దీపనంపరం॥
తద్వన్మజ్జాచవిడ్భేదీ వాత శ్లేష్మో దరాపహః॥

ఆముదపు కాయ అధికవేడిగ, కారముగ, జఠరదీపనముగ యుండును. మరియు గుల్మమును, శూలను, వాతమును, యకృద్దోషమును, ప్లీహరోగమును, ఉదరవ్యాధిని, మొలలను హరించును.

ఆముదపుపప్పు విరేచనకారిగ యుండును, వాతమును, కఫమును, ఉదరరోగమును హరించును.

తెల్ల ఆముదపుచెట్టు చాళీకము.

శ్లో॥ పంచాంగ గుల్మోద్భవః శూలశిరః పీడోదరాపహః॥

ఆముదపుచెట్టు చాళీకము శూలను, శిరోబాధను, ఉదరవ్యాధిని హరించును.

ఎఱ్ఱఆముదపుచెట్టు చాళీకము అర్కప్రకాశ.

శ్లో॥ రక్తైరండోద్భవః శ్వాసకాస కుష్ఠామ మారుతాన్॥

ఎఱ్ఱ ఆముదపుచెట్టు చాళీకము శ్వాసను, దగ్గును, కుష్ఠును, ఆమవాతమును నశింపచేయును.

తైలగుణము హారీతసంహిత.

శ్లో॥ ఏరండం జఘనం చాపి శీతమేవ మృదుస్మృతః।
హృద్వస్తి జంఘాకటి స్థూర్యరుశూలా నాహ విబంధనుత్॥

ఆముదము చిక్కనిదనముగ, శీతలముగ, మృదుత్వముగ యుండును, మరియు వస్తిశూలను, పిక్క లబాధను, కటిశూలను, తొడలనొప్పిని, కడుపుబ్బరమును, మలబద్ధమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ఏరండ తైలం తీక్ష్ణోష్ణం దీపనం పిచ్ఛలంగురు। వృష్యం త్వచ్యం వయఃస్థాపి మేధాకాంతి బలప్రదం॥ కషాయానురసంసూక్ష్మం యోనిశుక్ర విశోధనం। విస్రంస్యాదు రసేపాకే సతిక్తం కటుకంసరం॥ విషమజ్వర హృద్రోగ పృష్ఠ గుహ్యాది శూలనుత్। హంతివాతో దరానాహ గుల్మాష్ఠీలా కటిగ్రహాన్॥ వాతశోణిత విట్బంధా బ్రధ్నశోథామ విద్రధీన్। ఆమవాత గజేంద్రస్య శరీర వనచారిణా॥ ఏకఏవ నిహంత్రాయ మేరండ స్నేహకేసరీ॥

ఆముదము తీక్ష్ణముగ, వేడిగ, జఠరదీపనకారిగ, పిచ్ఛలముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ, చర్మమును శుభ్రపరచునదిగ, వయస్సును నిలుపునదిగ, (ముదిమిరానివ్వక) తెలివిని కలిగించునదిగ, శరీరకాంతి కారకముగ, బలప్రదముగ, వగరుగ, సూక్ష్మమైనదిగ, యోనిని, శుక్లమును శోధించునదిగ, దుర్గంధముగలదిగ, మధురముగ, మధురపక్వముగ, చేదుగ, కారముగ, విరేచనకారిగ యుండును, మరియు విషమజ్వరమును, హృద్రోగమును, పృష్ఠశూలను, వస్తిమొదలగువాని శూలలను, వాతమును.

ఉదరవ్యాధులను, కడుపుబ్బరమును, గుల్మమును, అష్ఠీలవాతమును, కటిగ్రహమును, (కడుపు బిగబట్టుట), వాతరక్తమును, మలబంధమును, వ్రణమును, వాపును, ఆమమును, వృద్ధిని హరించును. ఆముదమను సింహమొక్కటియే, శరీరవనమందు సంచరించు ఆమవాతమను పెద్దయేనుగును సంహరించును. (అనగా నివారణచేయుట శక్తమైనదని భావము).

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ఏరండతైలం కృమిదోషనాశనం వాతామయఘ్నం సకలాంగశూలహృత్।
కుష్ఠాపహారీ స్వాదు రసాయనోత్తమం పిత్తప్రకోపంకురు తేజోదీపనం॥

ఆముదము కృమిదోష నాశకముగ, వాతరోగ హరముగ, సర్వాంగ శూల నివారకముగ, కుష్ఠమును హరించుశక్తిగ, మధురముగ, ఆయురారోగ్యముల నిచ్చుటలో యుత్తమమైనదిగ, పిత్తప్రకోపన కారిగ, అధిక జఠరదీపనకారిగ యుండును.

వివరణము.

ఆముదపుచెట్టు కొమ్మలు, ఆకులు, పూలగుత్తులు మొదలగు కాడలు, అన్నియు సున్నము పూసినట్లు తెలుపుగా యుండును. దీని ఆకులు చీలికలుగలిగి వెడల్పుగా యుండును. ఆకుకాడ బొప్పాయి ఆకుకాడవలె సన్నని గొట్టముండును, గుత్తులుగా పూలుపూచి గుత్తులుగా మృదువగు ముండ్లుగల మూడు చక్కములుగా నుండు కాయలు గాచును, విత్తనములపైన పెంజరు మచ్చవంటి మచ్చలుగల పెచ్చుగల బెరడు యుండి లోపల అధికతైలముతో కూడిన తెల్లనిపప్పు యుండును. చిట్టాముదపు చెట్టుకూడా దీని ఆకారముగానే యుండును గాని కొమ్మలు, ఆకులు మొదలగునన్ని యంగములు ఎఱుపురంగుగా యుండును, ఆముదపుచెట్లను చేలలో పైరుచేసి పండించెదరు, పెద్దాముదపుచెట్టు చాలా యెత్తుగా పెరిగి మనుష్యదేహమంత లావగు మొదలు పెరిగి మాగిన ఆకులుమొదలగు నన్నియంగములు సున్నము పూసినట్లు తెలుపుగా యుండి, ఆకారమంతయు ఆముదపు చెట్టును బోలి అన్ని అంగములు బీజములు కూడా పెద్దవిగా యుండును, ఈ చెట్టుచాలా సంవత్సరముల వఱకు జీవించుచుండును. ఆముదపు విత్తనములపై బెరడు తీసివైచి, పిండిమలో వేసిన్ని, బెరడుతో కూడా కలిపి నలియగొట్టిన బిల్లలో వేసి వండిన్ని ఆముదము తీయుదురు, దీని అన్నిఅంగములను సమయోచితముగా యుపయోగింతురు గాని ఇది తైలప్రధానమైనది, మాత్ర రెండుమాషములు ఇది సర్వతాపిదారకము.

తెగడ పేర్లు.

శ్లో॥ త్రివృత్సరా కాలమేషీ సరణా శ్యామ రేచనీ।
సరసా త్రిపుటాసార సుసహాచ త్రివృత్తికా॥

త్రివృత్, సరా, కాలమేషీ, సరణా, శ్యామ, రేచనీ, సరసా, త్రిపుటా, సార, సుసహా, త్రివృత్తికా, (త్రిభండీ, సర్వానుభూతి, త్రివృతా, సహా, రోచనీ, మాలవికా, మసూరీ, అర్ధచంద్ర, విదలా, సుషేణీ, కాలింగికా, కాలీ, త్రివేలా, ఇవి తెగడ సంస్కృతనామములు. హిందీ—నిసోత. కన్నడము—తిగడె. అరవము—శివదై. ఆంగ్లము—టర్బిత్ రూట్. Twrfithroot.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ త్రివృత్త్రికా కటూష్ణాచ క్రిమిశ్లేష్మోదరార్తిజిత్।
కుష్ఠకండూ వ్రణాన్హంతి ప్రశస్తాచ విరేచనే॥

తెగడ చేదుగ, కారముగ, వేడిగ యుండును. మరియు క్రిమిరోగమును, కఫమును, ఉదరబాధను, కుష్ఠమును, దురదను, వ్రణమును హరించును. విరేచనము చేయించుట శక్తమైనది.



మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ త్రివృత్తు మధురంరూక్షం తీక్ష్ణం వాతకరం మతం। తువరంచ రసేతిక్తం కటుపాకంచ రేచకం॥ హితశ్శ్లేష్మ స్తంభంచ గ్రహణించ కఫోదరం। శోథంపాండుం కృమీన్ప్లీహం జ్వరంపిత్తం కఫంతథా॥ వాతరక్తముదా వర్తం హృద్రోగంచ వినాశయేత్॥

తెగడ మధురముగ, రూక్షముగ, తీక్ష్ణముగ, వాతకరముగ, వగరుగ, చేదుగనిగ, కటుపాకముగ, విరేచకమునకు హితవుగ యుండును. మరియు మలబద్ధమును, గ్రహణిని, కఫోదరమును, శోథమును, పాండురోగమును, కృమిదోషమును, ప్లీహరోగమును, జ్వరమును, పిత్తమును, కఫమును, వాతరక్తమును, ఉదావర్తమును, హృద్రోగమును నాశముచేయును.

తైలగుణము అర్కప్రకాశ.

శ్లో॥ త్రివృత్తైలంతుశీతం స్యాద్వాత పిత్త కఫాపహం॥

తెగడతైలము శీతలముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, కఫమును హరించును.

తెల్లతెగడ పేర్లు.

శ్లో॥ శుక్లత్రివృత్త్రిభండీస్యా త్కాకాక్షీ సరలాత్రివృత్।
సర్వానుభూతి స్త్రిపుటా త్ర్యష్ఠాకుంభా ప్రగంధినీ॥

శుక్లత్రివృత్, త్రిభండీ, కాకాక్షీ, సరలా, త్రివృత్, సర్వానుభూతి, త్రిపుటా, త్ర్యష్ఠా, కుంభా, ప్రగంధినీ, (శుక్లకేశి, శుక్లభండీ, త్ర్యస్రా), కోటరవాహినీ, వ్యాఘ్రాదినీ, త్రినాళి, బకాక్షీ, క్షీరనాళికా, వ్యాఘ్రపాదీ, వృకాక్షీ, చోరవాళికా, సువహా, నిర్గాళి), శేతనీ, త్రివృతా, అర్ధభండీ, కూటరవాహినీ, ఇవి తెల్లతెగడ సంస్కృతనామములు. హిందీ- సఫేదునిసోత. కన్నడము — బిళితిగడె. అరవము—వెళ్ళైశివదై. ల్యాటిన్ — ఇపమొయటర్పిథం. Ipomoea Turpethum. Scientific (Convoluvlns Turpethum)

గుణము భావప్రకాశ.

శ్లో॥ శ్వేతాత్రివృద్రేచనీస్యా త్స్వాదురూష్ణా సమీరహృత్।
రూక్షా పిత్త జ్వర శ్లేష్మ పిత్త శోథోదరాపహా॥

తెల్లతెగడ విరేచనకారిగ, మధురముగ, వేడిగ, రూక్షముగ యుండును. మరియు, వాతమును, పిత్తమును, జ్వరమును, కఫమును, పిత్తశోథమును, ఉదరరోగమును, హరించును.

మరియు రాజవల్లభ నిఘంటు.

శ్లో॥ తస్మాత్స్వల్పాంతరగుణావిజ్ఞేయా త్రివృతాసితా।
జ్వర హృద్రోగ వాతాస్ర గుదావర్తాది రోగనుత్॥

తెల్లతెగడ యెఱ్ఱతెగడకన్నను అల్పగుణముగలది. తెల్లతెగడ- జ్వరమును, హృద్రోగమును, వాతరక్తమును, గుదావర్తాది రోగములను హరించును.

యెఱ్ఱతెగడ పేర్లు.

శ్లో॥ రక్తత్రివృద్రక్తపుష్పా కాలింగా పరిపాకినీ।
త్రివృతా నిస్సృతారుణా రక్తమూలాచ సామృతా॥

రక్తత్రివృత్, రక్తపుష్ప, కాలింగా, పరిపాకినీ, త్రివృతా, నిస్సృతా, అరుణా, రక్తమూలా, అమృతా, (సూత్రమహ్వా, వ్యాఘ్రాదినీ, కుటరణా, కాలిందీ, త్రిపురా, తామ్రపుష్పికా

మలవినాశా, మసూరి, కాకనాశికా, త్రివృతా, అరుణకాలికా, ఇవి యర్రతెగడ సంస్కృత నామములు. హిందీ—లాలునిసోతా. కన్నడము — కెంపుతిగడె. అరవము — శగప్పుశివత్తై. Scientific (Ipomaea Turpethum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రక్తాత్రివృద్రస తిక్తా కటూష్ణా రేచనీ తథా ।
గ్రాహిణీమలవిష్టంభ హారిణీ హితకారిణీ ॥

యర్రతెగడ చేదుగ, కారముగ, వేడిగ, విరేచనకారిగ, హితమైనదిగ యుండును. మరియు గ్రహణీదోషమును, మలబద్ధమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ అరుణా త్రివృతా స్వాదుః కషాయా మృదు రేచనీ ।
రూక్షా చ కటుకా చైవ పాకే తిక్తా కఫాపహా ॥

యర్రతెగడ మధురముగ, వగరుగ, మృదువిరేచనకారిగ, రూక్షముగ, కారముగ, కటు పక్వముగ, చేదుగ, కఫహరముగ యుండును.

నల్లతెగడ పేర్లు.

శ్లో॥ శ్యామా త్రివృన్మాలవికా మసూర విదలా చ సా ।
కాలార్ధచంద్ర పాలందీ సుషేణీ కాలమేషికా ॥

శ్యామాత్రివృత్, మాలవికా, మసూర, విదలా, కాలా, అర్ధచంద్రా, పాలందీ, సుషేణీ, కాలమేషికా, (కాలవల్లి, మయూర, కోశఫల, సరటా, కంటకాఖ్య, మహాశ్యామా, నలికా, నిబు కంటక, బృహన్నద, మరున్వేగ, మాతా, శ్యామా, త్రివృతా, మాలవికా, కాలా, ఇవి నల్లతెగడ సంస్కృతనామములు. హిందీ—కాలానిసోత. కన్నడము—కరితిగడె. అరవము—కరుంశివత్తై.

గుణము భావప్రకాశ.

శ్లో॥ శ్యామా త్రివృత్తతో హీనగుణా తీవ్రవిరేచనీ ।
మూర్ఛా దాహ మద భ్రాంతి కంఠోత్కర్షణకారిణీ ॥

నల్లతెగడ తెగడలన్నిటిలో హీనగుణముగలది. తీవ్రమైన విరేచనకారి. మరియు మూర్ఛను, తాపమును, మదమును, భ్రాంతిని, కంఠోత్కర్షణము కలిగించును.

వివరణము.

తెగడ లతజాతిది. ఇది తెలుపు, ఎఱుపు, నలుపురంగుల భేదములు గల పుష్పములు ఫలముల భేదముచేతను, మూడుజాతులుగా చెప్పబడుచున్నదిగాని. మూడింటికిని ఆకారము నొక రీతుగనే యుండును. వీని లత తీగె మూడు కోణములుగా యుండును. ఆకులు గుండ్రముగా అరచేతి వెడల్పుగా కొనలుగలిగి యుండును. కొన్ని వెడల్పు తక్కువగా టాకికొంత అసలరీతుగా కూడా యుండును. తీగె చాలా పెద్దదిగా పెరుగును. పుష్పములు గొట్టముగలిగి చిరిబొడ్డిపుష్పముల ఆకారముగా వానిజాతినిబట్టి తెలుపు, ఎఱుపు, నీలపురంగుల ఆకారభేదముగా యుండును. కాయలు చిరిబొడ్డికాయలు, లేక పొగడకాయల ఆకారముగా గుండ్రముగా బొంగరములాగు దిగువుగ ములికిగలిగి ఆరముగా జాతి ననుసరించి రంగులభేదమును పొందికాయ యంతయు గుల్లగానుండి బొడ్డునందు నల్లని నాలుగు బీజములుండును. వీనిలో యఱ్ఱతెగడ అత్యుత్తమమయినది. తెల్లతెగడ కూడా ఉపయోగయోగ్యమైనది. నల్లతెగడ మాత్రము ఉపయోగానర్హమయినది. నింద్యమైనది. వాడుకయందు



దీని వేరు పట్ట నుపయోగించుదురు. మాత్రప్రధానము— తెలుపు, ఎఱుపు తెగడలు మాత్రమే వాడవలయును. మొదలు నాలుగు మాసములవరకు దీనిని వ్రేళ్లు యుకుపులో తీసియుంచుట మంచిది.

నేపాళపుచెట్టు పేర్లు.

శ్లో॥ దంత్యుదుంబరపర్ణీ చ ప్రత్యక్శ్రేణీ చ దంతికా ।
శ్యేన ఘంటా ఘుణప్రియా వరాహాంగీ విశల్యకా ॥

దంతి, ఉదుంబరపర్ణీ, ప్రత్యక్శ్రేణీ, దంతికా, శ్యేనఘంటా, ఘుణప్రియా, వరాహాంగీ, విశల్యకా, (శ్యేనఘంటా, నికుంభ, విశల్యా, నికుంభాంధ, నిసంధ, శీఘ్రా, నాగస్ఫోటా, దంతినీ, ఉదుంబర ఉపచిత్రా, భద్రా, రూక్ష, రేచని, అమఘాలా, విశల్యా, మధుపుష్పా, విశోధనీ, కుంభీ, ఇవి నేపాళ సంస్కృతనామములు. హిందీ—జమాలుగోటావృక్ష. కన్నడము—దంతి, మహానక, ఇవి నేపాళ సంస్కృతనామములు. అరవము — నెర్వాలము. లాటిన్ — క్రోటన్ టిగ్లియమ్. Croton Tiglium.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ దంతీ కటూష్ణా శూలామ త్వగ్దోష శమనీ చ సా ।
అర్శో వ్రణాశ్మరీ శల్యా శోధనీ దీపనీ పరా ॥

నేపాళపుచెట్టు కారముగ, వేడిగ, జఠరదీపనకారిగ యుండును. మరియు శూలను, ఆమమును, చర్మదోషమును, మొలలను, వ్రణమును, శిలామేహమును, నివారణజేయును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ దంతీ సాష్ఠీలికాధ్మాన గుల్మోదర హరా పరా ॥

నేపాళపుచెట్టు అష్ఠీలవాతమును, కడుపుబ్బరమును, గుల్మమును, ఉదరమును హరించును, విరేచనకారి.

నేపాళ బీజముల పేర్లు.

శ్లో॥ జయపాలో దంతిబీజః సారకస్తింత్రిణీఫలం ।
రేచకశ్చ మలద్రావీ జ్ఞేయం స్యాద్విరేచనం ॥

జయపాల, దంతిబీజ, సారక, తింత్రిణీఫల, రేచక, మలద్రావీ, విరేచన, (జైపాల, నికుంభా బీజ, తింత్రిణీఫల, కుంభీబీజ, కుంభినీబీజ, ఘంటాబీజ, ఘంటికినీబీజ, శోధనీబీజ, చక్రదంతినీబీజ, బీజరేచక, ఇవి నేపాలబీజముల సంస్కృతనామములు. హిందీ—జమాలుగోటా. కన్నడము—జేపాల, ఆంగ్లము—క్రోటన్ సీడ్సు. Crotoa Seeds.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జైపాలః కటురుష్ణశ్చ క్రిమిహారీ విరేచనః ।
దీపనః కఫవాతఘ్నో జఠరామయశోధనః ॥

నేపాళబీజములు కారముగ, వేడిగ, క్రిమిహరముగ, విరేచనకారిగ, జఠరదీపనకారిగ యుండును, మరియు కఫమును, వాతమును, జఠరరోగమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ జయపాలో గురు స్స్నిగ్ధో రేచీ పిత్త కఫాపహః ॥

నేపాలబీజములు గురుకరముగ, స్నిగ్ధముగ, విరేచనకారిగ యుండును. మరియు పిత్తమును, కఫమును హరించును.

మరియు రాజవల్లభ నిఘంటు.

శ్లో॥ సారకం కఫనుత్స్నేదీ తీక్ష్ణముష్ణం విరేచనం॥

నేపాళబీజములు కఫహరములుగ, క్లేదకరముగ, తీక్ష్ణముగ, వేడిగ, విరేచనకారిగ యుండును.

శుద్ధి రసచంద్రిక.

శ్లో॥ నిస్తుషం జయపాలంచ ద్విధాకృత్వా విచక్షణః। యేన ద్విజస్య మధ్యస్థ
తుపత్ర వల్లరి వర్జయేత్॥ అష్టమాంశేన చూర్ణేన టంకణస్య తుమేల
యేత్। శేషయంత్రేణ తద్భావ్యం పాచ్యం దుగ్ధేన సంప్లుతం॥ త్రివారం
శుద్ధిమాయాతి జయపాలోఽమృతోపమమ్॥

పైపొట్టును తీసివేసిన బీజములను రెండు చెక్కలుగా విడదీసి ఆ బీజమధ్యమందు ఉన్న నాలుకను తీసివైచిన పప్పులో ఎనిమిదవ వంతు వెలిగారపు చూర్ణమును కలిపి శేషయంత్రమందు పాలు పోసి మూడు దినములు వండిన శుద్ధియై అమృతములో సమానముగా యుండును.

మరియు బసవరాజీయము.

శ్లో॥ నిస్త్వచం చైవ నేపాళం కుమారీ రసజేనచ। గుడూచీ కేన గోక్షీరైర్గోమూత్రే
శేన పృథక్పృథక్॥ పాచితం శుద్ధిమాప్నోతి వైద్య శాస్త్ర వినిశ్చితః॥

పైపొట్టును మధ్యనుండు చిగురుపత్రములను తీసివైచిన నేపాళపు పప్పును, కలబందరసము చేతను, తిప్పతీగెరసము చేతను, ఆవు పాలచేతను, వేరువేరుగా యుడికించి అనంతరం కుప్పె గోమూత్రమునను నీటికోవయించిన శుద్ధియగును.

మరియు ఆత్రేయసంహిత.

శ్లో॥ నిస్త్వంగోమయ తోయే వా దుగ్ధేవా జయపాలకం।
ఖర్పరే మృదు భృష్టాంతర్నిఃస్నేహం శుద్ధి మృచ్ఛతి॥

పైపొట్టును చిగురుపత్రములను తొలగించిన నేపాళపు పప్పును పేడరసములో వేసిగాని పాలలో వేసిగాని వానించి అనంతరము ఆపప్పులోని చమురు పోవునట్లు పెంకులో వేసి వేయించిన శుద్ధియగును.

అశుద్ధబీజములు రాజవల్లభ నిఘంటు.

శ్లో॥ సవిషం విషమిత్యాహుర్జైపాలో విషముద్యతే।
శోధితశ్చ విరేకేషు చమత్కృతి కరః పరః॥

రెయ్యాది విష మోహాది విషము కాదు అశుద్ధ నేపాళ బీజములు విషమని చెప్పబడినవి వానిని శుద్ధిచేసి యుపయోగించిన విశేష చమత్కారముగా విరేచనములను గలిగించును.

తైలగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ తైలం నికుంభబీజస్య మత్యుగ్రం రేచనం పరం। అనాహ ముదరం
హంతి సన్న్యాసంచ శిరోగదం॥ ధను స్తంభం జ్వరోన్మాదం గదమేకాంగ
సంజ్ఞకం। ఆమవాతం దశోథంచ మర్దనాత్కాస నాశనం॥

నేపాళబీజముల తైలము అతి ఉగ్రముగ, విరేచనమున కుత్తమమైనదిగ యుండును. మరియు ఆనాహమును, ఉదరరోగమును, సన్న్యాసరోగమును, శిరోరోగమును, ధనుర్వాతమును, జ్వరమును ఉన్మాదమును, ఏకాంగవాతమును, ఆమవాతమును, వాపును, దగ్గును, మర్దనచేయుటవలన నాశము చేయును.



లక్షణము.

నేపాళము కుంపటిచెట్టు ఆకులువుండముగా పేడిఆకులఆకారముగా యుండును, పుష్పములు, ఇప్పపుష్పముల ఆకారముగా యుండును. కరగుత్తికి మూడు కాయలుకాచును. ఈ కాయలలో నున్న బీజములనే నేపాళము లనిపెదరు, వీనిని విరేచనౌషధములకు క్రమమైన శుద్ధులు చేసి యుపయోగింతురు. చెట్టువాడవలన్ని తరుచక్క సుపయోగింతురు. ఇది బీజప్రధానమైనది. శుద్ధబీజము మాత్ర వియ్యపు గింజ ప్రమాణము. దీనిదుష్ప్రనాశకము నెయ్యి, పాలు, మజ్జిగ.

పెద్దనేపాళపు చెట్టుపేర్లు.

శ్లో॥ బృహద్దంతీ గుచ్ఛఫలా చిత్రా ఏరండ పత్రికా।
విషభద్రా భద్రదంతీ జ్యోతిష్కాచ జయావహా॥

బృహద్దంతి, గుచ్ఛఫలా, చిత్రా, ఏరండపత్రికా, విషభద్రా, భద్రదంతీ, జ్యోతిష్కా, జయావహా, (ఏరండఫలా, ద్రవంతీ, శాంబరీ, ప్రత్యక్శ్రేణీ, అర్కపర్ణీ, చిత్రోపచిత్రా, నికుంభీ, ప్రత్యక్శ్రేణి, భద్రాణ్యా, తిక్తైరండ, తరణీ, ఏరండచిత్రా, ఏరండపత్రి), ఇవి పెద్దనేపాళపుచెట్టు సంస్కృతనామములు. హిందీ—బడీదంతీ. కన్నడము—ఏరండనేదంతి. అరవము—నాగదంబ.
Scien Fific (Bali- ospermum montanum).

గుణము సాలిగ్రామ నిఘంటు.

శ్లో॥ బృహద్దంతీ కటూష్ణాచ జఠరామయశోధినీ।
అర్శో వ్రణాశ్మరీ శూల త్వగ్దోష శమనీ చసా॥

పెద్దనేపాళపుచెట్టు కారముగ, వేడిగ యుండును, మరియు జఠరరోగములను, మొలలను, వ్రణమును, శిలామేహమును, శూలను, చర్మదోషమును శమింపజేయును.

బీజముల గుణము.

శ్లో॥ తిక్తైరండస్య బీజంతు రసపాకే గురుర్మధు।
స్నిగ్ధంచ రేచకం వృష్యం బృంహణంచ బలప్రదం॥
కఫపిత్త ప్రదంచైవ వామకం వాతదాహకృత్॥

పెద్ద నేపాళ బీజములు రుచియందు, పక్వమందు, గురుకరమును, మధురమును గలవిగ, స్నిగ్ధముగ, విరేచనకారిగ, ధాతువృద్ధిగ, పుష్టికరముగ, బలప్రదముగ, కఫపిత్త ప్రదముగ, వాంతికారిగ, వాతకరముగ, తాపజనకముగ యుండును.

సీమనేపాళము పేర్లు.

శ్లో॥ అన్యాదంతీ కేశరుహా విషభద్రా జయావహా।
అవర్తకీ వరాంగీచ జయాహ్వా భద్రదంతికా॥

అన్యదంతి, కేశరుహా, విషభద్రా, జయావహా, అవర్తకీ, వరాంగీ, జయాహ్వా, భద్రదంతికా. (ద్వీపకృద్రా, జ్వరాంగీ), ఇవి సీమనేపాళపుచెట్టు సంస్కృతనామములు. Scinfific (Croten poeyandrum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అన్యాదంతీ కటూష్ణాచ రేచనీ క్రిమిహారిణీ।
శూలకుష్ఠామదోషఘ్నీ తుందామయ వినాశనీ॥

సీమనేపాళము కారముగ, వేడిగ, విరేచనకారిగ యుండును మరియు క్రిమిరోగమును, శూలను, వస్థను, ఆమమును, జ్వరరోగములను నశింపజేయును.

బీజముల గుణము భావప్రకాశ.

శ్లో॥ క్షుద్రదంతీఫలంతుస్యా న్మధురం రసపాకయోః।
శీతలం సృష్ట విణ్మూత్రం గరశోధ కఫాపహం॥

సీమనేపాళబీజములు మధురముగ, మధురపక్వముగ, శీతలముగ, మలమూత్రములను వెడలుచునవిగ, విషసంబంధమగు వాపును, కఫమును హరించునవిగ యుండును.

వివరణము.

పెద్దనేపాళము మధ్యమాకార వృక్షము. దీని ప్రమాణము సుమారు రాట యుండును. ఆకొమ్మను గాటు పెట్టినను, ఆకు కాడలు త్రుంచినను, లేత కొమ్మలు త్రుంచినను, స్రావ వచ్చును. ఆస్రావలో నీళ్ళ తాటి యేసచేత వయబడిన సన్ననియుంగరముడిని మించి యూడిన, చిన్నవి తెల్ల బుద్బుదములు వెడలును. ఆకులు ఆముదపు ఆకులవలె చీల్లులుగలిగి ఆముదపుఆకులకన్న చిన్నవిగా పచ్చగా యుండును. పుష్పములు గుత్తులుగా పూచి, గుత్తులుగా ఆముదపుకాయల ఆకారమునందు కాయలు కాచునుగాని, ఆముదపుకాయలవలె మృదువగు ముండ్లుండక నునుపుగా రేఖలుగల యుండును. బీజములు ఆముదపు బీజములవలె యుండును. ఇది సర్వత్రాయుండును. ఉపయోగమందు వేరు చెక్క మాత్రము. బీజములయందు దుర్గుణములు గలవుగాన రుజ్జము, బీజము ఉపయోగించవలసినప్పుడు వైపాలు బీజములనే యుపయోగించవలెను.

సీమ నేపాళము విశేష గొప్పదిగా పెరుగదు. దీనిలో తెలుపు, యెరుపు రంగుల ఆకు కొమ్మలు మొదలగు భేదముచే రెండు విధములుగా యుండును. దీని లేత కొమ్మలయందు, లేత ఆకుయందు జిగురుగల నూగు యుండును. ఆకులు, కాయలు మొదలగు వాని ఆకారము పెద్ద నేపాళమువలెనే యుండును. ఇది సర్వత్రా విశేషముగా యుండును.

యెర్రిపుచ్చ పేర్లు.

శ్లో॥ ఇంద్రవారుణ్య థేంద్రాణీహ్వా వృషభాక్షీ గవాదనీ।
ఇంద్రవారః క్షుద్రఫలా విశాలైంద్రీ వృషాదనీ॥

ఇంద్రవారుణి, ఇంద్రాణీహ్వా, వృషభాక్షీ, గవాదనీ, ఇంద్రవారు, క్షుద్రఫల, విశాల, ఐంద్రీ, వృషాదనీ, (ఇంద్రవారుణికా, చిత్రా, గజచిర్భిటా, మృగేర్వారు, క్షుద్రసహా, చిత్రఫలా, గవాక్షీ, ఘరా, మృగాదనీ, విటంగోకి, ఇంద్రా, అరుణా, ఇంద్రచిర్భిటీ, సూర్యా, విషఘ్నీ, గణకర్ణికా, మాతా, సుకర్ణికా, తారకా, పీతపుష్పా, ఇంద్రవల్లరీ, హేమపుష్పా, వారుణీ, బాలకప్రియ, రక్తైర్వారు, విషలతా, చక్రవల్లీ, విషాపహా, అమృతా, విషవల్లీ, చిత్రవల్లీ, బహుఫలా, కపిలాక్షీ, మృగాక్షిణ, మృగేక్షా, ఇంద్రవారా, విటంకోటి, వీరా, కనకా, ఇవి యెర్రిపుచ్చ సంస్కృతనామములు. హింది — ఇంద్రాయణ. కన్నడము — మెక్కె. అరవము — శిరుముట్టి. ఆంగ్లము — కొలోసింథ. Colocynth - Scientific (Cucumis Colocynthis).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఇంద్రవారుణికా తిక్తా కటుశ్శీతాచ రేచనీ।
గుల్మ పిత్తోదర శ్లేష్మ క్రిమి కుష్ఠ జ్వరాపహా॥



యెర్రిపుచ్చ చేదుగ, కారముగ, శీతలముగ, విరేచనకారిగ, యుండును. మరియు గుల్మమును, పిత్తమును, ఉదరమును, కఫమును, క్రిమిదోషమును, కుష్ఠును, జ్వరమును హరించును.

మరియు సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ ఇంద్రవారుణికా తిక్తా రేచనీ కటుకా తథా। క్రిమి కుష్ఠ వ్రణాదుష్టాన్ హంతి సర్వోదరాణిచ॥ శ్వాస కాస గ్రంధి మేహ మూఢగర్భక కామిలాః। ప్లీహానాం శుష్కగర్భంచ గళగండం విషం తథా॥ అనాహ వాత మపచీమామం విద్రధికం తథా। సర్వగుల్మాని పాండుంచ నాశయేదితి కీర్తితా॥

యెర్రిపుచ్చ అధికవేడిగ, కారముగ యుండును. మరియు క్రిమిరోగమును, కుష్ఠును, దుష్టవ్రణమును, సమస్తమయిన ఉదరవ్యాధులను, శ్వాసను, దగ్గును, గ్రంధిని, ప్రమేహమును, మూఢగర్భమును, కామిలారోగమును, ప్లీహరోగమును, శుష్కగర్భమును, గళగండను, విషవికారమును, కడుపుబ్బగమును, వాతమును, అపచియను వ్రణమును, ఆమమును, విద్రధిని, సమస్త గుల్మములను పాండురోగమును, నాశముచేయును.

పెద్ద యెర్రిపుచ్చ పేర్లు.

శ్లో॥ మహేంద్రవారుణీ రమ్యా చిత్రవల్లీ మహాఫలా।
సామహేంద్రీ చిత్రఫలా త్రపుసీ త్రపుసాచసా॥

మహేంద్రవారుణి, రమ్యా, చిత్రవల్లీ, మహాఫలా, మహేంద్రీ, చిత్రఫలా, త్రపుసీ, త్రపుసా, (కాయా, విశాలా, ఆత్మరక్షా, దంతనీ, చిత్రవల్లీ, దీర్ఘవల్లీ, బృహత్ఫలా, బృహద్వారుణీ, సౌమ్యా, మృగాక్షీ, మృగేర్వారు, మృగాదనీ, హస్తిదంతి, నాగదంతి, వారుణీ, గజచిర్భిటా, సంభకా, మధుసంభూత, చిత్రాదేవా, కటురసా, కపిలాక్షీ, సంఘసీ, ఉదరప్రియా, చిత్రలా, దేవీ, గజచిర్భిరా, ఇవి పెద్ద యెర్రిపుచ్చ సంస్కృతనామములు. హిందీ — బడీ ఇంద్రాయణ. కన్నడము — హిరియమెక్కె. అరవము — పెరియతుముట్టి. ల్యాటిన్ — ట్రికోసాంథిస్ప్లామటా. Trichosanthes Plamata - Scientific (Catralus Colocynthis).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మహేంద్ర వారుణీజ్ఞేయా పూర్వోక్త గుణభాగినీ।
రసే వీర్యే విపాకేచ కించిదోషా గుణాధికా॥

పెద్ద యెర్రిపుచ్చ చిన్న యెర్రిపుచ్చ గుణములుగలదై యుండి రస, వీర్య, విపాకములయందు స్వల్పదోషముండి, గుణమందు అధికముగా యుండును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ అన్యేంద్రవారుణీ కఫ రుజంచ ప్లీహదం తథా।
నాశయే దితిసంప్రోక్తా గుణాఢ్యా న్యేను పూర్వవత్॥
రసేవీర్యేచ పాకేచాధికా ప్రోక్తా గుణాదియం॥

పెద్ద యెర్రిపుచ్చ కఫవ్యాధులను, ప్లీహశూలిని, నశింపజేయును. మరియు రస, వీర్య, విపాకములయందు విశేషగుణముగలదై యుండుటయేగాక, చిన్న యెర్రిపుచ్చ గుణములన్నియుగలిగి యుండును.

రెండింటి గుణము భావప్రకాశ.

శ్లో॥ గవాదినీద్వయం తిక్తం పాకే కటునరం లఘు। వీర్యోష్ణా కామలా పిత్త కఫ ప్లీహోదరాపహం॥ శ్వాసకాసాపహం కుష్ఠ గుల్మగ్రంధివ్రణప్రణుత్ ప్రమేహ మూఢగర్భాను గండామయ విషాపహం॥

చిన్న పెద్ద మెట్రిపువ్వులు రెండును చేదుగ, కటువిపక్వముగ, విరేచనకారిగ, శీతో ష్ణవీర్యముగ, యుండును. మరియు కామెర్లను, పిత్తమును, కఫమును, ప్లీహను, ఉదరము శ్వాసను, దగ్గును, కుష్ఠును, గుల్మమును, గ్రంధిని, వ్రణమును, ప్రమేహమును, మూఢగర్భమును, ... మును, గండమాలరోగమును హరించును.

వివరణము.

మెట్రపువ్వు లతజాతిది. దీని తీగ విశేషముగా వ్యాపించును. ఆకులు మంచిపువ్వు వలె చిల్లులుగలిగి యుండును. పచ్చని పువ్వులు పూయును. కాయలు చిన్న పెద్ద భేదముల... కలిగియేగాని వేరు భేదములేదు. ఇవి యిసుకభూములయందు చవిటిభూములయందు చెరువుల... బడి భూములయందు విశేషముగా యుత్పన్నమగును. కాయలు చారలుగలిగి సామాన్య పెలకాయ... యుండును. కాయను నిండుగా బీజములుండును. ఈ కాయలను పగులగొట్టి ఉప్పులో ఊరవేసి ... అంగడులయందు విక్రయింతురు. ఈ కాయ విశేష విరేచనకారి. ఇవి ఫలప్రధానమైనవి. ... యందు దీని వేరునుకూడా సమయోచితముగా యుపయోగింతురు. కాయ మాత్ర అరరతులు ... రెండు మాషములవరకు. ఇవి సర్వత్రాయుండును. దీనికి పాపర యనికూడా నామాంతరముగలదు.

సునాముఖి పేర్లు.

శ్లో॥ స్వర్ణపత్రీచ కల్యాణీ హేమ పత్రీచ రేచనీ॥

స్వర్ణపత్రీ, కల్యాణీ, హేమపత్రీ, రేచని, (స్వర్ణినీ, మలహారిణీ, స్వర్ణపత్రిక, స్వర్ణ ముఖి, హేమపత్రికా, రేచకా, విట్సంజ్ఞా, ఇవి సునాముఖి సంస్కృతనామములు. హిందీ — సనాయ. Scientific (Cassia Clonata).

గుణము ఆత్రేయ సంహిత.

శ్లో॥ విట్సంజ్ఞావహ్నిమాంద్యంచ యకృదాద్యుదరం తథా।
ప్లీహోదరం బద్ధగుద మజీర్ణాం విషమజ్వరం॥
కామలాం పాండురోగంచ కల్యాణీ ఉపయేధ్రువం॥

సునాముఖి, మలబద్ధమును, అగ్నిమాంద్యమును, యకృత్ దోషమును, ఉదరరోగమును, ప్లీహోదరమును, బద్ధగుదమును, అజీర్ణమును, విషమజ్వరమును, కామెర్లను, పాండురోగమును, హరించును.

వివరణము.

సునాముఖి కుపజాతి చెట్టు. దీని ఆకులు తంగేడు ఆకులకన్న కొంచము తక్కువ వెడ ల్పుగ, రెండు రెట్టింపులు పొడవుగ, ఆవ చివర ఆకారముగా కొనగలిగి యుండును. పువ్వులు పచ్చ గాయుండును. కాయలు రెండు అంగుళములపొడవుగ, తంగేడుకాయలవలె బద్దగా, అతి పలచనగా తంగేడు కాయలకన్న వెడల్పుతక్కువగా యుండును. బీజము "ద" యను అక్షర ఆకారముగాయుండి వెంటట ముళ్ళకిలాగు బొడ్డు యుండును. ఇది పత్రప్రధానవృక్షము. ఈ ఆకును నీటిలో వేసి కషాయ ముకాచి పుచ్చుకొనినను, చూర్ణముజేసి పుచ్చుకొనినను, ...



మాత్ర రెండు మాషములు. ఇది కావలి తాలూకాలో విశేషముగా గలదు. బీజములు మొదలుగువానిని బట్టి నేల తంగేడు ఈ జాతికి సంబంధించినదిగా యెంచవలెను.

కట్లవిత్తనముల పేర్లు.

శ్లో॥ కృష్ణబీజం శ్యామబీజం స్మృతం శ్యామల బీజకం॥

కృష్ణబీజ, శ్యామబీజ, శ్యామలబీజక, (కృష్ణబీజక, శ్యామబీజక, శ్యామలబీజ, ఇవి కట్ల విత్తుల సంస్కృతనామములు. హిందీ — కాలాదానా.

గుణము నిఘంటు రత్నాకరము.

శ్లో॥ కృష్ణబీజం సరం స్నిగ్ధం శోథోదరహరంపరం।
జ్వర విష్టంభహారీచ మస్తకామయ నాశనం॥
ఉదావర్తే కఫేనాహే ప్రయోజ్యం బుద్ధిమత్తరైః॥

కట్లవిత్తనములు, విరేచనకారిగ, స్నిగ్ధముగ, యుండును. మరియు వంజను, ఉదరవ్యాధిని, జ్వరమును, మలబద్ధమును, శిరోరోగములను, ఉదావర్తమును, కఫమును, కడుపుబ్బరమును, తెలివి గలవార లుపయోగించిన నివర్తిజేయును.

వివరణము॥

కట్లవిత్తనములు లతజాతివి. ఈ లత చేలకంచెలమీదను, చేలలోను సర్వత్రా విశేషము గా యుండును. దీనికి వకతొడిమెప మూడు కొనలుగల ఆకులుండును. గుత్తులుగా చిన్నపూలు పూ యును. దీని కాయయందలి బీజములు నలుపుగాయుండును. ఈ గింజలు నేపాళ బీజములంత తీక్ష్ణము గాక మృదువిరేచనముచేయును. ఈ విత్తనములు అంగడులయందు విశేషముగా విక్రయింతురు. ఇది "బీజ" ప్రధానము. మాత్ర రెండు మాషములు.

నేలతంగేడు పేర్లు.

శ్లో॥ మార్కండికా భూమివల్లీ మార్కండీ మృదురేచనీ॥
జాలతికా పీతపుష్పీ భూవల్లీచ మహౌషధీ॥

మార్కండికా, భూమివల్లీ, మార్కండీ, మృదురేచనీ, జాలతికా, పీతపుష్పీ, భూవల్లీ, మహౌషధీ, (శీతపుష్పా, భూమిచరీ, ఇవి నేలతంగేడు సంస్కృతనామములు. హిందీ — భూయీ ఖఖసా. కన్నడము — తలాడవల్లీ. ఆంగ్లము — అలెగ్ఝండ్రియన్ సేనా. Alexandrian Sena.

గుణము భావప్రకాశ.

శ్లో॥ మార్కండికా కుష్ఠహరీ ఊర్ధ్వాధః కాయశోధినీ।
విషదుర్గంధ కాసఘ్నీ గుల్మోదర వినాశినీ॥

నేలతంగేడు కుష్ఠహరముగ, శరీర పైభాగమును, దిగువభాగమును కూడా శుద్ధిపరచునదిగ, యుండును. మరియు విషవికారమును, దుర్గంధమును, దగ్గును, గుల్మమును, ఉదరరోగమును నాశము చేయును.

దాళివక గుణము అర్కప్రకాశ.

శ్లో॥ మార్కండికాలయా దుర్గంధ విషగుల్మో దరాపహాః॥

నేలతంగేడు దాళికము దుర్గంధమును, విషదోషమును, గుల్మమును, ఉదరమును హరించును.

### వివరణము.

తెల్లతంగేడు లకనలె భూమిమీద వ్యాపించును. ఆకులు తంగేడుఆకులకన్న పెద్దవిగా యుండును. పుష్పములు తంగేడుపుష్పములవలెనే పచ్చగా యుండును. కాయలు పలచనగా బద్దలకాండము వంకరగలిగి అంగుళమున్నర పొడవు, ముప్పాతిక అంగుళం వెడల్పుగ ముడతలుగలిగి యుండును. "ప" యను అక్షరమువలె బీజములుండును. దీని సర్వాంగములు మృదువిరేచనములను గలిగించును. ఇది పల్లెభూములలో సర్వత్రాయుండును. వాడుకయందు వేరు, ఆకు యుపయోగింతురు. మాత్ర ఓక మాసము. బీజములు మెదురుగవానిని బట్టి మధుమేహమునకు దీనికి సంబంధమున్నదని చెప్పవచ్చును.

### తంగేడుచెట్టు పేర్లు.

శ్లో॥ ఆవర్తకీ బుషభశ్రేణీ గోశ్రేణీ తలపోటకః।
గోరేఖకః చారిపుష్పా చారటీ హేమపుష్పికా॥

ఆవర్తకీ, బుషభశ్రేణీ, గోశ్రేణీ, తలపోటక, గోరేఖక, చారిపుష్పా, చారటీ, హేమపుష్పికా, (అహులీ, విడా, చారుపుష్పా, హేమపుష్ప, తలపోట, గోరేఖ, ఇవి తంగేడుచెట్టు సంస్కృతనామములు. హిందీ — తరవడ్. కన్నడము — ఆవరికె.

### గుణము గుణపాఠము.

శ్లో॥ ఆహులీ కషాయ శీతా చక్షుష్యా పిత్తదాహనుత్।
ముఖరుక్కృష్ణ జంతూనాం నాశినీచాతి సారహా॥
శోథం శూలం వ్రణం జ్వరితం నాశయేదితి కీర్తితా॥

తంగేడు వగరుగ, శీతలముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు పిత్తమును, దాహమును, ముఖరోగమును, దప్పిను, జంతువులను, అతిసారమును, వాపును, శూలను, వ్రణమును, జ్వరమును, నాశముచేయును.

### యర్రతంగేడు గుణము గుణపాఠము.

శ్లో॥ రక్తాహులీతు తువరా శీతామ్లా తిక్తకాసహా। భేదినీ గుల్మశోథాతిసార పిత్త విషాపహా॥ త్రిదోష కుష్ఠజ్వరహా శ్వాసా నాహక్రిమీహరా। రక్తరోగం తృషాం దాహ ముదరంచ వినాశయేత్॥ పుష్పంచాస్యా కాంతికరం మేహనాశకరం మతం। బాలమచ్చాఫలం రుచ్యం దుర్జరం తువరం మతం॥ హంతి క్రిమితృషామేహ నేత్రరుఙ్నాశనం మతం। ఫలబీజంతు రక్తాతిసారఘ్నంచ విషాపహం॥ మధుమేహహరం ప్రోక్తం మూలముష్ణం మధుస్మృతం। శుక్రక్షయం రక్తపిత్తం శ్వాసం మేహంచ నాశయేత్॥

యర్రతంగేడు వగరుగ, శీతలముగ, పులుపుగ, చేదుగ, విరేచనకారిగ, మలభేదినిగా, యుండును. గుల్మమును, వంజును, అతిసారమును, పిత్తమును, విషదోషమును, త్రిదోషములను కుష్ఠును జ్వరమును, శ్వాసను, కడుపుబ్బరమును, క్రిమిదోషమును, రక్తదోషమును, పిపాసను, తాపమును, ఉదరరోగమును నశింపజేయును.

యర్రతంగేడు పుష్పము, శరీరకాంతికారిగ, ప్రమేహనాశకముగ యుండును.

యర్రతంగేడు లేతకాయ రుచికరముగ, కఠినముగ జీర్ణమగునదిగ, వగరుగ, యుండును. మరియు హంతిని, క్రిమిదోషమును, పిపాసను, ప్రమేహమును, నేత్రరోగములను, నాశముచేయును.



యర్రతంగేడు బీజములు రక్తాతిసారమును, విషదోషమును, మధుమేహమును హరించును.

యర్రతంగేడువేరు వేడిగ, మధురముగ, యుండును. మరియు శుక్లక్షయమును, రక్తపిత్తమును, శ్వాసను, ప్రమేహమును, నశింపజేయును.

### వివరణము.

తంగేడు గుబురుజాతిచెట్టు. దీని ఆకులు చింతఆకులకన్న పెద్దవిగా రెమ్మలకు రెండు ప్రక్కలను యుండును. ఈ చెట్టు సర్వాంగములు స్వల్పవగరుగ యుండును. పచ్చని పూలుపూచి బద్దగా పలచగా బద్దగానుండు నాలుగు మూడంగుళముల పొడవైనకాయలు కాచును. ఆకాయలలో బద్దగానుండు గుండ్రని బీజములుండును. దీనిలో యర్రనిపూలు పూయునది నల్పముగా దొరకును. దీనిచెక్కచే తోళ్ళను ఊనుటకు వెలకొద్దినూపాయలవఱకుని యుపయోగింతురు. ఇది సర్వత్రా విశేషముగా యుండును. పైనవ్రాసిన యర్రతంగేడు రసగుణాదులు విచారణీయములు.

### ముత్తువపులగపుచెట్టు పేర్లు.

శ్లో॥ బలావాట్యా ఓదనికా వాట్యాలీఖర యష్టికా।
భద్రౌదనీ వాట్యపుష్పీ విలలా నలినీచసా॥

బలా, వాట్యా, ఓదనికా, వాట్యాలీ, ఖరయష్టికా, భద్రౌదనీ, వాట్యపుష్పీ, విలలా, నలినీ, (వాట్యాలక, వాట్యోదరాహ్వయ, శీతపాకీ, సమంగా, సమాంసా, వాట్యాలికా, సమాంశా, ఓదనీ, భద్రా, భద్రౌదనీ, ఖరకాష్టిక, కల్యాణినీ, భద్రబలా, మోటాపాటి, బలాఢ్యా, వాటీ, నిలయా, వాటికా, ఓదనాహ్వా, వాతఘ్నీ, కనకా, రక్తతండులా, క్ష్మారా, ప్రహాశా, వారిగా, ఫణి సింహికా, జయంతి, కఠోరయష్టికా, ఇవి ముత్తువపులగపుచెట్టు సంస్కృతనామములు. హిందీ—ఖిరైటీ, బిరియారా, బీజబంద కన్నడము—వెస్టెగరగ. ఆంగ్లము—హారన్ బీమ్‌లీవుడ్ సీడా.

Horu beam leaved Sida – Scientific (Sida Cordifolia)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ బలాతి తిక్తా మధురా పిత్తాతిసార నాశినీ।
బలవీర్యప్రదా పుష్టి కఫరోగ విశోధనీ॥

ముత్తువపులగము చేదుగ, మధురముగ, పిత్తహరముగ, అతిసారనాశకముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, పుష్టికరముగ, కఫరోగశోధనముగ యుండును.

### మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ స్నిగ్ధారుచ్యా బలావృష్యా గ్రాహిణీ వాతపిత్తజిత్॥

ముత్తువపులగము స్నిగ్ధముగ, రుచికరముగ, ధాతువృద్ధిగ, మలబద్ధకరముగ, వాతమును, పిత్తమును హరించునదిగ యుండును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ బలామూలత్వచా చూర్ణం పీతం సక్షీరశర్కరం।
మూత్రాతిసారం హరతి దృష్టమేతన్న సంశయః॥

ముత్తువపులగపుచెట్టు వేరుచెక్క చూర్ణమును, పాలు, శర్కరచేర్చి పుచ్చుకొనిన, మూత్రాతిసారవ్యాధిని తప్పక హరించును, సంశయములేదు.

బీజములగుణము వైద్యనిఘంటు.

శ్లో॥ బలాఫలం స్వాదుపాకే కషాయం మధురం రసే।
హిమవీర్యం గురుగుణం స్తంభనం లేఖనం భృశం॥
విబంధాధ్మాన పవనకారీ పిత్త కఫాస్రనుత్॥

ముత్తువపులగపు బీజములు మధురపాక్వముగ, వగరుగ, మధురముగ, శీతవీర్యముగ, గురుత్వముగ, స్తంభనకారిగ, అధిక లేఖనముగ, మలబద్ధకరముగ, కడుపుబ్బరముగ, వాతకారకముగ, యుండును. మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును హరించును.

దాళివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ బలార్కః గ్రాహివాతాస్ర పిత్తాస్రక్షతనాశనః॥

ముత్తువపులగ దాళికము మలబద్ధకరమయినది. మరియు వాతరక్తమును, పిత్తమును, రక్తదోషమును, క్షతక్షయమును నాశముచేయును.

వివరణము.

ముత్తువపులగపుచెట్టు పరానుగోగుజాతిలోని తుపజాతిచెట్టు. ఇది గజమునెత్తువరకు పెరుగును. దీని ఆకులు తులసి ఆకులకన్న పొడవు తక్కువగ యుండి, తులసిఆకులనుపోలి, తులసి ఆకుకన్న కురుపగా యుండును. ఇది పసుపుపచ్చని బీళ్ళవంటి చిన్నని పూలు ఆకు కణుపులయొద్ద బయలువెడలి పూయును. కాయలు గుండ్రముగా, చిన్నవిగా పైన లేత చుట్టుకొని కొనగలిగి యుండును. కాయలో సన్నని బీజములు చాలా యుండును. ఈ చెట్టు కొమ్మలు మెందలగునవి బలముగాయుండి లాగి తెంచుటకు సులభముగారావు. ఇది అన్నిప్రదేశములయందు విశేషముగా యుండును. ఉపయోగమందు దీని వేరుచక్కను, బీజములను వాడెదరు. మాత్ర ఒకమాషము. బీజములను బీజబంధమను పేరుతో యూనాని వైద్యులు వీర్యవృద్ధి కుపయోగింతురు.

పెద్ద ముత్తువపులగపుచెట్టు పేర్లు. (సహదేవి)

శ్లో॥ మహాబలా వర్షపుష్పీ సారిణీచ మృగాదనీ।
సహదేవా దేవసహా పీతపుష్పీ బృహద్బలా॥

మహాబలా, వర్షపుష్పీ, సారిణీ, మృగాదనీ, సహదేవా, దేవసహా, పీతపుష్పీ, బృహద్బలా, (వాట్యాలిక, శ్వేతబలా, పీతపుష్పా, కరంభరా, శేశరుహా, కేసరికా, కేశవర్ధినీ, ప్రసాదినీ, దేవబలా, దేవాహ్వా, గంధవల్లరీ, మృగా, మృగరసా, వాధ్యా, వాట్యాయినీ, బృహద్గలా, గంధవల్లీ, మహాగంధా, మంగలార్ధప్రసాదినీ. ఇవి పెద్ద ముత్తువపులగపుచెట్టు సంస్కృతనామములు. ఇదియే సహదేవి. హిందీ—సహదేయీ. కన్నడము—వెల్లెదుర్వ్రవె. అరవము—సెవిట్టి. ల్యాటిన్—**Sida Polyandra.**

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మహాబలాతు హృద్రోగ వాతార్శః శోఫనాశనీ।
శుక్రవృద్ధికరీ బల్యా విషమజ్వరహారిణీ॥

పెద్ద ముత్తువపులగము హృద్రోగమును, మొలలను, సంజును నశింపజేయును. శుక్లవృద్ధికరమయినది. బలకారి. విషమజ్వరహరమయినది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ హారే న్మహాబలా కృచ్ఛ్రం భవేద్వాతానులోమనీ॥



పెద్ద ముత్తువపులగము మూత్రకృచ్ఛ్రము హరించును. వాతము ననులోమము చేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మహాబలాతు మధురా ధాతువృద్ధికరీమతా। బల్యావృష్యా త్రిదోషఘ్నీ
జ్వర హృద్రోగ దాహానుత్॥ వాతార్శః శోఫ విషమజ్వరాన్మేహగణం
తథా। బహుమూత్రం నాశయతీ త్యేవమాచార్య భాషితం॥

పెద్ద ముత్తువపులగము మధురముగ, ధాతువృద్ధిగ, బలకరముగ, శుక్లజనకముగ యుండును. మరియు త్రిదోషములను, జ్వరమును, హృద్రోగమును, తాపమును, వాతమును, మొలలను, సంజును, విషమజ్వరమును, సమస్త ప్రమేహములను, అతిమూత్రమును, నాశముచేయును.

బలాద్వయగుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ మహాబలా బలాస్నిగ్ధా స్వాదువృష్యా త్రిదోషజిత్।
రక్తపిత్తమయాన్ హంతి తేజోవర్ధన ఇత్యపి॥

పెద్ద ముత్తువపులగము, ముత్తువపులగము రెండును స్నిగ్ధముగ, మధురముగ, ధాతువృద్ధిగ, తేజస్సును వృద్ధిపరచునవిగ యుండును. మరియు త్రిదోషములను, రక్తపిత్తమును హరించును.

వివరణము.

పెద్ద ముత్తువపులగపుచెట్టు (సహదేవి) పరానుగోగుజాతి తుపజాతిది ఇది నాలుగు అడుగుల యెత్తువరకు పెరుగును. ఆకులు గుండ్రముగా కొనగలిగి సన్నని నూగుకలిగియుండును. పసుపుపచ్చనిపూలు పూయును. కాయలు ఆకుకణుపులయొద్ద కాడలను గుండ్రముగాకొన గలిగియుండి యెండి పగిలి అయిదు గింజలు వెలుపడెలును. గింజల చివరను సన్నని రెండు ముండ్లుండి బట్టలను చుట్టుకొనును. దీని సమూలమును నలియగొట్టి తాపజ్వరరోగికి శిరమునకు గట్టిన వెంటనే జ్వరమువిడిపోవునని పెద్దలు చెప్పుచున్నారు. ఇది అన్నిప్రదేశములయందు విశేషముగా యుండును. ఉపయోగమందు వేరుతోటను వాడెదరు. మాత్ర రెండు మాషములు.

పరానుగోగుచెట్టు పేర్లు.

శ్లో॥ అతిబలాబల్యా ఘంటాబలాకా వృష్యగంధినీ।
భారవాజీ భూరిబలా కంకతీ వృష్యగంధికా॥

అతిబలా, బల్యా, ఘంటా, బలాకా, వృష్యగంధినీ, భారవాజీ, భూరిబలా, కంకతీ, వృష్యగంధికా, (బలికా, వికంకతా, వాట్యపుష్పికా, శీతపుష్పా, శీతా, వృక్షగంధినీ, ఋషిప్రోక్తా, వృష్యగంధా, కంకతికా, ఇవి పరానుగోగుచెట్టు (అతిబల) సంస్కృతనామములు. హిందీ — కంగహీ, కంఘీ, కకహియా. కన్నడము — ముల్లుదుర్వ్రవె. ఆంగ్లము — ఇండియమ్, మేలో. Indiam Malaw – Tcientific (Sida Rhom bifolia.)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తిక్తా కటుశ్చాతి బలా వాతఘ్నీ కృమి నాశినీ।
దాహతృష్ణా విషచ్ఛర్దీ క్లేదోపశమనీపరా॥

పరానుగోగు చేదుగ, కారముగ, యుండును. మరియు, వాతమును, కృమిని, తాపమును పిపాసను, విషదోషమును, వాంతిని, క్లేదత్వమును, శమింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ హంస్త్యాదతి బలా మేహం పయసాసిత యాసమం।

చిరాముంగోరు వేరుచెక్క చూర్ణమును సమభాగము పంచదారను చేర్చి పాలతోఁగలిపి త్రాగిన ప్రమేహమును హరించును.

మరియు గణనిఘంటు.

శ్లో॥ బలికా మధురాచామ్లాహితా దోషత్రయప్రణుత్ ।
యుక్తయా బుద్ధ్యా ప్రయోక్తవ్యా జ్వర దాహ వినాశినీ ॥

చిరాముంగోరు మధురముగ, పులుపుగ, హితవుగ, త్రిదోషహరముగ, యుండును. వంతులు యుక్తానుపానములలో యుపయోగించిన జ్వరమును, తాపమును, నివారణచేయును.

బలాత్రయగుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ బలాత్రయం వృష్య బలప్రదంచ రక్తాతిసారనిమిం విషంచ ।
వాతార్తి రక్త జ్వరశూలమరోచకంచ శోథప్రమేహమధికం విషమం నిహన్తి

ముత్తవపులగము, పెద్ద ముత్తవపులగము, (సహదేవి) చిరాముంగోరు, (అతిబల) ఈమూడు ధాతువృద్ధిగ, బలప్రదముగ యుండును. మరియు రక్తాతిసారమును, వాంతిని, విషవికారమును, ఘమును, రక్తాధిక్యమును, జ్వరమును, శూలను, అరోచకమును, నంజును, ప్రమేహమును, విషమజ్వరము హరించును.

దాళినకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అతిపూర్వ బలార్కస్తు మూర్ఛా మోహాహరః పరః ॥

చిరాముంగోరు దాళికము మూర్ఛను, మోహమును, హరించును.

వివరణము.

చిరాముంగోరుచెట్టు జగము ముత్తవరస పెరుగును. ఇదిన్నీ నారగలిగి నిక్కలి బలముగ యుండును. ఆకులు తులసిఆకులకన్న పొడవుగ, కొన గలిగియుండును. ఇది పచ్చని పుష్పము ముత్తవపులగపుచెట్టువలెనే పూయును. కాయలు, బీజములు కూడా ఆచేరీరుగా యుండును. అన్ని ప్రదేశములలో విశేషముగా యుండును. వాడుకయందు దీని వేరుచెక్క యుపయోగింపు మాత్ర రెండు మాషములు.

ముద్రబెండచెట్టు పేర్లు.

శ్లో॥ గాంగేరుకీ నాగబలా ఖరగంధా చతుష్ఫలా ।
మహోదయా మహాశాఖా మహాపత్రా మహాఫలా ॥

గాంగేరుకీ, నాగబలా, ఖరగంధా, చతుష్ఫలా, మహోదయా, మహాశాఖా, మహాఫలా, (విశ్వదేవా, అరిష్ట, గవేధుకా, దేవదండా, మహాదండా, ఝషా, హ్రస్వగవధుకా, ఖరగంధినీ, గోరక్షతండులా, ఖద్రోదనీ, మహాగంధా, ఖరవల్లరీ, విశ్వదేవీ, మంగల్యా, ఘటాఫల, అ ప్రసాదనీ, ఇవి ముద్రబెండ సంస్కృతనామములు. హిందీ — గంగేరన్, గులసకరీ. కన్నడము — బిట్టిగర్వు కె. ల్యాటిన్ — సిడాస్పినోస. Sida Spinosa.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మధురామ్లా నాగబలా కషాయోష్ణా గురుః స్మృతా ।
కండూర్తి కుష్ఠ వాతఘ్నీ వ్రణ పిత్త వికారజిత్ ॥

ముద్రబెండ మధురముగ, పులుపుగ, వగరుగ, వేడిగ, మధురముగ, యుండును. మరియు దురదను, కుష్ఠను, వాతమును, వ్రణమును, పిత్తవికారములను, జయించును.



మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ గుర్వీ నాగబలా వృష్యా విశేషాద్రక్తపిత్తజిత్ ।
బల్యా రసాయనీ పుంస్త్వ వర్ధినీ బృంహణీతథా ॥

ముద్రబెండ గురుత్వముగ, ధాతువృద్ధిగ, రక్తపిత్తహరముగ, బలకారిగ, ఆయురారోగ్యములనొసగునదిగ, పుంసత్వమును వృద్ధిపరచునదిగ, పుష్టిని గలిగించునదిగయుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ తద్వన్నాగబలా తద్వత్ కృచ్ఛ్రే క్షీణ క్షతే హితా ॥

ముద్రబెండ ముత్తవపులగపుచెట్టు గుణములుగలిగి యుండును. మరియు మూత్రకృచ్ఛ్రరోగికి క్షీణరోగికి, క్షతరోగికి హితమైనది.

ఫలగుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ తస్యాః ఫలం హిమం స్వాదు స్తంభనం గురు లేఖనం ।
విబంధాధ్మాన జననం రక్తపిత్త వివర్ధనం ॥

ముద్రబెండఫలము శీతలముగ, మధురముగ, స్తంభనముగ, గురుకరముగ, లేఖనముగ, మలబద్ధకరముగ, కడుపుబ్బరమును గలిగించునదిగ, రక్తపిత్తమును వృద్ధిపరచునదిగ యుండును.

మరియు గణనిఘంటు.

శ్లో॥ గంగేరుకీ ఫలం రూక్షం కషాయం స్వాదు వాతలం ।
లేఖనం స్తంభనం శీతం విబంధాధ్మాన కృద్గురు ॥

ముద్రబెండఫలము రూక్షముగ, వగరుగ, మధురముగ, వాతకారిగ, లేఖనముగ, శోధనముగ, శీతలముగ, మలబద్ధకరముగ, కడుపుబ్బరమును గలిగించునదిగ, గురుకరముగ యుండును.

పెద్దముద్రబెండ గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ బృహన్నాగబలా చామ్లా మధురాచ త్రిదోషహా ।
దాహ జ్వర హరా ప్రోక్తా పూర్వైర్వైద్యైర్మనీషిభిః ॥

పెద్ద ముద్రబెండ పులుపుగ, మధురముగ, యుండును. మరియు త్రిదోషములను, తాపమును, జ్వరమును హరించును.

నాల్గు ముత్తవపులగముల గుణము భావప్రకాశ.

శ్లో॥ బలాచతుష్టయం శీతం మధురం బలకాంతికృత్ ।
స్నిగ్ధం గ్రాహి సమీరాస్ర పిత్తాస్ర క్షతనాశనః ॥

ముత్తవపులగపుచెట్టు, పెద్దముత్తవపులగపుచెట్టు, చిరాముంగోరుచెట్టు, ముద్రబెండచెట్టు ఈ నాలుగు బలజాతులు. శీతలముగ, మధురముగ, బలకరముగ, శరీరకాంతిజనకముగ, స్నిగ్ధముగ, మలబద్ధకరముగ, యుండును. మరియు వాతరక్తమును, పిత్తమును, రక్తదోషమును, క్షతరోగమును నశింపజేయును.

వివరణము.

ముద్రబెండచెట్టు పురుషప్రమాణమునకు పైగా పెరుగును. దీని ఆకులు గుండ్రముగ చివర కొనగలిగి అరచేతి వెడల్పుకలది యుండును. పుష్పములు పసుపురంగుగా పైమూడింటిరంగు ఆకారము గానే కొంచము పెద్దవిగాయుండును. కాయలు చక్రాకారముగ గుండ్రముగనుండి గోరియాలు గలవి

గా యుండును. సన్నని బీజములు చాలాయుండును. ఈ కాయలను వాలుగ ముగ్గ మొదలగు చూర్ణములలో వద్ది చేపలు మొదలగునవోట్ల అద్దుకొందురు. చిత్రమను మంత్రగా నాటును దీనిని మంత్రవెండయని యెందురు. అన్ని ప్రదేశములయందు విరివిగా యుండును. ఇది చిన్న పెద్ద ములచే రెండు విధములుగా యుండును. రెండింటి రసవీర్యగుణాదులందు భేదములేదు. ఈ మందు దీని వేరుబెరడును వాడెదరు. మాత్ర రెండు మాసములు. కొన్ని యోగములలో దీని కూడా వాడబడెనవి.

వరా:— ఈ బలాచతుష్టయ విషయమై వైద్యులలో చాలా భేదాభిప్రాయములు ఈ బలాచతుష్టయము మొత్తముమీదను వరాహనగోను జాతిచెట్లలో చేరినవిగా సాలిగ్రామ్ లనువారు కూడా వ్రాసియున్నారు. నాగబల విషయమై ఆరె ఆకులవలె యుగ్మపత్రమని మరికొందరు వ్రాసియున్నారు. ఈ వృక్షము గలదుగాని ఇది యీసరక్షేత్రములలో తప్ప చోటను కనుపించుటలేదు. దేశీయవైద్యులు కొందరు తుత్తురయను వాడుకగల అన్యాల్పకు చెప్పుచున్నారు. నాగబల తుత్తురవంటి అల్పక్షుపమాత్రముకాదు. రాజనిఘంటులో యుక్తముగా నాగబల మూలశ్లోకమునే పై మూలశ్లోకముగా వ్రాసియున్నాను. పేర్లలో మహోదయా, మహాపత్రా, మహాఫలా యని యుండుటచే ఈ బలజాతులలో పెన్నబడుచున్న చెట్లలో కొంచెము పెద్ద చెట్టు, పెద్దశాఖలు, పెద్దఆకులు మొదలగునవి గలిగి యున్నది. మరియు ఈ చతుష్టయ యుపయోగమందు వేరుబెరడునే యుపయోగించవలెను. చరకసంహిత రసాయన పాదము నాగబలవేరుబెరడు చూర్ణమును ఆధకముల పర్యంతము సంగ్రహించవలసినట్లు చెప్పబడియుండుటచే తుత్తుర మొదలగునవిగాక పైన వ్రాయబడినవియనియే గ్రహించవలెను.

యణుగుసహదేవి సాముదాయపుపేర్లు.

శ్లో॥ దండోత్పలే సహదేవా విషమజ్వర నాశినీ ।
దండోత్పలాత్రిధా ప్రోక్తా పుష్పవర్ణ ప్రభేదతః ॥

దండోత్పల, సహదేవా, విషమజ్వరనాశినీ, ఇది యణుగుసహదేవిచెట్టు సంస్కృతనామములు. ఈ యణుగుసహదేవిచెట్టు పచ్చ, యెరుపు, తెలుపు, రంగుల పుష్పములభేదములచేత మూడువిధములైనది. హిందీ — దండోత్పలా, సహదేవా. ల్యాటిన్ — వెర్నోనియా సినీరియా Vernonia Cineria.

పచ్చపువ్వుల యెణుగుసహదేవి పేర్లు.

శ్లో॥ గోపండనీ దేవసహా పీతదండోత్పలం స్మృతం ॥

గోపండనీ, దేవసహా, పీతదండోత్పల, ఇది పచ్చపువ్వుల యణుగుసహదేవిచెట్టు సంస్కృతనామములు. Scientific (Pladera Pnsiila)

యెఱ్ఱపువ్వుల యెణుగుసహదేవి పేర్లు.

శ్లో॥ రక్తదండోత్పలా ప్రోక్తావిశ్వదేవా తథా పరా ॥

రక్తదండోత్పల, విశ్వదేవా ఇది యెఱ్ఱపువ్వుల యెణుగుసహదేవి సంస్కృతనామములు. Scientific (Plhdera perfoliata.)

తెల్లపువ్వుల యెణుగుసహదేవి పేర్లు.

శ్లో॥ శ్వేతదండోత్పలం ప్రోక్తం దండోత్పలాచ దేవికా ॥

శ్వేతదండోత్పల, దండోత్పల, దేవికా, ఇది తెల్లపువ్వుల యెణుగుసహదేవిచెట్టు సంస్కృతనామములు. Scientific (Camscora Decussata)



గుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ దండోత్పలద్వయం శ్వాస కాసజి ద్వహ్నిదీపనం ॥

రెండు విధములగు యెణుగుసహదేవులు శ్వాసకాసలను హరించును. మరియు జఠరదీపనకారులు.

మరియు సాలిగ్రామ నిఘంటు.

శ్లో॥ దండోత్పలం క్షయం శ్వాస కాసజి ద్వహ్నిదీపనం ॥

యెణుగుసహదేవి క్షయను, శ్వాసను, దగ్గును, సంజును, హరించును. జఠరదీపనమును గలిగించును.

వివరణము.

యెణుగుసహదేవిచెట్టు గురుగుజాతిలో చేరిన క్షుపజాతిది. ఇది పసుపు, యెరుపు, తెలుపు రంగులభేద పుష్పములవలన మూడుభేదములుగా యుండును. పాముకాటుమీద మొదట నోరటి చెప్పబడినది. ఇప్పుడు వాడుకలో యున్నదాని పుష్పము వికసించక పూర్వము మొగ్గచివరను తెలుపుగాయుండి వికసించిన ఊదారంగుగా యుండి, యెండిన తెలుపుగాయుండి యుండును. ఇది సామన్యనామములతో చెప్పినదానినిగా గ్రహించవలెను. ఇది రెన్నగా గజంయెత్తుపైగా కూడా పెరుగును. దీని ఆకులు గుండ్రముగా కొన్నిటికి, పొడవుగా గురుగుఆకులవలె కొన్నిటికి యుండును. దీని కొమ్మల చివరను పూగుత్తి తెలుపెడలి వయసు ననుసరించి పైన యుదహరించిన రంగులభేదమును పొందుచుండును. ఇది పొలములలో సర్వత్రాయుండును. వాడుకయందు దీని సమూలము నుపయోగింతురు. దీని సమూలమును నలియగొట్టి శాపజ్వరరోగి తలకుగట్టిన వెంటనే జ్వరము శాంతించునని సాలిగ్రామ్‌జీ మొదలయినవారలు దీని గూర్చి కూడా చెప్పియున్నారు. మాత్ర రెండు మాసములు.

ముయ్యాకుపొన్న పేర్లు.

శ్లో॥ శాలిపర్ణీ ధ్రువాసౌమ్యా త్రిపర్ణీ పీతనస్థిరా।
విదారిగంధా తిగుహా దీర్ఘమూలాం శుమత్యపి ॥

శాలిపర్ణీ, ధ్రువా, సౌమ్యా, త్రిపర్ణీ, పీతన, స్థిరా, విదారిగంధా, అతిగుహా, దీర్ఘమూలా, అంశుమతి, (పీవరి, గుహా, దీర్ఘాంగి. మదలా, సుపత్రీ), పమద, సుపర్ణికా, వాతఘ్నీ, పీతనీ, తన్వీ, శుధా, సర్వానుకారిణీ, శోథఘ్నీ, శుభగ, దేవీ, శోథఘ్నీ, నిశ్చలా, త్రిహిపర్ణికా, సమూల, శుభ పత్రికా, సుపర్ణీ, శాలిపత్రీ), శాలిదలా, విదారీ, సాలపర్ణీ, ఏకమూల, అక్షమతీ, శాలాని, శాలికా, కీటవినాశినీ, పంగుహా, విదారిగంధా, సుమతి, పాతినీ, పర్ణికా, పముదా, అతిగ్రహా, ఇది ముయ్యాకుపొన్న సంస్కృతనామములు. హిందీ—సరివన. కన్నడము—మురులుహొన్నె. ల్యాటిన్ — డెస్మోడియం గంజేటుకం. Desmodium Gangeticum.

గుణము భావప్రకాశ.

శ్లో॥ శాలిపర్ణీ గురుచ్ఛర్దీ జ్వరశ్వాస సాతిసారజిత్ ।
శోషదోషత్రయ హరీబృంహణ్యుక్తారసాయనీ ॥
తిక్తావిషహరీ స్వాదుః క్షత కాస కృమిప్రణుత్ ॥

ముయ్యాకుపొన్న గురుకరమయినది. మరియు వాంతిని, జ్వరమును, శ్వాసను, అతిసారమును, శోషను, త్రిదోషములను, హరించును. పుష్టికరమయినది. ఆయురారోగ్యముల నొసగునది, చేదుగలది, విషహరమైనది. మధురమయినది. మరియు క్షతరోగమును, దగ్గును, కృమిరోగమును, కలిగింపజేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శాలిపర్ణీ రసే తిక్తా గురూష్ణా వాతదోషనుత్ ।
విషమజ్వరమేహార్శః శోఫ సంతాపనాశినీ ॥

ముయ్యాకుపొన్న చేదుగ, గురుకరముగ, వేడిగ, యుండును. మరియు వాతదోషమును, విషమజ్వరమును, ప్రమేహమును, మొలలను, వాపును, తాపమును, నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శాలిపర్ణీ రసే తిక్తా గుర్వుష్ణా ధాతువర్ధికా । రసాయనీ స్వాదువృష్యా
విషమజ్వర వాతహా ॥ మేహార్శః శోథసంతాప జ్వర శ్వాస విషకృమీన్।
త్రిదోషశోషదధ్వర్ది ఘ్నీ క్షతకాసాతిసారహా ॥

ముయ్యాకుపొన్న చేదుగ, గురుకరముగ, వేడిగ, ధాతువృద్ధిగ, ఆయురారోగ్యజనకముగ, మధురముగ, శుక్లజనకముగ, యుండును. మరియు విషమజ్వరమును, వాతమును, ప్రమేహమును, మొలలను, వాపును, తాపమును, జ్వరమును, శ్వాసను, విషదోషమును, కృమివికారమును, త్రిదోషములను, శోషను, వాంతిని, క్షయవ్యాధిని, దగ్గును, అతిసారమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ శాలిపర్ణ్యాః క్షతకృమి జ్వరఛర్ద్యతిసారహా ॥

ముయ్యాకుపొన్న ద్రావకము క్షయరోగమును, కృమిరోగమును, జ్వరమును, వాంతిని, అతిసారమును హరించును.

ముయ్యాకుపొన్న మోదుగతైలముల గుణము హారీతసం.

శ్లో॥ పిత్తశ్లేష్మప్రశమనం శ్రీపర్ణీ కింశుకోద్భవం ॥

ముయ్యాకుపొన్నయొక్క మోదుగుయొక్క తైలములు, పిత్తమును, కఫమును, శమింపజేయును.

వివరణము.

ముయ్యాకుపొన్న తుపపాటిచెట్టు. ఇది తోటలలోను, వనములలోను, మరియు అరణ్యములయందు, పర్వతములయందు, సర్వత్రా విశేషముగా నుండును, దీని ఆకులు చిప్పాడు ఆకులవలె వెడల్పుగను మూడు ఆకులు యుండును. దీని కొమ్మలచివరను గెలలు జైలుకెడలి సన్నని పూలుపూచి, ఆకాడపొడుగునను, నూగుగల పలచని కాయలు కాచును. ఆకాయలు బట్టలకు అంటుకొనును. ఇది సర్వత్రా దొరకును. ఇది లఘుపంచమూలములలో నొకటి. ఇది మూల ప్రధానమైనది. మాత్ర ఒక మాషము.

కోలపొన్న పేర్లు.

శ్లో॥ పృశ్నిపర్ణీ పృథక్పర్ణీ కలశీ ధామనీ గుహా ।
సృగాలవిన్నా లాంగూలీ కర్ణికా క్రోష్టుపుచ్ఛికా ॥

పృశ్నిపర్ణీ, పృథక్పర్ణీ, కలశి, ధామని, గుహా, సృగాలవిన్నా, లాంగూలీ, కర్ణికా, క్రోష్టుపుచ్ఛికా, (చంద్రపర్ణీ, తన్వీ, పూర్ణపర్ణీ, కలశీ, సింహలాంగలీ, దీర్ఘా, క్రోష్టుకపుచ్ఛికా, క్రోష్టుగావతీ, సృగాల, కేసరిపుచ్ఛికా, చిత్రపర్ణీ, అహిపర్ణీ, క్రోష్టువిన్నా, సింహపుచ్ఛీ, ధావనీ, పృష్టిపర్ణీ, సింహలాంగూలీ, అంఘ్రిపర్ణికా, పిష్టపర్ణీ, క్రోష్టుకమేఖలా, సృగాలవృంతా, దీర్ఘ, శావరి, అతిగుహా, ఘుష్టిలా, చిత్రపర్ణికా, క్రోష్టుపుచ్ఛికా, కటులా, కంకశత్రు, చక్రపల్యా, శీర్ణమాలా,



చక్రపర్ణీ, మహాగుహా, ధమనీ, మేసురీ, లాంగలికా, బ్రహ్మపర్ణీ, దీర్ఘపర్ణీ, సింహపుచ్ఛీ, అంఘ్రిపర్ణీ, కలశిగుహా, అహిఘిలా, విష్ణుపర్ణీ, శీర్ణమాలా, లాంగలీ, మేఖలా, ఇవి కోలపొన్న సంస్కృతనామములు. హింది-పిఠవన, పిఠానా, పిథివన. కన్నడము—కోరనాడ. ల్యాటిన్—యురేరియా కోగోపాయిడస్. Uraria Koagopoides.

గుణము భావప్రకాశ.

శ్లో॥ పృశ్నిపర్ణీ త్రిదోషఘ్నీ వృష్యోష్ణా మధురాసరా ।
హంతిదాహ జ్వర శ్వాస రక్తాతిసార తృడ్వమీః ॥

కోలపొన్న త్రిదోషహరముగ, ధాతువృద్ధిగ, మధురముగ, విరేచనకారిగ, యుండును. మరియు తాపమును, జ్వరమును, శ్వాసను, రక్తాతిసారమును, పిపాసను, వాంతిని, హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ పృశ్నిపర్ణీ కటూష్ణామ్లా రక్తాతిసార కాసజిత్ ।
వాతరోగ జ్వరోన్మాద వ్రణ దాహ వినాశినీ ॥

కోలపొన్న కారముగ, వేడిగ, పులుపుగ, చేదుగ, యుండును. మరియు అతిసారమును దగ్గును, వాతరోగమును, జ్వరమును, ఉన్మాదమును, వ్రణమును, తాపమును, నాశముచేయును.

మరియు గణనిఘంటు.

శ్లో॥ పృశ్నిపర్ణీ కటూష్ణాచ తిక్తాతిసార కాసనుత్ ।
వాతరక్త జ్వరోన్మాద వ్రణ దాహ వినాశినీ॥

కోలపొన్న కారముగ, వేడిగ, చేదుగ, యుండును. మరియు అతిసారమును, దగ్గును, వాతరక్తమును, జ్వరమును, ఉన్మాదమును, వ్రణమును, తాపమును నశింపజేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పృశ్నిపర్ణ్యా జ్వర శ్వాస రక్తాతిసార దాహహృత్ ॥

కోలపొన్న ద్రావకము జ్వరమును, శ్వాసను, రక్తాతిసారమును, తాపమును, హరించును.

శాలి, పృశ్నిపర్ణుల గుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ శాలిపర్ణీ పృశ్నిపర్ణీ గ్రాహిణీ కఫపిత్తజిత్ ॥

ముయ్యాకుపొన్న, కోలపొన్న రెండును మలబద్ధకరముగ, కఫపిత్తహరముగ, యుండును.

వివరణము.

కోలపొన్న ముయ్యాకుపొన్నకన్న అల్పక్షుపము. ఇది తోటలలోని చెట్లక్రిందను, కంచెలలోను, అరణ్యములలోను, చెట్లక్రింద విశేషముగా యుండును. దీని ఆకులు పొడవుగను, ఆకు వెనుకభాగము తెలుపుగను, లోపటిభాగము నల్లబురుపులో ఆకుపచ్చగను, ముదిరిన పిమ్మట, కొరడుగుపులో కొన్ని ఆకులు ఎరుపురంగాముగను యుండును. దీని కొమ్మ చివరను పొడవగు పూలతో గూడిన కాడ వెడలి సన్నని పూలుపూచి అతిపలచని చిన్నచిన్న కాయలు కాడపొడవునను కాచును. దీనికాయ బట్ట ముక్కలకుకూడా బట్టలకంటుకొనును. ఇది సర్వత్రా దొరకును. ఇది లఘుపంచమూలములలో నొకటి ఇది అల్పమూలముగుటచే బహుమంది సమూలము నుపయోగించుచున్నారు. ఇది మూల ప్రధానమైనది గాన మూలమునే యుపయోగించవలెను. మాత్ర ఒక మాషము.

### నేలములకచెట్టు పేర్లు.

శ్లో॥ బృహతీ సింహికా కాంతా వార్తాకీ రాష్ట్రికా కుళీ।
వికటా క్షుద్రవార్తాకీ మహతీతి మహోటికా॥

బృహతి, సింహికా, కాంతా, వార్తాకీ, రాష్ట్రకాపలీ, వికటా, క్షుద్రవార్తాకీ, మహతీ, మహోటికా, (సింహీ, ప్రసహా, హింగులీ, వరీ, అకాంతా, రక్తపాకీ, బృహతికా, లతా, సింహికా, రాష్ట్రికా, స్థూలకంటా, క్షుద్రఘంటా, ఘంటాకీ, మహోటికా, బహుపత్రీ, కంటకను, కంటకఫలా, దోవడీ, వన్యశాకీ, పాకాదేవీ, క్షుద్రఘంటాకీ, మహోష్టీ, దుష్ప్రధర్షిణి, ఇవి నేలములక సంస్కృతనామములు. హిందీ — కటాయ్యా. కన్నడము — హెగ్గులు. అరవము — చెరుమంట. ల్యాటిన్ — సోలనమ్ ఇండికం. Solanum Indicum.

#### గుణము రాజనిఘంటు.

శ్లో॥ బృహతీ కటుతిక్తోష్ణా వాతజ్వర హారిణీ।
అరోచకామ కాసఘ్నీ శ్వాస హృద్రోగనాశనీ॥

నేలములక కారముగ, చేదుగ, వేడిగ, యుండును. మరియు వాతమును, జ్వరమును, అరుచిని, ఆమమును, దగ్గును, శ్వాసను, హృద్రోగమును, నశింపజేయును.

#### మరియు భావప్రకాశ.

శ్లో॥ బృహతీ గ్రాహిణీ హృద్యా పాచనీ కఫవాతహృత్।
కటుతిక్తాస్యవైరస్య మలారోచక నాశినీ॥
ఉష్ణా కుష్ఠ జ్వర శ్వాస శూల కాసాగ్నిమాంద్యజిత్॥

నేలములక మలబద్ధకరముగ, మనఃప్రియముగ, పక్వకారిగ, కఫవాతహారముగ, కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు నోటి విరసత్వమును, మలమును, అరోచకమును, కుష్ఠును, జ్వరమును, శ్వాసను, శూలను, దగ్గును, అగ్నిమాంద్యమును, జయించును.

#### కాయగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ క్షారం కషాయం కటుకం లఘూష్ణం శ్లేష్మానిలఘ్నం క్షయకాసహారి।
గుల్మప్లీహార్శో దరశోఫహారీ సింహీఫలం దీపన పాచనస్యాత్॥
బాలదోషత్రయఘ్నంస్యా న్మధ్యమం పిత్తవర్ధనం।
పక్వం శ్లేష్మకరం విద్యాత్సర్వంచ బృహతీఫలం॥

నేలములకకాయ క్షారముగ, వగరుగ, కారముగ, తేలికగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును, క్షయను, దగ్గును, గుల్మమును, ప్లీహవ్యాధిని, మొలలను, ఉదరరోగమును, నంజును, హరించును, జఠరదీపనమును, జీర్ణశక్తిని గలిగించును.

లేత నేలములకకాయ త్రిదోషములను హరించును. మధ్యవయను (ముదురుకాయ) పిత్తమును జేయును. పండుకాయ కఫమును గలిగించును.

#### దాహకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వార్తాక్యా జ్వర వైరస్య మలారోచక శూలహా॥

నేలములకదాహకము జ్వరమును, నోటివిరసత్వమును, మలమును, అరుచిని, శూలను, హరించును.



### తెల్ల నేలములక పేర్లు.

శ్లో॥ శ్వేతన్యా శ్వేతబృహతీ జ్ఞేయా శ్వేతమహోటికా।
శ్వేతసింహీ శ్వేతఫలా శ్వేతవార్తాకినీ తథా॥

శ్వేతబృహతి, శ్వేతమహోటికా, శ్వేతసింహీ, శ్వేతఫలా, శ్వేతవార్తాకిని, (కాసఘ్నీ, క్షుద్రమాతా, కటువార్తాకినీ, క్లిన్నా, అటవీ, అకటట, ఈశ్వరి, విన్నా, ఘండారి, గర్దభప్రియా, ఫలా, మూలవారీక, కూటవార్తాకినీ, క్షేత్రదూతి, సితసింహీ, అమయద్విష, హింగులీ, వాసకీ, రాష్ట్రీ), దుర్లభా, మహౌషధి, ఇవి తెల్లనేలములక సంస్కృతనామములు. హిందీ — ఉజలాకటాయి.

#### గుణము రాజనిఘంటు.

శ్లో॥ విజ్ఞేయా శ్వేతబృహతీ వాతశ్లేష్మ వినాశినీ।
రుచ్యా చాంజనయోగేన నానా నేత్ర మయాపహా॥

తెల్లనేలములక వాతశ్లేష్మములను హరించును. రుచికరమైనది. అంజనముజేసిన అనేక నేత్రవ్యాధులను నివారణజేయును.

#### మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ తద్వత్ప్రోక్తా సితాక్షుద్రా విశేషాద్గర్భకారిణీ।
రుచ్యా చాంజన యోగేన నానా నేత్రామయాపహా॥

తెల్ల నేలములక నేలములకగుణములు గలిగి యుండుటయే గాక విశేషించి గర్భమును ధరింపజేయును. మరియు రుచికరమయినది. అంజనముచేసిన అనేక నేత్రవ్యాధులను నివర్తిజేయును.

#### మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతా బృహతికా రుచ్యా కఫవాత వినాశినీ।
అంజనా న్నేత్రరోగఘ్నీ గుణాస్త్వన్యేతు పూర్వవత్॥

తెల్ల నేలములక రుచికరమయినది. మరియు కఫమును, వాతమును, నాశముచేయును. అంజనముచేసిన నేత్రరోగములను హరించును. తక్కిన నేలములకవలె గుణము లన్నియు గలిగియుండును.

#### వివరణము.

నేలములక క్షుపజాతిచెట్టు. దీనికొమ్మలు, ఆకుతొడిమలు, ఆకులు, పూతొడిమెలు మొదలగు అన్ని అంగములను సన్నని తీక్ష్ణమగు వంగ ముండ్లవంటి ముండ్లుండును. ఆకులు వంగఆకులవలె యుండును. పూలు ఊదా రంగుగా యుండును. కాయలు చారలుగలిగి చిన్న ఉసిరి కాయలంత వాకుడుకాయల ఆకారముగానే యుండును. తెల్లనేలములకచెట్టు ఆకారమంతయు నేలములకవలెనే యుండి పూవులు, కాయలు మాత్రము తెలుపుగా యుండును. కాయలు పండినపుడు కెంపువి చనుపువచ్చని రంగుగా యుండును. ఇది సర్వత్రా దొరకును. ఇది లఘు పంచమూలములలో నొకటి. "మూల" ప్రధానమైనది. మాత్ర ఒక మాషము,

### ఉచ్చింతచెట్టు పేర్లు.

శ్లో॥ బృహత్యన్యా సర్పతనుః క్షుద్రికా పీతతండులా।
పుత్రప్రదా బహుఫలా గోధినీరోదనీచసా॥

అన్యబృహతి, సర్పతను, క్షుద్రికా, పీతతండులా, పుత్రప్రదా, బహుఫలా, గోధినీ, రోదనీ, (క్షుపఘ్నా, బహుపత్రా), విఘాతక, ఇవి ఉచ్చింతచెట్టు సంస్కృతనామములు. హిందీ-ఛటకభైయా.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ క్షుద్రికా బృహతీ తిక్తా కటూష్ణాచ తత్సమా।
యుక్త్యా ద్రవ్య విశేషేణ ధాతూనాం స్తంభ సిద్ధిదా॥

ఉచ్చింత చేదుగ, కారముగ, వేడిగ, నేలములకను గల గుణములన్నియు గలదిగ నుండును. మరియు బుద్ధిమంతులచేతను గూర్పబడిన ద్రవ్యవిశేషములతో హస్తమందుంచుకొనిన సిద్ధినిగలిగించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అన్యబృహతికా తిక్తా కట్వీచోష్ణాచ పిత్తలా।
రూక్షారుచ్యా భేదికాచ పాచిన్యగ్నిప్రదీపనీ॥
కఫవాత హరాప్రోక్తా పూర్వైర్వైద్యైర్మనీషిభిః॥

ఉచ్చింత చేదుగ, కారముగ, వేడిగ, పిత్తకారిగ, రూక్షముగ, రుచికరముగ, విరేచకారిగ, పచనముచేయునదిగ. జఠరదీపనముగ, కఫవాతహరముగ యుండును.

మరియు గుణనిఘంటు.

శ్లో॥ లఘ్వీ బృహతికాప్రోక్తా శ్వాస శూల కఫాపహా।
అగ్నిమాంద్యం జ్వరం ఛర్దిం హృద్రోగంచ నాశయేత్।

ఉచ్చింత వాతమును, శ్వాసము, శూలను, కఫమును, అగ్నిమాంద్యమును, జ్వరమును, వాంతిని, హృద్రోగమును, ఆమమును, నాశముచేయును.

వివరణము.

ఉచ్చింతచెట్టు తీగవలె వ్యాపించును. ఇదిన్నీ నేలములక జాతిలో చేరినదై యున్నది. కొమ్మలనిండుగా, ఆకులకునిండుగా, నేలములక ముండ్లవంటి ముండ్లుండును. కాయలు పచ్చి సమయమున ఆకుపచ్చగ, పండుటకు రేగిపండు ప్రమాణముగాయుండి పండిన యెఱుపురంగుగలుగును. దీని కాయలను, ఆకులను, యెండనెండించి పరుగుజేసి యుపయోగింతురు. మరియు దీనివేరును, పండ్లను, పండ్లవరుగులను ఆముదములో కాచి, కఫవ్యాధి అగ్నిమాంద్యముగల పిల్లలకు త్రాగించిన ఆరోగ్యమునిచ్చును. ఇట్లే యుపయోగింతురు, ఇది సర్వత్రా దొరకును.

వాకుడుచెట్టు పేర్లు.

శ్లో॥ కంటకారీ కంటకినీ దుఃస్పర్శా దుష్ప్రధర్షిణీ।
క్షుద్రావ్యాఘ్రీ నిదిగ్ధాచ ధావనీ క్షుద్రకంటికా॥

కంటకారీ, కంటకినీ, దుస్పర్శా, దుష్ప్రధర్షిణీ, క్షుద్రా, వ్యాఘ్రీ, నిదిగ్ధా, ధావనీ, క్షుద్రకంటికా, (బహుకంటా, క్షుద్రకంటా, క్షుద్రఫలా, కంటాలికా, క్షుద్రఫలా, పలీ, కాసఘ్నీ, కంటకారికా, స్పృహీ, ధావనికా, దుస్పర్శణీ, కంఠశోధినీ, ప్రచోదనీ, రాష్ట్రికా, అనాక్రాంత, ఘంటాకీ, కటాలికా, ఇవి వాకుడుచెట్టు సంస్కృతనామములు హిందీ—కటేరీ, కన్నడము—నెలగుళ్ళ. ల్యాటిన్—సోలేనమ్. జాంతోకార్పమ్. Solanum Xanthocorpum.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కంటకారీ కటూష్ణాచ దీపనీశ్వాసకాసజిత్।
ప్రతిశ్యాయాఽర్తిదోషఘ్నీ కఫవాత జ్వరార్తినుత్॥



వాకుడు కారముగ, వేడిగ, జఠరదీపనముగ యుండును. మరియు శ్వాసము, దగ్గును, శైత్యభారమును, కఫమును, వాతమును, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కటేరీ కటుకాచోష్ణా దీపన్యగ్నిశ్చ భేదికా। కట్వీరూక్షాపాచనీచ లఘ్వీ తిక్తాచసారకా॥ శ్వాసం కాసం కఫం వాతం పీనసంచ జ్వరంజయేత్। హృద్రోగారుచి కృచ్ఛ్రఘ్నీ పార్శ్వశూలస్య నాశినీ॥ ఆమం క్రిమీంశ్చ శూలంచ నాశయే దితి కీర్తితం॥

వాకుడు కారముగ, వేడిగ, జఠరదీపనముగ, విరేచనకారిగ, కటువుగ, రూక్షముగ, పచన మొనర్చునదిగ, తేలికగ, చేదుగ, సారకముగ యుండును. మరియు శ్వాసము, దగ్గును, కఫమును, వాతమును, పీనసను, జ్వరమును, హృద్రోగమును, అరుచిని, మూత్రకృచ్ఛ్రము, పార్శ్వశూలను, ఆమమును, క్రిమిని, శూలను, నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కంటకారీ సరా తిక్తా కటుకాదీపనీలఘుః। రూక్షోష్ణా పాచనీ కాసశ్వాస జ్వర కఫానిలాన్॥ నిహంతిపీనసంచాపి పార్శ్వపీడా హృదామయాన్ తయోఃఫలం కటు రసే పాకేచ కటుకంభవేత్॥ శుక్రస్య రేచనం భేది తిక్తం పిత్తాగ్నికృల్లఘు। హన్యాత్కఫ మరుత్కండూ కాసమేదఃక్రిమి జ్వరాన్॥ తద్వత్ప్రోక్తా సితాక్షుద్రా విశేషాద్గర్భకారిణీ॥

వాకుడు విరేచనకారిగ, చేదుగ, కారముగ, జఠరదీపనకారిగ, తేలికగ, రూక్షముగ, వేడిగ, పచనకారిగ, యుండును. మరియు దగ్గును, శ్వాసను, జ్వరమును, కఫమును, వాతమును, పీనసను, పార్శ్వశూలను, హృద్రోగమును, హరించును.

వాకుడు కాయ కారముగ, కటుపక్వముగ, శుక్లమును వెడలించునదిగ, విరేచనకారిగ, చేదుగ, పిత్తకారిగ, జఠరజనకముగ, తేలికగ, యుండును. మరియు కఫమును, వాతమును, దురదను, దగ్గును, కొవ్వును, క్రిమిని, జ్వరమును, నశింపజేయును. తెల్లవాకుడుకూడా వాకుడుగుణములన్నియు గలిగియుండి విశేషించి గర్భధారణజనకముయినది.

పండుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ కంటకారీ ఫలంరుచ్యం కటుతిక్తం కఫాపహం।
శోషహిక్కా జ్వరచ్ఛర్ది శోఫార్శో గుల్మ శూలజిత్॥

వాకుడుపండు రుచికరముగ, కారముగ, చేదుగ, యుండును. మరియు కఫమును, శోషను, ఎక్కిళ్ళను, జ్వరమును, వాంతిని, వంజును, మొలలను, గుల్మమును, శూలను హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కంటకార్యా దీపనశ్చ శ్లేష్మ శోఫ రుజాపహః॥

వాకుడు ద్రావకము జఠరదీపనకారి. మరియు కఫమును. వంజును హరించును.

తెల్లవాకుడు పేర్లు.

శ్లో॥ సితకంటారికా శ్వేతాక్షేత్ర దూతీచ లక్ష్మణా।
సితసింహీ సితక్షుద్రా సితకంటా మహౌషధీ॥

సితకంటారికా, శ్వేతా, క్షేత్రదూతీ, లక్ష్మణా, సితసింహీ, సితవ్యాఘ్రీ, సితకంటా, [illegible] ఘ్నీ, (క్షి[illegible], క్షేత్రజా, కటుకేశ్వరీ, స్నిగ్ధఫలా, రామా, గర్దభీ, చంద్రికా, చాంద్రీ, చంద్ర[illegible] ప్రియంకరీ, నాకులీ, దుర్లభా, ఇవి తెల్లవాకుడు సంస్కృతనామములు. హింది — ఉజల[illegible] కన్నడము — బిళియగుళ్ళ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతకంటారికా రుచ్యా కటూష్ణా కఫవాతనుత్ ।
చక్షుష్యా దీపనీ జ్ఞేయా ప్రోక్తా రసనియామకా ॥

తెల్లవాకుడు రుచికరముగ, కారముగ, వేడిగ, కఫవాతహరముగ, నేత్రములకుహిత[ముగ], జఠరదీపనముగ, రసమును బంధించునదిగ యుండును,

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లక్ష్మణాకటుకాచోష్ణా చక్షుష్యాగ్నిప్రదీపనీ।
గర్భస్థాపనకర్త్రీ చ పారదస్య నియామికా॥
రుచ్యాకృత్కఫవాతానాం నాశినీ పరమామతా।
శేషాశ్చాస్యా గుణాః ప్రోక్తాః ఫలస్యాపిచ పూర్వవత్॥

తెల్లవాకుడు కారముగ, వేడిగ, నేత్రములకు హితవుగ, జఠరదీపనముగ, గర్భమును స్థాపనచేయునదిగ, పారదమును బంధించునదిగ, రుచికారిగ, యుండును. మరియు కఫమును, వాతమును, నాశముచేయును. తెల్లవాకుడుమొక్క, కాయమొక్క తక్కినగుణములు, వాకుడు సమానముగా చెంచునది.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కంటకార్యా గర్భకరః పాచనః కఫకాసహా॥

తెల్లవాకుడు ద్రావకము గర్భమును కలిగించునదిగ, పచనముచేయునదిగ, కఫమును, దగ్గు హరించునదిగ, యుండును.

వివరణము.

వాకుడు భూమిమీదవ్యాపించియుండు పొద. దీనికొమ్మలు, ఆకులు మొదలగు సర్వాంగములకు దట్టముగా తెల్లని రంగుగల ముండ్లు నిండుగాయుండును. ఆకులు చిల్లులుగలిగి పొడవుగా ముండ్లతో నిండి యుండును. ఊదారంగు పూలుపూయును, కాయలు నేలములక కాయలవలెనే కొంచెము చిన్నవిగాయుండును. తెల్లవాకుడు ఆకులు మొదలగునవి పైదానివలె ముండ్లతో ఆకారమంతయు సమముగా యుండునుగాని, చెట్టుకొమ్మలు, ఆకులు, పుష్పములు, తెలుపువర్ణముగా యుండును. పుష్పము మల్లెపుష్పపురేకుల యంత తెలుపురేకుల పుష్పమధ్యను, పసుపురంగుకేసరములుగల చిన్న బొడ్డు యుండును. కాయలు పండినవెనుక రెంటివి పసుపుపచ్చనిరంగుగా యుండును. ఇదిసర్వత్ర విశేషముగా యుండును. గాని తెలుపుదిమాత్రము తక్కువగా అచ్చటచ్చటయుండును. ఇది లఘుపంచమూలములలో నొకటి. మూల ప్రధానమయినది. మాత్ర ఒక మాషము.

పల్లేరుచెట్టు పేర్లు.

శ్లో॥ గోక్షుర స్త్విక్షుగంధాచ శ్వదంష్ట్రా స్వాదుకంటకా।
గోకంటకో కంటఫలో వనశృంగాట గోఖరా॥



గోక్షుర, ఇక్షుగంధా, శ్వదంష్ట్రా, స్వాదుకంటకా, గోకంటక, కంటఫల, వనశృంగాట, గోఖురా, (స్థలశృంగాట, గోకంటు, కంటకఫల, క్షుర, గోక్షుర, గోక్షురక, గోక్షురీ, త్రికంటక, ఇక్షుర, క్షురక, ధర్మకంట, ఇక్షుగంధిక, క్షురాంగ, శ్వదంష్ట్రక, కంటకీ, భద్రకంట, వ్యాళదంష్ట్రా, భక్ష్యకంట, స్థూలశృంగాట, ఇవి పెద్దపల్లేరు సంస్కృతనామములు. హింది — గోఖురు. కన్నడము — నెగ్గిలు. ల్యాటిన్ — పెడలియం మ్యూరెక్స్. Pedalium Murex. Scientific: (Tribulus Lanuginosus.

చిన్నపల్లేరుచెట్టు పేర్లు.

శ్లో॥ క్షుద్రగోక్షురకశ్చాన్యః షడంగో బహుకంటకః।
క్షుద్రక్షురో పలంకషా భక్షుటక శ్చణప్రియః॥

క్షుద్రగోక్షురక, షడంగ, బహుకంటక, క్షుద్రక్షుర, పలంకషా, భక్షుటక, చణప్రియ, (?) కంటా, కంటీ, క్షుర, గోకంటక, కంటఫల, భక్షుటక, స్థలశృంగాటక, వనశృంగాటక, ఇక్షుగంధా, స్వాదుకంట, ఇవి చిన్నపల్లేరుచెట్టు సంస్కృతనామములు. హింది — ఛోటీగోఖుర. కన్నడము — సరాంటి. ల్యాటిన్ — ట్రిబ్యులస్ టెరెస్ట్రిస్. Tribulus Terrestris.

ద్వయగుణము రాజనిఘంటు.

శ్లో॥ స్వాదూ ముభౌ గోక్షురకౌ సుశీతలౌ బలప్రదౌ తౌ మధురౌచ బృంహణౌ।
కృచ్ఛ్రాశ్మరీ మేహవిదాహనాశనౌ రసాయనౌ తత్రబృహద్గుణోత్తరః॥

పెద్ద చిన్న పల్లేరులు రెండును శీతముగ, బలప్రదముగ, మధురముగ, పుష్టికరముగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ, యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, శిలామేహమును, తాపమును, నాశముచేయును. రెంటిలో పెద్దపల్లేరు గుణవత్తరమయినది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ గోక్షురః శీతలః స్వాదుబలకృద్బస్తిశోధనః।
మధురో దీపనో వృష్యః పుష్టిదశ్చాశ్మరీహరః॥
ప్రమేహశ్వాసకాసార్శః కృచ్ఛ్ర హృద్రోగవాతనుత్॥

పల్లేరు శీతలముగ, స్వాదిష్టముగ, బలకారిగ, వస్తిని శుద్ధిపరచునదిగ, మధురముగ, జఠరదీపనకారిగ, ధాతువృద్ధిగ, పుష్టికారిగ, యుండును. మరియు శిలామేహమును, ప్రమేహమును, శ్వాసను దగ్గును, మొలలను, మూత్రకృచ్ఛ్రము, హృద్రోగమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ గోక్షురః శీతలో బల్యో మధురో బృంహణో మతః। వస్తిశుద్ధికరో వృష్యః
పౌష్టికశ్చ రసాయనః॥ అగ్నిదీప్తికరః స్వాదుర్మూత్రకృచ్ఛ్రాశ్మరీహరః।
దాహమేహశ్వాసకాస హృద్రోగార్శ వినాశనః॥ వస్తివాతం త్రిదోష
పంచ కుష్ఠ శూలంచ నాశయేత్॥

పల్లేరు శీతలముగ, బలకరముగ, మధురముగ, బృంహణముగ, వస్తిని శుద్ధిపరచునదిగ, ధాతువృద్ధిగ, పుష్టికరముగ, ఆయురారోగ్యముల నొసగునదిగ, జఠరదీప్తిగ, స్వాదిష్టముగ, యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, శిలామేహమును, తాపమును, ప్రమేహమును, శ్వాసను, దగ్గును, హృద్రోగమును, మొలలను, వస్తివాతమును, త్రిదోషములను, కుష్ఠును, శూలను, నాశముచేయును,

అనుగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ తిక్తం గోక్షురకం శాకం వృష్యం శోణితశోధనం॥

పల్లేరుఆకు చేదుగ, ధాతువృద్ధిగ, స్రోతస్సులను శుద్ధిపరచునదిగ యుండును.

కాయగుణము ఆత్రేయసంహిత.

శ్లో॥ బీజం గోక్షురకం శీతం మూత్రలం శోథవారణం।
వృష్యమాయుష్యకరం శుక్రమేహాశ్మకృచ్ఛ్ర నాశనం॥

పల్లేరుకాయలు శీతలముగ, మూత్రజనకముగ, వాపును తగ్గించునదిగ, ధాతువృద్ధిగ, ఆయుష్షును పెంపొందించునదిగ, శుక్లమును వృద్ధిపరచునదిగ, యుండును. మరియు ప్రమేహమును, మూత్రకృచ్ఛ్రమును నశింపజేయును.

క్షారగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ క్షారస్తు గోక్షురాణాంతు మధురః శీతలోమతః।
శోణితో విశోధనశ్చైవ వాతఘ్నో వృష్యఏవచ॥

పల్లేరుక్షారము మధురముగ, శీతలముగ, స్రోతస్సులను శుద్ధిపరచునదిగ, వాతహరముగ, ధాతువృద్ధిగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ గోక్షురస్యార్కమశ్మరీ మేహ కృచ్ఛ్ర హృద్రోగ వాతహా॥

పల్లేరు ద్రావకము శిలామేహమును, ప్రమేహమును, మూత్రకృచ్ఛ్రమును, హృద్రోగమును, వాతమును హరించును.

వివరణము.

పల్లేరు రెండుభేదములుగాయుండును, పెద్దపల్లేరు క్షుపజాతిచెట్టు. దీనికొమ్మలు చక్కచక్కనిరంగుగాయుండును. ఆకులు గుండ్రముగా, చిట్టి పల్లములుగా, జిగురుగలిగి గిలిగిచ్చఆకులవలె యుండును. పుష్పములు పసుపునచ్చగా యుండును. కాయలు బొడ్డుమల్లె పుష్పమునవలె తొడిమయుండి నాల్గుప్రక్కలను నాలుగుముండ్లుండి నాలుగుకోణములుగలిగి ముళ్ళఆకారముగా యుండును. ఇది హేమంతఋతువు వెళ్ళిన అనంతరమెండక చనిపోవును.

చిన్నపల్లేరు తీగజాతిది. ఆకులు శనగఆకులవలె యుండును. కాడ గట్టిగా యుండి పచ్చనిపూలుపూయును. దీనికాయలు ఆరుభాగములుగలవి నక్షత్రాకారముగాయుండి, పండి యెండి ఆరుభాగములుగా విడిపోవును ఒకభాగమునకు రెండు ముండ్లుండును. ఇది అచ్చటచ్చట గ్రీష్మఋతువులో కూడా యుండును. మొత్తముమీద రెండును ప్రతిసంవత్సరము వచ్చిపుట్టునవియే. రెండును సర్వత్రాయుండును. ఇది లఘుపంచమూలములలో నొకటి మూలప్రధానమైనది, రెంటిలో పెద్దది అధిక గుణముగలది. మాత్ర ఒకమాషము,

మారేడుచెట్టు పేర్లు.

శ్లో॥ బిల్వశ్చలాటుః శాండిల్యో హృద్యగంధో మహాఫలః।
శైలూషః శ్రీఫలాహ్వశ్చ కంటకః పూతిమారుతః॥

బిల్వ, సలాటు, శాండిల్య, హృద్యగంధ, మహాఫల, శైలూష, శ్రీఫలాహ్వ, కంటక, పూతిమారుత, (మహాకపిత్థ, మాంగల్య, మయూర, నీలమల్లికా, దృమ, పీతఫల, గోహరీతకీ, శమాలూ,



మహాకపిత్థాఖ్య, పూతివాత, గ్రంథిల, కపీతన, మాంగల్య, అతిమంగల్య, శల్య, కర్కటాహ్వ, శైలపత్ర, శివేష్ట, పత్రశ్రేష్ఠ, త్రిపత్ర, గంధపత్ర, లక్ష్మీపత్ర, గంధఫల, దుఃసహ, త్రిశాఖపత్ర, శివద్రుమ, సదాఫల, సత్యఫల, సునీతిక, సమీరసార, సత్యధర్మ, అధరారుహ, కంటకాఢ్య, పీతావన, నీలమల్లిక, పీతఫల, గోహరీతకీ, గంధగర్భ, కంటకీ, శ్రీఫల, ఇవి మారేడుచెట్టు సంస్కృతనామములు. హిందీ—బేల. కన్నడము—బేల్లవన. అరవము—విల్వం. ఆంగ్లము — బెంగాలుకిన్సు. Bengalkins. Scientific (Aegle Marmelos).

కాకిమారేడు పేర్లు.

శ్లో॥ లక్ష్మీఫలో గంధగర్భ సత్యకర్మా వరారుహః।
వాతసారో రుధ్ఖాకశ్చ కంటకార్యశితావనః॥

లక్ష్మీఫల, గంధగర్భ, సత్యకర్మ, వరారుహ, వాతసార, ఉరుఖాక, కంటకార్య, శితావన ఇవి కాకిమారేడు సంస్కృతనామములు. (పొడుముబ్రలమారేడు)

గుణము భావప్రకాశ.

శ్లో॥ శ్రీఫల స్తువర స్తిక్తో గ్రాహీరూక్షోగ్నిపిత్తకృత్।
వాతశ్లేష్మహరో బల్యో లఘు రుష్ణశ్చ పాచనః॥

మారేడు వగరుగ, చేదుగ, మలబద్ధకారిగ, రూక్షముగ, జఠరజనకముగ, పిత్తప్రదముగ, వాతశ్లేష్మహరముగ, బలకారిగ, తేలికగ, వేడిగ, పచనముచేయునదిగ, యుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ బిల్వస్తు మధురోహృద్యః కషాయః పిత్తజద్గురుః। కఫ జ్వరాతిసారఘ్నో రుచి కృద్దీపనః పరః॥ బిల్వమూలం త్రిదోషఘ్నం మధురం లఘు వాతనుత్। ఫలంతు కోమలం స్నిగ్ధం గురు సంగ్రాహిదీపనం॥ తదేవపక్వం విజ్ఞేయం మధురం సరసం గురు। కటుతిక్త కషాయోష్ణం సంగ్రాహిచ త్రిదోషజిత్॥

మారేడు మధురముగ, మనఃప్రియముగ, వగరుగ, పిత్తహరముగ, గురుతరముగ, రుచికరముగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, జ్వరమును, అతిసారమును, హరించును.

మారేడువేరుచెక్క— త్రిదోషహరముగ, మధురముగ, తేలికగ, వాతహరముగ యుండును. మారేడు లేతకాయ స్నిగ్ధముగ, గురుతరముగ, మలబద్ధకారిగ, జఠరదీపనముగ, యుండును. మారేడు పండుకాయ మధురముగ, రసముతోకూడినదిగ, గురుతరముగ, కారముగ, చేదుగ, వగరుగ, వేడిగ, మలబద్ధకరముగ, త్రిదోషహరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బిల్వస్తు మధురో హృద్యః కషాయోష్ణో రుచిప్రదః।
దీపనో గ్రాహకోరూక్షః పిత్తలః స్తిక్తకః కటుః॥
గురుః పాచనకర్తాచ వాతాతిసార జాలిహా॥

మారేడు మధురముగ, మనఃప్రియముగ, వగరుగ, వేడిగ, రుచిప్రదముగ, జఠరదీపనముగ, మలబద్ధకరముగ, రూక్షముగ, పిత్తకారిగ, చేదుగ, కారముగ, గురుతరముగ, పచనముచేయునదిగ, వాతాతిసారమును, జ్వరమును హరించునదిగ యుండును.

లేతకాయ గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ బాలం బిల్వఫలం స్నిగ్ధం గురుసచ్యాంచ దీపనం।
గ్రాహకం పాచకం తిక్తం లఘుచోష్ణంచ తువరం॥
శూలామ వాత గ్రహణీ కఫాతిసార నాశనం॥

మారేడు లేతకాయ స్నిగ్ధముగ, గురుకరముగ, రుచికారిగ, జఠరదీపనముగ, మలబద్ధకరముగ, పాచనకారిగ, చేదుగ, తేలికగ, వేడిగ, వగరుగ, యుండును. మరియు శూలను, ఆమమును, వాతమును, గ్రహణిని, కఫమును, అతిసారమును నాశముచేయును.

మధురకాయగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తరుణంతు ఫలం బైల్వం గ్రాహితువరమమ్లకం।
స్నిగ్ధంచ కటుతిక్తంచ ఉష్ణంచ లఘుదీపనం॥
పాచకం కఫవాయ్వోశ్చ నాశకం హృదయప్రియం॥

మారేడు మధురకాయ మలబద్ధకరముగ, వగరుగ, పులుపుగ, స్నిగ్ధముగ, కారముగ, తీక్ష్ణముగ, వేడిగ, తేలికగ, జఠరదీపనముగ, పచనకారిగ, హృదయప్రియముగ యుండును. మరియు కఫమును, వాతమును నాశముచేయును.

పండుకాయ గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పక్వంబైల్వం దాహకరం మధురం గురు తువరం।
విష్టంభకారి తిక్తోష్ణం గ్రాహకం కటుదోషలం॥
దుర్జరం వాతలంచాగ్నిమాంద్యకృ ద్వృషిభిర్మతం॥

మారేడు పండుకాయ దాహకరముగ, మధురముగ, గురుకరముగ, వగరుగ, కడుపుబ్బరము చేయునదిగ, చేదుగ, వేడిగ, మలబద్ధకరముగ, కారముగ, దోషకారిగ, కఠినముగ జీర్ణమగునదిగ, వాతకారిగ, అగ్నిమాంద్యజనకముగ యుండును.

వేరు ఆకు గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ బిల్వమూలంతు మధురం త్రిదోషఘ్నం చర్దిశూలనుత్।
లఘు కృచ్ఛ్రహరం వాత కఫపిత్తవ్యనాశకం॥ పర్ణానిగ్రాహ
కాణిస్తు వాతనాశకరీణిచ॥

మారేడు వేరుచక్క మధురముగ, తేలికగ, యుండును. మరియు త్రిదోషములను, వాంతిని శూలను, మూత్రకృచ్ఛ్రము, వాతమును, కఫమును, పిత్తమును, నాశముచేయును. ఆకులు మలబద్ధకరముగ, వాతనాశకరముగ యుండును.

పత్రగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ తత్పత్రం కఫవాతామశూలఘ్నం గ్రాహిరోచనం॥

మారేడుఆకు కఫమును, వాతమును, ఆమమును, శూలను, హరించును. మలబద్ధకారి రుచిని కలిగించును.



పుష్పగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ నిహన్త్యాద్బిల్వజం పుష్పమతిసారం తృషాం వమిం॥

మారేడుపుష్పము అతిసారమును, దాహమును, వాంతిని, హరించును.

లేతకాయగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ బిల్వం బాలం కషాయోష్ణం పాచనం వహ్నిదీపనం।
సంగ్రాహి తిక్తకటుకం తీక్ష్ణం వాత కఫాపహం॥

మారేడు లేతకాయ వగరుగ, వేడిగ, పాచనకారిగ, జఠరదీపనముగ, మలబద్ధకరముగ, చేదుగ, కారముగ, తీక్ష్ణముగ, వాత, కఫములను హరించునదిగ యుండును.

పండుగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ పక్వం సుగంధిమధురం దుర్జరం గ్రాహిదోషలం॥

మారేడుపండు సుగంధముగమధురముగ, కఠినముగ జీర్ణమగునదిగ, మలబద్ధకరముగ దోషకారిగ యుండును.

ఎండుగుజ్జు గుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ కఫ వాతామశూలఘ్నీ గ్రాహిణీ బిల్వపేషికా॥

మారేడు పచ్చికాయ ఎండ యెండించి యుంచిన గుజ్జు కఫమును, వాతమును, ఆమమును, శూలను హరించును. మలబద్ధము చేయును.

లేతకాయోత్తమత రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ఫలేషు పరిపక్వేషు యేగుణాః సముదాహృతాః।
బిల్వాదన్యత్ర విజ్ఞేయా బిల్వమామం గుణోత్తరం॥

సమస్తఫలములు, పండినవెనుకనే విశేషగుణములు గలవగుచున్నవి. మారేడు మాత్ర మట్లు గాక లేతకాయయే విశేషగుణముగలదియై యున్నది.

తైలగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ బిల్వమజ్జాభవం తైలముష్ణం వాతహరం పరం।

మారేడుతైలము వేడియైనది, వాతమును హరించుటయం దుత్తమమయినది.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ బిల్వాః శ్లేష్మహరో బల్యో లఘురూక్షశ్చ పాచనః॥

మారేడుద్రావకము కఫహరముగ, బలకారిగ, తేలికగ, రూక్షముగ, పాచనకారిగ యుండును.

వివరణము.

మారేడువృక్షము చాలా పెద్దదిగా పెరుగును. దీనిఆకులు కొనలుగలిగి మూడు ఆకులు వక జోడుగా యుండును. ఈ ఆకులు శివపూజకు బహు పవిత్రమయినవి. ముఖ్యమైనవి. దీనికి ముండ్లుండును. కాయలు వెలగకాయలంత పరిమాణముగ యుండును. కొన్ని పొడవుగా గంగరేగు పండు ఆకారముగా అండముగా యుండును. దీనిని వైద్యములందు విశేషముక్కువతో యుపయోగింతురు. కాయ పచ్చిసమయములో ఆకుపచ్చగ, పండిన పసుపురంగుగ యుండి పండులోన వెలగగింజలవంటి గింజలు, బంకతోకూడిన గుజ్జు యుండును. పై పెంకు చాలా గట్టిగాయుండును. ఈపండ్లను భక్షిం

మును. ఇది సర్వశాస్త్రీయుండును. ఇది బృహత్పంచమూలములలో నొకటి. మూలప్రధానమగు
మాత్ర మూడు మాషములు మొదలు అయిదు మాషముల పర్యంతము.

కలిగొట్టుచెట్టు పేర్లు.

శ్లో॥ పాటలా కామదూతిః స్యాత్కుంభికా కాలవృంతికా।
స్వల్పమేఘా మఘోద్దూతీ తామ్రపుష్పాంబువాసినీ॥

పాటలా, కామదూతి, కుంభికా, కాలవృంతికా, స్వల్పమేఘా, మఘోద్దూతి, తామ్రపుష్పా, అంబువాసినీ, (కర్బుర, అమోఘా, దహా, వసకృష్ణవృంత, కాలవృంత, కుంభీ, తోయ... వాసినీ, పాటలీ, కాచస్థలీ, పబేరాక్షి, తోయపుష్పీ, తామ్రపుష్పీ, సుపుష్పికా, వసంతదూ... స్థాలీ, స్థిరగంధా, అంబువాసి, కాలవృంతి, అలిప్రియా, మధుదూతీ, అలివల్లభ, వసంతదూతి, ... ఇవి యఱ్ఱకలిగొట్టుచెట్టు సంస్కృతనామములు. హిందీ — పాడర, పాడరి. కన్నడము — ... అరవము — పద్రి. ల్యాటిన్ — విగ్నోనియా సువియొలెన్సు. Vignonia Suaviolens. Scientific (Bignonia Sualviolens).

తెల్లకలిగొట్టుచెట్టుపేర్లు.

శ్లో॥ సితపాటలికాచాన్యా సితకుంభీ ఫలేరుహా।
శ్వేతకుంభీ సితాహ్వాచ జ్ఞేయాధవలపాటలీ॥

సితపాటలిక, సితకుంభి, ఫలేరుహా, శ్వేతకుంభీ, సితాహ్వ, జ్ఞేయా, ధవలపాటలి, (... పాటలి, శ్వేతపాటల, శ్వేతపబేరాక్షి, శ్వేతఫలేరుహా, సితామోఘా, ఇవి తెల్లకలిగొట్టుచెట్టు సంస్కృతనామములు. హిందీ—సఫేదుపాడర. కన్నడము — బిలియహాదిరి. ల్యాటిన్ —సి... స్పెరమ్ ఫెలమాయిడిస్. Clerodendron phlomoides. Scientific (Stereospermum suaveolens.)

కాష్ఠ కలిగొట్టు పేర్లు.

శ్లో॥ కాష్ఠపబేరాక్షీకోన్యో మోతకో కాష్ఠపాటలీ॥

కాష్ఠపబేరాక్షి, మోక్షక, కాష్ఠపాటలి, కాష్ఠపాటల, కాష్ఠఫలేరుహా, ఇవి కాష్ఠకలిగొట్టు సంస్కృతనామములు. హిందీ—కాష్ఠపాడర.

యఱ్ఱకలిగొట్టు గుణము రాజనిఘంటు.

శ్లో॥ పాటలాతు రసేతిక్తా కటూష్ణా కఫవాతజిత్।
శోఫాధ్మానవమీ శ్వాస శమనీ సన్నిపాతనుత్॥

యఱ్ఱపూల కలిగొట్టు చేదుగ, కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును, శంజును, కడుపుబ్బరమును, వాంతిని, శ్వాసను, సన్నిపాతమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పాటలాతువరాతిక్తానుష్ణా దోషత్రయాపహా। అరుచిశ్వాసశోథాస్రచ్ఛర్ది
హిక్కాతృషాహరీ॥ పుష్పం కషాయం మధురం హిమం హృద్యం కఫా
స్రనుత్। పిత్తాతిసార హృత్కంఠ్యం ఫలం హిక్కాస్రపిత్తహృత్॥

యఱ్ఱపుష్పముల కలిగొట్టు వగరుగ, చేదుగ, వేడిగ, యుండును. మరియు త్రిదోషములను, అరుచిని, శ్వాసను, శంజును, రక్తదోషమును, వాంతిని, ఎక్కిళ్ళను, పిపాసను హరించును. పుష్పము వగరుగ, మధురముగ, శీతలముగ, హృదయానందకరముగ, యుండును. మరియు కఫమును,



రక్తదోషమును, పిత్తమును, అతిసారమును, హరించును. కాయ కంఠమునకు హితమైనది. మరియు ఎక్కిళ్ళను, రక్తదోషమును, పిత్తమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తపాటలికా తిక్తా కట్వీచోష్ణా కఫాపహా। సన్నిపాత శ్వాస వమిశోఫా
ధ్మాన వినాశయేత్॥ పుష్పాణి పాటలాయాస్తు స్వాదూనితువరాణిచ।
హృద్యాని శీతవీర్యాణి రక్తదోషహరాణిచ॥ దాహం కఫం పిత్తరోగం
పిత్తాతిసారహాణిచ। ఫలాని పాటలాయాస్తు శీతలానిచ గురూణిచ॥ తువ
రాణిచ తిక్తాని మధురాణి బుధాజగుః। మూత్రకృచ్ఛ్రం రక్తపిత్తం హి
క్కా వాత హరాణిచ॥

యఱ్ఱపుష్పముల కలిగొట్టు చేదుగ, కారముగ, వేడిగ, యుండును. మరియు కఫమును సన్నిపాతమును, శ్వాసను, వాంతిని, శంజును, కడుపుబ్బరమును, శమింపజేయును. పుష్పము మధురముగ, వగరుగ, మనప్రియముగ, శీతవీర్యముగ యుండును. మరియు రక్తదోషమును తాపమును, కఫమును, పిత్తరోగమును, పిత్తాతిసారమును హరింపజేయును. కాయలు శీతలముగ, గురుకరముగ, వగరుగ, చేదుగ, మధురముగ, యుండును. మరియు మూత్రకృచ్ఛ్రమును, రక్తపిత్తమును, ఎక్కిళ్ళను, వాతమును హరించును.

తెల్లకలిగొట్టు గుణము రాజనిఘంటు.

శ్లో॥ సితపాటలికాతిక్తా గుర్వుష్ణా వాతదోషజిత్।
వమీ హిక్కా కఫఘ్నీచ శ్రమశోషాపహారికా॥

తెల్లపుష్పముల కలిగొట్టు చేదుగ, గురుకరముగ, వేడిగ, యుండును. మరియు వాతదోషమును, వాంతిని, ఎక్కిళ్ళను, కఫమును, శ్రమను, శోషను, హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతాతు పాటలాచోష్ణా తిక్తాగుర్వీ సుగంధికా।
రక్తదోషారుచిశోషాశ్వాస తృష్ణావాంతి నాశినీ॥
హిక్కాం కఫంచ వాతంచ నాశయేదితి కీర్తితం॥

తెల్లపుష్పముల కలిగొట్టు వేడిగ, చేదుగ, గురుకరముగ, సుగంధముగ, యుండును. మరియు రక్తదోషమును, అరుచిని, శంజును, శ్వాసను, పిపాసను, వాంతిని, ఎక్కిళ్ళను, కఫమును, వాతమును నాశముచేయును.

భూమికలిగొట్టు గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ భూపాటలా కటూష్ణాచ బల్యా వీర్య వివర్ధినీ॥

భూమికలిగొట్టు కారముగ, వేడిగ, బలకరముగ, వీర్యవృద్ధిగ యుండును.

క్షుద్రకలిగొట్టు గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ క్షుద్రాతు పాటలా శ్వేతా స్నిగ్ధావ్రణశోధినీ।
కఫమేదం కుష్ఠ విషమండలాని వినాశయేత్॥

శ్వేతక్షుద్రకలిగొట్టు స్నిగ్ధముగ, వ్రణమును శుద్ధికరమనదిగ, యుండును. మరియు కఫమును, మేదోరోగమును, కుష్ఠును, విషదోషమును, మండలకుష్ఠును, నశింపజేయును.

బల్లి కలిగొట్టు గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ బల్లీ పాటలికాచోష్ణా వాతారోచక పిత్తహా ।
రక్తదోషంచ శోఫంచ నాశయే దితి కీర్తితం ॥

పెద్ద కలిగొట్టు వడిగలది. మరియు వాతమును, అరోచకమును, పిత్తమును, రక్త...
ముమ, సంజును నాశముచేయును.

దాహనివారకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పాటల్యా ఛ్ఛర్దిశోఫాస్ర తృష్ణా దాహారుచిర్హ్నరేత్ ॥

కలిగొట్టు దాహనివారకము వాంతిని, సంజును, రక్తదోషమును, పిపాసను, తాపమును, ...
హరించును.

వివరణము.

కలిగొట్టువృక్షము చాలగొప్పదిగా పెరుగును. దీనికర్ర చాలగట్టిది. ఇంస్లకు వేయు... నానిన్నపైతాట తెలుపుగామందముగా యుండును. ఆసలు రెమ్మ రెండుప్రక్కలను కరువ గలిగి ... మూడంగుళముల వెడల్పు గలిగి పొడవుగా ఆకారముగా యుండును. పుష్పములు యెరుపుగను తెలు...ను రెండు విధములుగా పూయును. యీవృక్షములు విశాఖపట్టణ మండలమందలి పాలకొండపర్వ...నందు విశేషముగాగలవు. దాని కేవల శిరిపురం జమీందారువారి నివాసగ్రామమగు ఉంగరాడ...ను విశేషముగా గలవు. ఇది బృహత్పంచమూలములలో నొకటి. మూలప్రధానమైనది. మూత్రమూలక్రి... మూడుమాసములు మొదలు అయిదు మాసములపర్యంతము.

నెల్లి చెట్టు పేర్లు.

శ్లో॥ అగ్నిమంథో మదః కేతురరణిర్వైజయంతికా ।
శ్రీపర్ణీ గంధపర్ణీచ తర్కారీ గణికారికా ॥

అగ్నిమంథ, మద, కేతు, అరణి, వైజయంతికా, శ్రీపర్ణీ, గంధపర్ణీ, తర్కారీ, గణికారికా, (... స్కంధ, కర్ణికా, గిరికర్ణికా, జయా, జయంతి, నాదేయీ, తేజోమంథ, జ్యోతిష్కా, పావక, అరణి, శ్రీపర్ణా, వహ్నిమంథ, మదన, జయ, పావకారణి, అగ్నిమదన, అరణికేతు, విజయ, అనంతా, నదీజా తనుత్వక్కా, విత్తమాత, వహ్నిమాల, అగ్నిబీజక, అగ్నిమంథాన, వహ్నిచ, రణకారకస్తు, తేజోవృక్ష, అనల, స్నావన, అగ్నిశోషక, ఇవి నెల్లిచెట్టు సంస్కృతనామములు. హిందీ—అరణి. కన్న డము—నరుబల. ల్యాటిన్—క్లెరోడెండ్రన్ ఫ్లోమోయిడ్స్. Clerodendran Phlomoides

తక్కలిచెట్టు పేర్లు.

శ్లో॥ క్షుద్రాగ్నిమంథ స్తపనో విజయా గణికాగ్నికా ।
అరణీతనుత్వల్పాచ తేజోవృక్ష స్తనుత్వచః ॥

క్షుద్రాగ్నిమంథ, తపన, విజయ, గణిక, అగ్నిక, అరణీ, తనుత్వల్పా, తేజోవృక్ష, తను త్వచ, (కణికాగ్నికా, నాదేయీ, అగ్నిమంథిని, జయా, గంధపత్రి, గంధపుష్పా, కృశానుగా, గణి కారిగ, లఘుమంథా, అరణికా, సౌగంధి, మహాక్షుద్ర, అగ్నిమదని, ఇవి తక్కలిచెట్టు సంస్కృత నామములు. హిందీ—చోటీ అరణి, గనియారీ. కన్నడము—నరుము.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తర్కారీ కటుకోష్ణాచ తిక్తానిల కఫాపహా ।
శోఫ శ్లేష్మాగ్నిమాంద్యార్శో విబంధాధ్మాన నాశనీ ॥



నెల్లిచెట్టు కారముగ, వేడిగ, చేదుగ, యుండును. మరియు వాతశోషమును, సంజును, కఫమును, అగ్నిమాంద్యమును, మొలలను, మలబద్ధమును, కడుపుబ్బరమును, నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అగ్నిమంథః శ్వయథుహృద్వీర్యోష్ణః కఫవాత హృత్ ।
పాండు నుత్కటుకస్తిక్త స్తువరో మధురోగ్నిదః ॥

నెల్లిచెట్టు వాపును హరించునది, ఉష్ణవీర్యమైనది, కఫవాతహరమయినది, పాండురోగ నాశకమయినది, కారముగలది, చేదుగలది, వగరుగలది, మధురసముగలది, జఠరదీప్తిని గలిగించునది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అగ్నిమంథో బృహత్స్వాత్తికః కటుశోష్ణోమధుః స్మృతః ।
తిక్తస్తువరక స్తగ్నిదీపకో వాతనాశనః ॥
ప్రతిశ్యాయం కఫం శోఫమర్శాంశ్చైవామవాతకం ।
మలరోధంచాగ్నిమాంద్యం పాండురోగం విమంతథా ॥
అనుంచ మేదోరోగంచ నాశయేదితి కీర్తితం ॥

నెల్లిచెట్టు కారముగ, వేడిగ, మధురముగ, చేదుగ, వగరుగ, జఠరదీపనముగ యుండును. మరియు వాతమును, శైత్యభారమును, కఫమును, వాపును, మొలలను, ఆమవాతమును, మలబంధమును, అగ్నిమాంద్యమును, పాండురోగమును, విషదోషమును, ఆమమును, మేదోరోగమును, నాశము చేయును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ అగ్నిమంథో గురుస్తిక్తో వాతశోఫామజిత్సరః ॥

నెల్లిచెట్టు గురుకరముగ, చేదుగ, విరేచనకారిగ, యుండును. మరియు వాతమును, సంజును, ఆమమును హరించును.

ఆకుగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ తచ్ఛాకం మధురం తిక్తం కఫ పిత్తానిలాపహం ।
అగ్నిదీప్తికరం బల్యం బృంహణం లఘుకీర్తితం ॥

నెల్లిఆకు మధురముగ, చేదుగ, కఫమును, పిత్తమును, వాతమును, హరించునదిగ, జఠరదీపన కారిగ, బలకరముగ, పుష్టికరముగ, తేలికగ యుండును.

తక్కలిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ లఘ్వగ్నిమంథస్యగుణాః ప్రోక్తా వృద్ధాగ్నిమంథవత్ ।
విశేషాల్లేపనే చోష నాహే శోఫేచ కీర్తితాః ॥

తక్కలిచెట్టు నెల్లిచెట్టు గుణములుగలదై యుండును. విశేషించి దీనిని పట్టువేసిన దీనిచే కాచిన, వాపును నివర్తిజేయును.

ద్వయగుణము రాజనిఘంటు.

శ్లో॥ అగ్నిమంథద్వయంచైవ తుల్యం వీర్యరసాదిషు ।
తత్ప్రయోగాను సారేణ యోజయేన్న్యమనీషయా ॥

నెల్లి, తక్కలి, రెండును రసవీర్యాదులయందు సమానమయినవి. బుద్ధిమంతులు యుక్తి ననుసరించి యుపయోగించునది.

దాళిశగుణము అర్క-ప్రకాశ.

శ్లో॥ అగ్నిమాంద్యోద్భవః శోఫ కృమి పాండు బలాసనుత్॥

గల్లిదాళిశము మంటను, కృమిని, పాండువ్రణను, కఫమును హరించును,

వివరణము.

గల్లి పెద్దవృక్షము. ఇది అరణ్యములయందు, పర్వతములయందు, చేలకంచెలలోను, ప... శాలియుండును. ఆకులు కోలలుగలిగి గుండ్రముగా, నునుపుగా, మృదువుగా, పొగరుగల వాసన కలిగియుండును. పుష్పములు తెలుపుగా చిన్నగుత్తులుగుత్తులుగా పూయును. కాయలు చిన్నవిగ... గుండ్రముగా గుత్తులుగా యుండును.

లక్కలి మధ్యమజాతి వృక్షము. దీని ఆకులు సుక్కలుగలిగి గల్లి ఆకులవలె గుండ్రము కొనగలిగి, గల్లిఆకువలెనే వాసనగలిగి యుండును. పుష్పములు చిన్నవివి. తెలుపుగా గుత్తు... యుండును. దీనిచెక్క మాత్రము బహుపలచనగా యుండి వొలిచిన పట్టువలె రాలును. ... చెక్కగారాదు. ఇది సర్వత్రాళియుండును. ఇవి మూలప్రధానమైనవి. బృహత్పంచమూలములలో నొకటి. మాత్ర ఒక మాషము.

నాగదుందిలము పేర్లు.

శ్లో॥ శ్యోనాకః శుకనాకశ్చకట్వాం శోధ కటంభరః।
మయూర జంఘోరలుకః ప్రియజీవః కుటన్నటః॥

శ్యోనాక, శుకనాక, కట్వంగ, కటంభర, మయూరజంఘ, అరలుక, ప్రియజీవ, కుటన్నట, (కట్వాంగ, నట, ఘంటుక, మండూకపర్ణ, భండూక, పత్రోర్ణ, శోణవృక్ష, దీర్ఘవృంత, భూతపుష్ప, అరటు, అరల, శోనక, విషనుత్, దీర్ఘవృంతక, పూతివృక్ష, వటు, ధ్వాంక్ష... గ్రివ, కల్లక, స్వర్ణవల్కల, ప్రియజీవ, శోషణ, భల్లూక, కుక్కుట, పృథుశింబా, పారిపాదప, ... దప్ప, భూతాటుక, పాదపృథు, ఇవి నాగదుందిలము సంస్కృతనామములు. హిందీ—శోనాపాఠా. కన్నడము—శోణ. అరవము—పన. ల్యాటిన్—Orocylum Indicum.

దుందిలము పేర్లు.

శ్లో॥ టుంటుకో దీర్ఘవృంతశ్చ టింటుకో కీరనాశనః।
పూతివృక్షో పూతినాగో భూతిపుష్పో మునిద్రుమః॥

టుంటుక, దీర్ఘవృంత, టింటిక, కీరనాశన, పూతివృక్ష, పూతినాగ, భూతిపుష్ప, మునిద్రుమ, (పూతిపత్ర, శ్యోనాక, పూతిపాదప, పృథుశింబీ, వసంతక, పీతపాదప, భల్లూక, టుంటుక, పీతాంగ, వాతారి, పీతవృక్ష, జంబూక, భూతసార, మండూకపర్ణ, పీతక, నిస్సార, జంఘస్త్రో... శోణ, విరోచన, భరిమకల్ప, కువట ఇవి దుందిలము సంస్కృతనామములు. హిందీ — టెంటు... కన్నడము—శోడిలమర. Scientific (Bignonia Indica)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్యోనాకస్తువరస్తిక్తః కటుశ్చాగ్నిప్రదీపనః। గ్రాహీపాకః శీతలో వృష్యో
బలదోవాతపిత్తహా॥ సన్నిపాత జ్వర కఫ త్రిదోషారుచి నాశనః। ఆమ
వాత కృమి వమి కాసాతిసార నాశనః॥ తృష్ణాం కష్టం నాశయతి శ్చైవ
మహాబర్హసేవణః॥



నాగదుందిలము వగరుగ, చేదుగ, కారముగ, జఠరదీపనముగ, మలబద్ధకరముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, బలకారిగ, యుండును. మరియు వాతమును, పిత్తమును, సన్నిపాతమును, జ్వరమును, కఫమును, త్రిదోషములను, అరుచిని, ఆమవాతమును, కృమిదోషమును, వాంతిని, దగ్గును, అతిసారమును, పిపాసను, కష్టమును, నాశముచేయును.

దుందిలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ టుంటుకో వాతజిద్గ్రాహీ శోఫఘ్నోగ్ని బలప్రదః।
తువరః శీతలస్తిక్తో వస్తిరోగహరః పరః॥
పిత్తశ్లేష్మమవాతారిః శ్వాసకాసారుచిజ్జయేత్॥

దుందిలపుచెట్టు వాతనివారకముగ, గ్రాహకముగ, మంటను హరించునదిగ, జఠరజనకముగ, బలప్రదముగ, వగరుగ, శీతలముగ, చేదుగ, యుండును. మరియు వస్తిరోగమును, పిత్తమును, కఫమును ఆమవాతమును, శ్వాసము, దగ్గును, అరుచిని, జయించును.

నాగదుందిల గుణము భావప్రకాశ.

శ్లో॥ శ్యోనాకోదీపనః పాకే కటుకస్తువరోహిమః। గ్రాహీ తిక్తోనిల శ్లేష్మ
పిత్తకాసప్రణాశనః॥ టుంటుకస్యఫలం బాలం రూక్షం వాత కఫాపహం।
హృద్యం కషాయం మధురం రోచనం లఘుదీపనం॥ గుల్మార్శః కృమి
హృత్ప్రౌఢం గురువాత ప్రకోపనం॥

నాగదుందిలము జఠరదీపనముగ, కటుపక్వముగ, వగరుగ, శీతలముగ, మలబద్ధకరముగ, చేదుగ, యుండును. మరియు వాతమును, కఫమును, పిత్తమును, దగ్గును నాశముచేయును.

నాగదుందిలపు లేతకాయ రూక్షముగ, వాతకఫహరముగ, హృదయానందముగ, వగరుగ, మధురముగ, రుచికరముగ, తేలికగ, జఠరదీపనముగ, యుండును. ముదురుకాయ గుల్మమును, మొలలను, కృమిని హరించును. గురుకరమైనది. వాతమును కుపితము చేయునది.

లేతకాయగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కోమలంతు ఫలంచాస్యతువరం మధురం లఘు। హృద్యం రుచ్యంపాచకం
చకంఠ్యంచాగ్నిప్రదీపనం॥ ఉష్ణంచకటుకం క్షారంగుల్మవాతకఫార్శనుత్।
అరుచించ కృమీంశ్చైవ నాశయేదితి కీర్తితం॥

నాగదుందిలపు లేతకాయ వగరుగ, మధురముగ, తేలికగ, మనఃప్రియముగ, రుచికరముగ పక్వకారిగ, కంఠమునకు హితవుగ, జఠరదీపనకారిగ, వేడిగ, కారముగ, క్షారముగ, యుండును. మరియు గుల్మమును, వాతమును, కఫమును. మొలలను, అరుచిని, కృమిని, నాశముచేయును.

ద్వయగుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్యోనాకయుగలం తిక్తం శీతలంచ త్రిదోషజిత్। పిత్తశ్లేష్మాతిసారఘ్నం
సన్నిపాత జ్వరాపహం॥ టుంటుఫలం కటూష్ణంచ కఫవాత హరం లఘు।
దీపనం పాచనం హృద్యంరుచి కృల్లవణాత్మకం॥

నాగదుందిలము, దుందిలము రెండును చేదుగ, శీతలముగ యుండును. మరియు త్రిదోషములను, పిత్తమును, కఫమును, అతిసారమును, సన్నిపాతమును, జ్వరమును, హరించును.

నాగదుందిలపుకాయ కారముగ, వేడిగ, కఫవాతహరముగ, తేలికగ, జఠరదీపనముగ, పాచనకారిగ, మనఃప్రియముగ, రుచికరముగ, లవణరసముగ, పులుపుగ యుండును.

జాలివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ శ్యోనాకజన్తు గుల్మాస్నం కృమిహృద్రుచిదీప్తికృత్ ॥

నాగదుండిలము చలికరముగ, జఠరదీప్తిగ యుండును. మరియు గుల్మమును, లలను, కృమిరోగమును, హరించును.

వివరణము.

నాగదుండిలము చాలా పెద్దవృక్షము. దీని చెక్క పైభాగము తెల్లపుగా యుండును. దీని కొమ్మలను పొడవుగల రెమ్మ చైలు పెద్దరి ఆకోమ్మలు యిరుప్రక్కలను కాదుగ ఆకులవలె కొంచము పెద్ద ఆకులుండును. దీనికాయ రెండు అంగుళముల వెడల్పుగ, ఫిరంగికత్తివంటి వంపుగ లీనర కొనయుండి. రెండు అడుగులవరకు పొడవుండును కాయ పండి యెండి పగిలి లోపటనుం పలచని బిళ్లలవంటి బీజములు గాలికెగిరిపోవును. ఇది అచ్చటచ్చట సంకటాయుండును. ఇది బృహత్పంచమూలములలో నొకటి. మూలప్రధానమయినది. మాత్ర ఒకమాషము.

వం:— శ్యోనాకమనగా పెద్దమానుచెట్టని చెప్పుచూ కొందరు ఉపయోగించుచున్నారు. పెద్దమాను "మహానింబ" యని నిఘంటులయందు వ్రయగా చెప్పబడినది గాన, శ్యోనాక మన పెద్దమకాదు, నాగదుండిలము, ఉత్తరసర్కారులలో పలుచోట్లను గలదు. విచారించిన తెలియును.

పెగ్గుమ్ముడుచెట్టుపేర్లు.

శ్లో॥ కాశ్మరీసర్వతో భద్రా శ్రీపర్ణీ కృష్ణవృంతికా।
గంభారీ కాశ్మరీ హీరా కాశ్మర్యా భద్రపర్ణికా ॥

కాశ్మరీ, సర్వతోభద్రా, శ్రీపర్ణీ, కృష్ణవృంతికా, గంభారీ, కాశ్మరీ, హీరా, కాశ్మర్యా, భద్రపర్ణికా, (మధుపర్ణికా, కాశ్మరి, పీతరోహిణి, కృష్ణవృంతా, మధురసా, మహాకుసుమికా, భద్రా, గోపభద్రికా, గంభారికా, వమురా, సర్వభద్రా, కృష్ణఫలా, కట్ఫలా, సర్వతోభద్రా, స్నిగ్ధపర్ణీ, సుభద్రా, గంభారీ, గోపభద్ర, క్షీరిణీ, విదారిణీ, మహాభద్రా, మధుభద్రా, స్వాదుభద్రా, కృష్ణా, అశ్వేతా, రోహిణీ, గృష్టి, స్థూలత్వచా, మధుమతీ, సుఫలా, మేదినీ, మహాకుముద, సుభద్ర, త్వచ, గృష్టి, మహాకుముదికా, పీతఫల, గాంధారి, సూక్ష్మవృంతికా, సదాభద్ర, సఫలా, రోహిణీ, ఇవి పెగ్గుమ్ముడు సంస్కృతనామములు. మరియు పాలుగుమ్ముడనియు, గుమ్ముడుచేవ యనియు కూడా తెలుగుపేర్లు గలవు. హిందీ—ఖుంభారీ, గంభేర. కన్నడము—శీవనీ. ల్యాటిన్—మ్మెలినా ఆర్బోరియా. Gmilina Arboria.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాశ్మరీ కటుకాతిక్తా గురూష్ణా కఫశోషనుత్ ।
త్రిదోష విషదాహార్తి జ్వరతృష్ణా స్రదోషజిత్ ॥

పెగ్గుమ్ముడు కారముగ, చేదుగ, గురుకరముగ, వేడిగ యుండును. మరియు కఫమును, శోషను, త్రిదోషములను, విషదోషమును, తాపమును, జ్వరమును, పిపాసను, రక్తదోషమును జయించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కాశ్మరీతువరా తిక్తా వీర్యోష్ణా మధురా గురుః ।
దీపనీ పాచనీ మేధ్యా భేదినీ భ్రమశోషజిత్ ।
దోషతృష్ణామశూలార్శో విష దాహ జ్వరాపహః ॥



పెగ్గుమ్ముడు వగరుగ, చేదుగ, ఉష్ణవీర్యముగ, మధురముగ, గురుకరముగ, జఠరదీపనముగ, పాచనకారిగ, తెలివినిగలిగించునదిగ, విరేచనకారిగ యుండును. మరియు భ్రమను, శోషను, పిపాసను, ఆమమును, శూలను, మొలలను, విషదోషమును, తాపమును, జ్వరమును హరించును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ కాశ్మరీ జ్వరశూలఘ్నీ వీర్యోష్ణా మధురో గురుః । బాలం వాతకరం తత్ఫలం వృష్యంచాగ్ని మాంద్యకృత్ ॥ తరుణం మధురం రుచ్యం బృంహణం బలవీర్య కృత్ । పిత్తార్శో మేహా శోషఘ్నం మలమూత్రకరంపరం । తత్పల్లవంతు మధురం వాతగుల్మ విదాహనుత్ । ఆధ్మాన సన్నిపాతామనాశనం త్వగ్ని దీపనం ॥ తత్పుష్పం వాతలం గ్రాహిహిపిత్తా సృక్పిత్తరాపహం । ఫలంరసా యనం శీత్యం బృంహణం శుక్రలం గురు ॥ వాత పిత్త క్షయ తృషారక్త మూలవిబంధనుత్ ॥

పెగ్గుమ్ముడు జ్వరనివారకముగ, శూలహరముగ, ఉష్ణవీర్యముగ, మధురముగ, గురుకరముగ యుండును.

పెగ్గుమ్ముడు లేతకాయ వాతకరముగ, రక్తపిత్తప్రదముగ, అగ్నిమాంద్యకారిగ యుండును.

పెగ్గుమ్ముడు ముదురుకాయ మధురముగ, రుచికరముగ, పుష్టికరముగ బలప్రదముగ, వీర్యజనకముగ, మలమూత్రములను కలిగించునదిగ యుండును. మరియు పిత్తమును, మొలలను, ప్రమేహమును, శోషమును హరించును.

పెగ్గుమ్ముడు లేత చిగురుటాకులు మధురముగ, జఠరదీపన కారిగయుండును. మరియు వాతమును, ఆమమును నశింపజేయును.

పెగ్గుమ్ముడు పుష్పము వాతకారిగ, మలబద్ధకారిగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును ప్రదరరోగమును నివారణజేయును.

పెగ్గుమ్ముడు ఫలము ఆయురారోగ్యముల నిచ్చునదిగ, వెంట్రుకలకు హితవుగ, పుష్టికరముగ, శుక్లజనకముగ, గురుకరముగ యుండును. మరియు వాతమును, పిత్తమును, క్షయరోగమును, పిపాసను, రక్తమొలలను, మలబద్ధమును హరించును.

ఫలగుణము భావప్రకాశ.

శ్లో॥ తత్ఫలం బృంహణం వృష్యంగురుకేశ్యం రసాయనం ॥ వాతపిత్తతృషా రక్తక్షయ మూత్రవిబంధహృత్ ॥ స్వాదుపాకే హిమం స్నిగ్ధం తువరామ్లం విశుద్ధికృత్ । హన్యాద్దాహతృషా వాతరక్త పిత్త క్షత క్షయాన్ ॥

పెగ్గుమ్ముడు పండు పుష్టికరముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, వెంట్రుకలకు హితవుగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ, మధురపక్వముగ, శీతలముగ, స్నిగ్ధముగ, వగరుగ, పులుపుగ, శోషమును శుద్ధిపరచునదిగ యుండును. మరియు, వాతమును, పిత్తమును, దాహమును, రక్తదోషమును, క్షయరోగమును, మూత్రబద్ధమును, తాపమును, పిపాసను, వాతరక్తమును, పిత్తమును, క్షయను హరించును.

వేరుగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ గంభారీ మూలమత్యుష్ణమహితం మానుషేషుతత్ ॥

పెగ్గుమ్ముడువేరు అధిక వేడిగలదిగాన మానవుల కహితమైనది.

వృక్షపలాదులగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కాశ్మరీకటుకాతిక్తా స్వాద్వుష్ణా తువరాగురుః । మధురాదీపనీ మేధ్యా పాచనీ భేదికామతా ॥ హృద్యాతృషామ శూలఘ్నీ కఫశోఫ త్రిదోషహా ॥

విషదాహ జ్వరరక్తదోషార్శో భ్రమనాశనీ॥ శోషనాశకరీప్రోక్తా ఫలం వృష్యం గురుస్మృతం। ధాతువృద్ధికరం శీతం స్వాదుకుశీతం రసాయనం స్నిగ్ధంబుద్ధిప్రదం చామ్లంతువరం మూత్రలంగురు। మూత్రకృచ్ఛ్రం రక్తపిత్తం రక్తదోషాను వాతకం॥ తృషాందాహం ఆమవాతం రక్తపిత్తం క్షతక్షయం। ప్రదరం నాశయత్యేవ ఫలమజ్జాతుశీతలా॥ మధురాగ్నిహీనో లిక్తావాతలాతువరామతా। బల్యావృష్యారక్తదోష కఫపిత్తహరామతా॥ ప్రదరం నాశయత్యేవ ఋషిభిః పరికీర్తితా॥

పెగ్గమ్మడు కారముగ, చేదుగ, స్వాదిష్టముగ, వేడిగ, వగరుగ, గురుకరముగ, ...ముగ, జఠరదీపనకారిగ, తెలివిని కలిగించునదిగ, పాచనకారిగ, విరేచనకారిగ, మనః ప్ర... యుండును. మరియు పిపాసను, ఆమమును, శూలను, కఫమును, సంజను, త్రిదోషములను, శ్వా... జ్వరమును, రక్తదోషమును, భ్రమను, శోషను నాశముచేయును.

పెగ్గమ్మడుపండు శుక్లవృద్ధిగ, గురుకరముగ, ధాతువృద్ధిగ, వెంట్రుకలకు హితవుగ, ...ముగ, శీతలముగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ, స్నిగ్ధముగ, బుద్ధిప్రదముగ, పులుపుగ, ... మూత్రజనకముగ, గురుకరముగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, రక్తపిత్తము, రక్తస్రావము, ఆమవాతమును, పిపాసను, తాపమును, క్షయను, వాతమును, రక్తదోషమును, పిత్తమును, క్షతక్షయ... ప్రదరరోగమును నశింపజేయును.

పెగ్గమ్మడుపండులోనిపప్పు శీతలముగ, మధురముగ, మలబద్ధకరముగ, చేదుగ, వాత... రిగ, బలకరముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు రక్తదోషమును, కఫమును, పిత్తమును, ప్రద... మును నాశముచేయును.

దారికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ గాంధారికోథాగ్రింతి తృష్ణాశూలార్శో విషదాహనుత్॥

పెగ్గమ్ముడుదారికము భ్రాంతిని, పిపాసను, శూలను, మొలలను, విషరోగమును, దా... మును హరించును.

వివరణము,

పెగ్గమ్మడు చాలగొప్పవృక్షము దీనిచెక్కపైభాగము తెలుపుగాయుండును, చెక్కపగ... టుచెట్టిన పాలుగమ్మును, ఆకులు, రావిఆకులవలె కొసలుగలిగి, ఆకుమొదటిభాగము రావిఆకువ... వెడల్పుయుండి, ఆకువెనకభాగమునందు సన్నముబూడిదవల్లు తెల్లనిదిగాయుండి, లోపటిభాగము ... పచ్చగ నునుపుగాయుండును. పచ్చని పూలుపూచి కాయలుకాచును. ఈపండ్లను,ఖర్జూర ద్రా... పండ్లవలె తృప్తికరాపథ్యములలో విశేషయుపయోగములుగలవు. ఇది ఆరణ్యములలోను పర్వతము... యందు సర్వత్రా విశేషముగాగలదు, ఇది బృహత్పంచమూలములలో నొకటి. దీనివేరునందు విశేష... డిగలదు. గాన మూలప్రధానమైనదైనను చెట్టుచెక్క నుపయోగించుట మంచిది. మాత్రబలకమాషము.

చల్లగుమ్ముడుచెట్టుపేర్లు.

శ్లో॥ కట్ఫలం లఘుకాశ్మర్య శ్రీపర్ణీకుముద స్తథా।
సోమవల్కో మహాకుంభీ భద్రాశ్రీభద్రవతీశివా॥

కట్ఫలం, లఘుకాశ్మర్య, శ్రీపర్ణీ, కుముద, సోమవల్క, మహాకుంభీ, భద్రా, భద్రవతీ, శివా, (కుంభీ, వ్యూహఫల, కుముదికా, శ్రీపర్ణికా, కైటర్య, కుంభికా, భద్రవల్లీ, కాఫలా, కుంభీపాకీ, ప్రవర... కుముదీ, సోమవృక్ష, రోహిణీ, ...



ఉగ్రగంధా, భద్రగిరంజక, భద్రాంజనక, కాయఫల ఇవి చల్లగుమ్ముడుచెట్టు సంస్కృతనామములు. హిందీ—కాయఫల. కన్నడము—కిరుకవల్లి. ల్యాటిన్—మిరికాసాపిడా. Myricasapaid.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కట్ఫల స్తువర స్తిక్తః కటుర్వాత కఫజ్వరాన్।
హంతిశ్వాస ప్రమేహార్శః కాసకంఠా మయారుచీః॥

చల్లగుమ్ముడు వగరుగ, చేదుగ, కారముగ యుండును. మరియు వాతమును, కఫమును, జ్వరమును, శ్వాసను, ప్రమేహమును, మొలలను, దగ్గును, కంఠరోగమును, అరుచిని హరించును. మరియు రాజనిఘంటు.

శ్లో॥ కట్ఫలం కటురుష్ణశ్చ కాసశ్వాస జ్వరాపహా।
ఉగ్రదాహ హారోరుచోశ్చ ముఖరోగశమప్రదః॥

చల్లగుమ్ముడు కారముగ, వేడిగ యుండును. మరియు దగ్గును, శ్వాసను, జ్వరమును, ఉగ్రతాపమును, ముఖరోగమును శమింపజేయును. రుచికరమైనది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కట్ఫలం రుచిదం చోష్ణంతువరం కటుతిక్తకం। కాసం శ్వాసం చోగ్రదాహం ముఖరోగం జ్వరంతథా॥ కఫవాతాప్రమేహార్శో రుచిగుల్మ గలామయాన్॥
అగ్నిమాంద్యం పాండురోగం గ్రహణీంచైవ నాశయేత్॥

చల్లగుమ్ముడు రుచికరముగ, వేడిగ, వగరుగ, కారముగ, చేదుగ యుండును. మరియు దగ్గును, శ్వాసను, ఉగ్రతాపమును, ముఖరోగమును, జ్వరమును, కఫమును, వాతమును, ప్రమేహమును, మొలలను, అరుచిని, గుల్మమును, గలరోగములను, అగ్నిమాంద్యమును, పాండురోగమును, గ్రహణిని నశింపజేయును.

దారికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కట్ఫలోర్ధః శ్వాసకాస ప్రమేహార్శో రుచింహరేత్॥

చల్లగుమ్ముడు దారికము శ్వాసను, దగ్గును, ప్రమేహమును, మొలలను, అరుచిని హరించును.

వివరణము.

చల్లగుమ్ముడు మధ్యమాకారవృక్షము ఇది అరణ్యములలోను, పర్వతములయందు చేలకంచె లలోను సర్వత్రా విశేషముగాయుండును. దీనికొమ్మను సమీప సమీపముగా రెండు ప్రక్కలను మొకదానికి మొకటి ఎదురుగా చిల్లలుండును. ఆకులు చిన్నవిగా చిల్లలుగలిగి గుత్తిగాయుండును. పువ్వులు గులగా పసుపుపచ్చ రేకులుగలిగి బహుఅందముగా యుండును. కాయలు గుండ్రముగా ఉసిరికాయలంత పలుచుముగా గుత్తులుగా యుండును. దీనికొమ్మ కర్రలతో చల్ల చిలుకుటను కవ్వము లుచేయుదురు. అందుననే దీనిని చల్లగుమ్ముడని చెప్పుదురు. దీనికి గుమ్ముడు శేగను నామాంతరము వినుంటు లయందుగలదు. దీనిచెక్కనే కట్ఫలమనియెదరు. మాత్రనొకమాషము.

నీలిచెట్టు పేర్లు.

శ్లో॥ నీలినీ నీలికా గ్రామ్యా శ్రీఫలా భారవాహినీ।
రంజనీ కలికా మేళా తూణీ తూత్థావిశోధనీ॥

నీలినీ, నీలికా, గ్రామ్యా, శ్రీఫలా, భారవాహినీ, రంజనీ, కలికా, మేళా, తూణీ, తూత్థా, విశోధిని, నీలీ, నీలా, నీలపుష్పికా, గ్రామీణా, మేఘవర్ణా, పర్ణలా, తుంబీ, క్లీతకా,

శాలా, మధుపర్ణికా, గ్రామీణా, తుత్థా, దోలా, తూలికా, దోలినికా, ఆస్లికా, గ్రామీణి, దోల్లీ, మేలా, తుచ్ఛా, నీలపత్రీ, రాఙ్జీ, నీలపుష్పీ, కాలీ, శ్యామా, శోథనీ, భద్రా, భారవాహీ, మోచ కృష్ణా, వ్యంజనకేశీ, మహాఫలా, అసితా, క్లీతనీ, కేశీ, చారటికా, గంధపుష్పా, శ్యామలికా, రంగ పత్రీ, స్థిరరంగా, రంగపుష్పీ, వాంతికా, అంజనకేశికా, చారటీ, విజయా, గంధపుష్పీ, స్థిరరాగ కారీ, వృత్తికా, జటకేశికా, నీలపాళిరుణికా, నీలకేశికా, చారటీ, అమృతా, ఉపధూత, గ్రా మహా, అవకాశనాశన, ఆశీ, ఇవి నీలిచెట్టు సంస్కృతనామములు. హిందీ—నీలి, నీల. కన్నడము—నీలి. అరవము—నీలి, అవిరి. ఆంగ్లము—ఇండిగోప్లాంటు. Indigoplant.

గుణము భావప్రకాశ.

శ్లో॥ నీలినీ రేచినీ తిక్తా కేశ్యా మోహభ్రమాపహా।
ఉష్ణాహం త్యుదర ప్లీహ వాతరక్త కఫానిలాన్ ॥
ఆమవాత ముదావర్తం మదంచ విషముద్ధతం ॥

నీలిచెట్టు విరేచనకారిగ, చేదుగ, వెంట్రుకలకు హితవుగ, వేడిగ యుండును. మరియు మోహమును, భ్రమను, ఉదరరోగమును, ప్లీహవ్యాధిని, వాతరక్తమును, కఫమును, వాతమును, ఆమ వాతమును, ఉదావర్తమును, మదమును, విషదోషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నీలీతుకటుకాతిక్తా కేశ్యాచోష్ణా సరామతా। వ్యంగశ్లేష్మోదరం మోహం హృద్రోగంచ భ్రమంతథా॥ వాతరక్త ముదావర్త మామవాతం కఫం జయేత్। మదం కాసం విషం చామం వాతం గుల్మం జ్వరం తథా॥ కుష్ఠం కృమీంచోదరంచ ప్లీహంచైవ వినాశయేత్ ॥

నీలిచెట్టు కారముగ, చేదుగ, వెంట్రుకలకు హితవుగ, వేడిగ, విరేచనకారిగ యుండును. మరియు వ్యంగ్యవాతమును, కఫోదరమును, మోహమును, హృద్రోగమును, భ్రమను, వాతరక్తమును, ఉదావర్తమును, ఆమవాతమును, కఫమును, మదమును, దగ్గును, విషదోషమును, ఆమమును, వాత మును, గుల్మమును, జ్వరమును, కుష్ఠను, కృమిని, ఉదరవ్యాధిని, ప్లీహరోగమును, నాశము చేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ నీలీతు కటుతిక్తోష్ణా కేశ్యా కాస కఫామనుత్।
మరుద్విషోదరవ్యాధి గుల్మజంతు జ్వరాపహా ॥

నీలిచెట్టు కారముగ, చేదుగ, వేడిగ, వెంట్రుకలకు హితవుగ యుండును. మరియు దగ్గును, కఫమును, ఆమమును, వాతమును, విషవికారమును, ఉదరవ్యాధిని, గుల్మమును, జంతుదోష మును, జ్వరమును హరించును.

పెద్దనీలిచెట్టు పేర్లు.

శ్లో॥ అన్యాచైవ మహానీలీ అమలా రాజనీలికా।
తుత్థా శ్రీఫలికా మేలా కేశార్హా భృశపత్రికా ॥

అన్యనీలీ, మహానీలీ, అమలా, రాజనీలికా, తుత్థా, శ్రీఫలికా, మేలా, కేశార్హా, భృశ పత్రికా, (అమరా, భద్రపత్రికా, బహిఃశాఖీ, ధారుణీ, రుణాపహా, కనేగుహా, క్లీతకికా, వివర్ధద్రగా ద్వారుకర్ణా, మనోహరి, దృష్టిప్రకాశినీ, శ్వాసకాసఘ్నీ. విషమర్దినీ ఇవి పెద్ద నీలిచెట్టు సంస్కృ తనామములు. హిందీ—బడానీల. కన్నడము—హిరియనీలి. అరవము—పెరియఅవిరి. ల్యాటిన్—ఇండిగోఫెరాటిన్క్టోరియా. Indigofera Tincroria.



గుణము రాజనిఘంటు.

శ్లో॥ మహానీలీ గుణాఢ్యాస్యా ద్రంగశ్రేష్ఠా సువీర్యదా।
పూర్వోక్తనీలికాదేస్యా సుగుణాసర్వకర్మసు ॥

పెద్ద నీలిచెట్టు అధికగుణము గలది. శ్రేష్ఠమైనరంగుగలది. యోగ్యమగు వీర్యముగలది. నీలికన్నను అన్నివిషయములలోను సుగుణములుగలదియైయున్నది.

వివరణము.

నీలి వెంపలిచెట్టువంటి గుబురుజాతిచెట్టు. ఆకులు వెంపలిఆకులకన్న కురుచగా గుండ్రముగా నలుపురంగుగలిగి యుండును. కాయలు వెంపలికాయలకన్న సన్నముగా గుండ్రముగా యుండును. దీనిని పైరుచేసి కొమ్మలనహితముగాకోసి అందుకు ఏర్పడిన నీటితొట్లలో ఊరవేసి, ఆ సారమును నుండి నీలిమందును తయారుచేయుదురు. అది రంగులకు పనికివచ్చును. ఇవి చిన్న పెద్ద భేదములచేరను రెండువిధములుగా యుండును. సర్వత్రా దొరుకును. వాడుకయందు వేరు నుపయోగింతురు. మాత్ర ఒక మాసము,

వెంపలిచెట్టు పేర్లు.

శ్లో॥ శరపుంఖా కాండపుంఖా బాణపుంఖేషు పుంఖికా।
జ్ఞేయా సాయకపుంఖాచ ఇషుపుంఖాచ కాలికా ॥

శరపుంఖ, కాండపుంఖా, బాణపుంఖ, ఇషుపుంఖికా, సాయకపుంఖ, ఇషుపుంఖ, కాలికా (కాలశాక, ప్లీహారి, ప్లీహశత్రు, నీలవృక్షాకృతి, పుంఖిక, కాలకా, ఇవి వెంపలిచెట్టు సంస్కృతనామ ములు హిందీ—సర్ఫోక. కన్నడము—యెరదుకొగ్గి. అరవము—కొళ్ళుకాయ్వేళై. ఆంగ్లము—పర్పుల్ టెఫ్రోసియా. Purple Tephrosia.

తెల్ల వెంపలిచెట్టు పేర్లు.

శ్లో॥ శరాభిధాచ పుంఖాస్యా చ్ఛ్వేతాఢ్యా సితసాయకా।
సితపుంఖా శ్వేతపుంఖా శుభ్రపుంఖాచ పంచధా ॥

శ్వేతశరపుంఖా, సితసాయకా, సితపుంఖా, శ్వేతపుంఖా, శుభ్రపుంఖా, ఇవి తెల్ల వెం పలిచెట్టు సంస్కృతనామములు. హిందీ—సఫేదుసరఫోకా. కన్నడము—బిళియకొగ్గి. ల్యాటిన్—టెఫ్రోసియా పర్పూరియా. Teprosia Purpurea.

గుణము భావప్రకాశ.

శ్లో॥ శరపుంఖోయకృత్ప్లీహా గుల్మ వ్రణవిషాపహా।
తిక్తః కషాయః కాసాస్ర శ్వాస జ్వర హరోలఘుః ॥

వెంపలిచెట్టు చేదుగ, వగరుగ, యుండును. మరియు యకృత్దోషమును, ప్లీహవ్యాధిని, గుల్మమును, వ్రణమును, విషదోషమును, దగ్గును, రక్తదోషమును, శ్వాసను, జ్వరమును, హరించును. తేలికయినది.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శరపుంఖా కటూష్ణాచ క్రిమివాత రుజాపహా।
శ్వేతాత్వేషా గుణాఢ్యాస్యా త్ప్రశస్తాచ రసాయనే ॥

వెంపలిచెట్టు కారముగ, వేడిగ, యుండును. మరియు క్రిమిదోషమును, వాతవ్యాధిని, హరించును. తెల్లవెంపలి వెంపలికన్న అధికగుణముగలది. మరియు రసాయనకర్మ కుత్తమమయినది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శరపుంఖాతు కటుకాతిక్తోష్ణావీర్యా లఘుః। యకృత్కృమిప్లీహ గుల్మ వ్రణకాస విషాపహా॥ శ్వాసాస్రరక్తదోషఘ్నీ హృద్రోగకఫజార్తిహా। వాతం కఫోదరం వ్యంగ్యం గలత్కుష్ఠంచ నాశయేత్॥ శ్వేతాయాశ్శర పుంఖాయా రక్తాతోప్యధికా గుణాః॥

వెంపలిచెట్టు కారముగ, చేదుగ, వేడిగ, వగరుగ, తేలికగ, యుండును. మరియు యకృద్దోషమును, కృమివికారమును, ప్లీహవ్యాధిని, గుల్మమును, వ్రణమును, దగ్గును, విషదోషమును, శ్వాసను, మొలలను, రక్తదోషమును, హృద్రోగమును, కఫమును, జ్వరమును, వాతమును, కఫోదరమును, వ్యంగ్యరోగమును, గలరోగమును, కుష్ఠును, నాశముచేయును. మరియు యెఱ్ఱవెంపలికన్న తెల్లవెంపలి అధికగుణముగలది.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ శరపుంఖోద్భవః ప్లీహాగుల్మవ్రణవిషాపహః॥

వెంపలిద్రావకము ప్లీహవ్యాధిని, గుల్మమును, వ్రణమును, విషదోషమును హరించును.

వివరణము.

వెంపలి నీలిచెట్టువంటి క్షుపజాతిచెట్టు. ఆకులు నీలి ఆకులకన్న వెడల్పు తక్కువగ, పొడవు యెక్కువగ, నలుపురంగు లేకను చింతఆకు ఆకారముగా యుండును. పుష్పములు యెఱుపుగా ఊదాగాకూడా యుండును. కాయలు బల్లపరుపుగా అంగుళమున్నర వెడల్పుగ యుండును. కొన్నిచెట్ల కాయలను నూగుకూడాయుండును. సర్వత్రా విశేషముగాయుండును.

తెల్లవెంపలి వెంపలిచెట్టు ఆకారముగానేయుండును గాని, దీనికొమ్మలు మొండలుగనవి యెఱ్ఱవెంపలి వానికన్న తెలుపుగాయుండును, పుష్పము అతితెలుపుగాయుండును. కాయలు యెఱ్ఱవెంపలికాయలవలెనే యుండును, ఇది అచ్చటచ్చట స్వల్పముగాయుండును, ఈ తెల్లవెంపలి పూయునది మరియొకటి భూమిమీద పడి వ్యాపించియుండును, ఇది విశేషముగా యుండును, వాడుకయందు వెంపలివేరు నుపయోగింతురు, మాత్రఏకమాషము.

ముల్లువెంపలిచెట్టు పేర్లు.

శ్లో॥ కంటాలుః కంటపుంఖా స్యాత్కంటాలుః కంటపుంఖికా॥

కంటాలు, కంటపుంఖా, కంటాలు, కంటపుంఖికా, (కంఠపుంఖా, కంఠపుంఖికా, ఖండపుంఖా, ఖండాంకు, ఖండపుంఖికా, ఇవి ముల్లువెంపలిచెట్టు సంస్కృతనామములు. హిందీ — కంఠపుంఖ. కన్నడము — ముళ్ళుగొగ్గి. అరవము — ముట్కారండి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కంటపుంఖా కటూష్ణాచ కృమిశూల వినాశనీ॥

ముల్లువెంపలి కారముగ, వేడిగ, కృమిహరముగ, శూలనాశకముగయుండును.

వివరణము.

ముల్లువెంపలి వాడియైన సన్నని ముండ్లుగలక్షుప. ఆకులు జమ్మిఆకులవలె బహు చిన్నవిగా యుండును. పుష్పములు, చిన్నవిగా అతితెలుపుగా యుండును. కాయలు సన్నగా యుండును. ఇది సర్వత్రాయుండును. వాడుకయందు దీనివేరు నుపయోగింతురు, మాత్రఏకమాషము.



బోడతరము పేర్లు.

శ్లో॥ ముండీభిక్షు పరివ్రాజీ శ్రావణీచ తపోధనా।
ప్రవ్రజితా కుంభలాద పావనీచ పలంకషా॥

ముండీ, భిక్షు, పరివ్రాజీ, శ్రావణీ, తపోధనా, ప్రవ్రజితా, కుంభలా, పావనీ, పలంకషా, (శ్రావణజా, శ్రీమతీ, రక్తా, భూతఘ్నీ, కదంబపుష్పా, అరుణా, ముండితికా, పరివ్రాజికా, శ్రావణాహ్వా, శ్రావణశీర్షకా, ఇవి బోడతర సంస్కృతనామములు. హిందీ — ముండీ. కన్నడము — కిరుబోడతర, అరవము — శివకరంతై. ల్యాటిన్ — స్ఫెరాన్తస్ ఇండికస్. Sphaerathus Indicus.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్రావణీతు కషాయాస్యాత్కటూష్ణా కఫపిత్తనుత్।
ఆమార్తి సార కాసఘ్నీ విషచ్ఛర్దివినాశినీ॥

బోడతరము వగరుగ, కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, ఆమమును, అతిసారమును, దగ్గును, విషదోషమును, వాంతిని నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్రావణీతు కషాయోష్ణా పాకేకట్వీచ తిక్తకా। మధురాథేవకా లఘ్వీ మేధ్యాబల రసాయనా॥ గలగండం గండమాలా మపచీం కఫవాతకం। ప్లీహామేద మదోన్మాదం శ్లీపదం పాండురోగకం॥ అరుచింయోని శూలంచ కాసమర్శాంచ కృచ్ఛ్రకం। పిత్తంచామ మపస్మారం ఛర్దించైవ వినాశయేత్॥

బోడతరము వగరుగ, వేడిగ, కటువిపాకముగ, తీక్ష్ణముగ, మధురముగ, విరేచనకారిగ, తేలికగ, తెలివినిగలిగించునదిగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును. మరియు గలగండమును, గండమాలను, అపచిని, కఫమును, వాతమును, ప్లీహరోగమును, మేదోరోగమును, ఉన్మాదమును, బోదకాలిని, పాండురోగమును, అరుచిని, యోనిశూలను, దగ్గును, మొలలను, మూత్రకృచ్ఛ్రమును, పిత్తమును, ఆమమును, అపస్మారమును, కృమిరోగమును, శ్వాసను, కుష్ఠును, విషదోషమును, అతిసారమును, వాంతిని నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ముండికాత్యంతబలకృత్ ప్లీహామోహా నిలార్తిజిత్॥

బోడతరద్రావకము అధికబలకరమైనది. మరియు ప్లీహరోగమును, మోహమును, వాతమును హరించును.

పెద్దబోడతరము పేర్లు.

శ్లో॥ మహాముండీ లంబుశాలా మహాశ్రావణికాతథా।
నదీకదంబ ముండాఖ్య కోద్రిదమూడా అలంబుషా॥

మహాముండీ, లంబుశాలా, మహాశ్రావణికా, నదీకదంబ, ముండాఖ్యా, కోద్రిదమూడా, అలంబుషా, (మహాశ్రావణీ, లోచనీ, కదంబపుష్పీ, వికచా, పలంకషా, భూకదంబికా, అవ్యథా, అతిరచస్వైరి, మహాముండనికా, మూడా, స్థవిర, లోచనీ, భూకదంబా, వృద్ధా, ఛిన్నగ్రంథికా, నీలకదంబికా, బోడా, మహాభిక్షు, మహాపరివ్రాజి, లోభనీయా, భూతవృక్ష, నీలపాల, మహాతపోధనా, ఇవి పెద్ద

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శరపుంఖాతు కటుకాతిక్తోష్ణాతువరా లఘుః। యకృత్కృమిప్లీహా గుల్మ వ్రణకాస విషాపహా॥ శ్వాసాస్రరక్తదోషఘ్నీ హృద్రోగ కఫజ్వరార్తిహా। వాతం కఫోదరం వ్యంగ్యం గలత్కుష్ఠంచ నాశయేత్ ॥ శ్వేతాయాశ్శర పుంఖాయా రక్తాతోప్యధికా గుణాః ॥

వెంపలిచెట్టు కారముగ, చేదుగ, వేడిగ, వగరుగ, తేలికగ, యుండును. మరియు యకృద్దోషమును, కృమివికారమును, ప్లీహవ్యాధిని, గుల్మమును, వ్రణమును, దగ్గును, విషదోషమును, శ్వాసను, మొలలను, రక్తదోషమును, హృద్రోగమును, కఫమును, జ్వరమును, వాతమును, కఫోదరమును, వ్యంగ్యమును, గలరోగమును, కుష్ఠును, నాశముచేయును. మరియు యఱ్ఱవెంపలికన్న తెల్లవెంపలి అధిక గుణముగలది.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ శరపుంఖోద్భవః ప్లీహగుల్మ వ్రణవిషాపహః ॥

వెంపలిద్రావకము ప్లీహవ్యాధిని, గుల్మమును, వ్రణమును, విషదోషమును హరించును.

వివరణము.

వెంపలి నీలిచెట్టువంటి క్షుపజాతిచెట్టు. ఆకులు నీలి ఆకులకన్న వెడల్పు తక్కువగ, పొడవు యెక్కువగ, నలుపురంగు లేకను చింతఆకుల ఆకారముగా యుండును. పుష్పములు యెరుపుగా ఊదాగా కూడా యుండును. కాయలు జల్లెడపుగా అంగుళమున్నరవెడల్పుగ యుండును. కొన్నిచెట్ల కాయలను నూగుకూడాయుండును. సర్వత్రా విశేషముగాయుండును.

తెల్లవెంపలి వెంపలిచెట్టు ఆకారముగానేయుండును గాని, దీనికొమ్మలు మొదలగునవి యఱ్ఱవెంపలి వానికన్న తెలుపుగాయుండును, పుష్పము అతితెలుపుగాయుండును. కాయలు యెఱ్ఱ వెంపలికాయలవలెనే యుండును, ఇది అచ్చటచ్చట స్వల్పముగాయుండును, ఈ తెల్లపూలు పూయు నది మఱియొకటి భూమిమీద పడి వ్యాపించియుండును, ఇది విశేషముగా యుండును, వాడుకయందు వెంపలివేరు నుపయోగింతురు, మాత్రపకమాషము.

ముళ్లువెంపలిచెట్టు పేర్లు.

శ్లో॥ కంటాలుః కంటపుంఖా స్యాత్కంతాలుః కంటపుంఖికా ॥

కంటాలు, కంటపుంఖా, కంతాలు, కంటపుంఖికా, (కంకపుంఖా, కంకపుంఖికా, ఖండపుంఖా, ఖండాంశు, ఖండపుంఖికా, ఇవి ముళ్లువెంపలిచెట్టు సంస్కృతనామములు. హిందీ — కంకపుంఖ. కన్నడము — ముళ్లుగొగ్గి. అరవము — ముట్కారండి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కంటపుంఖా కటూష్ణాచ కృమిశూల వినాశనీ ॥

ముళ్లువెంపలి కారముగ, వేడిగ, కృమిహరముగ, శూలనాశకముగయుండును.

వివరణము.

ముళ్లువెంపలి వాడియైన సన్నని ముండ్లుగలక్షుప. ఆకులు జమ్మిఆకులవలె బహు చిన్నవిగా యుండును. పుష్పములు, చిన్నవిగా అతితెలుపుగా యుండును. కాయలు సన్నగా యుండును. ఇది సర్వత్రాయుండును. వాడుకయందు దీనివేరు నుపయోగింతురు, మాత్రపకమాషము.



బోడతరము పేర్లు.

శ్లో॥ ముండీభిక్షుః పరివ్రాజీ శ్రావణీచ తపోధనా।
ప్రవ్రజితా కుంభలాద పావనీచ పలంకషా ॥

ముండీ, భిక్షు, పరివ్రాజీ, శ్రావణీ, తపోధనా, ప్రవ్రజితా, కుంభలా, పావనీ, పలంకషా, (శ్రావణా, శ్రీమతీ, భిక్షా, భూతఘ్నీ, కదంబపుష్పా, అరుణా, ముండీరికా, పరివ్రాజికా, శ్రావణాహ్వా, శ్రావణశీర్షకా, ఇవి బోడతర సంస్కృతనామములు. హిందీ — ముండీ. కన్నడము — కిరియబోడతర, అరవము — శింకరండై. ల్యాటిన్ — స్ఫెరాన్తస్ ఇండికస్. Sphaerathus Indicus.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్రావణీతు కషాయాస్యాత్కటూష్ణా కఫపిత్తనుత్ ।
ఆమాతిసార కాసఘ్నీ విషచ్ఛర్దివినాశినీ ॥

బోడతరము వగరుగ, కారముగ, వేడిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, ఆమమును, అతిసారమును, దగ్గును, విషదోషమును, వాంతిని నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్రావణీతు కషాయోష్ణా పాకేకట్వీచ తీక్ష్ణకా। మధురాభేదకా లఘ్వీ మేధ్యాబల రసాయనా ॥ గలగండం గండమాలా మపచీం కఫవాతకం। ప్లీహామేద మదోన్మాదం శ్లీపదం పాండురోగకం ॥ అరుచింయోని శూలంచ కాసమర్శంచ కృచ్ఛ్రకం। పిత్తంచామ మపస్మారం ఛర్దించైవ వినాశయేత్ ॥

బోడతరము వగరుగ, వేడిగ, కటువిపాకముగ, తీక్ష్ణముగ, మధురముగ, విరేచనకారిగ, తేలికగ, తెలివినిగలిగించునదిగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును. మరియు గలగండమును, గండమాలను, అపచిని, కఫమును, వాతమును, ప్లీహరోగమును, మేదోరోగమును, ఉన్మాదమును, బోదకాలిని, పాండురోగమును, అరుచిని, యోనిశూలను, దగ్గును, మొలలను, మూత్రకృచ్ఛ్రమును, పిత్తమును, ఆమమును, అపస్మారమును, కృమిరోగమును, శ్వాసను, కుష్ఠును, విషదోషమును, అతిసారమును, వాంతిని నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ముండికోత్యంతబలకృత్ప్లీహమోహానిలార్తిజిత్ ॥

బోడతరద్రావకము అధికబలకరమైనది. మరియు ప్లీహరోగమును, మోహమును, వాతమును హరించును.

పెద్దబోడతరము పేర్లు.

శ్లో॥ మహాముండీ లంబుశాలా మహాశ్రావణికాతథా।
నదీకదంబ ముండాఖ్య కోశిపచూడా అలంబుషా ॥

మహాముండీ, లంబుశాలా, మహాశ్రావణికా, నదీకదంబ, ముండాఖ్యా, కోశిమామా, అలంబుషా, (మహాశ్రావణీ, లోచనీ, కదంబపుష్పీ, వికచా, పలంకషా, భూకదంబికా, అవ్యథా, అతిరసక్విని, మహాముండనికా, ముణ్డా, స్థవిర, లోచనీ, భూకదంబా, వృద్ధా, ఛిన్నగ్రంథికా, నీలకదంబికా, బోడా, మహాభిక్షు, మహాపరివ్రాజిత, లోధనేయా, భూతఘ్నీ, కలుషా, మహాతపోధనా, ఇవి పెద్ద

బోడతర సంస్కృతనామములు. హిందీ— బడీముండీ, గోరఖముండీ. కన్నడము— హిరియబోడ్డ తిర. అరవము— కొట్టంకరంద్దై. Scientific (Sporonthus Mollis).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మహాముండోష్ణా తిక్తా చ తువర్ణాల్యా మరుచ్ఛిదా।
స్వరకృద్రోచనీచైవ మేహహృచ్చ రసాయనీ॥

పెద్దబోడతరము వేడిగ, చేదుగ, స్వల్పగౌల్యముగ, వాతహరముగ, స్వరమును శుద్ధిపరచునదిగ, రుచిజనకముగ, ప్రమేహహరముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మహాముండీతు మధురాతిక్తాచోష్ణా రసాయనీ!
రుచ్యాస్వర్యా ప్రమేహఘ్నీ వాతనాశకరీమతా॥
అన్యేగుణాస్తు ముండీవజ్ఞేయా వైద్యైశ్చ సూరిభిః॥

పెద్దబోడతరము మధురముగ, చేదుగ, వేడిగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ, రుచికారిగ, స్వరమును శుద్ధిపరచునదిగ, ప్రమేహహరముగ, వాతనాశకముగ యుండును. తక్కిన గుణములు బోడతరమువలెనే గ్రహించునది.

ద్వయగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ముండీతిక్తా కటుఃపాకే వీర్యోష్ణా మధురాలఘుః। మేధ్యాగండాపచీ
కృచ్ఛ్ర కృమియోన్యార్తిపాండునుత్॥ శ్లీపదారుచ్యపస్మార ప్లీహమేహో
గుదార్తిహృత్। మహాముండీ చ తత్తుల్యా గుణైరుక్తా మహర్షిభిః॥

బోడతరము చేదుగ, కటువిపాకముగ, ఉష్ణవీర్యముగ, మధురముగ, తేలికగ, మేధాజనకముగ యుండును, మరియు గండమాలను, అపచిని, మూత్రకృచ్ఛ్రమును, కృమిరోగమును, యోనిబాధను, పాండురోగమును. బోదకాలిని, అరుచిని, అపస్మారమును, ప్లీహవ్యాధిని, మేహరోగమును, గుదబాధను హరించును. పెద్దబోడతరముకూడా దీనితో సమానగుణములుగలది.

వివరణము.

బోడతరము తృణజాతిలోనిది, దీనికాడను, ఆకులను కనుపించని మృదువగు నూగుగలిగి అతి మృదువగు నొక్కులుగల ఆకులుగలిగి యుండును. కొమ్మచివరను పోకబంతిపువ్వు ఆకారముగల సన్నని రేకలతోకూడిన బొగడవంటి గుండ్రని ఎఱుపురంగుగల పుష్పములు బయలువెడలును, అక్కడక్కడ సన్నముగా తెల్లని పూలుగలవి కూడాయుండును, దీనిలో చిన్న పెద్ద భేదములుండును, ఇవి హేమంతఋతువుమొదలు విశేషముగ వృద్ధినొంది పుష్పించును, ఇవి సర్వత్రాయుండును, వాడుకయందు సర్వాంగములు, మాత్రరెండుమాషములు.

విత్తుబోడతరము పేర్లు.

శ్లో॥ హపుషావిపుషా విశ్రావిస్రగంధా విగంధికా॥

హపుష, విపుష, విశ్రా, విస్రగంధా, విగంధికా, (హబుషా, విస్రగంధా, ఇవి విత్తుబోడతర సంస్కృతనామములు. హిందీ— హపూబేర్. కన్నడము— పరదమూచ్చె. ల్యాటిన్ — థివెటియా నెరిఫోలి. Thevetia Nerifoli.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ హపుషా కటుతిక్తోష్ణా గురుశ్లేష్మ బలాసజిత్।
ప్రదరోదర విడ్బంధ శూలగుల్మార్శసాం హరా॥



విత్తుబోడతరము కారముగ, చేదుగ, వేడిగ, గురుతరముగ యుండును. మరియు కఫరోగమును, ప్రదరవ్యాధిని, ఉదరరోగమును, మలబద్ధమును, శూలను, గుల్మమును, మొలలనుహరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ హపుషా కటుకాతిక్తా గురూష్ణా దీపనీమతా। తువరా గ్రహణీశూల
గుల్మార్శో వాతనాశినీ॥ ప్లీహోదర కఫామాగ్నిమాంద్య కృమిక పీనసాన్।
మలావష్టంభకం చైవ ప్రదరంచైవ నాశయేత్॥

విత్తుబోడతరము కారముగ, చేదుగ, గురుతరముగ, వేడిగ, జఠరదీపనముగ, వగరుగ యుండును. మరియు గ్రహణిరోగమును, శూలను, గుల్మమును, మొలలను, వాతమును, ప్లీహరోగమును ఉదరవ్యాధిని, కఫమును, ఆమమును, అగ్నిమాంద్యమును, కృమిరోగమును, పీనసము, మలబద్ధమును, ప్రదరమును నాశముచేయును,

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ హపుషాయా హరేత్ప్లీహ విషమోహంచ దారుణం॥

విత్తుబోడతరద్రావకము ప్లీహరోగమును, విషదోషమును, మోహమును, దారుణమును హరించును.

చిన్నవిత్తుబోడతరము పేర్లు.

శ్లో॥ అన్యాథాస్వల్ప హపుషా కచ్ఛఘ్నీధ్వాంక్ష నాశినీ॥

స్వల్పహపుష, కచ్ఛఘ్ని, ధ్వాంక్షనాశిని, (స్వల్పఫలా, ప్లీహశత్రూ, విషఘ్ని, కఫఘ్ని, అశ్వత్థఫలా, మత్స్యగంధా, ప్లీహహంత్రీ, వపుషా, ఇవి చిన్నవిత్తుబోడతరము సంస్కృతనామములు. హిందీ—చోటాహాపూబేర్.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ స్వల్పఫలా మూత్రకృచ్ఛ్ర ప్లీహవిష కఫాంజయేత్।
గుణాహ్యస్యాః పూర్వవచ్చజ్ఞేయాః సుజ్ఞాశ్చికిత్సకైః॥

చిన్నవిత్తుబోడతరము మూత్రకృచ్ఛ్రము, ప్లీహవ్యాధిని, విషదోషమును, కఫమును హరించును, మరియు పెద్దదానియందుగల గుణములన్నియు, దీనియందుగలవు.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వపుషాయాః సమీరార్శో గ్రహణీ గుల్మశూలహృత్॥

చిన్నవిత్తుబోడతరద్రావకము వాతమును, మొలలను, గ్రహణిని, గుల్మమును, శూలను హరించును.

ఉత్తరేణుచెట్టు పేర్లు.

శ్లో॥ అపామార్గస్తు శిఖరీప్రత్యక్పుష్పీ మయూరకః।
అధశ్శల్యోథ కిణిహీదుర్గ్రహః ఖరమంజరీ॥

అపామార్గ, శిఖరీ, ప్రత్యక్పుష్పీ, మయూరక, అధశ్శల్య, కిణిహీ, దుర్గ్రహ, ఖరమంజరి, (శిఖరిక, శమార్గవ, ప్రత్యక్పర్ణీ, కేశపర్ణీ, స్వరమంజరి, అపాంగక, కిణి, కీశపర్ణ, చమత్కార, శైఖరేయ, అధామార్గవ, కేశపర్ణీ, స్థలమంజరీ, క్షారమధ్య, అఘోఘంట, అధశ్శల్యా, కాంతరిక, మర్కటి, దురభిగ్రహ, వాసిర, పరాక్పుష్పీ, కంటి, కర్కటపిప్పలి, కటుమంజరికా, అఘాట, శిఖరిక, పాండుకంటక, వాలకంట, నబ్జ, మాలాకంటు, శేఖరిక, దూరభిగ్రహ, వక్రనీత, ధామార్గవ, స్థూల

మంజరి, ఇవి ఉత్తరేణు సంస్కృతనామములు. హిందీ—చిరచిటా, లటజీరా. కన్నడము—ఉత్తరణి. అరవము—నాయురివి. ఇంగ్లీషు—రఫుచాఫుట్రి. Rouph chafftree — Scientific (Achyvanthes Bidentata).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అపామార్గస్తు తిక్తోష్ణః కటుశ్చ కఫనాశనః ।
అర్శః కండూదరామఘ్నో రక్తహృద్గ్రాహివాంతి కృత్ ॥

ఉత్తరేణు చేదుగ, వేడిగ, కారముగ, మలబద్ధకరముగ, వాంతిజనకముగ యుండును. మరియు కఫమును, మొలలను, దురదను, ఉదరరోగమును, ఆమమును, రక్తదోషమును హరించును. ఈ గుణములు బీజములనిగా నూహించవలెను.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అపామార్గః సరస్తీక్ష్ణో దీపనః తిక్తకః కటుః ।
పాచనో రోచనశ్ఛర్ది కఫమేదో నిలాపహః ॥
నిహంతి హృద్రుజాధ్మాన కండూశూలోదరాపచీః ॥

ఉత్తరేణు విరేచనకారిగ, తీక్ష్ణముగ, జఠరదీపనముగ, చేదుగ, కారముగ, పాచకారిగ, రుచికారిగ యుండును మరియు వాంతిని, కఫమును, మేదోరోగమును, వాతమును, హృద్రోగమును కడుపుబ్బరమును, దురదను, శూలను, ఉదరరోగమును, అపచియను వ్రణమును హరించును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ అపామార్గోఽగ్నివత్తీక్ష్ణః శ్లేష్మఘ్నః స్రంసనః పరః ॥

ఉత్తరేణు అగ్నివంటి తీక్ష్ణకారిగ, శ్లేష్మఘ్నముగ, విరేచనకారిగ యుండును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ అపామార్గోఽగ్ని కృత్తీక్ష్ణో నస్యాచ్ఛీర్షగాత్క్రిమీంజయేత్ ।
వామకోరక్తసంగ్రాహీ రక్తాతిసారనాశనః ॥
నస్యే వాంతౌ ప్రశస్తోఽస్య క్షుద్రమకండూః కఫాపహః ॥

ఉత్తరేణు అగ్నివంటి తీక్ష్ణకారిగ, నస్యకర్మవలన శిరస్సులోని క్రిమిని హరించునదిగ, వాంతికరముగ, రక్తగ్రాహిణిని నివారణచేయునదిగ, రక్తాతిసారమును నాశముచేయునదిగ, నస్యకర్మను వాంతిని చేయించుటను ప్రశస్తమైనదిగ యుండును మరియు దద్దురులను, దురదను, కఫమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అపామార్గ భవశ్ఛర్ది కఫమేదో నిలాపహః ॥

ఉత్తరేణుద్రావకము వాంతిని, కఫమును, మేదోరోగమును, వాతమును హరించును.

ఎఱ్ఱఉత్తరేణుచెట్టు పేర్లు.

శ్లో॥ రక్తాపామార్గ క్షుద్రకపివల్లీ కల్పపత్రికా ।
ప్రత్యక్పర్ణీ కేశపర్ణీ కథితా కపిపిప్పలీ ॥

రక్తాపామార్గ, క్షుద్ర, పవిర, కల్పపత్రిక, ప్రత్యక్పర్ణీ, కేశపర్ణీ, కపిపిప్పలీ, (వృత్తఫల, ధామార్గవ, క్షుద్రాపామార్గ, అఘట్టిక, దుగ్ధనికా, రక్తబిట, అధామార్గవ, ప్రత్యక్శ్రేణి, ఖరమఞ్జరి, మర్కటపిప్పలీ, పఙ్క్తి, దుర్గ్రహ, పుంకఫల, ఇవి ఎఱ్ఱఉత్తరేణు సంస్కృతనామములు



హిందీ—లాలు చిరచిటా. కన్నడము—కెంపుఉత్తరణి. అరవము—శెంనాయురువి. ల్యాటిన్—యుఫోర్బియా ధనస్వాల్ఫి. Achyranthisaspera.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రక్తాపామార్గకః శీతః కటుకః కఫవాతనుత్ ।
వ్రణకండూ విషఘ్నశ్చ సంగ్రాహీ వాంతినుత్పరః ॥

ఎఱ్ఱఉత్తరేణు శీతలముగ, కారముగ, మలబద్ధకరముగ, వాంతికారిగ యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, దురదను, విషదోషమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తాపామార్గకః కించిత్కటుకః శీతలః స్మృతః । మలావష్టంభవమి కృద్వాత విష్టంభకారకః ॥ రూక్షో వ్రణం విషం వాతం కఫం కండూంచ నాశయేత్ । బీజమస్యారసే పాకే దుర్జరం స్వాదుశీతలం ॥ మలావష్టంభకం రూక్షం వాంతి కృద్రక్తపిత్తజిత్ । శ్వాసనాశకరం ప్రోక్తం మునిభిస్తత్వదర్శిభిః ॥

ఎఱ్ఱఉత్తరేణు స్వల్పకారముగ, శీతలముగ, మలబద్ధకారిగ, వాంతికరముగ, వాతజనకముగ, కడుపుబ్బరము చేయునదిగ, రూక్షముగ యుండును. మరియు వ్రణమును, విషదోషమును, వాతమును, కఫమును, దురదను, నాశముచేయును.

బీజములు మధురముగ, మధురపాకముగ, కఠినముగ జీర్ణమగునదిగ, శీతలముగ, మలబద్ధకరముగ, రూక్షముగ, వాంతిజనకముగ, యుండును. మరియు రక్తపిత్తమును, దగ్గును, నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ అపామార్గోఽరుణో వాత విష్టంభీ కఫకృద్ధిమః । రూక్షః పూర్వగుణైర్న్యూనః కథితో గుణవేదిభిః ॥ అపామార్గఫలం స్వాదురసే పాకేచ దుర్జరం । విష్టంభి వాతలం రూక్షం రక్తపిత్త ప్రసాదనం ॥

ఎఱ్ఱఉత్తరేణు వాతకారిగ, మలబద్ధకరముగ, కఫప్రదముగ, శీతలముగ, రూక్షముగ, తెల్లఉత్తరేణుకన్న హీనగుణముగలదిగ యుండును.

బీజములు మధురముగ, మధురపాకముగ, కఠినముగ జీర్ణమగునదిగ, మలబద్ధముగ, వాతకరముగ, రూక్షముగ, రక్తపిత్తహరముగ యుండును.

మరియు మదనపాల నిఘంటు.

శ్లో॥ అపామార్గోఽరుణో వాతవిష్టంభీ కఫనాశనః ।
ఊనం పూర్వగుణైః రూక్షస్తత్ఫలం రక్తపిత్తనుత్ ॥

ఎఱ్ఱఉత్తరేణు వాతకారిగ, మలబద్ధకరముగ, కఫనాశకముగ, తెల్లఉత్తరేణుకన్న హీనగుణముగలదిగ, రూక్షముగ యుండును. దీని ఆకు రక్తపిత్తమును హరించును.

ద్వయగుణము మదనవినోదని నిఘంటు.

శ్లో॥ అపామార్గద్వయం తిక్తం తీక్ష్ణోష్ణం కఫవాతనుత్ ।
శిరోఽర్శోఽనిరాపచీ దద్రు కంఢ్వర్శోహన్తి వాంతికృత్ ॥

తెలుపు యెరుపు ఉత్తరేణులు రెండును చేదుగ, తీక్ష్ణముగ, వేడిగ, అధికవాంతికారిగ, యుండును. మరియు కఫమును, వాతమును, విద్రధియను వ్రణమును, ఉదరరోగమును, అపచియను వ్రణమును, దద్దులను, దురదను, మొలలను హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అరక్తాపామార్గజద్రావో ధాతుస్తంభనకారకః ॥

ఎఱ్ఱవుత్తరేణు ద్రావకము వీర్యస్తంభనను గలిగించును.

నీటి యుత్తరేణు గుణము సర్వౌషధ గుణకల్పము.

శ్లో॥ పానీయాపామార్గస్తు కటుశ్శోష కఫాపహః ।
కాసశ్వాసాహరశ్చైవ వాతశోష వినాశకృత్ ॥

నీటి ఉత్తరేణు కారముగలది, మరియు వాపును, కఫమును, దగ్గును, శ్వాసను, వాతమును శోషను నశింపజేయును.

వివరణము.

తెల్ల ఉత్తరేణు లేక గండుఉత్తరేణు, యెఱ్ఱఉత్తరేణు యనునవి రెండువిధములైన క్షుపజాతి చెట్లు. తెల్లఉత్తరేణు కొమ్మలకణుపులు, ఆకులు, మొదలగు వానికి యెరుపురంగు లేక యుండును. ఆకులు కణుపులయొద్ద గుండ్రముగా యుండును. కొమ్మచివరను గల వైలుకెడలి, గల యెఱ్ఱప్రక్కలను రోమములవంటి తెల్లని నూగు అధికముగా గలిగి గుండ్రముగానుండుకాయ లుండును. అవి బట్టల కంటుకొనును. ఇది కంచెలు మొదలగు వానిలో సర్వత్రా విశేషముగాయుండును. వాడుకయందు సమభాగముగా వేరును, ఆకులను, బీజములనుకూడా యుపయోగింతురు. మాత్రఒకమాషము.

యెఱ్ఱఉత్తరేణుకూడా యెరుపురంగుగల కొమ్మలకణుపులు, ఆకులు మొదలగునవి గలిగి యుండును. దీని కొమ్మచివరను గలవైలుకెడలి ఆకాడకు చుట్టు నంటుకొని యుండు, పెద్దజీలకఱ్ఱ కన్న పెద్దవిగానుండు బీజములు రేకలచే చుట్టబడి అంటియుండును. దానికి శరీరముగాని, వస్త్రముగాని యెదురు తాకిన గ్రుచ్చుకొనును. ఇదియు సర్వత్రాయుండును. వాడుకయందు దీనినికూడా తెల్లదానివలెనే యుపయోగింతురు.

గొబ్బిచెట్టు పేర్లు.

శ్లో॥ కోకిలాక్షః సృగాలీచ శృంఖలా రణక స్తథా ।
శృగాలఘంటీవజ్రాస్థి శృంఖలా వజ్రకంటకః ॥

కోకిలాక్ష, సృగాలి, శృంఖలా, రణక, శృగాలఘంటీ, వజ్రాస్థి, శృంఖలా. వజ్రకంటక, (కాకేక్షు, ఇక్షుర, క్షురక, క్షుర, భిక్షు, కాండేక్షు, ఇక్షుగంధా, ఇక్షువాలికా, కోకిలాక్ష, కోకిలనయన, శృంఖలీ, క్షూరక, శృంఖలికా, పికేక్షణా, పీరతరు, తిక్షుర, శుక్లపుష్ప, వలాహక, క్షురమేఘాండ, తిక్తరిక, వాలికా ఇవి గొబ్బిచెట్టు సంస్కృతనామములు. హింది — తాలమఖానా. కన్నడము – కొలుగొలికె. అరవము — నీరుముళ్ళి. ఆంగ్లము — లాంగ్లీవ్డు బార్లేరియా.

Longleaved Barlaria. Scientific (Hygvophila Spinosa)

గుణము భావప్రకాశ.

శ్లో॥ క్షురకః శీతలో వృష్యః స్వాద్వమ్లః పిచ్ఛల స్తథా ।
తిక్తో వాతామశోథఘ్నః తృష్ణా దృష్టస్య శిలాస్రజిత్ ॥

గొబ్బిచెట్టు శీతలముగ, ధాతువృద్ధిగ, మధురముగ, పులుపుగ, పిత్తప్రదముగ, చేదుగ



యుండును. మరియు వాతమును, ఆమమును, వాపును, శిలామేహమును, పిపాసను, నేత్రరోగమును, శోషమును, రక్తదోషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కోకిలాక్షస్తు మధురః శీతః పిత్తాతిసారనుత్ ।
వృష్యః కఫహరో బల్యో రుచ్యః సంతర్పణః పరః ॥

గొబ్బిచెట్టు మధురముగ, శీతలముగ, పిత్తాతిసారహరముగ, ధాతువృద్ధిగ, కఫహరముగ, బలకారిగ, రుచికరముగ, తృప్తిగలిగించునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కోకిలాక్షో మధుః శీతో రుచ్యో బల్యో గురుః స్మృతః వృష్యోమ్లస్తర్పణ స్తిక్తః స్వాదుః స్నిగ్ధశ్చ పిచ్ఛిలః ॥ ఆమవాతామవాతాతిసారతృష్ణాశ్మరీ రుజః । వాతాస్రమేహశోథామ రక్తరుఙ్నాశనో మతః ॥ పిత్తంచ దృష్టిరోగంచ నాశయేదితి కీర్తితః ॥

గొబ్బి మధురముగ, శీతలముగ, రుచికరముగ, బలప్రదముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ, పులుపుగ, తృప్తినిచ్చునదిగ, చేదుగ, స్వాదిష్టముగ, స్నిగ్ధముగ, పిచ్ఛిలముగ యుండును. మరియు ఆమవాతమును, ఆమమును, వాతమును, అతిసారమును, పిపాసను, శిలామేహమును, వాతరక్తమును, ప్రమేహమును, వాపును, ఆమమును, రక్తదోషమును, పిత్తమును, దృష్టిదోషమును, నాశము చేయును.

పత్రగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పత్రంచ స్వాదుతిక్తంస్యాత్ శోథశూల విషాపహం । అనాహవాతము దరం పాండురోగంచనాశయేత్ ॥ బంధంచ మలమూత్రాణాం వాతమేవం చ నాశయేత్ । పృథగస్య కోకిలాక్షస్య గుణాశ్చాస్య సమామతాః ॥

గొబ్బిఆకులు మధురముగ, చేదుగ, యుండును. మరియు వాపును, శూలను, విషదోషమును, కడుపుబ్బరమును, వాతమును, ఉదరవ్యాధిని, పాండురోగమును, మలబంధమును, మూత్రబంధమును, వాతమును నాశము చేయును. పండు ఆకుకూడా పచ్చి ఆకుగుణములే కలిగియుండును.

బీజములగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కోకిలాక్షస్య బీజంతు శీతం స్వాదు కషాయకం । తిక్తం వృష్యం గురు ర్బల్యం గ్రాహకం గర్భస్థాపనం॥ కఫవాతకరంచైవ మలస్తంభకరం తథా రక్తదోషంచ దాహంచ పిత్తంచైవ వినాశయేత్ ॥

గొబ్బి విత్తులు శీతలముగ, మధురముగ, వగరుగ, చేదుగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, బలప్రదముగ, మలబద్ధముగ, గర్భమును స్థాపనచేయునదిగ, కఫవాతజనకముగ, మలమును స్తంభింపజేయునదిగ, యుండును. మరియు రక్తదోషమును, తాపమును, పిత్తమును, నాశముచేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కోకిలాక్షభవం శీఘ్రం శోకాచ్ఛోథం నివారయేత్ ॥

గొబ్బిద్రావకమును రెండు కాచిన వేగముగా వాపును నివారణచేయును.

వివరణము.

గొబ్బి తీగ. నీరుగల ప్రదేశములలో యుత్పన్నమగును. కొమ్మలవలెనున్న కణుపులందు ఆకులు గలిగియుండు పొడుగు ఆకులు. పొడవు కొనదేరినవిగ నుండును. నీలి రంగు పుష్పములు కణుపులయందు ముండ్లతో గలిసిన గుత్తులలో వెలయును. ఆగుత్తులలోనే బీజము లేర్పడును. ఈ బీజములనే యూనానివైద్యులు తాలమ్‌ఖానాయని వీర్యవృద్ధికి అధికముగా యుపయోగింతురు. ఈ గొబ్బిచెట్టును తెలుగుభాషలలో దేశభేదము ననుసరించి గొలిమిడి, నీటిగొలిమిడి, నీటిగొబ్బియను నామములు గలవు. ఉపయోగమందు వేరులు, ఆకులు, బీజములు, యుపయోగింతురు. ఆకు వేరు మాత్ర ఒక మాషము. బీజముల మాత్ర అరమాషములు. ఇది సర్వత్రా దొరుకును.

కలబంద పేర్లు.

శ్లో॥ కుమారీ మండలా మాతా గృహకన్యాతి పిచ్ఛలా।
రసాయనీ కంటకినీ బహుపత్రా ప్రమోద్భవా॥

కుమారీ, మండలా, మాతా, గృహకన్యా, అతిపిచ్ఛలా, రసాయనీ, కంటకినీ, బహుపత్రా ప్రమోద్భవా, (కన్యా, స్థూలదమాలికా, సహా, ఘృతకుమారి, దీర్ఘపత్రికా, అఫలా, సురసా, స్థలేరుహా, తరుణీ, సువహా, బహుపుత్రీ), అమరా, అజరా, కంటకప్రావృతా, విపులస్రావిణా, బ్రహ్మఘ్నీ, వీరా, భృంగేష్టా, రామా, కపిలా, అంబుధిస్రావిణా, సుకంటక, స్థూలదలా, గృహకన్యకా, అదలా, ఇవి కలబంద సంస్కృతనామములు. హింది-ఘీకువార, గవారుపాఠా, కువారుపాఠా. కన్నడము—లోళిసర. అరవము—కాత్తుక్కత్తాళై. ఆంగ్లము—బార్బడోయీస్ అలోస్. Barbadoesaloes. Scientific (Aloe vera).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గృహకన్యా హిమా తిక్తా మదగంధిః కఫాపహా।
పిత్తకాస విషశ్వాస కుష్ఠఘ్నీ చ రసాయనీ॥

కలబంద శీతలముగ, చేదుగ, మదపువాసనగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, దగ్గును, విషదోషమును, శ్వాసను, కుష్ఠును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కుమారీ భేదనీ శీతా తిక్తా నేత్ర్యా రసాయనీ। మధురా బృంహణీ బల్యా వృష్యా వాతవిషప్రణుత్॥ గుల్మప్లీహయకృద్వృద్ధి కఫజ్వరహరీ భవేత్।
గ్రంథ్యగ్నిదగ్ధవిస్ఫోట పిత్తరక్త త్వగామయాన్॥

కలబంద విరేచనకారిగ, శీతలముగ, చేదుగ, నేత్రములకు హితవుగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, మధురముగ, పుష్టిప్రదముగ, బలకారిగ, ధాతువృద్ధిజనకముగ యుండును. మరియు వాతమును, విషదోషమును, గుల్మమును, ప్లీహరోగమును, యకృద్వృద్ధిని, కఫమును, జ్వరమును, గ్రంథులను, అగ్నిదగ్ధవ్రణాయమును, విస్ఫోటమును, పిత్తమును, రక్తదోషమును, చర్మరోగములను హరించును.

కాడ, పుష్ప గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తస్యాగ్రదండో మధురః కుమార్యాః సర్వరోగహృత్।
విశేషాత్క్రిమి పిత్తఘ్నః పుష్పమస్య గురుస్మృతం॥
వాతం పిత్తం క్రిమీంశ్చైవ నాశయేదితి కీర్తితం॥



కలబంద మట్టలయొక్కను పెదలు పూలకంపము. మధురముగను, కలబందతో సమాన గుణము లు గలదిగను, విశేషించి క్రిముని, పిత్తమును హరించునదిగను యుండును.

కలబందపుష్పము గురుతరమైనది. మరియు వాతమును, పిత్తమును, క్రిమిని నాశనముచేయును.

మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ తస్యాః పుష్పంతు కటుకం స్వాదుపాకం ప్రమేహహృత్॥

కలబంద పుష్పము కారముగ, మధురపక్వముగ, ప్రమేహహారముగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కుమారికాయా గ్రంథ్యగ్ని దగ్ధవిస్ఫోటకాంజయేత్॥

కలబందద్రావకము గ్రంథులను, కాలినపుండ్లను, విస్ఫోటమును, జయించును.

వివరణము.

కలబంద సాగనారమట్టలవలె మట్టలుగలిగి గుంపుగ వ్యాపించియుండు పొదజాతిది. దీని మట్టలు అరచేతిమందముండి లోపల ముంజపలుచవంటి గుజ్జు యుండును. మట్టను రెండుప్రక్కలను సన్నని ముండ్లుండును. మట్టలమధ్య నుండి కాండము బయలువెడలి దానికి బహు అందముగనుండు పూలు పూయును. ఇది సర్వత్రా యుండును. దీని మట్టలలోని గుజ్జుచేతను రస గంధకముల శుద్ధికి, అనేక ఔషధముల మర్దనలకు, లేహ్యములు మొదలగువాని నుపయోగింతురు. మాత్ర రెండుమాషములు

దీని గుజ్జునుండి అర్కయంత్రమునందు అర్కముతీసి, మాంసముక్షీణించిన వారలకు పూటకు ఒక ఔన్సును కొంచము తేనె చేర్చి యిచ్చిన, 15 దినములలో మాంసము పెరిగి లావగును. మాంసము పెంచుటకు యింతమంచిది మరియొకటిలేదు. పరీక్షించినది.

ముసాంబరము పేర్లు.

శ్లో॥ ఏలీయకః కృష్ణబోలః కుమారీ సార తోద్భవః॥

ఏలీయక, కృష్ణబోల, కుమారీసారతోద్భవా, (కుమారీసార, ఇవి ముసాంబర సంస్కృత నామములు. హిందీ — ఏలవా, ఆంగ్లము — సాకొట్రైన్ ఏలోస్. Socotrine aloes.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కృష్ణబోలః కటుః శీతో భేదకో రసశోధనః।
శూలాధ్మాన కఫ శ్వాసం క్రిమిగుల్మౌ వినాశయేత్॥

ముసాంబరము కారముగ, శీతలముగ, విరేచనకారిగ, రసమును శుద్ధిపరచునదిగ యుండును. మరియు శూలను, కడుపుబ్బరమును, కఫమును, వాతమును, క్రిమిరోగమును, గుల్మమును నాశముచేయును.

వివరణము.

ముసాంబరము కలబంద బంకతోనుండి తయారుచేయుదురు, నలుపురంగుగా ముక్కలు ముక్కలుగా, మదపువాసన గలిగియుండును. అంగడులయందు విక్రయింతురు.

తెల్లగలిజేరు పేర్లు.

శ్లో॥ పునర్నవా శ్వేతమూలా వృశ్చీరో దీర్ఘపత్రకః।
విషాది దీర్ఘవర్షాభూః పునర్భూ మండలచ్ఛదా॥

పునర్నవా, శ్వేతమూల, వృశ్చీరా, దీర్ఘపత్రక, విషాది, దీర్ఘవర్షాభు, పునర్భూ, మండల చ్ఛదా, (శోథఘ్నీ, దీర్ఘపత్రికా, కఠిల్ల, చిరాటికా, వృశ్చీరా, శ్వేతపునర్నవా, శితవర్షాభూ, వర్షాంగీ, వర్షాహీ, విశాఖా, శశివాటికా, పృథ్వీ, ఘనపత్రా, కఠిల్లక, ఇవి తెల్లగలిజేరు సంస్కృత

నామములు. హింది— సాంటా, సఫేదపునర్నవా. కన్నడము— బిళియవిల్లదకిలు. అరవము— శారడై. ఆంగ్లము— స్ప్రెడింగుహాగ్‌వీడ్. Spreading Hogneed. Scientific (Boerhacia diffusa).

గుణము భావప్రకాశ.

శ్లో॥ కటుః కషాయానురసా పాండుఘ్నీ దీపనీపరా।
శోథానిల గరశ్లేష్మ హారీబ్రధ్నో దరప్రణుత్ ॥

తెల్లగలిజేరు కారముగ, వగరుగ, పాండురోగహరముగ, జఠరదీపనముగ యుండును. మరియు సంజను, వాతమును, విషవికారమును, కఫమును, వ్రణమును, ఉదరవ్యాధిని నివారణజేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతా పునర్నవా సోష్ణా తిక్తా కఫవిషాపహా।
కాసహృద్రోగ శూలాస్ర పాండుశోథా నిలార్తినుత్ ॥

తెల్లగలిజేరు వేడిగ, చేదుగ యుండును. మరియు కఫమును, విషదోషమును, దగ్గును, హృద్రోగమును, శూలను, రక్తదోషమును, పాండురోగమును, సంజను, వాతబాధను హరించును.

మరియు గణనిఘంటు.

శ్లో॥ వర్షాభుర్మధురా తిక్తా కషాయా కటుకా సరా।
క్షారోష్ణా దీపనీ రూక్షా శోథానిల కఫాపహా ॥
హృద్యా రుచ్యా జయేదర్శో వ్రణపాండు గరోదరం ॥

తెల్లగలిజేరు మధురముగ, చేదుగ, వగరుగ, కారముగ, విరేచనకారిగ, క్షారముగ, వేడిగ, జఠరదీపనముగ, రూక్షముగ, మనఃప్రియముగ, రుచికరముగ యుండును. మరియు సంజను. వాతమును, కఫమును, మొలలను, వ్రణమును, పాండురోగమును, విషదోషమును, ఉదరవ్యాధిని హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతాపునర్నవా తిక్తావోష్ణా కట్వీచతువరా। రుచ్యాగ్నిదీపనీరూక్షా
మధురా పటుసారకా ॥ హృద్యాశోథ కఫంవాతం కాసమర్శో వ్రణం
జయేత్। పాండూన్విషోదరం శూలం హృద్రోగ గోరతితాపహా ॥

శ్లో॥ ఘృతేన మూలకం ఛాస్యహ్యాంజితం హంతిపుష్పకం। మధునా సహమూలం
తుహ్యాంజితం స్రావనాశకం ॥ అంజితం మార్కవరసైర్నేత్ర కండూ
నివారణం। కేవలేన జలేనైవహ్యాంజితం తిమిరాపహం ॥ జలేన గోశ
కృతాద పిప్పల్యా చాంజితంయదా। రాత్ర్యాంధ్యం నశ్యతే తేనచోష్ణః
పర్ణ రసస్మృతః ॥

తెల్లగలిజేరు చేదుగ, వేడిగ, కారముగ, వగరుగ, రుచికరముగ, జఠరదీపనకారిగ, రూక్షముగ, మధురముగ, లవణరసముగ, విరేచనకారిగ, మనఃప్రియముగయుండును. మరియు సంజను, కఫమును, వాతమును, దగ్గును, మొలలను, వ్రణమును, పాండురోగమును, విషవికారమును, ఉదరరోగమును, శూలను, హృద్రోగమును, ఉరఃక్షతను హరించును.

తెల్లగలిజేరు వేరు, నేతితో అరగదీసి అంజనముచేసిన కంటినుండి కారు నీటిని నశింపజేయును. గుంటకలగరతొ రసముచేతను అరగదీసి వసిన నేత్రముల దురదను నివారించును, కేవల



నీటిచేతను అరగదీసి అంజనముచేసిన తిమిరవ్యాధిని హరించును. నీటిచేగాని లేక ఆవుపేడ రసముతోగాని, పిప్పలికషాయముచేగాని, అరగదీసి అంజనముచేసిన రేచీకటిని నాశముచేయును. ఆకురసము వృద్ధిచేయును. (వేరు కాటను, పై వస్తురసములు చేర్చి అరగదీసి లేక నూరినైన వేయవచ్చును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ పునర్నవాతు వీర్యోష్ణా భేదనీచ రసాయనీ।
కఫానిలామదుర్నామా బ్రధ్నశోథో దరాపహా ॥

తెల్లగలిజేరు ఉష్ణవీర్యముగ, విరేచనకారిగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ యుండును. మరియు కఫమును, వాతమును, ఆమమును, మొలలను, బ్రధ్నయను వ్రణమును, వాపును, ఉదరమును హరించును.

ఆకుగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ తచ్ఛాకస్తువర స్తిక్తో రూక్షో వాతం కఫం హరేత్।
శ్వాసకాసోదర విష పాండు గుల్మ క్షయార్శకాన్ ॥
అగ్నిదీప్తికరః శోథహరో రేచనకః స్మృతః ॥

తెల్లగలిజేరు ఆకు వగరుగ, చేదుగ, రూక్షముగ, యుండును. మరియు వాతమును, కఫమును, శ్వాసను, దగ్గును, ఉదరవ్యాధిని, విషదోషమును, పాండురోగమును, గుల్మమును, క్షయను, మొలలను, హరించును. జఠరదీపనకారి. మరియు సంజవ్యాధిని హరించును. విరేచనకారి.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పునర్నవాయాః శ్వేతాయాః సర్వనేత్రామయాపహః ॥

తెల్లగలిజేరుద్రావకము సమస్తవిధములైన నేత్రవ్యాధులను హరించును.

యఱ్ఱగలిజేరు పేర్లు.

శ్లో॥ రక్తపునర్నవా ప్రోక్తా రక్తపుష్పా కఠిల్లకా।
రక్తకాండా వర్షకేతు ర్వర్షాభూః ప్రావృషాయణీ ॥

రక్తపునర్నవా, రక్తపుష్పా, కఠిల్లకా, రక్తకాండా, వర్షకేతు, వర్షాభు, ప్రావృషాయణీ, (రక్తపత్రికా, శోథఘ్నీ, క్షుద్రవర్షాభూ, శిలాటికా, క్రూరా, మండలపత్రికా, లోహితా, వైశాఖీ, రక్తవర్షాభూ, రక్తపుష్పికా, వికస్వరా, విషఘ్నీ, ప్రావృషేణ్యా, సారిణీ, వర్షాభవ, శోణపత్ర, భౌమ, పునర్భవ, నవ, నవ్య, తిక్త, క్రూరక, శిలాటికా, ఇవి యఱ్ఱగలిజేరు సంస్కృతనామములు. హింది— లాలుపునర్నవా. కన్నడము— కెంపినవిల్లదకిలు, అరవము— శగప్పుశారడై. ల్యాటిన్— బోర్‌హావియాప్రొకంబెన్సు. Boerhaira Irocumbens.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రక్తపునర్నవా తిక్తా సారిణీ శోథనాశినీ।
రక్తప్రదర దోషఘ్నీ పాండుపిత్త ప్రమర్దినీ ॥

యఱ్ఱగలిజేరు చేదుగ, విరేచనకారిగ యుండును. మరియు సంజను, రక్తప్రదరమును, పాండురోగమును, పిత్తమును నివారణజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పునర్నవారుణా తిక్తా కటుపాకా హిమాలఘుః।
వాతలాగ్రాహిణీ శ్లేష్మ పిత్తరక్త వినాశినీ ॥

ఉత్తరేగలిజేరు చేదుగ, కటుకొవ్వముగ, శీతలముగ, చేదికగ, వాతకారిగ, మలబద్ధకరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును పరింపఁజేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పునర్నవాయాఁరక్తాయా గ్రాహీపిత్తాస్ర నాశనః ॥

ఎఱ్ఱగలిజేరుద్రావకము మలబద్ధకారిగ, పిత్తమును, రక్తదోషమును నాశము చేయునదిగ యుండును.

నల్లగలిజేరు పేర్లు.

శ్లో॥ నీలాపునర్నవా నీలాశ్యామా నీలపునర్నవా।
కృష్ణాఖ్యా నీలవర్షాభుర్నీలినాఖ్యా భిదారికా ॥

నీలాపునర్నవా, నీల, శ్యామా, నీలపునర్నవా, కృష్ణాఖ్యా, నీలవర్షాభు, నీలినాఖ్యా, భిదారికా, (శ్యామపునర్నవా, కృష్ణపునర్నవా, ఇవి నల్లగలిజేరు సంస్కృతనామములు. హిందీ — నీలపునర్నవా. కాలాసాంథా. కన్నడము— కరియవెల్లడకిలు. అరవము— కరప్పుశారణై. ల్యాటిన్ — ట్రియాంథిమా అబ్కార్డాటా. Trianthima - Obcardata.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నీలపునర్నవా తిక్తా కటూష్ణాచ రసాయనీ।
హృద్రోగ పాండు శ్వయథుశ్వాస వాత కఫాపహా ॥

నల్లగలిజేరు చేదుగ, కారముగ, వేడిగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును. మరియు హృద్రోగమును, పాండురోగమును, వాపును, శ్వాసను, వాతమును, కఫమును హరించును.

ఆకుగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ పౌనర్నవీపర్ణశాకా చాతిరూక్షా కఫాపహా।
వాతాగ్నిమాంద్య గుల్మఘ్నీ ప్లీహశూల వినాశికా ॥

తెలుపు, ఎఱుపు, నలుపు, వర్ణముల గలిజేరుల మూడింటి ఆకు కూర అతిరూక్షముగ, కఫహరముగ, వాతనివారకముగ, అగ్నిమాంద్యహరముగ యుండును. మరియు గుల్మమును, ప్లీహరోగమును, శూలను నాశముచేయును.

వివరణము.

తెలుపు, ఎఱుపు, నలుపు రంగులభేదముగల కాడలు, ఆకులు, పుష్పముల భేదముచేతను, గలిజేరు మూడు విధములైనది. మరియు వీనిలో గుండ్రని ఆకులుగలవి కోలఆకులుగలవి యుండి, మరి రెండు భేదములుగా యుండును, కోలఆకులు తెల్లగలిజేరు, అన్నిటిలో యుత్తమమైనది. నేత్రవ్యాధులకు కోలఆకుల తెల్లగలిజేరు వేరునే యుపయోగింతురు, ఈ గలిజేరులు బలముగల భూములయందు పెరుగును, దీనిసర్వాంగములు యెక్కువ రసముగలిగి యుండును, ఆకు మందముగా యెక్కువ రసముగలిగి యుండును. కాడకణుపులయొద్ద ఆకులుండి, ఆకుచంకలో పూవూచి బీజము లేర్పడును. అవి బీజములు నలుపుగాయుండును. సర్వశాఖీయుండును, ఉపయోగమునకు వేరు శ్రేష్ఠమైనది. మాత్ర రెండుమాసములు.

గొంతెమగోమరు పేర్లు.

శ్లో॥ ప్రసారిణీ సుప్రసరా సరణీ సారణీపసా।
చారుపర్ణీ రాజబలా భద్రపర్ణీ ప్రతానికా ॥



ప్రసారిణీ, సుప్రసరా, సరణీ, చారుపర్ణీ, రాజబలా, భద్రపర్ణీ, ప్రతానికా, (ప్రసారిణీ, భద్రా), కటంభరా, గంధాలీ, గంధాఢ్యా, గంధభద్రా, శరణీ, గంధాలీ, భద్రవాలా, ప్రసరం, ప్రతానికా, ప్రబలా, రాజపర్ణీ, చంద్రపర్ణీ, చంద్రవల్లీ, భద్రా, ప్రతానినీ, బల్యా, శరణీ, ఇవిగొంతెమగోమరు సంస్కృతనామములు. హిందీ — పరసన, గంధప్రసారణీ. కన్నడము — హేసరణే. అరవము — ముదియారకూంతల్. ల్యాటిన్ — పిడీరియా ఫాయటిడ. Peaderia Foetida.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ప్రసారిణీ గురూష్ణాచ తిక్తా వాతవినాశినీ।
అర్శః శ్వయథు హంతీ్రిచ మల విష్టంభహారిణీ ॥

గొంతెమగోమరు గురుత్వముగ, చేదుగ, యుండును. మరియు వాతమును, మొలలను, వాపును, మలబద్ధమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ప్రసారిణీ గురుర్వృష్యా బలసంధాన కృత్సరా।
వీర్యోష్ణా వాతహృత్తిక్తా వాతరక్త కఫాపహా ॥

గొంతెమగోమరు గురుత్వముగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, విరేచనకారిగ, ఉష్ణవీర్యముగ, వాతహరముగ, చేదుగ, యుండును. మరియు వాతరక్తమును, కఫమును, హరించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ సారిణీ వాతరక్తఘ్నీ చోష్ణా వృష్యా బలప్రదా।
కట్వీచ లఘుచక్షుష్యా స్వర్యా జ్వర నిశాంధహృత్ ॥

గొంతెమగోమరు వాతరక్తహరముగ, వేడిగ, ధాతువృద్ధిగ, బలప్రదముగ, కారముగ, తేలికగ, నేత్రములకుహితవుగ, స్వరమును శుద్ధిపరచునదిగ, జ్వరమును, రేచీకటిని పరిహరించునదిగ, యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ప్రసారిణీ గురుశ్చోష్ణా తిక్తా బల్యాసరామతా। భగ్నాస్థి సంధానకరీ
కాంతి కృద్ధాతువర్ధకా ॥ వాతార్శః శోఫకఫహా మలస్తంభకరీమతా।
వాతరక్తం త్రిదోషంచ నాశయేదితి కీర్తితా ॥

గొంతెమగోమరు గురుత్వముగ, వేడిగ, చేదుగ, బలకరముగ, విరేచనకారిగ, విరిగినయెముకలను కూడించునదిగ, శరీరకాంతిజనకముగ, ధాతువృద్ధిగ, మలబద్ధకారిగ యుండును. మరియు వాతమును, మొలలను, వాపును, కఫమును, వాతరక్తమును, త్రిదోషములను, నాశముచేయును.

ఆకుగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ తచ్ఛాకస్తువర స్నిగ్ధో వృష్యో బలకరో గురుః।
జ్వరం విషం శ్వాసకాసౌ విసర్పం శ్వయథుం హరేత్ ॥

గొంతెమగోమరు ఆకు వగరుగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, బలకరముగ, గురుత్వముగ, యుండును. మరియు జ్వరమును, విషదోషమును, శ్వాసను, దగ్గును, విసర్పమును, వాపును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ప్రసారిణ్యా వాతహరోవృష్యః సంధాన కృత్సరః ॥

గొంతెమగామయి దాళికము వాతహారిముగ, ధాతువృద్ధిగ, వికిన రోమకళలను వోడింపు నదిగ, విరేచనకారిగ, యుండును.

వివరణము.

గొంతెమగామయు తృణజాతి లత. దీనికి సీతమ్మవారి జడలని, లంజసవరమని వాడుకనామములు గలవు. ఇది నన్నని కాడలతో విశేష చిల్లులుగల తీగ పాళిసను. ఆకులు విష్ణుక్రాంతఋషుల ఆకులవలె యుండును. నన్నని పూలుపూచి గుండ్రనికాయలు కాచును. దీని సర్వాంగములను ఉపయోగింతురు. ఇది చేలలో నెల్లచోట్ల విశేషముగా యుండును. మాత్ర రెండుమాషములు.

సుగంధిపాలపేర్లు.

శ్లో॥ శారిబా శారదా గోపా పాపవల్లీ ప్రతానికా ।
గోపకన్యా భద్రవల్లీ కరాలోత్పల శారిబా ॥

శారిబా, శారదా, గోపా, గోపవల్లీ, ప్రతానికా, గోపకన్యా, భద్రవల్లీ, కరాల, ఉత్పల శారిబా, (లతాశ్వేత, లతా, కాష్టశారిబా, అనంతా, గజజింహికా, సుగంధమూలా, భల్లీ, భల్లీ, శారివా, గోపీ, నాగజింహా, భద్రవల్లికా, సుగంధా, ఆస్ఫోతా, గోపజింహా, ధవలశారిబా, కృష్ణోదరీ, స్ఫోతా, గోపాంగనా, ఇవి తెల్లసుగంధిపాల సంస్కృతనామములు. హిందీ—సారివా, గౌరీసర. కన్నడము—పాళదేశేను. అరవము—నన్నారి. ఆంగ్లము—ఇండియన్ సారసపరిల్లా. Indian Sarsaparilla.

నల్ల సుగంధిపాల పేర్లు.

శ్లో॥ శారిబాన్యా కృష్ణమూల కృష్ణచందనశారిబా ।
భద్రాచందనగోపీతు నీవల్లీ కృష్ణవల్ల్యపి ॥

కృష్ణశారిబా, కృష్ణమూల, కృష్ణ, చందనశారిబా, భద్రా, చందనగోపీ, నీవల్లీ, (సుభద్రా ప్రియా, మయూరీ, కాలపేశికా, మహాశ్యామా, పాలిందీ, జంజూవల్లీ, దుగ్ధగర్భా, శ్యామలతా, గోపినీ, చిహ్నధారిణీ, స్ఫుటబంధినీ, గోపీ, శ్యామా, కాలపేషీ, దీర్ఘమూలా, మయూరపిదలా, కలఘంటికా, గోపజింహా, కృష్ణమూలీ, కృష్ణచందనశారిబా, కృష్ణఫణీ, చందనగోపా, ఇవి నల్లసుగంధిపాల సంస్కృతనామములు. హిందీ—కృష్ణసారివా, కాలీసర. కన్నడము — కరియపాలదేశేను. అరవము—కరినన్నారి. ల్యాటిన్—హెమిడెస్మస్ యిండికస్. Hemidesmus Indicus.

తెల్లసుగంధిపాల గుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ శారిబాస్నిగ్ధ మధురాశీతా గ్రాహీ త్రిదోషజిత్ ।
వాతాస్ర శూలపిత్తామ జ్వరదాహ వినాశినీ ॥

తెల్లసుగంధిపాల జిగటగ, మధురముగ, శీతలముగ, మలబద్ధకరముగ యుండును. మరియు త్రిదోషములను, వాతమును, రక్తదోషమును, శూలను, పిత్తమును, ఆమమును, జ్వరమును, తాపమును నశింపుజేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శ్వేతాతుసారిబా శీతామధురా శుక్రలాగురుః । స్నిగ్ధాతిక్తా సుగంధిశ్చ కుష్ఠకండూ జ్వరాపహా ॥ దేహదౌర్గంధ్యాగ్నిమాంద్య శ్వాస కాసారుచీహరా । ఆమత్రిదోష విషహృత్ రక్తరుక్ప్రదరాపహా ॥ కఫాతిసార తృడ్దాహ రక్తపిత్త హరాపరా । వాతనాశకరీప్రోక్తా ఋషిభిస్తత్వదర్శిభిః ॥



తెల్లసుగంధిపాల శీతలముగ, మధురముగ, శుక్లజనకముగ, గురుకరముగ, జిగటగ, చేదుగ, సుగంధముగ యుండును. మరియు కుష్ఠును, దురదను, జ్వరమును, శరీరదుర్గంధమును, అగ్నిమాంద్యమును, శ్వాసను, దగ్గును, అరుచిని, ఆమమును, త్రిదోషములను, విషదోషమును, రక్తదోషమును, ప్రదరవ్యాధిని, కఫమును, అతిసారమును, పిపాసను, తాపమును, రక్తపిత్తమును, వాతమును నాశము చేయును.

నల్లసుగంధిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కృష్ణాతుసారిబాశీతా వృష్యాచ మధురామతా ।
కఫఘ్నీ చైవ సంప్రోక్తా గుణాశ్చాన్యే తుపూర్వవత్ ॥

నల్లసుగంధిపాల శీతలముగ, ధాతువృద్ధిగ, కఫహారముగ యుండును. మరియు తెల్లసుగంధికిగల గుణములన్నియు దీనికిగలవు.

రెండింటిగుణము రాజనిఘంటు.

శ్లో॥ సారివేద్వేతుమధురే కఫవాతాస్ర నాశనే ।
కుష్ఠకండూ జ్వరహరే మేహదుర్గంధ నాశనే ॥

తెల్లసుగంధి, నల్లసుగంధి రెండును, మధురమైనవి, మరియు కఫమును, వాతరక్తమును, కుష్ఠును, దురదను, జ్వరమును, ప్రమేహమును, దుర్గంధమును నాశనుచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ సారివాయుగలం స్వాదుస్నిగ్ధం శుక్రకరంగురు । అగ్నిమాంద్యారుచిశ్వాస కాసామ విషనాశనం ॥ దోషత్రయాస్ర ప్రదర జ్వరాతిసార నాశనం ॥

తెలుపు, నలుపు, రెండువిధములగు సుగంధిపాలలు, మధురముగ, స్నిగ్ధముగ, శుక్లజనకముగ, గురుకరముగ యుండును, మరియు అగ్నిమాంద్యమును, అరుచిని, శ్వాసను, దగ్గును, ఆమమును, విషదోషమును, త్రిదోషములను, రక్తదోషమును, ప్రదరరోగమును, జ్వరమును, అతిసారమును నాశము చేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ సారివాయా వహ్నిమాంద్య కాసామయ వినాశనః ॥

సుగంధిపాలద్రావకము అగ్నిమాంద్యమును, దగ్గసంబంధ వ్యాధులను నాశముచేయును.

వివరణము.

సుగంధిపాల, తెలుపు, నలుపు రెండువిధములుగా యుండును. వీనిని వాడుకలో చిన్నసుగంధి, బర్రెసుగంధియను వాడుకగలదు, చిన్నసుగంధి స్వల్ప తీగగాయుండి, శాఖలుస్వల్పముగా పెరిగి అల్లుకొనును, దీనిఆకులు చిన్నవిగాయుండి ఆకు ఈనెలయొద్ద తెల్లని చారయుండును, వేరునందు అధిక సువాసన యుండును, రెండింటి అన్ని అంగములందు తెల్లని పాలుయుండును. బర్రెసుగంధి, వెడల్పు అధికముగల ఆకులుండి విశేషముగా తీగసాగి వ్యాపించును. దీనివేరునందు మొదటిదానికన్న సువాసన తక్కువగాయుండును, ఈరెండును అన్నిచోట్ల విశేషముగా యుండును. వాడుకయందు దీని వేరు చెక్క నుపయోగింతురు, మాత్ర పావుతులం మొదలు అరతులమువరకు.

గుంటకలగర పేర్లు.

శ్లో॥ భృంగరాజో భేకరాజో మార్కవో భృంగసోదరా ।
భృంగారకో రాజమేఘో భృంగారః కేశరంజనః ॥

భృంగరాజ, కేశరాజ, మార్కవ, భృంగసోదర, భృంగారక, రాజమేఘ, భృంగార, కేశరంజక, (భృంగాహ్వ, పితృప్రియ, రంజక, కేశ్య, కుంతలవర్ధన, పతంగ, మార్కవ, మార్కర, మార్కర, ఏకరజ, అంగారక, ఏకరజ, కరంజక, భృంగరజ, అంగారక, కేశరాజ, మార్కవ, పుంకభ్రాజ, భృంగవహ, కేశప్రభాకర, ఇవి తెల్లగుంటగలగర సంస్కృతనామములు. హింది—భాంగరా, భంగరా. కన్నడము — గరగ. అరవము — వెళ్లయకరిసలంకన్ని. ఆంగ్లము — ట్రాలింగు, ఎక్లిప్టా. Traling Eclipta.

## పచ్చగుంటకలగర పేర్లు.

శ్లో॥ పీతాఖ్యః స్వర్ణభృంగారో హరివాసో హరిప్రియః।
దేవప్రియో వందనీయః పవనశ్చ పదాహ్వయః॥

పీతభృంగరాజ, స్వర్ణభృంగార, హరివాస, హరిప్రియ, దేవప్రియ, వందనీయ, పవన, (స్వర్ణమార్కవ, పీతమార్కర, ఇవి పచ్చగుంటకలగర సంస్కృతనామములు. హింది— శగరియా, భగరైయా. కన్నడము— స్వర్ణగరగ. ల్యాటిన్— ఎక్లిప్టాప్రోస్ట్రేటా. Eclipta Prostrata.

## నల్ల గుంటగలగర పేర్లు.

శ్లో॥ నీలస్తు భృంగరాజాఖ్యో మహానీల సునీలకః॥
మహాభృంగో నీలపుష్పః శ్యామలశ్చ పదాహ్వయః॥

నీలభృంగరాజ, మహానీల, నీలక, మహాభృంగ, నీలపుష్ప, శ్యామల, (కృష్ణభృంగరాజ, నీలమార్కవ, శ్యామభృంగరాజ, శ్యామమార్కర, ఇవి నల్ల గుంటగలగర సంస్కృతనామములు. హింది—మహరభాంగరా. కన్నడము—కడిగరగ. అరవము—కరియకరిలంకన్ని. Scientific (Verbesina Scandens.)

## గుణము భావప్రకాశ.

శ్లో॥ భృంగారః కటుకస్తీక్ష్ణో రూక్షోష్ణః కఫవాతనుత్।
కేశ్యస్త్వచ్యః కృమిశ్వాసకాసశోథామపాండునుత్॥
దంత్యో రసాయనో బల్యః కుష్ఠనేత్రశిరోర్తినుత్॥

గుంటగలగర కారముగ, తీక్ష్ణముగ, రూక్షముగ, వేడిగ, కఫవాతహరముగ, వెంట్రుకలకు హితవుగ, చర్మమును శుద్ధిపరచునదిగ, కృమిహరముగ, శ్వాసనివారకముగ, దగ్గును శమింపజేయునదిగ, వాపును నివర్తి చేయునదిగ, పాండురోగనాశకముగ, దంతములను శుభ్రపరచునదిగ, ఆయురారోగ్యములనిచ్చునదిగ, బలప్రదముగ యుండును. మరియు కుష్ఠును, నేత్రరోగములను, శిరోబాధను హరించును.

## మరియు రాజనిఘంటు.

శ్లో॥ భృంగరాజస్తు చక్షుష్యస్తిక్తోష్ణః కేశరంజనః।
కఫశోఫ విషఘ్నశ్చ తత్రనీలో రసాయనః॥

గుంటగలగర నేత్రములకు హితవుగ, చేదుగ, వేడిగ, కేశములను రంజింపచేయునదిగ, యుండును. మరియు కఫమును, వంజును, విషదోషమును హరించును. ఈ గుంటగలగరలు మూడింటిలో నల్లగుంటకలగర ఆయురారోగ్యముల నిచ్చునది.



## మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మార్కవస్తిక్తకటుకోష్ణశ్చ రూక్షః కేశరంజనః। రుచ్యోఽగ్నికృత్ కృష్ణకేశప్రదం త్వచ్యో మేధ్యో రసాయనః॥ శోథం కామం చాంత్రవృద్ధిం శిరోనేత్రరుజం తథా। కఫం వాతంచ కాసంచ శ్వాసకుష్ఠ కృమీన్ జయేత్॥ ఆమంచ పాండురోగంచ హృద్రోగం త్వగ్రుజం తథా। విషంచ నాశయత్యేవ కండూ నాశకరో మతః॥

గుంటకలగర చేదుగ, వేడిగ, నేత్రములకు హితవుగ, కేశరంజకకారిగ, రుచికరముగ, రూక్షముగ, తీక్ష్ణముగ, దంతములను శుభ్రపరచునదిగ, మేధాజనకముగ, ఆయురారోగ్యజనకముగ, యుండును. మరియు వంజును, కామమును, వేగుజారుటను, శిరోరోగమును, నేత్రరోగమును, కఫమును, వాతమును, దగ్గును, శ్వాసను, కుష్ఠును, కృమిదోషమును, ఆమమును, పాండురోగమును, హృద్రోగమును, చర్మవ్యాధిని, విషదోషమును, దురదను, నాశముచేయును.

## ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ భృంగరాజస్య దంత్యోర్కః కేశ్యో రుచ్యః శిరోర్తిహా॥

గుంటకలగర ద్రావకము దంతములకు హితవుగ, కేశవృద్ధిగ, రుచికారిగ, శిరోబాధను నివర్తిచేయునదిగ, యుండును.

## వివరణము.

గుంటకలగర తెలుపు, పసుపు, నలుపు రంగుల భేదపు పుష్పములచే మూడువిధములుగా యుండును. ఇది తృణజాతిభేదము. తెల్లపూల గుంటకలగర తేమగలచోట్లను సర్వత్రాయుండును. దీని ఆకులు గరుకుగా కొనగలిగి యుండును. పుష్పములు ఆకులు గల కణుపులందు పూయును. ఇది వరి మళ్ళగట్లమీదను, తోటలలో నీరు పారించుచోట్లను, విశేషముగా యుండును. పచ్చపూల గుంటకలగర ఆకులు గరుకుగా యుండి, ఆకు కణుపులందు పచ్చని పుష్పము పూయును గాని ఆకులు తెల్లగుంటకలగర ఆకులకన్న పెద్దవిగా కొనలు లేక యుండును. ఇదియు విశేషముగాయుండును. నల్లపూల గుంటకలగర అరుదుగా యుండును. గుంటకలగర ఆకు రసము నలుపురంగుగా యుండును. వైద్యకయందు సర్వాంగముల నుపయోగింతురు. మాత్ర రెండు మాషములు.

## జనుము పేర్లు.

శ్లో॥ శణస్తు మాల్యపుష్పః స్యాద్వమనః కటుతిక్తకః।
నిశావనో దీర్ఘశాఖ స్త్వక్సారో దీర్ఘపల్లవః॥

శణ, మాల్యపుష్ప, వమన, కటుతిక్తక, నిశావన, దీర్ఘశాఖ, త్వక్సార, దీర్ఘపల్లవ, (వామక, నిశావన, ఇవి జనుము సంస్కృతనామములు. హింది—శణహులీ. కన్నడము—శణబు. అరవము—శణంబు, జనప్పనర. ఆంగ్లము—ఫ్లాక్సుహెంపు. Flox hemp.

## గుణము రాజనిఘంటు.

శ్లో॥ శణస్త్వమ్లః కషాయశ్చ మలగర్భస్రపాతనః।
వాంతికృద్వాతకఫనుత్ జ్ఞేయ తీవ్రాంగమర్దజిత్॥

జనపచెట్టు శీతలముగ, వగరుగ, మలమును, గర్భమును, రక్తమును, పారదము నరించునదిగ, (వికారోత్పాదకము) వాంతికారిగ, వాతమును, కఫమును హరించునదిగ, శరీరముయొక్క తీవ్రమగుబాధను, నివారణచేయునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శణస్తిక్తః కషాయశ్చ మల పాతకరో మతః। గర్భపాతం రక్తపాతం వాం
తిశ్చాప్యపహారకృత్ ॥ ఉష్ణోవాత కఫఘ్నశ్చ అంగమర్ద రుజాపహః।
అస్రప్రసూనః ప్రదర రక్తదోషహరం స్మృతం ॥

జనపచెట్టు శీతలముగ, వగరుగ, మలమును వెడలించునదిగ, గర్భపాతమును కలిగించునదిగ, రక్తమును పతనముచేయునదిగ, వాంతిజనకముగ, ఆమమును వెడలగొట్టునదిగ, వేడిగ, యుండును. మరియు వాతమును, కఫమును, శరీరబాధను హరించును. జనపపుష్పము ప్రదరరోగమును, రక్తదోషమును హరించును.

బీజగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ శీతలం శణబీజంస్యా గ్రాహకంచ గురుస్మృతం।
ఇతరేషు గుణాః సర్వేశణవత్పరికీర్తితాః ॥

జనప బీజములు శీతలముగ, మలబద్ధకరముగ, గురుకరముగ, యుండును. మరియు తక్కిన జనపచెట్టునందుగల గుణములుకూడా గలవు.

వివరణము.

జనుమును చేలను పైరుచేసి పండింతురు. దీని ఆకులు కంది ఆకులకన్న పొడవుగ, తెల్ల చాలి అసరంగుగ యుండును. కొమ్మలచివరను గెలలు వెడలి పచ్చని పూలుపూచి కాయలు కాచును. కాయ అంగుళమున్నర పొడవుగలిగి గుండ్రముగా కాయమధ్యను నిలువుగా గాడియుండి రెండుభాగములేర్పడియుండును. ఈ కాయ పండి యెండిన వెనుక కదల్చిన గలగలమ్రోగును. ఈచెట్టు కాయలు యెండినవెనుక పైకాయలభాగపు కొమ్మలను కోసి తొలగించి ఆటువెనుక మొదళ్ళనుకోసి కట్టలుగట్టి నీటిలో వేసి నారతీసి అన్నిపనులకు ఉపయోగింతురు. పల్లెపుగ్రామములలో దీనిని పరికోసిన మళ్ళలోచల్లి పూయుట మొదలిడగానే కోసి యెండించి లాట్లు చుట్టియుంచి పశువులకు మేతగా యుపయోగింతురు. చాలాచలవగాయుండును ఇదిచాలా శ్రేష్ఠమయినది. వాడుకయందు వేరు, ఆకులు, బీజములు. మాత్ర ఒక మాసము.

పెద్దగిలుగిచ్చ పేర్లు.

శ్లో॥ శణపుష్పీ బృహత్పుష్పీ శణికా శణఘంటికా।
పీతపుష్పీ స్థూలఫలా లోమశా మాల్యపుష్పికా ॥

శణపుష్పీ, బృహత్పుష్పీ, శణికా, శణఘంటికా, పీతపుష్పీ, స్థూలఫలా, లోమశ, మాల్యపుష్పిక, (ఘంటా, శణపుష్పసమాకృతి, ఘంటారవ, ధావని, ఘంటాశబ్ద, ఇవి పెద్దగిలిగిచ్చ సంస్కృతనామములు. హిందీ— ఘునఘునియా. కన్నడము— గిలిగిచ్చి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శణపుష్పీ రసేతిక్తా కషాయా కఫవాతజిత్।
అజీర్ణ జ్వర దోషఘ్నీ వమనీ రక్తదోషజిత్ ॥



పెద్ద గిలిగిచ్చ చేదుగ, వగరుగ, వాంతిజనకముగ, యుండును. మరియు కఫమును, వాతమును, అజీర్ణమును, జ్వరమును, రక్తదోషమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ శణపుష్పీ కటుస్తిక్తా వామినీ కఫపిత్తజిత్ ॥

పెద్ద గిలిగిచ్చ కారముగ, చేదుగ, వాంతికారిగ, కఫపిత్తహరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శణపుష్పీ రసేతిక్తా తువరావమనీస్మృతా।
అజీర్ణ కఫవాతఘ్నీ రక్తదోష జ్వరంజయేత్ ॥
కంఠాస్య రోగ హృద్రోగ పిత్తసన్నిపాతహృత్ ॥

పెద్ద గిలిగిచ్చ చేదుగ, వగరుగ, వాంతిజనకముగ, యుండును, మరియు అజీర్ణమును, కఫమును, వాతమును, రక్తదోషమును, జ్వరమును, కంఠరోగములను, ముఖవ్యాధులను, హృద్రోగమును, పిత్తమును, సన్నిపాతమును హరించును.

నాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ శణపుష్పీలతా యాస్తుహ్యర్కః పిత్తకఫాంతకః ॥

పెద్ద గిలిగిచ్చ నాళికము పిత్తమును, కఫమును, హరించును. (ఇది పొదవంటి చెట్టుగాని లతకాదు. లతకూడా కలదుగాని బృహత్పుష్పీ, స్థూలఫలా ఈ నామములనుబట్టి లతకాదు. లత కాయలు చిన్నవి.

చిన్న గిలిగిచ్చ పేర్లు.

శ్లో॥ ద్వితీయాన్యా సూక్ష్మపుష్పాస్యాత్ క్షుద్రశణపుష్పికా।
విష్టికా సూక్ష్మపర్ణీచ బాణాహ్వా సూక్ష్మఘంటికా ॥

ద్వితీయశణపుష్పీ, సూక్ష్మపుష్పా, క్షుద్రశణపుష్పికా, విష్టికా, సూక్ష్మపర్ణీ, బాణాహ్వా, సూక్ష్మఘంటికా, ఇది చిన్న గిలిగిచ్చ సంస్కృతనామములు. హిందీ—పణశణ. కన్నడము—చిక్కగిలుగచి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శణపుష్పీక్షుద్రతిక్తా వమన్యారసనియామకా ॥

చిన్న గిలిగిచ్చ చేదుగ, వాంతికారిగ, పారదబంధనకారిగ యుండును.

తెల్ల గిలిగిచ్చ పేర్లు.

శ్లో॥ తృతీయాన్యా వృత్తపర్ణీ శ్వేతపుష్పా మహాసితా।
సామాహాశ్వేతఘంటీచ సామహా శణపుష్పికా ॥

తృతీయశణపుష్పీ, వృత్తపర్ణీ, శ్వేతపుష్పా, మహాసితా, మహాశ్వేతఘంటి, మహాశణపుష్పికా ఇవి తెల్లగిలిగిచ్చ సంస్కృతనామములు. హిందీ—వనశణ. కన్నడము—మలేకాండవిట్టి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మహాశ్వేతా కషాయోష్ణా శస్తా రసనియామకా।
కుష్ఠహా లేపనప్రోక్తా మోహన స్తంభనాదిషు ॥

తెల్ల గిలిగిచ్చ వగరుగ, వేడిగ, పారదమును బంధించుటయందు ప్రశస్తమైనదిగ, మోహనకర్మయందు స్తంభనాదికర్మలయందు ఉపయోగకారిగ యుండును.

వివరణము.

పెద్దగిలిగిచ్చ, చిన్నగిలిగిచ్చ, తెల్లగిలిగిచ్చయని, గిలిగిచ్చ మూడువిధములు గా యుండును. పెద్దగిలిగిచ్చమొక్క మూడడుగులకు దృఢమగు కొమ్మలు గలిగి పెద్ద పత్రములు అవిశ ఆకారము గల ఆకులుగలిగి జనపపూలవంటిపూలు జనపకాయలకన్న నాల్గురెట్లధికపొడవుగల కాయలు గలిగియుండును. దీనికి యేనుగుగజ్జెలచెట్టను వాడుక నామముగలదు.

చిన్నగిలిగిచ్చ మొక్క అన్ని అంగములు పెద్దదానికన్న చిన్నవిగాయుండి, జనపపూలవలెనే పూలుపూచి జనపకాయలంత కాయలుకాచును.

తెల్లగిలిగిచ్చ మొక్క ఆకారమంతయు చిన్నగిలిగిచ్చ వలెనేయుండును, గాని కొంచము తెలుపుగాయుండి, తెల్లనిపూలుపూచి చిన్నగిలిగిచ్చ కాయలంత కాయలుకాచును, ఈమూడును సర్వత్రాయుండును, వాడుకయందు వేరు, ఆకు, పుష్పము, బీజములు, మాత్ర ఒక మాసము. బీజములు వాంతికరమైనవి.

కలుకాయిగు పేర్లు.

శ్లో॥ త్రయమాణా కృతత్రాణా త్రాయంతీ త్రాయమాణికా।
బలభద్రా సుకామాచ వర్షికా గిరిజానుజా॥

త్రయమాణ, కృతత్రాణ, త్రాయంతీ, త్రయమాణికా, బలభద్రా, సుకామ, వర్షికా, గిరిజ, అనుజ, (త్రాయంతీ, గిరిసానుజా. సుభద్రాణీ, బలభద్రికా, వార్షికా, బలదేవా, భద్రనామికా. మంగల్యాహ్వా. దేవబల, పాలినీ, భయనాశినీ, అవనీ, రక్షణీ, త్రాణా, సుమృతత్రాణా, దేవా, మాంగల్యా, శుకాఖ్యా, భయనాశనీ. ఇవి కలుకాయిగు సంస్కృతనామములు. హిందీ — త్రాయమాణ. కన్నడము — త్రాయమాణ, హిమనవర్ధి. అరవము — కొత్తుపుంగం. ల్యాటిన్ — థాలిక్ట్రమ్, పాలియోలాసమ్. Thalictrum Foliolosum. — Scientific (Ficus heterophylla).

గుణము భావప్రకాశ.

శ్లో॥ త్రాయంతీ తువరాతిక్తా సరాపిత్త కఫాపహా।
జ్వరహృద్రోగ గుల్మార్శో భ్రమ శూల విషప్రణుత్॥

కలుకాయిగు వగరుగ, చేదుగ, విరేచనకారిగ యుండును. మరియు పిత్తమును, కఫమును, జ్వరమును, హృద్రోగమును, గుల్మమును, మొలలను, భ్రమను, శూలను, విషదోషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ త్రాయంతీ శీతమధురా గుల్మజ్వర కఫాస్రనుత్।
భ్రమతృష్ణా క్షయగ్లాని విషచ్ఛర్ది వినాశినీ॥

కలుకాయిగు శీతలముగ, మధురముగ యుండును. మరియు గుల్మమును, జ్వరమును, కఫమును, రక్తదోషమును, భ్రమను, పిపాసను, క్షయరోగమును, గ్లానిని, విషవికారమును, వాంతిని నశింపజేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ త్రాయమాణాతు తువరా శీతలా మధురాసరా। తిక్తాపిత్త రుజంభర్దీం జ్వరంగుల్మంకఫంవిషం॥ శూలంభ్రమం రక్తరుజం క్షయంగ్లానిం తృషాం తథా। హృద్రోగం రక్తపిత్తంచ దుర్నామానాం వినాశయేత్॥ త్రిదోష నాశినీప్రోక్తా పూర్వవైద్యైర్మహర్షిభిః॥



కలుకాయిగు వగరుగ, శీతలముగ, మధురముగ, విరేచనకారిగ, చేదుగ యుండును. మరియు పిత్తరోగమును, వాంతిని, జ్వరమును, గుల్మమును, కఫమును, విషదోషమును, శూలను, భ్రమను, రక్తరోగమును, క్షయవ్యాధిని, గ్లానిని, పిపాసను, హృద్రోగమును, రక్తపిత్తమును, మొలలు, త్రిదోషములను నాశముచేయును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ త్రయమాణ భవంతైలం సర్వవ్యాధి వినాశకృత్॥

కలుకాయిగుతైలము సమస్తవ్యాధులను నాశనమొనరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ త్రయంత్యర్కః శూలవిష విలేపి జ్వరనాశనః।

కలుకాయిగు ద్రావకము శూలను, విషవికారమును, "విలేపి" యను జ్వరమును నాశము చేయును.

వివరణము.

కలుకాయిగు అనగా చెప్పట్టాకను వాడుకగల నేలనంటి యుండు మొక్క, దీని ఆకులు, వెడల్పుగా నాల్గంగుళములు పొడవుగాయుండి భూమిమీద అంటియుండును, దీనిఆకుల మధ్యనుండి రెండుమూడు కాడలు నిలువుగా బైలుదేరును, ఆకాడలయందు బీజములనే త్రయమాణములనియెదరు, మాత్ర రెండుమాషములు. ఇది సర్వత్రాయుండును.

చాగమొక్క పేర్లు.

శ్లో॥ మూర్వా మధురసా దేవీ పృథక్పర్ణీ త్రిపర్ణికా॥
దేవశ్రేణి స్స్వాదురసాస్నిగ్ధ పర్ణీచ మోరటా॥

మూర్వా, మధురసా, దేవీ, పృథక్పర్ణీ, త్రిపర్ణికా, దేవశ్రేణీ, స్వాదురసా, స్నిగ్ధపర్ణీ, మోరటా,) (జ్వలినీ, దహనీ, తిక్తా, పల్కహీ, పృథక్త్వచా, మధుస్రవా, మధుశ్రేణీ, పీలుపర్ణీ, మధూలికా, పీలునీ, గోకర్ణవల్లీ, తేజనీ, స్రువా, మధూలికా, ధనుర్మాలా, ధనుర్గుణా, కర్మకరీ, ధనుశ్శాఖా, సురంగికా, అతిరసా, పీలుపర్ణికా, దివ్యలతా, ఇవి చాగ సంస్కృతనామములు. హిందీ — మురవహార. కన్నడము — సోగవల్లి, అరవము — పెరుంకురుంబై, మరుల్, ల్యాటిన్ — సాన్సివీరా జెలనికా. Sauseviera Zeylanica.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మూర్వా తిక్త కషాయోష్ణా హృద్రోగ కఫవాతహృత్।
వమిప్రమేహ కుష్ఠార్తి విషమజ్వర హారిణీ॥

చాగ చేదుగ, వగరుగ, వేడిగ యుండును. మరియు హృద్రోగమును, కఫమును, వాతమును, వాంతిని, ప్రమేహమును, కుష్ఠును, విషమజ్వరమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ మూర్వాసరా గురుస్స్వాదు స్తిక్తా పిత్తాస్ర మేహనుత్।
త్రిదోషతృష్ణా హృద్రోగ కండూ కుష్ఠ జ్వరాపహా॥

చాగ విరేచనకారిగ, గురుతరముగ, మధురముగ, చేదుగ యుండును. మరియు పిత్తమును రక్తదోషమును, ప్రమేహమును, త్రిదోషములను, పిపాసను, హృద్రోగమును, దురదను, కుష్ఠును, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ మోరటాతువరాతిక్తా స్వాద్వీచోష్ణాగురుఃస్మృతా। పాకకాలేతు కటుకా సారకాచ త్రిదోషహా॥ రక్తదోషం మేహరోగం కుష్ఠంమేహంజ్వరంతథా। వాంతించ ముఖశోషంచ భ్రమం కండూం తృషం తథా॥ హృద్రోగంచ కఫం పిత్తం వాతంచ విషమజ్వరం। నాశయేదితి తైరుక్తం కందోస్యాః కృమినాశకః। కృమి కీటక రోగంచ విషదోషంచ నాశయేత్॥

తీగ వగరుగ, చేదుగ, మధురముగ, వేడిగ, సారకారిగ, కటువిపాకముగ, విరేచకారిగ యుండును. మరియు త్రిదోషములను, రక్తదోషమును, మేహరోగమును, కుష్ఠును, ప్రమేహమును, జ్వరమును, వాంతిని, ముఖశోషను, భ్రమను, దురదను, పిపాసను, హృద్రోగమును, కఫమును, పిత్తమును, వాతమును, విషమజ్వరమును నాశముచేయును.

తీగదుంపవల్ల కృమిని, కృమికీటకరోగములను విషదోషమును, నశింపజేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మూర్వాయా మేహ హృద్రోగ కండూ కుష్ఠ జ్వరాపహః॥

తీగ ద్రావకము ప్రమేహమును, హృద్రోగమును, దురదను, కుష్ఠును, జ్వరమును హరించును.

లక్షణము.

తీగ లత వనములయందుండును. దీని ఆకులు కలబందమట్టలవలె మందముగా యుండును. దీనికి మధురముగానుండు చిన్నని కాయలు కాచును. దీని మాత్ర రెండుమాషములు.

పరః:— తీగజెముడు జెట్టిపాగనార యనియెదరు. దీనిమట్టలు సన్ననిగ యుండి తెల్లని మచ్చలు గలిగి పాగనారమట్టలకన్న బహుచిన్నవిగా యుండును. ఇది కంచెలు, చట్లపొదలు మొదలగువానిలో సర్వత్రా విశేషముగాయుండును. దీనివేర్లయందు విశేషరసము యుండి యెంతకాలము యెండించినను ఎండదు. ఉపయోగమందు వేరును, మట్టలను వాడెదరు. మాత్ర నాల్గుమాషములు. ఈ ప్రాంతములు దీనిని వాడుచున్నారు. నామములలో లత యను నామముకూడా గలదు.

కామంచిచెట్టు పేర్లు.

శ్లో॥ కాకమాచి ధ్వాంక్షమాచీ కామచీ జఘనేఫలా।
సర్వతిక్తా బహుఫలా కట్ఫలాచ రసాయనీ॥

కాకమాచి, ధ్వాంక్షమాచి, కామచీ, జఘనేఫలా, సర్వతిక్తా, బహుఫలా, కట్ఫలా, రసాయనీ, (కాకమాచికా వాయసాహ్వా, వాయసీ, ఘనాసున, కాకా, గుచ్ఛఫలా, కాకమాత, జఘనే ఫల, స్వాదుపాక, బహుతిక్త, కుష్ఠఘ్ని, సుందరి, తిక్తికా, కాకినీ. రసాయనవరా, ఇవి కామంచి చెట్టు సంస్కృతనామములు. హింది—మకోయ. కన్నడము—కనయూ. అరవము—మణత్త. ఇంగ్లీ ము—నైటుసీడ్. Nite seed. Scientific (Solanum nigraum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాకమాచీ కటుస్తిక్తా రసోష్ణా కఫనాశనీ।
శూలార్శః శోథదోషఘ్ని కుష్ఠ కండూతి హారిణీ॥

కామంచి కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు కఫమును, శూలను, మొలలను, శోఫను, కుష్ఠను, దురదను, హరించును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ కాకమాచీ త్రిదోషఘ్నీ స్నిగ్ధోష్ణా స్వరశుక్రదా।
తిక్తా రసాయనీ శోథ కుష్ఠార్శో జ్వరమేహజిత్॥
కటుర్నేత్రహితా హిక్కా ఛర్ది హృద్రోగనాశినీ॥

కామంచి త్రిదోషహారముగ, స్నిగ్ధముగ, వేడిగ, స్వరమును శుద్ధిపరచునదిగ, శుక్లజనకముగ, చేదుగ, ఆయురారోగ్యములను పెంపొందించునదిగ, వాపును, కుష్ఠును, మొలలను, జ్వరమును, ప్రమేహమును హరించునదిగ, కారముగ, నేత్రములకు హితకారిగ, యుండును. మరియు ఎక్కిళ్ళను, వాంతిని, హృద్రోగమును నాశముచేయును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ కాకమాచీ సరాస్వర్యా వృష్యా దోషత్రయాపహా।
నాత్యుష్ణా శీతలానాతి కుష్ఠహంత్రీ రసాయనీ॥

కామంచి విరేచనకారిగ, స్వరమును శుద్ధిపరచునదిగ, ధాతువృద్ధికరముగ, త్రిదోషహరముగ, అతివేడిలేకను, అతిశీతలములేకను, కుష్ఠరోగనివారకముగను, ఆయురారోగ్యముల పెంపొందించునదిగను యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కాకమాచీ రసేతిక్తా చోష్ణా కట్వీరసాయనీ। వృష్యాస్నిగ్ధాచ స్వర్యాచ హృద్యా ధాతు వివర్ధినీ। నేత్ర్యారుచ్యాసరాలఘ్వీ కఫశూలార్శశోథహా। త్రిదోష కుష్ఠ కండూతి కర్ణాకీటాలిసారహా॥ హిక్కాఛర్ది శ్వాసకాస జ్వర హృద్రోగమేహహా॥

కామంచి చేదుగ, వేడిగ, కారముగ, ఆయురారోగ్యదాయకముగ, శుక్లమును వృద్ధిపరచునదిగ, స్నిగ్ధముగ, స్వరమును బాగుపరచునదిగ, మనఃప్రియముగ, ధాతువృద్ధికారిగ, నేత్రములకు హితముగ, రుచికరముగ, విరేచనకారిగ, తేలికగ యుండును. మరియు కఫమును, శూలను, మొలలను, వాపును, త్రిదోషములను, కుష్ఠును, దురదను, చెవిలోని పురుగును, అతిసారమును, ఎక్కిళ్ళను, వాంతిని, శ్వాసను, దగ్గును, జ్వరమును, హృద్రోగమును, ప్రమేహమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కాకమాచ్యా నేత్రహితచర్ది హృద్రోగనాశనః॥

కామంచిద్రావకము నేత్రములకు హితకరమైనది, మరియు వాంతిని, హృద్రోగమును నశింపజేయును.

వివరణము.

కామంచిమొక్క రెండు అడుగులయెత్తువరకు పెరుగును. ఇది తోటలలోను, ఇండ్ల ఆవరణములలోను, సర్వత్రా విశేషముగాయుండును, దీనికొమ్మలు, ఆకులు నలుపురంగుగాయుండును, ఆకులు కొనలుగలిగి గుండ్రముగాయుండును, పుష్పములు తెలుపుగా, చిన్నవిగా గుత్తులుగాపూయును, కాయలు పచ్చివి నలుపుగా గురుగింజలవలెయుండును, పండిన యెఱుపురంగు గలుగును, మిరపగింజలవంటి సన్నని బీజములుండును, పచ్చికాయలను కూరకుపయోగింతురు, పండ్లను బాలురు భక్షింతురు. ఉపయోగమందు వేరు, ఆకులు, కాయలు వాడెదరు. మాత్ర రెండుమాషములు.

కాసర పేర్లు.

శ్లో॥ కాకాదనీ కాకపీలుః కాకతుండీ సుతుండికా ॥
వక్రశల్యా ధ్వాంక్షనఖీ దుర్మ్ముఖా కాకసంధికా ॥

కాకాదనీ, కాకపీలు, కాకతుండీ, సుతుండికా, వక్రశల్యా, ధ్వాంక్షనఖీ, దుర్మ్ముఖా, కాకసంధికా, (కాకశింబీ, రక్తలా, ధ్వాంక్షాదనీ, దుర్మ్మోహా, వాయసాదనీ, వాయసీ, కాకదంతికా, ధ్వాంక్షదంతీ, ఇవి కాసర సంస్కృతనామములు. హిందీ — కాకపీలు. కన్నడము — కరియకాకె దొండె. Cappiris Sepiaria.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాకాదనీ కటూష్ణాచ తిక్తా దివ్యరసాయనీ।
వాతదోష హరారుచ్యా పలిత స్తంభినీపరా॥

కాసర కారముగ, వేడిగ, చేదుగ, రోగ్యమైనదిగ, ఆయురారోగ్య జనకముగ, వాతదోషహరముగ, రుచికరముగ, వెంట్రుకలు నెరియుటను, నిలుపునదిగ యుండును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ కాకాదనీచ తిక్తోష్ణా వాతశ్లేష్మ హరామతా।
గ్రహదోష హరాకేశ్యా వృష్యాశోఫ విషాపహా॥

కాసర, చేదుగ, వేడిగ, వాతమును, కఫమును, గ్రహదోషమును హరించునదిగ, వెంట్రుకలకు హితవుగ, ధాతువృద్ధిగ, వాపును విషవికారమును హరించునదిగ యుండును.

వివరణము.

కాసరతీగె పొదివలె, ఆకులు కాకరాకులవలె చిల్లులుగలిగి కాకరాకులకన్న పసిమిరంగుగా యుండును. దీనికాయలు మూడుకోణములుగల లేతపసుపైన చుట్టుకొనియుండి, లోపల గుండ్రనికాయ యుండును, దీనిఆకులను లేతకాయల సహా తెచ్చి వేయించి పచ్చడిచేసి భక్షించెదరు. ఇది కంచెల మీద సర్వత్ర యుండును. వాడుకయందు దీనివేరు, ఆకు నుపయోగింతురు, మాత్ర రెండు మాషములు. దీనికి ఉల్లెడయను నామాంతరముకూడా గలదు.

చిప్పుకువెలగ పేర్లు.

శ్లో॥ కాకజంఘా ధ్వాంక్షజంఘా కాకపాదా మలీమసా।
పారావతపదీ దాసీ నదీకాంతా చరీబలా॥

కాకజంఘ, ధ్వాంక్షజంఘ, కాకపాదు, మలీమసా, పారావతపదీ, దాసీ, నదీకాంతా, చరీబలా, (కాకాంచీ, కాకాంగీ, వాయసాంఘ్రి, కాకచరణా, తృణాఢ్యా, వత్సా, జీవనీ, నదీకాంతా, కాకతిక్తా, సులోమశా, కాకా, కాకశిలా, కృషీవలా, కాకాంగా, కాకాహ్వా, సురంగీ, కాకమదు, సులోమశా. ఇవి చిప్పవెలగచెట్టు సంస్కృతనామములు. హిందీ — కాకజంఘా, మసీ. కన్నడము — చీలేచ. ల్యాటిన్ — లీయాహిరటా. Leea Hirta.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కాకజంఘా హిమాతిక్తా కషాయా కఫపిత్తజిత్ ।
నిహంతి జ్వరపిత్తాస్ర వ్రణకండూ విషక్రిమీన్ ॥



చిప్పవెలగ శీతలముగ, చేదుగ, వగరుగ యుండును, మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, రక్తపిత్తమును, వ్రణమును, దురదను, విషదోషమును, కృమిరోగమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కాకజంఘాతు తిక్తోష్ణా క్రిమివ్రణ కఫాపహా ।
బాధిర్యా జీర్ణజ జ్జీర్ణ విషమజ్వర హారిణీ ॥

చిప్పవెలగ చేదుగ, వేడిగ యుండును. మరియు క్రిమిదోషమును, వ్రణమును, కఫమును, చెవిటిని, అజీర్ణమును, జీర్ణజ్వరమును, విషమజ్వరమును హరించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ కాకజంఘాతు తిక్తోష్ణా రక్తపిత్త జ్వరాపహా।
క్రిమిదోష వ్రణాన్హంతి విషదోష హరీమతా ॥

చిప్పవెలగ చేదుగ, వేడిగ యుండును, మరియు రక్తపిత్తమును, జ్వరమును, క్రిమిదోషమును, వ్రణమును, విషదోషమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కాకజంఘోద్భవో హన్యాజ్జ్వర కండూ విషక్రిమీన్ ॥

చిప్పవెలగ ద్రావకము జ్వరమును, దురదను, విషదోషమును, క్రిమిరోగమును నివర్తి చేయును.

వివరణము.

చిప్పగు వెలగచెట్టు వెలగచెట్టు ఆకారముగలిగి, వెలగచెట్టంత పెద్దదిగాయుండును. దీనికాయలు చేదుకాయలుగ యుండును. ఈచెట్లు ఉత్తరాదిభాగపుపాలెపు అరణ్యములలో గలవు. దేశీయవైద్యులు దీని వేరు చెక్కనుగాని, చెట్టుచెక్కనుగాని తెచ్చి దానిలో మిరియములు మొదలగు కొంతమూడు వస్తువులనుచేర్చి నూరి మాత్రలు కట్టి వాతశ్లేష్మములతో కూడిన దగ్గులకు వాడెదరు. నెమ్మదించును. దీనిమాత్ర అర మాషము.

నాగపుష్పి పేర్లు.

శ్లో॥ నాగపుష్పీ శ్వేతపుష్పా నాగినీ రామదూతికా ॥

నాగపుష్పీ, శ్వేతపుష్పా, నాగినీ, రామదూతికా, ఇవి నాగపుష్పి సంస్కృతనామములు. హిందీ — నాగపుష్పి.

గుణము భావప్రకాశ.

శ్లో॥ నాగినీ రేచనీతిక్తా తీక్ష్ణోష్ణా కఫపిత్తనుత్ ।
వినిహంతి విషంశూలం యోనిదోషవమి క్రిమీన్ ॥

నాగపుష్పి విరేచనకారిగ, చేదుగ, తీక్ష్ణముగ, వేడిగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, విషదోషమును, శూలను, యోనిదోషమును, వాంతిని, క్రిమిరోగమును, హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ నాగాహ్వయా హరేచ్ఛూలం యోనిదోషవమి క్రిమీన్ ॥

నాగపుష్పిద్రావకము శూలను, యోనిదోషమును, వాంతిని, క్రిమిరోగమును హరించును.

### లక్షణము.

శాఖలెన్ని లతాజాతి. ఇది చెట్లమీద పాకి వ్యాపించును. శాఖల ఒక్క అపమాత్ర మందము. పూలు తెలుపుగా, నలుపుగాయుండును. దీని వేరు భూమిలో దుంపయుండును. దీనిమాత్ర రెండుమాషములు.

### హంసపాది పేర్లు.

శ్లో॥ హంసపాదీ హంసపదీ రక్తపాదీ త్రిపాదికా।
ప్రహ్లాదినీ కీటమారీ కీటమాతా మధుస్రవా॥

హంసపాదీ, హంసపదీ, రక్తపాదీ, త్రిపాదికా, ప్రహ్లాదినీ, కీటమారీ, కీటమాతా, మధుస్రవా (త్రిపాదీ, సుపదా, హంసపదీ, గోధాంఘ్రి, గోధాపదీ, త్రిపదా, చిత్రపదా, హంసపదికా, హంసాంఘ్రి, త్రిపదా, ఘృతమండలికా, పర్వగ్రంథి, త్రిపదిక, కర్ణాటి, తామ్రపాదీ, వికాంఘ్రికా, బ్రహ్మకనీ, పదాంగీ, శీతాంగి, సుకపాదికా, సంచారిణీ, పదికా, ప్రహ్లాదీ, కీరపాదికీ, వాస్తారాష్ట్రి పది, గోధాపదీ, పర్వగంథీ, పిప్పగ్రంథి, విపాదీ, పాదాంగీ, శ్వేతపాదికా, ఇది హంసపాది సంస్కృతనామములు. హిందీ—హంసపది. కన్నడము—నవిలడి అరవము—కెరుప్పాది. సిముప్లడి. ఆంగ్లము—మైడెన్ హైర్. Maiden hair. Scientific (Vitis pedata).

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ హంసపాదీ కటూష్ణాస్యా ద్విషభూత వినాశినీ।
భ్రాంత్యపస్మార దోషఘ్నీ విజ్ఞేయాచ రసాయనీ॥

హంసపాది కారముగ, వేడిగ, యుండును. మరియు విషదోషమును భూతబాధను భ్రాంతిని, అపస్మారమును, హరించును. మరియు ఆయురారోగ్యములను పెంపొందించును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ హంసపాదీగురుః శీతాహంతి రక్తవిషవ్రణాన్।
విసర్పదాహాతిసార లూతా భూతాగ్ని రోహిణీః॥

హంసపాది గురుతరముగ, శీతలముగ, యుండును. మరియు రక్తదోషమును, విషవికారమును, వ్రణమును, విసర్పమును, తాపమును, అతిసారమును, సాలెపురుగువిషమును, భూతబాధను, అగ్నిరోహిణిదోషమును హరించును.

### మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ హంసపాదీ గురుః శీతాభూతాపస్మారనాశినీ।
విషజిద్వ్రణహారీచ శూల శ్వాస వినాశనీ॥

హంసపాది గురుకారిగ, శీతలముగ యుండును. మరియు భూతబాధను, అపస్మారమును, విషదోషమును, వ్రణమును, శూలను, శ్వాసను, నాశముచేయును.

### ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ హంసపద్యాహంతి లూతాం భూతరక్త వ్రణాన్విషం॥

హంసపాది ద్రావకము సాలెపురుగువిషమును, భూతబాధను, రక్తవికారమును, వ్రణమును, విషదోషమును హరించును.



### వివరణము.

హంసపాది భూమినంటి పాకును. గుల్మజాతిదగు. కొమ్మలు మృదువుగా తెలుపుగాను కలిగి యుండును. ఆకులు సంప్రదాయముగలిగి చుక్కలతో కూడి అతిమృదువగు నూగుతోకూడి, మృగపక్షికొమ్మవంటి దృష్టముగా యుండును. ఇది శీతఋతువు మొదలు గ్రీష్మఋతువు అంతమువరకు ప్రబలియుండి వర్షఋతువునందు నశించిపోవును. ఇది సర్వత్రా దొరకును. సర్వాంగములు నుపయోగించును. మాత్ర రెండుమాషములు.

### సోమలత పేర్లు.

శ్లో॥ సోమలతా సోమవల్లీ యజ్ఞశ్రేష్ఠా ధనుర్లతా॥
సోమార్హా గుల్మవల్లీచ యజ్ఞవల్లీ ద్విజప్రియా॥

సోమలత, సోమవల్లీ, యజ్ఞశ్రేష్ఠా, ధనుర్లతా, సోమార్హా, గుల్మవల్లీ, యజ్ఞవల్లీ, ద్విజప్రియా. (సోమక్షీరి, చంద్రవల్లరి, ఇందులేఖ, సోమవల్లికా, మహాగుల్మ, సోమక్షీర, సోమ, యజ్ఞాంగ, యజ్ఞనేతా, ఇవి సోమలత సంస్కృతనామములు. హిందీ— సోమవల్లి, కన్నడము— సోమవల్లి, అరవము— సోమవల్లి. ఆంగ్లము— దిమూన్ ప్లాంటు. The moon Plant. Scientific (Asclepisa acida)

### గుణము రాజనిఘంటు.

సోమవల్లీ కటుఃశీతా మధురాపిత్త దాహనుత్।
తృష్ణావిశోష శమనీపావనీ యజ్ఞసాధనీ॥

సోమలత కారముగ, శీతలముగ, మధురముగ యుండును, మరియు పిత్తమును, తాపమును, పిపాసను, శోషను శమింపచేయును, పవిత్రమైనది, యజ్ఞసాధకమైనది.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ సోమవల్లీ త్రిదోషఘ్నీ కటు స్తిక్తా రసాయనీ॥

సోమలత త్రిదోషహరమైనది, కారముగలది, చేదుగలది, ఆయురారోగ్యముల పెంపొందించునదిమైయున్నది.

### ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ సోమవల్ల్యా త్రిదోషఘ్నః క్షీరకృచ్చ రసాయనీ॥

సోమలత ద్రావకము త్రిదోషహరముగ, క్షీరజనకముగ, ఆయురారోగ్య దాయకముగ యుండును.

### లక్షణము.

సోమలత వైదిక జాతులలో చేర్పబడినదీగ, ఈతీగెను శుక్లపక్షపాడ్యమి మొదలు ప్రతిదినము ఒకఆకు పుట్టుచు పౌర్ణమిరోజునకు పదిహేను ఆకులగును తిరిగి కృష్ణపక్షపాడ్యమి మొదలు ప్రతిదినము ఒక ఆకు రాలిపోవుచు అమావాస్యనాటికి ఆకులన్నియు రాలిపోయి వట్టితీగమాత్ర ముండును. ఈతీగె చంద్రునననుసరించి వృద్ధిచెందునది గాన దీనిని సోమలతయనెదరు ఉపయోగపడు సర్వాంగములు. మాత్ర రెండుమాషములు.

### పాచితీగె పేర్లు.

శ్లో॥ ఆకాశవల్లీతు బుధైః కథితామర వల్లరీ॥

ఆకాశవల్లీ, అమరవల్లరీ, (ఖవల్లీ, దుఃస్పర్శా, వ్యోమవల్లికా, ఇవి పాచితీగ సంస్కృత నామములు. హిందీ — ఆకాశబేల. కన్నడము — ఆకాశవేలి. అరవము — అంతరతామరై. ల్యాటిన్ — కస్క్యూటారిఫ్లెక్సా. Cuscutareflexa. Scientific (Cassytha fitiformis).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆకాశవల్లీ కటుకామధురా పిత్తనాశినీ।
వృష్యా రసాయనీ బల్యా దివ్యౌషధి పరాస్మృతా॥

పాచితీగ కారముగ, మధురముగ, పిత్తనాశనముగ, ధాతువృద్ధిగ, ఆయురారోగ్యజనకముగ, బలకాయకముగ యుండును. మరియు పరమోత్తమమైన యౌషధియైయున్నది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ ఖవల్లీ గ్రాహిణీతిక్తా పిచ్ఛిలా క్ష్యామయాపహా।
తువరా గ్నికరీహృద్యా పిత్తశ్లేష్మామ నాశినీ॥

పాచితీగ మలబద్ధకరముగ, చేదుగ, పిచ్ఛిలముగ, నేత్రరోగహరముగ, వగరుగ, జఠరజనకముగ, మనఃప్రియముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, ఆమమును నాశముచేయును.

దానిపకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ఆకాశవల్ల్యాః శీతోర్కః పిత్తశ్లేష్మామ నాశినీ॥

పాచితీగదానిపకము శీతలమైనది, మరియు పిత్తమును, కఫమును, ఆమమును నశింపచేయును.

వివరణము.

పాచితీగ భూమిమీద పాదులేకనే చెట్లమీద బహుదట్టముగా విరివిగా వ్యాపించును. ఇది అతికోమలముగ తాంబూర తీగలవంటి సన్నని తీగెలు, సన్నని ఆకులు, అతిచిన్న కాయలు గలిగి చెట్లమీదను వ్యాపించియుండును, దీనికియుదిమొదలు కనుపించదు, అన్ని జాతుల చెట్లమీదను వ్యాపించును. ఇదివ్యాపించిన చెట్టుయొక్క గుణములుకూడా దీనికిగలిగియుండునని కొందరు చెప్పుచున్నారు. ఇది వ్యాపించిన చెట్టుక్రిందను, మేకయొరుపును పరచి కాల్చిన అంతా కాలి దీనిరూపయుండు తావుది కాలక సంక్రమముగాగలిగి యుండుననియు, అప్పట ప్రక్కన దీని సంబంధమును దుంపయుండుననియు, ప్రత్యేకీనట్లును కొందరు చెప్పుచున్నారు, దుంపలేనిచోట ఈతీగ చెట్లమీదను వ్యాపించదు, అనుపపద దీనికి సంబంధము మాత్రముండును, ఉపయోగమందు దుంప, తీగ, సమస్తాంగములు మాత్ర వక మాషము.

దూసరితీగ పేర్లు.

శ్లో॥ పాతాలగరుడీ తార్క్షీ సౌపర్ణీ గారుడీతథా।
వత్సాదనీ సోమవల్లీ విశాలిన్తా మోచకాభిదా॥

పాతాలగరుడి, తార్క్షీ, సౌపర్ణి, గారుడి, వత్సాదనీ, సోమవల్లి, విశాలిన్త, మోచకాభిదా, (ఛిలిహింట, మహామూల, పాతాలగరుడ, తిక్తాంగా, దీర్ఘకాండ, దృఢకాండ, మహాబల, దీర్ఘవల్లి, దృఢలత, ఇవి దూసరితీగ సంస్కృతనామములు. హిందీ— పాతాలగరుడి, ఛిరటా. కన్నడము— దాగుడి. అరవము—కట్టుకొడి. ల్యాటిన్—కాక్లస విలోసస్. Cocculus Villosus.



గుణము రాజనిఘంటు.

శ్లో॥ వత్సాదనీతు మధురా పిత్తదాహాస్రదోషనుత్।
వృష్యా సంతర్పణీరుచ్యా విషదోష వినాశినీ॥

దూసరితీగ మధురమైనది. పిత్తమును, తాపమును, రక్తదోషమును హరించును, మరియు ధాతువృద్ధిగలది, తృప్తిని కలిగించునది, రుచియైనది. విషదోషనాశకరమయినది.

మరియు భావప్రకాశ.

ఛిలిహింటః పరం వృష్యః శ్లేష్మఘ్నః పవనాపహః॥

దూసరితీగ అధికవీర్యవృద్ధిగలది. కఫజనకమయినది. వాతమును హరించునదిగాయున్నది.

దానిపకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పాతాలగరుడీ జారోర్కః వృష్యో వాతగదాపహః॥

దూసరతీగ దానిపకము ధాతువృద్ధిగ, వాతవ్యాధిహరముగ యుండును.

వివరణము.

దూసరతీగ చేలలోను, కంచెలమీదను, విశేషముగా పాకి వ్యాపించును. దీని తీగెలు నూలువలెనుగ బహుసూక్ష్మముగా చాలా పొడవుగలిగి యుండును. ఈతీగతో బుట్టలు, చిక్కములు తొందులుగనది అల్లెదరు. ఆకులు కొంచము పొడవుగ మందముగ, కొనలుగలిగి మెరుగుగా యుండును. ఆకులను మెత్తగా నలిపి నీటిలోవేసిన పెరుగువలె పేరి ముద్దకట్టును. ఆముద్దలో చక్కెరవేసి భుజ్యుకొనిన చలవచేయును. దీనికాయలు గుత్తులుగా చిన్నవిగా పచ్చివయసులో ఆకుపచ్చగ పండిన నలుపుగా యుండును. ఇది సర్వత్రా దొరకును. వాడుకయందు దీని వేరును ఆకును యుపయోగింతురు. మాత్ర ఒక మాషము.

బదనిక పేర్లు.

శ్లో॥ వందాకః పాదరుహా శిఖరీ తరురోహిణీ।
వృక్షాదనీ వృక్షరుహా కామవృక్షశ్చ శేఖరీ॥

వందాక, పాదరుహా, శిఖరి, తరురోహిణి, వృక్షాదని, వృక్షరుహా, కామవృక్ష, శేఖరి, (వృక్షభక్ష్యా, బందాక, సేవ్యా, పరపుష్టా, పరాశ్రయా, జీవంతికా, తానరుహా, వందాకా, వందకా, నీలవల్లి, బందాకీ, పరనాపికా, వాసినీ, పుత్రిణీ, వాఖ్యా, పాదపరుహా, కేశరూపా, తరురుహా, తరుస్థా, గంధమాదినీ, కామినీ, తరుభుక్, శ్యామా, ఉపవీ, నీలవర్ణా, వందాకీ, రోహిణీ, కామాద్యా పదరోహిణీ, ఇవి బదనిక సంస్కృతనామములు. హిందీ—వందా. కన్నడము—వందణికె. అరవము—పుల్లురివి. ల్యాటిన్—లోరంథస్ లాంగిఫోలియూస్. Loranthus Longifoliatts. Scientific (Epidenedrum tessellatum).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ బందాకః స్తిక్తశిశిరః కఫపిత్త శ్రమాపహః।
వశ్యాది సిద్ధిదో వృష్యః కషాయశ్చ రసాయనః॥

బదనిక చేదుగ, శీతలముగ, వశ్యాదిసిద్ధులను కలిగించునదిగ, ధాతువృద్ధిగ, వగరుగ, ఆయురారోగ్యజనకముగ యుండును, మరియు కఫమును, పిత్తమును, శ్రమను హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ బందాకః స్వాదుతిక్తః కషాయో మధురోఽసితః ।
మాంగల్యః కఫవాతాస్ర రక్షో వ్రణ విషాపహః ॥

బదనిక శీతలముగ, చేదుగ, వగరుగ, మధురముగ, మంగళకరముగ, యుండును. మరియు కఫమును, వాతమును, రక్తదోషమును, రాక్షసబాధను, వ్రణమును, విషదోషమును హరించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ వందాకః కఫవాతాస్ర రక్షః వ్రణవిషాపహః ।
తథా ఘాత వ్రణారోహంతి కాయసిద్ధికరః పరః ॥

బదనిక కఫమును, వాతరక్తమును రాక్షస్యదును, వ్రణమును, విషదోషమును, దెబ్బతగులుటవలన గలిగిన గాయమును హరించును. మరియు కాయసిద్ధిని గలిగించుట సుత్తమమయినది.

తైలగుణము, రాజనిఘంటు.

శ్లో॥ బందాక తైలం మధురం గురుః కటురసంయుతం ॥

బదనిక తైలము మధురముగ, గురుతరముగ, కారముగ, యుండును.

దారువకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ బందాక వృక్షోద్భవ దారుకస్తు విషరక్షో వ్రణాపహారి ॥

బదనిక దారువకము విషదోషమును, రక్షోబాధను, వ్రణమును, హరించును.

వివరణము.

బదనిక యనునది అనేకవృక్షముల కొమ్మలపై వేరులు మొదలగునవి లేకనే తానున్న వృక్షమునకంటియు శ్వేదముగా ఆకులు మొదలగునవి గలిగియుండును. బదనిక నొక గూకారముగానే యుండక అనేకవిధములుగా ఫలానా హారియని పోల్చుట కలవిగాక తెలుపు, పసుపు, నలుపు, పసుపు మొదలగు అనేకరంగుల పూలు పూయుచు కాయలు కాయుచు, పూలు కాయలు లేకను బహువిధములుగా యుండును, బదనిక యందు రససిద్ధి, కాయసిద్ధి, వశీకరణశక్తి మొదలగు మహత్తరమగు శక్తులుండును గాని అది పుట్టిన చెట్టు ననుసరించి శక్తులు గుణములు వచ్చును. మాత్ర ఒకమాషము.

దావరదంగి పేర్లు.

శ్లో॥ దేవదాలీ వృత్తకోశీ దేవతాడో గరాగరీ ।
జీమూతకః కంటఫలా జాలినీ సారమూషికా ॥

దేవదాలీ, వృత్తకోశీ, దేవతాండ, గరాగరీ, జీమూతక, కంటఫలా, జాలినీ, సారమూషికా, (తారకా, వేణీ. ఆయు, విషాపహా, జీమూత, కోషఫలా, ఘోరాంగ, కదంబ, విషహా, కర్కటీ, సారమూషా, వృత్తకోషా, విషఘ్నీ, దాలీ, లోమశపత్రికా, తురంగికా, రంభ్యాటీ, దేవతాడ, గరనాశినీ, ఘోషా, అఖువిషహా, చతురంగికా, దేవదాలికా, దేవదాలి, మహాకోశఫలా, జాలాలి, ఇవి దావరదంగి సంస్కృతనామములు. హిందీ—విదాలి, ఘఘరబేల. కన్నడము—దేవదంగరీ. అరవము—దేవతాలి. ఇంగ్లీషు—బ్రిస్టిలీ లూఫియా. Bristly - iufia.

పచ్చ దావరదంగి పేర్లు.

శ్లో॥ పీతాపరా ఖరస్పర్శా విషఘ్నీ గరనాశినీ ॥



పీతదావరదంగి, ఖరస్పర్శా. విషఘ్నీ, గరనాశిని ఇవి పచ్చదావరదంగి సంస్కృతనామములు. హిందీ—సోనైయా. కన్నడము—దేవదాలి. ల్యాటిన్ — లూఫాయకినాటా. Luffa Echinata.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ దేవదాలీతు తిక్తోష్ణా కటుః పాండు కఫాపహా ।
దుర్నామ శ్వాసకాసఘ్నీ కామలా భూతనాశినీ ॥

దావరదంగి చేదుగ, కారముగ యుండును. మరియు పాండురోగమును, కఫమును, మొలలను, శ్వాసను, దగ్గును, కామెర్లను, భూతబాధను, నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ దేవదాలీ రసేతిక్తా కఫార్శః శోఫ పాండుతాః ।
నాశయేద్వామనీ తిక్తా క్షయ హిక్కా కృమి జ్వరాన్ ॥

దావరదంగి చేదుగ, వాంతికారిగ యుండును. మరియు కఫమును, మొలలను, వంజను, పాండురోగమును, క్షయను, ఎక్కిళ్ళను, కృమిదోషమును, జ్వరమును, నాశముచేయును.

ఫలగుణము భావప్రకాశ.

శ్లో॥ దేవదాలీ ఫలం తిక్తం కృమి శ్లేష్మ వినాశనం ।
స్రంసనం గుల్మశూలఘ్నం మర్శోఘ్నం వాతజిజ్వరం ॥

దావరదంగి ఫలము చేదుగ, విరేచనకారిగ యుండును. మరియు కృమిరోగమును, కఫమును, గుల్మమును, శూలను మొలలను, వాతము హరించును.

బీజగుణము సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ బీజమస్యాస్తురుచిదం మలస్తంభకరం గురు ।
కఫాగ్ని మాంద్యకరణం వాతం పిత్తంచ నాశయేత్ ॥

దావరదంగి బీజము రుచికారిగ, మలబద్ధకరముగ, గురుతరముగ, కఫజనకముగ, అగ్నిమాంద్యదాయకముగ యుండును. మరియు వాతమును, పిత్తమును నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ దేవదాలీవమికరా తిక్తావోష్ణాచ ఊషనదా । తీక్ష్ణాపాండుకఫద్వాస కాసా
ర్శః క్షయనాశినీ ॥ కామలాకృమి హిక్కాఘ్నీ జ్వరశోథ విషాపహా ।
భూతబాధారుచి హరాచోంయుర్గో విఘ్ననాశినీ ॥ ఫలమస్యాః సరం తిక్తం
గుల్మ క్రిమి కఫాపహం । శూలార్శః కామలా వాతనాశకం పరికీర్తితం ॥

దావరదంగి వాంతికారిగ, చేదుగ, కారముగ, తీక్ష్ణముగ యుండును. మరియు పాండురోగమును, కఫమును, శ్వాసను, దగ్గును, మొలలను, క్షయను, కామెర్లను, కృమిరోగమును, ఎక్కిళ్ళను జ్వరమును, వాపును, విషదోషమును, భూతబాధను, అరుచిని, [illegible], వశింపజేయును.

దావరదంగి ఫలము విరేచనకారిగ, చేదుగ యుండును. మరియు గుల్మమును, క్రిమిరోగమును, కఫమును, శూలను, మొలలను, కామెర్లను, వాతమును, నాశమొనరించును,

మూడింటిగుణము శోధలనిఘంటు.

శ్లో॥ దేవదాలీత్రయం శ్వాస జ్వర కాస కఫాపహం ।
అఘోర్శ్విషం నిహంత్యాశు వామకంచ విరేచకం ॥

శ్వేతారక్తాచ పీతాచ దేవదాలీ గుణైః సమాః ॥

తెలుపు, యెరుపు, పచ్చ మూడువిధములగు డావరదంగితీగలు శాంతికారములుగ, విరేచనకారులుగ, యుండును. మరియు శ్వాసను, దగ్గును, కఫమును, యెలుకవిషమును, హరింపజేయును మూడు సమానగుణములుగలవి.

దాహకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ దేవదాల్యాః శూల గుల్మ శ్లేష్మార్శో వాతజిత్సరః ।

డావరదంగి దాహకము శూలలను, గుల్మమును, కఫమును, మొలలను, వాతమును, జయించును. విరేచనకారి.

లక్షణము.

డావరదంగి తీగపాకును. తోటలకంచెలయందున విశేషముగా వ్యాపించి పాకును. ఇది తెలుపు, యెరుపు, పచ్చని రంగులభేదములగల పుష్పముల చేతను, మూడు భేదములుగా యుండును. కాయలు సన్నని నూగువంటిముండ్లుగలిగి బీరకాయల ఆకారముగా యుండును. వాడుకయందు వేరు ఫలము నుపయోగింతురు. మాత్ర ఒకమాషము.

బొక్కెనాకు చెట్టు పేర్లు.

శ్లో॥ జలపిప్పల్యా వలూర శారదీ శకులాదనీ ।
మత్స్యాదనీ మత్స్యగంధా కంచటో తోయవల్లరీ ॥

జలపిప్పలి, వలూర, శారదీ, శకులాదని, మత్స్యాదని, మత్స్యగంధా, కంచట, తోయవల్లరీ (అగ్నిజ్వాలా, చిత్రపర్ణీ, ప్రాణదా, తృణశీతా, బహుశిఖా, అంబువల్లి, ఇవి బొక్కెనాకు సంస్కృతనామములు. హిందీ—జలపీపల. కన్నడము—నీరహిప్పలి. అరవము—నీరుతిప్పలి. ఆంగ్లము—పర్పుల్ లిప్పల. Purple Lippla.

గుణము భావప్రకాశ.

శ్లో॥ జలపిప్పలికా హృద్యాచక్షుష్యా శుక్రలాలఘుః ।
సంగ్రాహిణీ హిమారూక్షా రక్తదాహ వ్రణాపహా ॥
కటుపాక రసారుచ్యా కషాయా వహ్నివర్ధినీ ॥

బొక్కెనాకుచెట్టు మనఃప్రియముగ, నేత్రములకుహితవుగ, శుక్లజనకముగ, తేలికగ, మలబద్ధకరముగ, శీతలముగ, రూక్షముగ, రక్తదోషహరముగ, తాపనివారకముగ, వ్రణనాశకముగ, కటుపక్వముగ, కారముగ, రుచికరముగ, వగరుగ, జఠరాగ్నిని వృద్ధిపరచునదిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జలపిప్పలికా హృద్యా చక్షుష్యా శీతలామతా । రసకాలేచ కటుకా
గ్రాహిణీ శుక్రలాలఘుః ॥ రూక్షాతీక్ష్ణాచ తువరా ముఖశుద్ధికరీమతా ।
రుచ్యాగ్నిదీపనీ వాతకారిణీ రక్తదోషహా ॥ రసదోషం కృమిందాహం
వ్రణంశ్వాసం కఫంతథా । వాంతంవిషం భ్రమంమూర్ఛాం తృషాంపిత్త
జ్వరంహరేత్ ॥

బొక్కెనాకుచెట్టు మనఃప్రియముగ, నేత్రములకుహితవుగ, శీతలముగ, కారపురుచిగ, మలబద్ధకరముగ, శుక్లజనకముగ, తేలికగ, రూక్షముగ, తీక్ష్ణముగ, వగరుగ, ముఖమును శుద్ధిపరచునదిగ,



రుచికరముగ, జఠరదీపనకారిగ, వాతప్రకోపముగ యుండును. మరియు రక్తదోషమును, రసదోషమును, కృమిరోగమును, తాపమును, వ్రణమును, శ్వాసను, కఫమును, వాంతమును, విషవికారమును, భ్రమను, మూర్ఛను, పిపాసను, పిత్తమును, జ్వరమును హరించును.

వివరణము.

బొక్కెనాకుచెమ్మగల భూములలో విశేషముగా యుండును. ఇది భూమివెంబడి వ్యాపించును, దీని ఆకులు సుమారుగలిగి చిన్నవిగా మందముగల ఆకులకలిగియుండును. దీనికొమ్మ చివరలను, పిప్పిలివంటి కొంచెము పొడవుగ యెఱ్ఱనిరంగుల గుత్తులు బయలువెడలి దానిమట్టూ సన్నని పూలుపూచి పిప్పళ్లవలెనే గట్టిపడును, ఇది దొంకలు, వాగుదిబ్బలు, మార్గములు వాకిళ్లమొదలగు పల్లపు చోట్లను విశేషముగాయుండును, వాడుకయందు సర్వాంగముల నుపయోగింతురు. మాత్ర రెండు మాషములు.

ఎద్దునాలుకచెట్టు పేర్లు.

శ్లో॥ గోజిహ్వా గోజికా గోభీదార్వికా ఖరపర్ణినీ ।
అధోముఖా ధేనుజిహ్వా అధఃపుష్పీచ దర్వికా ॥

గోజిహ్వా, గోజికా, గోభీ, దార్వికా, ఖరపర్ణినీ, అధోముఖా, ధేనుజిహ్వా, అధఃపుష్పీ, దర్వికా, (మరుసా, క్షారిత్రపత్రికా, అనడుజ్జిహ్వా, దర్వీ, దార్వీ, గోజిహ్వికా, ఖరపత్రీ, వాతోన, అధోపుష్పీ, ఇవి ఎద్దునాలుకచెట్టు సంస్కృతనామములు. హిందీ—గోబీ, గోజియా. కన్నడము—ఎలునాలగె, ల్యాటిన్—ఎలిఫెంటోపస్ స్కాబర్. El· phuntopus Scalrr.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గోజిహ్వా కటుకాతిక్తా శీతలా పిత్తనాశనీ ।
వ్రణసంరోపణీచైవ సర్వదంత విషార్తిజిత్ ॥

ఎద్దునాలుకచెట్టు కారముగ, తీవ్రముగ, శీతలముగ, పిత్తనాశకముగ, వ్రణరోపణకారిగ యుండును. మరియు సమస్త దంతరోగములను విషబాధను నివర్తింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ గోజిహ్వా వాతలా శీతా గ్రాహిణీ కఫపిత్తనుత్ ।
హృద్యాప్రమేహ కాసాస్రవ్రణ జ్వరహారీలఘుః ॥
కోమలాతువరా తిక్తాస్వాదు పాకరసాస్మృతా ॥

ఎద్దునాలుకచెట్టు వాతకారిగ, శీతలముగ, మలబద్ధకరముగ, కఫపిత్తహరముగ, మనఃప్రియముగ, ప్రమేహహరముగ, దగ్గును, రక్తదోషమును, వ్రణమును, జ్వరమును హరించునదిగ, తేలికగ, కోమలముగ, వగరుగ, చేదుగ, మధురపక్వముగ, మధురముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ గోజిహ్వా కటుకాతిక్తా శీతలా వ్రణరోపణీ ।
పిత్తంసర్వ విషంహంతి కాసారుచి వినాశినీ ॥

ఎద్దునాలుకచెట్టు కారముగ, చేదుగ, శీతలముగ, వ్రణరోపణకారిగ యుండును. మరియు పిత్తమును, సమస్తవిషవికారములను, దగ్గును, అరుచిని నాశమొనర్చును.

ఆకుగుణము భావప్రకాశ.

శ్లో॥ గోజిహ్వా మూత్రమేహాస్ర కృచ్ఛ్ర జ్వరహారీలఘుః ॥

దొడ్డనాలుక చెట్టు ఆకు దగ్గును, ప్రమేహమును, రక్తదోషమును, మూత్రకృచ్ఛ్రమును, జ్వరమును హరించును, చలువ చేయును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ గోజిహ్వాయా మేహకాస వ్రణాసార జ్వరాపహః ॥

దొడ్డనాలుక చెట్టు ద్రావకము ప్రమేహమును, దగ్గును, వ్రణమును, అతిసారమును, జ్వరమును హరించును.

లక్షణము.

దొడ్డనాలుక చెట్టు రకారము మూడు అంగుళములెత్తువరకు పెరుగును, దీనిని తోటలలో జనులు పెంచెదరు, దీని ఆకులు మందముగా పొడవుగా గుండ్రముగా యుండును, ప్రతి ఆకు మొదటను చక్రాకారముగల పెద్ద పుష్పము వేయును, కొన్ని పుష్పములు ఊదవచ్చగా, కొన్ని పసుపుపచ్చగ యుండును, ఆపూలమధ్యను నొక కేసరమునంటి కాడకొనను ఆకారము పచ్చని పూలుపూచి చిన్నని కాయలు కాచును ఆకాయలలో ధూసరరంగుగ సన్నని బీజములుండును, ఇది ఉత్తరదేశమందు ప్రసిద్ధముగా గలదు, ఈ మూలికయంతయు సర్వాంగములను వాడెదరు, మాత్ర రెండుమాసములు.

కోడిజుట్టుచెట్టు పేర్లు.

శ్లో॥ కుకుందరస్తామ్రచూడః సూక్ష్మపత్రో మృదుచ్ఛదః ॥

కుకుందర, తామ్రచూడ, సూక్ష్మపత్ర, మృదుచ్ఛద, (కుకుంద, కుకురుంద, కుకురద్రు, ఇవి కోడిజుట్టుచెట్టు సంస్కృతనామములు, హిందీ—కుకరోందా.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కుకుందరః కటు స్తిక్తో జ్వర రక్త కఫాపహః ।
తన్మూల మార్ద్రిం నిక్షిప్తం వదనే ముఖశోషనుత్ ॥

కోడిజుట్టు చెట్టు కారముగ, చేదుగ, యుండును. మరియు జ్వరమును, రక్తదోషమును, కఫమును, హరించును. దీని పచ్చివేరును నోటియందుంచుకొనిన ముఖశోషను నివారణ జేయును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ కుకుందరః కటు స్తిక్తో జ్వరఘ్నశ్లేష్మ కృన్మతః ।
రక్తరుక్కఫవాహానాం తృషాయాశ్చైవ నాశనః ॥
అస్యార్ద్రమూలంచ ముఖేధారితం ముఖదోషనుత్ ॥

కోడిజుట్టుచెట్టు కారముగ, చేదుగ, జ్వరహరముగ, వేడిగ యుండును, మరియు రక్తదోషమును, కఫమును, తాపమును, పిపాసను, నశింపజేయును. దీనిపచ్చివేరును నోటియందుంచుకొనిన, నోటి దోషముల హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ కుకుందరో జ్వరం రక్తం ముఖశోష కఫంహరేత్ ॥

కోడిజుట్టు చెట్టు ద్రావకము జ్వరమును, రక్తదోషమును, ముఖశోషను, కఫమును హరించును.

వివరణము.

కోడిజుట్టు చెట్టు యగ్రతోటకూరజాతిలో చేరిన తీవయైయున్నది.



సువర్ణచెట్టు పేర్లు.

శ్లో॥ సువర్ణా సోమవల్లీ చక్రాహ్వా మధుపర్ణికా ॥

సువర్ణ, సోమవల్లి, చక్రాహ్వా, మధుపర్ణికా, (చక్రాంగీ, దర్భ్యాని, వృషకర్ణీ, ఇవి సువర్ణచెట్టు సంస్కృతనామములు. హిందీ — సువర్ణ. Scientific (Tinospora tomentosa).

గుణము భావప్రకాశ.

శ్లో॥ సువర్ణా స్వాదు రుష్ణా కఫశోఫాస్ర వాతజిత్ ॥

సువర్ణచెట్టు మధురముగ, వేడిగ, యుండును. మరియు కఫమును, వంజను, రక్తదోషమును వాతమును హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ సువర్ణార్కశ్చాత్యుష్ణః కఫశోఫాస్ర వాతజిత్ ॥

సువర్ణచెట్టు ద్రావకము అధికవేడిగలది. మరియు కఫమును, వంజను, రక్తదోషమును, వాతమును హరించును.

లక్షణము.

సువర్ణవల్లి చక్రాకారముగా, గుండ్రముగా తోటలలో యుండును. మృదువుగా యుండును. దీనిని ఉత్తర హిందూస్థానమునందు గల భాషలన్నిటిలోను సువర్ణ చెట్టనెదరు. ఉత్తరదేశమందు ప్రసిద్ధిగలది. మాత్ర రెండు మాషములు.

ఎలుకచెవి తీగపేర్లు.

శ్లో॥ మూషాకర్ణ్యాఖుపర్ణీచ వృషపర్ణ్యాఖుకర్ణికా ।
భూమిచరీద్రవంతీచ శంబరీ భూధరాశ్రయా ॥

మూషాకర్ణీ, అఖుపర్ణీ, వృషపర్ణీ, ఆఖుకర్ణికా, భూమిచరీ, ద్రవంతీ, శంబరీ, భూధరాశ్రయా, (అఖుకర్ణీ, ఆఖుకర్ణీపర్ణికా, భూధరీధవ, కృశికా, ఉందురుపర్ణీ, న్యగ్రోధీ, మూషికపర్ణీ, వృశ్చికపర్ణీ, బహుకర్ణికా, మాతా, చండా, బహుపాదికా, ప్రత్యక్శ్రేణీ, పుష్యా, చిత్రశ్రేణీ, ఆదిభూ, చిత్రా), సుపర్ణీ, శతమూలికా, ఆఖుపర్ణికా, ప్రతిపర్ణశిఫా, సహస్రముఖీ, వికాంతా, పత్రశ్రేణీ, ఉపచిత్ర, మూషికాహ్వయా, రండా, మూషికఫంజిపత్రికా, మూషిపర్ణికా, మూషీకర్ణీ, పవిత్రా, మూషీకర్ణీ, సుకర్ణికా, పత్రపంజీ, జంకపర్ణీ, ఇవి ఎలుక చెవి తీగ సంస్కృతనామములు. హిందీ—మూసాకానీ. కన్నడము—వల్లిహరుహె. అరవము—ఎలియాలి, ఎలికాదు. ల్యాటిన్—బ్లుమియా ఓడోరెటా. Blumea Odoreta. Scientific (Salvinia Cuculata).

గుణము భావప్రకాశ.

శ్లో॥ అఖుకర్ణీ కటు స్తిక్తా కషాయా శీతలాలఘుః ।
విపాకే కటుకా మూత్రకఫామయ కృమి ప్రణుత్ ॥

ఎలుకచెవిఆకుతీగ కారముగ, చేదుగ, వగరుగ, శీతలముగ, తేలికగ, కటుపక్వముగ యుండును. మరియు మూత్రదోషమును, కఫరోగములను, కృమివికారమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ అఖుకర్ణీ కటూష్ణాచ కఫపిత్తహరా సదా।
అనాహజ్వరశూలార్తి నాశనీ పాచనీపరా॥

ఎలుకచెవితీగ కారముగ, వేడిగ, పచనకారిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, కడుపుబ్బరమును, జ్వరమును, శూలను, నాశముచేయును,

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ ద్రవంతీ కృమిహృత్తీక్ష్ణా యోనిదోష హరా సరా॥

ఎలుకచెవితీగ కృమిదోషహరముగ, తీక్ష్ణముగ, యోనిదోషహరముగ, విరేచనకారిగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లఘ్వ్యాఖుకర్ణీ కటుకాతిక్తా చోష్ణాచశీతలా। రసాయనీసరా లఘ్వీ కషాయా కఫపిత్తనుత్॥ శూలజ్వర కృమి గ్రంధి మూత్రకృచ్ఛ్ర ప్రమేహహృత్। అనాహోదర హృద్రోగా విష పాండు భగందరాన్॥ కుష్ఠాని నాశయే దేవం పూర్వై ర్వైద్యై ర్నిరూపితం॥

ఎలుకచెవితీగ కారముగ, చేదుగ, వేడిగ, శీతలముగ, ఆయురారోగ్యజనకముగ, విరేచనకారిగ, తేలికగ, వగరుగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, శూలను, జ్వరమును, కృమిరోగమును, గ్రంథిని, మూత్రకృచ్ఛ్రమును, ప్రమేహమును, కడుపుబ్బరమును, ఉదరవ్యాధిని, హృద్రోగమును, విషవికారమును, పాండురోగమును, భగందరమును, కుష్ఠును, నాశముచేయును.

పెద్దదానిగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ అఖుకర్ణీ బృహత్యుక్తా శీతలామధురాస్మృతా।
రసబంధకరీ నేత్ర్యా రసాయన్యథశూలనుత్॥
జ్వరం కృమీన్వ్రణంచాఖు విషంచైవ వినాశయేత్॥

పెద్ద ఎలుకచెవితీగ శీతలముగ, మధురముగ, పారదబంధనకారిగ, నేత్రములకు హితవుగ ఆయురారోగ్యముల వృద్ధిపొందించునదిగ యుండును. మరియు శూలను, జ్వరమును, కృమిని, వ్రణమును ఎలుకవిషమును నాశము చేయును.

అనుగుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ తద్వాచకం మధురం బల్యం ప్రమేహ బహుమూత్రనుత్।
కఫపిత్తహరేద్వాతం మలమూత్ర విబంధజిత్॥

ఎలుకచెవిఆకు మధురముగ, బలకారిగ, యుండును. మరియు ప్రమేహమును, అతిమూత్రమును, కఫమును, పిత్తమును, వాతమును, మలబంధమును, మూత్రబద్ధమును హరించును.

వివరణము.

ఎలుకచెవిఆకుతీగ తేమగల ప్రదేశములలోను, పరిపర్ణ్యగట్లమీదను సర్వత్రా విశేషముగా యుండును. దీనితీగ భూమినంటి వ్యాపించి ప్రతి ఆకు కణుపువద్దను వేరులు దిగి పాకుచుండును. దీని తీగ కొంచెము ఎరుపురంగుగ సన్నగానుండి, ఎలుకచెవి ఆకారముగల ఆకులు యుండును. దీనిలో చిన్న పెద్ద ఆకుల భేదములవలన రెండు భేదములుగా యుండును. చిన్నఆకులది సర్వత్రాయుండును. పెద్దఆకులది స్వల్పముగాయుండును. ఉపయోగమునకు సర్వాంగములు. మాత్ర ఒకమాసము.



మయూరశిఖ పేర్లు.

శ్లో॥ మయూరశిఖనీ శిఖా సుశిఖాతు శిఖాబలా।
బర్హిచూడా కేకిశిఖా సహస్రాహీ మధుచ్ఛదా॥

మయూరశిఖి, శిఖా, సుశిఖా, శిఖాబలా, బర్హిచూడా, కేకిశిఖా, సహస్రాహీ, మధుచ్ఛదా, (శిఖిని, శిఖాలు, నీలకంఠశిఖా, మయూరచూడా ఇవి మయూరశిఖ సంస్కృతనామములు. హిందీ — మోరశిఖా. కన్నడము — నవిలేయసుసన. ల్యాటిన్ — సిలోసి యాక్రిస్టాటా. Celosia Cristata.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ బర్హిచూడా రసేస్వాదు ర్మూత్రకృచ్ఛ్ర వినాశినీ।
బాలగ్రహాది దోషఘ్ని వశ్యకర్మాణి శస్యతే॥

మయూరశిఖ మధురమయినది. మరియు మూత్రకృచ్ఛ్రము, బాలగ్రహాదిదోషములను హరించును. వశ్యకర్మమున ప్రశస్తమయినది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ నీలకంఠ శిఖాలఘ్వీ పిత్తశ్లేష్మాతిసారజిత్॥

మయూరశిఖ తేలికైనది. మరియు పిత్తమును, కఫమును, అతిసారమును హరించును.

మరియు కేయదేవ.

శ్లో॥ మయూరాహ్వశిఖా శీతా కషాయామ్లాల్ఘ పాకినీ।
లఘ్వీ పిత్తకఫం పిత్త మతిసారం వినాశయేత్॥

మయూరశిఖ శీతలముగ, వగరుగ, పులుపురుచిగ, ఆమ్లపక్వముగ, తేలికగ, యుండును. మరియు పిత్తమును, కఫమును, పిత్తాతిసారమును నాశముచేయును.

వివరణము.

మయూరశిఖ అతిస్వల్పక్షుపము. అది విశేషముగా రాళ్ళసందులను, మాని కొమ్మలు ఆనుకొనిన సందులను నెమలిజుట్టు ఆకారముగానుండును. ఇది దారములావు ఈనెలతో అంగుళముపైగా యెత్తుగలిగి నెమలిజుట్టువలెనే యుండును. ఇది సర్వత్రాదొరకదు. మాత్ర ఒక మాసము.

సర్పాక్షిచెట్టు పేర్లు.

శ్లో॥ సర్పాక్షిస్యాత్తు గంధాలీ తథానాడీ కపాలకః॥

సర్పాక్షి, గంధాలీ, నాడీకపాలక, ఇవి సర్పాక్షి సంస్కృతనామములు. హిందీ—సరహటీ. గంధనీ. Scientific (Ophiorrhiza Mungos)

గుణము భావప్రకాశ.

శ్లో॥ సర్పాక్షీ కటుకాతిక్తా చోష్ణా కృమినికృంతనీ।
వృశ్చికోందుర సర్పాణాం విషఘ్ని వ్రణరోపిణీ॥

సర్పాక్షిచెట్టు కారముగ, చేదుగ, వేడిగ, వ్రణరోపణకారిగ యుండును. మరియు కృమిని తేలు విషమును, ఎలుక విషమును, సర్పముల విషమును హరించును.

దానివకగుణము అర్క-ప్రకాశ.

శ్లో॥ శర్పాత్ర్యారోపణాత సర్పవృశ్చికాది విషాపహః॥

సర్పాక్షి ద్రావకము వ్రణశోధనకారి. మరియు సర్పములు తేళ్ళు, మొదలగువాని విషములను హరించును.

### వివరణము.

సర్పాక్షి విషయమై పలువురు పలువిధములగు తలంపులను జూపుచున్నారుగాన నిర్ణయించుట కలిమిగా యున్నది.

### — లజ్జావతిచెట్టుపేర్లు. —

శ్లో॥ లజ్జాలుః శమీపత్రా స్స్వృక్కా చ ఖదిరపత్రికా।
రక్తపాదీ సమంగాచ నమస్కారీ మహౌషధీ॥

లజ్జాలు, శమీపత్ర, స్పృక్కా, ఖదిరపత్రిక, రక్తపాది, సమంగ, నమస్కారి, మహౌషధి (కంటిరి, జలకారికా, ఖదిరక, ప్రసారిణీ, సంకోచినీ, సప్తపర్ణి, ఖదిరి, గండమాలికా, లజ్జా, లజ్జికా, స్పర్శలజ్జా, అప్రరోధినీ, రక్తమూలా, తామ్రమూలా, స్వగుప్తా, మహాభీతా, శమీ, అంజలికారికా, ఇవి లజ్జావతి సంస్కృతనామములు. హిందీ — ఛుయిముయి. కన్నడము — ముదిదరె, ముట్టిద. అరవము — లాజరీ. లాటిన్ — మిమోసా శెన్సిటివా. Mimosa Sensetiva. Scientific (Mimosa Pndica.)

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ రక్తపాదీ కటుః శీతా పిత్తాతిసార నాశనీ।
శోథదాహ శ్రమ శ్వాస వ్రణ కుష్ఠ కఫాస్రనుత్॥

లజ్జావతి కారముగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, అతిసారమును, నంజును, తాపమును, శ్రమను, శ్వాసను, వ్రణమును, కుష్ఠును, కఫమును, రక్తదోషమును హరించును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ లజ్జాలుః శీతలా తిక్తా కషాయా కఫపిత్తజిత్।
రక్తపిత్త మతీసారం యోనిరోగాన్వినాశయేత్॥

లజ్జావతి శీతలముగ, వగరుగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తపిత్తమును, అతిసారమును, యోనిరోగములను నాశమొనర్చును.

### ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ లజ్జాలుకాయా భగరుగ్రక్తపిత్తాతిసారహృత్॥

లజ్జావతిద్రావకము యోనిరోగములను, రక్తపిత్తమును అతిసారమును హరించును.

### విపరీత లజ్జావతిపేర్లు.

శ్లో॥ లజ్జాలు ర్వైపరీత్యాన్యా అల్పక్షుప బృహద్దలా।
అలంబుషా ఖరత్వక్చ తథా మేదోగలన్స్మృతా॥

విపరీతలజ్జాలు, అల్పక్షుప, బృహద్దల, అలంబుషా, ఖరత్వక్, మేదోగల, ఇవి విపరీతలజ్జావతి సంస్కృతనామములు.

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ లజ్జాలు ర్వైపరీత్యాహ్వా కటురూష్ణా కఫామనుత్।
రసేనియామకోత్యంత నానావిజ్ఞాన కారకః॥

విపరీత లజ్జావతి కారముగ, వేడిగ, కఫమును, ఆమమును హరించునదిగ, పారదమును బంధించునదిగ, అనేకచమత్కారములను గలిగించునదిగ యుండును.



### మరియు భావప్రకాశ.

శ్లో॥ అలంబుషాలఘుః స్వాదుః కృమి పిత్త కఫాపహా॥

విపరీతలజ్జావతి తేలికగ, మధురముగ యుండును. మరియు కృమికోపమును, పిత్తమును, కఫమును హరింపజేయును.

### ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ అలంబుషా సంభవ ద్రావర్కః కృమి పిత్త కఫాపహః॥

విపరీతలజ్జావతి ద్రావకము కృమివికారమును, పిత్తమును, కఫమును హరించును.

### వివరణము.

లజ్జావతి కూడ నల్లభూములలో విశేషముగాయుండును. ఇది మొనపురంగుల వరు, మొనలుగలిగి, రెండు అంగుళములయెత్తు మొదలు యుండి, పైన బహు అందముగా రెండు ప్రక్కలను జమ్మి ఆకులవంటి ఆకులు గల రెమ్మలు నొకదానినొకటి మొకసికొని గుచ్ఛముగా యుండును. ప్రతి రెమ్మ మొదటను తొగరుపు, పసిమిరంగులుగల పుష్పములు వెడలి అతి మనోహరముగాయుండును. ఇది నల్లభూములు కానిచోట విశేషముండదు. జలాశయముల నాశ్రయించి గరుసుగల కాడగల మరియొక లజ్జావతి చెరువులు మొదలగు వాని సమీపమున సర్వత్రాగలదు. వాడుకయందు సర్వాంగములు. మాత్ర ఒక మాసము.

### నకచికనీ పేర్లు.

శ్లో॥ క్షవకః క్షురక స్తీక్ష్ణః క్రూరో భూతాం కుశక్షవః।
రాజోద్వేజన సంజ్ఞశ్చ భూతద్రావీ గ్రహాహ్వయః॥

క్షవక, క్షురక, తీక్ష్ణ, క్రూర, భూతాంకుశ, క్షవ, రాజ, ఉద్వేజనసంజ్ఞ, భూతద్రావి, గ్రహాహ్వయ, (ఛిక్కనీ, క్షవకృత్, ఛిక్కికా, ఘ్రాణదుఃఖదా, ఉగ్రా, ఉగ్రగంధా, క్షవక, క్రూరనాశా, సంభవనాపటు, ఇవి నకచికనీ సంస్కృతనామములు. హిందీ—నకచికనీ. ల్యాటిన్— సెంటిపెడ అర్బిక్యులేరిస్. Centipeda orbicularis.

### గుణము రాజనిఘంటు.

శ్లో॥ భూతాంకుశ స్తీవ్రగంధః కషాయోష్ణః కటు స్తథా।
భూతగ్రహాది దోషఘ్నః కఫవాతనికృంతనః॥

నకచికని తీవ్రమయిన వాసనగలది, వగరయినది, వేడిగలది, కారముగలది, మరియు భూతబాధను, గ్రహపీడను, కఫమును, వాతమును హరించును.

### మరియు భావప్రకాశ.

శ్లో॥ ఛిక్కనీకటుకా రుచ్యా తీక్ష్ణోష్ణా వహ్ని పిత్తకృత్।
వాతరక్తహరీ కుష్ఠ కృమి వాత కఫాపహా॥

నకచికని కారముగ, రుచికారిగ, తీక్ష్ణముగ, వేడిగ, జఠరజనకముగ, పిత్తదాయకముగ, యుండును. మరియు వాతరక్తమును, కుష్ఠును, కృమిరోగమును, వాతమును, కఫమును హరింపజేయును.

### మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ ఛిక్కనీ శ్వాసకాసా సృగ్విషఘ్నీ చ వామినీమతా॥

నకచికని శ్వాసను, దగ్గును, విషకోపమును హరించును. వాంతికారి.

దాళివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ భిక్కాన్యా వహ్నిరుచి కృద్వర్ష్యః కృచ్ఛ్రకృమివ్రణాజిత్ ॥

వాశికనే దాళికము జఠరాగ్నిని, రుచిని కలిగించును. మరియు మొలలను, వ్రణమును, కృమి దోషమును హరించును.

లకుణము.

వశథికనే మంచి జలాశయ సమీపములలో యుత్పన్నమగును. దీని అసలు చిన్నదిగా యుండును. పచ్చని పూలుపూయును. దీనికింద దుంప యుండును, ఆదుంపయందు అతితీక్ష్ణమగు వాసనయుండును, వాసనచూచిన తుమ్ములువచ్చును. ఇది లశునజాతిదని చెప్పవాడుక కూడాగలదు.

వెదురు పేర్లు.

శ్లో॥ వంశ స్త్వత్వక్సారకసాహ్యః కర్మార స్తృణకేతుకః ।
మస్కరః శతపర్వాచ కంటాలుః ధనుర్ద్రుమః ॥

వంశ, త్వక్సారక, కర్మార, తృణకేతుక, మస్కర, శతపర్వ, కంటాలు, ధనుర్ద్రుమ, (వేణు, యవఫల, కంటకీ, మహాబల, దృఢగ్రంథి, దృఢపత్ర, ధనుష్య, దృఢకాండ, బాణభూమిజ, తేజన, కీలాట, పుష్పఘాతక, బృహత్తృణ, మహాపర్వా, వన్యా, సుపర్వా, శమత, మృత్యుబీజ, పర్వయోని, ఫలాంతక, తృణకేతు, సుపర్వాక్, తృణరాజక, బహుపర్వాక్, దురారుహ, ఇవి గట్టివెదురు చెట్టు సంస్కృతనామములు. హిందీ — బాంస. కన్నడము — బిదురు. అరవము — మూంగిల. ఇంగ్లీషు — బ్యాంబుకేన్. Bamboocane. Scientific (Bambusa- arundinacea).

బోలువెదురు పేర్లు.

శ్లో॥ అన్యస్తు రంధ్ర వంశస్స్యాత్వక్సారః కీచకాహ్వయః ।
మస్కరో బాదనీయశ్చ సుషిరాఖ్యః మదాహ్వయః ॥

రంధ్రవంశ, త్వక్సార, కీచకాహ్వయ, మస్కర, బాదనీయ, సుషిరాఖ్య, (త్వచిసార, కీచక, మక్షిరంధ్ర, ఇవి బోలువెదురు సంస్కృతనామములు. హిందీ — బాంస. కన్నడము — గలా. ల్యాటిన్ — బ్యాంబూసవల్గరిస్. Bambusa Vulgoris.

వెదురుపిలక పేర్లు.

శ్లో॥ వంశాగ్రంతు కరీరో వంశాంకురశ్చ యవఫలాంకురః ॥

వంశాగ్ర, కరీర, వంశాంకుర, యవఫలాంకుర, ఇవి వెదురుపిలక సంస్కృతనామములు.

వెదురుకణుపుల పేర్లు.

శ్లో॥ తస్యగ్రంథి స్తుపరుః పర్వతథా కాండసంధిశ్చ ॥

వంశగ్రంథి, పరు, పర్వ, కాండసంధి, ఇవి వెదురుకణుపు సంస్కృతనామములు.

వెదురుగుణము భావప్రకాశ.

శ్లో॥ వంశః సరోహిమః స్వాదుః కషాయో వస్తిశోధనః ।
ఛేదనః కఫపిత్తఘ్నః కుష్ఠాస్ర వ్రణశోథజిత్ ॥

వెదురు విరేచనకారిగ, శీతలముగ, మధురముగ, వగరుగ, వస్తిని శోధించునదిగ, మలమును ఛేదించునదిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, కుష్ఠును, రక్తదోషమును, వ్రణమును, వాపును హరించును.



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వంశోఽమ్లస్తువరస్తిక్తః శీతలః సారకో మతః । వస్తిశుద్ధికరఃస్వాదు శ్ఛేదనో భేదకో మతః ॥ కఫం రక్తరుజం పిత్తం కుష్ఠం శోథం వ్రణాంతథా । మూత్రకృచ్ఛ్ర ప్రమేహార్శః దాహంచైవ వినాశయేత్ ॥

వెదురు పులుపుగ, వగరుగ, చేదుగ, శీతలముగ, విరేచనకారిగ, వస్తిని శుద్ధిపరచునదిగ, మధురముగ, మలమును భేదించునదిగ, మలమును వెడలించునదిగ యుండును. మరియు కఫమును, రక్తదోషమును, పిత్తమును, కుష్ఠును, వాపును, వ్రణమును, మూత్రకృచ్ఛ్రమును ప్రమేహమును, మొలలను, తాపమును నాశనముచేయును.

బోలువెదురుగుణము రాజనిఘంటు.

శ్లో॥ విశేషో రంధ్రవంశస్తు దీపన్యాజీర్ణనాశనః ।
రుచకృత్స్వాదనీహృద్యో శూలఘ్నో గుల్మనాశనః ॥

బోలువెదురు జఠరదీపనకారిగ, అజీర్ణనాశకరముగ, రుచిజనకముగ, పచనకారిగ, హృదయప్రియముగ, శూలహరముగ, గుల్మనాశముగ యుండును.

రెండింటిగుణము రాజనిఘంటు.

శ్లో॥ వంశౌత్వమ్లౌ కషాయౌచ కించిత్తిక్తౌచ శీతలౌ ।
మూత్రకృచ్ఛ్ర ప్రమేహార్శః పిత్తదాహాస్ర నాశనౌ ॥

గట్టివెదురు, బోలువెదురు, రెండును పులుపుగ, వగరుగ, స్వల్పచేదుగ, శీతలముగయుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, ప్రమేహమును, మొలలను, పిత్తమును, తాపమును, రక్తదోషమును నశింపచేయును.

వెదురుపిలకగుణము భావప్రకాశ.

శ్లో॥ తత్కరీరః కటుఃపాకే రసేరూక్షో గురుఃసరః ।
కషాయః కఫకృత్స్వాదు ర్విదాహీ వాతపిత్తలః ॥

వెదురుపిలక కటువిపక్వముగ, కారముగ, రూక్షముగ, గురుకరముగ, విరేచనకారిగ, వగరుగ, కఫజనకముగ, మధురముగ, తాపకారిగ, వాతజనకముగ, పిత్తప్రదముగ యుండును.

పిలకకణుపుగుణము రాజనిఘంటు.

శ్లో॥ కరీరం కటుతిక్తామ్లం కషాయం లఘుశీతలం ।
పిత్తాస్ర దాహకృచ్ఛ్రఘ్నం రుచికృత్సర్వ నిర్గుణం ॥

వెదురుపిలక కారముగ, చేదుగ, పులుపుగ, వగరుగ, తేలికగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, తాపమును, మూత్రకృచ్ఛ్రమును హరించును. రుచికారి, వెదురుకణుపులు, నిస్సారమైనవి, గుణరహితమైనవి.

దాళివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వంశజం కఫపిత్తఘ్నః కుష్ఠఘ్న వ్రణశోథజిత్ ॥

వెదురుదాళివకము కఫమును, పిత్తమును, కుష్ఠును, వ్రణమును, శోథమును హరించును.

వెదురుబియ్యము పేర్లు.

శ్లో॥ వేణుజో వేణుబీజశ్చ వంశజో వంశతండులః ।
వంశధాన్యంచ వంశాహ్వో వేణు వంశదివ్యధాన్యకః ॥

వేణుజ, వేణుబీజ, వంశజ, వంశతండుల, వంశధాన్య, వంశాహ్వ ఇవి వెదురుబియ్యపు సంస్కృతనామములు. వీనిని వేణుధాన్యమనియు, వంశధాన్యమనియు రెండునామములను వాడెదరు. హిందీ — బాంసధాన. కన్నడము — బిదరకి. (Scientific of Bambusa Arumdinacea)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శీతః కషాయో మధురస్తు రూక్షో మేహ క్రిమి శ్లేష్మ విషాపహశ్చ।
పుష్టించ వీర్యంచ బలంచ ధత్తేపిత్తాపహో వేణుయవ ప్రశస్తః॥

వెదురుబియ్యము శీతలముగ, వగరుగ, మధురముగ, రూక్షముగ, ప్రమేహహరముగ, క్రిమిదోషనివారకముగ, కఫనాశకముగ, విషవికార నిర్మూలనకారిగ, పుష్టిప్రదముగ, ధాతువృద్ధిగ, బలదాయకముగ, పిత్తహరముగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ తద్యవాస్తు సరా రూక్షాః కషాయాః కటుపాకినః।
వాతపిత్తకరా ఉష్ణాబద్ధమూత్రా కఫాపహా॥

వెదురు బియ్యము విరేచనకారిగ. రూక్షముగ, వగరుగ, కటుపక్వముగ, వాతకారిగ, పిత్తప్రదముగ, వేడిగ, మూత్రబద్ధముగ, కఫహరముగ యుండును.

మరియు చరకసంహిత.

శ్లో॥ రూక్షః కషాయో సురసో మధురః కఫపిత్తహా।
మేదః కృమి విషఘ్నశ్చ బల్యో వేణు యవోమతః॥

వెదురు బియ్యము రూక్షముగ, వగరుగ, యోగ్యమైన రుచి గలదిగ, మధురముగ, బలప్రదముగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, కొవ్వును, కృమిదోషమును హరించును.

యిలాయితీతవాక్షీరీ పేర్లు.

శ్లో॥ వంశజా వైణవీక్షీరీ త్వక్‌క్షీరీ వంశరోచనా।
తుగాక్షీరీ తుగావంశీ వంశక్షీరీ శుభాసితా॥

వంశజ, వైణవీ, క్షీరీ, త్వక్‌క్షీరీ, వంశరోచనా, తుగాక్షీరీ, తుగావంశీ, వంశక్షీరి, శుభా, సితా, (తుగా, వంశగా, శుభ్రా). వంశలోచనా, వైష్ణవీ, త్వక్సారా, కర్మరీ, శ్వేతా, వంశకర్పూర, రోచనా, తుంగా, రోచనికా, పింగా, వంశశర్కరా, వంశా, క్షీరికా, వంశవర్ధినీ, వంశకరరోచనా, వంశాఖ్య, లోచనా, ధవలా, ఇవి యిలాయితీతవాక్షీరి సంస్కృతనామములు. హిందీ—వంశలోచనా. కన్నడము — వంశరోచన. ల్యాటిన్ — బంబూస యరండినేషియా. Bombusa Arundinacia. Scientific (Bamboomanna).

గుణము భావప్రకాశ.

శ్లో॥ వంశజా బృంహణీ వృష్యా బల్యా స్వాద్వీచ శీతలా। తృష్ణా కాస జ్వర శ్వాస క్షయ పిత్తాస్ర కామలాః॥ హరేత్కుష్ఠం వ్రణం పాండు కషాయా వాత కృచ్ఛ్రజిత్॥

యిలాయితీతవాక్షీరి పుష్టికరముగ, ధాతువృద్ధిగ, బలకారిగ. మధురముగ, శీతలముగ, వగరుగ, యుండును. మరియు పిపాసను, దగ్గును, జ్వరమును, శ్వాసను, క్షయను, పిత్తమును, రక్తదోషమును, కామెర్లను, కుష్ఠును, వ్రణమును, పాండురోగమును, వాతమ్మును, మూత్రకృచ్ఛ్రను హరించును.



తవాక్షీరి పేర్లు.

శ్లో॥ తవక్షీరం పయఃక్షీరం యవజం గవధూమోద్భవం।
అన్యద్గోధూమజం చాన్యత్పిష్టికా తండులోద్భవం॥
అన్యచ్చతాల సంభూతం తాలక్షీరాది నామకం॥

తవక్షీర, పయఃక్షీర, యవజ, గవధూమోద్భవ, గోధూమజ, పిష్టికా, తండులోద్భవ, తాలసంభూత, తాలక్షీర, ఇవి తవాక్షీరి సంస్కృతనామములు. తవాక్షీరిని పై ఇన్నిపదార్థములతో తయారు చేయుదురనికూడా భావము. హిందీ — తవాఖీర.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తవక్షీరంతు మధురం శిశిరం దాహపిత్తనుత్।
క్షయకాస కఫశ్వాసనాశనం చాస్రదోషనుత్॥

తవాక్షీరి మధురముగ, శీతలముగ యుండును. మరియు తాపమును, పిత్తమును, క్షయను, దగ్గును, కఫమును, శ్వాసను, రక్తదోషమును హరించును,

మరియు నిఘంటురత్నాకము.

శ్లో॥ తవాక్షీరంతు మధురం శుభ్రంశీతం సుగంధికం। బల్యంవృష్యం పౌష్టికంచ ధాతువృద్ధి కరంలఘు॥ సుస్నిగ్ధక్షయ పిత్తాస్ర పిత్తదాహా రుచీహరం। కాసశ్వాస జ్వరతృష్ణా కామలా పాండుకుష్ఠహా॥ మూత్రాశ్మరీ మూత్రకృచ్ఛ్ర మేహవ్రణ కఫాపహం। రక్తకోప హరంచాన్య జాతం స్వల్ప గుణంమతం॥

తవాక్షీరి మధురముగ, శుభ్రప్రదముగ, శీతలముగ, సుగంధముగ, బలకారిగ, శుక్లవృద్ధిగ, పుష్టికరముగ, ధాతువృద్ధిగ, తేలికగ, స్నిగ్ధముగ యుండును. మరియు క్షయను, పిత్తమును, రక్తపిత్తమును, తాపమును, అరుచిని, దగ్గును, శ్వాసను, జ్వరమును, పిపాసను, కామెర్లను, పాండురోగమును, కుష్ఠును, శిలామేహమును, మూత్రకృచ్ఛ్రను, ప్రమేహమును, వ్రణమును, కఫమును, రక్తదోషమును హరించును. తక్కినవానివలన చేస్ని తవాక్షీరి స్వల్పగుణముగలది. (అనగా యవలు, గోధుమలు, బియ్యము, తాలవృక్షము, అడవి ఆవులపాలు, యితరపాలు, వీనిచేతను తవాక్షీరిని తయారు చేయుదురు. వీనిలో యవలవలన అడవిఆవులపాలవలన చేస్నిది గుణవత్తరమైనది. తక్కిన వానిచేత చేస్నిది స్వల్పగుణముగలది.

శ్రేష్ఠత్వము రాజనిఘంటు.

శ్లో॥ తవక్షీరం యవక్షీరే క్షీరేజాతం గుణోత్తరం।
వంశక్షీరీ సమంప్రోక్తం తదభావేన్య వస్తుజః॥

యవలపాలవలన అడవి ఆవులపాలవలన, లేక ఆవుపాలవలన, చేయబడిన తవాక్షీరి అధికగుణముగలది. మరియు యిలాయితీ తవాక్షీరికి సమానగుణములుగలదిగా యుండును. యవలపాలు, అడవిఆవులపాలు దొరకనప్పుడు తక్కినవానితో చేయబడినవి, గ్రహించునది.

అవుపాలతవాక్షీరిగుణము రాజనిఘంటు.

శ్లో॥ గవయక్షీరజంక్షీరం సుస్నిగ్ధం శీతలంలఘు।
సుగంధిదాహ్రిపకం శుభ్రిమన్యత్స్వల్ప గుణంస్మృతం॥

ఆవుపాలచే చేసిన్న రవాక్షీరి స్నిగ్ధముగ, శీతలముగ, తేలికగ, సుగంధముగ, వాజీకరముగ, పుష్టిగ యుండును. కిక్కి-సవాణితో చేసినది స్వల్పగుణముగలది.

కిక్కి-సగడ్డి పేర్లు.

శ్లో॥ నలోనడో నలశ్చైవ సుషిరంధ్రోఽథ కీచకః।
వంశాంతరశ్చ ధమనః శూన్యమధ్యో విభీషణః॥

నలా, నడ, నల, సుషిరంధ్రి, కీచక, వంశాంతర, ధమన, శూన్యమధ్య, విభీషణ, (పోటగల, వాల, కలంక, దీర్ఘవంశ, చిదాళింతా, మృదుపత్ర, వంశపత్ర, మృదుచ్ఛద, లాలవంశ, నటా, నటి, వర్తక, మృత్యుఫలప్రద, అనంతక, నళజ, సమూలజ, నీలోత్త, మృదుపుష్పక, నారద, జలాధార, సుషిర, నిట. ఇవి కిక్కి-సగడ్డి సంస్కృతనామములు. హిందీ — నల, నరసల.

పెద్దకిక్కి-సగడ్డి పేర్లు.

శ్లో॥ అన్యోమహానలో వన్యో దేవనాలో నలోత్తమః।
స్థూలనాలః స్థూలదండః సురనాలః సురద్రుమః॥

మహానాల, వన్య, దేవనాల, నలోత్తమ, స్థూలనాల, స్థూలదండ, సురనాల, సురద్రుమ, ఇవి పెద్దకిక్కి-సగడ్డి సంస్కృతనామములు. హిందీ—బడానరసల. కన్నడము—దేవనాల.

గుణము భావప్రకాశ.

శ్లో॥ నలస్తు మధురస్తిక్తః కషాయః కఫపిత్తజిత్।
ఉష్ణోహృద్వస్తి యోన్యార్తి దాహపిత్తవిసర్పహృత్॥

కిక్కి-సగడ్డి మధురముగ, చేదుగ, వగరుగ, వేడిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, రొమ్ములలోనిబాధను, యోనిశూలలను, తాపమును, పిత్తవిసర్పమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ నలఃశీత కషాయంచ మధురో రుచికారకః॥
రక్తపిత్త ప్రశమనీ దీపనీవీర్య వృద్ధిదః॥

కిక్కి-సగడ్డి శీతలముగ, వగరుగ, మధురముగ, రుచికారిగ, రక్తపిత్తశమనకారిగ, జఠరదీపనకారిగ, ధాతువృద్ధికరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జ్ఞేయోనిభీషణం శీతోరుచ్యశ్చ తువరోమధుః। వీర్యవృద్ధికరస్తిక్తో దీపనో
మూత్రశోధనః॥ విసర్పకృచ్ఛ్రదాహాస్ర దోషపిత్తకఫానాహరేత్।
హృద్రోగ వస్తిశూలాంచ యోనిరుగ్రక్తపిత్తహా॥

కిక్కి-సగడ్డి శీతలముగ, రుచికరముగ, వగరుగ, మధురముగ, వీర్యవృద్ధికరముగ, చేదుగ, జఠరదీపనకారిగ, మూత్రమును శోధించునదిగ యుండును. మరియు విసర్పమును, మూత్రకృచ్ఛ్రము, తాపమును, రక్తదోషమును, పిత్తమును, కఫమును, హృద్రోగమును, వస్తిశూలలను, యోనిదోషమును, రక్తపిత్తమును హరించును.

దాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ నలార్క- వస్తియోన్యార్తి దాహపిత్త విసర్పహృత్॥

కిక్కి-సగడ్డిదాళికము వస్తిశోధనను, యోనిశూలలను, తాపమును, పిత్తమును, విసర్పమును నివారించును.



పెద్దకిక్కి-సగడ్డి గుణము రాజనిఘంటు.

శ్లో॥ దేవనలోఽతి మధురోవృష్యః శిశిరః కషాయకః।
నలస్మా దధికోవీర్యే శస్యతే రసకర్మణి॥

పెద్దకిక్కి-సగడ్డి అధికమధురముగ, ధాతువృద్ధిగ, స్వల్పవగరుగ, చిన్నకిక్కి-సగడ్డి కన్న అధికవీర్యముగలదిగ. పాదరసకర్మకు ప్రశస్తమైనదిగ యుండును.

వివరణము.

కిక్కి-సగడ్డి జలాశయముల సమీపములలో యుండును. ఇది చెరకుపోచవలె యుండును. దీనికర్ర వెదురువలె కణుపులుగలిగి అధికపొలుగా భాటవద్దిలి లావుపడియుండని లావుగ పండని ఓమగలదిగా యుండును. దీనిసన్నగొట్టములను సారకాయబుర్రలను పెట్టి పాములవాండ్లు నాగస్వరముక్రింద నుపయోగింతురు, ఇది సర్వసాధారణము. ఉపయోగపడును వేరును, కర్రను, ఆకును వాడెదరు. మాత్ర రెండుమాషములు.

పేముచెట్టు పేర్లు.

శ్లో॥ వేతసో నిచులోజ్ఞేయో వంజులో దీర్ఘపత్రకః।
కలనో మంజరీనమ్రః సుషేణో గంధపుష్పకః॥

వేతస, నిచుల, వంజుల, దీర్ఘపత్రక, కలన, మంజరి, నమ్ర, సుషేణ, గంధపుష్పక, (వానీర, విదుల, రథ, అభ్రపుష్ప, శీతా, వంజులప్రియ, రథాభ్ర), వేతసీ, మంజరీనమ్ర, నమ్రక, రథాభ్ర, ఇవి పేముచెట్టు సంస్కృతనామములు. హిందీ—బేంత. కన్నడము—వెతసి. ఆంగ్లము—కేన్. Cane లాటిన్—కాలెమస్ రోటంగ్. Calamus Rotung.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వేతసః కటుకః స్వాదుః శీతోభూత వినాశనః।
పిత్తప్రకోపనీ రుచ్యో విజ్ఞేయో దీపనః పరః॥
రక్తపిత్తోద్భవం రోగం కుష్ఠం దోషంచ నాశయేత్॥

పేము కారముగ, మధురముగ, శీతలముగ, భూతబాధనాశకముగ, పిత్తప్రకోపకారిగ, రుచికరముగ, జఠరదీపనముగ యుండును. మరియు రక్తపిత్తజనితరోగములను, కుష్ఠదోషమును నాశమొనర్చును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వేతసః శీతలో దాహ శోథార్శో యోని రుక్ప్రణుత్।
హంతి విసర్ప కృచ్ఛ్రాస్ర పిత్తాశ్మరి కఫానిలాన్॥

పేము శీతలముగ యుండును. మరియు తాపమును, వాపును, మొలలను, యోనిదోషమును, విసర్పమును, మూత్రకృచ్ఛ్రము, రక్తదోషమును, శిలామేహమును, కఫమును, వాతమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వేత్రస్తు తువరః శీతస్తిక్తః కటు కఫాపహః। వాతం పిత్తంచ దాహంచ
శోథార్శోశ్మరి కృచ్ఛ్రకాన్॥ విసర్పాతి సృతంరక్తం యోనిరోగం తృషాం
జయేత్। రక్తదోషం వ్రణం మేహం రక్తపిత్తంచ కుష్ఠకం॥ విషం
వైనాశయేత్యే వాంకురః స్థూరో లఘుస్మృతః। కటూష్ణః కఫవాతఘ్నః

వర్ణాః భేదకరం మతం ॥ తువరం లఘు శీతంచ తిక్తం కటుచవాతలం।
రక్తదోషం కఫం పిత్తం నాశయేదితి కీర్తితం ॥

పేము వగరుగ, శీతలముగ, చేదుగ, కారముగ, యుండును. మరియు కఫమును, వాతమును, పిత్తమును, తాపమును, వంజును, మొలలను, శిలామేహమును, మూత్రపచ్చను. విసర్పమును, అతికరక్తము స్రవించుటను, యోనిరోగమును, పిపాసను, రక్తదోషమును, వ్రణమును, ప్రమేహమును, రక్తపిత్తమును, పస్తును, విషదోషమును నాశముచేయును.

పేము చిగుళ్ళు క్షారముగ, తేలికగ, కారముగ, వేడిగ, యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

పేము ఆకు విరేచనకారిగ, వగరుగ, తేలికగ, శీతలముగ, చేదుగ, కారముగ, వాతకారిగ యుండును. మరియు రక్తదోషమును, కఫమును, పిత్తమును, నశింపుజేయును.

ఫల గుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ఫలం వేత్రస్య వాతఘ్నం మమ్లపిత్త బలాసకృత్ ॥

పేము పండు వాతహరముగ, పులుపుగ, పిత్తజనకముగ, కఫప్రదముగ యుండును.

బీజగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ వేత్ర బీజం తువరం స్వాదమ్లం రూక్షపిత్తలం।
రక్తదోషం కఫంచైవ నాశయేదితి కీర్తితం ॥

పేము బీజములు వగరుగ, మధురముగ, పులుపుగ, రూక్షముగ, పిత్తప్రదముగ యుండును. మరియు రక్తదోషమును, కఫమును నాశమొనర్చును.

పెద్దపేము గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ బృహద్వేత్రస్తు శీతః స్యాద్భూత పిత్తామ కంపహా।
అన్యే గుణాః పూర్వవేత్ర సదృశాః సముదాహృతాః ॥

పెద్దపేము శీతలముగ యుండును. మరియు భూతబాధను, పిత్తమును, ఆమమును, కంపమును, హరించును. మరియు చిన్నపేమునకు గల తక్కిన గుణములన్నియు దీనికిగలవు.

ద్రావకగుణము అర్కప్రకాశ:

శ్లో॥ వేతసోహరితే దాహం శోథార్శో యోనిరుగ్వ్రణాన్ ॥

పేము ద్రావకము తాపమును, వాపును, మొలలను, యోనిరోగమును, వ్రణమును హరించును.

నీటిపేము పేర్లు.

శ్లో॥ నికుంజకః పరివ్యాధో నాదేయో జలవేతసః ॥

నికుంజక, పరివ్యాధ, నాదేయ, జలవేతస, (శాఖాలు, మేఘపుష్ప, తోయకామ, అభ్రి) పుష్పక, నదీమలప్రియ, నీరప్రియ, సుశీతల, వ్యాధిఘాత, ఇవి నీటిపేము సంస్కృతనామములు. హిందీ—జలబేంత,

గుణము భావప్రకాశ.

శ్లో॥ జలజో వేతసః శీత కుష్ఠ హృద్వాత కోపనః।

జలపేము శీతలమైనది. మరియు కుష్ఠును హరించును. వాతమును వర్ధితముచేయును.



మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వానీరః శీతలస్తిక్తో వ్రణశుద్ధి కరోమతః। తువరో వాత కృద్గ్రాహీ రూక్షః
పిత్తహరోమతః ॥ రక్తదోష వ్రణ కఫక్రవ్యాదగ్రహ నాశనః।

జలపేము శీతలముగ, చేదుగ, వ్రణమును శుద్ధిపరచునదిగ, వగరుగ, వాతజనకముగ, మలబద్ధకరముగ, రూక్షముగయుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, వ్రణమును, కఫమును, రాక్షసబాధను, గ్రహపీడను, నశింపుజేయును.

పెద్దనీటిపేము గుణము నిఘంటు రత్నాకరము.

శ్లో॥ స్థూలవానీరకః శీతో రూక్షో వ్రణవిశోధనః।
తిక్తస్తు తువరో రక్తదోష పిత్త కఫాంజయేత్ ॥

పెద్ద నీటిపేము శీతలముగ, రూక్షముగ, వ్రణమును శోధించునదిగ, చేదుగ, వగరుగ, యుండును. మరియు రక్తదోషమును, పిత్తమును, కఫమును, హరించును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ జలవేతసజోగ్రాహీ శీతో వాత ప్రకోపనః ॥

జలపేము ద్రావకము మలబద్ధకరముగ, శీతలముగ, వాతప్రకోపనకారిగ యుండును.

రెండుపేములగుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ వేతసద్వయం శీతం రూక్షంచ వ్రణశోధనం।
రక్తపిత్తహరం తిక్తం సకషాయం కఫాపహం ॥

పేము, నీటిపేము రెండును శీతలముగ, రూక్షముగ, వ్రణమును శోధించునదిగ, రక్తపిత్తహరముగ, చేదుగ, వగరుగ, కఫనివారకముగ యుండును.

వివరణము.

పేము నీటిపేములని రెండువిధములుగా యుండును. రెండింటిలోను, సన్నగాయుండునవి లావుగాయుండునవి మొదలగు భేదములచే చాలా విధములుగా యుండును. దీనిని ఒకపిలకను నాటిన గాని లేక విత్తనమును మొలిపించినగాని, దానికి వెదురువలె అనేకపిలకలుపుట్టి పెద్ద పొదలాగు వ్యాపించును. ఇవి చాలా యెత్తు పెరుగును. పొత్తమునిండుగా అరటిపొత్తులవలె పట్టలు చుట్టుకొనిన ఆకులుండును, పైకి కనుపించు పట్టనిండుగా అతిసవాడిగల పరికముండ్లవంటి ముండ్లు అతిచిక్కనముగా యుండును. ఆకులకుగల కాడలను, ఈనెలుకూడా విశేషముండ్లుండును. ఆప మట్ట కొసప్రక్కలను ఈతఆకులవంటి పొడవగు ఆకులు ముడతలేక విప్పికొని యుండును. పొత్తమునుండి వాలగచాప విసనములవంటి పొడవగు సన్నని కాడ బయలువెడలును. ఆ మట్ట మొదళ్ళనుండి గెలలు పైలువిడలి తెల్లనిపూలుపూచి గొగ్గలుగలిగి తెలుపురంగుగానుండు తొటగల కాయలు కాచును ఆకాయలు చిల్లగింజలకన్న పెద్దవిగా గుండ్రముగా యుండును. కాయపై పేడు పలచిన లోపట బంకనక్కెర కాయవలె పుల్లనగు గుజ్జుచుట్టుకొని యుండును. ఈపండ్లను పళ్ళు మొదలగువానితో వేసి వండెదరు. రుచికికూడా భక్షింతురు. పేము పొత్తములతో మంచముల చక్కలు, బుట్టలు మొదలగు అనేకరీతులవాని అల్లిక నుపయోగింతురు. పేము సర్వత్రా దొరుకును. వాడుకయందు దీని వేరు చిగుళ్లు, ఆకులు, కాయలు, యుపయోగింతురు. మాత్ర రెండుమాసములు.

కోడాడపందు పేర్లు.

శ్లో॥ హిజ్జలోథ నదీకాంతో జలజో దీర్ఘపత్రకః ।
నదీజో నిచులో రక్తః కార్ముకః కథితస్సవః ॥

హిజ్జల, ధనువు, కాంత, జలజ, దీర్ఘపత్రక, నదీజ, నిచుల, రక్తకార్ముక, (ఇజ్జల, అంబుజ, ఇవి కోడాడపందు సంస్కృతనామములు. హింది — హిజ్జల. కన్నడము — తోరెగంగిల.

**Scientific (Barringta acutangula)**

గుణము రాజనిఘంటు.

శ్లో॥ హిజ్జలః కటుకోష్ణశ్చ పవిత్రో భూతనాశనః ।
వాతామయహరో నానాగ్రహసంచార దోషజిత్ ॥

కోడాడపందు కారముగ, వేడిగ, పవిత్రమైనదిగ, భూతనాశకముగ, వాతరోగహరముగ, సమస్తగ్రహసంచారదోషనివారకముగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ జలవేతసవద్వేద్యో హిజ్జలోయః విషాపహః ॥

కోడాడపందు జలపేము గుణములుగలదై యుండుటయేగాక, విషదోషమును కూడా హరించును.

దాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ హిజ్జలార్కస్తు హరతేచరాచర విషంస్ఫుటం ॥

కోడాడపందు దాళికము స్థావరజంగమ విషములన్నింటిని హరించును.

లక్షణము.

కోడాడఫలపుచెట్టు జలసమీపములో యుత్పన్నమగును. ఆకులు మంజిగడ్డి ఆకులవలె కొంచము చిన్నవిగా యుండును. కాయలు యాలక్కాయలవలె మూడు రెక్కలు గలిగి యుండును. వైద్యులయందు దీనికాయల నుపయోగింతురు. మాత్రపకమానము.

దర్భ పేర్లు.

శ్లో॥ సితదర్భోభ్రహా స్వదర్భోపూతో యజ్ఞీయపత్రకః ।
వజ్రోబ్రహ్మ పవిత్రశ్చ తీక్ష్ణోయజ్ఞశ్చ భూషణః ॥

సితదర్భ, హ్రస్వదర్భ, పూత, యజ్ఞీయపత్రక, వజ్ర, బ్రహ్మ, పవిత్ర, తీక్ష్ణ, యజ్ఞభూషణ, (సూచీముఖ, పుణ్యతృణ, బర్హి, పూతతృణ, కుశ, దర్భ, బర్హి, సూచ్యగ్ర, ఇవిదర్భ సంస్కృతనామములు. హింది — కుశా. కన్నడము — బిలియదర్భె. అరవము — దర్భైప్పిల్లు. ల్యాటిన్ — పండోరిపోగన్ నార్డేడిస్. **Andropogon nordaides.**

వేరుగుణము రాజనిఘంటు.

శ్లో॥ దర్భమూలం హిమం రుచ్యం మధురం పిత్తనాశనం ।
రక్తజ్వర తృషా శ్వాస కామలాదోష శోషజిత్ ॥

దర్భవేర్లు శీతలముగ, రుచికరముగ, మధురముగ, యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, జ్వరమును, పిపాసను, శ్వాసను, కామిర్లను, శోషను, హరింపజేయును.



మరియు సర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ దర్భః కృచ్ఛ్రాశ్మ తృట్పిత్త వస్తిరుక్కఫ రక్తజిత్ ॥

దర్భ మూత్రకృచ్ఛ్రము, శిలామేహమును, పిపాసను, పిత్తమును, వస్తిదోషమును, కఫమును, రక్తదోషమును హరించును.

హరిదర్భపేర్లు.

శ్లో॥ కుశాన్యః శరపత్రశ్చ హరిద్దర్భః పృథుచ్ఛదః ।
శారీచ రూక్షదర్భశ్చ దీర్ఘపత్రః పవిత్రకః ।

అన్యకుశ, శరపత్ర, హరిద్దర్భ, పృథుచ్ఛద, శారీ, రూక్షదర్భ, దీర్ఘపత్ర, పవిత్రక, (క్షురపత్ర, ఇవి హరిదర్భ సంస్కృతనామములు. హింది — డాభ, దాభ, కన్నడమును — ఉప్పుదర్భె.

ద్వయగుణము రాజనిఘంటు.

శ్లో॥ దర్భాద్వావ గుణే తుల్యౌ తథాపిచ సితోధికః ।
యది శ్వేతకుశా భావ స్తత్రపరం యోజయేద్బుధః ॥

దర్భ, హరిదర్భ (లేక విశ్వామిత్రదర్భ) రెండును సమానగుణములు గలవి గాని, దర్భ అధికగుణకారి. దర్భ దొరకనిసమయములో హరిదర్భ నుపయోగించునది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ దర్భ ద్వయం త్రిదోషఘ్నం మధురం తువరం హిమం ।
మూత్రకృచ్ఛ్రాశ్మరీ తృష్ణా వస్తి రుక్ప్రదరాస్రజిత్ ॥

రెండుదర్భలు త్రిదోషహరముగ, మధురముగ, వగరుగ, శీతలముగ, యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, శిలామేహమును, పిపాసను, వస్తిరోగమును, ప్రదరరోగమును, రక్తదోషమును, నివర్తి చేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ దర్భస్తు మధురః శీతో గర్భస్థాపనకారకః ।
పిత్త దాహ శ్రమ రజోదోషంచైవ వినాశయేత్ ॥

దర్భలు మధురముగ, శీతలముగ, గర్భస్థాపనకారులుగ యుండును. మరియు పిత్తమును, తాపమును, శ్రమను, రజోదోషమును, నశింపజేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ దర్భః శీతో రుచికరో మధురస్తువరో మతః । స్నిగ్ధః కఫకరః శుక్రరక్తశుద్ధి కరో మతః ॥ కఫం రక్తం రక్తపిత్తం పిత్తం శ్వాస తృషాం తథా। మూత్రకృచ్ఛ్రం వస్తిశూలం కామలాం ప్రదరం తథా ॥ రక్తదోషం విసర్పంచ చ్ఛర్దిం మూర్ఛాం తథాశ్మరీం నాశయేదితిచ ప్రోక్తం మూలం తస్యాంతు శీతలం ॥ రుచ్యంచ మధురం రక్తజ్వరతృట్ శ్వాస కామిలాం। పిత్తంచ నాశయత్యేవం మునిభిః పరికీర్తితం ॥

దర్భలు శీతలముగ, రుచికరముగ, మధురముగ, వగరుగ, స్నిగ్ధముగ, కఫజనకముగ, శుక్రమును వృద్ధిపరచునదిగ, రక్తమును శుద్ధిపరచునదిగ, యుండును. మరియు కఫమును, రక్తదోషమును

రక్తపిత్తమును, శ్వాసను, పిపాసను, మూత్రకృచ్ఛ్రను, వస్తిశూలను, కామెర్లను, ప్రదరరోగమును, రక్తదోషమును, విసర్పమును, వాంతిని, మూర్ఛను, శిలామేహమును, నాశముచేయును.

దర్భల వేరులు శీతలముగ, రుచికరముగ, మధురముగ, యుండును. మరియు రక్తదోషమును, జ్వరమును, పిపాసను, కామెర్లను, పిత్తమును, నశింపజేయును.

వివరణము.

దర్భ తృణజాతిది. ఇదిన్ని రెల్లువలెనే యుండును. గాని రెల్లుకన్న యెత్తుతో చాలా తక్కువగను, ఆకులు సన్నగను, ఆకుకొన మొదిమొనకన్న వాడిగను, ఆకు కరుకుగను, ఆకుమధ్య ఈనె తెలుపుగను, యుండును. దీనిని దర్భ లేక కుశ యనెదరు.

వారిదర్భ లేక విశ్వామిత్రదర్భ- దీని ఆకులు దర్భ ఆకులకన్న వెడల్పుగను, ఆకుమధ్య ఈనె యందు తెలుపులేకను, యుండును. దర్భ, విశ్వామిత్రదర్భ, రెండును తేమగల యిసుకభూములలోను యేటిగొడ్డులను విశేషముగా యుండును. రెండుదర్భలు రక్తకాలమందు అందముగ రెల్లనిఘనిమంటి పన్ను వేయును. ఈదర్భలను యజ్ఞములు మొదలగు వన్ని కార్యముల నుపయోగింతురు. ఇవి బహు పవిత్రమును చేయునవి. వాడుకయందు విశేషించి వేరులను యుపయోగింతురు. కొన్ని సమయములలో సమూలము నుపయోగింతురు. ఇవి సర్వత్రానిదొరుకును. మాత్ర రెండుమాషములు. ఇవి తృణపంచమూలములలో నొకటి.

భద్రముంజగడ్డి పేర్లు.

శ్లో॥ భద్రముంజశ్శరోబాణ స్తేజన శ్చక్షువేష్టనః ॥

భద్రముంజ, శర, బాణ, తేజన, చక్షువేష్టన, (ఇషు, కాండ, ఉత్కట, సాయక, ఇక్షువేష్టన, క్షుర, ఇక్షుర, క్షురికాపత్ర, విశిఖ. ఇవి భద్రముంజగడ్డి సంస్కృతనామములు. హిందీ—రామశర. అరవము—ముంజప్పిల్లు.

ముంజగడ్డిపేర్లు.

శ్లో॥ ముంజో ముంజాతకో బాణః స్థూలదర్భః సుమేఖలః ॥

ముంజ, ముంజాతక, బాణ, స్థూలదర్భ, సుమేఖల, (ఇషుకాండ, మౌంజీ, తృణాఖ్య, బ్రహ్మణ్యా, తేజనాహ్వయ, వానీరక, ముంజనక, శరీ, దర్భాహ్వయ, దుర్మూల, దృఢతృణ, దృఢమూల, బహుప్రజ, రంజన, శుక్రభంగ, బాణాహ్వ, ఇవి ముంజగడ్డి సంస్కృతనామములు. హిందీ-ముంజ. Scientific (Sacchareem Munja)

గుణము భావప్రకాశ.

శ్లో॥ ముంజద్వయంతు మధురం తువరం శిశిరంతథా ।
దాహ తృష్ణా విసర్పాస మూత్రకృచ్ఛ్రాక్షి రోగజిత్ ॥
దోషత్రయహరం వృష్యం మేఖలా సూపయుజ్యతే ॥

భద్రముంజగడ్డి, ముంజగడ్డి రెండును మధురముగ, వగరుగ, శీతలముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు తాపమును, పిపాసను, విసర్పమును, ఆమమును, మూత్రకృచ్ఛ్రను, నేత్రరోగములను, త్రిదోషములను, హరించును. బాలుర వడుగుల సమయములలో మొలత్రాడుగా కట్టెదరు.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ముంజస్తు మధురం శీతః కఫపిత్తజ దోషజిత్ ।
గ్రహరక్షా సుదీక్షాసు పావనో భూతనాశనః ॥



ముంజగడ్డిస్వరసము మధురముగ, శీతలముగ, కఫదోషములను, పిత్తదోషములను హరించును. గ్రహములు, రాక్షస, పిశాచాదులపీడలను నివర్తిచేయుటకును పావనమయినదిగ, భూతశాంతికరమైనదిగ యుండును.

పుష్పగుణము రాజవల్లభనిఘంటు.

శ్లో॥ ముంజాతకం పరం స్వాదువృష్యం పిత్తనిలాపహం ।

ముంజగడ్డిపుష్పము అధికమధురముగ, ధాతువృద్ధిగ, పిత్తమును, వాతమును, హరించునదిగా యుండును.

బీజములగుణము భావప్రకాశ.

శ్లో॥ చారకః శరబీజస్యా కథ్యంతే తద్గుణా అథ ॥
చారకో మధురో రూక్షో రక్తపిత్త కఫాపహః ॥
శీతలో లఘు వృష్యశ్చ కషాయో వాతకోపనః ॥

ముంజగడ్డి బీజములకు చారకములని పేరు. బీజములకుకూడ ముంజగడ్డికిగల గుణములే గలవు. మరియు ముంజగడ్డి బీజములు మధురముగ, రూక్షముగ, రక్తపిత్తహరముగ, కఫనివారకముగ, శీతలముగ, తేలికగ, ధాతువృద్ధిగ, వగరుగ, వాతమును ప్రకోపముచేయునదిగ యుండును.

లక్షణము.

ముంజ, భద్రముంజ రెండును, తక్కువనీటిగల జలాశయ సమీపములలోను, యిసుకభూములయందు విశేషముగా పెరుగును. దీని వేరును ముంజయని యనెదరు. దీని పూలు, కాయలు సన్నగా నుండి, అధికము తెలుపుగా పొడవుగా యుండును. ఉపయోగమునందు దీని వేరును, ఆకులను వాడెదరు. మాత్ర రెండు మాషములు.

రెల్లుగడ్డి పేర్లు.

శ్లో॥ కాశః కాండేక్షు రిక్ష్వారిః కాకేక్షుర్వాయసేక్షుకః ।
నాదేయో దర్భపత్రశ్చ శారదః సితపుష్పకః ॥

కాశ, కాండేక్షు, ఇక్ష్వారి, కాకేక్షు, వాయసేక్షుక, నాదేయ, దర్భపత్ర, శారద, సితపుష్పక, (సుకాండ, నీరజ, కాసేక్షు, పక్ష్మ, ఇక్షురస, ఇక్షుగంధ, పోటగల, లోకమాల, ఇక్షుగంధిక, ఇక్షురా, అశ్వబల, చామరపుష్ప, కాసీ, కాశా, అమరపుష్పక, కాశక, వనహాసక, ఇక్ష్వాలి, ఇక్షుర, ఇక్షుకాండ, శేఖిక, గుండా, కాండశ, కర్ణాలంకార, లుకీశ, శ్వేతచామర, ఇక్ష్వాలికేర, కంతాలంకార, ఇవి రెల్లుగడ్డి సంస్కృతనామములు. హిందీ—కాస. కన్నడము—దాబలి. ల్యాటిన్—కాయిక్సుబార్బటా. Coix Barbata.

గుణము భావప్రకాశ.

శ్లో॥ కాశస్స్యాన్మధురస్తిక్తః స్వాదుపాకో హిమః సరః ।
మూత్రకృచ్ఛ్రాశ్మదాహాస్ర క్షయపిత్తజ రోగజిత్ ॥

రెల్లుగడ్డి మధురముగ, చేదుగ, మధురవిపాకముగ, శీతలముగ, విరేచనకారిగ, యుండును. మరియు మూత్రకృచ్ఛ్రము, శిలామేహమును, తాపమును, రక్తదోషమును, క్షయను, పిత్తజనితవ్యాధులను హరింపజేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కాశశ్చ శిశిరో గౌల్యో రుచి కృత్పిత్తదాహనుత్ ।
తర్పణో బలకృద్వృష్య అనుదోష క్షయాపహః ॥

శిల్లిగడ్డి శీతలముగ, గ్రాహ్యముగ, మధురరసముగ, పిత్తహరముగ, తాపనివారకముగ, కృమి విధ్వంసినిగ, బలకరమును, ధాతువృద్ధిగ, యుండును. మరియు ఆమమును దోషమును, క్షయమును నాశించును.

విపరణము.

శిల్లిగడ్డి కృష్ణా గోదావరి మొదలగు నదీతీరములయందు విశేషముగా యుండును. ఇది కస్తూరిగడ్డికన్నను అన్ని అంగములు చాలా పెద్దవిగాయుండును. దీనికన్ని కరరాజులమందు తెల్లని అంజనము పెద్ద వెన్ను బయలు వెడలును. దీనిచేతను ఇండ్లు కప్పుదురు. వాడుకయందు వేరుల నుపయోగింతురు. మాత్ర రెండుమాషములు మొదలు నాలుగుమాషములవరకు.

జమ్ము పేర్లు.

శ్లో॥ గుంద్రః పటేరకోరమ్యః శృంగం వేరాభమూలకః ।

గుంద్ర, పటేరక, రమ్య, శృంగ, వేరాభమూలక, (శృంగంవేరాభమూలక, ఇవి జమ్ము సంస్కృతనామములు. హిందీ — పటేరా. కన్నడము—ఆపు. ఆంగ్లము — ఎలిఫెంటుగ్రాసు.
**Elephnt Grass. Scientific (Panicum uliginosum)**

గుణము భావప్రకాశ.

శ్లో॥ గుంద్రః కషాయో మధురః శిశిరః పిత్తరక్తజిత్ ।
స్తన్యశుక్రరజో మూత్రశోధనో మూత్రకృచ్ఛ్రహృత్ ॥

జమ్ము వగరుగ, మధురముగ, శీతలముగ, పిత్తహరముగ, రక్తదోషనాశకముగ, స్తన్యములను, శుక్లమును, రజస్సును, మూత్రమును శుద్ధిపరచునదిగ, మూత్రకృచ్ఛ్రహరముగ యుండును.

విపరణము.

జమ్ము చెరువులలోను, నీరునిలుచు పల్లములలోను, వాగులలోను, గొల్లేరు మొదలగు సరస్సులలోను, సర్వత్ర విశేషముగాయుండును. దీని ఆకులు అరంగుళము మందముగ, అంగుళము వెడల్పుగ, ఆరేడడుగులవరకు పొడవు యుండును. దుబ్బుగానుండు ఆకులమధ్యనుండి సకడ్డాడము నైలువెడలి చివరను పచ్చ వెన్నువంటి వెన్ను వేయును. ఆవెన్ను నిండుగా దూదియుండును. ఆదూదితో పరుపులు కుట్టెదరు. ఆకులలోని మొండెంచి, చాపలు మొదలగునవి కట్టెదరు. దీనిని యిండ్లు కప్పుటకూడా వినియోగింతురు. వాడుకయందు వేరుల నుపయోగింతురు. మాత్ర రెండుమాషములు.

ఎరకాతృణము పేర్లు.

శ్లో॥ ఎరకాగుంద్రమూలాచ శివిర్గుంద్రాశరీతిచ ॥

ఎరకా, గుంద్రమూల, శివి, గుంద్రా, శరి, ఇవి ఎరకాతృణ సంస్కృతనామములు.
హిందీ—మోథీతృణ. **Scientific (Typha elephantina)**

గుణము భావప్రకాశ.

శ్లో॥ ఎరకా శిశిరా వృష్యా చక్షుష్యా వాతకోపినీ ।
మూత్రకృచ్ఛ్రాశ్మరీ దాహపిత్త శోణితనాశినీ ॥

ఎరకాతృణము శీతలముగ, ధాతువృద్ధిగ, నేత్రములకు హితవుగ, వాతప్రకోపనకారిగ యుండును. మరియు మూత్రకృచ్ఛ్రమును, శిలామేహమును, తాపమును, పిత్తమును, రక్తదోషమును, నశింపచేయును.



విపరణము.

ఎరకాతృణము జలాశయములలో యుత్పన్నమగును. జమ్మువలెనే మందముగ జమ్ముకంటె పలుచగానుండు ఆకులు గలిగియుండును. దీనికి జమ్మునంటి వెన్ను లేక కమ్మలుగా యుండును. వాడుకయందు దీని వేరుల నుపయోగింతురు. మాత్ర రెండుమాషములు.

కత్తృణము పేర్లు.

శ్లో॥ కత్తృణం రోహిషం దేవజగ్ధం సౌగంధికం తథా ।
భూతీకం వ్యామపౌరేచ శ్యామకం ధూమగంధికం ॥

కత్తృణ, రోహిష, దేవజగ్ధ, సౌగంధిక, భూతీక, వ్యామ, పౌర, శ్యామక, ధూమగంధిక, (సుగంధ, తృణాఖ్య, మదీపల, రోహిష, రోహిషతృణ, కాత్తృణ, భూతి, ధ్యామక, పూతిమద్గల, కత్తృణ భూతిధ్యామక. దేవజగ్ధక ఇవి కత్తృణ సంస్కృతనామములు. హిందీ—గంధేజియాఘాస్. కన్నడం—కరిగంజలి. ల్యాటిన్—యాండ్రోపోగన్ స్కొయినాతస్. **Andripogon Schoenathus.**

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కత్తృణం దశనామాఢ్యం కటుతిక్త కఫాపహం ।
శస్త్రశల్యాది దోషఘ్నం బాలగ్రహ వినాశనం ॥

కత్తృణము, కారముగ, చేదుగ, యుండును. మరియు కఫమును, శస్త్రఘాతముల దోషమును, శల్యములదోషములను, బాలగ్రహపీడను, నశింపజేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ రోహిషం తువరం తిక్తం కటుపాకం వ్యపోహతి ।
హృత్కంఠవ్యాధి పిత్తాస్ర శూల కాస కఫజ్వరాన్ ॥

కత్తృణము వగరుగ, చేదుగ, కటువిపాకముగ యుండును. మరియు కంఠవ్యాధిని, పిత్తమును, రక్తదోషమును, శూలను, దగ్గును, కఫమును, జ్వరమును హరించును.

దీర్ఘరోహిష తృణము పేర్లు.

శ్లో॥ అన్యద్రోహిషకం దీర్ఘం దృఢకాండో దృఢచ్ఛదః ।
ద్రాఘిష్టం దీర్ఘనాలశ్చ తిక్తసారశ్చ కుత్సితం ॥

దీర్ఘరోహిషక, దృఢకాండ, దృఢచ్ఛద, ద్రాఘిష్ట, దీర్ఘనాల, తిక్తసార, కుత్సిత, (యష్టిష్ట, ఇవి దీర్ఘరోహిషతృణ సంస్కృతనామములు. హిందీ—దీర్ఘరోహిష.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ దీర్ఘరోహిషకం తిక్తం కటూష్ణం కఫవాతజిత్ ।
భూతగ్రహ విషఘ్నశ్చ వ్రణక్షత విరోపణః ॥

దీర్ఘరోహిషతృణము చేదుగ, కారముగ, వేడిగ, వ్రణమును, గాయమును, పూరించునదిగ యుండును. మరియు కఫమును, వాతమును, భూతబాధను, గ్రహపీడను, విషదోషమును హరింపచేయును.

విపరణము.

కత్తృణము, దీర్ఘరోహిషతృణము, రెండును, చిన్నపెద్ద భేదములుగా యుండును గాని [illegible] మొలచుచున్నవి. ఈతృణములు దుబ్బులుగా పర్వతములయందు విశేషముగా యుండును.

పొడియందు మిక్కిలి సుగంధముగనుండును. దీని వేరును, ఈ జాతి శైలములను బాలా కయాకు చేయుదురు. దీని గింజలకు [illegible] విశేషముగా గలదు. మాత్ర రెండు మాసములు.

చిప్పగడ్డిపేర్లు.

శ్లో॥ భూతృణంతు భవేచ్ఛత్రా మాలాతృణకమిత్యపి ।
గుహ్యబీజంతు భూతీకం సుగంధం జంబుకప్రియం ॥

భూతృణ, ఛత్ర, మాలాతృణ, గుహ్యబీజ, భూతీక, సుగంధ, జంబుకప్రియ, భూతి, పటుంబుక, సుమాలీ, అతిచ్ఛత్రా, కుచ్ఛాల, సుచ్ఛ, బధిర, శృంగారోహ, (రోహిష, [illegible]), కరండక, ఇవి చిప్పగడ్డి సంస్కృతనామములు. హిందీ — భూతృణ. కన్నడము — [illegible]. లాటిన్ — ఆండ్రోపోగాన్ సైటెనిటస్. Andropogon Schocnathus.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ భూతృణం కటుతిక్తంచ వాతసంతాపనాశనం ।
హంతిభూత గ్రహావేశాన్ స్వపహోష్ణంచ దారుణాన్ ॥

చిప్పగడ్డి కారముగ, చేదుగ యుండును. మరియు వాతమును, సంతాపమును, భూతబాధ, గ్రహపీడను, విషదోషమును వెడల [illegible].

మరియు భావప్రకాశ.

శ్లో॥ భూతృణం కటుకం తిక్తం తీక్ష్ణోష్ణం రేచనం లఘు ।
విదాహి దీపనం రూక్షం మన్నేత్ర్యం ముఖశోధనం ॥
అవృష్యం బహువిట్కంచ పిత్తరక్తప్రదూషణం ॥

చిప్పగడ్డి కారముగ, చేదుగ, తీక్ష్ణముగ, వేడిగ, విరేచనకారిగ, తేలికగ, దాహకరముగ, జఠరదీపనముగ, రూక్షముగ, నేత్రములకు విరోధిగ, ముఖమును శుద్ధిపరచునదిగ, ధాతుపుష్టికరము కానిదిగ, అధిక విరేచనకారిగ, పిత్తమును, రక్తమును దూషింపజేయునదిగ యుండును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ భూతృణం కటుకోష్ణం పుంస్త్వఘ్నం వక్త్రశోధనః ।
కృమికాసానిల శ్వాసశ్లేష్మ దద్రువినాశనః ॥

చిప్పగడ్డి కారముగ, చేదుగ, వేడిగ, పుంస్త్వహరముగ, నోటిని శుభ్రపరచునదిగ యుండును. మరియు కృమిని, దగ్గును, వాతమును, శ్వాసమును, కఫమును, దద్రులను నాశ మొనర్చును.

సుగంధ చిప్పగడ్డిపేర్లు.

శ్లో॥ సుగంధ భూతృణశ్ఛత్రా సురసా సురభీస్తథా ।
గంధతృణాః సుగంధశ్చ ముఖవాసః షడాహ్వయః ॥

సుగంధభూతృణ, సురస, సురభి, గంధతృణ, సుగంధ, ముఖవాస, (రోహిష, భూతృణ, జంబుకప్రియ, గంధశీల), ఇవి సుగంధచిప్పగడ్డి సంస్కృతనామములు. హిందీ — సుగంధగరు. కన్నడము — మరిమళదుంపీరం.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గంధతృణం సుగంధిస్యాత్ దీపనం తిక్తం రసాయనం ।
స్నిగ్ధం మధుర శీతంచ కఫపిత్త శ్రమాపహం ॥



సుగంధచిప్పగడ్డి సుగంధముగ, స్వాదుగ, ఆయురారోగ్య జనకముగ, స్నిగ్ధముగ, మధురముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, శ్రమను హరించును.

వివరణము.

చిప్పగడ్డి సుగంధముగలిగినది. దీనిని రెండు విధములుగా యుండును. దీనికి [illegible] వాడుచుందురు. ఇండ్లలోను, చేలలోను, భూమియందంతటను [illegible] యుండును. దీనికి సన్నని బీజములు విశేషముగా యుండును. [illegible] దీనివేరు మంచిపరిమళమిచ్చును. మూత్రజనకము.

బిల్వజాతృణము పేర్లు.

శ్లో॥ బిల్వజా దృఢపత్రీచ తృణకేతు తృణబల్వజా ।
మాంజిపత్రా దృఢతృణా పానీయామ్లా దృఢత్వచా ॥

బిల్వజా, దృఢపత్ర, తృణకేతు, తృణబల్వజా, మౌంజిపత్ర, దృఢతృణ, పానీయామ్లా, దృఢత్వచా, ఇవి బిల్వజాతృణ సంస్కృతనామములు. హిందీ — బిల్వతాఘాస్. కన్నడము — [illegible].

గుణము రాజనిఘంటు.

శ్లో॥ బిల్వజా మధురా శీతా పిత్తదాహ తృషాపహా ।
వాతప్రకోపనీ రుచ్యా కంఠశుద్ధి కరీపరా ॥

బిల్వజతృణము మధురముగ, శీతలముగ, పిత్తహరముగ, దాహనివారణముగ, పిపాసనాశకముగ, వాతప్రకోపముగ, రుచికరముగ, కంఠమును శుద్ధిపరచునదిగ యుండును.

ఊఖలతృణము పేర్లు.

శ్లో॥ ఊఖలో భూరిపత్రశ్చ సుతృణశ్చ తృణోత్తమః ॥

ఊఖల, భూరిపత్ర, సుతృణ, తృణోత్తమ, ఇవి ఊఖలతృణ సంస్కృతనామములు. హిందీ — ఊవఘాస. కన్నడము — [illegible].

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఊఖలో బలదో రుచ్యః పశూనాం సర్వదాహితః ॥

ఊఖలతృణము బలకరముగ, రుచికారిగ, పశువులకు ఎల్లప్పుడు హితకారిగ యుండును.

ఇక్షుదర్భ తృణము పేర్లు.

శ్లో॥ ఇక్షుదర్భ సుదర్భాచ పత్రాళు స్తృణపత్రికా ॥

ఇక్షుదర్భ, సుదర్భ, పత్రాళు, తృణపత్రిక, ఇవి ఇక్షుదర్భతృణ సంస్కృతనామములు. హిందీ — ఇక్షుదర్భ. కన్నడము — కాగిరెత్తభేద.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఇక్షుదర్భా సుమధురా స్నిగ్ధా [illegible] ।
కఫపిత్త హరారుచ్యా లఘుః సంతర్పణీస్మృతా ॥

ఇక్షుదర్భతృణము మధురముగ, స్నిగ్ధముగ, [illegible], కఫపిత్తహరముగ, రుచికరముగ, తేలికగ, తృప్తికారిగ యుండును.

గోమూత్రిక తృణము పేర్లు.

శ్లో॥ గోమూత్రికారక్త తృణా క్షేత్రజా కృష్ణభూమిజా ॥

గోమూత్రిక, రక్తతృణ, క్షేత్రజ, కృష్ణభూమిజ, ఇవి గోమూత్రికాతృణ సంస్కృత నామములు. హిందీ — గోమూతీనూను. కన్నడము — గోదరి.

గుణము రాజనిఘంటు

శ్లో॥ గోమూత్రికాతు మధురావృష్యా గోదుగ్ధదాయినీ॥

గోమూత్రికాతృణము మధురముగ, ధాతువృద్ధిగ, గోవులకు క్షీరములను కలిగించునదిగ యుండును.

శిల్పికాతృణము పేర్లు.

శ్లో॥ శిల్పికా శిల్పినీశితా క్షేత్రజాచ మృదుచ్ఛదా॥

శిల్పికా, శిల్పిని, శితా, క్షేత్రజ, మృదుచ్ఛదా, ఇవి శిల్పికాతృణ సంస్కృతనామములు. హిందీ — శిల్పినూను. కన్నడము — కిరియసింపెగె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శిల్పికా మధురాశీతా తద్బీజం బలవృష్యదం॥

శిల్పికాతృణము మధురముగ, శీతలముగ యుండును. బీజములు ధాతువృద్ధిగ యుండును.

నిశ్రేణికాతృణము పేర్లు.

శ్లో॥ నిఃశ్రేణికా శ్రేణికాచ నీరసా వనవల్లరీ॥

నిశ్రేణిక, శ్రేణిక, నీరస, వనవల్లరి, ఇవి నిశ్రేణికాతృణ సంస్కృతనామములు. హిందీ — శిల్పినూను. కన్నడము — కరియసింపెగె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ నిశ్రేణికా నీరసోష్ణా పశూనామ బలప్రదా॥

నిశ్రేణికాతృణము రసహీనముగ, వేడిగ, పశువులకు బలమునిచ్చునదిగ యుండును.

గరమోటికాతృణము పేర్లు.

శ్లో॥ గర్మోటికా సునీలాచ జరడీచ జలాశ్రయా॥

గర్మోటికా, సునీలా, జరిడి, జలాశ్రయా ఇవి గరమోటికాతృణ సంస్కృత నామములు. కన్నడము — పాక్కవేయహుల్లి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ జరిడీమధురాశీతా సారిణీ దాహహారిణీ॥
రక్తదోష హారాదిచ్యా పశూనాం దుగ్ధదాయినీ॥

గరమోటికాతృణము మధురముగ, శీతలముగ, విరేచనకారిగ, తాపహరముగ, రక్తదోషనివారకముగ, పశువులకు దుగ్ధజనకముగ యుండును.

మజ్జరతృణము పేర్లు.

శ్లో॥ మజ్జరః పవనః ప్రోక్తః సుతృణం స్నిగ్ధపత్రకం॥

మజ్జర, పవన, సుతృణ, స్నిగ్ధపత్రక, మృదుగ్రంధి ఇవి మజ్జరతృణ సంస్కృతనామములు. కన్నడము — సృపె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మృదుగంధిశ్చ మధురోధేను దుగ్ధకరశ్చసః॥

మజ్జరతృణము మధురముగ, పశువులకు క్షీరమును కలిగించునదిగ యుండును.



పర్వతతృణము పేర్లు.

శ్లో॥ తృణాఖ్యం పర్వతతృణం పరాశీర్యశ్చ మృగప్రియః॥

తృణాఖ్య, పర్వతతృణ, పరాశీర్య, మృగప్రియ ఇవి పర్వతతృణ సంస్కృత నామములు. కన్నడము — సేడ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ బలపుష్టికరం రుచ్యం పశూనాం సర్వదాహితం॥

పర్వతతృణము బలకరముగ, పుష్టిప్రదముగ, రుచికారిగ, పశువులకు యెల్లప్పుడూ హితకరముగ యుండును.

వంశపత్రీతృణము పేర్లు.

శ్లో॥ వంశపత్రీ వంశదలా జీరికా జీర్ణపత్రికా॥

వంశపత్రి, వంశదల, జీరికా, జీర్ణపత్రికా ఇవి వంశపత్రీతృణ సంస్కృత నామములు. కన్నడము — బిదిరయెలె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వంశపత్రీను మధురా శిశిరాపిత్తనాశినీ।
రక్తదోషహరారుచ్యా పశూనాం దుగ్ధదాయినీ॥

వంశపత్రీతృణము మధురముగ, శీతలముగ, పిత్తనాశకముగ, రక్తదోషహరముగ, రుచికరముగ పశువులకు క్షీరములను కలిగించునదిగ యుండును.

దానికిగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వంశపత్రాగ్ని పాచనోష్ణో హృద్వస్తిగద నాశనః॥

వంశపత్రి తృణదానికము పచనమొనర్చునదిగ, వేడిగ, యుండును. మరియు హృదయరోగములను, వస్తిదోషములను హరించును.

మంథానకతృణము పేర్లు.

శ్లో॥ మంథానకస్తు హారితోదృఢమూల తృణాధిపః॥

మంథానక, హారిత, దృఢమూల, తృణాధిప ఇవి మంథానకతృణ సంస్కృత నామములు. కన్నడము — మారనల్లి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ స్నిగ్ధోదేను ప్రియోదోగ్ధా మధురో బహువీర్యకః॥

మంథానకతృణము స్నిగ్ధముగ, పశువులకు హితవుగ, క్షీరజనకముగ, మధురముగ, అధిక ధాతువృద్ధి గలదిగయుండును.

పల్లివాహతృణము పేర్లు.

శ్లో॥ పల్లివాహో దీర్ఘతృణః సుపత్ర స్తామ్రవర్ణకః॥

పల్లివాహ, దీర్ఘతృణ, సుపత్ర, తామ్రవర్ణక ఇవి పల్లివాహతృణ సంస్కృత నామములు. కన్నడము — పరోతె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అదృష్టః శాకపత్రాదిః పశూనామబలప్రదః॥

దుర్లభముగా లభించును. ... మొదలగునవి ... కలుగును.

లవణతృణముపేర్లు.

శ్లో॥ లవణతృణం లోణతృణంతృణామ్లం పటుతృణ కపమ్లకాండంచ॥

లవణతృణ, లోణతృణ, తృణామ్ల, పటుతృణ, అమ్లకాండ ఇవి లవణతృణ సంస్కృతనామములు. కన్నడము — హుల్లు.

గుణముగాజనిఘంటు.

శ్లో॥ పటుతృణంలవణామ్లం కషాయ న్తన్య మక్షీవృద్ధికరం॥

లవణతృణము క్షారమును. పులుపుగను. వగరుగను, ఆవులకు క్షీరములను వృద్ధిపరచునదిగా యుండును.

పర్వాంధతృణము పేర్లు.

శ్లో॥ పర్వాంధః కంటకీపత్రః పర్వాంధాపర్వాంధాదసా॥

పర్వాంధ, కంటకీపత్ర, పర్వాంధా, పర్వాంధా ఇవి పర్వాంధతృణ సంస్కృత నామములు. కన్నడము — కొంబెహుల్లు.

గుణముగాజనిఘంటు.

శ్లో॥ పర్వాంధా సమవీర్యస్యా త్తిక్తాక్షారావసారిణీ। తత్కాలత ప్తిహాత
స్యనిర్గాసంరోపణకోపరా। దీర్ఘామధ్యాతథాహ్రస్వాపర్వాంధాత్రివి
ధాస్మృతా। రసవీర్యవిపాకేవ మధ్యమాగుణదాయికా॥

పర్వాంధతృణము సమవీర్యముగలదిగ, చేదుగ, క్షారముగ, విరేచనకారిగ, తత్కాలమందు కలిగిన గాయమును, వ్రణమును, పూరింపజేసినదిగా యుండును. ఇది పొడవుగాను, పొట్టిగాను, అధికమధ్యముగాను, మూడువిధములుగా యుండును, రసవీర్య విపాకములందు మధ్యగుణము కలిగినది.

గుండతృణము పేర్లు.

శ్లో॥ గుండస్సుకాండోస్యా దీర్ఘకాండ స్త్రికోణకః।
ఛత్రగుచ్ఛస్సితపత్రః నీలపత్రిస్త్రిధారకః॥

గుండ, సుకాండ, దీర్ఘకాండ, త్రికోణక, ఛత్రగుచ్ఛ, సితపత్ర, నీలపత్ర, త్రిధారక ఇవి గుండతృణ సంస్కృతనామములు. కన్నడము — హూతుకేదు.

వృత్తగుండతృణముపేర్లు.

శ్లో॥ వృత్తగుండో పరోన్యత్తో దీర్ఘనాలో జలాశ్రయః।
తత్రస్థూలో లఘుశ్చాన్యః స్త్రిధాయం ద్వాదశాభిదః॥

వృత్తగుండ, దీర్ఘనాల, పరోవృత్త, జలాశ్రయ ఇవి వృత్తగుండతృణ సంస్కృతనామములు. ఇది పెద్దది చిన్నది రెండు భేదములుగలిగి పదిరెండుపేర్లు గలిగియుండును.

ద్వయగుణముగాజనిఘంటు.

శ్లో॥ గుండాస్తు మధురాః శీతాః కఫపిత్తాతిసారహాః।
దాహార క్తహరా స్తేషాం మధ్యస్థూలతరోధికః॥

గుండతృణము వృత్తగుండతృణము రెండును మధురముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, అతిసారమును, తాపమును, రక్తదోషమును హరించును. రెండింటిలోను స్థూల



తృణము అధికగుణము గలిగియుండును.

చణికాతృణముపేర్లు.

శ్లో॥ చణికాదుగ్ధదా గాల్యాసునీలా క్షేత్రజాహిమా॥

చణికా, దుగ్ధదా, గాల్యా, సునీలా, క్షేత్రజా, హిమా, ఇవి చణికాతృణ సంస్కృత నామములు. కన్నడము — చణగియహుల్లు.

గుణముగాజనిఘంటు.

శ్లో॥ వృష్యాబల్యాతిమధురా బీజైః పశుహితాతృణైః॥

చణికాతృణబీజములు ధాతువృద్ధిగ, బలకరముగ, అధికమధురముగ యుండును. తృణము పశువులకు హితమైనది.

గుండాసినీతృణముపేర్లు.

శ్లో॥ గుండాసినీతుగుండా గుండాలాగుచ్ఛమూలికాచిపిటా।
తృణపత్రిజలావాసా పృథులా సువిష్టరావనవాహ్వా॥

గుండాసినీ, గుండా, గుండాల, గుచ్ఛమూలికా, చిపిట, తృణపత్రి, జలావాసా, పృథుల, సువిష్టర ఇవిగుండాసినీతృణ సంస్కృతనామములు.

గుణముగాజనిఘంటు.

శ్లో॥ గుండాసినీకటుస్స్వాదుః పిత్తదాహశ్రమాపహా।
తిక్తోష్ణాకషాయఘుఘ్నీచ వ్రణదోషనిబర్హిణీ॥

గుండాసినీతృణము కారముగ, మధురముగ, పిత్తమును, తాపమును, శ్రమను, హరింపజేసినదిగ చేదుగ, వేడిగ, వాపును నివారణచేయునదిగ, వ్రణదోషనాశకముగ యుండును.

శూలీతృణముపేర్లు.

శ్లో॥ శూలీతుశూలపత్రీస్యాదశాఖాధూమ్రమూలికా।
జలాశ్రయామృదులతా పిచ్ఛలామహిషీప్రియా॥

శూలి, శూలపత్రి, అశాఖా, ధూమ్రమూలికా, జలాశ్రయా, మృదులతా, పిచ్ఛలా, మహిషీప్రియ, ఇవి శూలీతృణ సంస్కృత నామములు. కన్నడము — రోగిలె.

గుణముగాజనిఘంటు.

శ్లో॥ శూలీతుపిచ్ఛలాచోష్ణా గురుగాల్యాబలప్రదా।
పిత్తదాహహరా రుచ్యా దుగ్ధవృద్ధిప్రదాయికా॥

శూలీతృణము పిచ్ఛలముగ, వేడిగ, గురుకరముగ, గాల్యముగ, బలప్రదముగ, పిత్తహరముగ, తాపనివారకముగ, రుచికరముగ, క్షీరములను వృద్ధిపరచునదిగ యుండును.

వివరణము.

ఈపైనవ్రాసిన్ని తృణజాతులలో బిల్వజాతృణము మొదలు, శూలీతృణ పర్యంతముగల ఇరువది నిమిదింటికి, కన్నడభాషలోమాత్రము నామములు కనుపించుచున్నవిగాన కన్నడదేశమందు ఈతృణముల ప్రచారముండవలెనని తలచవలెను.

గరికపేర్లు.

శ్లో॥ దూర్వాశతపర్వికా శీతకరీగోలోమీశతపర్వికా॥

దూర్వా, శష్పా, శితకరి, గోలోమీ, శతపర్వికా ఇవి గరికె సామాన్యనామ సంస్కృతనామములు. హిందీ — దూబ. కన్నడము — గరికె. అరవము — అరుగంపిల్లు. ఇంగ్లీషు — క్రీపింగుసినోడన్. (Creeping Cynodon. Sciendific (Cynodon Dactylon)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ దూర్వాఃకషాయా మధురాశ్చశీతాః పిత్తా తృషారోచకవాంతిహంత్ర్యః।
సదాహమూర్ఛా గ్రహభూతశాంతి శ్లేష్మశ్రమ ధ్వంసన తృప్తిదాశ్చ॥

గరికె వగరుగ, మధురముగ, శీతలముగ, తృప్తికరముగ యుండును. మరియు పిత్తమును, పిపాసను, అరుచిని, వాంతిని, తాపమును, మూర్ఛను, గ్రహపీడను, భూతబాధను, కఫమును, శ్రమను హరింపజేయును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ దూర్వాతురక్తపిత్తఘ్నీ కండూత్వగ్దోషనాశినీ॥

గరికె రక్తపిత్తమును, దురదను, చర్మదోషమును నాశనముచేయును. (ఇవి గరికెల సామాన్య నామగుణములు.

నల్లగరికపేర్లు.

శ్లో॥ నీలదూర్వా భార్గవికా రుహాచాశతపర్వికా।
హరితా శాద్వల సస్యా శ్చతపర్వాంగవేష్టకః॥

నీలదూర్వ, భార్గవిక, రుహా, శతపర్వికా, హరితా, శాద్వల, సస్యా, శతపర్వా, అంగవేష్టక, (అనంతా, భార్గవీ, శష్పా, సహస్రవీర్యా, శతవల్లి, శీతసంధి, శీతల, వామిని, శాంభవీ, శ్యామా, శితా, అమృతా, ధూర్త, శతగ్రంథి, అమరవల్లికా, శివా, శివేష్టా, మంగల, జయా, భూతహంత్రి, శతమూల, మహావశి, విజయా, గౌరీ, శాంతా, గుణా, నందా, మహౌషధి, హరపాలికా, తిక్తపర్వా, దుర్మరా, బహువీర్యా హరితాలీ, కచ్ఛరుహా, అమరీ, సౌమ్యా, శీతలీ, అసితాలతా ఇవి నల్లగరికె సంస్కృత నామములు. హిందీ — నీలదూబ. కన్నడము — హసుగరికె. ఇంగ్లీషు — Scindific (Panicum Dactelon)

గుణము భావప్రకాశ.

శ్లో॥ నీలదూర్వాహిమాతిక్తా మధురాతువరాహరేత్।
కఫపిత్తాస్రవీసర్ప తృష్ణాదాహత్వగామయాన్॥

నల్లగరికె శీతలముగ, చేదుగ, మధురముగ, వగరుగయుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును, విసర్పమును, పిపాసను, తాపమును, చర్మదోషములను హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ నీలదూర్వాతు మధురాతిక్తాశిశిరరోచనీ।
రక్తపిత్తాతిసారఘ్నీ కఫవాతజ్వరాపహా॥

నల్లగరికె మధురముగ, చేదుగ, శీతలముగ, రుచికరముగ యుండును. మరియు రక్తపిత్తమును, అతిసారమును, కఫమును, వాతమును, జ్వరమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నీలదూర్వాతుమధురాతిక్తా శీతారుచిప్రదా। సంజీవనీచతువరా
రక్తశుద్ధికరీమతా॥ రక్తపిత్తాతిసారఘ్నీ జ్వరపిత్తవమీహరా।



కఫంరక్తరుజంతృష్ణాం విసర్పంచ వినాశయేత్॥ దాహంచర్మ
దోషంచనాశయేదితికీర్తితా॥

నల్లగరికె మధురముగ, చేదుగ, శీతలముగ, రుచిప్రదముగ, సంజీవనివలె ఆరోగ్యకారిగ, వగరుగ, రక్తమును శుద్ధిపరచునదిగ యుండును. మరియు, రక్తపిత్తమును, అతిసారమును, జ్వరమును, పిత్తమును, వాంతిని, కఫమును, రక్తదోషమును, పిపాసను, విసర్పమును, తాపమును, చర్మదోషమును, నాశముచేయును.

తెల్లగరికపేర్లు.

శ్లో॥ శ్వేతదూర్వా శతవీర్యా గండాలీశకులాక్షకః।
గోలోమీసితదూర్వాచ శతపర్వాసితాలతా॥

శ్వేతదూర్వ, శతవీర్యా, గండాలీ, శకులాక్షక, గోలోమీ, సితదూర్వా, శతపర్వా, సితలత, (సితా, శ్వేత, సితాఖ్యా, చండ, ధవళి, భార్గవి, దుర్మర, గౌరీ, విష్ణుగ, అనకాంత, అనంతా, విద్యా, శ్వేతకాండ, ప్రచండ, విఘ్నశాసకాండ, సహస్రవీర్యా, శతస్రకాండ, సహస్రపర్వా, సురవల్లభ, సుభా, సుపర్వా, సితచ్ఛదా, స్వచ్ఛ, కచ్ఛాంతరుహా, శ్వేతదండా, విజ్వర, భంగలీ, భార్గవీ ఇవి తెల్లగరికె సంస్కృత నామములు. హిందీ — సఫేదుదూబ. కన్నడము — బిళియగరికె. అరవము — వెళ్ళరుగు.

గుణము భావప్రకాశ.

శ్లో॥ శ్వేతదూర్వా కషాయాస్యాత్స్వాద్వీతిక్తాచజీవనీ।
తిక్తాహిమావిసర్పాస్ర తృట్పిత్తకఫదాహహృత్॥

తెల్లగరికె వగరుగ, మధురముగ, ప్రాణమునకుహితవుగ, జీవమునిచ్చునదిగ, చేదుగ, శీతలముగ యుండును. మరియు విసర్పమును, రక్తదోషమును, పిపాసను, పిత్తమును, కఫమును, తాపమును హరింపజేయును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతదూర్వాతి శిశిరామధురావాంతిపిత్తజిత్।
ఆమాతిసార కాసఘ్నీరుచ్యాదాహ తృషాపహా॥

తెల్లగరికె అధికశీతలముగ, మధురముగ, రుచికారిగ యుండును. మరియు వాంతిని, పిత్తమును, ఆమమును, అతిసారమును, దగ్గును, తాపమును, పిపాసను హరించును.

పోతుగరికపేర్లు.

శ్లో॥ గండదూర్వాతుగండాలి తీవ్రామత్స్యాక్షికాపిచ।
జలస్థాగ్రంథిపర్ణీచ బాహ్లీచ శకులాదనీ॥

గండదూర్వ, గండాలి, తీవ్రా, మత్స్యాక్షిక, జలస్థా, గ్రంథిపర్ణీ, బాహ్లీ, శకులాదనీ, (శకులాక్షక, అతితీవ్రా, మత్స్యాలి, మత్స్యాక్షి, గ్రంథిల, వారుణీ, అతినేత్ర, శ్యామగ్రంథి, రుచిపత్రా, శ్యామకాండ, కలాయ, శకులాక్షీ, చిత్రా, ఉరుగంధా, వహ్నినాశి, వారుణీ ఇవి పోతుగరికె సంస్కృతనామములు. హిందీ — గాండరదూబ. కన్నడము — మీనగర్తె. అరవము — కొడి అరుగు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గండదూర్వాతు మధురావాత పిత్తజ్వరాపహా।
శిశిరాద్వంద్వదోషఘ్నీ భ్రమతృష్ణాశ్రమాపహా॥

పోతుగరికె మధురముగ, శీతలముగ యుండును. మరియు దాహమును, పిత్తమును, జ్వరమును, వ్రణదోషములును, భ్రమను, పిపాసను, శ్రమను హరించును.

మరియుభావప్రకాశ,

శ్లో॥ గండదూర్వా హిమాలోహాద్రావిణీగ్రాహిణీలఘుః।
తిక్తాకషాయా మధురావాతకృత్కటుపాకినీ॥
దాహతృష్ణాబలాసాస్రకుష్ఠపిత్తజ్వరాపహా॥

పోతుగరికె శీతలముగ, లోహమును కరిగించునదిగ, మలబద్ధకరముగ, తేలికగ, చేదుగ, వగరుగ, మధురముగ, వాతజనకముగ, కటుపక్వముగ యుండును. మరియు తాపమును, పిపాసను, కఫమును, రక్తదోషమును, కుష్ఠును, పిత్తమును, జ్వరమును హరింపజేయును.

త్రివిధగరికెలగుణము ధన్వంతరినిఘంటు.

శ్లో॥ దూర్వాత్రయం భవేత్తిక్తం రక్తపిత్తకఫాపహం।
దాహతృష్ణావిసర్పాది కండూకుష్ఠవినాశనః॥

నల్లగరికె, తెల్లగరికె, పోతుగరికె, మూడును చేదుకలవి. మరియు రక్తపిత్తమును, కఫమును, తాపమును, పిపాసను, విసర్పమును, దురదను, కుష్ఠును నాశముచేయును.

మాలగరికెపేళ్లు.

శ్లో॥ మాలదూర్వా పల్లిదూర్వా విదూర్వా మాల్రగంధికా।
మాల్రగంధీ గ్రంథిదూర్వా సితాఖ్యార్వల్లరీచసా॥

మాలదూర్వా, పల్లిదూర్వా, విదూర్వా, మాలగ్రంధికా, మాలగ్రంధి, గ్రంథిదూర్వా, సితాఖ్యా, వల్లరీ, (అవిదూర్వా, మాలాగ్రంథి, గ్రంథిలా, గ్రంథిమాలా, రోమస్వర్వా, పర్వవల్లీ, బల్లిదూర్వా, ఇవి మాలగరికె సంస్కృత నామములు. హిందీ — మాలదూబ. కన్నడము — పల్లిగరుకె.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ బల్లిదూర్వాసుమధురాతిక్తాచ శిశిరాచసా।
పిత్తదోషప్రశమనీ కఫవాంతి తృషాపహా॥

మాలగరికె మధురముగ, చేదుగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, వాంతిని, పిపాసను హరింపజేయును.

## వివరణము.

నల్లగరికె (శతపర్వగరికె) తెల్లగరికె, పోతుగరికె, మాలగరికెయను గరికె నాలుగువిధములైనవి. నల్లగరికెయనునది భూమిభేదము ననుసరించి, ఆకుపచ్చగ, లేకకొంచెము నలుపురంగుగలిగి సన్నని ఆకులతో రెండు మూడంగుళములకొక కణుపుగల సన్నని కాండములతో భూమినంటి ప్రతికణుపునొద్దను వేరులు భూమిలో నాటుకొనుచు పెరుగుచూ యెల్లపుడూ వ్యాపించుచుండును. ప్రతికణుపునొద్దను పిల్లలువేసి వ్యాపించు చుండును. గాన దీనికి అది అంతముయుండును. ఇది సర్వత్రాయుండును. తెల్లగరికెయు, నల్లగరికెవలె వ్యాపించి పెరుగుచుండును. కాని ఆకులు కాడ తెలుపు రంగుగాయుండును. ఇది స్వల్పముగా అచ్చటచ్చట యుండును. గాని విశేషముగాయుండదు.

పోతుగరికె నైగరికెవలెనే కాండములు ఆకులు కణుపులు గలిగియుండి గుబురుగా నిలువబడియుండును.



మాలగరికెయు నల్లగరికెవలెనే అన్నిలక్షణములు గలిగియుండి వ్యాపించును. గాని ఆకులు, కాండములు లావుగయుండి ప్రతికణుపున వేరులు వేయుచుండును. ఉపయోగమందు దీనిసాధ్యక మలదాదేదు. మాత్రరేచనమాత్రములు,

శంఖపుష్పిపేళ్లు.

శ్లో॥ శంఖపుష్పీసుపుష్పీచ శంఖాహ్వాకంబుమాలినీ।
శితపుష్పీ కంబుపుష్పీ మేధ్యావనవిలాసినీ॥

శంఖపుష్పీ, సుపుష్పీ, శంఖాహ్వా, కంబుమాలినీ, శితపుష్పీ, కంబుపుష్పీ, మేధ్యా, వనవిలాసినీ, (మాంగల్యకుసుమా, చండా, మలవినాశినీ, కిరీటి, శంఖకుసుమా, భూలగ్నా, శంఖనాలినీ, వనమాలినీ, ఇరా, మాకృతపదా, శ్వేతకుసుమా, హేసాంగా ఇవి శంఖపుష్పిపర్యాయ సంస్కృత నామములు. హిందీ — శంఖహులీ, కోడిలా, శంఖపుష్పి. కన్నడము — సుబ్బిప్పి. Scinlific (Enoevwlus reeta.)

రక్తపుష్పపేళ్లు.

శ్లో॥ అన్యాప్రక్తపుష్పీస్యా శ్శంఖపుష్పీసుపుష్పికా॥

అన్యశంఖపుష్పీ, రక్తపుష్పీ, సుపుష్పికా, శంఖపుష్పీ, (రక్తపుష్పికా ఇది రక్తపుష్ప సంస్కృతనామములు. (యెఱుపుశంఖపుష్పి.) Scinlific (Evocerwlus alsindoies.)

విష్ణుకాంతపేళ్లు.

శ్లో॥ విష్ణుకాంతా హరికాంతా నీలపుష్పాపరాజితా।
నీలకాంతా సతోనాచ విక్రాంతాచర్దికాచనా॥

విష్ణుకాంతా, హరికాంతా, నీలపుష్పా, పరాజితా, నీలకాంతా, సతోనా, విక్రాంతా, ఛర్దికా ఇవి విష్ణుకాంత సంస్కృత నామములు. (నీలశంఖపుష్పి.) Scinlifi (Evoconlus hirsutus.)

శంఖపుష్పిగుణము భావప్రకాశ.

శ్లో॥ శంఖపుష్పీ సరామేధ్యా వృష్యా మానసరోగహృత్।
రసాయనీ కషాయోష్ణా స్మృతికాంతిబలాగ్నిదా॥
దోషాపస్మార భూతాశ్రీ కుష్ఠకృమి విషప్రణుత్॥

శంఖపుష్పి, విరేచనముగ వ్యాపించునదిగ, మేధాజనకముగ, ధాతువృద్ధిగ, మానసరోగహరముగ రసాయనముగ, వగరుగ, వేడిగ, స్మృతిని, శరీరకాంతిని, బలమును, జఠరాగ్నిని, వృద్ధిచేయునదిగ యుండును. మరియు అపస్మారదోషమును, భూతబాధను, దరిద్రమును, కుష్ఠును, కృమిని, విషదోషములను నివృత్తిచేయును.

## నిఘంటురత్నాకరము.

శ్లో॥ శంఖాద్రిశంఖినీమేధ్యా శీతలావశ్యసిద్ధిదా। రసాయనీనరాణాస్యాత్ కించిదుష్ణాచతూవరా॥ స్మృతికాంతిబలాగ్నినాం వర్ధినీకటుకామతా। పాచకాయుః స్థిరకరీమాంగల్యా పిత్తనాశినీ॥ విషదోషమపస్మారం కఫం కృమివిషంహరేత్। కుష్ఠలూతాత్రిదోషఘ్నీ గ్రహదోషస్యనాశినీ॥ సర్వోపద్రవహాపోక్తా రక్తానీలాగుణైస్సమా॥

తెల్లశంఖపుష్పి మేధాజనకముగ, శీతలముగ, వశీకరణశక్తిగలదిగ, రసాయనముగ, శీఘ్రముగ వ్యాపించునదిగ, స్వరమును శుద్ధిపరచునదిగ, కాంతము కలదిగ, వగరుగ, స్మృతిని, దేహకాంతిని, బలమును, జఠరాగ్నిని, వృద్ధిపరచునదిగ, కారముగ, తీక్ష్ణకారిగ, ఆయువును వృద్ధిపరచునదిగ, మంగళకరముగ, పిత్తమును నాశము చేయునదిగ యుండును. మరియు విషదోషమును, అపస్మారమును, కఫమును, కృమిని, విషమును, కుష్ఠును, పాలెపురుగువిషమును, త్రిదోషములను, గ్రహదోషములను, సమస్త ఉపద్రవములను హరించును. యెఱ్ఱపువ్వుల శంఖపుష్పి, (రక్తపురుష) నీలపుష్పముల శంఖపుష్పి, (విష్ణుకాంత) కూడా శంఖపుష్పితో సమానగుణములుగలవి.

దాళివకగుణములర్క-ప్రకాశ.

శ్లో॥ శంఖపుష్ప్యావిషహారిః కాంతిస్మృతిబలాగ్నిదః॥

శంఖపుష్పిదాళికము విషమును హరించును. మరియు శరీరకాంతిని, స్మృతిని, బలమును, జఠరాగ్నిని వృద్ధిపరచును.

వివరణము.

శంఖపుష్పి, తెలుపు, యెరుపు, నీలపురంగుల పువ్వులచే మూడు భేదములు గలది. తెల్లపువ్వులుగలదానిని, శంఖపుష్పియనియు, యెఱ్ఱపువ్వులు గలదానిని రక్తపురుషయనియు, నీలపు పువ్వులుగలదానిని విష్ణుకాంతయనియు చెప్పుదురు. ఈ మూడును అల్పజాతిశుపలు. శంఖపుష్పి, సన్నని ఆకులు, తెల్లనిపూలు, గుండ్రని చిన్నకాయలు, గలిగి అడుగు యెత్తువఱకు యుండును. రక్తపురుష, కొంచెము పెద్దఆకులు, యెఱ్ఱనిపూలు, గుండ్రని చిన్నకాయలు, గలిగి అడుగు యెత్తువఱకు యుండును. విష్ణుకాంత, సరుచ ఆకులుగలిగి నీలపు పూవునుగలిగి, భూమినంటి వ్యాపించును. ఇది సర్వత్రా దొరకును. రక్తపురుష విశేషశక్తినిగూర్చి యూనానిగ్రంథముల చూడనగును. ఉపయోగమందు సర్వాంగములు. మాత్రఆదరకులు.

దుష్టపురీగ పేర్లు.

శ్లో॥ అర్క-పుష్పీ క్రూరకర్మా పయస్యా జలకాముకా॥

అర్క-పుష్పీ, క్రూరకర్మా, పయస్యా, జలకాముకా, (సూర్యవల్లీ, కటుంబినీ, క్షీరిణీ, వక్రశల్యా, దురాధర్షా, వికంటకా, శిఖా, ప్రహరవటీ, శీతలా, జలేరుహా, శితపర్ణీ, శీతపర్ణీ, అర్క-పుష్పికా, ఇది దుష్టపురీగ సంస్కృతనామములు. హిందీ—అంధాహులీ, అర్క-హులీ, దధియార, క్షీరవృక్ష, అర్క-పుష్ప. Scientific (Gynandropis pentaphylla)

గుణము భావప్రకాశ.

శ్లో॥ అర్క-పుష్పీ కృమి శ్లేష్మ మేహ పిత్త వికారజిత్॥

దుష్టపురీగ కృమిని, కఫమును, ప్రమేహమును, పిత్తవికారమును, హరించును,

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కటుంబినీతు మధురా గ్రాహికాచ రసాయనీ।
శీతలాచ వ్రణం పిత్తం కఫం రక్తరుజం తథా॥
కృమించ కంసు దోషంచ కుష్ఠంచైవ వినాశయేత్॥

దుష్టపురీగ మధురముగ, మలబద్ధముగ, రసాయనముగ, శీతలముగ, యుండును. మరియు వ్రణమును, పిత్తమును, కఫమును, రక్తదోషమును, కృమిని, దురదను, కుష్ఠును, నాశముచేయును.



దాళివకగుణము అర్క-ప్రకాశ.

శ్లో॥ అర్క-పుష్పా కృమి శ్లేష్మమేహ పిత్తవికారహా॥

దుష్టపురీగ దాళికము కృమిని, కఫమును, ప్రమేహమును, పిత్తవికారమును హరించును.

వివరణము.

దుష్టపురీగ చేలకంచెలు మొదలగువానిమీద విశేషముగా యుండును. దీని ఆంగములయందు పాలు యుండును. దీని పుష్పములు తెలుపుగా, గుత్తులుగా, సన్నని ముద్దలుగా యుండును. దీని కాయలు పైన రోమములుగు ముండ్లవంటివి యుండును. ఇది సర్వత్రాయుండును.

రెడ్డినానబాలుచెట్టు పేర్లు.

శ్లో॥ దుగ్ధఫేనీ పయఃఫేనీ ఫేనదుగ్ధాపయస్వినీ।
లూతారి వ్రణకేతుశ్చ గోజా పర్ణీచ సప్తధా॥

దుగ్ధఫేనీ, పయఃఫేనీ, ఫేనదుగ్ధా, పయస్వినీ, లూతారి, వ్రణకేతు, గోజాపర్ణీ, ఇవి రెడ్డినానబాలు సంస్కృతనామములు. హిందీ—దూధియా. కన్నడము—హాలుసొప్పు. అరవము—అమ్మాంపచ్చరిశి. Scientific (Enpharlia hirta).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ దుగ్ధఫేనీ కటుస్తిక్తా శిశిరా విషనాశినీ।
వ్రణాపసారిణీ రుచ్యా యుక్త్యాచైవ రసాయనీ॥

రెడ్డినానబాలు కారముగ, చేదుగ, శీతలముగ, విషనాశముగ, వ్రణహరముగ, రుచికరముగ, యుండును. యోగములతో యుక్తిగాచేర్చిన రసాయనకర్మ చేయును.

యఱ్ఱరెడ్డినానబాలుచెట్టు పేర్లు.

శ్లో॥ దుగ్ధికా స్వాదుపర్ణీస్యా క్షీరావిక్షీరిణీ తథా॥

దుగ్ధికా, స్వాదుపర్ణీ, క్షీరా, విక్షీరిణీ, (దుగ్ధీ, క్షీరాత్మికా, క్షీరీ, క్షీరావీ, మధుస్రవా, క్షీరిణీ, క్షీరావికా, గ్రాహిణీ, కచ్ఛురా, తామ్రమూలా, ఇవి యఱ్ఱరెడ్డినానబాలు సంస్కృతనామములు. హిందీ — దుద్ధీ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ దుగ్ధికోష్ణా గురూరూక్షా వాతలా గర్భకారిణీ।
స్వాదుక్షీరా కటుస్తిక్తా సృష్టమూత్రా మలాపహా॥
స్వాదుర్విష్టంభినీ వృష్యా కఫకుష్ఠ కృమిప్రణుత్॥

యఱ్ఱరెడ్డినానబాలు వేడిగ, గురుకరముగ, రూక్షముగ, వాతకరముగ, గర్భకారిణిగ, స్వాదిష్టమైన క్షీరములుగలదిగ, కారముగ, చేదుగ, మూత్రజనకముగ, మలహరముగ, మధురముగ, మలబద్ధముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు కఫమును, కుష్ఠును, కృమిదోషమును హరించును.

దాళివకగుణము అర్క-ప్రకాశ.

శ్లో॥ దుగ్ధికాయాః కఫకరోవృష్యః స్తంభీకృమి ప్రణుత్॥

యఱ్ఱరెడ్డినానబాలు దాళికము కఫకరముగ, ధాతువృద్ధిగ, స్తంభనముగ, కృమినిహారిణిగయుండును.

నాగార్జునిదుద్ధి పేర్లు.

శ్లో॥ నాగార్జునీ పయోవర్ణా యోగినీ లఘుదుద్ధికా ॥

నాగార్జుని, పయోవర్ణా, యోగినీ, లఘుదుద్ధికా, ఇవి నాగార్జునీదుద్ధి పేర్లు.— హింది — ... Sciendific Asclepias rosea.

గుణములు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ నాగార్జునీతు మధురా వృష్యా రూక్షా చ గ్రాహిణీ ।
తిక్తా చ వాతలా గర్భస్థాపనీ కటుకా పటుః ॥
ధాతువృద్ధికరీ హృద్యా చోష్ణా పారదబంధినీ ।
మలస్తంభకరీ మేహ కఫ కుష్ఠ క్రిమీన్ హరేత్ ॥

నాగార్జునదుద్ధి, మధురముగ, శుక్లవృద్ధిగ, రూక్షముగ, మలబద్ధముగ, చేదుగ, వాతకరముగ గర్భస్థాపనకరముగ, కారముగ, క్షారరసముగ, ధాతువృద్ధిగ, మనఃప్రియముగ, వేడిగ, పారదమును బంధించునదిగ, మలస్తంభనకరముగ యుండును. మరియు, ప్రమేహమును, కఫమును, కుష్ఠమును, క్రిమిదోషమును హరించును.

వివరణము.

రెడ్డివానబ్రాలు, అల్లుళాతిఘువ, ఇవి తెలుపు, ఎరుపు, రెండు భేదములుగా యుండును. దీని ఆకులు, పొడవుగ, గరుకుగలిగి యుండును. తెల్లదానికి ఆకు, కాడ, పుష్ప బీజపుగుత్తియంతయు తెలుపుగాయుండి కాడ, ఆకు, అన్నిభాగములలోను తెల్లనిపాలునుండును.

ఎఱ్ఱరెడ్డి వానబ్రాలుకూడా, తెల్లదాని ఆకారముగానేయుండి కాడ, ఆకు, పూగుత్తి మాత్రము ఎఱుపురంగుగా యుండును.

నాగార్జునదుద్ధి, భూమినంటిప్రాకును. దీని ఆకులు, బహుచిన్నవిగా, గుండ్రముగా యుండును. దీనికాడను, ఆకులకు కూడా తెల్లని పాలుయుండును. మూడును సర్వత్రా దొరకును.

నేలయుసిరిక పేర్లు.

శ్లో॥ భూమ్యామలీ తమాలీ చ తాలీ స్యాద్వలమాలికా ।
ఉచ్చటా దృఢపాదీ చ వితున్నా చ వితున్నికా ॥

భూమ్యామలీ, తమాలీ, తాలీ, తమాలికా, ఉచ్చటా, దృఢపాదీ, వితున్నా, వితున్నికా, (భూధాత్రీ), చామటా, వృష్యా, విషఘ్నీ, బహుపత్రికా, బహువీర్యా, అభిధయుదా, విశ్వపర్ణీ, హిమాలయా, జటా, వీరా, భూమ్యామలికా, శివా, బహుఫలా, భూమ్యామలకీ, క్షేత్రామలకీ, ఝూరికా, బహుపుష్పీ, అధ్యండా, అజటా, సూక్ష్మఫలా, క్షేత్రామలకీ, అఫలా, అమలా, అజటా, ఝటామలా, అమలజటా, తాగటీ, అహిమపవా, విశ్వపర్ణీ, అమరా, భూమ్యర్వా, దలసర్పిసీ, బహుపత్రా, సూక్ష్మదలా, ఆమలీ, తమాలినీ, పుత్రశ్రేణికా, హింగోలికా, మాతా, విషపర్ణా, వ్యంధా, భూమ్యాలీ, అర్ధవీర్యా, వారా, హంగోలికా, ఇవి నేలయుసిరిక సంస్కృత నామములు. హింది — భూఈఆమలా, భూమిఆవరా. కన్నడము — ఆరుర్నెల్లి, అరవము — కీల్వానెల్లి. Scienlipe (Phyllanthus Niruri.)

గుణములు భావప్రకాశ.

శ్లో॥ భూధాత్రీ వాతకృత్తిక్తా కషాయా మధురా హిమా ।
పిపాసా కాసపిత్తాస్ర కఫ కండూ క్షతాపహా ॥



నేలయుసిరిక, వాతజనకముగ, చేదుగ, వగరుగ, మధురముగ, శీతలముగ యుండును, మరియు పిపాసను, దగ్గును, పిత్తమును, రక్తదోషమును, కఫమును, దురదను, గాయమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ భూధాత్రీతు కషాయామ్లా పిత్తమేహవినాశనీ ।
శిశిరా మూత్రరోగార్తి శమనీ దాహనాశనీ ॥

నేలయుసిరిక, వగరుగ, పులుపుగ, పిత్తమును, ప్రమేహమును నాశముచేయునదిగ, శీతలముగ, మూత్రరోగబాధను, తాపమును, శమింపజేయునదిగ యుండును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ భూధాత్రీతు విశేషేణవిషఘ్నీ పుత్రదాయినీ ॥

నేలయుసిరిక, విశేషించి విషమునుహరించును. సంతానమును కలిగించును.

మరియు గణనిఘంటు.

భూధాత్రీతు హిమాతిక్తాకషాయామధురాలఘుః ।
రేచనీపాండుపిత్తాస్ర కఫకుష్ఠవిషాపహా ॥
జయత్ప్లీహం తృషాం దాహం హిక్కా కాసక్షతక్షయాన్ ॥

నేలయుసిరిక, శీతలముగ, చేదుగ, వగరుగ, మధురముగ, తేలికగ, విరేచనకారిగ యుండును. మరియు పాండువును, పిత్తమును, రక్తదోషమును, కఫమును, కుష్ఠమును, విషమును, శ్వాసను, దాహమును, తాపమును, ఎక్కిళ్ళను, దగ్గును, క్షతక్షయమును హరించును.

ధాన్వంతరిగుణములర్కప్రకాశ.

శ్లో॥ భూమ్యామలక్యాః కాసతృషాకఫ పాండుక్షతాపహా ॥

నేలయుసిరిక, దాహకము, దగ్గును, దాహమును, కఫమును, పాండురోగమును, గాయమును హరించును.

వివరణము.

నేలయుసిరిక, చాలాభేదములు గలది. ఉపయోగించు నేలయుసిరిక, సన్నని తెలుపుగల లేలగ ఆమలవంటి ఆకులు, ఆమలకింద సన్నని గట్టికాయలు గలదానిని కొండను, పొడవుగ, కొంచము నల్లగ ఆమలవంటి ఆకులు, ఆమలకింద కాయలు గలదానిని కొండను వాడుదురు. రెంటిలో జీలగపురంగుగ నుండు ఆమలుగలిగి, ఆమలకింద కాయలు గలదానిని కొండను వాడుదురు. రెంటిలో జీలగ ఆమలవంటి పరచ ఆమలది శ్రేష్ఠము. వాడుకయందు సర్వాంగములు, ఇది సర్వత్రా విశేషముగాదొరకును. మాత్ర రెండుమాషములు.

సరస్వతిచెట్టుపేర్లు.

శ్లో॥ బ్రహ్మీసరస్వతీసౌమ్యా సురశ్రేష్ఠా సువర్చలా ।
కపోతవేగా వైధాత్రీ దివ్యతేజా మహౌషధీ ॥

బ్రహ్మీ, సరస్వతీ, సౌమ్యా, సురశ్రేష్ఠా, సువర్చలా, కపోతవేగా, వైధాత్రీ, దివ్యతేజా, మహౌషధీ, (స్వయంభువీ, సోమలతా, సురేజ్యా, బ్రహ్మకన్యకా, మండూకమాతా, మత్స్యాక్షీ, మండూకీ, సురసా, మేధ్యా, వీరా, భారతీ, వరా, పరమేష్ఠినీ, దివ్యా, శారదీ, కపోతబంకా, సోమవల్లీ, వయఃస్థా, సోమవల్లరీ, సౌమ్యలతా, వరదా, ఆదిత్యవల్లీ, సునామా, సత్యనామా, వికారిణా, బ్రహ్మసోమా, దివ్యతేజా, తృష్టా, బ్రహ్మసువర్చలా, మేధస్సంపాదినీ, రోహిణికా, వాణీ, భారతీ,

హారీ ఇవి సరస్వతిచెట్టు సంస్కృత నామములు. హిందీ — బ్రహ్మీ, వరంబీ. కన్నడము — బాదం గ. అరవము — వల్లారై. Scinlific (Gratiola.)

మండూకపర్ణి పేర్లు. (సరస్వతిభేదము.)

మండూకపర్ణీ మండూకీ త్వాష్ట్రీ దివ్యా మహౌషధీ ।
కపోతవంకా మునికా లావణ్యా సోమవల్లరీ ॥

మండూకపర్ణి, మండూకీ, త్వాష్ట్రీ, దివ్యా, మహౌషధీ, కపోతవంకా, మునికా, లావణ్యా, సోమవల్లరీ, మండూకీ, భేకీ, (మండూకపర్ణికా, బ్రహ్మమండూకీ, సుప్రియా, దర్దరచ్ఛదా, సుప్రవర్తా, లఘుబ్రహ్మీ, జలోద్భవా ఇవి మండూకపర్ణి సంస్కృత నామములు. (రెండవ సరస్వతిచెట్టు.) హిందీ — బ్రహ్మమండూకి. Scirl.fi (Herpestes monnieria.)

గుణములు రాజనిఘంటువు.

శ్లో॥ బ్రహ్మీ హిమా కషాయా చ తిక్తా వాతాస్రపిత్తజిత్ ।
బుద్ధిం ప్రజ్ఞాం చ మేధాం చ కుర్యాదాయుష్యవర్ధనీ ॥

సరస్వతిచెట్టు శీతలముగ, వగరుగ, చేదుగ, వాతమును, రక్తదోషమును, పిత్తమును, హరించునదిగ, బుద్ధిని, ప్రజ్ఞను, తెలివిని, కలిగించునదిగ, ఆయువును వృద్ధిపరచునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ బ్రహ్మీ హిమా సరా తిక్తా లఘుర్మేధ్యా చ శీతలా ।
కషాయా మధురా స్వాదుపాకా యుష్యా రసాయనీ ॥
స్వర్యా స్మృతిప్రదా కుష్ఠ పాండు మేహాస్రకాసజిత్ ।
విషశోథ జ్వరహరీ తద్వన్మండూకపర్ణినీ ॥

సరస్వతిచెట్టు, శీతలముగ, విరేచనకారిగ, చేదుగ, తేలికగ, తెలివిని కలిగించునదిగ, చల్లగ, వగరుగ, మధురముగ, ఆయువును వృద్ధిపరచునదిగ, రసాయనముగ, (ఆయురారోగ్యముల నిచ్చునదిగ,) స్వరమును శుద్ధిపరచునదిగ, జ్ఞాపకశక్తిని కలిగించునదిగ యుండును. మరియు కుష్ఠును పాండును, ప్రమేహమును, రక్తదోషమును, దగ్గును, విషమును, వాపును, జ్వరమును హరించును. మండూకపర్ణి (రెండవ సరస్వతికికూడ ఇవేగుణములు కలవు.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బ్రహ్మీ శీతా కషాయా చ తిక్తా బుద్ధిప్రదా మతా । మేధ్యాయురగ్నిజననీ
సారకా స్వాదులా లఘుః ॥ కంఠశుద్ధికరీ హృద్యా స్మృతిదా చ రసాయనా ।
హృద్యా మేహం విషం కుష్ఠం పాండుం కాసం జ్వరం జయేత్ ॥ శోథ
కండూ ప్లీహ వాత రక్త పిత్తారుచీర్జయేత్ । శ్వాసం శోషం సర్వదోషం
కఫ వాతామయాంజయేత్ ॥ సర్వేప్యేతే గుణాః బ్రహ్మమండూక్యామపి
సంస్థితాః ॥

సరస్వతిచెట్టు, శీతలముగ, వగరుగ, చేదుగ, బుద్ధిని వృద్ధిపరచునదిగ, తెలివిని కలిగించునదిగ, ఆయువును పెంపొందించునదిగ, జఠరదీప్తినిచ్చునదిగ, విరేచనకారిగ, మధురముగ, తేలికగ, కంఠమును శుద్ధిపరచునదిగ, మనఃప్రియముగ యుండును. మరియు ప్రమేహమును, విషమును, కుష్ఠును, పాండును, దగ్గును, జ్వరమును, సంబాను, దురదను, ప్లీహను, వాతరక్తమును, పిత్తమును, అరుచిని, శ్వాసను, శోషను, సమస్తదోషములను, కఫమును, వాతవ్యాధులను నివర్తిచేయును.

రాజవల్లభనిఘంటువు.

శ్లో॥ వయస్స్థాపనీ బ్రహ్మీ మేధాయుర్బలవర్ధినీ ॥

సరస్వతిచెట్టు, యవ్వనమును నిలుపునది, తెలివిని, ఆయువును, బలమును, వర్ధిల్లజేయునదైయున్నది.

మరియు గుణనిఘంటువు.

శ్లో॥ బ్రహ్మీతు పిచ్ఛిలాయుష్యా సరోన్మాద విమర్దినీ ।
వయస్స్థాపనీ మేధ్యా వాక్స్వర స్మృతిదాపరా ॥
తిక్తా హృద్యా కటుః పాకే శ్వాసశ్లేష్మ నికృంతనీ ।

సరస్వతిచెట్టు పిచ్ఛిలముగ, ఆయువును వృద్ధిపరచునదిగ, విరేచనకారిగ, ఉన్మాదనాశకముగ, యవ్వనమును నిలుపునదిగ, తెలివినివృద్ధిపరచునదిగ, వాక్కును, స్వరమును, జ్ఞాపకశక్తిని కలిగించుట యందు శ్రేష్ఠముగ, చేదుగ, మనఃప్రియముగ, కటువిపాకముగ యుండును. మరియు శ్వాస, కఫములను నివారించును.

సరస్వతి ఆకుగుణము రాజవల్లభనిఘంటువు.

శ్లో॥ బ్రహ్మీ తు భేదినీ గుర్వీ మేధ్యా పిత్తకఫాపహా ॥

సరస్వతి ఆకుకూర విరేచనకారిగ, గురుకరముగ, తెలివిని కలిగించునదిగ, పిత్త, కఫములను హరించునదిగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ బ్రహ్మ్యర్కో బుద్ధిప్రదః ప్రోక్తః షణ్మాసాభ్యాం సతతం కవిః ॥

సరస్వతిచెట్టు ద్రావకము బుద్ధివృద్ధిచేయునదిగ, అరుమాసములు ద్రావకమును సేవించిన కవినిచేయునదిగ యుండును.

మండూకపర్ణి ఆకుగుణము రాజవల్లభనిఘంటువు.

శ్లో॥ మండూకపర్ణీ కాసఘ్నీ స్వాదుపాకా రసాయనీ ॥

మండూకపర్ణి రెండవసరస్వతిచెట్టు. ఆకుకూర, దగ్గును హరించును. మధుర పక్వమైనది, రసాయనము, (ఆయురారోగ్యముల నిచ్చునది).

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ బ్రహ్మమండూకజః పాండువిషశోథ జ్వరాన్ హరేత్ ॥

మండూకపర్ణి ద్రావకము పాండురోగమును, విషవికారమును, సంబాను, జ్వరమును హరించును.

వివరణము.

సరస్వతి (బ్రహ్మీ) ఇది తీగవలె వ్యాపించును. దీని ఆకులు కోమలముగా గుండ్రముగా చిన్నవిగా యుండును. మండూకపర్ణి, ఇదియు తుపగాబుట్టి లవలె వ్యాపించును. గాని ఆకులు మెంటి దానికన్నను చిన్నవి. రెండు అల్పమైనవి. ఇవి నీటిప్రదేశ భూములలోను, నల్లభూములలోను విశేషముగాయుండును. పాలకొల్లు, నరసాపురం ప్రాంతములలో విశేషముగా దొరుకును. ఉపయోగమునందు తీగ, ఆకులు, మాత్రమందుపయోగములు. దీనిద్వావాశకము, తెల్లచందనము, ప్రతినిధి పాల్చేని.

తుమ్మిచెట్టు పేర్లు.

శ్లో॥ ద్రోణపుష్పీ దీర్ఘపత్రా కుంభయోనిః కుటుంబికా ।
చిత్రాక్షుపః కుటుంబా చ సుపుష్పా చిత్రపత్రికా ॥

ద్రోణిపుష్పీ, దీర్ఘపత్రా, చంధరోమా, కురుంగిణా, చిత్రపుష్ప, కురుంబా, మధుప్రస్వా చిత్రపత్రికా, (ద్రోణికా, ఫలేపుష్పా, కుంపత్రీ), కృపకా, పాలింద్రీ, ఛత్రాక్షీ, ఛత్రగ, కాంపిల్య, వృక్షసారక, ఇవి తుమ్మిచెట్టు సంస్కృతనామములు. హిందీ—గూమా, గోమా. కన్నడము-తుంబె.
Scientific (Phlomis Zeylanica)

తుమ్మి గుణము రాజనిఘంటు.

శ్లో॥ ద్రోణపుష్పీ కటుః సోష్ణా రుచ్యా వాతకఫాపహా।
అగ్నిమాంద్యహరాచైవ పథ్యా శోథోపహారిణీ॥

తుమ్మిచెట్టు కారముగ, వేడిగ, రుచికరముగ యుండును. మరియు వాతమును, కఫమును, అగ్నిమాంద్యమును, వంజును హరించును. (పథ్యకారి.)

మరియు భావప్రకాశ.

శ్లో॥ ద్రోణపుష్పీ గురుః స్వాద్వీ రూక్షోష్ణా వాతపిత్తకృత్।
సతీక్ష్ణా లవణా స్వాదుపాకా కట్వీ చ భేదినీ॥
కఫామకామలా శోథ తమకశ్వాస జంతుజిత్॥

తుమ్మిచెట్టు గురుతరముగ, మధురముగ, రూక్షముగ, వేడిగ, వాతపిత్తములను కలిగించునదిగ తీక్ష్ణముగ, లవణరసముగ, మధురపక్వముగ, కారముగ, విరేచనకారిగ యుండును. మరియు కఫమును, ఆమమును, కామెర్లను, వాపును, తమకశ్వాసను, జంతువులను జయించును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ ద్రోణపుష్పీ కటుః సోష్ణా రుచ్యా వాతకఫాపహా।
అగ్నిమాంద్యహరాచైవ పక్షాఘాతస్య నాశినీ॥

తుమ్మిచెట్టు కారముగ, వేడిగ, రుచికరముగ, యుండును. మరియు వాతమును, కఫమును, అగ్నిమాంద్యమును, పక్షవాతమును నాశముచేయును.

ఆకుగుణము భావప్రకాశ.

శ్లో॥ ద్రోణపుష్పీదలం స్వాదు రూక్షం గురు చ పిత్తకృత్।
భేదనం కామలా శోథ మేహ జ్వర హరం కటుః॥

తుమ్మిఆకుకూర మధురముగ, రూక్షముగ, గురుతరముగ, పిత్తజనకముగ, విరేచనకారిగ, యుండును. మరియు కామెర్లను, వంజును, ప్రమేహమును, జ్వరమును, హరించును. కారముగలది.

దాళికగుణము అర్కప్రకాశ.

శ్లో॥ ద్రోణపుష్పాన్ల జ్వర శ్వాస కామలా శోథజంతుజిత్॥

తుమ్మిచెట్టుదాళికము జ్వరమును, శ్వాసను, కామెర్లను, వంజును, జంతువులను హరించును.

పెద్దతుమ్మిచెట్టుపేర్లు.

శ్లో॥ అన్యాచైవ మహాద్రోణికా కురుంబా దేవపూర్వకా॥
దివ్యపుష్పీ మహాద్రోణీ దేవకాంతా పదాహ్వయా॥

మహాద్రోణికా, కురుంబా, దేవపూర్వకా, దివ్యపుష్పీ, మహాద్రోణీ, దేవకాంతా, (దేవద్రోణీ) ఇవి పెద్దతుమ్మిచెట్టు సంస్కృతనామములు.



పెద్దతుమ్మిగుణము రాజనిఘంటు.

శ్లో॥ దేవద్రోణీ కటుస్తిక్తా మేధ్యా వాతార్తి భూతనుత్।
కఫమాంద్యాపహా చైవ యుక్త్యా రసశోధనీ॥

పెద్దతుమ్మిచెట్టు కారముగ, చేదుగ, మేధాజనకముగ యుండును. మరియు వాతబాధను, భూతపీడను, కఫమును, అగ్నిమాంద్యమును పోగొట్టును. బుద్ధిమంతులచే యుపయోగించబడిన పాదరసమును శోధించును.

వివరణము.

తుమ్మి పెద్దది, చిన్నది, రెండుభేదములు గలదగును. ఇవి పలకలుగల కొమ్మలు గలిగి, కణుపులమొద్దను, పొడవుగల ఆకులు. పూవులుగల గుత్తులు గలిగి యుండును, గణుపుమొద్దగలుగుత్తి అడుగునుండి రేకలుచేయుండి అసుత్తినుండి తెల్లని, నాగుపూవు ఆకారముగల పూవులుపూయును. ఆపూవు యొండిపోయిన తరువాత, అసుత్తిలో, బీజములు ఏర్పడును, రెంటికి పెద్ద, చిన్న తప్ప వేరుభేదములేదు. ఇవి సర్వత్రా దొరుకును. మాత్ర రెండుమాసములు. తుమ్మిపూలు ఆరతులము, అయిదుమిరియములు చేర్చి విషమజ్వరముగలవారికి జ్వరమువచ్చినపోలు నమిలించి మ్రింగించిన జ్వరము నిలచును. ఇట్లు మూడు రోజులు పదునూటవాళ్ళము యివ్వవలెను. తృతీయక, చాతుర్థిక జ్వరములకు-మాత్రము.

సూర్యకాంతపుచెట్టు పేర్లు.

శ్లో॥ ఆదిత్యభక్తా వరదార్కభక్తా సువర్చలా సూర్యలతార్కకాంతా।
మండూకపర్ణీ సురసంభవాచ సారిస్సుతేజార్కహితా రవీష్టా॥

ఆదిత్యభక్తా, వరదా, అర్కభక్తా, సువర్చలా, సూర్యలతా, అర్కకాంతా, మండూకపర్ణీ, సురసంభవా, సారి, సుతేజా, అర్కహితా, రవీష్టా, (మండూక, పర్యనామ్నీ, మార్తాండవల్లికా, సుకాంతా, భాస్కరేష్టా, సూర్యభక్తా, బదరా, (సూర్యావర్తా-రవిప్రియా) ఇవి సూర్యకాంతపుచెట్టు సంస్కృతనామములు. హిందీ—హురహుర. హులహులు. సోంచలీ. కన్నడము—ఆదిత. అరవము—సూర్యకాంతి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆదిత్యభక్తా శిశిరా సతిక్తా కటుస్తథోగ్రా కఫహారిణీచ।
త్వగ్దోష కండూ వ్రణ కుష్ఠ భూతగ్రహోగ్ర శీతజ్వర నాశినీచ॥

సూర్యకాంతపుచెట్టు శీతలముగ, చేదుగ, కారముగ, ఉగ్రముగ, యుండును. మరియు కఫమును, చర్మదోషమును, దురదను, వ్రణమును, కుష్ఠము, భూతబాధను, గ్రహపీడను, ఉగ్రమైన శీతజ్వరమును నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఆదిత్యభక్తా కటుకా శీతా తిక్తాతిపిత్తలా। రూక్షా స్వాద్వీచ పట్వీచ
కఫవాత వ్రణాపహా॥ శీతం జ్వరం భూతబాధాం గ్రహపీడాం వినాశ
యేత్। మేహం కృమీంశ్చ కుష్ఠంచ త్వగ్దోషంచ వినాశయేత్॥

సూర్యకాంతపుచెట్టు కారముగ, శీతలముగ, చేదుగ, అతిపిత్తముగ, రూక్షముగ, మధురముగ, ఉప్పుగ యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, శీతజ్వరమును, భూతబాధను, గ్రహపీడను, ప్రమేహమును, కృమిని, కుష్ఠము, చర్మదోషమును, నాశముచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ సువర్చలా హిమారూక్షా స్వాదుపాకా సరా గురుః ।
అపిత్తలాకటుః క్షారా విష్టంభ కఫవాతజిత్ ॥

సూర్యకాంతపుచెట్టు శీతలముగ, రూక్షముగ, మధురపక్వముగ, విరేచనకారిగ, గురుతర ముగ, అపిత్తకరముగ, కారముగ, క్షారరసముగ యుండును. మరియు మలబద్ధమును, కఫమును, వాత మును నివర్తిం జేయును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ సువర్చలా గురుః శీతా మూత్రలా కఫవాతజిత్ ॥

సూర్యకాంతపుచెట్టు గురుతరముగ, శీతలముగ, మూత్రజనకముగ యుండును. మరియు కఫ, వాతములను హరించును.

ద్వితీయ సూర్యకాంత గుణము భావప్రకాశ.

శ్లో॥ అన్యాతిక్తా కషాయోష్ణా సరా రూక్షా లఘుః కటుః ।
నిహంతి కఫపిత్తాస్ర శ్వాస కాసారుచి జ్వరాన్ ॥
విస్ఫోట కుష్ఠ మేహాస్ర యోనిరుక్కృమి పాండుతాః ॥

రెండవ సూర్యకాంతపుచెట్టు చేదుగ, వగరుగ, వేడిగ, విరేచనకారిగ, రూక్షముగ, తేలికగ కారముగ యుండును. మరియు కఫమును, పిత్తరక్తమును, శ్వాసను, దగ్గును, అరుచిని, జ్వరమును, విస్ఫోటమును, కుష్ఠును, ప్రమేహమును, రక్తదోషమును, యోనిరోగమును, కృమిని, పాండురో గమును హరించును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ అన్యోష్ణా కుష్ఠ మేహాశ్మ కృచ్ఛ్ర జ్వర హరాలఘుః ॥

రెండవ సూర్యకాంతపుచెట్టు వేడిగలది, కుష్ఠును, ప్రమేహమును, శిలామేహమును, మూ త్రకృచ్ఛ్రము, జ్వరమును హరించును. తేలికైనది.

ధాన్వంతరిగుణము అర్కప్రకాశ.

శ్లో॥ సూర్య ముఖ్యోద్భవః స్ఫోట యోనిరుక్కృమి పాండుహా ॥

సూర్యకాంతపుచెట్టు ధాన్యకము విస్ఫోటమును, యోనిరోగమును, కృమి వికారమును, పాండువును హరించును.

వివరణము.

సూర్యకాంతపుచెట్టు పూలవనములో వినోదమునకు వేసి పెంచెదరు. (దీనికి పొద్దుతిరుగు డుచెట్టనియును నామాంతరము గలదు, ఇది మూడుగజముల యెత్తువరకు పెరుగును. దీనిఆకులు గుండ్ర ముగా కొనలుగలిగి యుండును. పుష్పములు పచ్చగ, సూర్యబింబమువలె పెద్దవిగా, బహువినోదము గా సన్నని రేకలుగలిగి చాలా కాలమువరకు యుండి పండి, యెండి పోవును. పుష్పముసకు మధ్యను బొడ్డుయుండును. యెండినవెనుక బొడ్డునందు పొడవుగల బీజములుండును. ప్రతికొమ్మచివరను ఒకపు వ్వూను. ఇది సర్వత్రా దొరకును బ్రహ్మ సువర్చలా యనునది దీనిలోభేదము ప్రయోగమందువేరు, ఆకులు, పూవులు గ్రహింపబడు. మాత్ర రెండుమాషములు.



ఆదిత్యపత్రముపేర్లు.

శ్లో॥ ఆదిత్య పత్రోర్కదలార్కపత్రః స్యాత్ సూత్మ్యపత్ర స్తపనశ్చదశ్చ ।
కుష్ఠారి రర్కోవిటపః సుపత్రీ రవిప్రియోరశ్మిపతిశ్చ రుద్రః ॥

ఆదిత్యపత్ర, అర్కదలా, అర్కపత్ర, సూత్మ్యపత్ర, తపన, కుష్ఠారి, అర్కవిటప, సుప త్రీ, రవిప్రియ, రశ్మిపతి, రుద్ర ఇవి ఆదిత్యపత్ర సంస్కృత నామములు. (ఇదిసూర్యకాంతపు చెట్టు లోభేదము.)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఆదిత్యపత్రః కటుకారుష్ణా వీర్యః కఫాపహోవాతరుజాపహశ్చ ॥
సందీపనో జఠరగుల్మ హారీజ్ఞేయః సదారోచకనాశకశ్చ ॥

ఆదిత్యపత్రము కారముగ, ఉష్ణవీర్యముగ, జఠరదీప్తికరముగ యుండును. మరియు కఫ మును, వాతరోగమును, జఠరరోగమును, గుల్మమును, అరోచకమును నాశముచేయును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అదిత్యపత్రాగ్రి వీర్యోష్ణా కట్వీ సందీపనీమతా । స్వర్యారసాయనీ తిక్తాతు వరాచనరామతా ॥ రూక్షా ఉష్ణీవ్యసంపాత్రిక్తా కఫవాతవినాశనీ । రక్తదో షం జ్వరం శ్వాసం కాసం విస్ఫోటకంతథా ॥ కుష్ఠం మేహం చారుచించ యోని శూలతథాశ్మరీం ॥ మూత్రకృచ్ఛ్రం పాండురోగం గుల్మం చైవ వినాశయేత్ ॥

ఆదిత్యపత్రము ఉష్ణవీర్యముగ, కారముగ, జఠరదీప్తిగ, స్వరమునకుహితవుగ, రసాయన ముగ, చేదుగ, వగరుగ, విరేచనకారిగ, రూక్షముగ, తేలికగ యుండును. మరియు కఫమును, వాత మును, రక్తదోషమును, జ్వరమును, శ్వాసము, దగ్గును, విస్ఫోటమును, కుష్ఠును, ప్రమేహమును, అరుచి ని, యోనిశూలను, శిలామేహమును, మూత్రకృచ్ఛ్రము, పాండురోగమును, గుల్మమును నాశముచేయును.

వివరణము,

ఆదిత్యపత్రము (సూర్యకాంత చెట్టులోభేదము) ఇది చిన్నమొక్కగా చేలయందు విశేషము గాయుత్పన్నమగును. దీనికాడ యెర్రపురంగుగా యుండును. ఆకులు సన్నగా, పొడవుగా ఉదారంగు గా యుండును. దీనిప్రతికొమ్మ చివరను, సూర్యకాంతపు చెట్టువలెనే చక్రాకారముగాయుండు నమువన్నె రేఖలుగల యిందుపుగింజ విడల్పు పూలుపూయును. పూవుమధ్యబొడ్డుయుండును. ఇది సర్వత్రాదొరకును. ఉదరము, గుల్మము, గలరోగములను దీని సమూలరసముతో, లేక దీనిఆకులను చేర్చి కలిపిన జొన్నపిండి రొట్టెలను తినిపించిన జఠరసంబంధ వ్యాధులు నివర్తింపు నాకుకలదు.

చిత్రమూలముపేర్లు.

శ్లో॥ చిత్రకోహుతభుగ్వ్యాళో దారుణో దహనోరుణః ।
అగ్నిమాలీహవిఃపాచీ వహ్నినామా విశేషతః ॥

చిత్రక, హుతభుక్, వ్యాళ, దారుణ, దహన, అరుణ, అగ్నిమాలీ, హవిఃపాచీ, వహ్నినా మా, (అనలనామా, పీత, ఊషణ, అగ్ని, శార్దూల, చిత్రపాలీ, పటు, శిఖి, కృశాను, దహన, జ్యోతి, పాలక, అనల, వహ్ని, పావక, శబల, పాఠీ, ద్వీపీ, చిత్రాంగా, శూర, పాఠీన, వల్లరీ, హవి, హు తాశన, జ్యోతిష్మ, జ్వలన, శర, జ్వాల, దీపసంజ్ఞ, అమల, కృష్ణవర్త్మ, జాతవేద, బర్హి, విభాకర,

విభావసు, బహుభావు, వైశ్వానర, శిఖావాన్, శుచి, శుష్మ, సప్తార్చి, హిమారాతి, హిరణ్యరేతా, కాంబర, పాలీ, లోహితాంగ, మాలీ, పాఠీ, ఇవి చిత్రమూల సంస్కృత నామములు. హిందీ — చీతా, కన్నడము — చిత్రమూల. Scienlific (Pleembago Zeylanica.)

## యెఱ్ఱచిత్రమూలముపేర్లు.

శ్లో॥ కాలోవ్యాళః కాలమూలో అతిదీప్యో మార్జారోగ్నిర్దాహకః పావకశ్చ।
చిత్రాంగోయం రక్తచిత్రో మహాంగః స్యాద్రుదాహ్వశ్చిత్రకోన్యో గుణాఢ్యః॥

కాలవ్యాల, కాలమూల, అతిదీప్య, మార్జార, అగ్ని, దాహక, పావక, చిత్రాంగ, రక్తచిత్ర, మహాంగ, రుద్రాహ్వ, (కాలమూలక, అతిదీప్యక, రక్తచిత్రక, ఉమద్రుదాహ్వయ, ద్వయాగ్ని, పాఠీ, గ్రావాగ్ని, ఇవి యెఱ్ఱచిత్రమూల సంస్కృతనామములు. హిందీ — లాలచీతా, కన్నడము — కెంపుచిత్రమూల.

## గుణముభావప్రకాశ.

శ్లో॥ చిత్రకః కటుకః పాకే వహ్నికృత్పాచనోలఘుః।
రూక్షోష్ణో గ్రాహిణీ కుష్ఠశోథార్శః కృమికాసనుత్॥
వాతశ్లేష్మహరో గ్రాహీ వాతార్శః శ్లేష్మపిత్తహృత్॥

చిత్రమూలము కటుపక్వముగ, జఠరాగ్నిని వృద్ధిపరచునదిగ, తీక్ష్ణకారిగ, తేలికగ, రూక్షముగ, వేడిగ, మలబద్ధముగ యుండును. మరియు వస్థమును, సంజాను, మొలలను, క్రిమిని, దగ్గను, వాతమును, కఫమును, వాతమొలలను, కఫపిత్తమును హరించును.

## మరియురాజనిఘంటు.

శ్లో॥ చిత్రకోగ్నిసమః పాకేకటుః శోఫకఫాపహః।
వాతోదరార్శోగ్రహణీ క్రిమికండూతినాశనః॥

చిత్రమూలము అగ్నిసమముగ, పక్వమందు కటువుగ యుండును. మరియు సంజాను, కఫమును, వాతమును, ఉదరమును, మొలలను, గ్రహణిని, క్రిమిని, దురదను, నాశనముచేయును.

## మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ చిత్రకః పాచకోరూక్షో లఘురుష్ణోగ్నిప్రదీపనః। పాకేకటు గ్రాహకశ్చ తిక్తోష్ణో రుచిదోమతః॥ రసాయనోగ్నిసదృశః శోథకుష్ఠార్శకాసహా।
కృమీన్వాతోదరం కండూం యకృతం గ్రహణీంతథా॥ ఆమం క్షయం చోదరంచ నాశయేదితి కీర్తితః। కటుత్వాత్సహ పోక్తాస్తిక్తత్వా పిత్తనాశకః॥ ఉష్ణత్వాద్వాతహా ప్రోక్తో మునిభిః తత్త్వదర్శిభిః॥

చిత్రమూలము జీర్ణముచేయునదిగ, రూక్షముగ, తేలికగ, జఠరదీప్తికరముగ, కటుపక్వముగ, మలబద్ధకరముగ, చేదుగ, వేడిగ, రుచికరముగ, రసాయన (ఆయురారోగ్యముల నిచ్చునదిగ, అగ్నిసమానముగ,యుండును. మరియు సంజును, కుష్ఠును, మొలలను, దగ్గును, కృమిని, వాతోదరమును, దురదను, యకృతును, గ్రహణిని, ఆమమును, క్షయమును, ఉదరమును నాశముచేయును. ఇది కారము గలిగియుండుటవలన కఫమును, చేదుగలిగి యుండుటవలన పిత్తమును, వేడిగలిగి యుండుటవలన వాతమును నాశముచేయును. గాన త్రిదోషహరమైనది.



## దాహవకగుణములర్క ప్రకాశ.

శ్లో॥ చిత్రకస్యాగ్నికృత్కాసగ్రహణీకఫశోషహా॥

చిత్రమూలదాహకము జఠరదీప్తిగలది, దగ్గును, గ్రహణిని, కఫమును హరించును.

## యెఱ్ఱచిత్రమూలగుణము రాజనిఘంటు.

శ్లో॥ స్థూలకాయకరోరుచ్యః కుష్ఠఘ్నో రక్తచిత్రకః।
రసనియామకో లోహవేధకశ్చ రసాయనః॥

యెఱ్ఱచిత్రమూలము దేహమును స్థూలముచేయునది, రుచిగలది, కుష్ఠును హరించునది, రసమును బంధించునది, లోహమును వధించునది, రసాయనము (ఆయురారోగ్యముల పెంపొందునది.

## నల్లచిత్రమూలగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కేశాః కృష్ణాః ప్రజాయంతే కృష్ణచిత్రకభక్షణాత్।
కృష్ణ కుష్ఠం సముత్పాట్య గోభిరా ప్రాతమేవవా॥
క్షీరమధ్యే క్షిపేద్వాపిక్షీరం కృష్ణం ప్రజాయతే॥

నల్లచిత్రమూలమును భక్షించిన వెంట్రుకలు నల్లనగును, అవువాసనచూచినను లేక నల్లచిత్రమూలమును తెచ్చి పాలలో వేసినను పాలునల్లనగును.

## వివరణము.

చిత్రమూలము క్షుపజాతిచెట్టు, ఇది గజము యెత్తువరకు పెరుగును. కొమ్మలు ఆకుపచ్చ తాట్లుగలిగి యుండును. ఆకులు గుండ్రముగ నునుపుగలిగి, నిగనిగలాడుచూ మెరయుచుండును. తెల్లచిత్రమూలము, తెల్లని చిన్న పూలు పూయును. యెఱ్ఱది యెఱ్ఱపూలు పూయును. నల్లది నల్లపూలు పూయును. మరియు కాడ, ఆకులు కూడా అట్టిరంగుయుండును. తెల్లచిత్రమూలము సర్వత్రా దొరకును. యెఱ్ఱచిత్రమూలము అచ్చటచ్చట అరుదుగా దొరకును, నల్లది యీ ప్రాంతములలేదు ఉపయోగమందు వేరుచెక్క వాడెదరు. దీని ప్రతినిధి పిప్పలిమూలము లేక అక్కలకర్ర, దీనిదర్పనాశకము, రూమము స్తగి, పచ్చచందనము. మాత్రి ఒకమాసము.

## సదాపచెట్టుపేర్లు.

శ్లో॥ శతపుష్పా శతాహ్వాచ మధురా కారవీ మిసిః।
అతిలంబీ సితచ్ఛత్రా సంహితా ఛత్రికాపిచ॥

శతపుష్పా, శతాహ్వా, మధురా, కారవీ, మిసి, అతిలంబీ, సితచ్ఛత్రా, సంహితా, ఛత్రికా, (శతాక్షీ, శతపుష్పికా, తాలపర్ణీ, మాధురీ, కోశకా, ఛత్రా, కాశేయ, కాలీన, ఘోషా, అతిచ్ఛత్రా, అవాక్పుష్పీ, సంఘాతపత్రికా, వజ్రపుష్పీ, సుపుష్పికా, శతప్రసూనా, బహులా, పుష్పాహ్వా, శతపత్రికా, పోతి, అతిచ్ఛత్రా, శీతశివా, వనజా, అహిపుష్పీ, సంహ్వాతచ్ఛత్రా, సురూపికా, మాగధీ, కరభి, గణికా, వాశ్పతి ఇవి సదాపచెట్టు సంస్కృత నామములు. హిందీ — సోయా. కన్నడము — సంబసిగె. అరవము — సదకుప్పి. Sciendific (Peucedam-kraveolens.)

## గుణము భావప్రకాశ.

శ్లో॥ శతపుష్పా లఘుస్తీక్ష్ణా పిత్తకృద్దీపనీ కటుః।
ఉష్ణా జ్వరానిలశ్లేష్మవ్రణశూలాక్షిరోగహృత్॥

సదాపచెట్టు, తేలికగ, తీక్ష్ణముగ, పిత్తజనకముగ, జఠరదీప్తిగ, కారముగ, వేడిగ యుండును, మరియు జ్వరమును, వాతమును, కఫమును. వ్రణమును, శూలను, నేత్రరోగములను హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ శతాహ్వాతు కటు స్తిక్తా స్నిగ్ధా శ్లేష్మాతిసారనుత్ ॥
జ్వర నేత్ర వ్రణ ఘ్నీచ వస్తి కర్మణి శస్యతే ॥

సదాపచెట్టు, కారముగ, చేదుగ, స్నిగ్ధముగ యుండును. మరియు కఫమును, అతిసారమును, జ్వరమును, నేత్రవ్యాధులను, వ్రణమును హరించును. మరియు వస్తికర్మకు యోగ్యమైనది.

మరియుగుణనిఘంటు.

శ్లో॥ శతపుష్పా కటు స్తిక్తా తీక్ష్ణోష్ణా దీపనీ లఘుః ।
పిత్తలా కఫ వాతఘ్నీ విశేషా ద్యోని శూలనుత్ ॥

సదాప, కారముగ, చేదుగ, తీక్ష్ణముగ, వేడిగ, జఠరమును దీపింపజేయునదిగ, తేలికగ, పిత్తజనకముగ, కఫమును, వాతమును హరించునదిగ యుండును. విశేషించి యోనిశూలను హరించును.

ఆకుగుణము రాజనిఘంటు.

శ్లో॥ శత పుష్పాదలం సోష్ణం మధురం గుల్మ శూలజిత్ ।
వాతఘ్నం దీపనం పథ్యం పిత్తకృ ద్రుచిదాయకం ॥

సదాపఆకు, వేడిగ, మధురముగ, గుల్మమును, శూలను, వాతమును హరించునదిగ, జఠర దీప్తికరముగ, పథ్యకారిగ, పిత్తజనకముగ, రుచికరముగ యుండును.

ద్రావకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ మిశ్యా జ్వరా నిల శ్లేష్మ వ్రణ శూలా క్షిరోగహృత్ ।

సదాపచెట్టు ద్రావకము జ్వరమును, వాతమును, కఫమును, వ్రణమును, శూలను, నేత్ర రోగములను హరించును.

వివరణము.

సదాప. కూపమాతిచెట్టు, ఇది దొడ్లలోను, తోటలలోను పెంచెదరు. ఇది బహువర్షమైనచెట్టు, దీనిఆకులు, బహుసన్నముగా అందముగా నుబురుగా యుండును. ప్రతికొమ్మ చివరను, వెడల్పుగల గెలగా సన్నని పచ్చని పూలు పూసి బహువినోదముగా సువాసనగాయుండును. దీనిఆకును బాలుర జఠరవ్యాధులలో ఎక్కువగా యుపయోగింతురు. ఇది సర్వత్ర ప్రసిద్ధము పూలుపండి ఎండినవెనుక బీజములుండును. ఉపయోగమందు సర్వాంగములు వాడెదరు. దూత్ర మానము మొదలు ఆరు మాసములవర్కు.

సదాపరూపము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ శతపుష్పా సూక్ష్మపత్రా పీత పుష్పాతి ఛత్రకా ।
ప్రసిద్ధా క్షేత్ర విఖ్యాతా దీపనోక్తా మహర్షి భిః ॥

సదాపచెట్టు, సన్నని ఆకులుగలిగి, పచ్చని పూలగుత్తులు గలిగి పొలములలో ప్రసిద్ధముగా యుత్పన్న మగును. జఠరదీప్తిగలదని మహాఋషుల యభిప్రాయము,



నేలవేముచెట్టుపేర్లు.

శ్లో॥ భూనింబో నార్య తిక్తః స్యాత్ కైరాతో రామసేవకః ।
కైరాతి క్తకో హైమః కాండతిక్తః కిరాతకః ॥

భూనింబ, అనార్యతిక్త, కైరాత, రామసేనక, కిరాతతిక్తక, హైమ, కాండతిక్త, కిరాతక, కైరాతక, కైరాతతిక్త, కటుతిక్త, కిరాత, నార్యతిక్త, తిక్తక, చిరతిక్త, సుతిక్తక, చిరాటిక, కైరాతక, కైరాతతిక్త, కాండతిక్తక, ఇవి నేలవము సంస్కృత నామములు. హిందీ=చిరాయతా. కన్నడము – నేలబేవు. అరవము— నిలవేంబు. Sciendific (Ophelia Cherafa.)

గుణము భావప్రకాశ.

శ్లో॥ కిరాతః సారకో రూక్షః శీతల స్తిక్త కోలఘుః ।
సన్నిపాతజ్వర శ్వాస కఫ పిత్తాస్ర దాహనుత్ ॥
కాస శోథ తృషా కుష్ఠ జ్వర వ్రణ కృమి ప్రణుత్ ॥

నేలవేము, విరేచనకారిగ, రూక్షముగ, శీతలముగ, చేదుగ, తేలికగ యుండును. మరియు సన్నిపాతజ్వరమును, శ్వాసను, కఫమును, పిత్తమును రక్తదోషమును, తాపమును, దగ్గును, నంజును, పిపాసను, కుష్ఠను, జ్వరమును, వ్రణమును, కృమిని నివారణ చేయును.

మరియురాజనిఘంటు॥

శ్లో॥ భూనింబో వాతల స్తిక్తః కఫ పిత్త జ్వరాపహః ।
వ్రణ సంరోపణః పథ్యః కుష్ఠ కండూతి శోఫనుత్ ॥

నేలవేము, వాతకరముగ, చేదుగ, వ్రణరోపణముగ, పథ్యకరముగ యుండును. మరియు కఫమును, పిత్తమును, జ్వరమును, కుష్ఠను, దురదను, నంజును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ భూనింబో వాతల స్తిక్తో వ్రణ రోపణ కారకః । సరః శీతః పథ్యకరో లఘూ రూక్ష స్తృషాపహః ॥ కఫం పిత్తం జ్వరం కుష్ఠం కండూం శోథం కృమిం స్తథా సన్నిపాతజ్వరం దాహం శూలం మేహం వ్రణం తథా ॥ శ్వాసం కాసంచ ప్రదరం శోషం చార్శో రుచిం జయేత్ ॥

నేలవేము వాతలముగ, చేదుగ, వ్రణరోపణముగ, విరేచనకారిగ, శీతలముగ, పథ్యకరముగ, తేలికగ, రూక్షముగ యుండును. మరియు పిపాసను, కఫమును, పిత్తమును, జ్వరమును, కుష్ఠను, దురదను, వాపును, కృమిని సన్నిపాత జ్వరమును, తాపమును, శూలను, ప్రమేహమును, వ్రణమును, శ్వాసను, దగ్గును, ప్రదరమును, శోషను, మొలలను, అరుచిని జయించును.

ద్రావకగుణముఅర్కప్రకాశ.

శ్లో॥ భూనింబస్య తృషా కుష్ఠ జ్వర వ్రణ కృమి ప్రణుత్ ॥

నేలవేము ద్రావకము దాహమును, కుష్ఠను, జ్వరమును, వ్రణమును, కృమిని హరించును.

వివరణము,

నేలవేము మిరపచెట్టువలె యుండును. గాని మిరపచెట్టుకన్నను నలుపురంగుగాను, ఆకులకొనలు కొంచెము సన్నగనుండును. కొమ్మల కణుపులనుండి పూగెలలు బయలువెడలి

తెల్లని చిన్నని పూలు పూచి, లేతగు పుల్లలావు, తపసంటి కాయ చుట్టుకొనిన అరంగుళము పొడవుగలకా యలు కాచును. ఇది చేలలోను తోటలలోను, అన్నికొట్లను, విశేషముగా దొరకును. ఉపయోగా మందు సర్వాంగములను వాడెదరు. మాత్ర ఒక మాషము.

ఇతర—భరతఖండమందు 32 విధములగు నెలవము ఉత్పన్నమగు చున్నదనియు. ప్ర పంచమంతటను ౧౮౦ విధములగు నెలవేము ఉత్పన్నమగుచున్నదనియు, లాలా పాలిగ్రామాజీ వ్రాసి యున్నాడు.

## జ్యోతిష్మతీ పేర్లు.

శ్లో॥ జ్యోతిష్మతీ పూతితైలా లగణా స్ఫుటబంధనీ।
పారావతపదీపిణ్యా పీత తైలావ కంగుణీ॥

జ్యోతిష్మతి పూతితైలా, అగణా, స్ఫుటబంధనీ, పారావతపదీ, పిణ్యా, పీతతైలా కంగుణీ, (కటభీ, జ్యోతిష్కా, కంగునీ, లతా, కపండనీ, పారావతాంఘ్రి, నిఫలా, ఇంగుదీ, స్వర్ణల తా, అనలప్రభా, జ్యోతిర్లతా, సుపింగలా, దీప్తా, మేధ్యా, గిరిజా, దుర్జరా, సరస్వతీ, అమృతా, సువర్ణలతికా, అగ్నిభాసా, దుర్మదా, లవణా, కీతకా, అవేగా, కాకాండి, త్రిపర్ణి, పీణ్యా, కటుభీ సూక్ష్మపర్ణా, ఉపాతికా, ధూమలా, ఏకపర్ణీ, కాకాండీ, దహాతికా ఇవి జ్యోతిష్మతీ సంస్కృతనా మములు. హిందీ — మాలకంగునీ. కన్నడము — గంగుంగె, కాగుణిరదు. Scientific (Caraiospermum Halicacabum.)

## పెద్దజ్యోతిష్మతి పేర్లు.

శ్లో॥ తేజస్వినీ తేజవతీ తేజా హ్వాతేజ నీలిచ।
అశ్వఘ్నీ వల్కలాఘ్నీచ పారిజాతా మహాజనీ॥

తేజస్వినీ, తేజవతీ, తేజాహ్వా, తేజనీ, అశ్వఘ్నీ, వల్కలాఘ్నీ, పారిజాతా, మహాజనీ, (పారావతపదా, నర్తకీ, లతా, కంగిణికా, తేజాహ్వా, లఘువల్కలా, శీతా, తిక్తా, అతితేజనీ, వల్కలీ, సువర్ణ వాపలీ, విదాలఘ్నీ, సుతేజనీ, శీతతిక్తా, మహాజ్యోతిష్మతీ, తీక్ష్ణా, కంగునీ, బృహత్కంగునీ, బహుఠసా, కనకప్రభా, లవణా, అగ్నిదీప్తా, సురలతా, అగ్నిఫలా, అగ్నిగర్భా, శైలసుతా, సుశైలా, సువేగా, వాయసీ, తీవ్రాకాకాండా, వాయుసాదనీ, గీర్లతా, శ్రీలతా, సౌమ్యా, బ్రాహ్మీ, లవణకింశుక, పీత, పీతతైలా, యశస్వినీ, మేధ్యా, మేధావతీ, ధీరా ఇవి పెద్దజ్యోతిష్మతి సంస్కృత నామములు.

## జ్యోతిష్మతిగుణము భావప్రకాశ.

శ్లో॥ జ్యోతిష్మతీ కటుస్తిక్తా సరా కఫ సమీరజిత్।
అత్యుష్ణా వామినీ తీక్ష్ణా వహ్ని బుద్ధి స్మృతిప్రదా॥

జ్యోతిష్మతి కారముగ, చేదుగ, విరేచనకారిగ, కఫమును వాతమును హరించునదిగ, అతివేడిగ, వాంతిజనకముగ, తీక్ష్ణముగ, జఠరదీప్తికరముగ, బుద్ధిని, జ్ఞాపకశక్తిని కలిగించునదిగ యుండును.

## మరియు భావప్రకాశ.

శ్లో॥ కంగుణీ కటు తిక్తోష్ణా కఫఘ్నీచ విరేచనీ।
విసర్పిం స్వయథుం పాండుం జలోదర భగంధరా॥
శోష నేత్ర శిరోరోగాన్వీన సంపవసంహరేత్॥



జ్యోతిష్మతి కారముగ, చేదుగ, వేడిగ, కఫహారముగ, విరేచనకారిగ యుండును. మరియు విసర్పి, వాపు, పాండు, జలోదర, భగంధర, శోష, నేత్రరోగ, శిరోరోగ, ఓదరు కారములను హరించును.

## మరియు గుణానిఘంటు.

శ్లో॥ జ్యోతిష్మతీతు కటుకా తిక్తాచాగ్ని ప్రదీపనీ। అత్యుష్ణా దాహకా మేధ్యా ప్రజ్ఞా పుష్టి కరీమతా॥ వృష్యా వాంతి కరీతీక్ష్ణా వర్జ్యాచ తువరామతా। ఉదరవ్యా హా కేశ్వీడాం వ్రణ పాండు విసర్పహా॥

జ్యోతిష్మతి కారముగ, చేదుగ, జఠరదీప్తిగ, అతివేడిగ, తాపకరముగ, మేధాజనకముగ, ప్రజ్ఞను, పుష్టిని కలిగించునదిగ, ధాతువృద్ధిగ, వాంతికరముగ, తీక్ష్ణముగ, శరీరకాంతిని కలిగించునదిగ, వగరుగ యుండును. మరియు ఉదరసంబంధబాధలను, వ్రణమును, పాండురోగమును, విసర్పమును హరించును.

## దాలివకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ జ్యోతిష్మత్యా వాంతికరో వహ్ని బుద్ధి స్మృతి ప్రదః॥

జ్యోతిష్మతి దాలివకము వాంతిని కలిగించును. జఠరమును, బుద్ధిని, జ్ఞాపకశక్తిని వృద్ధి పరచును.

## తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ జ్యోతిష్మత్యాః స్మృతం తైలం వామకం తిక్తకం మతం। అత్యుష్ణం సారకం తీక్ష్ణం పిత్తలం స్మృతి బుద్ధిదం॥ మేధా కరం లేఖనంచ రసాయనకరం మతం। అగ్నిదీప్తికరం వాతం త్రిదోషంచ కఫం జయేత్॥

జ్యోతిష్మతి బీజముల తైలము, వాంతికరముగ, చేదుగ, అతివేడిగ, విరేచనకారిగ, తీక్ష్ణముగ, పిత్తజనకముగ, జ్ఞాపకశక్తిని, బుద్ధిని కలిగించునదిగ, మేధాకరముగ, లేఖనముగ, రసాయనముగ, జఠరదీప్తిగ యుండును. మరియు వాతమును, త్రిదోషములను, కఫమును హరించును.

## మరియు రాజనిఘంటు.

శ్లో॥ కటుజ్యోతిష్మతీ తైలం తిక్తోష్ణం వాతనాశనం।
పిత్త సంతాపనం మేధా ప్రజ్ఞా బుద్ధి వివర్ధనం॥

జ్యోతిష్మతీతైలము చేదుగ, వేడిగ, వాతనాశనముగ, పిత్తప్రదముగ, సంతాపకరముగ, తెలివిని, ప్రజ్ఞను, బుద్ధినివృద్ధిపరచునదిగ యుండును.

## ద్వయగుణము రాజనిఘంటు.

శ్లో॥ జ్యోతిష్మతీ తిక్త రసాచ రూక్షా కించత్కటుర్వాత కఫాపహాచ।
దాహ ప్రదా దీపన కృచ్చ మేధ్యా ప్రజ్ఞాంచ పుష్ణాతి తథాద్వితీయా॥

జ్యోతిష్మతి చేదురసముగ, రూక్షముగ, కొంచెముకారముగ, వాతమును, కఫమును హరించునదిగ, తాపకరముగ, జఠరదీప్తిగ, తెలివిని, ప్రజ్ఞను, వృద్ధిచేయునదిగ యుండును. ఈగుణము లే పెద్దజ్యోతిష్మతికి కూడాగలవు.

## పెద్దజ్యోతిష్మతిగుణము భావప్రకాశ.

శ్లో॥ తేజస్వినీ కఫ శ్వాస కాసాస్యామయవాతహృత్।
పాచన్యుష్ణా కటుస్తిక్తా రుచి వహ్ని ప్రదీపనీ॥

పెద్దయోగిస్మృతి పుష్టి చేయునదిగ, వడిగ, కారముగ, చేదుగ, రుచిపుట్టించునదిగ, జఠరాగ్నిని దీపింపచేయునదిగ యుండును. మరియు కఫమును, శ్వాసను, దగ్గును, ముఖరోగమును, వాతమును, హరించును.

మరియుమదనపాలనిఘంటు.

శ్లో॥ తేజస్వినీ కఫ శ్వాస కాస శూలా మవాతజిత్।
పాదమృష్టా కటు స్తిక్తా రుచి వహ్ని ప్రదీపనీ

పెద్దయోగిస్మృతి జీర్ణకారిగ, చేదిగ, కారముగ, చేదుగ, రుచిని, జఠరాగ్నిని, కలిగించునదిగ యుండును. మరియు కఫమును, శ్వాసను, దగ్గును, శూలను, ఆమమును, వాతమును, వినాశనచేయును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ తేజోవతీ కటూష్ణాచ తిక్తా చాగ్ని ప్రదీపనీ। పాచకారుచిదా కంఠ్యా
కఫవాత వినాశినీ॥ కంఠ శుద్ధికరీ పిత్త కాస శ్వాస విషాపహా। హిక్కా
గ్నిమాంద్య మర్శాంసి ముఖరోగస్యనాశినీ॥

పెద్దయోగిస్మృతి కారముగ, వేడిగ, చేదుగ, జఠరాగ్నిని దీపింపచేయునదిగ, జీర్ణకారిగ, రుచికరముగ, కంఠమునకు హితవుగ, కఫమును, వాతమును నాశము చేయునదిగ, కంఠమును శుద్ధిపరచునదిగ యుండును. మరియు పిత్తమును, దగ్గును, శ్వాసను, విషమును, ఎక్కిళ్ళను, అగ్నిమాంద్యమును, మొలలను, ముఖరోగమును నాశముచేయును.

ద్రావకగుణముఅర్కప్రకాశ.

శ్లో॥ తేజస్విన్యాః శ్వాస కాస కఫ హృద్వహ్ని దీపనః॥

పెద్దయోగిస్మృతి ద్రావకము, శ్వాసను, దగ్గును, కఫమును హరించును. జఠరాగ్నిని దీపింపజేయును.

లక్షణము.

లోకస్మృతి చెట్లనాశ్రయించి తీగపాకి వ్యాపించును. దీనియాకులు గుండ్రముగా కానగలిగి, అంచులను, నొక్కులు కలిగి యుండును. తీగను రెండు ప్రక్కలను సమానముగా ఆకులుండును. దీని పూలు అయిదు రేకులుగలిగి చిన్నవిగా పొడవు తొడిమెగలిగి వేలాడుచుండును, దీనికాయలు, ఆతొడిమెను చివరను, బటానీగింజ లేక, శనగగింజంత యుండును. పచ్చి సమయములో ఆకుపచ్చగను, పండిన సమయమున పచ్చగను యుండును. ఆకాయలో యెర్రని ఆరు బీజములుండును. ఆబీజములను, మాల్కంగినియను నామముతో యూనానివైద్యులు విశేషముగా వాడుదురు. ఈగింజలతైలమును తీయుదురు. దీనిపరుసు, తీగను, బీజములను, తైలమును యుపయోగింతురు. మాత్రపైకనామము.

పుష్కరమూలము పేర్లు.

శ్లో॥ పౌష్కరాహ్వం పద్మపత్రం పౌష్కరం పుష్కరాహ్వకం।
కాశ్మీరం పుష్కరజటా మూలపీరం సుగంధికం॥

పౌష్కరాహ్వ, పద్మపత్ర, పౌష్కర, పుష్కరాహ్వక, కాశ్మీర, పుష్కరజటా, మూలపీర, సుగంధిక, (మూల, పుష్కరమూల, చోర, శ్వాసారి, బ్రహ్మతీర్థ, పుష్కర, పుష్పసాగర, పద్మవర్ణక, పద్మకర్ణ, పద్మపత్రమూల, పుష్కరశిఫ, మూలపుష్కర, పుష్కరశిఫా, వీరా, పద్మపుష్ప, సా



గర, కూర, వృక్షరుహ, సుమూలక, శూలఘ్న, పద్మకేశర, ఇవి పుష్కరమూలము సంస్కృత నామములు. హిందీ — పోహకరమూల.

గుణముభావప్రకాశ.

శ్లో॥ పౌష్కరం కటుకం తిక్తం ముష్ణం వాత కఫ జ్వరాన్॥
హంతి శోథా రుచి శ్వాసాన్విశేషా త్పార్శ్వ శూలనుత్॥

పుష్కరమూలము కారముగ, చేదుగ, వాతజ్వరమును, కఫజ్వరమును, విముక్తిచేయునదిగ యుండును, మరియు వాపును, అరుచిని, శ్వాసను, హరించును. విశేషించి పార్శ్వశూలను నాశముచేయును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ పుష్కరం కటుతిక్తోష్ణం కఫ వాత జ్వరాపహం।
శ్వాసా రోచక కాసఘ్నం శోథఘ్నం పాండు నాశనం॥

పుష్కరమూలము కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును, జ్వరమును, శ్వాసను, అరోచకమును, దగ్గును, వాపును, పాండురోగమును నాశము చేయును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ పుష్కరం పార్శ్వ రుగ్వాత కాస శోథ జ్వరాపహం।
శ్వాసోర్ధ్వ వాతపాండుఘ్నం హిక్కా దోషనివారణం॥

పుష్కరమూలము పార్శ్వశూలను, వాతమును, దగ్గును, వాపును, జ్వరమును, శ్వాసను, ఊర్ధ్వవాతమును, పాండురోగమును, ఎక్కిళ్ళను నివారణచేయును.

ద్రావకగుణముఅర్కప్రకాశ.

శ్లో॥ పౌష్కర స్యారుచిశ్వాసా న్విశేషా త్పార్శ్వ శూలనుత్॥

పుష్కరమూలద్రావకము, అరుచిని, శ్వాసను, విశేషించి పార్శ్వశూలను హరించును.

లక్షణము.

పుష్కరమూలము, చెంగలికోష్టులో భేదమైయున్నది. చెంగలికోష్టు చెట్టు ఆకారమునకు దీని చెట్టు ఆకారమునకు, భేదము కనుపించదు. గుణములుకూడా సమానమైనవి. పుష్కరమూలమునకు బదులు చెంగలికోష్టును, చెంగలికోష్టునకు బదులు పుష్కరమూలమును వాడవచ్చునని గలదు, మూలప్రధానమైనవి, మాత్ర ఆకు కరులు.

వెఱ్ఱికుసుమచెట్టుపేర్లు.

శ్లో॥ స్వర్ణక్షీరీ స్వర్ణదుగ్ధా స్వర్ణాహ్వా రుక్మిణీతథా।
సువర్ణా హేమదుగ్ధీచ హేమక్షీరీచ కాంచనీ॥

స్వర్ణక్షీరీ, స్వర్ణదుగ్ధా, స్వర్ణాహ్వా, రుక్మిణీ, సువర్ణా, హేమదుగ్ధ, హేమక్షీరీ, కాంచనీ, (హేమశిఖా, పటుపర్ణీ, హిమావతీ, హైమవతీ, పీతపుష్పా, హేమదుగ్ధా, కటుపర్ణీ, హేమాహ్వా, క్షీరిణీ, కాంచనక్షీరీ, కర్షిణీ, తిక్తదుగ్ధా, హిమాద్రిజా, యవచింటా, హేమోద్భవా, హైమీ, హిమజా, కర్షణీ, పీతదుగ్ధా, ఇవి వెఱ్ఱికుసుమ సంస్కృత నామములు. హిందీ — చోక, సత్యానాశి కటేరీ. ధకలబందుపిసోలా. కన్నడము — చిక్కణికయుజేడు Scientific (Cleome felena.)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ స్వర్ణక్షీరీ హిమా తిక్తా క్రిమి పిత్త కఫాపహా।
మూత్రకృచ్ఛ్రాశ్మరీ శోఫ దాహ జ్వర హరాపరా॥

వెఱ్ఱిపసుపు, శీతలముగ, చేదుగ యుండును. మరియు క్రిమిని, పిత్తమును, కఫమును, మూత్రపచ్చను, శిలామేహమును, వాపును, తాపమును, జ్వరమును, హరించుటయందు ఉత్తమమైనది.

మరియు భావప్రకాశ.

శ్లో॥ హేమాహ్వా రేచనీ తిక్తా భేదిన్యుత్క్లేశ కారిణీ।
కృమి కండూ విషానాహ కఫ పిత్తాస్ర కుష్ఠనుత్॥

వెఱ్ఱిపసుపు, విరేచనకారిగ, చేదుగ, భేదించునదిగ, క్లేశకారిగ, యుండును. మరియు కృమిని, దురదను, విషమును, కడుపుబ్బరమును, కఫమును, పిత్తమును, రక్తదోషమును, కుష్ఠును నివారణచేయును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ స్వర్ణక్షీరీ క్షయ శ్వాస కాసఘ్నీ మధురా హిమా।

వెఱ్ఱిపసుపు, మధురముగ, శీతలముగ యుండును. మరియు క్షయమును, శ్వాసను, దగ్గును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ స్వర్ణక్షీరీ హిమా తిక్తా సరా కండూ వినాశకా। వాతం రక్తం కృమీన్పి
త్తం కఫం కృచ్ఛ్రాంశ్చ నాశయేత్॥ జాడ్యాశ్మరీ శోఫ దాహ జ్వర కుష్ఠ
వినాశనీ। మూలం చాస్య చ శోక ఇతిగుణాః పూర్వోక్త వత్స్మృతాః॥

వెఱ్ఱిపసుపు, శీతలముగ, చేదుగ, విరేచనకారిగ యుండును. మరియు దురదను, వాతమును, రక్తదోషమును, కృమిని, పిత్తమును, కఫమును, మూత్రపచ్చను, జ్వరమును, శిలామేహమును, వాపును, తాపజ్వరమును, కుష్ఠును, నాశముచేయును. దీని వ్రేళ్లను చోకయనెదరు. దీని వేరుకూడా పైగుణములు గలది.

తెల్లపూల వెఱ్ఱిపసుపుగుణము రాజనిఘంటు.

శ్లో॥ క్షీరిణీ కటుతిక్తాచ రేచనీ శోఫ తాపనుత్।
క్రిమి దోష కఫ ఘ్నీచ పిత్త జ్వర హరాచసా॥

తెల్లపుష్పముల వెఱ్ఱిపసుపు, కారముగ, చేదుగ, విరేచనకారిగ యుండును. మరియు వాపును, తాపమును, క్రిమిని, కఫమును, పిత్తజ్వరమును హరించును.

స్థానగుణము గణనిఘంటు.

శ్లో॥ తస్యాః క్షీరం బిందుమాత్రం నేత్రే క్షిప్తం ఘృతప్లుతం।
శుక్లంచ వ్యాధిమాంసంచ నేత్రాంధ్యంచైవ నాశయేత్॥

వెఱ్ఱిపసుపుపాలను, నేతితోచేర్చి, ఒకబిందువును కంటిలోవేసిన, తెల్లనిపూలు, అధిమాంసము, అంధరోగములను నాశముచేయును.

దార్శికగుణములర్కప్రకాశ.

శ్లో॥ హేమాహ్వాయా రేక వాంతి కరః కండూతినాశనః॥



వెఱ్ఱిపసుపు దార్శికము విరేచనకారిగ, వాంతిజనకముగ, దురద నివారకముగ యుండును.

రూపము శివనిఘంటు.

శ్లో॥ కంటకీ కంట పత్రాచ పీత పుష్పా క్షుపాభవేత్।
స్వర్ణక్షీరీ కంటఫలా కృష్ణ బీజాచ సుస్థిరా॥

వెఱ్ఱిపసుపుచెట్టు. కొమ్మలను, ఆకులను, కాయలను ముండ్లుండును. పచ్చనిపూలు పూయును, ఇది క్షుపజాతిచెట్టు. దీనిపాలు బంగారురంగుగను, బీజములు నల్లగను యుండును.

వివరణము.

వెఱ్ఱిపసుపుచెట్టు. దూరమునకు సుద్దపూచినట్లు తెల్లగాకనుపించును. ఆకులు, చిల్లులుగలిగి చెట్టు అన్నిభాగములు ముండ్లుగలిగి యుండును, దీని పూలు, పచ్చగాయుండును. కాయలనిండుగా ముండ్లుండి యెండిన వెనుక, గొట్టములవలెయుండి, ఆవాలవంటి నల్లని బీజములుండును. ఇది శీతఋతువునందు వృద్ధినంది వర్షఋతువున పూర్వమే చనిపోవును. దీనిలో సకృతుగా పూవుమాత్రము తెలుపుగల చెట్లుండును. కొన్నిచోట్ల దీనిని బలుకక్కిస యనికూడయనెదరు. ఇది సర్వత్రా దొరకును.

పిండికొండచెట్టు పేర్లు.

శ్లో॥ పాషాణభేదః పాషాణో శ్మరీభేదో శ్మభేదకః।
శిలాభేదో దృషద్భేదో నాగభిన్నాంగ భేదనః॥

పాషాణభేద, పాషాణ, అశ్మరీభేద, అశ్మభేదక, శిలాభేద, దృషద్భేద, నాగభిన్నా, అంగభేదన, (అశ్మఘ్న, ఉపలభేదీ, నాగభిత్, అశ్మభిత్, పాషాణభేదన, పాషాణభేది, అశ్మజిత్, ఇవి పిండికొండచెట్టు సంస్కృతనామములు. హిందీ — పాఖానభేద. కన్నడము — ఇట్టలిక, అరవము — కల్‌పూంమయిలై. Scientific Lycopodium Imbricatum.

గుణము భావప్రకాశ.

శ్లో॥ అశ్మభేదీ హిమ స్తిక్తః కషాయో వస్తిశోధనః।
భేదనో హంతిదోషార్శో గుల్మకృచ్ఛ్రాశ్మ హృద్రుజః॥
యోనిరోగా న్ప్రమేహాంశ్చ ప్లీహ శూల వ్రణానిచ॥

పిండికొండచెట్టు శీతలముగ, చేదుగ, వగరుగ, వస్తిని శోధించునదిగ, విరేచనకారిగ యుండును. మరియు మొలలదోషమును, గుల్మమును, మూత్రపచ్చను, శిలామేహమును, హృద్రోగమును, యోనిరోగమును, ప్రమేహమును, ప్లీహను, శూలను, వ్రణమును, నివారించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ పాషాణభేదక శ్శూల కృచ్ఛ్రమేహ త్రిదోషజిత్।
హృద్రోగ ప్లీహ గుల్మార్శో వస్తిశుద్ధి కరఃపరః॥

పిండికొండచెట్టు శూలను, మూత్రపచ్చను, ప్రమేహమును, త్రిదోషములను, హృద్రోగమును, ప్లీహను, గుల్మమును, మొలలను హరించును. వస్తిని శుద్ధిపరచును.

మరియు శోఢలనిఘంటు.

శ్లో॥ అశ్మభిద్వస్తిరుడ్ మూత్రకృచ్ఛ్రతో దాహ వాతనుత్।
శీతవీర్యో గురుః స్నిగ్ధస్త ధాతిసార నాశనః॥

పిండికొండచెట్టు వస్తిరోగమును, మూత్రకృచ్ఛ్రము, శోషమును, శ్వాసమును, నివారించునది. శీతవీర్యముగలది, గురుతరమైనది, స్నిగ్ధమైనది, మరియు అతిసారమును నాశముచేయునదిగానుయున్నది.

దాహకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ పాషాణభేదజో యోనిరోగహృ చ్ఛ్వాసగుల్మహా॥

పిండికొండ దాహకము యోనిరోగమును, శ్వాసము, గుల్మమునుహరించును.

కొండపిండిచెట్టు పేర్లు.

శ్లో॥ అన్యాతు వటుపత్రీస్యా దన్యాచైరావతీచసా।
గోధావతీ రావతీచశ్యామా కట్వాంగనామికా॥

వటపత్రి, ఐరావతీ, గోధావతీ, ఇరావతీ, శ్యామా, కట్వాంగనామికా, (మోహినీ, కేచన్, ఇవాసీ, కట్వాంగనాశకా, దీపనా, ఇవికొండపిండిచెట్టు సంస్కృతనామములు. హిందీ—వటపత్రి.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వటపత్రి హిమాగాల్యా మేహకృచ్ఛ్ర వినాశినీ।
బలదా వ్రణహంత్రీచ కించిద్దీపనకారిణీ॥

కొండపిండిచెట్టు శీతలముగ, గాల్యముగ, ప్రమేహమును, మూత్రకృచ్ఛ్రము నాశముచేయునదిగ, బలమును కలిగించునదిగ, వ్రణమును నివారించునదిగ, కొంచము జఠరదీప్తిని కలిగించునదిగ యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వటపత్రి కషాయోష్ణా యోనిమూత్ర గదాపహా॥

కొండపిండిచెట్టు వగరుగ, వేడిగ యుండును. మరియు యోనిరోగమును, మూత్రరోగములను హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వటపత్ర్యశ్మభిచ్ఛీతా మధురాతు బలప్రదా।
కించిదగ్నిర్దీప్తికరీ వ్రణ కృచ్ఛ్ర ప్రమేహజిత్॥
అశ్మరీం మూత్రఘాతంచ భగందరం వినాశయేత్॥

కొండపిండిచెట్టు లింగములోనిరాయిను హరించునదిగ, శీతలముగ, మధురముగ, బలప్రదముగ, కొంచముజఠరదీప్తిగ యుండును. మరియు వ్రణమును, మూత్రకృచ్ఛ్రము, ప్రమేహమును, శిలామేహమును, మూత్రఘాతమును, భగంధరమును నాశముచేయును.

దాహకగుణము అర్కప్రకాశ.

శ్లో॥ వటపత్ర భవేకోష్ణో యోని మూత్ర గదాపహః॥

కొండపిండిచెట్టు దాహకము వేడిగలది. యోనిరోగమును, మూత్రరోగములను హరించును.

వివరణము.

పిండికొండ, కొండపిండి యను రెండునామభేదములచేనుండు క్షుపజాతిచెట్లు, సర్వత్రా యుండును. పిండికొండచెట్టు ఆకులు సన్నగ, పొడవుగ యుండును. కొండపిండిచెట్టు ఆకులు వెడల్పుగా, మర్రిఆకుల ఆకారముగా చిన్నవిగా యుండును. రెంటికొమ్మలకు ప్రతి కణుపుయొద్ద తెల్లనిపూగుత్తి, పిండిముద్ద పెట్టినట్లు చెట్టునిండుగాయుండును. మూత్రఘాత వ్యాధుల



యందు వీటివేళ్లను, సమూలచూర్ణమును, సమూలరసమును, సమరోచితముగా యుపయోగింతురు. మూత్ర రెండుమాషములు.

షరా;— పాషాణభేదియనునది ఖనిజములలో కూడాకలదు. దానికిన్ని ఇవేగుణములుకలవు. వైద్యులు, వానిభస్మములను మూత్రఘాతములలో యుపయోగింతురు. దానిని పార్థివ వర్గములో గనవగును.

కుసుంబాచెట్టు పేర్లు.

శ్లో॥ స్యాత్కుసుంభం వహ్నిశిఖం వస్త్రరంజకమిత్యపి॥

కుసుంభ, వహ్నిశిఖ, వస్త్రరంజక, (లోహిత, గామ్యసంతమ, కమలోత్తమ, మహారజన, కమ్కటశిఖ, పావక, పీత, వస్త్రరంజన, అగ్నిశిఖ, రక్త, ఇది కుసుంబాపువ్వు సంస్కృతనామములు. హిందీ — కుసుమ, కర్కు. Scientific (Carthamus tinctorins.)

గుణము భావప్రకాశ.

శ్లో॥ కుసుంభం వాతలం కృచ్ఛ్ర రక్తపిత్త కఫాపహం॥

కుసుంబాచెట్టు వాతజనకముగ, మూత్రకృచ్ఛ్రము, రక్తపిత్తమును, కఫమును హరించునదిగ యుండును.

ఆకుగుణము రాజనిఘంటు.

శ్లో॥ కౌసుంభశాకం మధురం కటూష్ణం విణ్మూత్రదోషాహరం మవహ్నం।
దృష్టిప్రసాదం కురుతే విశేషా ద్రుచిప్రదం దీప్తికరంచవహ్నేః॥

కుసుంబా ఆకుకూర మధురముగ, కారముగ, మల మూత్రదోషములను హరించునదిగ, మంద నాశకరముగ, దృష్టినిప్రకాశకరమునాగ, రుచిని కలిగించునదిగ, జఠరదీప్తిని కలిగించునదిగయుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కుసుంభశాకం మధురం నేత్ర్య ముష్ణం కటుసమ్మతం। అగ్నిదీప్తికరం చాతి
రుచ్యం రూక్షం గురుసమ్మతం॥ సరం పిత్తకరం చామ్లం గుదరోగకరం మతం॥
కఫ విణ్మూత్ర మేదానాం నాశకం పరమమతం॥

కుసుంబాఆకుకూర మధురముగ, నేత్రములకుహితవుగ, వేడిగ, కారముగ, జఠరదీప్తిగ, అతిరుచిగ, రూక్షముగ, గురుతరముగ, శీఘ్రముగ వ్యాపించునదిగ, పిత్తకరముగ, పులుపుగ, గుదరోగ ములనుత్పన్నము చేయునదిగ యుండును. మరియు కఫమును, మలమూత్రములను, మేదోరోగమును నాశముచేయును.

పుష్పగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ కుసుంభ పుష్పం సుస్వాదు త్రిదోషఘ్నంచ భేదకం।
రూక్ష ముష్ణం పిత్తలంచ కేశరంజనకారకం॥
కఫనాశకరంచైవ లఘుప్రోక్తం మనీషిభిః॥

కుసుంబాపువ్వు మధురమైనది, త్రిదోషహరమైనది, విరేచనకారిమైనది, రూక్షమైనది, వేడిగలది, పిత్తకరమైనది, కేశరంజకమైనది, కఫనాశకమైనది, తేలికయినదియై యున్నది.

బీజములగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కుసుంభబీజం మధురం స్నిగ్ధ శీతం కషాయకం।
అవృష్యం గురుప్రోక్తం కఫ వాతాస్ర పిత్తనుత్॥

కుసుంబాబీజములు మధురముగ, స్నిగ్ధముగ, శీతలముగ, వగరుగ, అపథ్యముగ, బరువుగ యుండును. మరియు కఫమును, వాతరక్తమును, పిత్తరోగమును నివర్తిచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ వరటా మధురాస్నిగ్ధా రక్తపిత్త కఫాపహా।
కషాయా శీతలాగుర్వీ స్వాదుర్వృష్యా నిలాపహా॥

కుసుంబాబీజములు మధురముగ, స్నిగ్ధముగ, రక్తపిత్తమును, కఫమును హరించునదిగ, వగరుగ, శీతలముగ, గురుకరముగ, స్వాదిష్టముగ, ధాతువృద్ధిగ, వాతహరముగయుండును.

తైలగుణము హారీతసంహిత.

శ్లో॥ కుసుంభ తైలముష్ణంతు విపాకే కటుకంగురు।
విదాహకం విశేషేణ సర్వదోష ప్రకోపనం॥

కుసుంబతైలము వేడిగలది, కటుపక్వమైనది, గురుకరమైనది, తాపము కలిగించునది, విశేషించి సమస్తదోషములను ప్రకోపింపజేయునది.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ కుసుంభతైలం క్రిమిహారి తేజో బలావహం యక్ష్మమలాపహంచ।
త్రిదోషకృత్పుష్టి బలక్షయంచ కరోతికండూంచ కరోతిదృష్టే॥

కుసుంబతైలము క్రిమిహరముగ, తేజస్సుగలదిగ, బలావహముగ, క్షయను, మలమును హరించునదిగ, త్రిదోషజనకముగ, పుష్టిని, బలమును క్షీణింపజేయునదిగ, కండ్లకు దురదను కలిగించునదిగ యుండును.

దాళివకగుణములర్కప్రకాశ.

శ్లో॥ కుసుంభజో వర్ణకరో రక్తపిత్త కఫాపహః॥

కుసుంబాదాళివకము శరీరకాంతిని కలిగించునది. రక్తపిత్తమును, కఫమును హరించునది.

లక్షణము.

కుసుంబా చేలలో పైరుచేసి పెంచుదురు. ఈచెట్టు, రెండుమూరల యెత్తుగలిగి, ముండ్లు నిండుగా యుండును. ఆకులకుకూడా చిన్నముండ్లుండును. దీనికి పూలు పూయును. ఆపూలలోనుండి కుంకుమపువ్వు, కేసరములవంటి కేసరములు బయలు వెడలును. దానినే కుసుంబాపువ్వనెదరు. ఆపువ్వు రంగు పనులకుపయోగింతురు. వీని బీజములనుండి తైలము తీయుదురు. దీని కాయమాత్ర ఒకమాసము.

వరా— కుసుంబాపువ్వు బాజారులలో విశేషముగా విక్రయింతురు. దానిని రంగులకుప యోగింతురు.

లక్కపేర్లు.

శ్లో॥ లక్షాపలంకషా లక్తో యావో వృక్షామయోజతుః।
బ్రహ్మణ్యాం గారవల్లీచ ఖరశాఖాచ హంజికా॥

లక్షా, పలంకష, అలక్త, యావ, వృక్షామయ, జతు, బ్రాహ్మణీ, అంగారవల్లీ, ఖరశాఖా, హంజికా, (ఖదిరకా, రక్తా, రంగమాతా, క్రిమిజా, ద్రుమవ్యాధి, అలక్తక, పలాక్షీ, ముద్రిణీ, దీప్తి, జంతుకా, పిత్తా, కృమిజా, గర్దభకా, నిర్భస్సర, ఇవి లక్క సంస్కృతనామములు. హిందీ—లాహ, లాహా. కన్నడము — అరగు. ఆంగ్లము — (Lack)



గుణమురాజనిఘంటు.

శ్లో॥ లాక్షా తిక్త కషాయాస్యాత్ శ్లేష్మ పిత్తార్తి దోషనుత్।
విషరక్త ప్రశమనీ విషమజ్వర నాశనీ॥

లక్క చేదుగ, వగరుగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, విషమును, రక్తదోషమును, విషమ జ్వరమును నాశము చేయును.

మరియునిఘంటుసంగ్రహ.

శ్లో॥ లాక్షా వర్ణ్యా హిమా బల్యా స్నిగ్ధాచ తువరా లఘుః। అనుష్ణా కఫ పిత్తాస్ర హిక్కా కాస జ్వరప్రణుత్॥ వ్రణోరఃక్షత వీసర్ప కృమి కుష్ఠ గదాపహా। విషరక్తప్రశమనీ విషమజ్వర నాశనీ॥

లక్క. శరీరకాంతిని కలిగించునదిగ, శీతలముగ, బలకరముగ, స్నిగ్ధముగ, వగరుగ, తేలికగ, వేడిలేనిదిగ యుండును. మరియు కఫమును పిత్తమును, రక్తదోషమును, ఎక్కిళ్ళను, జ్వరమును, వ్రణమును, ఉరక్షతను, విసర్పమును, కృమిని, కుష్ఠరోగమును, విషమువలన దూషితమైనరక్తమును, విషమజ్వరమును నాశముచేయును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ లాక్షాను తిక్తా తువరా భగ్న సంధాన కారికా॥ స్నిగ్ధా లఘ్వీచ బల్యాచ శీతా వర్ణప్రదా మతా॥ కఫం పిత్తంచ శోషంచ విషంరక్త వికారకం। హిక్కాం కాసం జ్వరంచైవ విషమంచ వినాశయేత్॥ ఉరఃక్షతంచ వీసర్పనాసారోగ కృమీంస్తథా॥ కుష్ఠం వ్రణంచ త్వగ్దోషం దాహంచైవ వినాశయేత్॥

లక్క చేదుగ, వగరుగ, విరిగిన యెముకలను తోడించునదిగ, స్నిగ్ధముగ, తేలికగ, బలకరముగ, శీతలముగ, శరీరకాంతిని కలిగించునదిగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, శోషను, విషమును, రక్తవికారమును, ఎక్కిళ్ళను, దగ్గును, జ్వరమును, ఉరక్షతను, విసర్పమును, నాసికరోగములను, కృమిని, కుష్ఠును, వ్రణమును, చర్మదోషమును, తాపమును నాశముచేయును.

దాళివకగుణములర్కప్రకాశ.

శ్లో॥ లాక్షాజః కృమి వీసర్ప వ్రణోరః క్షత కుష్ఠహా॥

లక్కదాళికము కృమిని, విసర్పమును, వ్రణమును, ఉరక్షతను, కుష్ఠును హరించును.

వివరణము.

రేగు, ఆవ్వి, ఇరుగుడుచావ, రావి, మొదలగు చెట్లకొమ్మలమీదను, యెరుపురంగుగల నొక పదార్థముండును. దానిని లక్కయనెదరు. లక్కదొరకు అన్ని వృక్షములలో రావిచెట్టుమీద లభించు లక్క శ్రేష్ఠమైనది. మరియు కొన్ని జిగురులతోడను, కొన్ని చెట్ల పాలతోడను, లక్కతయారుచేయుదురు. అట్టిలక్క ఔషధములలోని కుపయోగించదు. గాన లక్కదొరకుచెట్లనుండి వైద్యుడు స్వయముగా తెచ్చి ఔషధములలోని కుపయోగించుట మంచిది. బజారులలో కొనిన, దేనితో తయారుచేసినది కనుగొన వీలుకాలున్నదు. చెట్లనుండి తెచ్చుటలోను రావిచెట్టునుండి గ్రహించుట మంచిది. మాత్ర ఒకమాషము.

లత్తుకపేర్లు.

శ్లో॥ అలక్తకో జంతురసో రాగో నిర్ఝరస్తథా ।
జననీ జంతుకారీచ సంఘుష్టా చక్రమర్దినీ ॥

అలక్తక, జంతురస, రాగ, నిర్ఝరస్త, జననీ, జంతుకారీ, సంఘుష్టా, చక్రమర్దినీ (క్రిమిజా, దీప్తాహ్వ, జావక, ఇవి లత్తుక సంస్కృతనామములు. హిందీ—అలక్త, లాహ. కన్నడము—అలతిగె Sientific (Coccus lacca)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అలక్తః సుతిక్తోష్ణః కఫ వాతా మయాపహః ।
కంఠరుక్ శ్వాసనీమరుద్వ్యో వ్రణ దోషార్తి నాశనః ॥

లత్తుక చేదుగ, వేడిగ, రుచికరముగ యుండును. మరియు కఫ, వాతసంబంధ రోగములను, కంఠరోగమును, వ్రణదోషమును నాశము చేయును,

మరియు ఆత్రేయసంహిత.

శ్లో॥ అలక్తకో రజోరోధీ రక్త పిత్త క్షయాపహః ।
ప్రదరంచా స్మతీసారం సరక్తం క్షపయేద్ధ్రువం ॥

లత్తుక, స్త్రీ ఆర్తవమునకు విరోధమైనది. రక్తపిత్తమును, క్షయను, ప్రదరమును, రక్తాతిసారమును, నివారణచేయును.

మరియు సర్వౌషధి గుణకల్పము

శ్లో॥ అలక్తకో గుణైస్త ద్వద్విశేషా ద్వ్యంగనాశనః ॥

లత్తుక లక్క-గుణములు గలదైయుండును. విశేషించి వ్యంగనాశమును, నాశము చేయును.

లక్షణము.

లత్తుకకూడా లక్క-వలెనే పురుగులవలన, రావి, మోదుగ వృక్షములశాఖముల మీదను పెట్టును. లక్క-ను, లత్తుకను, విశేష భేదము లేదు. లత్తుకయని బజారులలో అమ్మునది, కృత్రిమముగా తయారుచేయబడిన రంగుమాది. అదిరంగుకు మాత్రమే పనికివచ్చును.

తంటెపుచెట్టుపేర్లు. (తగిరిశె)

శ్లో॥ చక్రమర్దః ప్రపున్నాటో దద్రుఘ్నో మేషలోచనః ।
పద్మాటకి స్యాదేడగజశ్చక్రీ పున్నాట ఇత్యపి ॥

చక్రమర్ద, ప్రపున్నాట, దద్రుఘ్న, మేషలోచన, పద్మాట, ఎడగజచక్రీ, పున్నాట, (అజగజ, గజాఖ్య, మేషాహ్వాయ, ఎడహస్తి, వ్యావర్తక, చక్రగజ, పున్నాడ, విమర్దక, తర్వట, చక్రాహ్వ, శుకనాశన, దృఢబీజ, ఖర్జూఘ్న, ప్రపున్నాడ, శరావర్త, వర్తక, అనిలఘ్న, నాగసూక, చక్రిణ, చక్రిల, మేషాక్షి, పమ, ప్రపున్నాల, చక్రమర్దక, ఉరణాఖ్యక, ఉరణాక్ష, ఉరణాక్షక, చక్రపద్మాట, ప్రపున్నట, మేఘపుష్ప, మర్దక, కుష్ఠహంతన, ఇవి తంటెపుచెట్టు సంస్కృతనామములు హిందీ—చకవడ, పవాడ, పమాడ, పమార, చకార. కన్నడము—టక్కరిశె, చగచె. అరవము—తగరైశెడి. Scientific (Cassia Tora)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ చక్రమర్దః కటు స్తీవ్రో మేదో వాత కఫాపహః ॥
వ్రణ కండూర్తి కుష్ఠార్తి దద్రుపామాది దోషనుత్ ॥



తంటెపుచెట్టు కారముగ, తీవ్రముగ యుండును. మరియు మేదోరోగమును, వాతమును, కఫమును, వ్రణమును, దురదను, కుష్ఠును, దద్రులను, పామాయను కుష్ఠు. హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ చక్రమర్దో లఘుః స్వాదు రూక్షః పిత్త నిలాపహః । హృద్యో హిమః కఫ శ్వాస కుష్ఠ దద్రు కృమీన్హరేత్ ॥ హంత్యుష్ణం తత్ఫలం కుష్ఠ కండూ దద్రు విషానిలాన్ । గుల్మకాస కృమి శ్వాస నాశనం కటుకం స్మృతం॥

తంటెపుచెట్టు తేలికగ, మధురముగ, రూక్షముగ, పిత్తమును, వాతమును, హరించునదిగ, మనఃప్రియముగ, శీతలముగ యుండును. మరియు కఫమును, శ్వాసను, కుష్ఠును, దద్రులను, కృమిని హరించును.

తంటెపుకాయ వేడిగ, కారముగ యుండును. మరియు కుష్ఠును, దురదను, దద్రులను, విషమును, వాతమును, గుల్మమును, దగ్గును, కృమిని, శ్వాసను నాశము చేయును.

మరియు నిఘంటు రత్నాకరము.

శ్లో॥ ప్రపున్నాటః స్వాదు రూక్షో లఘు స్తిక్తః కటుస్స్మృతః । హృద్యం శీతః పటుశ్చైవ వాత పిత్త కఫాపహః ॥ దద్రు కుష్ఠ కృమి శ్వాసా శిరో రుగ్వ్రణనాశనః । మేధోరోగంచ పామంచ త్రిదోషం చారుచిం జ్వరం ॥ మల మూత్రస్తంభనంచ మేహం కాసంచ నాశయేత్ । ప్రపున్నాటస్య బీజంతు గ్రాహిహచోష్ణం కటుస్స్మృతం॥ కఫకుష్ఠ శ్వాసకాస దద్రుకండూ విషాపహం । శోథంగుల్మం వాతరక్తం నాశయేదితి కీర్తితం ॥ చక్రమర్దక పర్ణానాం శాకా లఘ్వీచ పిత్తలా । అమ్లోష్ణా కఫవాతఘ్నీ దద్రుకుష్ఠాపహామతా ॥ పామాం కండూంచ కాసంచ శ్వాసంచైవ వినాశయేత్ ॥

తంటెపుచెట్టు మధురముగ, రూక్షముగ, తేలికగ, చేదుగ, కారముగ, మనఃప్రియముగ, శీతలముగ, క్షారముగయుండును. మరియు వాతమును, పిత్తమును, కఫమును, దద్రులను, కుష్ఠును, కృమిని, శ్వాసను, శిరోరోగమును, వ్రణమును, మేధోరోగమును, పామాయను కుష్ఠు, త్రిదోషములను, అరుచిని, జ్వరమును, మలస్తంభమును, మూత్రనిరోధమును, ప్రమేహమును, దగ్గును, నాశము చేయును.

తంటెపుబీజములు మలబద్ధకరముగ, వేడిగ, కారముగ యుండును. మరియు కఫమును, కుష్ఠును, శ్వాసను, దగ్గును, దద్రులను, దురదను, విషమును, వాపును, గుల్మమును, వాతరక్తమును, నాశము చేయును.

తంటెపుఆకుకూర తేలికగ, పిత్తజనకముగ, పులుపుగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును, దద్రులను, కుష్ఠును, పామాయను, కుష్ఠును, దురదను, దగ్గును, శ్వాసను నాశము చేయును.

ద్రావకగుణము అర్క-ప్రకాశ.

శ్లో॥ ప్రపున్నాటస్య హంత్యేవ కండూ దద్రు విషానిలాన్ ॥

తంటెపుచెట్టు ద్రావకము దురదను, దద్రులను, విషమును, వాతమును హరించును.

వివరణము.

తంటెపుచెట్టు తుపజాతిది. ఇది కసివెందచెట్టు జాతిలో చేరినది. ఇది గజమెత్తువరకు పెరుగును. దీనిఆకులు, గుండ్రముగ, నునుపుగ, రెమ్మకు రెండు ప్రక్కలను అయిదు, ఆరు, అసలుం

మను. పత్రములు పచ్చగ, కొంచెము పుష్పములుగా నుండును. కాయలు గుండ్రముగా ఆరెలంగుళముల పొడవుగలవై యుండును. బీజములు గుండ్రముగా, పొడవుగ, మద్దెలవలె యుండును. ఇది చేలలోను, దొడ్లలోను, పొలములలోను విశేషముగా వర్షఋతువున ముత్పన్నమై శిశిరఋతువువరకు యుండును. మాత్ర ఒక మాషము. దీని వేరు. ఆకు, బీజములు యుపయోగించును.

గంజాయి పేర్లు.

శ్లో॥ విజయా జయపత్రంచ మదనం మన్మథాకృతిః।
విలాసం హాస్యవర్ణంచ భారతీ ప్రియవల్లభా॥

విజయా, జయపత్ర, మదన, మన్మథాకృతి, విలాస, హాస్యవర్ణా, భారతీ, ప్రియవల్లభా, (వాగ్వి) వృద్ధికర, కవిభక్త, కళేశ్వర, విమరస, శకాసిన, త్రైలోక్యవిజయ, మత్కుణారి, భంగా, ఇంద్రాశన, వీరపత్రి, చపలా, అజయా, ఆనందా, హర్షిణీ, మోహినీ, భృంగీ, ధూర్తాధవనా, మాతులాని, మాతులీ, మనోహరా, హరా, ఉన్మత్తినీ, యోగినీ, ధూర్తపత్నీ, కామాగ్ని, తంద్రా, రుచివర్ధినీ, వీరపత్రీ, శివా, మాయా, శివప్రియా, మత్తా, జ్ఞానవల్లికా, సంవిదామంజరీ, గంజా, మాదినీ, పాపిలానీ ఇవి గంజాయి సంస్కృతనామములు. హిందీ—భాంగ, భంగ, గంజా. అరవము— గంజాయి. Scientific (Caunabis sativa.)

గుణము భావప్రకాశ.

శ్లో॥ భంగా కఫహరీ తిక్తా గ్రాహిణీ పాచనీ లఘుః।
తీక్ష్ణోష్ణా పిత్తలా మోహ మద వాగ్వహ్నివర్ధనీ॥

గంజాయి కఫహరముగ, చేదుగ, మలబద్ధముగ, జీర్ణకారిగ, తేలికగ, తీక్ష్ణముగ, వేడిగ, పిత్తజనకముగ యుండును. మరియు మోహమును, మదమును, వాక్కును, జఠరాగ్నిని వృద్ధిచేయును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ విజయా వాతరోగఘ్నం శ్వాస కాసా తిసారజిత్।
కాయసిద్ధికరాన్యాణాం విలాసం వాగ్వివర్ధనీ॥
తేజనీ దీపనీ వృష్యా సౌభాగ్యా రోగ్యకారిణీ॥

గంజాయి వాతరోగమును, శ్వాసను, దగ్గును, అతిసారమును జయించును. మరియు కాయసిద్ధిని, విలాసమును, వాక్సిద్ధిని, తేజస్సును, జఠరదీప్తిని, ధాతువృద్ధిని, సౌభాగ్యమును ఆరోగ్యమును కలిగించును.

మరియు, శ్లో॥ శకాశనం మతితీక్ష్ణోష్ణం మోహకృత్కుష్ఠనాశనం।
బలమేధాగ్నికృత్ శ్లేష్మదోషహరీ రసాయనీ॥

గంజాయి. తీక్ష్ణముగ, వేడిగ, మోహకరముగ, కుష్ఠును నశింపజేయునదిగ, బలమును తెలివిని, జఠరాగ్నిని కలిగించునదిగ, శ్లేష్మదోషహరముగ, రసాయనము, (ఆయురారోగ్యము నిచ్చునది)గ యుండును.

సారియుఆత్రేయసంహిత.

శ్లో॥ ఆగ్నేయీ తర్పిణీ బల్యా మన్మథోద్దీపనీచసా।
నిద్రా సంజననీ గర్భ పాతినీచ వికాశినీ॥
వేదనా క్షేప హారిణీ జ్ఞేయాచ మదకారిణీ॥



గంజాయి జఠరదీప్తిని కలిగించునది, పాచకమైనది, బలకరమైనది, మన్మథోద్రేకమును కలిగించునది, నిద్రను కలిగించునది, గర్భపాతమును కలిగించునది, వికాసమును కలిగించునది, మదమును కలిగించునది, మరియు వేదనను, ఆక్షేపకవాతమును హరించును.

లక్షణము.

గంజాయిచెట్టు. బంతిచెట్టువలె ఆరు అడుగుల యెత్తువరకు పెరుగును. చాలాకొమ్మలు వేయును. దీనిలో మొగచెట్టు, ఆడచెట్టు, రెండుభేదములుగా, బయలు వెడలును. ఆకులు, కంగోరాలుగా, వావిలి ఆకులవలె, కొమ్మకు అయిదు ఆరు ఆకులుండును. ఆడచెట్టు, గుత్తులుగా, పచ్చని సన్నని పూలుపూచి, ఆపూగుత్తులు, పండి యెండి, ఆగుత్తిలో వరిగెలవంటి బీజములుండును. ఆపూగుత్తినే గంజాయి యని. పొగ త్రాగుటకు గాని, అపుసకములలోనికిగాని, యుపయోగింతురు. మొగచెట్టుకు పూగుత్తివేయదు. 40 సం॥ రములకు పూర్వము, భారత వర్షమందున్న ప్రదేశములయందును, బహుదోద్యానములలోను, పెంచుచుండిరి. ఇప్పుడు దొరతనము వారినాజ్ఞననుసరించి, నియామక స్థలములలో పయిరు చేయబడుచున్నది. ఉపయోగమందు పూగుత్తి, బీజములు, ఆకు, వేరునుపయోగింతురు. మాత్ర రెండురతులు మొదలు నాలుగు రతులవరకు.

వరా— ఇంగ్లీషు డాక్టర్లు, గంజాయిపొగను పీల్పించి, అరుకురు, ధనుస్తంభ రోగులను, ఆరోగ్యవంతుల చేసినట్లును, నిషూకా వ్యాధికి కూడా గంజాయితో తయారుచేసిన ఔషధము ఎక్కువలాభకరమైనదనియు మొదలగు సంగతులను వ్రాసినట్లు లాలా సాలిగ్రామజీ గారు సాలిగ్రామజీ నిఘంటువునందు వ్రాసియున్నారు.

గసగసాలకాయలపేర్లు.

శ్లో॥ ఖసఫలే ఖాఖసఫల ముల్లసత్ఫల మిత్యపి॥

ఖసఫల, ఖాఖసఫల, ఉల్లసత్ఫల, ఇవి గసగసాల కాయల సంస్కృత నామములు. హిందీ — పోస్తాకేడోడే, ఖుసఖసుకాఫలు. ఆంగ్లము — Poppycapsules Scientific (Papaucris capsnlal.)

గుణము భావప్రకాశ.

శ్లో॥ స్వాద్వా ఖసఫలోద్భూతం వల్కలం శీతలం లఘుః। గ్రాహి తిక్తం కషా
యంచ వాతపిత్త కఫా స్రహృత్॥ ధాతూనాం శోషకం రూక్షం మదకృ
ద్వాగ్వివర్ధనం। ముహుర్మోహకరం రుచ్యం సేవ నాత్పుంస్త్వ నాశనం॥

గసగసాలకాయపెరడు, శీతలముగ, తేలికగ, మలబద్ధముగ, చేదుగ, వగరుగ, వాతజనకముగ, కఫమును, రక్తమును హరించునదిగ, ధాతువులను శోషింప జేయునదిగ, రూక్షముగ, మదకరముగ, జఠరదీప్తిగ, వెంటవెంటనే మోహమును కలిగించునదిగ, రుచికరముగ, సేవించిన యడల పుంస్త్వమును నాశము చేయునదిగ యుండును.

గసగసాలబీజములపేర్లు.

శ్లో॥ ఖస్వసః సూక్ష్మబీజస్స్యా త్సుబీజః సూక్ష్మతండులః।
ఉచ్యంతే ఖసబీజానితే ఖాఖసతిలా అపి॥

ఖస్వస, సూక్ష్మబీజ, సుబీజ, సూక్ష్మతండుల, ఖసబీజ, ఖాఖసతిల, (ఖస్వసీ, శుభ్రపుష్పలసకేల, తిలభేద, ఖసతిల, ఇవి గసగసాల బీజముల సంస్కృతనామములు. హిందీ — ఖసుఖసు, పోస్తేకేదానే.

గుణముభావప్రకాశ.

శ్లో॥ ఖసుబీజాని బల్యాని వృష్యాణి సుగురూణిచ।
జనయంతి కఫంతాని శమయంతి సమీరణ॥

గసగసాలు బలకరమైనవి, ధాతువృద్ధిగలవి, గురుకరమైనవి, కఫజనకమైనవి, వాతమును శమింప జేయునవియై యున్నవి.

మరియురాజనిఘంటు.

శ్లో॥ ఖస్వసో మధురః పాకే కాంతి వీర్య బలప్రదః॥

గసగసాలు. పక్వమందు మధురమైనవి, కాంతిని, ధాతువృద్ధిని, బలమును, కలిగించునవి యైయున్నవి.

తైలగుణము భావప్రకాశ.

శ్లో॥ తైలంతుఖసబీజానాం బల్యం వృష్యం గురుస్మృతం।
వాతహృత్కఫ హృచ్ఛీతం స్వాదుపాక రసంచతత్॥

గసగసాలతైలము బలకరముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ యుండును. వాతమును, కఫమును హరించును. శీతలమైనది, పక్వమందు, రసమందు మధురమైనది.

మరియు.

శ్లో॥ ఖసుబీజస్యతైలంతు బల్యం వృష్యం గురుస్మృతం।
స్వాదుశీతం కఫకరం వాతనాశకరంమతం॥

గసగసాలతైలము బలకరముగ, ధాతువృద్ధిగ, గురుకరముగ, మధురముగ, శీతలముగ, కఫజనకముగ యుండును. మరియు వాతమును, నశింపుచేయును.

నల్లమందు పేర్లు.

శ్లో॥ అఫేనం ఖసఖస రసం నిఫేనంచాహిఫేనకం॥

ఆఫేన, ఖసఖసరస, నిఫేన, అహిఫేన, (ఖసఫలక్షీర, అఫూక, నాగఫేన, పోస్తోద్భవ, పోస్తరస, భుజంగఫేన, అఫేను, ఇవి నల్లమందు సంస్కృతనామములు హిందీ — అఫీము. కన్నడము — అఫీన అరవము — అభిని. ఇంగ్లీషు — ఓపియమ్. Opium.

గుణము భావప్రకాశ.

శ్లో॥ అఫూకం శోషణం గ్రాహి శ్లేష్మఘ్నం వాతపిత్తలం।
తథా ఖసఫలోద్భూత వల్కల ప్రాయమిత్యపి॥

నల్లమందు శోషింపచేయునది, మలబద్ధకరమైనది. శ్లేష్మకరమైనది, వాతమును, పిత్తమును కలిగించునది. నల్లమందు గసగసాల కాయనుండి పుట్టునది గాన, గసగసాల కాయ చెక్కయొక్క గుణములు కలదైయుండును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ఆఫేనం సన్నిపాతఘ్నం వృష్యంబల్యంచ మోహదం॥

నల్లమందు సన్నిపాతమును హరించునది. ధాతువృద్ధిగలది, బలకరమైనది, మోహమును కలిగించునది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ జారణో మారణశ్చైవ ధారణః సారణస్తథా। అహిఫేన శ్చతుర్థోక్తో
గుణాస్తస్య బ్రవీమితే॥ వృష్యో బలకరో గ్రాహీ సప్తధాతు విశోషకః।



వాతపిత్త కృదానందకారకో నేత్రమాదకః॥ వీర్యస్తంభకర స్తిక్తో
మధురశ్చప్రకీర్తితః। సన్నిపాత కృమికఫ పాండుక్షయ వినాశకః॥ మేహ
ధ్వంసశ్వాస కాసాచ ప్లీహం ధాతుక్షయంతథా। నాశయే దితిదప్రోక్తో
విశేష స్తస్యకథ్యతే॥ శ్వేతవర్ణో జారణఃస్యాద్యుక్త మన్నంచజారయేత్।
మృతిప్రదః కృష్ణవర్ణో మారణస్తు ప్రకీర్తితః॥ జరానాశకరః పీతో ధారణః
సంప్రకీర్తితః। చిత్రవర్ణః సారణఃస్యా న్మల సారణకారకః॥

నల్లమందు, జారణ, మారణ, ధారణ. సారణ, ఈ భేదముల చేతను నాలుగువిధములైనది.

నల్లమందు ధాతువృద్ధిగ, బలకరముగ, మలబద్ధముగ, సప్తధాతువులను శోషింపజేయునదిగ, వాతపిత్తములను కలిగించునదిగ. ఆనందకరముగ, మత్తుచేసెడి నేత్రములకు మదమును కలిగించునదిగ, వీర్యస్తంభకరముగ, చేదుగ, మధురముగ యుండును. మరియు సన్నిపాతమును, కృమిని, కఫమును, పాండువును, క్షయను, ప్రమేహమును, శ్వాసము, దగ్గును, ప్లీహము, ధాతుక్షయమును నాశముచేయును.

తెల్లరంగునల్లమందు అన్నమును జీర్ణము చేయును. గాన జారణనామముగలది, నల్లరంగుగల నల్లమందు, మృత్యువును కలిగించును. గాన మారణనామముగలది, పచ్చరంగుగల నల్లమందు ముసలితనమును నాశముచేయునుగాన. ధారణనామముగలది. చిత్రవర్ణముగల నల్లమందు, మలమును సారణచేయునుగాన, సారణనామముగలదియై యున్నది.

వివరణము.

నల్లమందు గసగసాలకాయలయొక్క పాలవలన తయారుచేయుదురు. గసగసాలకాయలను, కాటుపెట్టిన పాలుకారి అంటి యుండును. దానిని ధర్మముగాతీసి మైనపుపోట్లము విడియగట్టి వుంచి బిళ్లలుగా చేసియుంచి విక్రయమునకు ఇచ్చెదరు. ఈ గసగసాలను తైలమ్ము లేనివారలు పైరుచేయకూడదు. దీనిదర్ప నాశకము, తవాక్షీరి, నెయ్యి. దీనిప్రతినిధి వస. మాత్రపావురతి.

ఆరెచెట్టుపేర్లు.

శ్లో॥ అశ్మంతో మాలుకాపత్రో యుగ్మపత్రో స్లుపత్రకః।
శ్లక్ష్ణత్వగ శ్వయోని స్స్యాత్కుశలీ పాపనాశనః॥

అశ్మంత, మాలుకాపత్ర, యుగ్మపత్ర, అమ్లపత్రక, శ్లక్ష్ణత్వక్, అశ్వయోని, కుశలీ, పాపనాశన, (అశ్మంతక, ఇందుక, కుద్దాల, పీలుపామడాంతక ఇవి ఆరెచెట్టు సంస్కృతనామములు. కన్నడము — అశ్మర.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ అశ్మంతకః స్స్యాన్మధురః కషాయః సుశీతలః పిత్తహరః ప్రమేహజిత్।
విదాహతృష్ణా విషమజ్వరాపహో విమార్తి విచ్ఛర్ది హరశ్చభూతజిత్॥

ఆరెచెట్టు మధురముగ, వగరుగ, శీతలముగ, యుండును. మరియు పిత్తమును, ప్రమేహమును, తాపమును, పిపాసను, విషమజ్వరమును, విషబాధను, వాంతిని, భూతబాధను హరించును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ అశ్మంత స్తువరో గ్రాహీ శీతోష్ణః కఫవాతజిత్।
నిహంతి గండమాలాంశ్చ గలగండ గలామయాన్॥
తత్ఫలం లేఖనం గ్రాహీ గురు శ్లేష్మ నిలాపహం॥

ఆకుచెట్టు వగరుగ, మలబద్ధముగ యుండును. మరియు శీతోష్ణమును, కఫమును, వాత మును, గండమాలను, రక్తకోపమును, గలగండము, గలరోగములను హరించును,

ఆకుకాయ శోషణముగ, మలబద్ధకరముగ, గురుతరముగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

మరియు ధన్వంతరినిఘంటు.

శ్లో॥ అశ్మంతకో రసే తిక్తశ్లేష్మ కాసాది పైత్యజిత్ ।
వ్రణ కోపన శూలఘ్నః కర్ణమూల వ్రణాపహః ॥

ఆకుచెట్టు చేదుగలది, మరియు కఫమును, దగ్గును, పిత్తమును, వ్రణబాధను, శూలము కర్ణమూలరోగమును, వ్రణమును హరించును.

వివరణము.

ఆకుచెట్టు అరణ్యములలోను, చేలకంచెలలోను, సర్వత్రాయుండును. దీని కఱ్ఱ వారగా, ఘట్టిగా యుండును. దీని ఆకులు, రెండు ఖండములుగా, చివరనుపడి, మొదటను కలసియుండును. తెల్లగా కలివి పుష్పములవంటి పూలు పూయును, దీని కాయలు దిరిశనకాయలవలె పలచనగా, పొడవు గా యుండును, గాని దిరిశన కాయలకన్న వెడల్పునందు తక్కువగా యుండును. ఈ చెట్టు పిడుగు ను పడనివ్వదను ఆచారము చేతను, ఇంటికి వక కఱ్ఱకయినను దీనిని వేయు ఆచారము యుండెడిది అట్లు వేసికట్టిన యిండ్లు యిప్పటికిని కలవు.

ఉష్ట్రకంట పేర్లు.

శ్లో॥ ఉష్ట్రకంటోథ కంటాలుః కరమాదన ఏవచ ॥

ఉష్ట్రకంట, కంటాలు, కరమాదన, (ఉత్కంటక, కంటఫల, శృగాల, శునకాసన, తీక్ష్ణాగ్ర, వృత్తగుచ్ఛ, ముఖబంకరుజాపహ, ఉత్కటోత్కట, ఇవి ఉష్ట్రకంట సంస్కృత నామములు. హిందీ — ఊటకటీరా. ఆంగ్లము — Inistle Scintific (Echinops echinatus)

గుణము శోఢలనిఘంటు.

శ్లో॥ ఉత్కంటకః కటుస్తిక్తః కఫ వాత హరోలఘుః ।
తన్మూల పానతః స్త్రీణాం శీఘ్రప్రసవ కారకః ।

ఉష్ట్రకంట కారముగ, చేదుగ, తేలికగ, కఫవాత హరముగ యుండును. మరియు దీని వేరును, నీటిచేనూరి, గర్భిణీస్త్రీకి త్రాగించిన, వెంటనే ప్రసవమగును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ ఉత్కంటా రుచిదా సోష్ణా తిక్తా వృష్యా ప్యుదాహృతా । మూత్రకృచ్ఛ్రం
పిత్తవాతం మేహం తృష్ణాంచ హృద్రుజం ॥ విస్ఫోటకం నాశయతి బీజమ
స్యాస్తు శీతలం । వృష్యం తృప్తికరం చైవ మధురంచప్రకీర్తితం ॥

ఉష్ట్రకంట రుచికరముగ, వేడిగ, చేదుగ, ధాతువృద్ధిగ యుండును. మరియు మూత్ర కృచ్ఛ్రము, పిత్తవాతమును, ప్రమేహమును, దాహమును, హృద్రోగమును, విస్ఫోటమును. నాశముచే యును. బీజములు, శీతలముగ, ధాతువృద్ధిగ, తృప్తికరముగ యుండును.

లక్షణము

ఉష్ట్రకంటకుపవు, ఆకులను, కాయలకు కూడా ముండ్లుండును. దీని కొమ్మలనుండి. చివర తీక్ష్ణమగు ముల్లుగల దారమువంటి కాయ బయలు వెడలును. మనదేశములో అజ్ఞానవైద్యులు కొందరు వెర్రిపుచుపనే ఉష్ట్రకంట యనుచున్నారు (దీనిని నక్కపీటగడ్డయను, భూమినంటు గుత్తిగామండ్ల లో సైలువెడలుదానిని వెంబిసను సించవగును,



చిరపోటపేర్లు.

శ్లో॥ చిరపోటా దీర్ఘపత్రా కుంతలీ తిక్తకామతా ॥

చిరపోట, దీర్ఘపత్ర, కుంతలి, తిక్తకా ఇవి చిరపోట సంస్కృత నామములు. హిందీ — పనపోఖా.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ చిరపోటా హిమారూక్షా భేదినీ శ్వాస కాసజిత్ ॥

చిరపోట శీతలముగ, రూక్షముగ, విరేచనకారిగ యుండును. మరియు శ్వాసను, దగ్గును హరించును.

లక్షణము.

చిరపోటకుపయుండు బోలుగల గుత్తి బయలువెడలి దానిలో తెల్లని కాయయుండును, కాయపచ్చిది చేదుగ, పండిన పులుపుగ యుండును. లావుకూడాయగును.

ఏకవీర పేర్లు.

శ్లో॥ ఏకవీరో మహావీరః సకృద్వీరః సువీరకః ।
ఏకాదివీర పర్యాయార్వీరశ్చేతి పదాహ్వయః ॥

ఏకవీర, మహావీర, సకృద్వీర, సువీరక. ఏకాదివీర పర్యాయక, వీర, ఇవి ఏకవీర సంస్కృ తనామములు హిందీ — ఏకవీర. కన్నడము—గదులికర. Scindfie (Bridelia montana)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ ఏకవీరో భవేదుష్ణః కటుకస్తోధ వాతనుత్ ।
గృధ్రసీ కటిపృష్ఠాది శూలపక్షాఖి ఘాతనుత్ ॥

ఏకవీర వేడిగ, కారముగ యుండును. మరియు వాతమును, గృధ్రసీవాతమును, కటిశూ లను, పృష్ఠశూలను, పక్షవాతమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ ఏకవీరాస్మృతా తిక్తాచా ద్యుష్ణా వాతహామతా ।
పక్షాఘాతం పృష్ఠకటీ శూలంచైవ వినాశయేత్ ॥

ఏకవీర చేదుగ, వేడిగ యుండును. మరియు వాతమును, పక్షఘాతమును, పృష్ఠశూలను, కటిశూలను నాశముచేయును.

లక్షణము.

ఏకవీర పెద్దవృక్షము అరణ్యములలో యుండును. దీనికి చాలా పెద్దపగుళ్లు వేరుగా లావుముండ్లుండును, ఆకులు జువ్విఆకులవలె యుండును. కాయలు గుత్తులుగా, చిన్నవిగాయుండును.

కంధారిపేర్లు.

శ్లో॥ కంధారీ కంథరీ కంథా దుర్ధర్షా తీక్ష్ణకంటకా ।
తీక్ష్ణగంధా క్రూరగంధా దుష్ప్రవేశాష్టకాభిధా ॥

కంధారీ, కంథరీ, కంథా, దుర్ధర్షా, తీక్ష్ణకంటకా, తీక్ష్ణగంధా, క్రూరగంధా, దుష్ప్రవేశా, కంధారీ, కంథరీ, కంథా, దుర్ధర్షా, తీక్ష్ణకంటకా, వక్రకంటకీ, కన్యా, కఫాందలికా, (అహింస్రా), జాలీ, గృధ్రనఖీ, కంధారికా, క్రూరకర్మా, వక్రకంటకీ, కన్యా, కఫాందలికా, గుచ్ఛగుల్మికా, అమ్లఫలా, ఇవికంధారి సంస్కృత నామములు. హిందీ — కంధారీ, కంతార. కన్న డము—కాంతరు. Scientific (Capivis Sipiasea)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కంధారీ కటుతిక్తోష్ణా కఫ వాత నికృంతనీ ।
శోఫఘ్నీ దీపనీ రుచ్యా రక్తగ్రంథి రుజాపహా ॥

కంథారి కారముగ, చేదుగ, వేడిగ, జఠరదీపనముగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, వాతమును, రక్తగ్రంథిని హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కంథారీ దీపనీ రుచ్యా కటూష్ణా తిక్తకా మతా। రక్తదోషం కఫం వాతం
గ్రంథిరోగం చ నాశయేత్ ॥ స్నాయురోగం చ శోఫం చ నాశయేదితి కీర్తితా॥

కంథారి జఠరదీపనముగ, రుచికరముగ, కారముగ, వేడిగ, చేదుగ యుండును. మరియు రక్తదోషమును, కఫమును, వాతమును, గ్రంథిరోగమును, స్నాయు రోగమును, నంజును నాశము చేయును.

లక్షణము.

కంథారి మూడు నాలుగు జానలుగా యుండును. యొకటి పచ్చని మానుగలదిగా యుండును. ఆకులు గుండ్రముగా యుండును. పుష్పములు, తెల్లని కేసరములు గలిగి తెలుపురంగుగా యుండును. కాయలు చిన్నవిగా శనగల ప్రమాణముండును.

కింకిణీ పేర్లు.

శ్లో॥ కింకిణీ వ్యాఘ్రఘంటీ చ గోవింటీ కటుకందరీ॥

కింకిణీ, వ్యాఘ్రఘంటీ, గోవింటీ, కటుకంటకీ, (గ్రంథిల, వ్యాఘ్రపాద, వర్తుల, వ్యాఘ్రనఖీ, కృకాంగి, కారంభా, తాపసప్రియ. ఇవి కింకిణీ సంస్కృత నామములు. హిందీ — కింకిణి. Thorny caperbrnsh Scintific (Gappasris aorrida)

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ కింకిణీ తువరా తిక్తా పిత్తశ్లేష్మహరా హిమా।
తత్ఫలం వాతలం త్వామం పక్వం స్వాదు త్రిదోషజిత్॥

కింకిణీవృక్షము వగరుగ, చేదుగ, శీతలముగ, యుండును. మరియు పిత్తమును, శ్లేష్మమును, హరించును. పచ్చికాయ వాతకరమైనది. పండుకాయ మధురముగ, త్రిదోషహరముగ యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ వ్యాఘ్రఘంటా పిత్తలోష్ణా రుచ్యా విష కఫాపహా।
ఫలం చాస్యస్తు తిక్తోష్ణం విషూచీ కఫ వాతజిత్॥
త్రిదోషహారిణీ ప్రోక్తా వైద్య శాస్త్ర విశారదైః॥

కింకిణీవృక్షము పిత్తకరముగ, వేడిగ, రుచికరముగ యుండును. మరియు విషమును, కఫమును హరించును.

కింకిణీఫలము చేదుగ, వేడిగ యుండును. మరియు విషూచిని, కఫమును, వాతమును, త్రిదోషములను హరించును,

లక్షణము.

కింకిణీవృక్షము అరణ్యములయందు, పర్వతముల యందు యుండును. దీనికి రేగుముండ్ల వంటి ముండ్లుండును. కాయలు, పొడవుగ, గుండ్రముగా, మధ్యబుడుపుగా యుండును. కాయమధ్యభాగము, గారకాయవలె యుండును.

గోరక్షీ పేర్లు.

శ్లో॥ గోరక్షీ సర్పదండీ చ దీర్ఘదండీ సుదండికా।
చిత్రలా గంధబహుళా గోపాలీ పంచపర్ణికా॥



గోరక్షీ, సర్పదండీ, దీర్ఘదండీ, సుదండికా, చిత్రల, గంధబహుళా, గోపాలీ, పంచపర్ణికా, ఇవి గోరక్షీ సంస్కృతనామములు, హిందీ — గోరఖ్ఇమిలీ. Scintific (Adensonia digiteta).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ గోరక్షీ మధురా తిక్తా శిశిరా దాహపిత్తనుత్।
విస్ఫోట వాంత్యతీసార జ్వరదోష వినాశనీ॥

గోరక్షీ మధురముగ, చేదుగ, శీతలముగ యుండును. మరియు తాపమును, పిత్తమును, విస్ఫోటమును, వాంతిని, అతిసారమును, జ్వరదోషమును నాశము చేయును.

లక్షణము.

గోరక్షీ గొప్పవృక్షము చక్కెరమ్మదు సమానముగా, బూరుగవలె ఆకులుండును. పుష్పములు పెద్దవిగా కమలమువలె తెలుపుగాయుండును. కాయ, పొరకాయ, లేక బీరకాయవలె యుండును.

పాతాళతుంబీ పేర్లు.

శ్లో॥ గర్తలాబుశ్చ భూతుంబీ దేవీ వల్మీకసంభవా।
దివ్యతుంబీ నాగతుంబీ శక్ర చాపసముద్భవా॥

గర్తలాబు, భూతుంబీ, దేవి, వల్మీకసంభవా, దివ్యతుంబీ, నాగతుంబీ, శక్ర చాపసముద్భవా, ఇవి పాతాళతుంబి సంస్కృత నామములు. హిందీ — పాతాలతుంబీ. Sciusfric (Borista).

గుణము రాజనిఘంటు.

శ్లో॥ భూతుంబీ కటుకోష్ణా చ సన్నిపాతాపహారిణీ।
దంతశూలం దంతరోధం ధనుర్వాతాది దోషనుత్॥

పాతాలతుంబీ కారముగ, వేడిగ యుండును. మరియు సన్నిపాతమును, దంతశూలమును, దంతరోధమును, ధనుర్వాతదోషమును, హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ భూతుంబీ కటుకా తిక్తా విషదోష వినాశినీ। ప్రసూతికా దోషసంభూతాతి
సారహా పరా॥ దంతబంధం జ్వరం శోథం సస్వేదం సప్రలాపకం। జయే
దాత్మ ప్రభావేణ హ్యచింత్యా వస్తుశక్తయః॥

పాతాళతుంబి కారముగ, చేదుగయుండును. మరియు విషదోషమును, ప్రసూతిదోష జనిత అతిసారమును. దంతబంధమును, జ్వరమును, వాపును, చెమటను, ప్రలాపసంధిని, ఈ మూలికయొక్క ప్రభావమువలన నివర్తిచేయును. ఈమూలికయొక్క శక్తి అచింత్యమైనది.

లక్షణము.

పాతాలతుంబి చేలలోను, కంచలలోను, యుత్పత్తియగును. దీనివిూదను, బహుసన్నని నమ్ము రంగుమచ్చలుగల తెలుకొండిసంటి ముండ్లుండును. కణుపుమధ్యనుండి, పొట్లకాయవలెనే పాతాలతుంబీ కాయ బయలువెడలును. దీనియందు అనేక చమత్కారములు గలవు. ఇంద్రజాల అస్త్రమోపధుల యందు దీనికిగలశక్తులను చూడజాలరు.

హేరంబపేర్లు.

శ్లో॥ హేరంబః ఖరపత్రస్స్యాత్కంటకీ దంతధావనః।

హేరంబ, ఖరపత్ర, కంటకీ, దంతధావన, ఇవి హేరంబ సంస్కృత నామములు. హిందీ— హేరంబ, వజ్రదంతి. Scintific (Epicardus Orientalis)

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ హేరంబవృక్షః కఫహా వాతనాశ కరోమతః ।
హేరంబ వృక్షమూలంతు ప్రోక్తంవాంతి కరంబుధైః ॥

హేరంబవృక్షము కఫమును, వాతమును నాశముచేయును. దీనివేరు వాంతిని కలిగించును.

లక్షణము.

హేరంబవృక్షము పెద్దదిగాయుండును. దీని ఆకులు, రేగుఆకులవలె యుండును. దీని పుల్లతో దంతధావనము చేయుదురు.

వృశ్చికపేర్లు.

శ్లో॥ వృశ్చికా నఖపర్ణీచ పిచ్ఛలాప్య విపత్రికా ॥

వృశ్చికా, నఖపర్ణీ, పిచ్ఛలా, అవిపత్రికా, (దుస్పర్శా, ధూమ్రపుష్పా, దహనా, వక్రదంష్ట్రి, విషఘ్నీ, మారివల్లభా, ఇవి వృశ్చిక సంస్కృత నామములు. హిందీ — బిఛువాఘాస. కన్నడము — ఇంగిల. Scientific (Gyrardinia hetevophyll)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ వృశ్చికా పిచ్ఛలాప్లూస్యా దంత్రవృద్ధ్యాదిదోషనుత్ ॥

వృశ్చిక పిచ్ఛలముగ, పులుపుగ, అంత్రవృద్ధ్యాదిదోషహరముగ యుండును.

లక్షణము.

వృశ్చిక తీగగను, తుపగను, చెట్టుగను, అనేకరీతులుగా యుండును. దీనిమీద దూలగొండి కాయవలె నూగుయుండును.

తువరచెట్టుపేర్లు.

శ్లో॥ తువరః సాగరోద్భూతః కుష్ఠహాలసకాపహః ॥

తువర, సాగరోద్భూత, కుష్ఠహా, అలసకాపహా ఇవి తువరచెట్టు సంస్కృతనామములు. హిందీ—తువరక. Scientific (Auicenia towentosa)

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ తువరస్తువర శ్శ్లేష్మ రసేపాకేచ తిక్తకః ।
కఫవ్రణ కృమీ మేహ కుష్ఠ జ్వరవినాశనః ॥
అనాహ మర్మశోఫంచ నాశయేదితి కీర్తితః ॥

తువరచెట్టు వగరుగ, కడిగ, చేదుగ, చేదుపక్వముగ, యుండును. మరియు కఫమును, వ్రణమును, కృమిని, ప్రమేహమును, కుష్ఠును, జ్వరమును, కడుపుబ్బరమును, వాపును, నాశము చేయును.

తైలగుణము భావప్రకాశ.

శ్లో॥ తీక్ష్ణోష్ణం తువరతైలం లఘుగ్రాహి కఫాస్రజిత్ ।
వహ్నికృద్విషహృత్కండూ కుష్ఠకోష్ఠ కృమి వ్రణనుత్ ॥
మేదోదోషాపహం చాపి వ్రణశోధహకం పరం ॥



తువరితైలము తీక్ష్ణముగ, కడిగ, లేలికగ, మలబద్ధముగ, జఠరదీపనముగ, వ్రణమును శోధించునదిగ యుండును. మరియు కఫమును, రక్తదోషమును, విషమును, దురదను, కుష్ఠును, కోష్ఠకృమిని, మేదోదోషమును, వ్రణశోధను హరించును,

లక్షణము.

తువరవృక్షము సముద్ర తీరములయందు, నదీతీరములయందు యుండును. కాయ చింతకాయవలె యుండును. దీనికాయలను పశువులకు తినిపించిన పాలుఅధికమగును.

పులుచేరుచెట్టు పేర్లు. (పురుగుడు)

శ్లో॥ కాంభోజీన్యాంచ కాంభోజీ బహుపుష్పా బహుప్రజా ॥

కాంభోజినీ, కాంభోజీ, బహుపుష్పా, బహుప్రజా, ఇవి పులుచేరుచెట్టు సంస్కృతనామములు. హిందీ — కాంభోయి. Scintific (Phylanthus vecticnletus)

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ కాంభోజీ గ్రాహిణీవాత శోఫరక్త విశేషకృత్ ॥

పులిచేరు (పురుగుడుచెట్టు, మలబద్ధకరమైనది. మరియు వాతమును, వాపును, రక్తదోషమును హరించును.

వివరణము.

పులుచేరు (పురుగుడుచెట్టు మధ్యమాకారవృక్షము. తీగలు పారినట్టు సన్నని కొమ్మలు పొడవుగా పెరుగును. ఆకులు గుండ్రముగా రెమ్మకు రెండుప్రక్కలను యుండును. కాయలు ఆను రెమ్మలవెంట చిన్నవిగాకాచి, పండిన నల్లగాయుండును. దీనిలో తెల్లకాయలకాయని తెల్లపురుగుడ యెదురుగాని అది పొదవు కొమ్మలులేక, కొంచము ఆకులు పెద్దవిగాయుండును. సర్వత్రా దొరకును.

ఇందీవర పేర్లు.

శ్లో॥ ఇందీవరా యుగ్మఫలా దీర్ఘవృన్తా క్తమారిణీ ।
పుష్పమంజరికా ద్రోణీ కరంభా నలికాచసా ॥

ఇందీవర, యుగ్మఫలా, దీర్ఘవృన్తా, మారిణీ, పుష్పమంజరికా, ద్రోణీ, కరంభా, నలికా, ఇవి ఇందీవర సంస్కృత నామములు. హిందీ — ఇందీవర. కన్నడము — కరుటిగె.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఇందీవరా కటుఃశీతా పిత్తశ్లేష్మాపహారికా ।
చక్షుష్యా కాసదోషఘ్నీ వ్రణక్రిమి హరాపరా ॥

ఇందీవర కారముగ, శీతలముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు పిత్తమును, కఫమును, దగ్గును, వ్రణమును, క్రిమిని హరించును.

గాడిదగడపచెట్టు పేర్లు.

శ్లో॥ బస్తాంత్రీ వృషగంధాఖ్యా మేషాంత్రీ వృత్తపత్రికా ।
అజాంత్రీ ఘోకడీచైవస్యాది త్యేషా షడాహ్వయా ।

బస్తాంత్రీ, వృషగంధాఖ్యా, మేషాంత్రీ, వృత్తపత్రికా, అజాంత్రీ, ఘోకడీ, (ఛగలాంఢ్రీ, త్రివృత్పత్రీ, విషగంధికా, ఇవి గాడిదగడప సంస్కృత నామములు. కన్నడము — కురుటిగెయ భేదు హిందీ — ఘోకడీ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ బస్తాంత్రీస్యా త్కటుకసా కాసదోష వినాశినీ।
బీజదాగర్భజననీ కీర్తితా భిషగుత్తమైః॥

గాడిదగడప కారముగ, దగ్గును హరించునదిగ యుండును. బీజములు గర్భజనకమైనవి.

వివరణము.

గాడిదగడప తుపలాదిచెట్లు తీగలాగు వ్యాపించును. దీనిఆకులు, కాడ, బూడిదెరంగుతో కూడిన ఆకుపచ్చగనుండును. ఆకులు మందముగా, కొంచెము ముడుచుకొని అంగుళముష్ణర వెడల్పుగా కొనగలిగి యుండును. గలలాగుకాడ్లఆకు మొదటినుండి బయలువెడలి దానికి పూలు పూచి వాల్గు, అయిదు రేఖలుగల కమముచేరి, కాయ ఆకారముగానుండు కాయలు కాచును. ఇవి పల్లె భూమ్ములలో విశేషముగా సర్వత్రాయియుండును. సమూలము నుపయోగింతురు.

మహిషవల్లి పేర్లు.

శ్లో॥ సౌమ్యా మహిషవల్లీచ ప్రతిసోమాంత్రవల్లికా।
అపత్రవల్లికా ప్రోక్తా కాండశాఖా షడాహ్వయా॥

సౌమ్యా, మహిషవల్లి, ప్రతిసోమా, అంత్రవల్లికా, అపత్రవల్లి, కాండశాఖా, ఇవి మహిషవల్లి. సంస్కృత నామములు. హిందీ — ఖిరపిట్టి. కన్నడము — గాగ్రివ్యవల్లీ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ రసవీర్య విపాకేచసోమవల్లి సమాన స్మృతా॥

మహిషవల్లియొక్క రస వీర్య విపాకములు, సోమవల్లితో సమానముగా యుండును.

తామ్రవల్లి పేర్లు.

శ్లో॥ తామ్రవల్లీ తమాలీ చతాలీతామ్రాశ్రిత మాలికా।
సూక్ష్మవల్లీ సులోమాచ శోధనీ తాలికానవా॥

తామ్రవల్లీ, తమాలీ, తాలీ, తామ్రీ, తమాలికా, సూక్ష్మవల్లీ, సులోమా, శోధనీ, తాలికా, ఇవి తామ్రవల్లి సంస్కృత నామములు. తామ్రవల్లీ, చిత్రకూటదేశేప్రసిద్ధా.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ తామ్రవల్లీ కషాయాస్యా త్కఫదోష వినాశనీ।
ముఖకంఠోర్ధ్వ దోషఘ్నీ శ్లేష్మశుద్ధి కరీపరా॥

తామ్రవల్లి వగరుగలది మరియు కఫమును, ముఖదోషమును, కంఠదోషమును హరించును. శ్లేష్మమును శుద్ధిపరచును.

కాండీరముపేర్లు.

శ్లో॥ కాండీరః కాండకటుకో నాసాసంవేదనః పటుః।
ఉగ్రకాండ స్తోయవల్లీ కారవల్లీ సుకాండకః॥

కాండీర. కాండకటుక, నాసాసంవేదన, పటు, ఉగ్రకాండ, తోయవల్లీ, కారవల్లీ, సుకాండక, ఇవి కాండీర సంస్కృత నామములు. కన్నడము — మణిగురవ.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కాండీరః కటుతిక్తోష్ణః సరో దుష్టవ్రణార్తినుత్।
లూతాగుల్మోదరప్లీహ శూల మందాగ్ని నాశనః॥



కాండీరము కారముగ, చేదుగ, వేడిగ, విరేచనకారిగ యుండును. మరియు దుష్టవ్రణబాధను, సాలెపురుగు విషమును, గుల్మమును, ఉదరమును, ప్లీహను, శూలను, మందాగ్నిని నాశనము చేయును.

అవర్తకిపేర్లు.

శ్లో॥ అవర్తకీ తిందుకినీవిభాండీ రక్తపుష్పికా।
మహాజాలినికా చర్మరంగః స్యాత్తిలపుష్పికా॥

అవర్తకీ, తిందుకినీ, విభాండీ, రక్తపుష్పికా, మహాజాలినికా, చర్మరంగ, తిలపుష్పికా, (విషాణికా, లంగలతా, మనోజ్ఞా, మహాదాదివారీ, కీటకేలాపీ, చర్మరంగా, వామావర్తసంయుక్త, ఇవి అవర్తకి సంస్కృత నామములు — ఆహులీ, తలాదవల్లీ, భగవల్లీనామములచే కొంకణదేశమందు ప్రసిద్ధి చెందియున్నది — Scintific (Cassia lancelota)

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ మహాజాలినికా తిక్తా రేచనీ కఫ పిత్తజిత్।
హంతి దాహోదరా నాహ శోథ కుష్ఠ కృమిజ్వరాన్॥

అవర్తకి చేదుగ, విరేచనకారిగ యుండును. మరియు కఫమును, పిత్తమును, తాపమును, ఉదరమును, కడుపుబ్బరమును, వాపును, కుష్ఠును, కృమిని, జ్వరమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ అవర్తకీ కషాయామ్లా శీతలా పిత్తహారిణీ॥

అవర్తకి వగరుగ, పులుపుగ, శీతలముగ, పిత్తహరముగ యుండును.

కర్ణస్ఫోటపేర్లు.

శ్లో॥ కర్ణస్ఫోటా శ్రుతిస్ఫోటా త్రిపుటా కృష్ణతండులా।
చిత్రపర్ణీ స్ఫోటలతా చంద్రికా చార్ధచంద్రికా॥

కర్ణస్ఫోటా, శ్రుతిస్ఫోటా, త్రిపుటా, కృష్ణతండులా, చిత్రపర్ణీ, స్ఫోటలతా, చంద్రికా, అర్ధచంద్రికా ఇవి కర్ణస్ఫోట సంస్కృత నామములు. కన్నడము — చిడివిడిగె.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కర్ణస్ఫోటా కటు స్తిక్తా హిమా సర్వవిషాపహా।
గ్రహభూతాది దోషఘ్నీ సర్వ వ్యాధివినాశనీ॥

కర్ణస్ఫోట కారముగ, చేదుగ, శీతలముగ యుండును. మరియు సమస్తవిషములను, గ్రహపీడను, భూతబాధను, సమస్తవ్యాధులను నశింపజేయును.

కట్వీపేర్లు.

శ్లో॥ కట్వీ కటుకవల్లీచ సుకాష్ఠా కాష్ఠవల్లికా।
సువల్లీచ మహావల్లీ పశుమోహినికా కటుః॥

కట్వీ, కటుకవల్లీ, సుకాష్ఠా, కాష్ఠవల్లికా, సువల్లీ, మహావల్లీ, పశుమోహినిక, కటు ఇవి కట్వీ సంస్కృత నామములు.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కట్వీతు కటుకా శీతా కఫ శ్వాసార్తినాశనీ।
నానాజ్వర హరారుచ్యా రాజయక్ష్మ నివారిణీ॥

కట్వీ కారముగ, శీతలముగ, రుచికరముగ యుండును. మరియు కఫమును, శ్వాసను, సమస్త జ్వరములను, క్షయరోగమును నివారణ చేయును.

అమృతస్రవపేర్లు.

శ్లో॥ జ్ఞేయా మృతస్రవా వృక్షారుహాఖ్యా తోయవల్లికా।
ఘనవల్లీ సితలతా నామాభిః శరసమ్మితా॥

అమృతస్రవా, వృక్షారుహాఖ్యా, తోయవల్లికా, ఘనవల్లీ, సితలతా ఇవి అమృతస్రవ సంస్కృత నామములు. అమృతస్రవ నామముతో చిత్రకూట దేశమున ప్రసిద్ధి.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ ఉక్తా మృతస్రవా పథ్యా ఈషత్తిక్తా రసాయనీ।
విషఘ్నీ వ్రణకుష్ఠాదీ న్కామిలాం శ్వయథుం జయేత్॥

అమృతస్రవ పథ్యకారిగ, కొంచెము చేదుగ, రసాయనముగ యుండును. మరియు విషము ను, వ్రణమును, కుష్ఠును, కామెర్లను, వాపును హరించును.

పుత్రధాత్రీపేర్లు.

శ్లో॥ పుత్రధాత్రీతు వాతారి భ్రామరీ శ్వేతపుష్పికా।
వృత్తపత్రాతిగంధాలు శైవశిజాతా సువల్లరీ॥

పుత్రధాత్రీ, వాతారి, భ్రామరీ, శ్వేతపుష్పికా, వృత్తపత్రా, అతిగంధాలు, శైవశిజాతా, సువల్లరీ ఇవి పుత్రధాత్రీ సంస్కృత నామములు. పుత్రధాత్రీ యను నామముతో మాలవదేశమందు ప్రసిద్ధము.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ పుత్రధాత్రీతు వాతఘ్నీ కటూష్ణా కఫాపహా।
సురభిః సర్వదాపథ్యా వంధ్యా దోషవినాశినీ॥

పుత్రధాత్రి కారముగ, వేడిగ, సువాసనగ, యెల్లప్పుడు పథ్యకరముగ యుండును. మరి యు వాతమును, కఫమును, వంధ్యాదోషములను నశింపుచేయును.

సోమింద చెట్టుపేర్లు. (సోమిచెట్టు)

శ్లో॥ జయంతీతు బలా మోటా హరితాచ జయాతథా।
విజయా సూక్ష్మమూలాచ వికాసింతా చాపరాజితా॥

జయంతి, బలా, మోటా, హరితా, జయా, విజయా, సూక్ష్మమూలా, వికాసింతా, అపరా జితా ఇవి సోమెంద సంస్కృత నామములు. కన్నడము — తొగరసె. అరవము — శెంబై.
Scientific (Sesbania aculeata)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ జ్ఞేయా జయంతీ గలగండహారీ తిక్తా కటూష్ణా నిలనాశనీచ।
భూతాపహా కంఠ విశోధనీచ కృష్ణాతు సాతత్ర రసాయనీస్యాత్॥

సోమెంద చేదుగ, కారముగ, వేడిగ, కంఠమును శోధించునదిగ యుండును. మరియు గలగండమును, వాతమును, భూతపీడను, హరించును. దీనిలో నలుపుది రసాయనము.



శేఫాలికపేర్లు.

శ్లో॥ శేఫాలికాతు సువహా శుక్లాంగీ శీతమంజరీ ప్రోక్తా।
అపరాజితాచ విజయా వాతారి ర్భూతకేశీచ॥

శేఫాలికా, సువహా, శుక్లాంగీ, శీతమంజరీ, అపరాజితా, విజయా, వాతారి, భూతకే శీ ఇవి శేఫాలిక సంస్కృత నామములు. హిందీ — సిహారు, సిప్లి. కన్నడము — పారిజాతక, లహరీయను నామముతో పంజాబు దేశమందు ప్రసిద్ధి. Scientific (Nyctanthes arbortria)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ శేఫాలిః కటు తిక్తోష్ణా రూక్షా వాత క్షయాపహా।
స్యాదంగ సంధి వాతఘ్నీ గుదవాతాది దోషనుత్॥

శేఫాలిక కారముగ, చేదుగ, వేడిగ, రూక్షముగ యుండును. మరియు వాతమును, క్షయను, అంగవాతమును, సంధివాతమును, గుదవాతాదులను హరించును.

పుత్రదాపేర్లు.

శ్లో॥ పుత్రదా గర్భదాత్రీచ ప్రజాదా పత్యదాచసా।
సృష్టిప్రదా పాణిమాతా తాపస ద్రుమసన్నిభా॥

పుత్రదా, గర్భదాత్రీ, ప్రజాదా, అపత్యదా, సృష్టిప్రదా, పాణిమాతా, తాపసద్రుమ సన్నిభా, ఇవి పుత్రదా సంస్కృత నామములు. కన్నడము — వేదవాస.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ పుత్రదా మధురా శీతానారీ పుష్పాది దోషహా।
పిత్తదాహ శ్రమహరా గర్భ సంభూతి దాయికా॥

పుత్రదా మధురముగ, శీతలముగ, యుండును. మరియు స్త్రీలరజో దోషములను, పిత్తమును, తాపమును, శ్రమను హరించును. గర్భసంభూతి దాయకముగ యుండును.

చేకొణిరిచెట్టుపేర్లు.

శ్లో॥ శిమ్మృడీ మితిదా ప్రోక్తా బల్యా పంగత్వహారిణీ।
ద్రవపత్రీచ వాతఘ్నీ గుచ్ఛపుష్పీచ సప్తధా॥

శిమ్మృడీ, అమితి, బల్యా, పంగత్వహారిణీ, ద్రవపత్రీ, వాతఘ్నీ, గుచ్ఛపుష్పీ ఇవి చేకొణి రిచెట్టు సంస్కృత నామములు. హిందీ — చంగినీ. కన్నడము — సేగుడితె.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ శిమ్మృడీ కటురూష్ణాచ వాత హృత్కృమి శూలహా।
యుక్తారసాయనే యోగ్యా దేహదార్ఢ్య కరీచసా॥

చేకొణిరిచెట్టు కారముగ, వేడిగ యుండును. మరియు వాతమును, కృమిశూలను హరించు ను. రసాయనములయందు చేర్చుటకు అనుకూలమైనది. దేహదార్ఢ్యమును కలిగించును.

వివరణము.

శేకొండి సామాన్యముగా పురుషప్రమాణమున్ను పెరుగును. గోరింటాకుచెట్టు ఆకారముగా యుండును. ఆకులు, గోరింటాకులకన్న పెద్దవి తక్కువగా యుండును. పుష్పములపైన నాలుగు రేకులుగలిగి, లోపటనున్న ది మొదలు చివర పువ్వు రేక ఆకారముగ, తెల్లని రేకలుండి, మధ్య అయిదు బిల్లలుగల కాయయుండి, అయిదు బిల్లలలో మధ్యబిల్లయ సన్నగా అంగుళము పొడవుండు కాయకేర్పడి తక్కిన నాలుగు బిల్లలు యెండిపోవును. ఇది సర్వత్రా దొరకును. పశువులకు వాతరోగము వచ్చినప్పుడు, దీనిఆకులను, మిరియముల చూర్ణముచేర్చి త్రాగించెదరు.

అహుల్యపేర్లు.

శ్లో॥ అహుల్యం హాటిరాఖ్యంచ కరం తరవటంతథా। శింబీఫలం సుపుష్పంస్యా
దర్బురం దంతకాష్టకం॥ హేమపుష్పం పీతపుష్పం తథా కాంచనపుష్పకం।
నృపమంగల్యక౦చైవ శరపుష్పం త్రిరేకథా॥

అహుల, హాటిరాఖ కర, తరవట, శింబీఫల, సుపుష్ప, దర్బుర, దంతకాష్టక, హేమపుష్ప, పీతపుష్ప, కాంచనపుష్పక, నృపమంగల్యక, త్రిశప్ప, త్రిరేక ఇవి అహుల్య సంస్కృత నామములు. హిందీ — భంజిరవడ. కన్నడము — భూయితరవడ. అరవము — నేలాంవరే.

గుణముురాజనిఘంటు.

శ్లో॥ అహుల్యం తిక్తశీతంస్యాచ్చక్షుష్యం పిత్తదోషనుత్।
ముఖరుక్కుష్ఠ కండూతి జంతుశూల వ్రణాపహం॥

అహుల్య చేదుగ, శీతలముగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు పిత్తదోషమును, ముఖరోగమును, కుష్ఠును, దురదను, జంతుదోషమును, శూలను, వ్రణమును హరించును.

కామవృద్ధిబీజములపేర్లు.

శ్లో॥ స్యాత్కామవృద్ధిః స్మరవృద్ధిసంజ్ఞో మనోజవృద్ధి ర్మదనాయుధశ్చ।
కందర్పజీవశ్చజితేంద్రియాహ్వః కామోపజీవ్యోపిచ జీవసంజ్ఞ॥

కామవృద్ధి, స్మరవృద్ధిసంజ్ఞ, మనోజవృద్ధి, మదనాయుధ, కందర్పజీవ, జితేంద్రియాహ్వ, కామోపజీవ, జీవసంజ్ఞ ఇవి కామవృద్ధి బీజముల సంస్కృత నామములు. కామజా, చండితేంద్రియ అను నామముతో కర్ణాట దేశమందు ప్రసిద్ధి.

గుణముురాజనిఘంటు.

శ్లో॥ కామవృద్ధేస్తు బీజంస్యా న్మధురం బలవర్ధనం।
కామవృద్ధికరం రుచ్యం బహులేంద్రియ వృద్ధిదం॥

కామవృద్ధిబీజములు మధురముగ, బలవర్ధనముగ, కామవృద్ధికరముగ, రుచికరముగ, అమిత శుక్లవృద్ధి కరముగ యుండును.

ఝింఝిరీటపేర్లు.

శ్లో॥ ఝింఝిరీటా కంటఫలీ పీతపుష్పాపి జింఝిరా।
హుడు రోమాశ్రయఫలా వృత్తాచైవ షడాహ్వయా॥

ఝింఝిరీట, కంటఫలీ, పీతపుష్పా, జింఝిరా, హుడు, రోమాశ్రయఫలావృత్తా ఇవి ఝింఝిరీటము సంస్కృత నామములు. కన్నడము — జోలోట్టె. అరవము — అంటకీట.



గుణముురాజనిఘంటు.

శ్లో॥ ఝింఝిరీటా కటుః శీతా కషాయాతిసారజిత్।
వృష్యా సంతర్పణీ బల్యా మహిషీక్షీరవర్ధనీ॥

ఝింఝిరీటము కారముగ, శీతలముగ, వగరుగ, అతిసారనాశనముగ, ధాతువర్ధకముగ, తృప్తికరమ్ముగ, బలదాయకముగ, గేదెలకు పాలను వృద్ధిపరచునదిగ యుండును.

ధూమ్రపత్రముపేర్లు.

శ్లో॥ ధూమ్రపత్రాతు ధూమాగ్నిహ్వా సులభాతు స్వయంభువా।
గృధ్రపత్రాచ గృధాగ్నిః క్రిమిఘ్నీ త్రిమలాపహా॥

ధూమ్రపత్రా, ధూమాగ్నిహ్వా, సులభా, స్వయంభువా, గృధ్రపత్రా, గృధాగ్నిః, క్రిమిఘ్నీ, త్రిమలాపహా ఇవి ధూమ్రపత్రము సంస్కృత నామములు. కన్నడము — కత్తేరి.

గుణముురాజనిఘంటు.

శ్లో॥ ధూమ్రపత్రా రసేతిక్తా శోఫఘ్నీ క్రిమినాశినీ।
ఉష్ణా కాసహరాచైవా రుచ్యా దీపనకారిణీ॥

ధూమ్రపత్రము చేదుగ, వేడిగ, రుచికరముగ, జఠరదీపనకారిగ యుండును. మరియు వంజును, క్రిమిని, దగ్గును హరించును.

చివిల్లికపేర్లు.

శ్లో॥ చివిల్లికా రక్తదలా ఖరచ్ఛదాస్యాత్ క్షుద్రఘోలీ మధుమాలపత్రికా॥

చివిల్లికా, రక్తదలా, ఖరచ్ఛదా, క్షుద్రఘోలీ, మధుమాలపత్రికా ఇవి చివిల్లి సంస్కృతనామములు. కన్నడము — కిరుంగోలి.

గుణముురాజనిఘంటు.

శ్లో॥ చివిల్లికా చైవకటుః కషాయికా జ్వరేతిసారేచ హితా రసాయనీ॥

చివిల్లిక కారముగ, వగరుగ, జ్వరమందు, అతిసారమునందు హితవుగ యుండును. మరియు రసాయనము.

హస్తిశుండీపేర్లు.

శ్లో॥ హస్తిశుండీ మహాశుండీ శుండీ ధూసరపత్రికా॥

హస్తిశుండీ, మహాశుండీ, శుండీ, ధూసరపత్రికా ఇవి హస్తిశుండి సంస్కృత నామములు. కన్నడము — నలదావరె.

గుణముురాజనిఘంటు.

శ్లో॥ హస్తిశుండీ కటూష్ణాస్యా త్సన్నిపాత జ్వరాపహా॥

హస్తిశుండి కారముగ, వేడిగ, సన్నిపాత జ్వరహరముగ యుండును.

కుటుంబినీపేర్లు.

శ్లో॥ కుటుంబినీ పయస్యాచ క్షీరిణీ జలకాముకా। వక్రశల్యా దురాధర్షా కూపు
రకర్మా ఝికంటికా॥ శీతా ప్రహారబాయాచ శీతలాచజలేరుహా।
విఖ్యాతాకిల విద్వద్భి రేషా ద్వాదశ నామభిః॥

కటుంబినీ, పయస్యా, శ్రీతికీ, జలకాముకా, వక్రశల్యా, దురాభద్రా, కృకాకేశ్వా, ఖరంటికా, తీవ్రప్రహార, జాయ, శీతలా, జలేరుహా ఇవి కటుంబినీ సంస్కృత నామములు. కన్నడము — మరిప్పజాలి గెండెభేద.

## గుణమురాజనిఘంటు.

శ్లో॥ కటుంబినీతు మధురా గ్రాహిణీ కఫ పిత్తనుత్ ।
వ్రణా ప్రదోష కండూతి నాశినీ సారసాయనీ ॥

కటుంబినీ మధురముగ, మలబద్ధకరముగ, రసాయనముగ, (ఆయురారోగ్యముల నిచ్చునది) గ యుండును. మరియు కఫమును, పిత్తమును, వ్రణమును, రక్తదోషమును, దురదను నాశము చేయును.

## నేలగోలిమిడిపేర్లు.

శ్లో॥ గోలోమికాతు గోధూమీ గోజా కోష్ఠకపుచ్ఛికా ।
గోసంభవా ప్రస్థరిణీ విజ్ఞేయేతి షడాహ్వయా ॥

గోలోమికా, గోధూమీ, గోజా, కోష్టకపుచ్ఛికా, గోసంభవా, ప్రస్థరిణీ ఇవి నేలగోలిమిడి సంస్కృత నామములు. హిందీ — పాథరీ. కన్నడము — హటగిరె.

## గుణమురాజనిఘంటు.

శ్లో॥ గోలోమికా కటు స్తిక్తా త్రిదోష శమనీ హిమా ।
మూలరోగాస్ర దోషఘ్నీ గ్రాహిణీ దీపనీచసా ॥

నేలగోలిమిడి కారముగ, చేదుగ, శీతలముగ, మలబద్ధకరముగ, జఠరదీపనముగ యుండును. మరియు త్రిదోషములను, మొలలను, రక్తదోషమును హరించును.

## వివరణము.

నేలగోలిమిడి అత్యల్పక్షుప, ఇది చవిటిభూములయందు విశేషముగా యుండును. చవుడులేని యితర భూములయందుకూడా స్వల్పముగా యుండును. పల్లభూములయందు విశేషముగా యుండును. చవిటి భూములలోనిది గుణకారికాదు. ఇది మూడు, నాలుగు అంగుళముల యెత్తుండును. ఆకులు పొడవుగా క్షుపపాదమున ఇరుప్రక్కలను యుండును. ఆకుమొదట తెల్లగ త్రివంటి పువ్వుపూచి ఆపూతలోనే బీజములేర్పడును. దీనిసమూలమును యుపయోగింతురు. చేదుగాయుండును. సర్వత్రాయుండును. మాత్ర ఒకమాషము.

## మోదుగపేర్లు.

శ్లో॥ వసుకోధ వసుశ్చైవ వస్వోథ శివమల్లికా ।
పాశుపతః శివమతః శివేష్టః శివ శేఖరః ॥
సితోరక్తో ద్విథాప్రోక్తో జ్ఞేయాః సచపవాభిదః ॥

వసుక, వసు, వస, శివమల్లికా, పాశుపత, శివమత, శివేష్ట, శివశేఖర, (వృక, శశాంక, మహాపశుపతి, సుప్రభ, కీల, కీలమాల, కలపుష్ప, భూతక ఇవి మోదుగ సంస్కృత నామములు. మోదుగ, తెలుపు, ఎరుపు రెండు జాతులు కలవు. హిందీ — వాసన. కన్నడము — యరడుగణబిలె.

## గుణమురాజనిఘంటు.

శ్లో॥ వసుకో కటుకస్తోష్ణో పాకే శీతేచదీపనీ ।
అజీర్ణ వాత గుల్మఘ్నీ శ్వేతశ్చైవ రసాయనః ॥



మోదుగ కారముగ, చేదుగ, వేడిగ, శీతవీర్యముగ, జఠరదీపనముగ యుండును. మరియు అజీర్ణమును, వాతమును, గుల్మమును హరించును. తెల్లమోదుగ రసాయనము.

## మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ వసుకః కటుతిక్తోష్ణః వాతశ్లేష్మ విషాపహః ।
హిధ్మాంశ్వాసయుతం ఘోరాం ప్రతి హన్యాత్ప్రయోజితః ॥

మోదుగ కారముగ, చేదుగ, వేడిగ యుండును. మరియు వాతమును, కఫమును, విషమును, ఎక్కిళ్ళను, ఘోరమైన వాపును హరించును.

## గోరక్షదుగ్ధిపేర్లు.

శ్లో॥ గోరక్షదుగ్ధీ గోరక్షీ తామ్రదుగ్ధీ రసాయనీ ।
బహుపత్రీ మృతాజీవి మృతసంజీవనీమునిః ॥

గోరక్షదుగ్ధీ, గోరక్షీ, తామ్రదుగ్ధీ, రసాయనీ, బహుపత్రీ, మృతాజీవి, మృతసంజీవనీ, ఇవి గోరక్షదుగ్ధి సంస్కృత నామములు. కన్నడము — మరికొండిగె.

## గుణమురాజనిఘంటు.

శ్లో॥ గోరక్షదుగ్ధీ మధురా వృష్యాసాగ్రాహిణీహిమా ।
సర్వవశ్య కరీచైవ రసే సిద్ధిగుణప్రదా ॥

గోరక్షదుగ్ధి మధురముగ, ధాతువృద్ధిగ, మలబద్ధకరముగ, శీతలముగ, సమస్తమును వశ్యము చేయునదిగ, రససిద్ధికరముగ యుండును.

## సాకురుండపేర్లు.

శ్లో॥ సాకురుండో గ్రంధిఫలో వికటో వస్త్రభూషణః ।
కురుండః కర్పూరఫలః సకురుండశ్చ సప్తథా ॥

సాకురుండ, గ్రంథిఫల, వికట, వస్త్రభూషణ, కురుండ, కర్పూరఫల, సకురుండ ఇవి సాకురుండ సంస్కృత నామములు. సంకురుండ యను నామముతో ఘూర్జర దేశమున ప్రసిద్ధి.

## గుణమురాజనిఘంటు.

శ్లో॥ సాకురుండః కషాయశ్చరుచి కృద్దీపనః పరః ।
శ్లేష్మ వాతాపహారీచ వస్త్రరంగనకోలఘుః ॥

సాకురుండ వగరుగ, రుచికరముగ, జఠరదీపనముగ, వస్త్రములకురంగునిచ్చునదిగ, తేలికగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

## హిమావల్లిపేర్లు.

శ్లో॥ హిమావలీచ హ్రద్ధాత్రీ కుష్ఠఘ్నో గారుడ్ధకః ।
అంగారగ్రంధికో గ్రంధి గ్రంధిలో మునిసంజ్ఞకః ॥

హిమావలీ, హ్రద్ధాత్రీ, కుష్ఠఘ్న, గారుడ్ధక, అంగారగ్రంధిక, గ్రంధి, గ్రంధిల ఇవి హిమావల్లి సంస్కృత నామములు. హిమావల్లి నామముతో ఉత్తరదేశమందు ప్రసిద్ధము.

## గుణమురాజనిఘంటు.

శ్లో॥ హిమావలీ సరాతిక్తా ప్లీహా గుల్మోదరాపహా ।
కృమి కుష్ఠ గుదా త్వగ్గదఘ్నా కండూతిహారిణీ ॥

క్షీరవల్లి విరేచనకారిగ, చేదుగ యుండును. మరియు శ్లీపద, గుల్మమును, ఉదరమును, క్రిమిని, కుష్ఠును, గుదమందలి ఉగ్రరీటను, దురదను హరించును.

గొట్టిచెట్టు పేర్లు.

శ్లో॥ ఘోంటా బదరికా ఘోటీ గోవికా శల్యకంటకః।
కర్కటీచ తురంగీచ తురగాహ్వాప్ట ధాన్యభృతా॥

ఘోంటా, బదరికా, ఘోటీ, గోవికా, శల్యకంటకా, కర్కటీ, తురంగీ, తురగాహ్వా, ఇవి గొట్టిచెట్టు సంస్కృత నామములు. కన్నడము — గోఇధి. (Scientific Gizyphus ҳenoplia)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ ఘోటికా కటుకోష్ణాచ మధురావాత నాశనీ।
వ్రణకండూతి కుష్ఠాస్రదోష శ్వయథుహారిణీ॥

గొట్టిచెట్టు కారముగ, వేడిగ, మధురముగ యుండును. మరియు వాతమును, వ్రణమును, దురదను, కుష్ఠును, రక్తదోషమును, వాపును హరించును.

వివరణము.

గొట్టి సామాన్యవృక్షము దీనిఆట రంగు మెరుపుగాయుండి. రేగుచెట్టువలె కఠినముగు ముండ్లు చెట్టుకు నిండుగాయుండును. ఆకులు, పరికెచెట్టు ఆకులవలె యుండును.

పరిపెల్లవము పేర్లు.

శ్లో॥ పరిపేల్లం ప్లవంధాన్యం గోపుటం స్యాత్కుటన్నటం।
సితపుష్పం దాసపురం గోనర్దం జీర్ణబుఘ్నకం॥

పరిపేల్ల, ప్లవ, ధాన్య, గోపుట, కుటన్నట, సితపుష్ప, దాసపుర, గోనర్ధ, జీర్ణబుఘ్నక, (వన్యం, శుకాస్యా, ఇవి పరిపేల్లవ సంస్కృతనామములు. కన్నడము—బలిగడ్డ.

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ పరిపేల్లం హిమం కండూ కుష్ఠాస్ర కఫపిత్తజిత్॥

పరిపేల్లవము శీతలమయినది, మరియు దురదను, కుష్ఠును, రక్తదోషమును, కఫమును, పిత్తమును, హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ పరిపేల్లం కటూష్ణంచ కఫమారుత నాశనం।
వ్రణ దాహామశూలఘ్నం రక్తదోషహరం పరం॥

పరిపేల్లవము కారముగ, వేడిగ, యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, తాపమును, ఆమమును, శూలను, రక్తదోషమును హరించును.

దగ్ధవృక్షము పేర్లు.

శ్లో॥ దగ్ధా దగ్ధరుహా ప్రోక్తా దగ్ధికాచస్థలేరుహా।
రోమశా కర్కశదలా భస్మరోహా సుదగ్ధికా॥

దగ్ధా, దగ్ధరుహా, దగ్ధికా, స్థలేరుహా, రోమశా, కర్కశదలా, భస్మరోహా, సుదగ్ధికా, ఇవి దగ్ధవృక్షము సంస్కృతనామములు, కురుహి యను నామముతో కొంకణ దేశమందు ప్రసిద్ధి.



గుణము రాజనిఘంటు.

శ్లో॥ దగ్ధా కటు కషాయోష్ణా కఫవాత నికృంతనీ।
పిత్తప్రకోపనీచైవ జఠరానలదీపనీ॥

దగ్ధవృక్షము కారముగ, వగరుగ, వేడిగ, పిత్తప్రకోపముగ, జఠరదీపనముగ, యుండును. మరియు కఫమును, వాతమును, హరించును.

వెలిదచెట్టు పేర్లు.

శ్లో॥ మహాపిండీతరుః ప్రోక్తః శ్వేతపిండీతకశ్చసః।
కరహాటః క్షురశ్చైవ శల్యప్రరోహ తరుశ్చసః॥

మహాపిండీతరు, శ్వేతపిండీతక, కరహాట, క్షుర, శల్యప్రరోహతరు, (పిండీతక, కాకపిండీ, గంధపిండీ, ఇవి వెలిదచెట్టు సంస్కృతనామములు. హిందీ—పిండికా. కన్నడము —ఓంగుమ మాదువమగను.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పిండీతరుః కషాయోష్ణా త్రిదోష శమనోపిచ।
చర్మరోగాపహశ్చైవ విశేషాద్రక్త దోషజిత్॥

వెలిదవృక్షము వగరుగ, వేడిగ యుండును. మరియు త్రిదోషములను, చర్మరోగములను, రక్తదోషమును హరించును.

గోడపాల పేర్లు.

శ్లో॥ ఆరామ శీతలానందా శీతలా సానునందినీ।
రామాచైవ మహానందా గంధాఢ్యా రామశీతలా॥

ఆరామశీతలా, నందా, శీతలా, సునందినీ, రామా, మహానందా, గంధాఢ్యా, రామశీతలా, (దేవీ, గంధా, కుష్ఠ-శమనా ఇవి గోడపాల సంస్కృతనామములు. కన్నడము—రామకాళీ,

గుణము మదనపాలనిఘంటు.

శ్లో॥ ఆరామశీతలా శీతా కటుఃపిత్త కఫాస్రజిత్॥

గోడపాల శీతలముగ, కారముగ, యుండును, మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ ఆరామశీతలా తిక్తా శీతలా పిత్తహారిణీ।
దాహ శోష ప్రశమనీ విస్ఫోట వ్రణరోపణీ॥

గోడపాల చేదుగ, శీతలముగ, వ్రణరోపణముగ, యుండును. మరియు పిత్తమును, తాపమును, శోషను, విస్ఫోటమును శమింపజేయును.

తేలుమణిచెట్టు పేర్లు.

శ్లో॥ వృశ్చికాళీ విషాణీచ విషఘ్నీ నేత్రరోగహా।
కరభా భూరిదుగ్ధాచ దక్షిణావర్తకీతథా॥

వృశ్చికాళీ, విషాణీ, విషఘ్నీ, నేత్రరోగహా, కరభా, భూరిదుగ్ధా, దక్షిణావర్తకీ, (వక్త్ర, వృశ్చికాళీ, విషాణీ, విషఘ్నీ, నేత్రరోగహా, కరభా, భూరిదుగ్ధా, దేవలాంగూలికా, ఉష్ట్రికా, అల్ప అహిదంష్ట్రి), వృశ్చికా, వ్యాళనామికా, సూక్ష్మపత్రా, ఉరలా, దేవలాంగూలికా, ఉష్ట్రికా, అద్య

లిపటీ, కలికా, అష్టగమానసా, కర్కశా, చామర, స్వర్ణపుష్పా, యుగ్మఫలా, క్షీరవిషాణికా, భాసురపుష్పా, ఇవి తేలుమణిచెట్టు సంస్కృతనామములు. హిందీ — వర్హంటా. కన్నడము — హాలిగలు. Scientific (Tragia Involucrata)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ వృశ్చికాలీ కటుస్తిక్తా సోష్ణా హృద్వక్త్రశుద్ధికృత్ ।
రక్తపిత్తహరాబల్యా విబంధారోచకాపహా ।

తేలుమణిచెట్టు కారముగ, చేదుగ, వేడిగ, హృదయమును, వక్త్రమును, శుద్ధిపరచునదిగ, బలకరముగ యుండును. మరియు రక్తపిత్తమును, విబంధమును, అరుచిని హరించును.

మరియునర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ వృశ్చికాలీ హిమాతిక్తా శోఫతృష్ణా సమీరజిత్ ।
రక్తపిత్తహరాబల్యా విబంధారోచకాపహా ॥

తేలుమణిచెట్టు శీతలముగ, చేదుగ, బలకరముగ యుండును. మరియు వాపును, దాహమును, వాతమును, రక్తపిత్తమును, మలబద్ధమును, అరోచకమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ వృశ్చికాలీతు బల్యా స్యాత్తిక్తా కట్వీ విబంధనుత్ ।
హృద్యాచోష్ణా వస్తి శుద్ధికారిణీ రక్తపిత్తహా ॥
అరోచకం నాశయతిత్యే వమాహుర్మనీషిణః ॥

తేలుమణిచెట్టు బలకరముగ, చేదుగ, కారముగ, మనఃప్రియముగ, వేడిగ, వస్తిని శుద్ధిపరచునదిగ యుండును. మరియు మలబద్ధమును, రక్తపిత్తమును, అరోచకమును నాశముచేయును.

సరా — వృశ్చిక యనునది, తీగగను, పొదగను, చెట్టుగను యుండునని పాలిగ్రామాజీ వ్రాసియున్నారు. ఇది వానిలో చెట్టు అయియుండదగును. మరియు కొందరు, వృశ్చికాలి, (తేలుమణిచెట్టు యనునది ఒక్కచెట్టులో భేదమని వ్రాసియున్నారు.

బాలింతబోలుపేర్లు.

శ్లో॥ బోలం గంధరసం పిండం సౌరభం పిండకం విషం ।
నిర్లోహం బార్బరం గోసం విశ్వంచ రక్తాపహం ॥

బోల, గంధరస, పిండ, సౌరభ, పిండక, విష, నిర్లోహ, బార్బర, గోస, విశ్వ, రక్తాపహ, (రసగంధ, మహాగంధ, శుభగంధక, విశ్వగంధ, గంధరస, ప్రణారి, ముండ, సురస, సుగంధ, వాలక, పౌర, పిత, ప్రాణ, గోప, పిండగోస, శశ, గోపశశ, గంధార, మనివర్ధన, గోపరస, బోలజ, పిండల, గోల ఇవి బాలింతబోలు సంస్కృతనామములు. హిందీ — బోల, హీరాబోలా. కన్నడము — బోల, అరవము — బేల్లిఇపోళమ్. ఆంగ్లము — Myrrhy Scintike (Bulsamodendron myrrha)

గుణముభావప్రకాశ.

శ్లో॥ బోలం రక్తహరం శీతం మేధ్యం దీపనపాచనం ।
మధురం కటుతిక్తంచ దాహస్వేదత్రిదోషజిత్ ॥
జ్వరాపస్మారకుష్ఠఘ్నం గర్భాశయవిశుద్ధికృత్ ॥



బాలింతబోలు రక్తహరముగ, శీతలముగ, మేధాజనకముగ, జఠరదీపనముగ, జీర్ణకారిగ, మధురముగ, కారముగ, చేదుగ, గర్భాశయమును శుద్ధిపరచునదిగ యుండును. మరియు తాపమును, చెమటను, త్రిదోషములను, జ్వరమును, అపస్మారమును, కుష్ఠును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ బోలంతు కటుతిక్తోష్ణం కషాయం రక్తదోషనుత్ ।
కఫపిత్తమయాన్ హంతి ప్రదరాది రుజాపహం ॥

బాలింతబోలు కారముగ, చేదుగ, వేడిగ, వగరుగ యుండును. మరియు రక్తదోషమును, కఫమును, పిత్తమును, ప్రదరరోగమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తబోలం కటుస్తిక్త స్తువరోష్ణశ్చ పాచనః । మేధ్యోగ్ని దీపకో గర్భాశయస్యచ విశోధనః ॥ సుగంధిరక్త దోషఘ్నః కఫపిత్త త్రిదోషనుత్ । ప్రదరాశ్మరి మేహఘ్నో యోనిశూల జ్వరప్రనుత్ ॥ కుష్ఠాపస్మార రక్తాతిసార స్వేదనివారణః । గ్రహబాధాం పౌరుషత్వం నాశయే దితికీర్తితం ॥

రక్తబాలింతబోలు కారముగ, చేదుగ, వగరుగ, వేడిగ, జీర్ణకారిగ, మేధాజనకముగ, జఠరదీపకముగ, గర్భాశయమును శోధించునదిగ, సుగంధముగ యుండును. మరియు రక్తదోషమును, కఫమును, పిత్తమును, త్రిదోషములను, ప్రదరమును, శిలామేహమును, ప్రమేహమును, యోనిశూలమును, జ్వరమును, కుష్ఠును, అపస్మారమును, రక్తాతిసారమును, చెమటను, గ్రహబాధను, పురుషత్వమును నాశనము చేయును.

వివరణము.

బాలింతబోలు గోధుమవర్ణముగా యుండును. వొకజిగురు పదార్థము. ఇది ముక్కలుగా యుండును. దీనిని అంగడులయందు సర్వశాస్త్రి విక్రయింతురు. వాపులు, నొప్పులు మొదలగు వానికి పట్టుక్రింద నుపయోగింతురు. సర్వశాస్త్రి అంగడులలో దొరకును.

నల్లఉప్పిపేర్లు.

శ్లో॥ కుండలీ విరళా హింస్రా దుర్ధర్షా కాకశీర్షకః ।
కాకాదనీ గృధ్రనఖా తథా గృధ్రఫలాచసా ॥

కుండలీ, విరళా, హింస్రా, దుర్ధర్షా, కాకశీర్షక, కాకాదనీ, గృధ్రనఖా, గృధ్రఫలా ఇవి నల్లఉప్పి సంస్కృతనామములు. కన్నడము — కరిఉప్పిగిడ.

నల్లఉప్పిగుణము గుణపాఠము.

శ్లో॥ కుండలీ మూలకం వాత రోగఘ్నంచ జ్వరంహరేత్ ।
తత్పల్లవంచ వాతఘ్నం శూచికావాత రోగజిత్ ॥

నల్లఉప్పివేరు వాతమును, జ్వరమును హరించును. చిగురుటాకు, వాతమును, శూచికా వాతరోగమును హరించును.

తెల్లఉప్పిపేర్లు.

శ్లో॥ కుండలీ మాతృకఫలా చతుష్కంటకినీచసా ।
లవణీ తీక్ష్ణపత్రాచ శీతపిత్తహరాచసా ॥

పుండరీ, మహాశ్వేతఫలా, చతుష్కంటకీ, లవణీ, తీక్ష్ణపత్రా, శీతపిత్తహా, శ్వేతకంటకీ ఇవి తెల్లఉప్పి సంస్కృతనామములు. గన్నడము — ఉప్పిగిడ.

తెల్లఉప్పి గుణము గుణపాఠము.

శ్లో॥ శ్వేతకుండలికామూలం వాతఘ్నం వాతకాసహృత్ ।
తత్పల్లవం ప్రమేహఘ్నం శూలికావాతజం హరేత్ ॥

తెల్లఉప్పివేరు వాతమును, వాతకాసను హరించును. చిగురుటాకు ప్రమేహమును, శూలికావాతమును హరించును.

వివరణము.

నల్లఉప్పి సామాన్యవృక్షము దీనితాట నలుపుగా యుండును. చెట్టునిండుగా కొసముండ్లవంటి ముండ్లుండును. గుత్తులుగా తెల్లని పూలు పూచి గుండ్రని కేసుకాయలవంటి కాయలు కాచును. ఆకులు పొడవుగ సన్నగ కోలుపు ఆకుల ఆకారము గాయుండి, నలుపువర్ణముగా నూగులేక యుండును. ఇది అరణ్యముల యందు చేలకంచెలలోను సర్వత్రా గలదు. మూలత్వక్పుష్పప్రధానమైనది.

తెల్లఉప్పి పొదలాగు వ్యాపించును. ప్రతిఆకు గలచోటను, అంగుళము పొడవుగల ముండ్లు ఆకు మొనిమిదింటివక్క గుత్తిగాయుండి ఆముండ్ల గుత్తులమొద్దనే ముద్దయగు గుత్తిగా తెల్లని సన్నని పూగుత్తులు బయలువెడలి గురుగింజంతయుండు పచ్చనికాయలు కాచును. ఇది సర్వత్రా యుండును. మూలత్వక్పుష్పప్రధానమైనది.

చెరుకుపేర్లు.

శ్లో॥ ఇక్షుర్దీర్ఘచ్ఛదః ప్రోక్తస్తథా భూరిరసోపిచ ।
గుడమూలో సితపత్రశ్చతథామధుతృణః స్మృతః ॥

ఇక్షు, దీర్ఘచ్ఛద, భూరిరస, గుడమూల, అసితపత్ర, మధుతృణ, (మధుయష్టి, విపులరస, గుడదారు, రసాలు, కోశకార, ఇక్షుర, అసిపత్రక, పయోధర, కర్కోటక, వంశ, కాంతార, సుదమారక, అధిపత్ర, వృష్య, గుడతృణ, మృత్యుపుష్ప, గుడద, గండికీ, భృంగపత్రక, గుడకాష్ఠ, తృణాధిప, మహారస, వేణుమాన, ఇవి చెరుకు సంస్కృతనామములు. హిందీ— ఈఖ. కన్నడము — కబ్బు.
Sdgar cane Sdintific (Saccharum officinarum)

చెరుకుసామాన్యగుణము భావప్రకాశ.

శ్లో॥ ఇక్షవో రక్తపిత్తఘ్నా బల్యా వృష్యాః కఫప్రదాః ।
స్వాదుపాకరసాః స్నిగ్ధా గురవో మూత్రలాహిమాః ॥

చెరుకు రక్తపిత్తహరముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, కఫప్రదముగ, మధురముగ, మధురపక్వముగ, స్నిగ్ధముగ, గురుకరముగ, మూత్రజనకముగ, శీతలముగ యుండును.

చెరుకుభేదనామములు భావప్రకాశ.

శ్లో॥ పౌండ్రకో భీరుకశ్చాపి వంశకః శతపోరకః । కాంతారస్తాపసేక్షుశ్చ
కాండేక్షుః సూచిపత్రకః ॥ నైపాలో దీర్ఘపత్రశ్చ నీలపోరోథ కోశకః ।
మనోగుప్తాచ ఇత్యేతా జాతయ స్తత్ర కీర్తితాః ॥

పౌండ్రక, భీరుక, వంశక, శతపోరక, కాంతార, తాపసేక్షు, కాండేక్షు, సూచిపత్రక, నేపాల, దీర్ఘపత్ర, నీలపోర, కోశక, మనోగుప్త, ఇవి చెరుకు జాతి భేదములు.



పౌండ్రకభీరు కేక్షుల గుణము భావప్రకాశ.

శ్లో॥ వాతపిత్తప్రశమనో మధురో రసపాకయోః ।
సుశీతో బృంహణో బల్యః పౌండ్రకో భీరుకస్తథా ॥

పౌండ్రక మరియు భీరుక అనుజాతుల చెరుకులును, మధురముగ, మధురపక్వముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, బలకరముగ, యుండును. మరియు వాతమును, పిత్తమును శమింపజేయును.

దీర్ఘపోరవంశకేక్షుల గుణము పాలిగాప్రముఖమునందు.

శ్లో॥ దీర్ఘపోరః సుకఠినః సక్షారో వంశకస్స్మృతః ॥

దీర్ఘపోరచెరుకు కఠినముగాయుండును. వంశకచెరుకు క్షారముగా యుండును.

శతపోరకేక్షుగుణము భావప్రకాశ.

శ్లో॥ శతపర్వా భవేత్కించిత్కోశకారగుణాన్వితః ।
విశేషాత్కించి దుష్ణశ్చ సక్షారః పవనాపహః ॥

శతపోరకచెరుకు కొంచెము కోశకచెరుకు ఆకారము గలదైయుండును. విశేషించి, కొంచెము వేడిగ, క్షారముగ, వాతహరముగ యుండును.

కాంతారేక్షుగుణము భావప్రకాశ.

శ్లో॥ కాంతారేక్షు గురుర్వృష్యః శ్లేష్మలో బృంహణః సరః ॥

కాంతారచెరుకు గురుకరముగ, ధాతువృద్ధిగ, కఫప్రదముగ, బృంహణముగ, విరేచనకారిగ యుండును.

తాపసేక్షు గుణము భావప్రకాశ.

శ్లో॥ తాపసేక్షుర్భవేన్మృద్వీ మధురా శ్లేష్మకోపనీ ।
తర్పణీ రుచి కృచ్చాపి వృష్యాచ బలకారిణీ ॥

తాపసచెరుకు మృదువుగ, మధురముగ, కఫప్రకోపకారిగ, తృప్తికరముగ, రుచిదాయకముగ ధాతువృద్ధిగ, బలకరముగ, యుండును.

కాండేక్షు గుణము భావప్రకాశ.

శ్లో॥ ఏవం గుణైస్తు కాండేక్షుః సతువాతప్రకోపనః ॥

కాండచెరుకున్నూ తాపసచెరుకువలె సమానగుణములుగలది గాని వాతమును, మూత్రము వృద్ధిరము చేయును.

సూచీపత్రేక్షుకాదుల గుణము భావప్రకాశ.

శ్లో॥ సూచీపత్రో నీలపోరో నేపాలస్త్వైవ వంశకాః ।
వాతలాః కఫపిత్తఘ్నాః సకషాయా విదాహినః ॥

సూచీపత్ర, నీలపోర, నేపాల, వంశకా, ఈనాలుగు జాతుల చెరుకులు వాతకారకముగ కఫపిత్తహరముగ, వగరుగ, తాపకరముగ యుండును.

దీర్ఘపత్రేక్షుగుణము భావప్రకాశ.

శ్లో॥ దీర్ఘపత్రః సుకఠినః సక్షారో వంశకస్స్మృతః ॥

దీర్ఘపత్రకచెరుకు కఠినముగునది. మరియు క్షారముగ, వంశచెరుకువలె యుండును.

కోశకేక్షుగుణము భావప్రకాశ.

శ్లో॥ కోశకోహిగురుః శీతో రక్తపిత్తక్షయాపహః॥

కోశక చెరుకు గురుకరముగ, శీతలముగ, యుండును. మరియు రక్తపిత్తమును, క్షయము హరించును.

మనోగుప్తేక్షు గుణము భావప్రకాశ.

శ్లో॥ మనోగుప్తా వాతహరీ తృష్ణామయ వినాశినీ।
సుశీతా మధురాతీవ రక్తపిత్త ప్రణాశినీ॥

మనోగుప్తచెరుకు అతిశీతలముగ, అమితమధురముగ యుండును. మరియు వాతమును, దాహమును, రక్తపిత్తమును నాశము చేయును.

తెల్లచెరుకు గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ స్నిగ్ధశ్చ సంతర్పణ బృంహణశ్చ సంజీవనః స్వాదురసః శ్రమఘ్నః।
వృష్యశ్చ పిత్తాస్ర శమం నయేచ్చ హ్యంతర్విదాహీ కఫకృత్సితేక్షుః॥

తెల్లచెరుకు స్నిగ్ధముగ, తృప్తికరముగ, ధాతువృద్ధికరముగ, సంజీవనిగ, మధురముగ, శుక్లవృద్ధిగ, తాపమును కలిగించునదిగ, కఫజనకముగ యుండును. మరియు శ్రమను, పిత్తమును, రక్తదోషమును, శమింపజేయును.

నల్లచెరుకు గుణము రాజనిఘంటు.

శ్లో॥ కృష్ణేక్షురుక్తో మధురశ్చ పాకే స్వాదుః సుహృద్యః కటుకోరసాఢ్యః।
త్రిదోషహారీశమ వీర్య దశ్చసుబల్యదాయీ బహువీర్యదాయీ॥

నల్లచెరుకు మధురపక్వముగ, మధురముగ, అతిమనఃప్రియముగ, కారముగ, రసాధికముగ, త్రిదోషహరముగ, ధాతుశమముగ, అమితబలకరముగ, అధికవీర్యప్రదాతగా యుండును.

యఱ్ఱచెరుకు గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ రక్తేక్షుః శీతలః పాకే మధురో మృదువృష్యకః। బలకాంతిప్రదశ్చైవ ధాతువృద్ధికరో గురుః॥ తువరః పిత్తదాహఘ్నో వాత విస్ఫోట నాశకః।
మూత్రాఘాతం మూత్రకృచ్ఛ్రం రక్తదోషంచ నాశయేత్॥

యెఱ్ఱచెరుకు శీతలముగ, మధురపక్వముగ, మృదువుగ, శుక్లవృద్ధిగ, బలకరముగ, కాంతికారకముగ, ధాతువృద్ధికరముగ, గురుకరముగ, వగరుగ, యుండును. మరియు పిత్తమును, తాపమును, వాతమును, విస్ఫోటమును, మూత్రాఘాతమును, మూత్రకృచ్ఛ్రను, రక్తదోషమును నాశము చేయును.

మధురముగానుండు చెరుకు గుణము.

హారీత సంహిత.

శ్లో॥ స్నిగ్ధంచ తర్పణం వాపి బృంహణంచ సజీవనం।

మధురముగానుండు చెరుకు స్నిగ్ధముగ, తృప్తికరముగ, ధాతువృద్ధిగ, ప్రాణహాపమైనదిగ యుండును.

చెరుకు మొదలు, మధ్య, చివరల గుణము రాజనిఘంటు.

శ్లో॥ మూలాదూర్ధ్వంతు మధురా మధ్యేతి మధురా స్తథా।
ఇక్షవస్త్వగ్ర భాగేషు క్రమాల్లవణ నీరసాః॥



చెరుకు మొదటికి పైభాగము మధురముగా యుండును. మధ్యభాగము అమిత మధురముగా యుండును. చివరభాగము క్రమముగా ఉప్పగను, రసహీనముగను, (చప్పగను) యుండును.

అంగభాగగుణములు భావప్రకాశ.

శ్లో॥ మూలేతు మధురోత్యర్థ మధ్యేపి మధురః స్మృతః।
అగ్రేగ్రంథేషు విజ్ఞేయ ఇక్షుః పటు రసోజనైః॥

చెరుకు మొదటిభాగము, మధ్యభాగము, మధురముగా యుండును. చివరభాగము, కణుపులు, ఉప్పగా యుండును.

లేతచెరుకు మొదలగువాని గుణము భావప్రకాశ.

శ్లో॥ బాలఇక్షుః కఫం కుర్యాన్మేదోమేహ కరశ్చసః।
వాతహారీ యువాస్వాదు రీష తీక్ష్ణశ్చ పిత్తజిత్॥
రక్తపిత్తహరో వృద్ధః క్షతహృద్బల వీర్యకృత్॥

లేతచెరుకు కఫకరముగ, మేదకారకముగ, ప్రమేహజనకముగ యుండును. మధ్యవయసు చెరుకు వాతహరముగ, మధురముగ, కొంచము తీక్ష్ణముగ, పిత్తహరముగ, యుండును. ముదురు (పండుచెరుకు) రక్తపిత్తహరముగ, క్షతనివారణముగ, బలప్రదముగ, ధాతువృద్ధిజనకముగ యుండును.

పండ్లచేతను కొరికితినిన చెరుకుగుణము భావప్రకాశ.

శ్లో॥ దంతనిష్పీడితస్యేక్షో రసః పిత్తాస్రనాశనః।
శర్కరా సమవీర్యః స్యాదవిదాహ కఫప్రదః॥

పండ్లచేతను కొరికి నమలి పుచ్చుకొనిన చెరుకురసము పిత్తహరముగ, రక్తదోషనాశకముగ, పంచదారతో సమానమగు వీర్యముగ, అతిదాహకరముగ, కఫప్రదముగ యుండును.

సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వృష్యః శీతోస్రపిత్తం శమయతి మధురో బృంహణః శ్లేష్మకారీ స్నిగ్ధో హృద్యః సరశ్చ శ్రమశమన పటుర్మూత్రవృద్ధిం కరోతి। మేదోవృద్ధిం శమయతిచ మలం తర్పణశ్చేంద్రియాణాం దంతైర్నిష్పీడ్య సాక్షాదమృతమయ రసేక్షుకస్యేదితుర్దండః॥

దంతములచేతను కొరికిపుచ్చుకొనిన చెరుకురసము శుక్లవృద్ధిగ, శీతలముగ, రక్తపిత్తహరముగ, మధురముగ, ధాతువృద్ధిగ, కఫజనకముగ, స్నిగ్ధముగ, మనఃప్రియముగ, విరేచనకారిగ, మేదోవృద్ధిగ, మలమును శమింపజేయునదిగ, సాక్షాదమృతముతో సమానమైనదిగ యుండును.

యంత్రముచేతతీసిన రసగుణము భావప్రకాశ.

శ్లో॥ మూలాగ్రజంతు యంత్రాది పీడనాన్మల సంకరాత్।
కించిత్కాల విధృత్యాచ వికృతిం యాతియాంత్రికః॥
తస్మాద్విదాహీ విష్టంభీ గురుః స్యాద్యాం త్రికోరసః॥

చెరుకు చివర లేతభాగము, కణుపు మొదలగునవన్నియు, గానిగలోవేసి, రసముతీయుటచే గాన మలినము గలదగును. మరియు గానుగ ఆడుచూ కొంతకాలము నిల్వయుండిన వికారమును పొందును. ఆట్టిరసము తాపకరమైనది. మలబద్ధకరమైనది. గురుకరమైనదిగా యుండును.

చల్దిరసగుణము భావప్రకాశ.

శ్లో॥ రసః పర్యుషితో నేష్టో హ్యమ్లో వాతాపహో గురుః।
కఫ పిత్తకరః శోషీ భేదనశ్చాతి మూత్రలః॥

రెల్లవారికి నిలువయుంచ్ని రసము అప్రియముగ, పులుపుగ, వాతహరముగ, గురుకరముగ, కఫప్రదముగ, పిత్తకారకముగ, శోషను కలిగించునదిగ, విరేచనకారిగ, అతిమూత్రకారకముగ యుండును.

సమయగుణములు నిఘంటురత్నాకరము.

శ్లో॥ భక్షితో భోజనాత్పూర్వం చేక్షుః పిత్తస్య శామకః।
భోజనో త్తర కాలేచ భక్షితో వాతకోపనః॥
భోజనేభక్షి తశ్చాసౌ పరిజాడ్యకరోమతః॥

చెరకును భోజనమునకు పూర్వము భక్షించిన పిత్తమును హరించును. భోజనానంతరము భక్షించిన వాతప్రకోపమును గలిగించును. భోజనమునకు మధ్యను (భోజనములో చేర్చి భక్షించిన అతిజడత్వమును కలిగించును.

కాచిన రసగుణము భావప్రకాశ.

శ్లో॥ పక్వో రసో గురుః స్నిగ్ధః సుతీక్ష్ణః కఫవాతనుత్।
గుల్మా నాహప్రశమనః కించిత్పిత్తకరః స్మృతః॥

కాచినరసము గురుకరముగ, స్నిగ్ధముగ, అతితీక్ష్ణముగ, కొంచము పిత్తముగ, యుండును. మరియు కఫమును, వాతమును, గుల్మమును, కడుపుబ్బరమును, శమింపజేయును.

చెరుకురసముచేతను చేసినవాని గుణము భావప్రకాశ.

శ్లో॥ ఇక్షోర్వికారా తృడ్దాహ మూర్ఛా పిత్తాస్రనాశనః।
గురవో మధురో బల్యాః స్నిగ్ధా వాతహరాః సరాః॥
వృష్యా మోహహరా శీతా బృంహణా విషహారిణః॥

చెరుకురసమువలన తయారుచేయబడిన బెల్లము, పంచదార మొదలగునవి గురుకరముగ, మధురముగ, బలకరముగ, స్నిగ్ధముగ, సారకముగ, శుక్లవృద్ధిగ, శీతలముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు పిపాసను, తాపమును, మూర్ఛను, పిత్తమును, రక్తదోషమును, వాతమును, మోహమును, విషమును హరించును.

తేనెపాకలక్షణము భావప్రకాశ.

శ్లో॥ ఇక్షోరసస్తుయః పక్వః కించిద్గాఢో బహుద్రవః।
సఏవేక్షువికారేషుఖ్యాతః ఫాణితసంజ్ఞయా॥

చెరుకురసమును అతిచిక్కదనములేకుండా పలచనగాకాచినదానిని ఫాణిత, (తేనెపాకము) అనెదరు.

గుణము భావప్రకాశ.

శ్లో॥ ఫాణితం గుర్వభిష్యంది బృంహణం కఫశుక్రకృత్।
వాతపిత్తశ్రమాన్ హంతి మూత్రవస్తి విశోధనం॥

తేనెపాకము గురుకరముగ, అభిష్యందముగ, ధాతువృద్ధిగ, కఫప్రదముగ, శుక్లజనకముగ,



మూత్రశోధనము, వస్తినిశోధించునదిగ, యుండును. మరియు వాతమును, పిత్తమును, శ్రమను, హరించును.

చిక్కని పాకలక్షణము భావప్రకాశ.

శ్లో॥ ఇక్షోరసోయః సంపక్వో ఘనః కించిద్ద్రవాన్వితః।
మందం య స్స్యందతే తస్మాత్తస్మాన్మత్స్యండీ నిగద్యతే॥

చెరుకురసమును కొంచముద్రవముగా, మిక్కిలి చిక్కగా నుండులాగు కాచినదానిని మత్స్యండిక యనెదరు.

గుణము భావప్రకాశ.

శ్లో॥ మత్స్యండీ భేదనీ బల్యాలఘ్వీ పిత్త నిలాపహా।
మధురా బృంహణీ వృష్యా రక్తదోషాపహా స్మృతా॥

చిక్కగానుండు పాకము విరేచనకారిగ, బలకరముగ, తేలికగ, మధురముగ, ధాతువృద్ధిగ శుక్లవృద్ధిగ, యుండును. మరియు పిత్తమును, వాతమును, రక్తదోషమును, హరించును.

బెల్లము పేర్లు.

శ్లో॥ గుడః స్యాదిక్షుసారస్తు మధురో రసపాకజః।
శిశుప్రియః సితాదిః స్యా దరుణో రసజః స్మృతః॥

గుడ, ఇక్షుసార, మధుర, రసపాకజ, శిశుప్రియ, సితాది, అరుణ, రసజ, (ఖండజ, ద్రవజ, సిద్ధి, మోదక, అమృతసారజ, ఇక్షురసక్వాథ, గంకోల, మధురీజల, గుల, స్వాదుఖండ, స్వాదు, ఇవి బెల్లము సంస్కృతనామములు. హింద్రీ-గుడ. కన్నడము-హొసరు. ఆంగ్లము—జాకెరి. Jaggery.

లక్షణము భావప్రకాశ.

శ్లో॥ ఇక్షోరసోయః సంపక్వో జాయతే లోష్టవద్దృఢః।
సగుడో గౌడదేశేతు మత్స్యండ్యేవ గుడోమతః॥

చెరుకురసమును మంటిపెల్లవలె గట్టిపడులాగు కాచి అచ్చుగా పోసినదానిని బెల్లమనెదరు, గౌడదేశమందు మత్స్యండికనే (చిక్కనిపాకమునే) బెల్లమనెదరు.

సామాన్యగుణము భావప్రకాశ.

శ్లో॥ గుడో వృష్యోగురుః స్నిగ్ధో వాతఘ్నో మూత్రశోధనః।
నాతిపిత్తహరో మేదః కఫ క్రిమి బలప్రదః॥

బెల్లము ధాతువృద్ధిగ, గురుకరముగ, స్నిగ్ధముగ, వాతహరముగ, మూత్రమును శోధించునదిగ, కొంచము పిత్తహరముగ యుండును. మరియు కొవ్వును, కఫమును, క్రిమిని, బలమును కలిగించును.

మరియు హారీతసంహిత.

శ్లో॥ గుడామయే కామల శోష మేహా గుల్మామయే పాండుహలీమకేచ। వాతేన పిత్తా స్పృజిరాజరోగే రుధిప్రదోరోగ హరో గురుః స్యాత్॥ వాతేన పిత్తా... కాసే శోషే గుడోనశ్వే అన్యత్రాపి హితోమతః। యోగయుక్తేహి సర్వత్రహితో గుణగణాలయః॥ క్షామక్షామ క్షతరుజా శ్వాస మూర్ఛాభిరోగిణాం। అశ్వక్రాంతి శ్రమమద విష మూత్రకృచ్ఛ్రాభిజ్వరిణాం॥ జీర్ణ

క్షయజ్వర విషమఘ్నో రక్తపిత్త ప్రకోపజీ। తృష్ణా దాహ క్షయ రుధిరోగ్నే సర్వరోగాన్ నిహంతి॥

బెల్లము గుదరోగమును, కామిలారోగమును, శోషము, ప్రమేహమును, గుల్మమును, పాండును, హలీమకమును, వాతమును, పిత్తమును, రక్తవికారమును, క్షయరోగమును, హరించును. రుచిని కలిగించును. గురుకరమయినది.

దగ్గునందు, శోషయందు, కేవలబెల్లము హితమైనది కాదు. తక్కిన వాటియందు హితమయినది. రోగములలో చెప్పబడిన బెల్లము సమస్తవ్యాధులకు హితమైనది. గుణముల స్థానమైయున్నది.

క్షయము, క్షతక్షయము, శ్వాసము, మూర్ఛయు, మార్గాయాసమువలన కలిగిన బడలికయు, శ్రమము, మదమును, విషమును, మూత్రకృచ్ఛ్రము, శిలామేహమును, వృద్ధత్వమును, విషమజ్వరమును, రక్తపిత్తప్రకోపమును, పిపాసను, తాపమును, కృశరోగమును, మొదలగు సమస్తరోగములను హరించును.

కొత్తబెల్లము గుణము భావప్రకాశ.

శ్లో॥ గుడోనవః కఫశ్వాసకాస క్రిమి కరోగ్నికృత్॥

కొత్తబెల్లము కఫమును, శ్వాసను, దగ్గును, కృమిని, కలిగించును. జఠరాగ్నిని ప్రజ్వలింపజేయును.

పాతబెల్లము గుణము రాజనిఘంటు.

శ్లో॥ పిత్తఘ్నః పవనార్తిజి ద్రుచికరో హృద్యః త్రిదోషాపహః।
సంయోగేన విశేషతో జ్వరహరః సంతాపశాంతిప్రదః॥
విణ్మూత్రామయశోధనోగ్ని జననః పాండు ప్రమేహాంతకః।
స్నిగ్ధః స్వాదుతరో లఘుః శ్రమహరః పథ్యః పురాణో గుడః॥

పాతబెల్లము రుచికరముగ, మనఃప్రియముగ, మలమూత్రములను శోధించునదిగ, జఠరజనకముగ, స్నిగ్ధముగ, అతిమధురముగ, తేలికగ, పథ్యకారిగ యుండును. మరియు పిత్తమును, వాతబాధను, త్రిదోషములను, సంయోగమువలన జ్వరమును, తాపమును, పాండురోగమును, ప్రమేహమును, శ్రమను, హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ నాత్యుష్ణో గుడో మధుః క్షారో గురుశ్శ్లేష్మశ్చ సమ్మతః। రక్తదుక్పిత్తదో
షఘ్నో మహితో మూత్రశోధనః॥ వృష్యః స్నిగ్ధః సః ప్రోక్తః కృమిమే
దకరో మతం। శుక్రమజ్జామాంసరక్త కారకశ్చాగ్నిదీపనః॥ పిత్తఘ్నో
భేదకో వాత శ్వాసకాస కఫాపహః। సశుద్ధో రక్తకఫకృత్స్వాదుః స్నిగ్ధ
శ్చ వాతహా॥ మలమూత్రే యథామార్గం ప్రవర్తయతి చాంజసా। స చై
కహాయనోరుచ్యః పథ్యశ్చాగ్ని ప్రదీపకః॥ మూత్రవిష్టా శుద్ధికరో హృద్యః
స్వాదుశ్చ పౌష్టికః। రసాయనో లఘుః స్నిగ్ధో వృష్యో మేహశ్రమాపహః॥
త్రిదోష పాండు సంతాప పిత్త వాతాపహో మతః। సయోగేన జ్వర
హాత్ర్యబ్ద జీర్ణో లఘు స్మృతః॥ సర్వదోషహరః శ్రేష్ఠః పురాణే ముచ
ఉత్తమః। అరిష్టాదిషు యోజ్యః స్యాదూర్ధ్వం హీనగుణః స్మృతః॥



కొత్తబెల్లము మధురముగ, క్షారముగ, గురుకరముగ, వేడిగ, రక్తదోషమునందు, పిత్తదోషమునందు అహితముగ, మూత్రమును శోధించునదిగ, ధాతువృద్ధిగ, స్నిగ్ధముగ, పౌష్టికముగ, కృమికారకముగ, మేదోదాయకముగ, శుక్లమును, మజ్జను, మాంసమును, రక్తమును కలిగించునదిగ, జఠరాగ్నిదీపనముగ, పిత్తఘ్నముగ, విరేచనకారిగ, యుండును. మరియు వాతమును, శ్వాసను, దగ్గును, కఫమును, హరించును.

పరిశుద్ధముచేసిన బెల్లము రక్తకారకముగ, కఫజనకముగ, మధురముగ, స్నిగ్ధముగ, వాతహరముగ, మలమును, మూత్రమును యథాపథిగ ప్రవర్తింపజేయునదిగ యుండును.

ఒక సంవత్సరము నిలువయుండిన పాతబెల్లము రుచికరముగ, పథ్యకరముగ జఠరాగ్నిదీపనముగ, మూత్రమును, మలమును శుద్ధిపరచునదిగ, మనఃప్రియముగ, మధురముగ, పుష్టిప్రదముగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ, తేలికగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, యుండును. మరియు ప్రమేహమును, శ్రమను, త్రిదోషములను, పాండురోగములను, తాపమును, పిత్తమును, వాతమును, సంయోగమువలన జ్వరమును, హరించును.

మూడు సంవత్సరములు నిలువయుండిన (మూడు సంవత్సరములలోపటి) బెల్లము తేలికగ, సమస్తదోషములను హరించునదిగ, శ్రేష్ఠముగ, పాతబెల్లములో శ్రేష్ఠమయినదిగ, అరిష్టాదులయందు ఉపయోగించుట కనుకూలముగ యుండును. అంతకంటె యెక్కువకాలము (మూడు సంవత్సరములు దాటి నిలువయుండినబెల్లము) హీనగుణమయినది. గాన ఆహారమయినది కాదు.

అనుపానభేదగుణము భావప్రకాశ.

శ్లో॥ శ్లేష్మాణమాశు వినిహంతి సదార్ద్రకేణ పిత్తం నిహంతిచ తదేవహరీతకీభిః।
శుంఠ్యా సమం హరతి వాతమశేషమిత్థం దోషత్రయ క్షయకరాయ నమో గుడాయ॥

అల్లములో చేర్చి పుచ్చుకొనిన బెల్లము కఫమును హరించును. కరక్కాయతో చేర్చి పుచ్చుకొనిన బెల్లము పిత్తమును హరించును. శొంఠితో చేర్చి పుచ్చుకొనిన బెల్లము వాతవ్యాధులన్నింటిని హరించును. ఈప్రకారము బెల్లము త్రిదోషములను హరించును. గాన బెల్లము నమస్కారము చేయదగినది.

ఖండపంచదార పేర్లు.

శ్లో॥ ఖండే రసోద్భవా శుక్లా సుపిష్టా పాండురాతథా॥

ఖండ, రసోద్భవా, శుక్లా, సుపిష్టా, పాండురా, (సంకలికా ఇవి ఖండపంచదార సంస్కృతనామములు. హిందీ—ఖాండ. కన్నడము—మాలఖాండ.

గుణము భావప్రకాశ.

శ్లో॥ ఖండంతు మధురం వృష్యం చక్షుష్యం బృంహణం హితం।
వాతపిత్తహరం స్నిగ్ధం బల్యం వాంతిహరం పరం॥

ఖండపంచదార మధురముగ, శుక్లవృద్ధిగ, నేత్రములకు హితముగ, ధాతువృద్ధిగ, హితముగ, స్నిగ్ధముగ, బలకరముగ, యుండును. మరియు వాతమును, పిత్తమును, వాంతిని, హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వాతంనివారయతి పిత్తమపాకరోతి తృష్ణాంభినత్తి వినిహంతిచ మోహ
మూర్ఛాం॥ శోషం విముంచయతి తర్పయతీంద్రియాణి శీతం సదాన
మధురం ఖలు శుద్ధఖండః॥

పుండపంచదార ఇంద్రియములకు తృప్తిని కలిగించునది, శీతలమైనది, మధురమైనది, మరియు వాతమును, పిత్తమును, దాహమును, మోహమును, మూర్ఛను, శోషను, హరించును.

పంచదార, పటికపంచదార పేర్లు.

శ్లో॥ శర్కరా మీనండీ శుక్లా సితాచ వాలుకాత్మజా।
అహిచ్ఛత్రాశ్చ సికతా శుద్ధా శుభ్రా శితోపలా॥

శర్కరా, మీనండీ, శుక్లా, సితా, వాలుకాత్మజా, అహిచ్ఛత్రా, సికతా, శుద్ధా, శుభ్రా సితోపల, (శుక్లోపలా), శార్కర, శ్వేతా, మత్స్యండికా, గుడోద్భవా, ఇవి పంచదార, పటికపంచదార సంస్కృతనామములు. హిందీ—బూరా, మిశ్రీ. ఇంగ్లీషు—స్నెగార్ క్యాండి. Sngar Candy.

గుణము భావప్రకాశ.

శ్లో॥ సితామధురా రుచ్యా వాతపిత్తాస్రదాహహృత్।
మూర్ఛా ఛర్దిజ్వరాన్ హంతి సుశీతా శుక్రకారిణీ॥

పటికపంచదార మధురముగ, రుచికరముగ, అతిశీతలముగ, శుక్లజనకముగ యుండును, మరియు వాతమును, పిత్తమును, రక్తదోషమును, తాపమును, మూర్ఛను, వాంతిని, జ్వరమును, హరించును.

మరియు సుషేణసంహిత.

శ్లో॥ మూర్ఛా మోహ తృషాస్య శోషశమనీ దాహ జ్వరధ్వంసనీ।
శ్వాసచ్ఛర్ది మదాత్యయక్షమహరీ హృద్యాచ సంతర్పణీ॥
క్షీణే రేతసిపావకేచ విషమేక్షీణే క్షతే దుర్బలే।
దుర్వాతేపిచ రక్తపిత్తచగదే సేవ్యా సదాశర్కరా॥
ఇక్షుజేషు వికారేషు సర్వేష్వపి మనోహరా।
సమస్త రోగశమనీ తవరాజాఖ్య శర్కరా॥

పంచదార మన ప్రియముగ, తృప్తికరముగ యుండును. మరియు మూర్ఛను, మోహమును దాహమును, శోషను, తాపజ్వరమును, శ్వాసను, వాంతిని, మదాత్యయరోగమును, క్లమను, హరించును మరియు క్షీణశుక్లరోగి, విషమాగ్నిరోగి, కృశరోగి, క్షతరోగి, దుర్బలుడు, వాతరక్తరోగి, రక్తపిత్తరోగి, పంచదారను యెల్లప్పుడు పుచ్చుకొనవలసినది. చెరుకుపానకములో చేయబడిన శర్కరలన్నిటిలోను, తవరాజశర్కర శ్రేష్ఠమైనది. సమస్తరోగములను హరించునది.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ శర్కరా మధురా శీతాబల్యా వృష్యా సరామతా। స్నిగ్ధా కఫకరీచైవ క్షయం కాసం తృషాం జయేత్॥ విషదోషం మద శ్వాసం మోహం మూర్ఛాం వమింతథా। అతిసారం రక్తదోషం పిత్తం వాతం కృమీంస్తథా॥ భ్రాంతిం దాహం శ్రమం చార్శం నాశయేదితికీర్తితా। యథాయథాస్య ధౌతాస్యాత్తథాగుణ కరీమతా॥ ఖండో పలాచచక్షుష్యా స్నిగ్ధా ధాతు వివర్ధనీ। ముఖప్రియాచ మధురా శీతా వృష్యా బలప్రదా॥ సర్వేంద్రియ తృప్తికరీ లఘ్వీ తృష్ణా వినాశినీ। క్షతం క్షయం రక్తపిత్తం మోహం మూర్ఛా



కఫంతథా॥ వాతం పిత్తంచ దాహంచ శోషంచైవ వినాశయేత్। పౌండ్రేక్షు జాశర్కరాతు స్నిగ్ధా హితకరీమతా॥ వృష్యా క్షతక్షయంచైవ క్షయంచైవా రుచింజయేత్। వంశేక్షుసంభవా బల్యా చక్షుష్యా ధాతువర్ధనీ॥ రూక్షాచ మధురాచైవ శ్యామేక్షూణాం బలప్రదా। శ్రమఘ్నీ తర్పణీరుచ్యా రసేక్షూణాంచ శీతలా। స్నిగ్ధా కాంతికరీ పౌండ్రేక్షూత్థాః పిత్తనాశినీ॥

పంచదార మధురముగ, శీతలముగ, బలకరముగ, ధాతువృద్ధిగ, శీఘ్రపాకిగ, స్నిగ్ధముగ కఫప్రదముగ యుండును. మరియు క్షయను, దగ్గును, దాహమును, విషదోషమును, మదమును, శ్వాసను, మోహమును, మూర్ఛను, వాంతిని, అతిసారమును, రక్తదోషమును, పిత్తమును, వాతమును, కృములను, భ్రాంతిని, తాపమును, శ్రమను, మొలలను, నాశముచేయును. యెంతతెలుపు అధికముగా యుండునో అంత అధికగుణము గలిగియుండును.

పటికపంచదార నేత్రములకు హితవుగ, స్నిగ్ధముగ, ధాతువృద్ధిగ, ముఖప్రియముగ, మధురముగ, శీతలముగ, శుక్లవృద్ధిగ, బలప్రదముగ, సమస్తఇంద్రియములకు తృప్తిని కలిగించునదిగ, తేలికగ యుండును. మరియు దాహమును, రొమ్మునొప్పిని, క్షయను, రక్తపిత్తమును, మోహమును, మూర్ఛను, కఫమును, వాతమును, పిత్తమును, తాపమును, శోషను నశింపచేయును.

పౌండ్రకమను చెరుకునుండి చేయబడ్డ పంచదార స్నిగ్ధముగ, హితకరముగ, ధాతువృద్ధిగ యుండును. మరియు క్షతక్షయను, క్షయను, అరుచిని హరించును.

వంశమను చెరుకు రసమువలన చేయబడ్డ పంచదార బలకరముగ, నేత్రములకు హితవుగ ధాతువృద్ధిగ రూక్షముగ, మధురముగ యుండును.

నల్లచెరుకు రసమువలన చేయబడిన పంచదార బలప్రదముగ, శ్రమహరముగ, తృప్తికరముగ, రుచికరముగ యుండును.

రసచెరుకు రసమునుండి చేయబడ్డ పంచదార శీతలముగ, స్నిగ్ధముగ, శరీరకాంతి కరముగ యుండును.

మొంగ్రచెరుకు రసముచే చేయబడ్డ పంచదార పిత్తహరమైనది.

బెల్లము మొదలగువాని గుణాధిక్యత రాజవల్లభనిఘంటు.

శ్లో॥ లసీకా ఫాణిత గుడం ఖండం మత్స్యండికా సితా।
నిర్మలాలఘుశ్చ జ్ఞేయాః శీతవీర్యా యథోత్తరం॥
తథాయథైషాం నైర్మల్యం గుణవత్వాత్తథా తథా॥

లసీకా, (కాచినచెరుకు పానకము. ఫాణిత, (తేనెపానకము. గుడం, (బెల్లము. ఖండం, (పుండపంచదార. మత్స్యండిక, (చీనాపంచదార. సితా, (పటికపంచదార. ఇవి క్రమముగా యొకదానికన్న యొకటి నిర్మలమైనవి. తేలికయైనవి శీతవీర్యమైనవిగా గ్రహించునది. (కాచిన చెరుకు పానకముకన్న, తేనెపాకము, తేనెపాకముకన్న, బెల్లము, బెల్లముకన్న, పుండపంచదార, పుండపంచదారకన్న చీనాపంచదార, చీనాపంచదారకన్న, పటికపంచదార, నిర్మలమైనవి, తేలికైనవి, శీతవీర్యముగలవి. వీని యెంత నిర్మలము చేయుదురో అంత అధికగుణము నిచ్చును.

యవనాలపంచదార పేర్లు. (రేగడిమూలశర్కర)

శ్లో॥ యవనాల హిమోత్పన్నా హిమానీ హిమశర్కరా।
క్షుద్రశర్కరికా క్షుద్రా గుడజా జాలబిందుజా॥

యవనాల, హిమోత్పన్న, హిమానీ, హిమశర్కర, క్షుద్రశర్కరికా, క్షుద్రా, గుడజా, జాలబిందుజా, (గుడజా, జలబిందుజా ఇవి యవనాల పంచదార సంస్కృతనామములు. కన్నడము — సగిరు.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ క్షుద్రాఖ్యశర్కరా కించిదుష్ణా తిక్తాతి పిచ్ఛిలా।
స్నిగ్ధాచ మధురారుచ్యా సదాదాహవినాశినీ।
వాతపిత్తం రక్తదోషం నాశయే దితికీర్తితా॥

రేగడిమూలపంచదార కొంచెము వేడిగ, చేదుగ, పిచ్ఛిలముగ, స్నిగ్ధముగ, మధురముగ, రుచికరముగ, సారకముగ యుండును. మరియు తాపమును, వాతమును, పిత్తమును, రక్తదోషమును నాశము చేయును. (రేగడిదూలతో తయారుచేసిన పంచదార)

మరియు ఆత్రేయసంహిత.

శ్లో॥ యవాసశర్కరాజ్ఞేయా బృంహణీ పిత్తహారిణీ। జ్వరహృద్దీపనీ శీతా రేచనీ చ పురాతనీ॥ నార్యాశ్చాపన్న సత్త్వాయా దుర్బలస్యతథా శిశోః। రేచనార్థం ప్రయోజ్యేయం క్షీణస్యస్థ విరస్యచ॥

యవాసపంచదార ధాతువృద్ధిగ, పిత్తహరముగ, జ్వరనివారకముగ, జఠరదీపనముగ, శీతలముగ, ఇది పాతబడిన విరేచనకారిగ యుండును. మరియు గర్భిణీస్త్రీలకు, దుర్బలులకు బాలురకు, వృద్ధులకు, విరేచనము చేయుటకు నుపయోగించవగును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ హిమజాశర్కరా గౌల్యా సోష్ణా తిక్తాతిపిచ్ఛిలా।
వాతఘ్నీ సారికారుచ్యా దాహపిత్తాస్రదాయినీ॥

యవాసపంచదార గౌల్యముగ, వేడిగ, చేదుగ, అతిపిచ్ఛిలముగ, వాతహరముగ, సారకముగ, రుచిప్రదముగ, వాతమును, పిత్తమును, రక్తవికారమును, కలిగించునదిగ యుండును.

తవరాజపంచదార పేర్లు.

శ్లో॥ తవరాజః ఖండసారః ఖండజా ఖండమోదకః॥

తవరాజ, ఖండసార, ఖండజా, ఖండమోదక ఇవి తవరాజపంచదార సంస్కృతనామములు

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తవరాజో తిమధురః పిత్తశ్రమ తృషాపహః।
వృష్యోవిదాహ మూర్ఛార్తి భ్రాంతిశాంతికరః సరః॥

తవరాజపంచదార అతిమధురముగ, ధాతువృద్ధిగ, యుండును. మరియు పిత్తమును, శ్రమను, పిపాసను, తాపమును, మూర్ఛను, భ్రాంతిని, శాంతిపరచును. సారకమైనది.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ తృష్ణాఘ్న స్తవరాజస్తు జ్వర దాహాస్ర పిత్తనుత్॥



తవరాజపంచదార దాహమును, జ్వరమును, తాపమును, రక్తపిత్తమును హరించును.

పుష్పజనిత శర్కర గుణము భావప్రకాశ.

శ్లో॥ భవేత్పుష్ప సితా శీతా రక్తపిత్తహరీ లఘుః॥

పుష్పములనుండి చేయబడిన పంచదార శీతలముగ, రక్తపిత్తహరముగ, తేలికగ, యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ పుష్పోద్భవా శర్కరాతు స్వాద్వీహృద్యాచ శీతలా।
గుర్వీ పిత్తం రక్తదోషం నాశయేదితి కీర్తితా॥

పుష్పములనుండి చేయబడిన పంచదార మధురముగ, మనోహరముగ, శీతలముగ, గురుతరముగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును నాశముచేయును.

పంచదార సాముదాయగుణము చరకసంహిత.

శ్లో॥ తృష్ణా సృక్పిత్త దాహేషు ప్రశస్తా స్సర్వశర్కరా॥

పంచదారలన్నియు సామాన్యముగా పిపాస, రక్తపిత్త, తాపరోగములకును వాడుటకుపయోగమైనవి.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ యావంత్యః శర్కరాః ప్రోక్తా సర్వాదాహ ప్రణాశనాః।
రక్తపిత్త ప్రశమనాశ్ఛర్ది మూర్ఛా తృషాపహాః॥

యెన్నిరకముల పంచదారలుగలవో అవి యన్నియు తాపమును, రక్తపిత్తమును, వాంతిని, మూర్ఛను, దాహమును, హరించునవిగా యుండును.

వివరణము.

చెరకు భారతదేశమందంతటను విశేషముగా పైరుచేయుదురు. చెరకు మొలకగానే చివర ముక్కలను తిరిగి నాటెదరు. చెరుకుగ్రకణుపులుగలిగి వెదురుకర్రలవలెనే యుండును. ఆకులు జొన్న ఆకులవలె పొడవుగా, జొన్న ఆకులకన్న పెద్దవిగా యుండును. చెరుకు పండిన చివరను మొక్కజొన్నకర్రవలె పెద్ద వెన్నువేయును. వెన్ను వేసిన చెరుకుకర్రకు తీపి యుండును. చెరుకులలో అనేక జాతిభేదములుకలవు. ఇది ముదరగానే కోసి ఆకులు మొదలగునవి తీసివేసి గానుగలోపెట్టి ఆడిరసము తీసి ఆరసమును ఇనుపకళాయిలలోపోసి కాచిబెల్లము చేయుదురు. పంచదారనే తిరిగి వండి పటికపంచదార చేయుదురు. బెల్లమునుపండి విరిచి చీనాపంచదార జేయుదురు. ఇదిగాక ఇప్పుడు ఇతరదేశముల నుండి అనేక దుంపజాతులచే తయారుచేయు పంచదారవచ్చి బజారులలో అమ్మబడుచున్నది. ఇప్పుడు బజారులలో అమ్మబడు పంచదార దుంపలతో చేయబడినదికాని చెరుకు రసములో చాయబడినది, అంగడులలోనికివచ్చుటలేదు, గాన ఔషధయోగములలోనికి కావలసి వచ్చినప్పుడు బెల్లమును విరిచి పంచదారగ చేసి యుపయోగించుట మంచిది. మారువాడీలను విచారించిన బెల్లమును పంచదారవ మార్చు విధము తెలియును.

మహారాష్ట్రీ పేర్లు.

శ్లో॥ మహారాష్ట్రీంచ రాష్ట్రీచ తీక్ష్ణామరహట్టి కామతా॥

మహారాష్ట్రీ, రాష్ట్రీ, తీక్ష్ణా, మరహట్టికా, ఇది మహారాష్ట్రీ సంస్కృతనామములు. హిందీ—మరేటీ.

గుణము శోఢలనిఘంటు.

శ్లో॥ మహారాష్ట్రీ కటుస్తీక్ష్ణా సోష్ణా వాతకఫార్తినుత్ ॥

మహారాష్ట్రి కారముగ, తీక్ష్ణముగ, వేడిగ, వాతమును, కఫమును హరించునదిగ యుండును.

లక్షణము.

మహారాష్ట్రి పెద్దచెట్టు. ఆకులు తులసిఆకులవలె యుండును. దీనికి పచ్చని, యర్రని, ఉ[illegible]లవంటి ధారములు బయలువెడలును. ఇది అకాకాక్రమవలె యుండును.

కీటమారి పేర్లు.

శ్లో॥ కీటారిః కీటమారీచ భృంగీ కీటకహాతథా ॥

కీటారి, కీటమారి, భృంగీ, కీటకహా, ఇవి కీటమారి సంస్కృతనామములు. హిందీ—కీడామారి.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ వాతశ్లేష్మ జ్వరహరా సంధ్యక్షిని ప్రసారిణీ ॥

కీటమారి వాతమును, కఫమును, జ్వరమును, హరించును. సంధులను, యెముకలను, గట్టిపరచును.

లక్షణము.

కీటమారిచెట్టు చేలలో పుట్టును. దీనిమీద ధారములలాగు బయలువెడలును. పచ్చిసమయములలో పచ్చగాయుండి పండి యెండిన నల్లని బీజములు పగిలి రాలును.

సర్పదంష్ట్ర పేర్లు.

శ్లో॥ సర్పదంష్ట్రా పీతపుష్పా గుచ్ఛపత్రా విషాపహా ॥

సర్పదంష్ట్రి, పీతపుష్పా, గుచ్ఛపత్రా, విషాపహా, ఇవి సర్పదంష్ట్రి సంస్కృతనామములు. హిందీ—నీశావ.

గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ సర్పదంష్ట్రా సరా చోష్ణా తిక్తా కఫవినాశినీ ।

వాతనాశకరీ ప్రోక్తా విచారజ్ఞై చికిత్సకైః ॥

సర్పదంష్ట్రి సారకముగ, వేడిగ, చేదుగ. యుండును. మరియు కఫమును, వాతమును, నాశముచేయును.

లక్షణము.

సర్పదంష్ట్రిచెట్టును తోటలలోను, పుష్పవాటికలలోను, గృహాంగణములలోను, వేసి పెంచెదరు,

ఝిల్లీ పేర్లు.

శ్లో॥ ఝిల్లీ రక్తాపహా నీలః సుఝిల్లో మృదుపత్రకః ॥

ఝిల్లీ, రక్తాపహా, నీల, సుఝిల్లీ, మృదుపత్రక, ఇవి ఝిల్లీ సంస్కృతనామములు. హిందీ—ఝిలా.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ఝిల్లీ వాతాస్రకం హంతి శీతవీర్యోగ్నిదీపనః ॥

ఝిల్లీ వాతరక్తమును హరించునది. శీతవీర్యముగలది. జఠరదీపనకారి.

లక్షణము.

ఝిల్లీ తుపజాతిది. దీనిచక్క యెడుపురంగుగ యుండును. ఆకులు చాలా చిన్నవి. యెర్రనిపూలు పూయును. కాయలు చిన్నవిగాయుండును.



చంద్రచెట్టుపేర్లు.

శ్లో॥ ఖదిరోరక్తసారశ్చ సుసార స్తామ్ర కంటకః ।

గాయత్రీ బహుశల్యశ్చయాజ్ఞికః దంతధావనః ॥

ఖదిర, రక్తసార, సుసార, తామ్రకంటక, గాయత్రీ, బహుశల్యా, యాజ్ఞిక, దంతధావన, (వక్రకంట, కంటకీ, బాలపత్ర, బాలతనయ, పథిద్రుమ, తిక్తసార, కంటకీద్రుమ, క్రముక, యూపద్రు, బాలపత్రీ), కర్కట, బ్రహ్మశల్యా, పుష్పవృక్ష, బాలపత్రక, యూపద్రుమ, ఖద్యపత్రి, క్షితిక్షమ, సుశల్యా, వక్రకంటక, యజ్ఞాంగ, జింహాశల్యా, సారద్రుమ, పత్తూరి, బహుసార, మేధ్యా, యాలుక, క్షితిక్షమ ఇవి యర్రచంద్రచెట్టు సంస్కృతనామములు. హిందీ — ఖైర. కన్నడము— కెంపినఖైర. అరవము — కరింగాలి. Sceintific (Acacia catechn)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కటూష్ణో రక్తఖదిరః కషాయో గురుతిక్తకః ।

ఆమవాతాస్ర వాతఘ్నో వ్రణ భూతజ్వరాపహః ॥

యర్రచంద్ర కారముగ, వేడిగ, వగరుగ, గురుకరముగ, చేదుగ యుండును. మరియు ఆమమును, వాతమును, రక్తదోషమును, వ్రణమును, భూతబాధను హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ ఖదిరః శీతలో దంత్యః కండూకాసారుచిప్రణాన్ ।

తిక్తఃకషాయో మేధఘ్నః కృమి మేహ జ్వరవ్రణాన్ ॥

శ్విత్రశోథామ పిత్తాస్ర పాండు కుష్ఠ కఫాన్ హరేత్ ॥

యర్రచంద్ర శీతలముగ, దంతములకు హితవుగ, చేదుగ, వగరుగ యుండును. మరియు దురదను, దగ్గును, అరుచిని, కొవ్వును, కృమిని, ప్రమేహమును, జ్వరమును, వ్రణమును, బొల్లిని, వాపును, ఆమమును, పాండురోగమును, కుష్ఠును, కఫమును హరించును.

తెల్లచంద్రచెట్టుపేర్లు.

శ్లో॥ ఖదిరః శ్వేతసారాన్యః కార్ముకః కుంచకంటకః ।

సోమసారో నేమివృక్షః సోమవల్కః పథిద్రుమః ॥

ఖదిర, శ్వేతసార, కార్ముక, కుంచకంటక, సోమసార, నేమివృక్ష, సోమవల్కా, పథిద్రుమ, (కదర, సోమవల్కల, బ్రహ్మశల్యా, ఖదిరోపమ, కుజకంటక, సోమవృక్ష, కంటాఢ్యా, మహావృక్ష, ద్విజప్రియ, కాంభోజ, మరుద్రుమ, విటప, ఖదిరాహ్వ ఇవి తెల్లచంద్రచెట్టు సంస్కృతనామములు. హిందీ — సఫేదుఖైర. కన్నడము — బిలిఖదిరి, అరవము — వెళ్ళైకరింగాలి.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ శ్వేతస్తు ఖదిర స్తిక్తః కషాయః కటురుష్ణకః ।

కండూతి భూత కుష్టఘ్నః కఫ వాత వ్రణాపహః ॥

తెల్లచంద్ర చేదుగ, వగరుగ, కారముగ, వేడిగ యుండును. మరియు దురదను, భూతబాధను, కుష్ఠును, కఫమును, వాతమును, వ్రణమును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ కదరో విశదో వర్ణ్యో ముఖరోగ కఫాస్రజిత్ ॥

తెల్లచంద్ర ప్రకాశముగ, శరీరకాంతికరముగ, ముఖరోగమును, కఫమును, రక్తదోషమును హరించునదిగ యుండును.

మరియుధన్వంతరినిఘంటు.

శ్లో॥ శ్వేతశ్చ ఖదిర స్తిక్తో హిమ పిత్త కఫాపహః।
రక్తదోష హరశ్చైవ కండూ కుష్ఠవినాశనః॥

తెల్లచంద్ర చేదుగ, శీతలముగ యుండును. మరియు పిత్తమును, కఫమును, రక్తదోషమును, దురదను, కుష్ఠును నాశముచేయును.

నల్ల చంద్రచెట్టు పేర్లు.

శ్లో॥ ఖదిరస్తు కృష్ణసారః కాంభోజీ కాలకశ్చ గోరటూ మరుజః।
పత్రతరు స్బహుసార స్ససారఖదిర స్తథా మహాసారః॥

ఖదిర, కృష్ణసార, కాంభోజీ, కాలక, గోరటు, మరుజ, పత్రతరు, బహుసార, ససారఖదిర, మహాసార ఇవి నల్లచంద్రచెట్టు సంస్కృతనామములు. హిందీ—కాలాఖైర. అరవము—కరప్పుకరింగాలి.

గుణము సర్వౌషధి గుణకల్పము.

శ్లో॥ కృష్ణః ఖదిరశ్శ్రేష్ఠ స్తిక్తో రక్త వ్రణార్ధ దోషహారః।
కండూతి విష విసర్ప జ్వర కుష్ఠోన్మాద భూతఘ్నః॥

నల్లచంద్ర వగరుగ, చేదుగ యుండును. మరియు రక్తదోషమును, వ్రణమును, దురదను, విషమును, విసర్పమును, జ్వరమును, కుష్ఠును, ఉన్మాదమును, భూతబాధను హరించును.

మురుగుచంద్రచెట్టుపేర్లు. (తెల్లతుమ్మ)

శ్లో॥ అరిమేదో విటుఖదిరః కాలస్కంధోరి మేదకః॥

అరిమేద, విటఖదిర, కాలస్కంధ, అరిమేదక, (విట, అనిమేద, క్రిమి. శాత్రవ, గిరిమేద్యమ స్తద్రుమ. గోధాస్కంధ, అహిమార, పూతిభేద, అహిమేదక ఇవి మురుగచంద్రచెట్టు సంస్కృతనామములు. హిందీ — దుర్గంధఖైర. కన్నడము — కరియవేలు. Scientific (Acaca farnes-ianu.)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ అరిమేదః కషాయోష్ణా స్తిక్తో భూతవినాశకః।
శోఫాతిసార కాసఘ్నో విష వీసర్పనాశనః॥

మురికిచంద్ర (తెల్లతుమ్మ) వగరుగ, వేడిగ, చేదుగ యుండును. మరియు భూతపీడను, శంజును, అతిసారమును, దగ్గును, విషమును, విసర్పమును నాశముచేయును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ అరిమేదః కషాయోష్ణో ముఖదంత గదాస్రజిత్।
హంతి కండూ విషశ్లేష్మ కృమి కుష్ఠ విషవ్రణాన్॥

మురికిచంద్ర (తెల్లతుమ్మ) వగరుగ, వేడిగ యుండును. మరియు ముఖరోగమును, దంతరోగమును. రక్తదోషమును, దురదను, విషమును, కఫమును, కృమిని, కుష్ఠును, విషమును, వ్రణమును హరించును.



చిన్నచంద్రగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ లఘుస్తు ఖదిరప్రోక్త స్తిక్తోష్ణ శ్చకషాయకః। కటుస్తీక్ష్ణశ్చ అమ్లశ్చ రూక్షః కృమి కఫాపహః॥ ముఖరోగం దంతరోగం రక్తదోషం ప్రమేహకం। మదం కండూం విసర్పంచ వస్తిరోగం విషజ్వరం॥ పిశాచబాధా మున్మాదం కుష్ఠ దాహం వ్రణంతథా। అధ్మానాం నాశయత్యేవ ఫలంచాస్య మధుస్మృతం॥ స్నిగ్ధం కటూష్ణంచ మస్తం కఫవాత వినాశకం॥

చిన్నచంద్ర చేదుగ. వేడిగ, వగరుగ, కారముగ, తీక్ష్ణముగ, పులుపుగ, రూక్షముగ యుండును. మరియు కృమిని, కఫమును. ముఖరోగమును, దంతరోగమును, రక్తదోషమును. ప్రమేహమును, మదమును, దురదను, విసర్పమును, వస్తిరోగమును, విషమజ్వరమును, పిశాచబాధను, ఉన్మాదమును, కుష్ఠును. తాపమును, వ్రణమును, కడుపుబ్బరమును నాశముచేయును.

ఫలము మధురముగ, స్నిగ్ధముగ, కారముగ, వేడిగ, మత్తకరముగ యుండును. మరియు కఫమును, వాతమును నాశముచేయును.

పెద్దచంద్ర గుణమునిఘంటురత్నాకరము.

శ్లో॥ బల్లీఖదిరకా స్తిక్తః కటుశ్శ్లేష్మః కషాయకః।
రసోష్ణః శ్వాస కాసఘ్నః పిత్త రక్త త్రిదోషజిత్॥

పెద్దచంద్ర చేదుగ, కారముగ, వేడిగ, వగరుగ, పులుపురసముగ యుండును. మరియు శ్వాసను, దగ్గును, పిత్తమును, రక్తదోషమును, త్రిదోషములను, (వాత, పిత్త, శ్లేష్మత్రిదోషములను, హరించును.

మొత్తముమీద చంద్రగుణమురాజనిఘంటు.

శ్లో॥ ఖదిరస్తు రసేతిక్తః శీతః పిత్త కఫాపహః।
పాచనః కుష్ఠ కాసాస్ర శోఫ కండూ వ్రణాపహః॥

చంద్ర చేదురసముగ, శీతలముగ, జీర్ణకారిగ యుండును. మరియు పిత్తమును, కఫమును, కుష్ఠును, దగ్గును, రక్తదోషమును, శంజును, దురదను, వ్రణమును హరించును.

కాచు పేర్లు.

శ్లో॥ ఖాదిరః ఖదిరోద్భూత స్తత్సారో రంగదః స్మృతః।
జ్ఞేయః ఖదిరసారశ్చ తథారంగః షడాహ్వయః॥

ఖాదిర, ఖదిరోద్భూత, ఖదిరసార, రంగద, ఖదిరసార, రంగ ఇవి కాచు సంస్కృతనామములు. హిందీ — కథ్థా, ఖైరసార.

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కటుకః ఖాదిరఃసార స్తిక్తోష్ణః కఫవాతహృత్।
వ్రణ కంఠామయఘ్నశ్చరుచిశ్చ దీపనః పరః॥

కాచు కారముగ, చేదుగ, వేడిగ, రుచికరముగ, జఠరదీపనముగ యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, కంఠరోగములను హరించును.

మరియుసాలిగ్రామనిఘంటు.

శ్లో॥ ఖాదిర స్తువరోష్ణశ్చ తిక్తో రుచి కరోమతః। అగ్నిదీప్తికరో గ్రాహీదంత

దార్ఢ్య కరోమతః ॥ కటుకః కఫవాతానాం వ్రణస్యచ వినాశకః । కంఠరోగం సర్వమేహం కృమీ న్ముఖరుజంతథా ॥ అష్ఠీవశోవ కుష్ఠానిస్థౌల్యం చార్శంచ నాశయేత్ ॥

కాచు వగరుగ, వేడిగ, చేదుగ, రుచికరముగ, జఠరదీప్తిగ, మలబద్ధముగ, దంతములపటుత్వకరముగ, కారముగ యుండును. మరియు కఫమును, వాతమును, వ్రణమును, కంఠరోగమును, సర్వప్రమేహములను, కృమిని, ముఖరోగమును, అష్ఠీవశోకుష్ఠులను, స్థౌల్యమును, మొలలను, హరించును.

జిగురు చావగుణము మదనవినోదినీనిఘంటు.

శ్లో॥ నిర్యాసస్తస్య మధురో బల్యః శుక్రవివర్ధనః ।
సారస్తు విశదో వ్రణ్యో ముఖరోగ కఫాస్రజిత్ ॥

చంద్ర జిగురు, మధురముగ, బలకరముగ, శుక్లవృద్ధిగ యుండును.

చంద్రచావ ప్రకాశముగ, వ్రణమునకుహితవుగ యుండును. మరియు ముఖరోగమును, కఫమును, రక్తదోషమును హరించును.

మురికిచంద్రజిగురు గుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ అరిమేదస్య నిర్యాసో మధురస్తు బల్యప్రదః ।
ధాతువృద్ధికరశ్చైవ మునిభిః సంప్రభాషితః ॥

మురికిచంద్రజిగురు మధురముగ, బల్యప్రదముగ, ధాతువృద్ధిగ యుండును.

వివరణము.

చంద్ర పెద్దవృక్షము దీనిచక్క గొగ్గులుగా యుండును. దీనిఆకులు జమ్మిఆకులవలె చిన్నవిగా యుండును. రెమ్మలపై రెండుప్రక్కలను యుండును. కొమ్మలనిండుగ వాడిగల వంకరగల చిన్నముండ్లుండును, పూలు, పోకబంతి పూలవలె, పోకకాయవలె గుత్తిగా పూయును. కాయలు చంద్రకాయలవలె యుండును. ఈచంద్రలో యర్రచంద్ర, తెల్లచంద్ర, నల్లచంద్ర, మురికిచంద్ర, (తెల్లతుమ్మ) మొదలగు చాలా భేదములుగలవు. ఉపయోగమందు దీనిచక్కను, జిగురును, చావను వాడెదరు. దీని చక్క కషాయముకాచి వడియగట్టి యుగరునట్లుకాచి, కాచును తయారుచేయుదురు. ఇట్లు తయారయిన కాచేగుణముగలది. పోకలవంటిలో బయలువెడలిన వగరు నురుగునుకూడా కాచును తయారుచేయుదురు. అదిగుణకారికాదు. చంద్రచెట్లు అరణ్యములు, పర్వతములయందంతటను, విరివిగా యుండును. మాత్రరెండుమాషములు.

ఉండ్రచెట్టు పేర్లు.

శ్లో॥ అరిః సందానికా దలాజ్ఞేయా ఖదిరపత్రికా ॥

అరి, సందానికా, దలా, ఖదిరపత్రికా, ఇవి ఉండ్రచెట్టు సంస్కృతనామములు. కన్నడము — కిరుసైర. Scientific (Avariety of Acacia Catechu.)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అరిః కషాయ కటుకా తిక్తా రక్తార్తి పిత్తనుత్ ॥

ఉండ్ర వగరుగ, కారముగ, చేదుగయుండును. మరియు రక్తవికారమును, పిత్తమును హరించును.

వివరణము.

ఉండ్రచెట్టు మధ్యమజాతివృక్షము. దీని ఆకారమంతయు, చంద్రను వలెనేయుండి, చిన్న



విగాయుండును. దీని చేవకంచెలచే విశేషముగాచేయుదురు. ఇది మాసినకట్టెపెళుగుడుగాన ఉండ్ర కంపయనెదరు. ఇది సర్వత్రాయుండును.

ఇరుగుడుచావచెట్టు పేర్లు.

శ్లో॥ శింశపాచ మహాశ్యామా కృష్ణసారాచ ధూమ్రికా ।
తీక్ష్ణసారాచ ధీరాచ కపిలా కృష్ణశింశపా ॥

శింశపా, మహాశ్యామా, కృష్ణసారా, ధూమ్రికా, తీక్ష్ణసారా, ధీరా, కపిలా, కృష్ణశింశపా, (పీతలా, యుగపత్రికా, పిచ్ఛిలా, వీరా, అగురుశింశపా, అగరు, పిచ్ఛల, యుగ్మపత్రికా, కాలానుసార్యా, శ్యామా, మండలపత్రికా, తీవ్రగంధికా, [illegible]కాలీ, మహాగుప్తా, బృహత్పుష్పా, పంజర, ఇవి నల్లఇరుగుడుచావ చెట్టు సంస్కృతనామములు. హిందీ — సీసము. కన్నడము — కరియఇబోడు. అరవము — జానుపట్టయి. Scientific (Dalbergia cissoo)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్యామాది శింశపా తిక్తా కటూష్ణా కఫవాతనుత్ ।
కుష్ఠా జీర్ణహరా దీప్యా శోఫాతిసారహారిణీ ॥

నల్లఇరుగుడుచావ చేదుగ, కారముగ, వేడిగ, జఠరదీపనముగ యుండును మరియు కఫమును, వాతమును, కుష్ఠను, అజీర్ణమును, వంజును, అతిసారమును హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ శింశపా కటుకా తిక్తా కషాయా శోషహారిణీ ।
ఉష్ణవీర్యా హరేన్మేదః కుష్ఠశ్విత్రవమి క్రిమీన్ ॥
వస్తిరుగ్వ్రణ దాహాస్ర బలాసాన్ గర్భపాతినీ ॥

ఇరుగుడుచావ కారముగ, చేదుగ, వగరుగ, ఉష్ణవీర్యముగ, గర్భపాతినిగ యుండును. మరియు శోషను, కొవ్వును, కుష్ఠును, బొల్లిని, వాంతిని, కృమిని, వస్తిరోగమును, వ్రణమును, తాపమును, రక్తదోషమును, శ్లేష్మ మొలలను హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ శింశపాదద్రుశోఫఘ్నీ కుష్ఠా జీర్ణజ్వరాపహా ॥

ఇరుగుడుచావ దద్రులను, వంజును, కుష్ఠును, అజీర్ణమును, జ్వరమును హరించును.

తెల్లఇరుగుడుచావచెట్టు పేర్లు.

శ్లో॥ శింశపాన్యా శ్వేతపత్రా సితాహ్వాదిశ్చ శింశపా ॥

అన్యశింశపా, శ్వేతపత్రా, సితాహ్వా, శింశపా, ఇవి తెల్లఇరుగుడుచావ చెట్టు సంస్కృతనామములు. హిందీ — సఫేదుసీసము, కన్నడము — బిళియఇబోడు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శ్వేతాదిశింశపా తిక్తా శిశిరా పిత్తదాహనుత్ ॥

తెల్లఇరుగుడుచావ చేదుగ, శీతలముగ, పిత్తమును, తాపమును హరింపునదిగ యుండును.

కపిల ఇరుగుడుచావచెట్టు పేర్లు.

శ్లో॥ కపిలా శింశపాచాన్యా పీతా కపిలశింశపా ।
సారిణీ కపిలాక్షీచ భస్మగర్భా కుశింశపా ॥

కపిలాశింశపా, శీతా, కపిలశింశపా, సారిణీ, కపిలాక్షీ, ధర్మగర్భా, పశింశపా, (ధర్మ పింగలా, వసాదరీ. ఇది కపిల ఇరుగుడుచెట్టు సంస్కృతనామములు. హిందీ — కపిలసీసము. కన్న డము — బిళేంసదబీడు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కపిలాశింశపాతిక్తా శీతవీర్యా శ్రమాపహా।
వాతపిత్త జ్వరఘ్నీచచ్ఛర్ది హిక్కా వినాశనీ॥

కపిలఇరుగుడుచావ చేదుగ, శీతవీర్యముగ యుండును. మరియు శ్రమను, వాతమును, పిత్తమును, జ్వరమును, వాంతిని, ఎక్కిళ్ళను నాశముచేయును.

త్రివిధఇరుగుడుచావలగుణము రాజనిఘంటు.

శ్లో॥ శింశపాత్రితయం వర్ణ్యం హిమశోఫ విసర్పజిత్।
పిత్తదాహప్రశమనం బల్యం రుచికరంపరం॥

నలుపు, తెలుపు, కపిల వర్ణముల ఇరుగుడుచావలు మూడును శరీరకాంతిజనకముగ, శీతలముగ, బలకరముగ, రుచికరముగ యుండును. మరియు వంజును, విసర్పమును, పిత్తమును, తాపమును, శమింపజేయును.

ఇరుగుడుమొదలగువాని తైలగుణము.

శ్లో॥ శింశపాగరుగండీర నిర్గుండీ సరలాదిజం।
తైలంతుతువరం తిక్తం కటుకం వాతరక్తజిత్॥
విష కండూ నాశ కఫ కుష్ఠ దుష్టవ్రణాంజయేత్॥

ఇరుగుడు, అగరు, గండీర, ఉత్తరేణు, సరలదేవదారు, మొదలగువాని తైలము వగరుగ, చేదుగ, కారముగ యుండును. మరియు వాతరక్తమును, విషమును, దురదను, నాశమును, కఫమును, కుష్ఠును, దుష్టవ్రణమును హరించును.

వివరణము.

యిరుగుడుచావచెట్టు చాలాగొప్పదిగా పెరుగును. మానిసుమైరక్క గంట్లుగలిగి మందముగా యుండును. ఆకులు గుండ్రముగా అంగుళమున్నర వెడల్పుండును. ఇది నలుపు, యెరుపుగలసిన చావగలకఱ్ఱ. మరియొకదానికి నలుపురంగులో తెలుపు చారలుగల చావకూడా యుండును. తా చేటి ఆకారముగల గుండ్రనికాయలు కాచును. అరణ్యములయందు, పర్వతములయందు, సర్వత్రా యుండును. దీనిచావతో మంచములు, పెట్టెలు, డ్రాయరులు మొదలగునవి చేయుదురు. దీనిపట్ట చావ దుపయోగింతురు. మాత్ర ఒకమాషము,

తెల్లమద్దిచెట్టు పేర్లు.

శ్లో॥ అర్జునః శంబరః పార్థశ్చిత్రయోధీ ధనంజయః।
వైరాంతకః కిరీటీచ గాండీవీ శివమల్లకః॥

అర్జున, శంబర, పార్థ, చిత్రయోధి, ధనంజయ, వైరాంతక, కిరీటి, గాండీవి, శివమల్లక, (సవ్యసాచి, నదీసర్జ, కర్ణారి, వరుడీరక, కౌంతేయ, ఇంద్రసూను, వీరద్రు, కృష్ణసారథి, పృథాజ, ఫాల్గుణ, ధన్వీ, కకుభ, ఇంద్రద్రు, వీరవృక్ష, వీర, అర్జునాఖ్య, చిత్రగోధి, పాండవ, వీరతరు, ఇంద్రద్రుమ, శకద్రుమ, అర్జుననామా, ఇవి తెల్లమద్దిచెట్టు సంస్కృతనామములు. హిందీ — కోహా.



కాహ. కన్నడము — సారదోల, అర్జున. అరవము — మరుదమరం. Scientfic (Terminalia Arijuna.)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ అర్జునస్తు కషాయోష్ణః కఫఘ్నో వ్రణనాశనః।
పిత్తశ్రమ తృషార్తిఘ్నో మారుతామయ కోపనః॥

తెల్లమద్ది వగరుగ, వేడిగ, యుండును. మరియు కఫమును, వ్రణమును, పిత్తమును, శ్రమను, దాహమును, హరించును. వాతరోగమును కలిగించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ కకుభః శీతలో హృద్యః క్షతక్షయ విషాస్రజిత్।
మేదోమేహ వ్రణాన్ హంతి తువరః కఫపిత్తహృత్॥

తెల్లమద్ది శీతలముగ, మనఃప్రియముగ యుండును. మరియు క్షతక్షయమును, విషమును, రక్తదోషమును, మేదోరోగమును, ప్రమేహమును, వ్రణమును, కఫమును, పిత్తమును, హరించును. వగరుగ యుండును.

మరియు రాజవల్లభనిఘంటు.

శ్లో॥ పార్థః పథ్యః క్షతేభగ్నే రక్తస్తంభన కృచ్ఛ్రయోః॥

తెల్లమద్ది గాయముగలిగినవానికి, విరిగినవానికి, రక్తము స్తంభించినవానికి, మూత్రకృచ్ఛ్ర రోగికి, పథ్యకరముయినది. (హితమైనది)

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అర్జున స్తువరశ్శ్రేష్ఠో మధురః శీతలః స్మృతః। కాంతిదో బలకృచ్చైవ లఘుర్వ్రణ విశోధకః॥ అస్థిభంగాస్థి సంహారోహితః కఫవినాశకః। పిత్త శ్రమ తృషా దాహ మేహవాత వినాశకః। హృద్రోగం పాండురోగంచ విషబాధాం క్షతంక్షయం। మేదోవృద్ధిం రక్తదోషం ఘర్మం శ్వాసం క్షతం తథా॥ భగ్నరోగం నాశయతి పూర్వైరితి నిరూపితం॥

తెల్లమద్ది వగరుగ, వేడిగ, మధురముగ, శీతలముగ, కాంతికరముగ, బలజనకముగ, తేలికగ వ్రణమును శోధించునదిగ, యుండును. మరియు విరిగినయెముకలను, హరించిన యెముకలను, హితమైనది. కఫమును, పిత్తమును, శ్రమను, దాహమును, తాపమును, ప్రమేహమును, వాతమును, హృద్రోగమును, పాండురోగమును, విషబాధను, క్షతక్షయము, మేదోవృద్ధిని, రక్తదోషమును, చెమటను, శ్వాసను, గాయమును, భగ్నరోగమును, నాశముచేయును.

నల్లమద్దిచెట్టు పేర్లు.

శ్లో॥ సాజస్తో వనజోవృక్షః కృష్ణత్వక్ శ్యామసారకః।
ధారాఫలో ధనిసారఫలకో వీరవృక్షకః॥

సాజక, వనజవృక్ష, కృష్ణత్వక్, శ్యామసారక, ధారాఫల, విస్సారఫలక, వీరవృక్షక, (ఉచేహ, పార్థ, ఇవినల్లమద్దిచెట్టు సంస్కృతనామములు. హిందీ-కాహా. అరవము-కరప్పుమరుదరం.

గుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ పార్థఃక్షతే నిలే భగ్నే రక్తస్తంభే కఫేహితః॥

నల్లమద్ది గాయమందు, వాతమందు, విరిగినవానికి, రక్తస్తంభనమందు, కఫవ్యాధియందు, హితమైనది.

వివరణము.

తెల్లమద్ది చాలా పెద్దవృక్షము. ఇది అరణ్యములలోను, పర్వతములమీదను, విశేషముగా యుండును. దీనిమ్రాను అతిలావుగలిగి, తెల్లని నునుపగు తోటగలిగి యుండును. దీనిఆకులు మామిడిఆకులకన్న చిన్నవిగా, అశోకఆకులకన్న కొంచము వెడల్పుగా యుండును. పూలు గుత్తులుగా సన్నగా బూయును. కాయలు గుండ్రముగా గుత్తులుగా ఉసిరికాయలంత యుండును. దీని మాత్ర రెండు మాషములు. ఇవి పాలకొండప్రాంతములలో బ్రతి చేనుకంచెలుగ జేయుదురు. దీనికఱ్ఱ బహు గట్టిది. ఇంటి పనుల కుపయోగింతురు. ఉత్తరాదినకూడా విశేషముగా యుండును.

నల్లమద్ది చాలా పెద్దవృక్షము. మ్రానుపై చక్క గగ్గలుగా, దళసరిగా, నల్లరంగుగా, యుండును. ఆకు మామిడిఆకువలెగా, జానెడు వెడల్పుగా, ఆకు లోభాగము నలుపురంగుగా, వెలుపలిభాగము తెల్లని నూనుగలిగి యుండును. పూలుగుత్తిగా, తెలుపురంగుగా, ఒక పట్టెములావు రేకలు గలదిగా, పెద్దదిగా, యుండును. సువాసన యుండును. కాయ గుత్తులుగా, గుండ్రముగా, నలుపురంగుగా, వెలగకాయలావుగ యుండును. ఇది అరణ్యములలో సర్వత్రాయుండును. దీనికఱ్ఱ ఇండ్లపనుల కుపయోగింతురు. మాత్ర రెండుమాషములు.

వేగిసచెట్టు పేర్లు.

శ్లో॥ అసనస్తు మహాసర్జః సౌరిర్బంధూకపుష్పకః।
ప్రియకో బీజవృక్షస్య నీలకః ప్రియశాలకః॥

అసన, మహాసర్జ, సౌరి, బంధూకపుష్పక, ప్రియక, బీజవృక్ష, నీలక, ప్రియశాలక, (బీజక, పీతసార, పీతశాలక, బంధూకపుష్ప, పీతశాల, పీతసాలక, పీతసాల, ఖరమాయుధ, మహారస, అసనక, శారీ, అలకప్రియ, ప్రియ, కామ్య ఇవి వేసగిచెట్టు సంస్కృతనామములు. హిందీ-అసన. కన్నడము — హొన్నె, అరవము—వేంగైమరం. Scientific (Pentapteva Tomentosa)

గుణము భావప్రకాశ.

శ్లో॥ బీజకః కుష్ఠవీసర్ప శ్విత్రమేహ గుదక్రిమీన్।
హంతిశ్లేష్మాస్ర పిత్తంచ త్వచ్యః కేశ్యో రసాయనః॥

వేగిస చర్మమునకు హితవుగ, వెంట్రుకలను వెంపొందించునదిగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును. మరియు కుష్ఠును, విసర్పమును, బొల్లిని, ప్రమేహమును, గుదరోగమును, క్రిమిని కఫమును, రక్తదోషమును, పిత్తమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ అసనః కటురుష్ణశ్చ తిక్తో వాతార్తిదోషనుత్।
సారకో గలదోషఘ్నో రక్తమండల నాశనః॥

వేగిస కారముగ, వేడిగ, చేదుగ, సారకముగ, యుండును. మరియు వాతబాధను, కంఠదోషమును, రక్తదోషమును, మండలకుష్ఠును, (తామరను) నాశము చేయును.

పుష్పగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ అసనస్యతు పుష్పాణి విపాకే మధురాణిచ।
తిక్తాని పాచనీ యానివాతలాని భవంతిహి॥



వేగిన పుష్పము మధురపక్వముగ, చేదుగ, జీర్ణకారిగ, వాతజనకముగయుండును.

వివరణము.

తుమికి చాలా పెద్దవృక్షము. మ్రానుపైభాగము గంట్లుగలిగి నుంజునుగా నల్లమద్దిచెక్కవలె యుండును. దీనికఱ్ఱ కఠినమైనది. చముర్గులు గాని రంగునను, ఆకారమునందు చముర్గుల పేడ కఱ్ఱను పోలియుండును. దీనికఱ్ఱను ఇండ్లకూలములకు, వాసములకు, దర్వాజాలకు, తలుపులకు వెండలకువాని నుపయోగింతురు. దీని ఆకు విరిగినవు ఆకులవలె యుండును. ధర్మారంలో అరణ్యమునందు విశేషముగాగలవు. దీని చెట్టను దాపను వుపయోగింతురు. మాత్రరెండు మాషములు.

తుమికిచెట్టు పేర్లు.

శ్లో॥ తిందుకో కృష్ణసారశ్చ కాలస్కంధో తిముక్తకః।
స్ఫూర్జకో రామణశ్చైవ స్ఫూర్జనః స్కంధనాహ్వయః॥

తిందుక, కృష్ణసార, కాలస్కంధ, అతిముక్తక, స్ఫూర్జక, రామణ, స్ఫూర్జన, స్కంధనాహ్వయ, (అసితకారక, నీలసార, స్ఫూర్జన, అనిలసార, స్ఫూర్జ, స్యందన, రావణ, రవ, సుసార, విరూపక, సితిసారక, తిందు, కేందు, తిందుల, తిందుకి, స్వర్యక, రమణ, కృష్ణత్వక్, ఇవి తుమికి చెట్టు సంస్కృతనామములు. హిందీ—కేందు. కన్నడము—రెంబురు. అరవము—తుంబిక, తుంబై.
Seientific (Diospyros glntinosa)

గుణముసాలిగ్రామనిఘంటు.

శ్లో॥ తిందుక స్తువర స్తిక్తః స్నిగ్ధోష్ణో వ్రణవాతహా। సంగ్రాహీ దుర్జరో జ
హ్వాజాడ్యకారీ జడో గురుః॥ ఆమం బాల్యఫలం స్నిగ్ధం కషాయం లేఖ
నం లఘుః। సంగ్రాహీ శీతలం రూక్షం విబంధారుచి వాతకృత్॥ పక్వం
పిత్తప్రమేహాస్ర హృత్శ్రమఘ్నం మధురంగురు। స్వాదుపాకరసం స్నిగ్ధం దుర్జ
రం వాతనాశకం॥

తుమికి వగరుగ, చేదుగ, స్నిగ్ధముగ, వేడిగ, వ్రణహరముగ, వాతనివారకముగ, మలబద్ధముగ, కఠినముగ జీర్ణమగునదిగ, జిహ్వాజాడ్య కరముగ, జడత్వముగ, గురుకరముగ యుండును.

తుమికిపచ్చికాయ స్నిగ్ధముగ, వగరుగ, లేఖనముగ, తేలికగ, మలబద్ధముగ, శీతలముగ, రూక్షముగ, విబంధకరముగ, అరుచిప్రదముగ, వాతజనకముగ యుండును.

తుమికిపండు పిత్తమును, ప్రమేహమును, రక్తదోషమును, శిలామేహమును, హరించునదిగ, మధురముగ, గురుకరముగ, మధురపక్వముగ, మధురరసముగ, స్నిగ్ధముగ, కఠినముగ జీర్ణమగునదిగ, వాతనాశకముగ యుండును.

మరియుసుషేణసంహిత.

శ్లో॥ అమ్లోష్ణం లఘుసంగ్రాహి స్నిగ్ధ పిత్తాగ్ని వర్ధనం।
ఆమం కషాయం సంగ్రాహి తిందుకం వాతకోపనః॥

తుమికిపండు పులుపుగ, వేడిగ, తేలికగ, మలబద్ధముగ, స్నిగ్ధముగ, పిత్తమును, అగ్నిని వృద్ధిపరచునదిగ యుండును. పచ్చిది, వగరుగ, మలబద్ధకరముగ, వాతమును కుపితము చేయునదిగ యుండును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ తిందుక స్తువర స్తిక్తః స్నిగ్ధశ్చోష్ణో మధుఃస్మృతః। వాయువ్రణం హరత్య

స్య ఫలం చామం కషాయకం ॥ లేఖనం గ్రాహకం శీతం స్వాదురూక్షం లఘుస్స్మృతం। మలస్తంభా రుచికరం వాతకృత్త్రిక్తకం మతం ॥ తత్పక్వంచ గురుస్వాదు మధుస్నిగ్ధంచ దుర్జరం। కఫకృన్మేహహా పిత్తఘ్నం రక్తరుగ్వాతనాశకం ॥ తిందుకాష్ఠస్య సారస్తు పిత్తరోగ హరోమతః ॥

తుమికి వగరుగ, చేదుగ, స్నిగ్ధముగ, వేడిగ, మధురముగ యుండును. మరియు వాతము, వ్రణమును హరించును.

పచ్చితుమికికాయ వగరుగ, లేఖనముగ, గ్రాహకముగ, మధురముగ, రూక్షముగ, శీతలముగ, మలబద్ధముగ, అరుచికరముగ, వాతజనకముగ, చేదుగ యుండును.

తుమికిపండు గురుతరముగ, స్వాదిష్టముగ, మధురముగ, స్నిగ్ధముగ, కఠినముగ జీర్ణమగుటకఠినముగ, కఫజనకముగ యుండును, మరియు ప్రమేహమును, పిత్తమును, రక్తరోగమును, వాతమును నాశము చేయును.

తుమికిక్రయు, చావయు, పిత్తరోగమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ తిందుకిస్తు కషాయఃస్యాత్సంగ్రాహీ వాతకృత్పరః।
పక్వంతు మధురః స్నిగ్ధో దుర్జరః శ్లేష్మలోగురుః ॥

తుమికిపచ్చికాయ వగరుగ, మలబద్ధముగ, వాతజనకముగ యుండును, మరియు తుమికిపండు, మధురముగ, స్నిగ్ధముగ, కఠినముగ జీర్ణమగునదిగ, కఫజనకముగ, గురుతరముగ యుండును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ స్యాదామం తిందుకం గ్రాహీ వాతలం శీతలం లఘు।
పక్వం పిత్త ప్రమేహాస్ర శ్లేష్మఘ్నం మధురంగురు ॥

పచ్చితుమికికాయ మలబద్ధముగ, వాతకరముగ, శీతలముగ, తేలికగ యుండును.

తుమికిపండు మధురముగ, గురుతరముగ యుండును. మరియు పిత్తమును, ప్రమేహమును, రక్తదోషమును, కఫమును హరించును.

నల్లపూల తుమికిచెట్టు పేర్లు.

శ్లో॥ తిందుకోన్యః కాకపీలుః కాకాండః కాకతిందుకః।
కాకస్ఫూర్జశ్చ కాకేందుః కాకాహ్వః కాకబీజకః ॥

అన్యతిందుక, కాకపీలు, కాకాండ, కాకతిందుక, కాకస్ఫూర్జ, కాకేందు, కాకాహ్వ, కాకబీజక, (మపీలు, దీర్ఘపత్రక, కాకేందుకా, కాకపీలుక, కాకతిందు, మలక, ఇవి నల్లపూలతుమికిచెట్టు సంస్కృతనామములు. హింది—మకరతేందుకా, కాకతేందు. కన్నడము—కిరిదుంబురు.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ కాకతిందుః కషాయోమ్లో గురుర్వాత వికారకృత్।
పక్వస్తు మధురకించి త్కఫకృత్పిత్త వాంతిహృత్ ॥

నల్లపూల తుమికి పచ్చికాయ వగరుగ, పులుపుగ, గురుతరముగ, వాతవికారజనకముగ యుండును, తుమికి పండు మధురముగ, కొంచము కఫమును కలిగించునదిగ యుండును. మరియు పిత్తమును, వాంతిని హరించును.



మరియుసాలిగ్రామనిఘంటు.

శ్లో॥ స్యాత్కాకతిందుకం తిక్తం శీతలం వాతలం లఘు।
విపాకే కటుకం గ్రాహీ కఫ పిత్తాస్ర నాశనం ॥

నల్లపూలతుమికి చేదుగ, శీతలముగ, వాతకరముగ, తేలికగ, కటువిపాకముగ, మలబద్ధముగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, రక్తదోషమును నాశము చేయును.

వివరణము.

తుమికిచెట్టు చాల పెద్దవృక్షము ఇది పర్వతములమీదను, అరణ్యములలోను, విశేషముగా యుండును. దీనిచక్క మందముగా నలుపురంగుగ, కఠినముగ, (పెట్టగా, గాఢిగా యుండును. దీని ఆకులు, కానుగకంటె కొంచెము పొలగా, మర్రి ఆకులంత యుండును. అవి కొంచము గరుకుగా యుండును. ఈ ఆకులను విస్తర్లు కుట్టెదరు. దీనిచావ అతినలుపుగా, అతికఠినముగా, అతి బరువుగ గలదిగా,(మెరుపుగల చిలువగలదిగా యుండును. చావతో మంచములు, పెట్టెలు, ద్వారములు, మొదలగు అనేక పనిముట్లు చేయుదురు. దీని కాయలు గుండ్రముగా ముషిణికాయలవలె యుండును. పులుసు కాయను ముచ్చికయుండును. తుమికి పండును కొబ్బరికాయవలె ముచ్చికయుండును. పండిన దీని పిక్కకాయను ముచ్చికయుండను. ఇది ఫలప్రధాన వృక్షములలో చెప్పబడినది తియ్యగాయుండును. పండును సర్వజనులు భక్షింతురు. ఇది ఫలప్రధాన వృక్షములలో చెప్పబడినది. దీనిపూలు తెల్లగా సన్నములుగా యుండును. కాకతిందు యనునది నలుపు పువ్వులు గలది. దీని ఆకారము రయు కాయలు భేదము లేదు.

ముషిణిచెట్టుపేర్లు.

శ్లో॥ కారస్కరస్తు కింపాకో విషతిందు ర్విషద్రుమః।
గరద్రుమో రమ్యఫలః కుపాకః కాలకూటకః ॥

కారస్కర, కింపాక, విషతిందు, విషద్రుమ, గరద్రుమ, రమ్యఫల, కుపాక, కాలకూటక,(మ కర్కటతిందు, కన్నీర, నర్తుల, చిపిట ఇవి ముషిణిచెట్టు సంస్కృతనామములు. హింది—కుచలా, కన్నడము—కాంచివాల. Scientific (Strychnos nuxuomica)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ కారస్కరః కటూష్ణశ్చ తిక్తః కుష్ఠ వినాశనః ॥
వాతామయాస్ర కండూతి కఫానాహోస్ర వ్రణాపహః ॥

ముషిణి కారముగ, వేడిగ, చేదుగ యుండును. మరియు కుష్ఠును, వాతవ్యాధులను, రక్తదోషమును, దురదను, కఫమును, ఆనాహమును, వ్రణమును హరించును.

మరియుసాలిగ్రామనిఘంటు.

శ్లో॥ విషతిందుర్మహా తిక్తః కఫ వాత విషాపహః ॥

ముషిణి అతిచేదుగలది, కఫమును, వాతమును, విషమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ కారస్కరో మదకర స్తువరోగ్రాహక స్మృతః। పటు స్తిక్తో లఘుశ్శ్రేష్ఠః కుష్ఠ రక్త వికారహా ॥ కండూః కఫం వాతరోగం వ్రణం బార్శ్వ జ్వరంజయేత్। అన్యచామఫలం గ్రాహిస్యాత్పరం వాతకృల్లఘు ॥ శీతలంచ సముద్ది

స్తం తత్ఫలత్వం విషమంజుకం । పాకేమధురం ప్రోక్తం కఫం వాతం ప్రమే
హకం । పిత్తరక్త వికారంచ నాశయేదితి కీర్తితం ॥

ముషిణి మదకారముగ, వగరుగ, మలబద్ధముగ, కారముగ, చేదుగ, శీతలగ, యుండును. మరియు వస్తును, రక్తవికారమును, దురదను, కఫమును, వాతరోగమును, వ్రణమును, మొలలను, జ్వరమును హరించును.

పచ్చిముషిణికాయ మలబద్ధముగ, వగరుగ, వాతకరముగ, శీతలగ, తేలికముగ యుండును.

ముషిణిపండు విషముగ, గురుతరముగ, మధురపాక్యముగ యుండును. మరియు కఫమును, వాతమును, ప్రమేహమును, పిత్తమును, రక్తవికారమును నాశము చేయును.

వివరణము.

ముషిణిపెద్దవృక్షము ఇది అరణ్యములలోను, పర్వతములమీదను, చేలకంచెలలోను, సర్వత్రాయుండును. దీనికి చావలేదుగాని కర్ర బహుగట్టిదిగా తెలుపుగా యుండును. దీనిబాట పెళ్ళముగా పలచనగా యుండును. దీని ఆకులు గుండ్రముగా నిగనిగ మెరయుచు నుండును. ఇది నర్సులగా సన్నని పూలు పూయును. ముదిరినఆకు మెరుగు యుండదు. కాయలు నిమ్మకాయలంత లావు గుండ్రముగా పచ్చిసమయములలో ఆకుపచ్చగ పండిన పసుపుకలసిన గులాబిరంగుగా అందముగా యుండును. ఆ కాయపైతాట పెళుసుగా తునికి కాయతాటవలె యుండును. కాయలోనిగుజ్జు అతి చేదుగ యుండును. బీజము గుండ్రముగా, బిళ్లవలెపలుపుగా, నెయ్యుండును. ఔషధములలో శుద్ధిచేసిన బీజముల నుపయోగింతురు. ఈ బీజములయందు మత్తుకలిగించు విషముగలదు. ఈ బీజములు వ్యాధానుబంధముచేసి నరములకు బలము నిచ్చుటయందు శ్రేష్ఠమైనవి. ఇది సర్వత్రాదొరకును.

గోలుగుచెట్టు పేర్లు.

శ్లో॥ పీలుఃశీతసహా స్రంసీ ధానీగుడ ఫలస్తథా ।
విరేచనఫలః శాఖ శ్యామఃకరభవల్లభః ॥

పీలు, శీతసహా, స్రంసి, ధానీ, గుడఫల విరేచనఫల, శాఖి, శ్యామా, కరభవల్లభ, (గుడఫల శీతఫల, కలభవల్లభ, పీలుక, ఇవి గోలుగు సంస్కృతనామములు. హింది — పీలు. కన్నడము—మిరిగె అంగిని. అరవము—కోడ. Scientific (Salvadora Persica)

గుణము భావప్రకాశ.

శ్లో॥ పీలుఃశ్లేష్మసమీరఘ్నం పిత్తలం భేదిగుల్మనుత్ ।
స్వాదుతిక్తంచయత్పీలు తన్నాత్యుష్ణం త్రిదోషహృత్ ॥

గోలుగు పిత్తకరమైనది, విరేచనకారి, మరియు కఫమును, వాతమును, గుల్మమును హరించును. మధురముగ, చేదుగ, గోలుగు అతి వేడిలేకను, త్రిదోషహరముగ, యుండును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ లఘుపీలుస్తు కటుకః కషాయో మధురోమ్లకః । సరః స్వాదుర్దీపనశ్చ తిక్త
స్తీక్ష్ణశ్చ భేదకః ॥ రక్తపిత్తకర శ్చోష్ణో విదాహీ చాగ్నిగుల్మనుత్ ।
స్నిగ్ధఃకఫం వాతరక్తం ప్లీహానాహ రుజంతథా ॥ ఉదరం విషబాధాంచ
నాశయే దితికీర్తితం ॥

గోలుగు కారముగ, వగరుగ, మధురముగ, పులుపుగ, శీఘ్రకారిగ, స్వాదిష్ఠముగ, జఠరదీపనముగ, చేదుగ, తీక్ష్ణముగ, విరేచనకారిగ, రక్తపిత్తప్రదముగ, వేడిగ, తాపజనకముగ, స్నిగ్ధముగ



యుండును. మరియు మొలలను, గుల్మమును, కఫమును, వాతరక్తమును, ప్లీహము, కడుపుబ్బరమును, ఉదరమును, విషబాధను నాశము చేయును.

పెద్దగోలుగుచెట్టు పేర్లు.

శ్లో॥ అన్యాశ్చైవ బృహత్పీలుర్మహాపీలుర్మహాఫలః ।
రాజపీలు ర్మహావృక్షో మధుపీలుః పదాహ్వయః ॥

బృహత్పీలు, మహాపీలు, మహాఫల, రాజపీలు, మహావృక్ష, మధుపీలు, ఇవి పెద్దగోలుగు సంస్కృతనామములు. హింది — బడాపీలు. కన్నడము — దొడ్డపీలు. అరవము — కోడ.

గుణము రాజనిఘంటు.

శ్లో॥ మధురస్తు మహాపీలు ర్వృష్యోవిష వినాశనః ।
పిత్తప్రశమనో రుచ్య ఆమఘ్నో దీపనీయకః ॥

పెద్దగోలుగు మధురముగ, ధాతుపుష్టిగ, రుచ్యముగ, జఠరదీపనముగ యుండును. మరియు విషమును, పిత్తమును, ఆమమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ బృహత్పీలుస్తు మధురో వృష్యః పిత్త విషాపహః ।
ఆమహా దీపనోరుచ్య స్తైలం చాస్య కఫఘ్నస్మృతం ॥
కఫవాత రుజంహంతి నేపుప్యా బుద్ధైస్స్మృతం ॥

పెద్దగోలుగు మధురముగ, ధాతువృద్ధిగ, జఠరదీపనముగ యుండును. మరియు పిత్తమును, విషమును, ఆమమును హరించును.

తైలము తేలికైనది. మరియు కఫరోగమును, వాతవ్యాధిని హరించును.

తైలగుణము సాలిగ్రామనిఘంటు.

శ్లో॥ పీలుతైలం సరంచోష్ణం కృమివాత కఫాపహం । శోధంపిత్త రుజంకండూం
గండమాలాం వినాశయేత్ ॥ అంత్రవృద్ధిం రక్తదోషం నాశయే దితిచ
స్మృతం । అమ్లవేతసతైలస్య వ్యేతఏవ గుణామతా ॥

గోలుగు తైలము విరేచనకారిగ, వేడిగ యుండును. మరియు వస్తును, వాతమును, గాయమును, వాపును, పిత్తరోగమును, దురదను, గండమాలను, అంత్రవృద్ధిని, రక్తదోషమును నాశము చేయును. అమ్లవేతస తైలముకూడా, పీలుతైలగుణములవంటి గుణములుగలది.

కుంకుడుచెట్టుపేర్లు.

శ్లో॥ అరిష్టకో కృష్ణబీజః కృష్ణవర్ణోర్థసాధనః ।
రక్తబీజః పీతఫేనః ఫేనిలో గర్భపాతనః ॥

అరిష్టక, కృష్ణబీజ, కృష్ణవర్ణ, అర్థసాధన, రక్తబీజ, పీతఫేన, ఫేనిల, గర్భపాతన, (గుచ్ఛఫల, రీఠా, మాంగల్య, కంభబీజక, సోమవల్కల, ప్రకీర్య, అరిష్ట ఇవి కుంకుడుచెట్టు సంస్కృతనామములు. హింది — రీఠా. కన్నడము—అంటాల, అరిఠాల. అరవము—పొన్నంగాయి. ఇయిర్కొట్టాక్ ఆంగ్లము Soap verry-Soap nut. Scietific (Sapintus emarpginatus)

గుణము భావప్రకాశ.

శ్లో॥ అరిష్టస్తు త్రిదోషఘ్నో గ్రహాభిద్గర్భపాతనః ।

సంపదుకాయ త్రిదోషములను గ్రహణిని హరించును. మరియు గర్భపాతమును కలిగించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ అరిష్టకః కటుః పాకే తీక్ష్ణోష్ణో లేఖనో గురుః। దోషత్రయహరో గర్భపాతనో గర్భశాంతికృత్ ॥ తజ్జలం వామకం పానమ్ నస్యా చ్ఛిర్ధారుజాపహం। అర్ధశీర్షవ్యథాం హంతి వమనా ద్విషనాశనం ॥

సంపదుకాయ కటువిపాకము, తీక్ష్ణము, ఉష్ణము, లేఖనము, గురుతరము, త్రిదోషహరము, గర్భపాతకరము, గర్భశాంతిప్రదము యుండును. సంపదుకాయ కలసిననీరు (సంపదు నురుగు) త్రాగించిన వాంతిని కలిగించి విషదోషమును హరించును. నస్యము చేయించిన శిరోరోగమును పార్శ్వ తలనొప్పిని నివర్తి జేయును.

వివరణము.

సంపదుచెట్టు మధ్యమజాతివృక్షము. దీని చెక్క గరుకుగా పొట్టుగలిగి యుండును. ఆకులు కొంచము కరుకుగా టాకి ఆకులకన్న చిన్నవిగా యుండును. గుత్తులుగా సన్నని పూలుపూచి గుత్తులుగా కాయలుకాయును. ఆకాయ పైభాగపు చర్మములో జిగటగల ద్రవముండును. అది నీటితో చేసిన నురుగుగా యేర్పడును. కాయ లోపల నల్లని, అగ్గిగల పెంకుయుండిన గుండ్రని బీజ ముండును. ఆగింజలోపల పచ్చని పప్పు యుండును. అప్పునందు చమురుండును. ఉపయోగమందు దీని చెక్కను, కాయ నురుగును వాడుదురు. ఇది అరణ్యములలోను, తోటలలోను, దొడ్లలోను సర్వత్రా యుండును. చెక్క మాత్ర మొకమాసము.

టేకుచెట్టు పేర్లు.

శ్లో॥ శాకః క్రకచపత్రః స్యా త్థరపత్రో తిపత్రకః।
మహీసహః శ్రేష్ఠకాష్ఠః స్థిరసారో గృహద్రుమః ॥

శాక, క్రకచపత్ర, ఖరపత్ర, అతిపత్రక, మహీసహ, శ్రేష్ఠకాష్ఠ, స్థిరసార, గృహద్రుమ, (మహీరుహ, అనిల, అర్జున, మహాపత్ర, శాకతరు, అతిపత్ర, శాకవృక్ష, భూమిరుహ, శాకాఖ్య, ద్వారదారు, అర్జునోపమ, హలీమక, ఖరచ్ఛద, గంధసార, తీక్ష్ణచ్ఛద, స్థిరక, రోగీ, ధువసాధన, భూమిసహ, మహాశాఖ, ఇవి టేకుచెట్టు సంస్కృతనామములు. హిందీ — సాగోన, సాగవన. కన్నడము — సాగు. అరవము — టేకుమరం. Scientific (Tectona gvandis)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ శాకస్తు సారకః పోక్తః పిత్తదాహ శ్రమాపహః।
కఫఘ్నం మధురం రుచ్యం కషాయం శాకవల్కలం ॥

టేకు సారకము, పిత్తమును, తాపమును, శ్రమను హరించునదిగ, యుండును. పట్ట కఫహరము, మధురము, రుచికరము, వగరు, యుండును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ భూమిసహస్తు శీతోరో రక్తపిత్త ప్రసాదనః ॥

టేకు శీతలము, రక్తపిత్తమును నివారణ చేయునదిగ యుండును.

మరియు మదనపాలనిఘంటు.

శ్లో॥ శాకః శ్లేష్మానిలాస్రఘ్నో గర్భసంధానదో హిమః ॥



టేకు కఫమును, వాతమును, రక్తదోషమును, హరించును. గర్భమును ధరింపజేయును. శీతలమైనది.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ శాకవృక్ష స్తువరః శీతలో రక్తపిత్తహా। గర్భస్థైర్యకరశ్చైవ గర్భసంధాన కారకః ॥ వాతం పిత్తం తథార్శాంసి కుష్ఠం చాతిసృతిం జయేత్। అస్యపుష్పంతు తువరం తిక్తంచ విశదం లఘు ॥ వాతప్రకోపనం రూక్షం కఫపిత్త ప్రమేహనుత్। వల్కలంచాస్య మధురం రూక్షంచ మధురం మతం ॥ కఫనాశకరంచైవ మునిభిః పరికీర్తితం ॥

టేకు వగరు, శీతలము, రక్తపిత్తహరము, గర్భమును స్థిరపరచునదిగ, గర్భమును సంధానపరచునదిగ, యుండును. మరియు వాతమును, పిత్తమును, మొలలను, కుష్ఠును, అతిసారమును హరించును. టేకుపువ్వు వగరుగ, చేదుగ, ప్రకాశకరముగ, తేలికగ, వాతప్రకోపనము, రూక్షము యుండును. మరియు కఫమును, పిత్తమును, ప్రమేహమును హరించును.

టేకుపట్ట (చెక్క) మధురము, రూక్షము, కఫమును నాశముచేయునదిగ యుండును.

వివరణము.

టేకు చాలాపెద్దవృక్షము, ఇది వృక్షములలో రాజు. ఇది పర్వతములయందు, అరణ్యములయందు, సర్వత్రా యుండును. దీనిమ్రానునందు చమురుగలదు. దీనికఱ్ఱ జనులుపయోగపడు పోతము, మొదలగు అన్నిపనులకు నుపయోగింతురు. దీనిఆకులు చాలా పెద్దవిగా, వెడల్పుగా అతి కరకు గలిగియుండును. పూలు, గెలలుగాపూచి, గుండ్రని కాయలుకాయును. దీని మ్రానుకఱ్ఱ నీటిలో వేశియుంచినను, చీకి చెడకుండ శ్రేష్ఠముగ కఠినమైయున్నది. ఈకఱ్ఱ సంబంధముగ పనిముట్టు లేని గృహము ప్రపంచములో యుండుటకుదు. కనిచాన పొట్టు నుపయోగింతురు. దీని ఆకునందు అన్నము పెట్టిన యెఱ్ఱనగును. గాన విస్తరాకులుగ వాడుకగలదు.

పుత్రజీవచెట్టు పేర్లు.

శ్లో॥ పుత్రజీవః పవిత్రశ్చ గర్భదః సుతజీవకః।
కుటజీవో పత్యజీవః సిద్ధిదో పత్యజీవకః ॥

పుత్రజీవ, పవిత్ర, గర్భద, సుతజీవక, కుటజీవ, అపత్యజీవ, సిద్ధిద, అపత్యజీవక, (గర్భకర, యష్టిప్రసవ, అర్థసాధక, జీవపత్రక, శ్లీపదాపహ, కుమారజీవ, యష్టీపుత్ర, ఇవి పుత్రజీవచెట్టు సంస్కృతనామములు. హిందీ — జియాపోత, పుతజీరా, పిత్తౌంజియా, జియాపతి. కన్నడము — పుత్రజీవి. Scientific (Nageia Putranjiva)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పుత్రజీవో హిమోవృష్యః శ్లేష్మదో గర్భజీవనః।
చక్షుష్యః పిత్తశమనో దాహతృష్ణా నివారణః ॥

పుత్రజీవచెట్టు శీతలముగ, ధాతువృద్ధిగ, కఫప్రదముగ, గర్భమును జీవింప చేయునదిగ, నేత్రములకు హితవుగ యుండును. మరియు పిత్తమును, తాపమును, దాహమును నివారణచేయును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ పుత్రజీవో గురుర్వృష్యో గర్భదః శ్లేష్మవాతహృత్।
సృష్టమూత్ర మలో రూక్షో హిమః స్వాదుః పటుః కటుః ॥

పుత్రజీవ వృక్షము గురుతరముగ, ధాతువృద్ధిగ, గర్భమును ధరింపజేయునదిగ, కఫ వాత హరముగ, మూత్రమును, మలమును కలిగించునదిగ, రూక్షముగ, శీతలముగ, మధురముగ, క్షారముగ, కారముగ యుండును.

తైలగుణము సాలిగ్రామనిఘంటు,

శ్లో॥ పుత్రజీవ భవంతైలం కఫవాత వినాశకం॥

పుత్రజీవ తైలము కఫమును, వాతమును నాశముచేయును.

వివరణము.

పుత్రజీవి గుల్మహానిది దీనికొమ్మ ఆకారము, చక్కఆకారము, యావలీనవలె యుండును. గాని, మృదువుగా యుండును. ఆపలు యాకు ఆపలకన్న పొడవుగాయుండి, అనపన్నని రంగుగా యుండును. పుష్పములు, తెల్లగన్నిగా పెల్లుల్లి పొట్టువలె యుండును. అవుగస్తి యెండిన వెనుక, చేతిలో జనుకొని నలచిన గుప్పెడు బీజములుండును. బీజము ధనియపు గింజవలె యుండి తైల పాముపడినవలె చిన్నని పడిగ గ్రహింపబడ యుండును. అగింజలోని దానిని నీటిచే అరగతీసి కండ్లకంటిన అంజనముచేసిన పాముకరచి తెలివితప్పినను, మూర్ఛవచ్చినను, జ్వర సన్నిపాతములో తెలివితప్పినను, స్త్రీసంగమ దోషముచేతైనను, నివర్తిచేసి తెలివిని గలిగించును. నల్లపేట, అనేంత్ర పేట. అరణ్యములలో ఈచెట్లుగలవు.

గారచెట్టుపేర్లు.

శ్లో॥ ఇంగుదోంగార వృక్షస్య శూలారి తైలబీజకః।
విషకంటః కోశ్రిష్టఫలః ఇంగుల స్తాపసద్రుమః॥

ఇంగుదక, అంగారవృక్ష, శూలారి, తైలబీజక, విషకంట, కోశ్రిష్టఫల, ఇంగుల, తాపస ద్రుమ, (ఇంగుడీ, తిక్తక, ధిల్లికివృక్ష, విషకంటక, కంటక, తనుపత్ర, పుత్రపత్ర, గౌరత్వక్, తాపస పత్ర, తీక్ష్ణకంట, ఇంగుపత్ర, తిక్తమజ్జ, తైలఫల, కృశరక, పూతిగంధ, జలజంతువినాశక, విగంధక, తాపసమఫల, దీర్ఘకంట, అంగులిదలా, తాపసవృక్ష, ఇవి గారచెట్టు సంస్కృత నామములు. హిందీ — ఇంగోటా, గోంది, అరవము — కారై. కన్నడము — గారె. Scientffic (Ximenia Aegpptiam.)

గుణమురాజనిఘంటు.

శ్లో॥ ఇంగుదీ మదగంధ స్యాత్కటూష్ణా ఫేనిలాలఘుః।
రసాయనీ హంతిజంతు వాతామయ కఫ వ్రణాన్॥

గారచెట్టు మదగంధముగ, కారముగ, వేడిగ, ఫేనముగలదిగ, తేలికగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును. మరియు జంతువులను, వాతవ్యాధులను, కఫమును, వ్రణమును హరించును.

మరియుభావప్రకాశ.

శ్లో॥ ఇంగుదః కుష్ఠ భూతాదిగ్రహ వ్రణ విషక్రిమీన్।
హంత్యుష్ణ శ్విత్ర శూలఘ్న స్తిక్తకః కటుపాకవాన్॥

గారచెట్టు చేదుగ, కటుపక్వముగ యుండును, మరియు కుష్ఠును, భూతాదిబాధలను, గ్రహపీడను, శూలను హరించును.

మరియుశోఢలనిఘంటు.

శ్లో॥ ఇంగుదీ కఫ రక్తామ గ్రంథిఘ్ని స్యాద్వ్రణాహితా।
ఇంగుదం స్వాదు తిక్తంచ స్నిగ్ధోష్ణం శ్లేష్మ వాతజిత్॥



గారచెట్టు కఫమును, రక్తదోషమును, ఆమమును, గ్రంథిని, వ్రణమును హరించును.

గారకాయ మధురముగ, చేదుగ, స్నిగ్ధముగ, వేడిగ యుండును. మరియు కఫమును, వాతమును హరించును.

మరియునిఘంటురత్నాకరము.

శ్లో॥ ఇంగుదీ నామకో వృక్షో మదగంధిః కటుర్లఘుః। తిక్తశ్చోష్ణః ఫేనిలశ్చ ప్రోక్తశ్చైవ రసాయనః। కృమీన్వాతం విషం శూలం శ్విత్రం కుష్ఠం వ్రణం కఫం। గ్రహపీడాం భూతబాధాం నాశయే దితికీర్తితం॥ అస్యపుష్పంతు మధురం స్నిగ్ధం చోష్ణంచ తిక్తకం। వాతం కఫం నాశయతీత్యేవ మాచార్య భాషితం॥

గారచెట్టు మదగంధముగ, కారముగ, తేలికగ, చేదుగ, వేడిగ, నురుగుగలదిగ, ఆయురారోగ్యముల నిచ్చునదిగ యుండును. మరియు కృమిని, వాతమును, విషమును, శూలను, బొల్లిని, కుష్ఠును, వ్రణమును, కఫమును, గ్రహపీడను, భూతబాధను, నాశముచేయును.

గారపుష్పము మధురముగ, స్నిగ్ధముగ, వేడిగ, చేదుగ యుండును. మరియు వాతమును, కఫమును నాశము చేయును.

పప్పుగుణము వైద్యజీవనము.

శ్లో॥ ఇంగుదీ ఫల మజ్జకో జలయుతో లేపేముఖే కాంతిదః॥

గారకాయలోనిపప్పును నీటిచే అరగతీసి ముఖమునకు రాచిన ముఖమునకు కాంతిని కలిగించును.

తైలగుణము నిఘంటురత్నాకరము.

శ్లో॥ ఇంగుద్యాస్తు స్మృతం తైలం స్నిగ్ధ శీతంచ కాంతిదం।
మధురం కఫ కృద్బల్యం చక్షుష్యం ధాతువర్ధకం॥
కేశవృద్ధికరం చైవ పిత్త నాశకరం మతం॥

గారతైలము స్నిగ్ధముగ, శీతలముగ, కాంతికరముగ, మధురముగ, కఫజనకముగ, బలకరముగ, నేత్రములకు హితవుగ, ధాతువృద్ధిగ, వెంట్రుకలను వృద్ధిపరచునదిగ, పిత్తమును నాశము చేయునదిగ యుండును.

మరియుసుశ్రుతసంహిత.

శ్లో॥ కృమిఘ్న మింగుదీ తైల మీష త్తిక్తం తథాలఘు।
కుష్ఠామయ కృమిహరం దృష్టిశుక్ర బలాపహం॥

గారతైలము కొంచెముచేదుగ, తేలికగ యుండును. మరియు కృమిని, కుష్ఠును దృష్టిని, శుక్లమును, బలమును హరించును.

మరియురాజనిఘంటు.

శ్లో॥ స్నిగ్ధ స్యాదింగుదీతైలం మధురం పిత్తనాశనం।
శీతలం కాంతిదం బల్యం శ్లేష్మలం కేశవర్ధనం॥

గారతైలము మధురముగ, పిత్తనాశనముగ, శీతలముగ, శరీరకాంతిజనకముగ, బలకరముగ, కఫప్రదముగ, కేశములను వృద్ధిపరచునదిగ యుండును.

వివరణము.

గారవిన్నవృక్షము తీనిమాని వైపన్య తెలుపుగా యుండును. ఆకులు గుండ్రముగను గణి కొనతో కూడియుండును. పూలు గుత్తులుగా సన్నగా మల్లెపూల ఆకారముగలిగి కొంచెము పరిమళము గా యుండును. కాయలు పొడవుగ, గుండ్రముగ మారేడు కాయకన్న చిన్నదిగా యుండును. ఈ కాయను మారేడు కాయను వలెనే కఠినముగు పెంకు కాయపై భాగమున యుండును, ఇది అరణ్యము యందంతటను విశేషముగా యుండును. దీనికఱ్ఱ వ్యవసాయపు పనిముట్లకు పనికివచ్చును.

జింగినీవృక్షముపేర్లు.

శ్లో॥ జింగినీ ఝింగినీ ఝింగీ సునిర్యాసా ప్రమోదినీ ॥

జింగినీ, ఝింగినీ, ఝింగీ, సునిర్యాసా, ప్రమోదినీ, (మలకమంజరీ, జింగీ. ముని, యాసా, మోటకీ. పార్వతీ ఇవి జింగినీ వృక్షము సంస్కృతనామములు. హిందీ — జింగిణీ. కన్నడము — ఓడీన, మరము. అరవము — కీలుకిలువై. Scintific (Odina Wodier)

గుణముభావప్రకాశ.

శ్లో॥ జింగినీ మధురా సోష్ణా కషాయా వ్రణశోధినీ ।

కటుకా వ్రణ హృద్రోగ వాతాతిసార హృత్పటుః ॥

జింగినీవృక్షము మధురముగ, వేడిగ, వ్రణమును శోధించునదిగ, కారముగ, వగరుగ యుండును. మరియు వ్రణమును, హృద్రోగమును, వాతమును, అతిసారమును హరించును.

మరియుశోఢలనిఘంటు

శ్లో॥ జింగినీ ముఖదౌర్గంధ్య తృష్ణా వాతకఫాపహా ॥

కటుపాక జయేద్వాత వ్రణాతిసార హృద్రుజః ॥

జింగినీవృక్షము కటుపాక్యముగలది. మరియు ముఖదుర్గంధమును, దాహమును, వాతమును, కఫమును, వాతవ్రణమును, అతిసారమును, హృద్రోగమును హరించును.

మరియుసర్వౌషధిగుణకల్పము.

శ్లో॥ జింగినీ వ్రణహృద్రోగ వాతాతి సారజిత్పటుః ।

ఉష్ణా తస్యాస్తు నిర్యాసో నస్యా ద్బాహువ్యథాపహః ॥

జింగినీవృక్షము వ్రణమును. హృద్రోగమును, వాతమును, అతిసారమును హరించును, కారముగలది. జింగినీవృక్షముయొక్క జిగురు వేడిగలది. నస్యముచేసిన బాహువ్యథను హరించును.

లక్షణము.

జింగినీ చాలా పెద్దవృక్షము. ఇది పర్వతములపైనను, అరణ్యములలోను యుండును. దీనిఆకులు రెమ్మలకు రెండు ప్రక్కలను, సజ్జాఆకుల ఆకారముగల ఆకులుండును. పూలు తెల్లగా యుండును. కాయలు రేగుకాయలవలె యుండును. మాఘ ఫాల్గుణ మాసములు.

చీకటిమానుపేర్లు.

శ్లో॥ తమాలో నీలతాలః స్యాత్కాలస్కంధ స్తమాలకః ।

నీలధ్వజశ్చ తాపిచ్ఛః కాలతాలో మహాబలః ॥

తమాల, నీలతాల, కాలస్కంధ, తమాలక, నీలధ్వజ, తాపిచ్ఛ, కాలతాల, మహాబల, (తాపిచ్ఛ, ఆమిత్రద్రుమ, లోకస్కంధ, తాపింజ, కృష్ణస్కంధ, తమ, తమా, తాపింధ, మిరద్రుమ ఇవి



చీకటిమాని సంస్కృతనామములు. హిందీ — తమాల. కన్నడము — తమాల. Scientific (Garcinia Xanthochymus)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ తమాలో మధురో బల్యో వృష్యశ్చ శిశిరో గురుః ।

కఫపిత్త తృషాదాహ శ్రమభ్రాంతి హారకః ॥

చీకటిమాను మధురముగ, బలప్రదముగ, ధాతువృద్ధికరముగ, శీతలముగ, గురుకరముగ, యుండును. మరియు కఫమును, పిత్తమును, దాహమును, తాపమును, శ్రమను, భ్రాంతిని, హరించును.

మరియు భావప్రకాశ.

శ్లో॥ తమాలః శాలవద్వేద్యో దాహవిస్ఫోట హృత్పరః ॥

చీకటిమాను ఏపిచెట్టు గుణములుగలదై యుండి విశేషించి తాపమును, విస్ఫోటమును హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ కాలస్కంధస్య మధురో బల్యో వృష్యో గురుస్మృతః ।

ధాతువృద్ధికరః శీతః శ్రమదాహ కఫాపహః ॥

పిత్తశోధంచ విస్ఫోటం పిత్తంచైవ వినాశయేత్ ॥

చీకటిమాను మధురముగ, బలప్రదముగ, వృష్యముగ, గురుకరముగ, ధాతువృద్ధిగ, శీతలముగ యుండును. మరియు శ్రమను, తాపమును, కఫమును, పిత్తశోధమును, విస్ఫోటమును, పిత్తమును నాశము చేయును.

లక్షణము.

చీకటిమాని వృక్షములు యమునానది, శాక్తేయముల సమీపములో విశేషముగా గలవు. వృక్షముయొక్క మానిబొమ్మలు నలుపురంగుగా యుండును. ఆకులు గుండ్రముగా ఇరుగుడుచావ ఆకులవలె యుండును. పుష్పములు మొగ్గలుగా యుండును. కాయలు చిన్నదిగా కలివికాయలలాగున యుండును.

మాకున్నిచెట్టు పేర్లు.

శ్లో॥ మాణీక స్తూణీక స్తూణీ పీతకః కచ్ఛపస్తథా ।

నంది కుబేరకః కాంతో నందివృక్షశ్చ నందకః ॥

తూణీక, తూణిక, తూణీ పీతక, కచ్ఛప, నంది, కుబేరక, కాంతా, నందీవృక్ష, నందక, (తున్న క, ఆపీన, కచ్ఛక, కాంతలక, ఇవి మాకున్ని వృక్షము సంస్కృతనామములు. హిందీ-తున, మహానీమ. కోంకణ-నందీవృక్ష. కోంకణదేశే ప్రసిద్ధః.

గుణము భావప్రకాశ.

శ్లో॥ తూణీకస్తు కటుః పాకే కషాయో మధురో లఘుః ।

తిక్తో గ్రాహీ హిమో వృష్యో వ్రణకుష్ఠాస్రపిత్తజిత్ ॥

నౌరమాకున్నిచెట్టు కటుపాక్యముగ, వగరుగ, మధురముగ, తేలికగ, చేదుగ, మలబద్ధకరముగ, శీతలముగ, ధాతువృద్ధిగ, యుండును. మరియు వ్రణమును, కుష్ఠమును, రక్తదోషమును, పిత్తమును హరించును.

మరియు రాజనిఘంటు.

శ్లో॥ నందీవృక్షః కటుస్తిక్తః శీతః పిత్తాస్రదాహజిత్ ।
శిరోర్తిశ్వేతకుష్ఠఘ్నః సుగంధిః పుష్టివీర్యదః ॥

మామున్న చెట్టు కారముగ, చేదుగ, శీతలముగ, సుగంధముగ, పుష్టికరముగ, వీర్యవృద్ధిగ యుండును. మరియు పిత్తమును, రక్తదోషమును, తాపమును, శిరోబాధను, శ్వేతకుష్ఠును (బొల్లిని) హరించును.

మరియు నిఘంటురత్నాకరము.

శ్లో॥ తూణీవృక్షః కటుస్తిక్తః పుష్టికృచ్ఛీతలో లఘుః । వీర్యప్రదశ్చ మధురస్తు వర్ణో గ్రాహీ హితోమతః ॥ వృష్యస్త్రిదోషహృత్ప్రోక్తో వ్రణంకుష్ఠంచ నాశయేత్ । రక్తపిత్తం శ్వేతకుష్ఠం శిరఃపీడాంచ నాశయేత్ ॥ కండూపిత్తం రక్తదోషం దాహంచైవ వినాశయేత్ ॥

మామున్నచెట్టు కారముగ, చేదుగ, పుష్టికరముగ, శీతలముగ, తేలికగ, వీర్యప్రదముగ, మధురముగ, వగరుగ, మలబద్ధముగ, ధాతువృద్ధిగ, యుండును. మరియు త్రిదోషములను, వ్రణమును, కుష్ఠును, రక్తపిత్తమును, శ్వేతకుష్ఠును, శిరోబాధను, దురదను, పిత్తమును, రక్తదోషమును, తాపమును నాశముచేయును.

వివరణము.

మామున్న వృక్షము చాలా పెద్దదిగా పెరుగును. అసలు కొంచము పెద్దదిగాయుండునుగాని ఆకారమంతయు వేపచెట్టువలె యుండును. కర్రలోపటి భాగము ఊదారంగుగలిగి టేకుకర్రవలె నునుపై మెరుగ్గా సాపుగా యుండును. ఈకర్ర చాలా విలువగలది. ఫిడేలులు, హార్మోనియములు మొదలగునవి చేయుదురు. సన్నగ గుత్తులుగ పూలుపూచి సపోటాకాయలలాగు కాచి, నాల్గుభాగములుగా పగులును. పై డిప్పలు చాలా మందముగా యుండి లోపట కేసులవలె గింజలుండును. మూలప్రధానమైనవి. మాత్ర గింజుమావములు.

భుజపత్రిచెట్టు పేర్లు.

శ్లో॥ భూర్జో వల్కద్రుమో భూర్జః సుచర్మా భూర్జపత్రకః ।
చిత్రత్వక్ బిందుపత్రశ్చ రక్షాపత్రో విచిత్రకః ॥

భూర్జ, వల్కద్రుమ, భూర్జ, సుచర్మా, భూర్జపత్రక, చిత్రత్వక్, బిందుపత్ర, రక్షాపత్ర, విచిత్రక, (భూర్జపత్రి), భూర్జచర్మీ, బహులవల్కల, భుజ, బహుపుట, మృదుత్వక్, లేఖ్యపత్రక, చర్మీ, భూతఘ్న, మృదుపత్ర, శైలేంద్ర, ఛదపత్ర, వల్కద్రుమ, మృదుచర్మీ, శైలేంద్రస్థ, వర్మద్రుమ, ఛత్రపత్రి, శివ, క్షీరచ్ఛద, జలవిరోధక, పద్మకీ, విద్యాదల, పత్రపుష్పక, బహుపట, బహుత్వక్, మృదుచ్ఛద, ఇవి భుజపత్రిచెట్టు సంస్కృతనామములు. హిందీ—భోజపత్ర. కన్నడము—భూర్జపత్ర. అరవము—భూర్జపత్తిరం. Scientific (Betnla bhojahattra)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ భూర్జః కటు కషాయోష్ణో భూతరక్షాకరః పరః ।
త్రిదోషశమనః పథ్యో దుష్టకౌటిల్యనాశనః ॥

భుజపత్రము కారముగ, వగరుగ, వేడిగ, భూతరక్షణమునకు శ్రేష్ఠముగ, త్రిదోషహరముగ, పథ్యకరముగ, దుష్టత్వమును, కుటిలత్వమును నాశముచేయునదిగ యుండును.



మరియు భావప్రకాశ.

శ్లో॥ భూర్జో భూతగ్రహశ్లేష్మ కర్ణరుక్పిత్తరక్తజిత్ ।
కషాయో రాక్షసఘ్నశ్చ మేదో విషహరః పరః ॥

భుజపత్రము వగరుగలది, మరియు భూతబాధను, గ్రహపీడను, కఫమును, కర్ణరోగమును, పిత్తమును, రక్తదోషమును, రాక్షసబాధను, మేదోరోగమును, విషదోషమును హరించును.

మరియు సాలిగ్రామనిఘంటు

శ్లో॥ పిత్తరక్తరుజాం హంతా మంత్రకార్యేషు సిద్ధిదః ॥

భుజపత్రము రక్తపిత్తహరమైనది, మంత్రకార్యములయందు సిద్ధిని కలిగించునది.

మరియు రాజవల్లభ నిఘంటు.

శ్లో॥ భూర్జో బల్యః కఫాస్రఘ్నః

భుజపత్రము బలకరమైనది. కఫమును, రక్తదోషమును హరించునదిగాయున్నది.

ఉపయోగము.

భుజపత్రిచెట్టు హిమాలయాది పర్వతములమీదను యుత్పన్నమగుచున్నది. దీని పట్ట (చర్మము) కాగితమువలెను, ఎండిన అరటిఆకువలెను యుండును. ఆపట్టనే భుజపత్రి యనెదరు. ఈ భుజపత్రిమీద (పట్టమీద) అనేకమంత్రములు, యంత్రములువ్రాసి యుపయోగింతురు. ఈపట్ట కొన్ని సమయములలో వస్త్రమునకు బదులు యుపయోగపరచుచుందురు. దీనిమాత్ర ఒక మాషము.

మోదుగచెట్టు పేర్లు.

శ్లో॥ పలాశో బ్రహ్మవృక్షశ్చ కింశుకో రక్తపుష్పకః ।
త్రిపర్ణో వక్రపుష్పశ్చ క్షారశ్రేష్ఠః సమిద్వరః ॥

పలాశ, బ్రహ్మవృక్ష, కింశుక, రక్తపుష్పక, త్రిపర్ణ, వక్రపుష్ప, క్షారశ్రేష్ఠ, సమిద్వర, (యాజ్ఞిక, వాతపోథ, పర్ణ, బ్రహ్మపాదప, పలాశక, త్రిపత్రక, కరక, బ్రహ్మవృక్షక, త్రిపర్ణ, కా ష్ఠద్రు, బ్రహ్మోపనేత, రక్తపుష్ప, లీలుస్నేహా, పూతద్రు, కృమిఘ్న, సుపర్ణ, సమిదుత్తమ, వాతపోత, బ్రహ్మవిటప, కృష్ణవంత, ఇవి మోదుగచెట్టు సంస్కృతనామములు. హిందీ—ఢాక్, టేసు, కేసు, ధారా, కాంకరియా, పలాశ. కన్నడము—ముత్తలు. అరవము—ముదుక్కనురం. Scientific (Butta frondosa)

గుణము రాజనిఘంటు.

శ్లో॥ పలాశస్తు కషాయోష్ణః క్రిమిదోషవినాశనః । తద్బీజం పామ కండూతి దద్రుశ్విత్రదోష నాశకృత్ ॥ తస్య పుష్పంచ స్వాదుంచ కండూకుష్ఠార్తి నాశనం। రక్తః పీతః సితో నీలః కుసుమైస్తు విభిద్యతే ॥ కింశుకే గుణసామ్యేపి సితో విజ్ఞానదః స్మృతః ॥

మోదుగ వగరుగలది, వేడిదైనది. క్రిమిదోషహరమైనది. మోదుగ బీజము పామా దురదను, కుష్ఠును, నాశము చేయును. మోదుగ పుష్పము తీపిగలది, మరియు దద్రులను, చర్మదోషమును, నాశముచేయును. మోదుగ ఎరుపు, పసుపు, తెలుపు, నలుపు, రంగుల భేదములు గల పూవులుగలవై నాలుగువిధములుగా యుండును. నాలుగువిధములగు పూలుగల మోదుగులు సమానగుణముగలవి. గాని తెల్లపూల మోదుగ విజ్ఞానదాయకమైనది.